సమావేశము - III
వాల్యూం - I
నెం. 5

వెల : రూ. 275-00
29 జూలై, 2024
సోమవారం

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

2024-2025 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ- వ్యయ పట్టిక(బడ్జెట్)

I. 2024-2025 సంవత్సరానికి గాను గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై మొదటి రోజు ఓటింగ్ : ... 1

1. గవర్నరు మరియు మంత్రిమండలి
2. న్యాయ పాలన
3. సాధారణ పరిపాలన మరియు ఎన్నికలు
4. వాణిజ్య పన్నుల నిర్వహణ
5. హోం పాలన
6. పాఠశాల విద్య
7. ఉన్నత విద్య
8. సాంకేతిక విద్య
9. పురపాలన మరియు పట్టణాభివృద్ధి
10. కార్మిక మరియు ఉపాధి కల్పన
11. విత్తపాలన, ప్రణాళిక, సర్వేలు మరియు గణాంకాలు
12. ఇందనం
13. రాష్ట్ర శాసన మండలి
14. పరిశ్రమలు మరియు వాణిజ్యం
15. సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్లు
16. అబ్కారీ నిర్వహణ
17. రవాణా నిర్వహణ
18. వెనకబడిన తరగతుల సంక్షేమం
19. వైద్యం మరియు ఆరోగ్యం

II. వాయిదా ప్రతిపాదనలు ... 214

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీ డి. శ్రీనివాసులు శ్రీమతి ఎస్. నాగమణి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎన్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ శ్రీ సి.కె. వినోద్ కుమార్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(మూడవ సమావేశం - ఐదవ రోజు)

సోమవారము, జూలై 29, 2024

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

మిస్టర్ స్పీకర్:- సభ్యులకు మనవి. ఈ రోజు 19 డిమాండ్స్‌కి సంబంధించి చర్చ జరగవలసి ఉంది. అలాగే గౌరవ ఉప ముఖ్యమంత్రి మరియు గౌరవ మంత్రులు నలుగురు సమాధానం చెప్పవలసి ఉంది. అన్ని డిమాండ్లను కలిపి చర్చకు తీసుకోవడం జరుగుతుంది. దయచేసి సభ్యులు సమయపాలన పాటించి, సుదీర్ఘంగా ఉపన్యాసాలు ఇవ్వకుండా, డిమాండ్లకి పరిమితమై మాట్లాడవలసిందిగా కోరుతున్నాను. అలా అయితే అన్ని డిమాండ్లకు న్యాయం చేయగలం.

డిమాండ్ల పై చర్చకు సంబంధించి ఒక్కొక్క సభ్యునికి 15 నిమిషాల సమయం కేటాయించడం జరిగింది. చర్చ మధ్యాహ్నం మూడు గంటల వరకు ముగుస్తుంది. అనంతరం గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు మరియు గౌరవ మంత్రులు నలుగురు చర్చకు సమాధానం చెబుతారు. కావున సభ్యులు సహకరించవలసిందిగా కోరుతున్నాను.

2024-25వ సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక(బడ్జెట్) మొదటి రోజు పద్దులపై చర్చ:-

MR.SPEAKER:- I request The Deputy Chief Minister (Finance & Planning, Energy) to move

Demand No.IX (9) – "Fiscal Administration, Planning, Surveys and Statistics" &

Demand No. XXXV(35) "Energy."

SRI BHATTI VIKRAMARKA MALLU (DEPUTY CHIEF MINISTER (FINANCE & PLANNING, ENERGY):-

Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.15876,20,81,000/- under Demand No.IX (9) –

Fiscal Administration, Planning, Surveys and Statistics."

' Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.12086,27,27,000/- under Demand No.XXXV (35) - Energy."

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move:

Demand No.II (2) - Governor and Council of Ministers."

Demand No.IV (4) - General Administration and Elections."

Demand No.XVII (17) - Municipal Administration and Urban Development."

Demand No.III (3) - Administration of Justice.

SRI D. SRIDHAR BABU (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES &

COMMERCE AND AND LEGISLATIVE AFFAIRS):-

Hon'ble Speaker Sir, on behalf of Hon'ble Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 29,56,24,000/- under Demand No.II (2) - Governor and Council of Ministers."

Hon'ble Speaker Sir, on behalf of Hon'ble Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1987,28,44,000/- under Demand No.III (3) - Administration of Justice. "

Hon'ble Speaker Sir, on behalf of Hon'ble Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.15533,21,44,000/- under Demand No.XVII (17) - Municipal Administration and Urban Development."

Hon'ble Speaker Sir, on behalf of Hon'ble Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 426,42,64,000/- under Demand No.IV (4) - General Administration and Elections."

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs to move:

Demand No.I (1) – "State Legislature."

Demand No.XXXVI (36) – "Industries and Commerce."

Demand No.XXXIX (39) - " Information Technology, Electronics and Communications."

SRI D. SRIDHAR BABU,(MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND AND LEGISLATIVE AFFAIRS):-

Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 215,81,64,000/- under Demand No.I (1) - State Legislature."

Hon'ble Speaker Sir, I beg to move

"That the Government be granted a sum not exceeding Rs. 2412,55,36,000/- under Demand No. XXXVI (36) - Industries and Commerce."

Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 773,89,33,000/- under Demand No.XXXIX (39) - Information Technology, Electronics and Communications."

MR.SPEAKER:- I request the Minister for Prohibition & Excise on behalf of Chief Minister to move:

Demand No. VII (7) - Commercial Taxes Administration."

SRI JUPALLY KRISHNA RAO (MINISTER FOR PROHIBITION & EXCISE, TOURISM & CULTURE AND ARCHAEOLOGY):- Sir, on behalf of Hon'ble Chief Minister I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 341,18,86,000/- under Demand No. VII (7) - Commercial Taxes Administration."

MR.SPEAKER:- I request the Minister for Prohibition & Excise to move:

Demand No.VI (6) - Excise Administration."

SRI JUPALLY KRISHNA RAO (MINISTER FOR PROHIBITION & EXCISE, TOURISM & CULTURE AND ARCHAEOLOGY):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 413,01,90,000/- under Demand No.VI (6) - Excise Administration."

MR.SPEAKER:- I request the Minister for Transport & B.C. Welfare on behalf of the Chief Minister to move:

Demand No. X (10) - Home Administration."

Demand No. XX (20) - Labour and Employment. "

SRI PONNAM PRABHAKAR (HON'BLE MINISTER FOR TRANSPORT & B.C. WELFARE):-

Hon'ble Speaker Sir, on behalf of Hon'ble Chief Minister I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 9563,68,43,000/- under Demand No.X (10) - Home Administration."

Hon'ble Speaker Sir, on behalf of Hon'ble Chief Minister I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.881,86,35,000/- under Demand No.XX (20) - Labour and Employment."

MR.SPEAKER:- I request the Minister for Transport & B.C. Welfare to move:

Demand No. VIII (8) - Transport Administration."

Demand No. XXIII (23) - Backward Classes Welfare."

SRI PONNAM PRABHAKAR (HON'BLE MINISTER FOR TRANSPORT & B.C. WELFARE):-

Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 3204,27,17,000/- under Demand No.VIII (8) - Transport Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 9200,32,12,000/- under Demand No.XXIII (23) - Backward Classes Welfare."

MR.SPEAKER:- I request the Minister for Health, Medical & Family Welfare, Science & Technology on behalf of Chief Minitger to move :

Demand No. XII (12) - School Education."

under Demand No.XIII (13) - Higher Education. "

Demand No. XIV (14) - Technical Education."-

SRI DAMODAR RAJANARSIMHA (MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE, SCIENCE & TECHNOLOGY) :-

Hon'ble Speaker Sir, on behalf of Hon'ble Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.17931,42,33,000/- under Demand No.XII (12) - School Education."

Hon'ble Speaker Sir, on behalf of Hon'ble Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 2859,10,95,000/- under Demand No.XIII (13) - Higher Education. "

Hon'ble Speaker Sir, on behalf of Hon'ble Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.490,64,51,000/- under Demand No.XIV (14) - Technical Education."

MR.SPEAKER:- I request the Minister for Health, Medical & Family Welfare, Science & Technology to move :

Demand No.XVI (16) - Medical and Health."

SRI DAMODAR RAJANARSIMHA (MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE, SCIENCE & TECHNOLOGY) :-

Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 10996,39,77,000/- under Demand No.XVI (16) - Medical and Health."

DEMAND NO. IX FISCAL ADMINISTRATION, PLANNING, SURVEYS AND STATISTICS

1. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

   To reduce the allotment of Rs. 15876,20,81,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

   చిన్న బిల్లుల చెల్లింపులో ఆలస్యం, Billల చెల్లింపులో Seniority పాటించకపోవటం.

2. To reduce the allotment of Rs. 15876,20,81,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

   గత ప్రభుత్వంలో మంజూరు అయిన , SDF works bills pending లో ఉన్నవి, చెల్లించకపోవడం, పనులు అర్ధాంతరంగా ఆపడానికి నిరసనగా.

3. To reduce the allotment of Rs. 15876,20,81,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులకు 5 DA లు pending లో పెట్టడం, PRC ఆలస్యం, Rtd. ఉద్యోగుల చెల్లింపులు చేయకపోవడం, ఉద్యోగుల GPF తదితర బిలుల్లు Long Pendingలో ఉండడం.

DEMAND NO. XXXV - ENERGY

4. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 12086,27,27,000/- for Energy by 100/-

జిల్లాలో రైతులకు అదనపు Transformers కు Poles ను ఇతర సామాగ్రి SE ల దగ్గర Budget లేకపోవడం, Yadadri Power Plant పనుల నిర్మాణంలో జాప్యానికి నిరసనగా, Power Cuts కు నిరసనగా.

DEMAND NO. XVII - MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT

5. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 15533,21,44,000/- for Municipal Administration and Urgban Development by 100/-

పట్టణ ప్రగతి Bill విడుదల చేయకపోవడానికి నిరసనగా, FC నిధుల విడుదల చేయకపోవడానికి నిరసనగా, Siddipet నియోజకవర్గ యంపి లాడ్ నిధులు, Pending Bills విడుదల చేయకపోవడానికి నిరసనగా.

DEMAND NO. VI - EXCISE ADMINISTRATION

6. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1413,01,90,000 - for ExciseAdministration by 100/-

ఇతర రాష్ట్రాలలో నిషేధించిన Som distilaries ని మన రాష్ట్రంలో అనుమతించినందుకు నిరసనగా Bhoom Bhoom Beer, Beeryamo Beer తదితర Brands.

7. To reduce the allotment of Rs. 1413,01,90,000 /- for Excise Administration by 100/-

Siddipet నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న Shilparamam పనులు నిలిపివేసినందుకు నిరసనగా.

8. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 413,01,90,000 - for ExciseAdministration by 100/-

రాష్ట్రంలో కల్లు Depot ల మీద excise అధికారుల దాడులు కార్మికులను వేధింపులు అక్రమ Arrestలు.

DEMAND NO. X - HOME ADMINISTRATION

9. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9563,68,43,000 - for Home Administration by 100/-

రాష్ట్రంలో పెరుగుతున్న Murderలకు, నిరసనగా, ఒకే నెలలో హైదరాబాద్‌లో 28 murder లు, హైదరాబాద్‌లో Traffic నిర్వహణలో వైఫల్యం.

10. To reduce the allotment of Rs. 9563,68,43,000 - for Home Administration by 100/-

శాంతిభద్రతల నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యం మొత్తం ఎన్ని cases book అయినవి, వాటి వివరాలు wing wise, Decoits, Murders, Chain Snatching, Roberies etc. తెలపనందుకు.

DEMAND NO. VIII - TRANSPORT ADMINISTRATION

11. Sri Thanneeru Harish Rao: Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3204,27,17,000 - for Transport Administration by 100/-

RTC ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి appointed day నిర్ణయించకపోవడం, Union లను పునరుద్ధరణ చేయకపోవడం, Pending బకాయిలు చెల్లించకపోవడం.

DEMAND NO. XXIII - BACKWARD CLASSES WELFARE

12. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9200,32,12,000 - for Back Classes Welfare by 100/-

రాష్ట్రంలో యాదవ సోదరులకు రెండవ విడుత గొర్రెల పంపిణి నిలిపివేసినందుకు నిరసనగా.

DEMAND NO. XII - SCHOOL EDUCATION

13. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 17931,42,33,000 - for School Education by 100/-

Megha DSC కింద 25,000 Teacher Posts notify చేయనందుకు, Urdu spl. DSC నిర్వహించ నందుకు నిరసనగా, Primary Schoolలో V.V. లను నియమించనందుకు నిరసనగా.

14. To reduce the allotment of Rs. 17931,42,33,000 - for School Education by 100/-

School లో పారిశుద్ధ్య నిర్వహణకు నిధులు ఇవ్వకపోవడం, current ఉచితంగా ఇవ్వకపోవడం MD Meals bills చెల్లించనందుకు నిరసనగా.

15. To reduce the allotment of Rs. 17931,42,33,000 - for School Education by 100/-

MOMB క్రింద కొనసాగుతున్న పనులు అర్ధాంతరంగా ఆపడం, Bills చెల్లించనందుకు నిరసనగా.

DEMAND NO. XVI - MEDICAL AND HEALTH

16. To reduce the allotment of Rs. 10996,39,77,000 - for Medical and Health by 100/-

Arogyasree కి Budget తగ్గించినందుకు, KCR KIT నిలిపినందుకు, Arogyasree, Sanitation, Diet బిల్లులు చెల్లించనందుకు నిరసనగా.

17. To reduce the allotment of Rs. 10996,39,77,000 - for Medical and Health by 100/-

Siddipet లో నిర్మాణంలో ఉన్న 1000 పడకల ఆసుపత్రి పనులను అర్ధాంతరంగా నిలపినందుకు నిరసనగా.

18. Dr. Palvai Harish Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 10996,39,77,000 - for Medical and Health by 100/-

Inadequat teaching and Non-teaching staff in newly started Medical Colleges in the State of Telangana.

MR.SPEAKER:- Demands are moved. Cut Motions under 1-18 are deemed to have been moved. Now the discussion on Demands for Grants:

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (మునుగోడు):- ముఖ్యమైన సబ్జెక్ట్ అయినటువంటి విద్యుత్తు అంశం మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. విద్యుత్తు అనేది మనందరికీ ఆక్సిజన్ లాంటిది. చాలా క్రిటికల్ ఇష్యూ. అంతటి ప్రాముఖ్యత కలిగిన విద్యుత్తును క్యాజువల్ గా తీసుకోకుండా ఏదన్నా నిర్ణయం తీసుకోవాలన్నప్పుడు ఎంతో ఆలోచించి నిర్ణయం తీసుకుంటే తప్ప ప్రజలకు మేలు జరగదు. పవర్ ప్రొడ్యూస్ విషయంలో, ప్రొక్యూర్‌మెంట్ విషయంలో విద్యుత్తు సంస్థలు బాధ్యతాయుతంగా చేస్తేనే సంస్థలు లాభాల్లో నడుస్తాయి మరియు వినియోగదారులకు తక్కువ ధరలకే పవర్‌ను సరఫరా చేయవచ్చు. దీని మీద మొన్న సభలో చర్చ జరిగింది. గత ప్రభుత్వం పది ఏండ్ల కాలంలో చేసిన నిర్వాకం వల్ల ఏ విధంగా జరిగిందన్న విషయాన్ని ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. కానీ వారికి నచ్చడం లేదు. అయినా, నేను కంట్రవర్సీ చేయకుండా మాట్లాడుతా, వారిని విమర్శించాలనే ఉద్దేశం నాకు లేదు.

కానీ వారు బాధ్యతారాహిత్యం, నిర్లక్ష్యం వల్ల తీసుకున్న నిర్ణయాల కారణంగా ఈ రోజు పవర్ సెక్టార్ అంతా ఛిన్నాభిన్నమైనది. మొదటి సమావేశంలో కూడా ప్రభుత్వం పవర్ మీద క్లారిటీ ఇచ్చింది. ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద క్లారిటీ వచ్చింది. రైతులకు ఉచిత కరెంటు ఇచ్చామని గత ప్రభుత్వాలు చెబుతున్నారు. రైతులకు ఉచిత కరెంటు అనే కాన్సెప్ట్‌ను ఇంట్రడ్యూస్ చేసింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలోని గ్రేట్ లీడర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు. రైతుల మీద భారం పడకుండా, వ్యవసాయరంగాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఎంతో ఆలోచన చేసి మొదలు పెట్టడం జరిగింది. ఆనాడు ప్రతిపక్షాలు వాటి మీద దుమ్మెత్తి పోశాయి. ఈనాడు రైతులకు నూటికి నూరు శాతం రైతులకు ఉచిత కరెంటును ఇచ్చి రైతుల పక్షపాతి అని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తుందని నిరూపించుకున్న ప్రభుత్వం అధ్యక్షా. ఆనాటి ప్రభుత్వం రాబోయే రోజుల్లో డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రైతులకు ఉచిత కరెంటు ఇవ్వాలంటే అప్పుడున్న ప్రభుత్వం తీసుకున్న కొన్ని చర్యలు కొత్తగూడెంలోని 800 మెగావాట్ల ప్లాంటు, సింగరేణి విద్యుత్తు కేంద్రం 1200 మెగావాట్ల ప్లాంటు, 600 మెగావాట్ల కాకతీయ విద్యుత్తు ప్లాంటు, 240 మెగావాట్ల లోయర్ జూరాల హైడల్ కేంద్రం, 120 మెగావాట్ల పులిచింతల హైడల్‌కేంద్రాల కోసం ప్రణాళికలు రచించి అప్పుడు మొదలు పెట్టిన ప్రాజెక్టులు ఇవన్నీ. మొత్తం తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికే 2960 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తికి అవసరమైన పనులు అప్పుడే మొదలు పెట్టడం జరిగింది.

10.20 ఉ. ఇంకొక విషయం ఏమిటంటే, తెలంగాణ ఇచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ ఆనాటి యుపిఏ ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో రూపకల్పన చేసినప్పుడు, తెలంగాణ ఉద్యమంలో ఆత్మ బలిదానం చేసుకున్న అమరుల కలను సాకారం చేయాలంటే, రాష్ట్రం ఏర్పాటైతే జనాభా నిష్పత్తి ప్రధానమైతే, ఆస్తుల పంపకం విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు 58.32, తెలంగాణకు 41.68 అని, అదే విద్యుత్ ఉత్పత్తి విషయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి విద్యుత్తు రంగంలో సంక్షోభం రావచ్చేమోనని దృష్టిలో పెట్టుకొని 53.89 తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్తు విభజన చట్టంలో న్యాయం జరగాలని చెప్పి చేయడం జరిగింది. ఆ చర్యల వల్ల యుపిఏ ప్రభుత్వం పునర్విభజన చట్టంలో ప్రత్యేకంగా విద్యుత్తు రంగంలో మన తెలంగాణకు అన్యాయం జరుగుతుందని, జనాభా నిష్పత్తిని కాకుండా ప్రత్యేకంగా విద్యుత్తు రంగాన్ని దృష్టిలో పెట్టుకొని, ఆనాడు తీసుకున్న చర్యల వల్ల 1800 మెగావాట్ల కరెంటు అదనంగా తెలంగాణ రాష్ట్రానికి వచ్చింది. ఇవన్నీ కూడా ఎంతో సెన్సిటివ్ ఇష్యూస్ అని, జాగ్రత్తగా తీసుకోవాల్సిన నిర్ణయాలు కాబట్టి, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వమైనా, యుపిఏ ప్రభుత్వమైనా ముందు చూపుతో రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, నిర్ణయాలు తీసుకొని ముందుకెళ్లడం జరిగింది. ఈ తెలంగాణ రాష్ట్రంలో రైతులకు కరెంటు కష్టాలు లేకుండా కాపాడేందుకు ఆలోచన చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలుపుతున్నాను. అటువంటిది ఈరోజు ప్రతిపక్షంలో ఉన్న నాయకులు, ఇక్కడ నిర్ణయాలు తీసుకున్న పెద్దమనిషి Leader of the opposition సభలో లేడు. ముఖ్యమంత్రిగా నిర్ణయాలు తీసుకొని ఒక ముఖ్యమైన సబ్జెక్టుపై చర్చ జరిగినప్పుడు కనీసం Leader of the opposition సభలో ఉంటే, ఆయన తీసుకున్న నిర్ణయాల వల్ల జరిగిన నిర్వాకం ఏ విధంగా జరిగింది? ప్రజలకు, వినియోగదారులకు, విద్యుత్తు సంస్థలకు ఏ విధంగా నష్ట ం జరిగింది? ఈ నష్టాల ఊబిలోకి ఎందుకు నెట్టబడ్డాయనే విషయాలు మేము చెప్పుకునే అవకాశం, వారు వినేందుకు అవకాశం ఉండేది. మన దురదృష్టం ఏమిటంటే, మీ నాయకుడు రాలేదేంటి అని అంటే మీ స్థాయికి వారు అవసరం లేదు మేమే కావాలని మీ సైడ్ నాయకులు అంటున్నారు. అధ్యక్షా, వీరి స్థాయి ఏందో మరి పదేళ్ళలో కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వీళ్ళ స్థాయి ఏంది? మంత్రులు, ఎంపిలు, అధికారుల మాట ఎవరైనా విన్నారా? no appointment, ఒంటెద్దు పోకడ. నిజం ఉన్నది ఉన్నట్లు అట్ల కాదు, ఇట్లా అని చెప్పే అవకాశం వీళ్ళకు ఎవరికైనా వారు ఇచ్చారా అధ్యక్షా? అంత దమ్ము, ధైర్యం వీళ్ళకు లేదు, ఆయన వినేవాడు కూడా కాదు. అటువంటి

పరిస్థితుల్లో పెద్దమనిషి ఎల్ఓపిగా ఉండి కూడా సభకు రాకుండా ఒక ముఖ్యమైన సబ్జెక్ట్‌పై చర్చ జరిగినప్పుడు లేకుండా...., మరి సభకే రానప్పుడు ఆయన Leader of the opposition గా ఎందుకు ఉండాలి? ఆయన అవసరం లేదని వీళ్ళే అంటున్నారు. మరి మీరే ఎవరో ఒకరు సీనియర్ సభ్యుడు Leader of the opposition కండి. ఆయన అవసరం లేనప్పుడూ, సభకే వద్దనుకున్నపుడు ఆ పొజిషన్‌లో ఆయన అవసరం ఏముంది? సభలో ఉండాలి అధ్యక్షా. రావాలి. ఆయన చేసిన మంచి పనులుంటే చెప్పాలి.

ఆరోజు రైతులు 2004 లో ఆశీర్వదించినట్లు, మళ్ళీ 2023లో కూడా రైతుల నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే, మా ప్రయోజనాలు మమ్మల్ని కాపాడుతుందన్న నమ్మకంతో రైతులు మాకు అధికారమిచ్చారు. అంటే రైతులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మీద, కాంగ్రెస్ పార్టీ మీద, రాహుల్ గాంధీ మరియు సోనియా గాంధీ గారి నాయకత్వం మీద అంత నమ్మకం ఉంది. ఈనాడు మేము అధికారంలోకి వచ్చాము. వచ్చినప్పుడు మేము ఏం చెబుతున్నాము, మేము తీసుకున్న నిర్ణయాలు ఏమిటి? పదేళ్ళు ప్రజలు మీకు అవకాశం ఇస్తే, మీరు ఎటువంటి పొరపాట్లు చేశారో దానిమీద కూడా ముఖ్యమంత్రి గారు కమిషన్ ఏర్పాటు చేశారు. మళ్ళీ సుప్రీంకోర్టు ఇన్‌వాల్వ్ అయ్యి కొత్త జడ్జీని కూడా అపాయింట్ చేయమన్నారు. ఎంక్వైరీ చేస్తున్నాము. కానీ, మేము చేప్పే మంచి ఏమైనా ఉంటే, మీ సూచనలు కూడా ఇవ్వండి, మీరు ఏదైనా మంచి చెబితే వింటాం, మీరు కూడా ఓపికతో వినండి, సమర్థించండి, support as an opposition, ప్రజలకు మేలు చేసే, కరెంటు విషయంలో, విద్యుత్తు అనేది Domestic, Industrial, Commercial, Agriculture,4 sectors ను కాపాడ వలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉంది. కరెంటు లేనిది పది నిమిషాలు కూడా ఉండలేము. గంటసేపు నీళ్ళు తాగకుండనైనా ఉంటాము కానీ, కరెంటు లేకపోతే ఈ హౌస్‌ను ఐదు, పది నిమిషాలు కూడా కొనసాగించలేము. ఏ పనిలో ముందుకు పోలేము. అటువంటి కరెంట్ విషయంలో మీరు తీసుకున్న నిర్ణయాల గురించి చెబితే బాగుంటుంది. కొంచెం frustrationలో ఉండకండి. బయట కూడా ప్రెస్‌మీట్లు పెట్టి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు. చేసిన తప్పులు చాలవని చెప్పి ఉల్టా..., ఇంకా మేము విద్యుత్తు రంగాన్ని ఏ విధంగా నష్టాల ఊబి నుండి బయటకు తీసుకొచ్చి గాడిలో పెట్టి వినియోగదారులందరికీ తక్కువ ధరకు కరెంటు ఇవ్వాలని మేము ఆలోచన చేసి ఒక positive thinking, constructive thinkingతో ముందుకు పోతున్నాము. ఒకవేళ మీరేమైనా mistake చేస్తే, తప్పును ఒప్పుకోండి. మేము ఏమైనా తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే మాకు చెప్పండి. మేము hundred percent follow అవుతాము. కానీ, అది లేదు. మరి ఎందుకు అంత frustration. ఆ frustration లో ఉండి ఇంకా నష్టం చేయాలని చూస్తున్నారు. సభలో గాని, బయట గాని, దయచేసి ప్రతిపక్ష సభ్యులందరిని కూడా ఏం కోరుతున్నానంటే, గౌరవ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి గారు గతంలో విద్యుత్తు శాఖా మంత్రిగా పనిచేశారు. నిన్న వారు ప్రెస్‌మీట్ పెట్టారు. వారంటే గౌరవం ఉంది. సీనియర్ నాయకులు వారు. కానీ, ముఖ్యమంత్రి గారిపై, ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం ఎందుకు? అవసరమా అధ్యక్షా. పదేళ్ళ పాటు మీకు అవకాశం వస్తే మంచి పనులు చేశారు. విద్యుత్తు రంగంలో కావచ్చు, ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం విషయంలో కావచ్చు కొన్ని తెలిసి తెలియక తప్పులు చేశారు. అది ప్రజలందరికీ అర్థమైంది. మిమ్మల్ని అక్కడ పంపించారంటేనే అర్థం ఏమిటి? ప్రజలు మార్పు కోరుకున్నారు. మేము అనుకున్న స్థాయిలో అభివృద్ధి, న్యాయం జరగలేదు, తెలంగాణ వచ్చిన తరువాత కూడా బ్రతుకులు మారలేదు కాబట్టే, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి మిమ్మల్ని ఇటు ప్రక్క కూర్చోపెట్టారు. దాన్ని బ్రాడ్‌గా ఆలోచించి అర్థం చేసుకొని ఇప్పుడు మీరు ప్రతిపక్షంలో ఉండి ఏ విధంగా ఒక ఉత్తమ విమర్శకులుగా ఉండి ఈ ప్రభుత్వానికి ఏ విధంగా సహకారం అందించాలో ఆలోచించాలి తప్ప, ప్రతి దానిని మీరు మేము చెప్పిన దాన్ని పొలిటిసైజ్ చేసి రాజకీయ ప్రయోజనాల కోసం ఈ సభను వాడుకోవద్దు.

ఈ సభలో ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి ఎప్పుడు కూడా ఉపన్యాసాలిచ్చి, ఆచరణకు, అమలుకు సాధ్యం కాని మాటలు కూడా చెప్పడం ఇంతవరకు మేము చేయలేదు. బడ్జెట్‌లో కూడా గౌరవ ఉపముఖ్యమంత్రి గారు మా పవర్ మినిస్టర్ పవర్ సెక్టార్‌కు రూ.16 వేల కోట్లు పెట్టి, తప్పకుండా రైతులకు, అన్ని వర్గాల వారి ప్రయోజనాలను కాపాడి, ఈ power sectorను కూడా కాపాడి గాడిలో పెడతామని చెబుతున్నారు. అధ్యక్షా, మీరు ఈ రోజు చాలామంది మాట్లాడేది ఉందని తక్కువ సమయం తీసుకోవాలన్నారు. ఏం బాధలేదు అధ్యక్షా. ఎందుకంటే మిగతా సభ్యులు మాట్లాడాలి కాబట్టి, నేను ఎక్కువసమయం తీసుకోను. very very very important power sector, power sectorలో గత పదేళ్ల కాలంలో పెద్ద నిర్ణయాలు.. ఉదాహరణకు వీళ్ళు భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను మొదలు పెట్టి ఉంటారు. మేము ఇంతకు ముందు చెప్పినట్లు 2,960 మెగావాట్ల ప్లాంట్లు తెలంగాణ వచ్చేనాటికి ప్రాసెస్‌లో ఉన్నాయి. ప్రాగ్రెస్‌లో ఉన్నాయి అది మేము చేశాము, మేము చేశామని చెప్పుకుంటున్నారు. పర్వాలేదు చెప్పుకోనివ్వండి. ఏం కాదు మంచిపని చేశాము. మేము మొదలు పెట్టిన పనులు, మేము ఇల్లు కట్టిన తరువాత సున్నమేసి, మేమే ఇల్లు, ఎయిర్‌పోర్టు కట్టాము, అవుటర్ రింగు రోడ్డు మేమే చేశాము అన్ని మేమే చేశాము, పవర్ ప్లాంట్ కూడా మేమే కట్టామని చెబుతున్నారు. మేము మొదలుపెట్టి 90% పూర్తైన కల్వకుర్తి ప్రాజెక్టు, కొన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు కూడా మేమే చేశామని మాట్లాడుతున్నారు. పర్వాలేదు. దీని విషయంలో మేము dispute చేయదలచుకోలేదు. మా ప్రభుత్వంలో మొదలు పెట్టి దాదాపుగా పూర్తి కావచ్చిన పవర్ ప్రాజెక్టులు వంటివి పూర్తి చేస్తే మంచిదేనని తెలుపుతున్నాను.

10.30 ఉ. రాష్ట్రానికి మేలు జరిగింది కాబట్టి మేము దాన్ని ఏమి వివాదం చేయడం లేదు. కానీ, మీరు అధికారంలోకి వచ్చిన తరువాత మొదలు పెట్టిన పవర్ ప్లాంట్లు, ముఖ్యంగా పవర్ సబ్జెక్ట్‌లో భద్రాద్రి పవర్ ప్లాంట్ ఒకటి ఉన్నది. ఆ ప్లాంట్ కన్‌స్ట్రక్షన్ మొదలుపెట్టే సమయానికి మార్కెట్‌లో సూపర్ క్రిటికల్ టెక్నాలజీ అందుబాటులో ఉంది. దాన్ని కాదని అందులో వాడిన turbines, generators, Boilers అన్ని పదిహేను సంవత్సరాల క్రింద India Bull Company తయారు చేసినవి వాడారు. ఆ కంపెనీ మూతపడడం వల్ల కాలం చెల్లిన వాటిని వినియోగించడం వల్ల ఎటువంటి సమస్యలు వచ్చాయంటే, ఈ మధ్యన నేను ఒక రిపోర్టు చదివాను. సంబంధిత చీఫ్ ఇంజనీర్ గారు, ఆ ప్లాంట్ హెడ్ పైఅధికారులకు రాసిన లేఖలో 270 x4 యూనిట్స్ 1080 మెగావాట్స్ పవర్ ప్లాంట్‌లో నాలుగు యూనిట్లుంటే, ఔట్ డేటెడ్ టెక్నాలజీ వాడడం వల్ల ఎప్పుడూ ఏదో ఒక యూనిట్ తరచుగా షట్ డౌన్ అవుతుంది. మళ్ళీ లేటెస్ట్ టెక్నాలజీ అందుబాటులో ఉంది. ప్రాజెక్ట్ కాస్ట్ పెరగడం వల్ల వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అయినా గానీ ఈ రోజు రెండు సంవత్సరాల క్రింద మొదలైన ప్లాంట్. ఇది రెండు సంవత్సరాల క్రింద మొదలు పెట్టిన ప్లాంట్‌లా పని చేయడం లేదని సి.ఈ గారి రిపోర్ట్‌లో రాశారు. 10 నుండి 15 సంవత్సరాల క్రింద కన్‌స్ట్రక్షన్ చేసిన ప్లాంట్‌లాగా పని చేస్తుందని అన్నారు. అంటే ఎప్పుడూ ఏదో ఒక ప్రాబ్లమ్ మెయింటెనెన్స్ ప్రాబ్లమ్ వస్తుందని క్లియర్‌గా, అఫీషియల్‌గా లెటర్ ఇవ్వడం జరిగింది. అంటే బాధ్యతారహితంగా తీసుకున్న నిర్ణయాల వల్ల క్యాపిటల్ కాస్ట్ 7 వేల 290 కోట్ల రూపాయలు అయితే 10 వేల 616 కోట్ల రూపాయలకు పెరిగింది. అంటే 43 శాతం ఇంక్రీజ్ అయింది. పోనీ డబ్బులు ఎక్కువ పెడితే పెట్టారు మంచిగా కూడా కట్టలేదు. డబ్బును, ప్రజల సొమ్మును వృధా చేయకూడదు. ప్రతి రూపాయి ఆలోచించి ఖర్చు పెట్టాలి. అదే మన సొంత కుటుంబమైతే ఉన్న ప్రతి పైసకు సంబంధించి ఏ విధంగా ఆలోచించి ముందుకు పోతామ నేది గమనించాలి. ఈ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆనాటి ప్రభుత్వము దాదాపు వెయ్యి మంది ఆత్మబలిదానాలు చేసుకున్న తెలంగాణలో ఈ ప్రజా సొమ్మును ఎంతో బాధ్యతారహితంగా నిర్ణయాలు తీసుకొని వృధా చేశారు అధ్యక్షా. ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం కాపాడాల్సిన ప్రతి పైసాను ఈ ప్రభుత్వం, ప్రభుత్వ

సొమ్మును విచ్చలవిడిగా ఖర్చు చేశారు. బిహెచ్ఎల్‌కు నామినేషన్ బేసిస్‌లో వర్కులు ఇచ్చారు. ఎక్కువ రేటులో ఇచ్చేసి అది ప్రభుత్వ సంస్థ అన్నారు. బిహెచ్ఎల్ ద్వారా వాళ్ళ మనుషులకు వాళ్ళు అనుకున్న మనుషులకు ఎక్కువ రేట్లకు సబ్ కాంట్రాక్ట్‌లు ఇచ్చారు. బిహెచ్ఎల్ వర్కు తరువాత ఉన్న బ్యాలెన్స్ వర్కులను జెన్‌కో ద్వారా పారదర్శకత లేకుండా, టెండర్ సిస్టం ప్రాసెస్ ఫాలో కాకుండా, ఇష్టమున్న వ్యక్తులకు, ఇష్టమున్న రేట్లకు ఇచ్చేసి అడ్డగోలు వ్యవహారం చేశారు. మరి మాట్లాడవద్దంటే ఏట్లా. మేము మంచి పనులు చేయాలని ఉన్నాము. ఒక కన్‌స్ట్రక్టివ్ థింకింగ్‌తో ముందుకు పోవాలని ఉన్నాము. మేము మంచి పనులు చేసే ప్రక్రియలో భాగంగా గత ప్రభుత్వం చేసిన నిర్వాకాన్ని కూడా ఎక్కడెక్కడ తప్పులు జరిగాయి, ఎందుకు జరిగాయి, కావాలని స్వార్థ పూరిత రాజకీయాల కోసమో, సుఖం కోసమో, సెల్ఫిష్‌నెస్ కోసం చేసిన తప్పుల్ని ఈ తెలంగాణ సమాజానికి, ప్రజలకు మీ ద్వారా తెలియజేయాల్సిన అవసరం మాకు ఉంది. ఈ రోజు ఈ రాష్ట్రంలో మేము అధికారంలోకి వచ్చిన తరువాత మేము ఎన్నో బాధలు పడుతున్నాం. కిరీటం వచ్చిందని మేము సంతోషపడడం లేదు అధ్యక్షా.

ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, బాధ్యతగా ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి విషయంలో చిన్న విషయమైనా సరే చాలా ఆలోచించి నిర్ణయాలు తీసుకొని ముందుకుపోతున్న తరుణంలో వాళ్ళు చేసిన నిర్వాకం గురించి మేము ప్రజలకు చెప్పకపోతే అది మా తప్పు అవుతుంది. మేము చేతగాని వాళ్ళమవుతాము. మేము చెప్పలేని వాళ్ళమవుతాము. గత ప్రభుత్వం చేసిన పాపాలు, మంచి పనులు కూడా చెబుతాము. వాళ్ళు చేసిన మంచి పని ఏదైనా ఉంటే కూడా మేము చెబుతాము. కేసీఆర్ కిట్ ఇచ్చారంటే బాగుందని చెప్పాము. వాళ్ళు కూడా కొన్ని విషయాలు మెచ్చుకున్నారు. రాజశేఖర్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం బాగుందని కేసీఆర్ గారు మెచ్చుకున్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ గారిని మెచ్చుకున్నారు. దేవత అని అన్నారు. కానీ మేము కూడా మీరు చేసిన నిర్వాకం వల్ల జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరిస్తాం. తప్పకుండా ఏదైతే కమిషన్ ఏర్పాటు చేశారో త్వరలోనే కొత్త జడ్జీ అపాయింట్‌మెంట్ జరిగి కంప్లీట్‌గా ఇన్వెస్టిగేషన్ అవుతుంది. అందులో ఎటువంటి అనుమానం లేదు. వాళ్ళు సభలో గొడవ చేసి, బయట మాట్లాడినంత మాత్రాన చేసిన పాపాలను కడుక్కోవడం అంత ఈజీ కాదు.

అధ్యక్షా, మా జిల్లాలోని యాదాద్రి పవర్ ప్లాంట్ గురించి మీ అందరికి తెలుసు. అది ఎంత పెద్ద తప్పుడు నిర్ణయం అంటే, జనరల్‌గానైతే థర్మల్ పవర్ ప్లాంట్ పిట్ హెడ్ అంటే కోల్‌మైన్ పక్కన, దగ్గరలో పిట్ హెడ్‌లో మామూలుగానైతే థర్మల్ పవర్ ప్లాంట్‌ను పెడతారు. ప్రపంచంలో ఎక్కడైనా సరే కోల్ థర్మల్ ప్లాంట్ ఎక్కడ పెడతారంటే మైన్ పక్కన పెడతారు. దామరచర్ల మిర్యాలగూడ దగ్గర 250 కిమీల దూరాన ఆనాటి ప్రభుత్వం పవర్ ప్లాంట్‌ను పెట్టాలనే నిర్ణయం ఎందుకు తీసుకున్నారో ఇప్పటి వరకు కూడా మాజీ ముఖ్యమంత్రి గారు వివరణ ఇవ్వలేదు. అధ్యక్షా, అది చాలా పెద్ద విషయం. ఎందుకంటే 2018వ సంవత్సరంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆనాడు నేను అసెంబ్లీలో చెప్పడం జరిగింది. ఓపెన్ మార్కెట్‌లో తక్కువ ధరకు కరెంట్ దొరుకుతుంది, మీరు వేల కోట్ల రూపాయలు ఎక్కువ రేటు వడ్డీకి తీసుకువచ్చి ఈ పవర్ ప్లాంట్ కడితే వినియోగదారుల మీద ఎక్కువ భారం పడుతుందని, రాష్ట్రం కూడా అప్పుల పాలయ్యే అవకాశం ఉందని, దయచేసి ఆ యాదాద్రి పవర్ ప్లాంట్ విషయంలో మళ్ళీ ఒకసారి పునరాలోచించాలని చెప్పాను. అప్పటికే ఆ ప్రాజెక్టు స్టార్ట్ చేశారు. అన్ రికార్డు నేను అసెంబ్లీలో మాట్లాడాను. అధ్యక్షా, ప్లాంట్ అనుకున్న సమయానికి పూర్తి చేయలేదు. తప్పుడు ప్లేస్‌లో పెట్టడానికి నిర్ణయం తీసుకున్నారు. మూడు సంవత్సరాల టైం లిమిట్ అనుకుంటే ఇప్పటికి మొదలు పెట్టి దాదాపు పది సంవత్సరాలైంది. ఇప్పటి వరకు వినియోగంలోకి రాలేదు. 25 వేల కోట్ల రూపాయలు అనుకున్న ప్రాజెక్టు కాస్ట్ 36 వేల కోట్ల రూపాయలకు వెళ్ళింది. అంటే డిలే అవ్వడం వల్ల 11 వేల కోట్ల రూపాయలు ఆ ప్రాజెక్టు కాస్ట్ పెరిగిపోయింది. అధ్యక్షా, అందులో కూడా బిహెచ్ఈఎల్‌కు

20 వేల కోట్ల రూపాయల వర్కులు నామినేషన్ బేసిస్‌లో ఇచ్చారు. దాని దగ్గర సబ్ కాంట్రాక్టర్లు వాళ్ళ మనుషులే ఉన్నారు. మిగతా బ్యాలెన్స్ వర్క్ను మొత్తం కూడా జెన్‌కో ద్వారా విచ్చలవిడిగా దానికి ఒక లెక్క లేదు, పత్రం లేదు, కాంట్రాక్టర్లకు ఇష్టమొచ్చినట్లుగా ఇచ్చారు. అది మాజీ మంత్రి గారు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా నాకు అర్థమైన విషయం చెబుతున్నాను. అంటే పారదర్శకత లోపించి ఒక కరెక్ట్ ప్రాసెస్‌లో మాత్రం టెండర్ ప్రక్రియ జరగలేదు. డబ్బులు పోయాయి. అప్పుల పాలు అయింది. కరెంట్ రాలేదు. మరి ఎవరు భరించాలి అధ్యక్షా. ఈ రోజుల్లో ఎంత లేటెస్ట్ టెక్నాలజీ వస్తుందంటే, కొత్తగా పవర్ గురించి, ఎనర్జీ గురించి ఆలోచించే ఎవరూ కూడా థర్మల్ వైపు మొగ్గు చూపించడం లేదు. ముఖ్యంగా ఆ ప్లాంట్ పెట్టేటప్పుడు ఇంకొక విషయం కూడా చెప్పారు. యుపిఏ ప్రభుత్వం చెప్పిన రాష్ట్ర పునర్విభజన చట్టంలో రామగుండంలో 4000 మెగావాట్ల పవర్ ప్లాంట్‌ను తెలంగాణ కోసం ఏర్పాటు చేయాలని చాలా క్లియర్‌గా ఉంది. అప్పటికి 1600 మెగావాట్ల పవర్ వచ్చిన తరువాత మిగతా 2400 మెగావాట్లు కూడా మీకు కావాలా అని నిన్న కూడా కిషన్ రెడ్డి గారు మాట్లాడారు. నేను పేపర్‌లో కూడా చదివాను. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్‌టిపిసి 2400 మెగావాట్లు పవర్ మీకు కావాలా లేదా ఇతర రాష్ట్రాలకు ఇవ్వాలా అని ఇప్పటికి నాలుగు సార్లు లేఖ రాశారు. దానికి జవాబు చెప్పలేదు. యాక్చువల్‌గా అయితే ఎన్‌టిపిసి వాళ్ళు అప్పు తెచ్చుకొని, ఖర్చు పెట్టి, వాళ్ళు డబ్బు తెచ్చుకొని కట్టి, 2400 మెగావాట్లు పవర్ మనకు ఇస్తామంటే వద్దని అప్పు తీసుకొచ్చి యాదాద్రి పవర్ ప్లాంట్ కట్టారు. కానీ మొదలు కాలేదు. మన పునర్విభజన చట్టంలో ఉన్నది, పవర్ వస్తుంది, వాళ్ల డబ్బుతో వాళ్ళు కడ్తామని అంటున్నారు, వాళ్ళ డబ్బుతో వాళ్ళు కడ్తామని అంటున్నారు, రామగుండం మైన్ ఏరియాలో ఉంది, ఇంత కష్టపడి యాదాద్రిలో కట్టవల్సిన అవసరమేమి ఉంది.

అధ్యక్షా, కొన్ని వేల కోట్ల ప్రజా ధనం వృధాగా ఖర్చు అయి, వినియోగదారుల మీద, మన విద్యుత్తు సంస్థలన్నీ నష్టాల్లోకి పోయి డోల్‌డ్రమ్‌లో పడిపోతుంటే మాకు బాధ అనిపించదా అధ్యక్షా. చెప్పడం ధర్మం కదా అధ్యక్షా. మీ ద్వారా తెలంగాణ ప్రజలు కూడా ఒకసారి ఆలోచించాలి. ఆనాడు ఉన్న ముఖ్యమంత్రి ఏమనుకున్నారో ఈ రాష్ట్రానికి నేను రాజుని, నా తరువాత నా కొడుకు, ఒక మోనార్క్‌లా ఫీల్ అయ్యారు. ఎవరూ మాట్లాడేది లేదు, నా నిర్ణయం ఫైనల్, మేమెవ్వరి మీద డిపెండ్ అవ్వము, ఇది భారత దేశంలో అంతర్భాగం కాదు, తెలంగాణ రాజ్యానికి నేను రాజును అనే ఫీలింగ్‌లో నిర్ణయాలు తీసుకున్నారు. నిజంగానే అధ్యక్షా, ఈ యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్ణయం, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్ణయం మాత్రం 100 శాతం ఆయన ఆలోచన ప్రకారం నడిచింది తప్పితే లేకుంటే ఈ రోజు సభలో వేరే వాళ్ళు మాట్లాడతామంటే మరి మాకు కూడా సభలో ఉండాలని అనిపిస్తుంది. ఎల్ఓపిగా ఉన్నప్పుడు సభలో ఉండాలి. మా మాటలు కూడా వినాలి, జవాబు చెప్పాలి, జవాబు చెప్పాల్సిన బాధ్యత ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉన్న కేసీఆర్ గారి మీద మాజీ ముఖ్యమంత్రి గారి మీద ఉన్నది. ఆయన తెలంగాణ ఉద్యమంలో ఉన్నప్పుడు పార్టీలు వేరైనా ఆనాడు పార్లమెంట్ సభ్యులుగా మేమందరం కలిసి తెలంగాణ కోసం కోట్లాడి, తెలంగాణ రాష్ట్రం కోసం, తెలంగాణ ఉద్యమం కోసం కోట్లాడుతున్నాడని చెప్పి ఆయన డైరక్షన్‌లో కూడా పని చేయడం జరిగింది.

10.40 ఉ. కానీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కాదని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ గారికి అధికారం కట్టబెట్టినా బాధ పడలేదు. కానీ గడచిన పదేండ్ల పరిపాలనా కాలంలో అహంకారపూరితమైన నిర్ణయాలు తీసుకొని, బాధ్యతారహితంగా నిర్ణయాలు తీసుకోవడం వలన రాష్ట్రం అప్పులపాలై ప్రజలు కష్టాలు పడే పరిస్థితి వచ్చింది. ఈరోజు జీతాలు ఇవ్వలేని పరిస్థితి, డబ్బులు ఇవ్వలేని పరిస్థితి ఉన్నది. రాష్ట్రంలో టెండర్లు వేస్తే ఒక కాంట్రాక్టర్ కూడా రోడ్ వర్క్ టెండర్ వేయమంటే నేను వేయనని అంటున్నారు. ఎందుకంటే బిల్లులు రాక రెండు, మూడు సంవత్సరాలైందని ఎవరు కూడా ముందుకు

రావడం లేదు. మొత్తం వ్యవస్థ కుప్పకూలిపోయింది. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రానికి ఒక కాంట్రాక్టరు లేడు, ఒక డిపార్ట్‌మెంట్ లేదు. ఏ డిపార్ట్‌మెంట్‌కు వెళ్లినా వేల కోట్లరూపాయలు బాకీలున్నాయని చెబుతున్నారు. వాళ్లందరికి ఏం సమాధానం చెప్పాలి? గత పదేండ్లపాటు ప్రభుత్వాన్ని ఎలా నడిపించారు? ఒక ఫ్యామిలీ రూల్ మాదిరిగా వాళ్లకొక్కరికే పవర్ ఉన్నట్లు చేశారు. ఆనాడు ప్రభుత్వంలో ఉన్నప్పుడు మంత్రులు, ఎంపీలే కాక ఐఏఎస్ ఆఫీసర్లతో కాళ్లు మొక్కిచ్చిన చరిత్ర వాళ్లది. ఇదేనా ప్రజాస్వామ్యమంటే, ఇందుకోసమేనా తెలంగాణ రాష్ట్రం వచ్చింది. ఐఏఎస్ ఆఫీసర్లు కాళ్లు మొక్కుతారా? ఆఫీసర్లతో కాళ్లు మొక్కించుకుంటారా? బ్యూరోక్రాట్స్‌తో కాళ్లు మొక్కించుకునే చరిత్ర వాళ్లది. ఇది ఎంత బాధాకరమంటే.. నిజంగా ఆ అమరవీరుల ఆత్మలు క్షోభిస్తుండవచ్చు. మేము కోరుకునే తెలంగాణ, ప్రజలు కోరుకునే తెలంగాణ ఇది కాదు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకుల కోసం ఇవ్వలేదు. ఈ తెలంగాణ ప్రజల బ్రతుకులు బాగుపడాలని, ఈ పవర్ సెక్టార్‌లో రైతులు కానీ మరెవరు కానీ అన్యాయానికి గురి కావద్దని తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగింది.

మరో నిర్వాకం గురించి చెబుతాను. ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం.. అధ్యక్షా, నేను మాట్లాడటం మొదలుపెట్టి ఇప్పటికే 15 నిమిషాల సమయం అయిపోయింది. అంటే వాళ్లు చేసిన పాపాల గురించి చెప్పాలంటే గంటలు, గంటలు మాట్లాడవచ్చు. నిజంగా చెప్పాలంటే గుండె తరుక్కుపోతుంది, బాధ అనిపిస్తుంది. ఆవేదనతో, బాధతో మాట్లాడుతున్నాను తప్ప వాళ్లను నిందించాలని, విమర్శించాలనే ఆలోచన, ఉద్దేశం నాకు లేదు. ఎంతసేపు రాజకీయ ప్రయోజనాల కోసం వాళ్లు నిర్ణయాలు తీసుకున్నారు. అధికారంలోకి ఎలా రావాలి, అధికారాన్ని ఎలా నిలబెట్టుకోవాలి, మళ్లీ అధికారంలోకి ఎలా రావాలి అని రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకున్నారు తప్ప,.. నిజంగా రైతుల మీద ప్రేమ ఉందని, రైతు ప్రభుత్వమని వాళ్లు అంటున్నారు. రైతుల కోసం మీటర్లు పెట్టకుండా కొట్లాడామంటున్నారు. పదేళ్లపాటు మీ నియోజకవర్గంతోబాటు ఇప్పటికీ తెలంగాణ గ్రామాలలో ఇండ్ల మీద కరెంటు వైర్లు ఉన్నాయి. లైన్ షిఫ్టింగ్ చేయమని ప్రతి గ్రామంలో అడుగుతారు. ప్రతి గ్రామంలో లైన్ షిఫ్టింగ్ చేశారా? తెలంగాణలో వారి పదేండ్ల పాలనలో కనీసం గ్రామాలలో ఇండ్ల మీద నుంచి వెళ్లే కరెంటు వైర్లు కూడా షిఫ్టింగ్ చేయలేదు. 50 మీటర్లకు ఒక పోల్ ఉండాలి. పోల్‌కి పోల్‌కి మధ్య 50 మీటర్ల దూరం ఉండాలి. కానీ 80 మీటర్లు, వంద మీటర్ల దూరం ఉండడం వల్ల వైర్లు అంతా కిందకు దిగబడి కరెంటు షాక్ కొట్టి చనిపోతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ప్లాంట్లు కడతామంటున్నారు. అడిషనల్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఇప్పటికి కూడా మా మునుగోడు నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లినా 25కెవి ఉంటే 5హెచ్‌బి మోటార్లు అయిదు నడవాలి. సుమారు ఎనిమిది నుంచి తొమ్మిది ఉంటాయి. 100కెవి ఉంటే 20మోటార్లు నడవాలి 25 నుంచి 30 ఉంటాయి. గత పదేళ్లలో అడిషనల్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఇవ్వలేని దుస్థితి ఉన్నది. ఇండ్ల మీద నుంచి ఉన్న లైన్లను షిఫ్ట్ చేయలేదు. అడిషనల్ పోల్స్ ఇచ్చి కరెంటు కూడా సక్రమంగా రైతులకు సరఫరా చేయలేదు. గ్రామాలలో ఎక్కడ చూసినా అగ్ని ప్రమాదాలు జరిగేవి. ఈ విషయం ఇక్కడున్న సభ్యులందరికి తెలుసు. వాళ్ల వాళ్ల నియోజకవర్గాల్లో రోజూవారి సమస్యల గురించి సభ్యులందరికి తెలుసు.

ప్రజలు కోరుకునేది, రైతులు కోరుకునేది, గృహ వినియోగదారులు కోరుకునేది ఏమిటంటే వారికి నాణ్యమైన కరెంటు కావాలి, సేఫ్ కరెంటు కావాలి. అంటే సేఫ్‌గా కరెంటు కావాలనుకుంటున్నారు. ఇంటి మీదకు ఎక్కితే వైర్లు తాకుతాయి. పిల్లలు ఇంటి మీదకు ఎక్కితే తల్లిదండ్రులు భయపడుతారు. పొలాల దగ్గరకి వెళితే షాక్ కొడుతుంది. మా సొంత చిన్నాన్న అల్లుడు గుడిమల్కాపురంలో ఆదిరెడ్డి అనే మా సోదరి భర్త కరెంట్ షాక్ కొట్టి చనిపోయారు. నేను అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నాను, ఆ డెడ్‌బాడీకి దిక్కులేదు. నేను అక్కడికి వెళ్లే వరకు అధికారులు .. ఆనాడు 2019లో అంటే ఎంత

నిర్లక్ష్యపూరితంగా గత ప్రభుత్వం వ్యవహరించిందనేది అర్థమవుతుంది. రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చామంటున్నారు. మా సోదరుడు వెంకట్‌రెడ్డి గారు స్వయానా సబ్‌స్టేషన్‌కు వెళ్లి లాగ్ బుక్ ఓపెన్ చేసి 14 గంటలే ఇస్తున్నారని రుజువు చేశారు. వాళ్ల పదేళ్ల పాలనలో 24 గంటలు కరెంటు ఇచ్చామని చెప్పుకున్నారు కానీ 24 గంటలు కరెంటు ఇవ్వలేదనే విషయం వాళ్లకు కూడా తెలుసు. అది స్వయంగా మా సోదరుడు వెంకట్‌రెడ్డిగారు సబ్‌స్టేషన్‌కి వెళ్లి రుజువు చేశారు.

వాళ్లు చేసిన మరొక నిర్వాకం ఏమంటే మాజీ మంత్రివర్యులు జగదీష్‌రెడ్డి గారు ఒక్కరే మా జిల్లాకు సంబంధించి ఉన్నారు. ఆయన ఒక్కరిని చూస్తే బాధనిపిస్తుంది. అంతకు ముందు 12 మంది ఉంటే 12 మంది పోయి ఒక్కరయిపోయారు. వెంబడి ఎవ్వరూ లేరు. అంతకు ముందు ఉన్న మా ఎమ్మెల్యేలను కూడా వారి పార్టీలోకి తీసుకొనిపోయారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్ విషయంలో వెయ్యి మెగావాట్లకు పవర్ కొంటామని తక్కువ ధరకు అగ్రిమెంట్ చేసుకున్నారు. ఆ తేదీలన్నీ వివరంగా ఉన్నాయి కానీ సమయం తక్కువ ఉంది కాబట్టి డీటైల్డ్‌గా చెప్పడం లేదు. నేను ఓవరాల్‌గా చెబుతాను. వారి నిర్లక్ష్యపూరితమైన, బాధ్యతారాహిత్య నిర్ణయాల వల్ల వేల కోట్ల రూపాయలు, పవర్‌సెక్టార్ అప్పులపాలయిందని చెబుతున్నాను. మీరు వద్దన్నారని డీటైల్డ్‌గా చెప్పడం లేదు. నేను ఎక్కువ సమయం తీసుకోను, మిగతా సభ్యులు కూడా మాట్లాడాల్సి ఉన్నది. చత్తీస్‌ఘడ్‌లో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ ఎంఓయు సైన్ చేశారు. మళ్లీ ఆ కారిడార్ పవర్ గ్రిడ్ కోసం డబ్బులు కట్టారు. రెండు సంవత్సరాల పాటు ఈ ప్రభుత్వం కరెక్ట్‌గా డీల్ చేయలేదు. అగ్రిమెంట్ టెండర్ అయిన తర్వాత టైమ్‌కు డబ్బులు కట్టలేదు. తక్కువ రేటుకే కరెంటు తీసుకున్నారు. అగ్రిమెంట్‌లోకి ఎంటర్ అయిన తర్వాత సంబంధిత అధికారులు కానీ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు బాధ్యతారహితంగా వ్యవహరించారు. చత్తీస్‌ఘడ్ ప్రభుత్వంతో బాధ్యతాయుతంగా వాళ్లు ప్రవర్తించి ఉంటే బాగుండేది. అది తక్కువ రేటు కరెంటు, వాళ్లు ఎంఓయూ చేసుకొని కూడా కరెక్ట్‌గా డీల్ చేయకపోవడం వల్ల సమయానికి డబ్బులు కట్టకపోవడం వల్ల నష్టపోయాము. డిస్‌ప్యూట్ వచ్చి ఆగిపోయింది. వాళ్లు బయట ఎక్కువ రేటుకు అమ్ముకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నష్టపోయింది. అంటే వారు బాధ్యతగా పని చేయాలనే రెండవసారి ప్రజలు అధికారం ఇచ్చారు తప్ప ఇంత నిర్లక్ష్యంగా పని చేస్తారని ఎవరూ ఊహించలేదు. అప్పుడు స్పీకర్ స్థానంలో మీరు లేరు. మేము ఆరుగురం సభ్యులం మాత్రమే అప్పుడున్నాము. ఇప్పుడు వాళ్లు మాట్లాడుతున్నారు కానీ అప్పుడు మాకు ఒక్క నిమిషం కూడా మాట్లాడటానికి అవకాశం ఇచ్చేవారు కాదు. ప్రాబ్లమ్ చెప్పబోతే .. డీవీయేట్ కావద్దని మైకు కట్ చేసేవారు లేకపోతే అధికారపార్టీ వైపు నుంచి వంద మంది లేచేవాళ్లు. కొన్ని సార్లు నన్ను కొట్టడానికి వచ్చారు. వంద మంది కౌరవుల మాదిరి వారు పంచపాండవులలాగా ఆరుమందిమి మేం ఉంటే నన్ను కొట్టడానికి మీదకు వచ్చారు. అంత దుర్మార్గమైన పరిపాలన నేనెప్పుడూ చూడలేదు.

(బీఆర్ఎస్‌పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

గతంలో నేను ఎంపీగా కూడా పని చేశాను.మా భువనగిరి పార్లమెంట్ ప్రజలు నాకు ఓటు వేసి గెలిపించినందుకు 60 ఏండ్ల కల అయిన తెలంగాణ పోరాటంలో తెలంగాణ ఉద్యమ సమయంలో పార్లమెంట్ సభ్యునిగా తెలంగాణ కోసం మా సహచర ఎంపీలు పొన్నం ప్రభాకర్ మేమంతా కొట్లాడుతుంటే నా జీవితం ధన్యమైపోవడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని అనుకున్నాను కాని వచ్చిన తెలంగాణ ఈ దుర్మార్గుల చేతుల్లోకి వెళ్లి ఇంత నాశనం చేస్తారని మాత్రం నేను అనుకోలేదు.

(ఈ దశలో బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నన్ను మీరు అన్న మాటలు గత రికార్డులు తీయించి చూపిస్తాను. నన్ను ఎన్ని మాటలన్నారంటే నేను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన నాయకుడిని, పార్లమెంటు సభ్యుడిని, నాకు మూడు హౌస్‌లలో మాట్లాడిన అనుభవం ఉన్నది. పార్లమెంటులో, కౌన్సిల్‌లో,

అసెంబ్లీలో అనుభవమున్న వ్యక్తిగా ఉండి నేను ఎందుకు తప్పు మాట్లాడతాను, నేనొక చదువుకున్న వ్యక్తిని.

10.50 ఉ.

మేము రాజకీయాల్లో ఉన్నది ఎవరి కోసం అధ్యక్షా? ఈ తెలంగాణ ప్రజల కోసం ఉన్నాము.

(కాంట్రాక్టుల కోసం... అని సభ్యులు శ్రీ కె. తారక రామారావు అన్నారు)

ఇంకా కొన్ని రోజులు ఆగితే మొత్తం బయటకు వస్తుంది. సోమేష్‌కుమార్ వచ్చారు. ఆల్‌రడీ ఒకరు జైల్‌లో ఉన్నారు. ఇక ఒకరి తరువాత ఒకరు కుటుంబ సభ్యులంతా పోతరు. నేను కాంట్రాక్టుల కోసం వచ్చినోన్ని అయితే ఇక్కడ ఎందుకు ఉంటా అధ్యక్షా? వాళ్ల వెంబడి 12 మంది ఎమ్మెల్యేలు పోయినప్పుడు నేను కూడా పోతుండేవాడిని. అధ్యక్షా, స్వార్థంకోసం పని చేసేవాణ్ణి అయితే గతంలో ఎమ్మెల్యేగా గెలిచినప్పుడే అందరితోపాటు నేను టిఆర్ఎస్‌లోకి పోయేవాన్ని కాంట్రాక్టుల కోసం అయితే. ప్రజల కోసం, ప్రజల పక్షానా మాట్లాడే గొంతు, తెలంగాణ కోసం కొట్లాడే గొంతు కాబట్టే నేను అక్కడే ఉండి మళ్లీ ఇక్కడకు వచ్చాను. వారు ఆ విషయం మరచిపోవద్దు. వారు ఎన్ని అయినా చెప్పనీయండి. అధ్యక్షా, నన్ను ఓడించేందుకు, వారు అమ్ముడుపోయాడని బదనాం చేశారు. అమ్ముడు పోయేవాణ్ణి అయితే మళ్లీ కాంగ్రెస్‌లోకి ఎందుకు వచ్చే వాడిని అధ్యక్షా. అమ్ముడుపోయానని చెప్పినోళ్లు ఈరోజు తెలంగాణ ప్రజలకు, మునుగోడు ప్రజలకు ఏం సమాధానం చెబుతారు అధ్యక్షా? అమ్ముడుపోయానని బదనాం చేశారు. వారిని అక్కడికి పంపించేందుకు మళ్లీ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను. ఆ విషయంలో క్లారిటీ ఉంది. తెలంగాణ ప్రజలకు కూడా నమ్మకం కలిగింది. వారు ఎంత బదనాం చేసినా, చరిత్రలో చివరకు గెలిచేది ధర్మమే అధ్యక్షా. నా విషయంలో కూడా ధర్మం గెలిచింది. అందులో ఎటువంటి అనుమానం లేదు.

(అప్పుడు బీజేపిలో ఉన్నారు మీరు.. అని సభ్యులు శ్రీ కె. తారక రామారావు అన్నారు)

అధ్యక్షా, మొన్న బీజేపికి ఓట్లు ఏపించింది ఎవరు. అధ్యక్షా, వారు గుండెమీద చేయి వేసుకోవాలి. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో నేను గ్రామాల్లో తిరుగుతుంటే ఎనిమిది, తొమ్మిది గంటల వరకు టిఆర్ఎస్, బీజేపి వారు వేరు, వేరుగా ఉన్నారు. ఎనిమిది, తొమ్మిది, పది, పదకొండు, పన్నెండు, ఒకటి అయ్యేసరికి ఇద్దరు ఒకటే దగ్గర, ఒకటే టెంట్‌లో కూర్చున్నారు. ఏమైందిరా బాబు అంటే, ఇక్కడ టిఆర్ఎస్ గెలిచేటట్లు లేదు, టిఆర్ఎస్ అంటే పబ్లిక్‌లో పోయింది, బీఆర్ఎస్ పార్టీ బతకదు. ఈ తెలంగాణ రాష్ట్ర సమితికి బీఆర్ఎస్ పార్టీ అని ఎప్పుడైతే పేరు పెట్టారో అప్పుడే ఖతం అయిపోయారు. మొత్తం బిజెపికి ఓటు వేయండని చెప్పి పబ్లిక్ మొత్తం ఓపెన్‌గా.... మొత్తం ఏక చత్రాధిపత్యంగా కారు, సారు, 16 అని విర్రవీగినోళ్లకు గుండు సున్న. ఒక్క ఎంపీ సీటు కూడా రాలేదు. సార్ ఎక్కడికి పోయారు? కారు ఎక్కడికి పోయింది? పదహారు ఎక్కడికి పోయింది? ఒక్క ఎంపీ సీటు అయినా రాలేదు, డిపాజిట్‌లు కూడా రాలేదు. అధ్యక్షా, ఒక్క మాట చాలా సీరియస్‌గా ఆలోచించాలి. ప్రతిపక్షసభ్యులు కెటిఆర్ గారికి కూడా చెబుతున్నాను. తెలంగాణ సమాజం ఇచ్చిన తీర్పుని ఒకసారి గుర్తు చేసుకోవాలి. ఏమనంటే, పదేండ్లు పరిపాలించిన ఒక ప్రాంతీయ పార్టీ ఈ భారతదేశ చరిత్రలో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఆరు మాసాల్లో ఈవిధంగా డిపాజిట్స్ రాకుండా ఒక్క సీటును కూడా గెలవలేక పోయారంటే అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎన్ని తప్పులు చేశారు, ఎంత దోచుకున్నారు, ఎంత దుర్మార్గంగా చేశారనేది ఆలోచించాలి.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

గత ముఖ్యమంత్రి గారు మమ్మల్ని గంటలు, గంటలు అక్కడ కూర్చోబెట్టి తాను ప్రసంగం ఇస్తుంటే అక్కడినుండి మేము విన్నాం. ఇప్పుడు కూడా మేము మిమ్మల్ని ఏమీ అంటలేము. మా ఎల్ఓ మినిస్టర్ గారు కూడా అప్పుడు అక్కడే ఉండేవారు. గతంలో వారు ఏమి తప్పులు చేశారు. కనీసం ప్రతిపక్షంలో ఉండి అయినా సరే.... మేము చేసే మంచి పనులకు సహకరించమని కోరుకుంటున్నాము. అధ్యక్షా, పవర్ సెక్టార్ మీద గౌరవ ముఖ్యమంత్రి గారు

కమీషన్ వేశారు కాబట్టి, తొందరలోనే ఎంక్వైరీ పూర్తవుతుంది. ఎంక్వైరీ చేసి ఎవరైతే అవినీతికి పాల్పడి దోషులుగా తేలుతారో వారిమీద చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోక తప్పదు. ఆ విషయంలో మాత్రం మేము కాంప్రమైజ్ కాము.

అధ్యక్షా, నిన్న సభ్యులు జగదీశ్ రెడ్డి గారు ప్రెస్‌మీట్ పెట్టి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే... జగదీశ్ రెడ్డిగారు నాకంటే పెద్దవారు. వారంటే నాకు గౌరవం ఉంది. వారు మంత్రిగా పదేండ్లు పని చేశారు. ప్రతిపక్ష సభ్యులకు గానీ, మాజీ మంత్రి వర్యులకు గానీ ఒకటే విషయం తెలియజేస్తాను. వారికి నా సూచన ఏమిటంటే, వారు అధికారం చూశారు. వారు అధికారం అనుభవించారు. వారిని ప్రతిపక్షంలో ఉండాలని ప్రజలు తీర్పు ఇచ్చారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం చేసే మంచి పనుల విషయంలో, ముఖ్యంగా కరెంట్ విషయంలో, రైతుల విషయంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నూటికి నూరు శాతం కట్టుబడి ఉంది. 24 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను అందించే బాధ్యత మాది. వారు 16 గంటల విద్యుత్‌ను అందిస్తే, రాబోయే రోజుల్లో మేము 24 గంటలు ఉచిత కరెంట్ ఇచ్చి నిరూపించుకుంటాం. గృహాలకు రెండు వందల యూనిట్స్ వరకు ఉచితంగా కరెంట్ ఇస్తాము. ఇప్పటికే దాదాపు 49 లక్షల కుటుంబాలకు 200 యూనిట్స్ లోపు ఉపయోగించుకుంటున్న పేదవారికి ఉచిత పవర్ అందిస్తున్నాము. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వం పవర్ సెక్టార్‌లో సమూలమైన మార్పులు తీసుకువచ్చి, latest technology తో అంటే, pumped storage power plants కొత్తగా వచ్చాయి అవి Cheap power. Solar power, Wind power, Battery power, Hydrogen power.. ఇటువంటి లేటెస్ట్ టెక్నాలజీని ఈ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుపస్తుంది. తీసుకువచ్చి నాణ్యమైన కరెంట్‌ను తక్కువ ధరకు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వం మీద ఉంది. అధ్యక్షా, వారు చేయలేని పనిని మేము చేసి చూపిస్తామని తెలియజేస్తున్నాను. వారు మాకు సహకరించాలని తెలియజేస్తూ, ధన్యవాదాలు.

శ్రీ జి. జగదీష్ రెడ్డి (సూర్యాపేట):- ధన్యవాదాలు అధ్యక్షా, తమరు అవకాశం ఇచ్చారు, చాలా సంతోషం మాట్లాడాలని ఉంది. కానీ, దేనిమీద మాట్లాడాలనేది అర్థం కావడం లేదు. ఎందుకంటే, మాకు పుస్తకాలే పంపలేదు, పుస్తకాలే ఇవ్వలేదు. ఇప్పుడు ప్రొద్దున శాసనసభలోకి వచ్చి సెక్రటరీ గారిని అడిగితే, ప్రొద్దున నాలుగున్నర గంటలకు వచ్చాయని ఇప్పుడు తాను తెచ్చిచ్చాడు. వారేమో రెగ్యులర్‌గా అట్లనే ఇస్తాము. పార్టీ ఆఫీస్ వారు వచ్చి తీసుకుపోతారని చెప్పారు. కానీ, ప్రొద్దున నాలుగున్నర గంటలకు వస్తే ఎవరు వచ్చి తీసుకుపోవాలి, ఎట్లా వచ్చి తీసుకుపోవాలి, మేము దేనిమీద ప్రిపేర్ కావాలి, దేనిమీద ఏమి మాట్లాడాలి మాకు అయితే అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్:- జగదీష్ రెడ్డి గారు, మీ పార్టీకి సంబంధించినవారు బుక్స్ అన్నీ రాత్రే తీసుకొనిపోయారు.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- సార్ వెరీ సారీ సార్. ఇప్పుడు అసెంబ్లీ అటెండర్ వచ్చి ఇచ్చిపోయాడు తప్ప, రాత్రి తీసుకుపోయారనే మాట అబద్ధం. ఇంకోమాట కూడా చెబుతున్నాను. ఒకవేళ ఇదే నిజమైతే ప్రొద్దున నాలుగున్నర గంటలకు బండి లోపలికి వచ్చి తెచ్చిందా? లేదా ఒకసారి ఎంక్వైరీ చేయండి. ప్రొద్దున నాలుగున్నర గంటలకు పుస్తకాలు లోపలికి వచ్చాయా? లేదా. మొత్తం రికార్డ్ ఉంటుంది. గేటు దగ్గర గేటు పాస్,అంతా ఉంటుంది. చేయండి. కానీ, ఈరకంగా సభను అధికారులు కూడా మిస్‌లీడ్ చేస్తే ఎట్లా అధ్యక్షా? మీకు తప్పుడు సమాచారం ఇస్తే ఎట్లా అధ్యక్షా? ఇదేమి పద్ధతి అధ్యక్షా? పొరపాటు జరిగితే జరిగిందని ఒప్పుకోవాలి, చెప్పాలి. ఎల్వో మినిష్టర్ గారు ఇంకోసారి జరగకుండా చూసుకుంటామని చెప్పాలి. కానీ, మీకు అబద్ధపు తప్పుడు సమాచారం ఇచ్చి మీతోని అట్లా చెప్పిస్తే ఇదేమి పద్ధతి అధ్యక్షా? జరుగుతుండవచ్చు, ఒకవేళ ప్రింటింగ్‌లో ఆలస్యం అయి ఉండవచ్చు. కరెంట్ లేకుండా ప్రింటింగ్ ప్రెస్‌లో ఇబ్బంది అయి ఉండవచ్చు. నేను కాదని అనడం లేదు. ఉన్నది ఉన్నట్లు చెప్పాలి గానీ, సభాధ్యక్షుడికే తప్పుడు సమాచారం ఇవ్వడం కరెక్ట్ కాదు కదా అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :- జగదీశ్ రెడ్డి గారు మీ బుక్స్ రాత్రే పంపించాము.

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- దీనిమీద నేను నిలబడి ఉన్నాను. రాలేదు. దీనిమీద నేను నిలబడి ఉన్నాను. అధికారులను సరి చేసుకోమని చెప్పండి. కానీ, ఈ రకంగా మొత్తమే సభను మిస్‌లీడ్ చేసేటట్లుగా... బయట జనం చూస్తున్నారు.

(రేపటివైనా సమయానికి తీసుకురమ్మని చెప్పండి (మైకు లేకుండా సభ్యులు శ్రీ హరీష్ రావు)

మిస్టర్ స్పీకర్:- రేపటివి ఈరోజు నాలుగు గంటలకు..... ఎల్ఓ మినిష్టర్ గారు మీరైనా చెప్పండి.

11.00 ఉ. **శ్రీ డి. శ్రీధర్ బాబు** (మంథని):- గౌరవ హరీష్ రావు గారికి పూర్తిస్థాయిలో తెలుసు. జగదీశ్ రెడ్డిగారు

మాట్లాడారంటే ఒక అర్థముంటుంది. కానీ, హరీష్ రావుగారు మాట్లాడడం సమంజసం కాదు. వారి 10 సంవత్సరాల హయాంలో అనేక సందర్భాలలో.. వారినీ, ప్రశాంత్ రెడ్డిగారిని అడగండి, వారి డిపార్ట్‌మెంట్లకు సంబంధించి ఎప్పుడొస్తున్నాయి? రేపు డిమాండ్స్ అంటే రాత్రి 9 గంటలకు, 10 గంటలకు పెట్టేవారు. నిన్న సెలవు దినముంది. మొన్న సాయంత్రం అన్ని శాఖలకు సంబంధించిన డిమాండ్స్ పెట్టడం జరిగింది.

శ్రీ కె. తారక రామారావు(మైకు లేకుండా):- ఎక్కడ పెట్టారు?

శ్రీ డి. శ్రీధర్ బాబు:- పెట్టడం జరిగింది. మీరెళ్ళిపోతే మేమేమి చేయాలి?

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మీరు ఇంటికెళ్ళిపోతే మేమేమి చేయాలండీ? అధ్యక్షా, డిమాండ్స్‌కు సంబంధించి డిస్కషన్స్ 29, 30 తేదీలో ఉన్నాయి. కంటిన్యూయస్‌గా వస్తూ ఉన్నాయి. డిమాండ్స్‌కు సంబంధించి కంటిన్యూయస్‌గా వస్తూ ఉంటాయి. అది వారికి తెలియంది కాదు. కేవలం, మా హరీష్ రావుగారు ఏమి చేస్తారంటే, లేచి బుల్‌డోజ్ చేసే ప్రయత్నం, దాంతో తికమక చేసి, అందరినీ కన్‌ఫ్యూజ్ చేసే ప్రయత్నం వారు నిరంతరం చేస్తూ ఉంటారు. ఈరోజు కొత్తగా కొందరు సభ్యులు వచ్చి ఉన్నారు కాబట్టి, వారు కూడా ప్రాక్టీసెస్, ప్రొసీజర్స్ సరైన విధంలో నేర్చుకునే విధంగా సలహాలివ్వాలని నేను హరీష్ రావుగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- మన ఎల్.ఏ. మినిస్టర్ శ్రీధర్ బాబు గారంటే మాకు చాలా గౌరవం సార్. మొన్నటి నుండే కొన్ని, కొన్ని పెడుతున్నారు. వచ్చినాయి. నేను రాలేదంటలేదు. అయితే, ఇవాళ డిస్కషన్‌కు పెట్టిన కొన్ని డిమాండ్స్‌కు సంబంధించి మాత్రం నిన్న రాత్రి 9 గంటల వరకు కూడా రాలేదు. అందువల్ల నేనే పర్సనల్‌గా సాఫ్ట్ కాపీని నా ఫోన్‌లోకి తెప్పించుకుని, నేను ప్రింట్ తీసుకోవడం జరిగింది. కొన్ని డిమాండ్స్ మీద అయితే పొద్దున్న నాలుగున్నరకి వచ్చాయి. సరే, నేనెవరినీ నిందించడం లేదు గానీ, ఇలా జరుగుతూ వస్తోంది. నిన్న నేనే పర్సనల్‌గా ఫోన్‌లో మాట్లాడితే, బోనాలున్నాయని చాలామంది లేటుగా వస్తున్నారన్నారు. ఏది ఏమైనా కొన్ని డిమాండ్స్‌కు సంబంధించి మాత్రం రాని మాట వాస్తవం. కొన్ని డిమాండ్స్‌కు వచ్చాయి, కొన్ని సబ్జెక్ట్స్ డిమాండ్స్‌కు సంబంధించి రాలేదు. ఇప్పటికైనా సరే, రేపటి డిమాండ్స్‌కు సంబంధించి మధ్యాహ్నం లోపల పెట్టగలిగితే సభ్యులేమైనా ప్రిపేర్ అవుతారు సార్. థ్యాంక్యూ.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, ఎల్.ఏ. మినిస్టరు గారు మీరెళ్ళిపోతే మేమేమీ చేయలేమన్నారు. వాస్తవానికి మొన్న రాత్రి, ఇక్కడ మీరు సభను పక్కదోవ పట్టించే విధంగా మాట్లాడి, మాకు అవకాశమివ్వకుండా వెళ్ళిపోయిన తరువాత, ప్రెస్ పాయింట్ దగ్గర మా నాయకుడు హరీష్ రావు గారు, మిగతా మిత్రులు వెళ్ళి అక్కడ నిలబడ్డారు, నాకోసం వెయిట్ చేస్తున్నారు. నేనిక్కడ పుస్తకాలు వెతుకుతున్నాను. ప్రతీ పుస్తకాన్ని కూడా వెతుక్కొని, అందరూ పోయిన తరువాత చివరి అటెండరుతో కలిసి నేను వెళ్ళాను. వెళ్ళిపోయారు, మీరు తీసుకోకుండా వెళ్ళారనే మాట కరెక్టు కాదు. మేము దానిమీద సీరియస్‌గా లేముగానీ, దయచేసి మీరు

రేపటికైనా సరిచేసుకోండని చెప్పాం. ఉన్నదున్నట్లు మాట్లాడుతున్నాం తప్ప.., అధికారులది తప్పు అయితే వారి మీద చర్య తీసుకోండి. బండి ప్రెస్‌లో బయలుదేరిన సమయం లాగ్‌బుక్‌లో ఉంటుంది, సెక్యూరిటీ దగ్గర నోట్ చేసి ఉంటుంది... ఇలా అయితే ఎలా అండీ? జరిగితే జరిగుండొచ్చు. అది పెద్ద సమస్య కాదు, మీ దృష్టికి తీసుకొస్తున్నామంతే.

మిస్టర్ స్పీకర్:- ఎల్.ఏ. మినిస్టర్ గారూ..

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, ప్రతీ సందర్భంలో కూడా... వారి ప్రభుత్వంలో కూడా ఒకరోజైతే డిమాండ్స్‌కు సంబంధించి పొద్దున్న ప్లేస్ చేశారు. నేనేమంటున్నానంటే, కొన్ని ప్రభుత్వ శాఖల నుండి డిమాండ్స్‌కు సంబంధించి బుక్స్ సరైన సమయంలో ప్లేస్ చేయలేకపోతున్నారో, వారు తప్పకుండా ముందుగా ప్లేస్ చేసే క్రమంలో చర్యలు చేపడతాం. కానీ, మీ తప్పులూ... మా తప్పులూ... ఈ తప్పుల పరంగానే మాట్లాడదామంటే తప్పకుండా మాట్లాడదాం.

మిస్టర్ స్పీకర్:- జగదీష్ రెడ్డి గారూ..

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, ధన్యవాదాలు. ఎల్.ఏ. మినిస్టర్ గారు ఆ మాట ముందే చెప్పి ఉంటే ఇంతసేపు కూడా మనం చర్చ చేయవలసిన పనిలేదు. ఎందుకంటే, జరుగుతాయని నేను కూడా అన్నాను. జరుగుతూ ఉంటాయి, ఆలస్యమయ్యుండొచ్చు. కానీ, అది చెప్పకుండా అధికారులను తప్పుదోవ పట్టించే పద్ధతిలో మేము సాయంత్రం పంపామనంటే, ఎంత తప్పు మాట సార్ అది. సాక్షాత్తు శాసనసభాపతికే తప్పు చెప్పడం కరెక్టు కాదు కదా. సరే అధ్యక్షా, నాకు అందుబాటులో ఉండే సబ్జెక్టుకే వస్తాను నేను కూడా.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అన్నా, పది రోజులు పెట్టుకుందాం, ఏం పోయింది. మీరు చాలా డెమోక్రటిక్‌గా ఉన్నారు. పదిరోజులు, ఇరవై రోజులు పెడదాం. రోజుకో పద్దు మీద చర్చ పెడదాం. 31 లోపలే చేయాలని మీకు తెలుసు. ఒక పది రోజుల ముందే సమావేశాలు పెడితే ఏంపోయింది? 10వ తారీఖే పెడితే ఏంపోయింది? తప్పేముంది దానిలో? అట్లయితే కష్టం. పదిరోజుల ముందు చర్చ పెడితే ఎవరు కాదన్నారు? మేమంటే అలా చేసినాం. కాబట్టే, ప్రజలు మమ్మల్ని ఇక్కడికి పంపారు. భట్టి గారు నోరు తెరిస్తే, మేము డెమోక్రటిక్, మేము డెమోక్రటిక్.... ఏం డెమోక్రటిక్? ఒక్కటే రోజు 19 పద్దులపై చర్చ పెడితే డెమోక్రటిక్కా ఇది? ఎట్లనండీ?.. ఇక ఆ చర్చలొద్దు, సబ్జెక్టులోకి పోదాం.

అధ్యక్షా, మొదటగా.., మొన్న ఆర్థిక పత్రంపైన మా సభ్యులు హరీష్‌రావుగారు మాట్లాడుతూ, ఒక సందర్భంలో వారు స్పష్టంగా మేము అవసరమైతే రూ. 30 వేల కోట్ల నష్టానికైనా సిద్ధపడ్డాము గానీ రైతాంగానికి మీటర్లు పెట్టడానికి అప్పటి మా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఒప్పుకోలేదని వారు చెప్తుండగా, మధ్యలో ముఖ్యమంత్రి గారు లేచి, హరీష్‌రావుగారు మాట్లాడేది పూర్తి అబద్ధం, మీరేంటో పెద్ద ఫోజులు కొడుతున్నారు, ఊ అంటే మేము త్యాగం చేశామని మాట్లాడుతున్నారు, కానీ, కేసీఆర్ గారూ, మోడీ గారూ ఇద్దరూ కూర్చొని, దావత్తులు చేసుకొని సంతకాలు పెట్టుకున్నారు, నాకు దొరికింది చూడు అనిచెప్పి కొలంబస్‌లాగా, వాస్కోడిగామాలాగా ఒక పత్రం పట్టుకొచ్చారు. అధ్యక్షా, సభలో ఒక ముఖ్యమంత్రి గారు మాట్లాడేటప్పుడు, అది తరువాతనైనా దానిమీద చర్చ కొనసాగుతుంది..., మీకు బలమెక్కువుంది కాబట్టి మీరు అసెంబ్లీలో అవకాశమివ్వకపోయినా బయటనైనా చర్చ కొనసాగుతుందనే ఆలోచన ఉండాలి. ముఖ్యమంత్రిగారు ఏం చదివిన్రు? Installation of smart meters for all the consumers... అని ఇక్కడ other than agriculture consumers అని వదిలేసి, consuming about 500 Units by the end of 31st December, 2018 and the Consumers consuming about 200 Units by the end of 31st December, 2019.... ఇది చదివిండు అధ్యక్షా. ఇది పద్ధతా అధ్యక్షా, ప్రజలను పక్కదోవ పట్టించడం కాకపోతే, సభను పక్కదోవ పట్టించడం కాకపోతే ఏమైతది అధ్యక్షా? మనం వెనకటికి ఒకటే మాట వినేది... ఎవరో మాట్లాడడం వచ్చి, రాక రామునితోక... ఆ తరువాత ...పివరుండిట్లనియె... అనేదాన్ని మన తెలుగు టీచర్లు చెప్పేటోళ్ళు. వ్యాకరణం నేర్పేటప్పుడు వాక్యాలను ఎట్లా

చదవాలో నేర్పేందుకు చెప్పేవాళ్ళు. రావుడితో కుివరుండిట్లనియె అని చెప్పాలా అని మనకు చెప్పిన్రు. ఒకవేళ అది వినుండకపోతే మేమేమీ చేయలేం. అది వాళ్ళ దురదృష్టం. అందుకే, ఈ సభ ద్వారా సభ రికార్డులను సరిచేయాలని మేము కోరుతున్నాము. ఆరోజు మా హరీష్ రావుగారు అదే చెప్పాలనుకుంటే... సరే, సమయాన్ని బట్టి మీరు ఇవ్వలేకపోయారు, ఆరోజు మండలి కూడా ఉందనిచెప్పి... కానీ, ఇప్పటికైనా ఇది సభ ద్వారానే ప్రజలకు పోవాలి కాబట్టి, నేనీ విషయాన్ని స్పష్టంగా చెప్పాను. దయచేసి పెద్దలెవరైనా మళ్ళీ ఇది పునరావృతం కాకుండా చూసుకుంటే మంచిది.

అధ్యక్షా, హరీష్ రావుగారు జనరల్‌గానే చెప్పారు తప్ప, వారు ఏ స్కీముల గురించి చెప్పలేదు. వారు ఉదయ్ స్కీమ్ గురించి. ఉదయ్ స్కీమ్‌లో అప్పటికే భారతదేశంలోని 7 రాష్ట్రాలూ చేరాయి. ఆ ఉదయ్ స్కీమ్‌ని తీసుకొచ్చింది.. కేవలం డిస్కమ్‌ల యొక్క ఆర్థిక పరిస్థితిని పరిపుష్టం చేయడానికే. ప్రత్యేకించి ఉత్తర్ ప్రదేశ్, బీహార్‌లాంటి రాష్ట్రాలలో డిస్కమ్‌లు మొత్తానికే క్లోజ్ అయిపోతున్నాయి, కరెంటు ఇచ్చే పరిస్థితి లేకుండా పోతోంది.. అక్కడుండే కొన్ని ఇబ్బందుల వల్ల బిల్లులు వసూలు చేయలేకపోవడం, మీటర్లు పెట్టలేక పోతున్నాం, పెట్టిన వాటికి బిల్లులు వసూలు చేయలేకపోవడం వల్ల అక్కడ డిస్కమ్‌లు దెబ్బతింటున్నాయి. అటువంటి వాటిని కాపాడాలని నేను ఈ పథకం తెచ్చాను, మిగతా రాష్ట్రాల వాళ్ళు కూడా దీన్ని అప్లై చేసుకోండి, ఇది కేవలం క్రమశిక్షణకి సంబంధించింది తప్ప ఇంకొకటి కాదు అనే మాట చెప్తూ, ఎక్కడైతే బిల్లులు, రీడింగులు తీసుకునే అధికారుల మీద దాడులు జరుగుతున్నాయో, ఆ అవసరం లేకుండా మన డిస్కమ్ హెడ్ ఆఫీసులోనే అక్కడున్న మీటర్ రీడింగ్ కూడా ఇక్కడ నమోదవుతుంది, ప్రధానంగా ఆ అవకాశం మనకి దొరుకుతుంది, రెండవది పిలిఫరేజ్ తగ్గుతుంది, ప్రీపెయిడ్ మీటర్ పెట్టడం ద్వారా ఎంత అవసరమున్నోళ్ళు అంతనే కొనుక్కుంటరు, ముందే డబ్బులు చెల్లిస్తారు కాబట్టి, ఇబ్బంది లేకుండా పోతది, డిస్కమ్‌లకు ఇది ఉపయోగమైతదని చెప్పి, ఆరోజు కేంద్రం ఆ పథకాన్ని తీసుకొచ్చింది. అన్ని రాష్ట్రాలూ చేరాయి, మాకంటే ముందు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్, సిమ్లా రాష్ట్రాలు కూడా చేరాయి. చివరికి మనం కూడా చేరాం. ఆ విషయాన్ని ఆనాడు కూడా చెప్పాం.

11.10 ఉ. చెప్పడమే కాదు రాష్ట్రప్రభుత్వం నుండి రూ.9 వేల కోట్లు డిస్కాంలు తీసుకున్నాం. దానిని కేంద్ర ప్రభుత్వం ద్వారా అన్ని రాష్ట్రాలవారం avail చేసుకున్నాం. ఆ సందర్భంగా ఆ smart meterలకు సంబంధించి, ఉదయ్ స్కీముకు సంబంధించిన ప్రస్తావన చేశాం. కానీ, మేము రూ. 30 వేల కోట్లు వదులుకున్నాం, FRBM 0.5 శాతం అవకాశమున్నప్పటికీ దానిని తీసుకోలేదు, మేము మీటర్లు పెట్టడానికి కేసీఆర్ గారు ఒప్పుకోలేదు, నా తల విరిగిపడినా సరే రైతులకు నేను పెట్టనివ్వనని హరీష్ రావు గారు చెప్పిన సందర్భంలో.. సభ్యులు లేచి ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ ఆ వాక్యాన్ని వదిలేసి చదవడమనేదే దురదృష్టకరం. ఈ విషయం రాష్ట్ర రైతాంగానికి తెలియాలనే నేను ఈ సభ ద్వారా ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను అధ్యక్షా.

మిత్రులు మాట్లాడుతూ పాలసీలన్నీ చేసిన నాయకుడు ఇక్కడ ఉండాల్సి ఉండే, విద్యుత్ రంగం మొత్తం నాశనం అయిపోయింది అన్నారు. మేము 2014కు ముందు 24 గంటలు విద్యుత్తును ఇస్తే, టీఆర్ఎస్ పార్టీ వచ్చిన తరువాత ఈ రాష్ట్రం మొత్తం చీకటయింది, విద్యుత్ రంగమంతా నాశనమైపోయింది అన్నారు. కరెంటు మీరివ్వలేదు, మేము వచ్చినాకనే మొన్ననే మొదలుపెట్టినామని చెప్పి విద్యుత్ శాఖ మంత్రిగారు, ఉపముఖ్యమంత్రి గారు, ఇప్పుడే సభ్యులు కూడా అదే చెప్పారు. మొత్తం ఒక్క కాడ కూడా ట్రాన్స్‌ఫారంలు పెట్టలేదు, పోల్స్ అసలు ఇవ్వలేదు, విద్యుత్తుకు కొత్త కనెక్షన్లే ఇవ్వలేదు, పదేండ్లల్లో ఉన్నవి పీకేశారు, ఇండ్ల నుంచెళ్లి కరెంటు మీరు పెట్టిపోయారు, అందుకే మావోళ్ళు కూడా సచ్చిపోయిన్రు, అనే మాటలు వారు మాట్లాడిన్రు. అధ్యక్షా, నేను authenticగా చెబుతున్నాను, టీఆర్ఎస్ పార్టీ వచ్చిన తరువాత ఒక్కటంటే ఒక్క చోట కూడా ఇండ్లనుంచి కరెంటు పోయిన పరిస్థితి లేదు. 2014కు ముందు మాత్రమే కరెంటు లైన్ల క్రింద

ఇండ్లు కట్టుకున్నారు. వాస్తవానికి కరెంటు లైన్లు ముందు వేస్తారు, తరువాత ఇండ్లు కట్టుకున్నారన్న విషయం మేము ఆనాడు కూడా చెప్పినాం. పాత ప్రభుత్వం మీద మేము నింద వేయలేదు. ఉన్న పరిస్థితులల్లో పేదవాళ్ళు, ఇతరులు అప్పటికి లైన్‌పై నుంచి పోయి ఉంటది, క్రింద వాళ్ళు ప్లాటు కొనుక్కొని ఉంటారు. దురదృష్టం, ఏం చేస్తాం, కట్టు కుంటారు. దురదృష్టవశాత్తు రెండు, మూడు అంతస్తులు వేసుకోవడం వల్ల బట్టలు ఆరేసేటప్పుడు, లేదా ఇతర సమయంలో అవి తగిలి చనిపోయిన్రు. వాటిని ఎంత వరకు తీయాలో అంతవరకు తీయడానికి మేం ప్రయత్నించినాం, కానీ తీశాం అధ్యక్షా. ఆ ఆదేశాలిచ్చాం, కొన్ని చోట్ల తీసినాం, కొన్ని చోట్ల తీయకపోవచ్చు. అది వారి సమయంలో జరిగింది, మా సమయంలో ఒక్కటి కూడా జరగలేదు.

అధ్యక్షా, అభివృద్ధికి సంబంధించి అరవై ఏండ్ల పరిపాలనలో వారిచ్చినవెన్ని, వారు కట్టినవెన్ని లెక్కలతోసహా గతంలో కూడా చెప్పినా, ఇప్పుడు మళ్ళీ చెబుతున్నాను వారు అడిగారు కాబట్టి. 02.06.2014 నాటికి తెలంగాణలో విద్యుత్ contracted capacity 7778 మెగా వాట్లు అయితే, మొన్న 01.01.2024 నాటికి 19,483 మెగా వాట్లుంది.11,705 మెగావాట్లు మీరు అడుగుతున్న పెద్దమనిషి నాయకత్వంలో అద్భుతంగా installing capacity పెరిగింది. ఘనత వహించిన మీ పాలనలో మీరు, మీ దోస్తులు చంద్రబాబు నాయుడు గారు, ఇంకా అందరూ కలిసి చేసిన నాటి రాజ్యంలో మొత్తం కలిపి మీరిచ్చింది 7778 మెగా వాట్లు అయితే, కేసీఆర్ గారొచ్చిన తరువాత పదేండ్లలోనే 11 వేల మెగావాట్లు అధ్యక్షా. Solar capacity విషయంలో వీళ్ళ 60 ఏండ్ల కాలంలో ఇచ్చింది 74 మెగావాట్లు, కేసీఆర్‌గారొచ్చిన తరువాత 6058 మెగావాట్లు కలుపుతూ, 6132 మెగావాట్లు 01.01.2024 నాటికి మేము తీసుకొచ్చాం.

Peak demand ఆనాడు 5661 మెగావాట్లైతే, కానీ, మేము ఇచ్చిన peak demand 15497 మెగా వాట్లు. Grid Consumption నిన్న వారు చెప్పిన లెక్కల ప్రకారం 02.06.2014 నాడు మీరిచ్చింది 128 మిలియన్ యూనిట్లు. ఆనాడు నేను అడిగినప్పుడు సభ్యులు చెప్పలేదు. ఇప్పుడు నేను చెబుతున్నాను. కేసీఆర్‌గారి నాయకత్వంలో ఈ రాష్ట్ర ప్రజలకు అందించింది 297.89 మిలియన్ యూనిట్లు. Per capita consumption ఇప్పటికీ అన్ని రాష్ట్రాల కంటే ఎంత ముందుకు వచ్చామో చూస్తే, ఆనాటికి 1196 కిలో వాట్లు, మేము దిగిపోయే నాటికి 2349 కిలో వాట్లుంది. రెండింతలకు పైగా పెరిగాం. దేనిలో చూసినా వంద శాతం డబుల్ ఉన్నాం.

ఒక్క ట్రాన్స్‌ఫారం ఇవ్వలేదు, ఒక్క పోల్ రాలేదు, ఒక్క వైర్ రాలేదు అన్నారు. రాని పరిస్థితి ఇవాళ, ఆనాడు కాదు. వినియోగదారులను ఎవరిని అడిగినా చెబుతారు. మేము వచ్చే నాటికి 02.06.2014 నాటికి 400 kv సబ్ స్టేషన్లు, వీళ్ళ అరవై ఏండ్ల పాలనలో 6, మేము వచ్చిన తరువాత 22 కలిపి 28, 400 kv సబ్ స్టేషన్లు నిర్మాణం చేశాం. మీరు అప్పు, అప్పు అంటే చెబుతున్నాం. 200 kv సబ్ స్టేషన్లు మీరు 51 ఇచ్చిపోతే, 53 కలిపి ఇవాళ 104 చేసినాం. 132 కెవి సబ్ స్టేషన్లు ఆనాడు 174, ఈనాడు 252 అధ్యక్షా. EHT Sub-Stationలు ఆనాడు 233, ఇవాళ 384. EHT Line Length సర్క్యూట్ కిలోమీటర్లలో ఆనాడు 16379 అయితే, ఇవాళ 28506 అధ్యక్షా. Tramsformation capacity ఆనాడు 14973 అయితే, ఇవాళ 41115, మూడు రెట్లు పెంచినాం. దీనిపై చెప్పాలి, కొత్త సభ్యులు కూడా ఉన్నారు. ఆనాడు మేము రాగానే, మొట్టమొదటి నిర్ణయం కేసీఆర్‌గారు విద్యుత్తుపైన తీసుకొని, ఏ రాష్ట్ర అభివృద్ధికైనా, దేశాభివృద్ధికైనా, మానవాభివృద్ధికి ప్రధానమైంది విద్యుత్తు కాబట్టి విద్యుత్తు రంగంతోనే మిగతా అన్ని రంగాలు ఆధారపడి ఉంటాయి కాబట్టి, దానిపైనే దృష్టిపెట్టి వారు మొట్టమొదటి నియామకం చేసి, ఒకేసారి రైతాంగానికి కూడా ఆరు నెలల్లోనే ఒక్క వ్యవసాయ రంగానికి తప్ప మిగతా అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్తును నాకు శాఖనిచ్చిన నాటికి అందించారు. గృహ వినియోగానికి, వాణిజ్య వినియోగానికి, పారిశ్రామిక వినియోగానికి కావచ్చు, 24 గంటల కరెంటు, జూన్‌లో మేము వస్తే, నవంబరు నాటికే ఇచ్చారు. విద్యుత్తు రంగానికి

కూడా ఇదే పద్ధతిలో ఇవ్వడానికి ఏం ఆటంకాలున్నాయి అని అందరినీ పిలిచి review చేశారు. వారప్పుడు చెప్పిన మాట suddenగా ఇవాళ ఒక పది వేల మెగావాట్లు దొరికి మనం తెచ్చుకున్నా, transformation మనం చేయలేము, distribution చేయలేమనే మాట వారు చెప్పారు. ఎందుకంటే, transform మరియు distribution కు సంబంధించిన మెకానిజం లేదు, లైన్స్ లేవు, సబ్‌స్టేషన్లు లేవు. అవి నిర్మాణం చేసుకుంటే తప్ప, రైతాంగానికి కూడా 24 గంటల కరెంటు ఇవ్వడం సాధ్యం కాదని విద్యుత్ అధికార్లు చెప్పిన తరువాత, దానికి సంబంధించిన చర్యలు వెంటనే తీసుకోండని, ఎంత ఖర్చైనా ఏంకాదు, అందరు వినియోగదార్లతోబాటు రైతాంగానికి కూడా 24 గంటల కరెంటు ఉండాలని, వారికిష్టమైన పద్ధతుల్లో కరెంటు పెట్టుకునే వెసులుబాటుండాలని చెప్పి కేసీఆర్‌గారు ఆనాడిచ్చిన ఆదేశాల మేరకు, ఇవ్వన్నీ జరిగాయి.

DISCOM లకు సంబంధించి 33/11 sub-stationలనేవి DISCOM ల పరిధిలో నిర్మాణం చేస్తారు. పైన 130 కె.వి వరకు TRANSCO ఆధ్వర్యంలో చేస్తే, 33/11 కె.వి. నుంచి DISCOMల ఆధ్వర్యంలో చేస్తారు. ఇది ఆనాటికి 2138 ఉంటే, 1186 కలిపి 3224 ఉన్నాయి. 33 kv lines, 11kv lines, LT lines 4 లక్షల 89 వేల కిలోమీటర్లుంటే, నేడు 6 లక్షల 53 వేల కిలోమీటర్లు చేశాం. PTR 3272 ఉంటే, ఇవాళ 5712 చేశాం. డిస్ట్రిబూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఆనాడు 4 లక్షల 67 వేలుంటే ఇవాళ 8 లక్షల 76 వేలుంది. ఇది తగ్గినాయా? పెరిగినాయా? ఏ రకంగా విద్యుత్తు వచ్చింది, ఎందుకు వచ్చింది, అప్పులు, అప్పులు, కొత్తగా కనిపెట్టి చెప్పిన అప్పులేమీ లేవు అధ్యక్షా. భట్టిగారు నేనిక్కడినుండి అడిగితే, నేనక్కడి నుండి వంద సార్లు చెప్పనా. 90 వేల కోట్లు పెట్టి మొత్తం distribution వ్యవస్థల్ని, ట్రాన్స్‌మిషన్ వ్యవస్థల్ని బలోపేతం చేసినాం.

11.20 ఉ. దానిద్వారానే ఇవ్వగలుగుతున్నామనే మాటను అక్కడ నుంచి చాలా సందర్భాలలో చెప్పాము, వారు కూడా ఇక్కడ నుంచి అడిగారు. ఈరోజు జరుగుతున్న చర్చలేమీ కొత్త కాదు, కొత్తగా ఈరోజు జరిగేవి కాదు. ఆరోజు మా మొదటి టెర్మ్‌లో భట్టి గారు కావచ్చు, జానారెడ్డిగారు కావచ్చు, రెండవ టెర్మ్‌లో భట్టిగారు కావచ్చు, శ్రీధర్‌బాబుగారు కావచ్చు వీటన్నిటిపైన చర్చ చేశారు, ఆనాడు మేమిచ్చిన సమాధానం అసెంబ్లీ రికార్డులల్లో ఉన్నాయి. ఈరోజు మీరేదో మాట్లాడి మసిపూసి మారేడు కాయ చేస్తే సాధ్యం కాదు. ప్రజల దృష్టిలో ఇవన్నీ ఉన్నాయి.

కమ్యూమర్స్‌కి సంబంధించిన డేటాకు సంబంధించి అగ్రికల్చర్ సర్వీసుల్లో ఆనాడు 19 లక్షలు ఉన్నాయి, ఈరోజు 28 లక్షలు అయ్యాయి. మొత్తం సర్వీసులు ఆనాడు ఒక కోటి పదకొండు లక్షలు ఉంటే ఈరోజు అవి ఒక కోటి ఎనభై మూడు లక్షలు అయ్యాయి. దీని కొరకే విద్యుత్ సంస్థలు అప్పులు చేశాయి.

మరి మీరు కూడా ఎట్లా చేస్తారు? చాలా మంది కాంట్రాక్టర్లు ఉన్నారు. చాలా చాలా ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్లు నిర్వహించేవాళ్ళు ఉన్నారు. మంత్రివర్గంలో కూడా ఉన్నారు. అధ్యక్షా, విద్యుత్‌రంగం మా చేతికొచ్చిన నాడే 24 వేల కోట్ల అప్పుతోని వచ్చింది. మరి తెల్లారి ఈ ట్రాన్స్‌ఫార్మర్లను పెట్టాలంటే ఏమైనా మంత్రాలువేస్తే అయ్యేదుండెనా అధ్యక్షా. మంత్రాలతోని అభివృద్ధి జరుగుద్దా? మంత్రాలతోని లైన్లు నిర్మాణమవుతాయా? సబ్‌స్టేషన్లు నిర్మాణమవుతాయా? జనరేటింగ్ స్టేషన్లు నిర్మాణాలవుతాయా.. యాడికెల్లి తెచ్చి కడతారు? తప్పకుండా అప్పే తెచ్చి కట్టాలి. తరువాత సంపాదించాలి తీర్చాలి. రాష్ట్రాలు చేసిన అప్పులే కావచ్చు, విద్యుత్ సంస్థలు, కార్పోరేషన్లు చేసిన అప్పులే కావచ్చు. ఇది చాలా స్పష్టమైన విషయం. బహిరంగంగా సిఎంగారు ఆనాడు స్పష్టంగా చెప్పారు. అవును అప్పు చేస్తున్నాము, ఈ రాష్ట్ర అభివృద్ధి కొరకు అప్పు చేస్తున్నాము. మాకు ఇచ్చిపోయిన నాడు అప్పుతోనే ఇచ్చిపోయారు. వేవు గిట్ల ఏమైనా ప్రింటుచేసేదుండెనా మరి. పైసలు ప్రింటు చేస్తాయా ఏడ్నా రాష్ట్రప్రభుత్వాలు. కేంద్రం ఎప్పుడైనా చేస్తే చేస్తుండొచ్చు. ఆర్థిక పరిస్థితులని చక్కదిద్దడానికి ఏదైనా మాంద్యం వచ్చినపుడు ఎప్పుడైనా ప్రింటు చేస్తే చేసుండొచ్చు. ఆ అధికారం మనకు లేదు కదా. అప్పు తెచ్చుకోవడం కంటే

వేరే మార్గం లేదు కదా. ఇంత స్పష్టంగా ఉన్న విషయం. కొత్తగా వీళ్ళేదో కనిపెట్టినట్లు, అదేదో జరిగిపోతే వీళ్ళేదో దొరకబట్టినట్లు, కలుగునుంచి బయటకు తెచ్చినట్లు, ఎందుకు ప్రజలను భ్రమింపే ప్రయత్నం చేస్తున్నారు.

ఇదా అధ్యక్షా, అభివృద్ధికి సంబంధించి ఆ పెద్దమనిషి ఏమి చేశాడు, ఆ పెద్ద మనిషి సభకు రావాల్సిన అవసరం లేదు. వీళ్ళకు నిన్ననే చెప్పిండు మా నాయకుడు. మేమే ఎక్కువ వీళ్ళకు చెప్పడానికి.

వీళ్ళు సబ్ క్రిటికల్, క్రిటికల్ గురించి మాట్లాడారు. సరే విషయం తెలవక పోతే తెలుసుకుని మాట్లాడితే తప్పు లేదు. అన్ని విషయాలు ఎవరికైనా తెలిసి వుండవు. పుట్టగానే అన్నీ విషయాలు ఎవరికీ తెలియవు. ఒకటొకటి తెలుసు కుంటుంటే తెలుస్తాయి. ఇప్పటికీ సబ్ క్రిటికల్, సూపర్ క్రిటికల్‌మీద వంద సార్లు చెప్పాము. అయినా అర్థం కాకనో లేదా ప్రజలను తప్పు దారి పట్టించాలనో మళ్ళీ మళ్ళీ దానిని చర్చకు తెస్తున్నారు. అధ్యక్షా, ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమోతోని సూపర్ క్రిటికల్ ప్లాంట్లు కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి అయ్యేటపుడు 50 శాతానికి ఉత్పత్తిని తగ్గించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో ఏదైతే ఉన్నదో దానితో మొత్తం భారతదేశంలో సూపర్ క్రిటికల్ మొత్తం కూడా సబ్ క్రిటికల్ అయిపోయింది.

ఈ సమాచారం ప్రజలకు తెలియాలి. సబ్ క్రిటికల్‌లో కొద్దిగా బొగ్గు ఎక్కువ కాలతదని, సూపర్ క్రిటికల్‌లో తక్కువ కాలుతుందని, దానితో పొల్యూషన్ తగ్గుతుందని లేదా పెరుగుతదని ఈ టెక్నాలజీ వచ్చింది. సూపర్ క్రిటికల్ ద్వారా కొంత బొగ్గు వాడకం తగ్గుతుంది. 2014 సంవత్సరానికి ముందు మొత్తం ప్రపంచం వాడేది సబ్ క్రిటికలే. ఈ 28 మెగావాట్లకు పైన ఉత్పత్తి చేసే టెక్నాలజీ వచ్చిన తరువాత దీనికి సూపర్ క్రిటికల్ అని పేరు పెట్టారు, దానికి సబ్ క్రిటికల్ అని పెట్టారు. ఆనాడు మన రాష్ట్రంలో కావచ్చు, భారతదేశంలో కావచ్చు, ఎన్.టి.పి.సి ఆధ్వర్యంలో నడిచినవి కావచ్చు, ఏ ప్రభ్యుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో జరిగినవయినా అన్నీ కూడా నడిచేది సబ్ క్రిటికల్ టెక్నాలజీతోనే.

మేము అధికారంలోకి వచ్చేనాటికి కరెంటు ఇబ్బంది ఏదైతే ఉన్నదో.. ఇంతకు ముందు వారు చెప్పారు, జనాభా తక్కువ ఉన్నా ఎక్కువ ఇచ్చారు, రేపు ప్రమాదమొస్తదని. కాదు అధ్యక్షా. ఆరోజు యుటిలైజేషన్ ఎంత ఉందో చూసి, దాని ప్రకారం ఇచ్చారు. తెలంగాణ ప్రాంతంలో ఎంత కరెంటు వాడకం ఉంది, అక్కడ ఎంత ఉంది దాని ప్రకారం కేంద్రం చట్టంలో పెట్టింది. దాని ప్రకారం కూడా వీళ్ళ దోస్తు చంద్రబాబు నాయుడు గారు ఇవ్వలేదు. కేవలం కుట్ర పూరితంగా సీలేరు పవర్ ప్రాజెక్టును కొట్టేయడానికి ఏడు మండలాలు తీసుకున్నారు. ఆయన ముంపు కొరకే తీసుకుంటున్నారు అనుకుంటే అంత అవసరం లేదు అధ్యక్షా. కేవలం సీలేరు కొట్టేయడానికి తీసుకున్నాడు. ఆనాడు మేము మళ్ళీ కూడా చెప్పాము. అంతేకాదు ఆ రాష్ట్రం నుంచి మనకివ్వాల్సిన వాటాను ఇవ్వకపోగా మనం ప్రైవేటు వారి దగ్గర విద్యుత్ కొనుక్కుందామని ప్రయత్నం చేసినా వారిని కూడా పిలిచి భయపెట్టే ప్రయత్నం చేశారు. అటువంటి పరిస్థితులల్లో డిమాండు బాగా పెరుగుతుంది, ఎంత వీలైతే అంత తొందరగా మనం డిమాండుకు తగ్గట్టుగా విద్యుత్ సప్లై చేయాలని ఆరోజు బి.హెచ్.ఇ.ఎల్., ఇప్పటికీ కూడా మేము చెపుతున్నాము బి.హెచ్.ఇ.ఎల్ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ. మన రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్‌కో. ఒక ప్రభుత్వ రంగ సంస్థకి ఇంకొక ప్రభుత్వ రంగ సంస్థకి మధ్యన ఒప్పందం జరిగితే అందులో ఏమి మతలబ్ ఉందని చెప్పేది. అమాయకత్వమా, తెలివితక్కువ తనమా లేదా ప్రజలను మోసగించడానికా? ఏముంటది ఇందులో. ఇందులో పొరపాటు చేయడానికి ప్రభుత్వానికి ఏ రకంగా అవకాశం ఉంటుంది. బి.హెచ్.ఇ.ఎల్ నుంచి డబ్బులు తీసి ఛైర్మన్‌గారు ఎవరికైనా లంచాలు ఇస్తారా అధ్యక్షా. ప్రభుత్వానికి అది సాధ్యమవుతుందా? అయినా ప్రభుత్వ రంగ సంస్థ నుంచి ప్రభుత్వ రంగ సంస్థకు నామినేషన్‌లో ఇచ్చుకోవచ్చు అని ఉంది అక్కడ. కేంద్రంలోనే అవకాశం ఉంది. గతంలో వందలు, వేలు జరిగాయి.

ఈ సందర్భంలో ఇంకొక విషయాన్ని గుర్తుచేయాలి. ఇక్కడ తెలంగాణలో మనం బి.హెచ్.ఇ.ఎల్‌కి ఇచ్చిన నాడే ఆంధ్రప్రదేశ్‌లో కూడా రెండు పవర్‌ప్లాంట్ల నిర్మాణం

చేయడానికి పూనుకున్నారు. ఒకటి విజయవాడ దగ్గర, ఇంకొకటి కృష్ణపట్నంలో. విజయవాడ దగ్గర 800 మెగావాట్ల పవర్ ప్లాంటుని ఏదైతే వారు నిర్మాణం చేయదలచుకున్నారో, ఆప్లాంటుకి సంబంధించిన మిషనరీకి బి.హెచ్.ఇ.ఎల్‌కు రూ. 2007 కోట్లకు నామినేషన్ పైనే ఇచ్చారు. మిగతావి రెండున్నరవేల కోట్లకు పైగా ఓపెన్ టెండర్లకు పిలిచారు. ఆనాడు కొత్తగూడెం పవర్ ప్లాంటుకు మనమిచ్చింది రూ. 3800 కోట్లు. కానీ ఆంధ్రప్రదేశ్ విజయవాడలో ఇచ్చిందేమో రూ. 4700 కోట్లకు, కృష్ణపట్నంలో ఇచ్చింది రూ. 5000 చిల్లర కోట్లకు. మనకంటే ఒకటి 850 కోట్లు ఎక్కువ, ఇంకొకటి దాదాపు 1150 కోట్లు ఎక్కువ.

ఆనాటికి మన ముఖ్యమంత్రిగారు కూడా.. తెలుగుదేశం పార్టీలో ఉన్నవాళ్ళు ఎం.ఎల్.ఎగా ఇక్కడనే ఉన్నారు అప్పుడు. అక్కడేమో ఆ పార్టీ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటున్నారు. మరి దీనివల్ల మనకు లాభం జరిగిందా? నష్టం జరిగిందా? మనం ఇచ్చింది రూ. 3800 కోట్లకు, వాళ్ళిచ్చింది ఒకటి రూ. 4700 కోట్లకి, ఇంకొకటి దాదాపుగా రూ. 5000 కోట్లకి. ఒకటేమో 850 కోట్లు ఎక్కువ, ఒకటి రూ. 1150 కోట్లు ఎక్కువ. అందులో కూడా రూ. 2007 కోట్లకు ప్లాంట్ అండ్ ఎక్విప్‌మెంట్‌కి బి.హెచ్.ఇ.ఎల్‌కి నామినేషన్ మీదనే ఇచ్చారు. This is on record నేను చెపుతున్నాను. ఇంత స్పష్టంగా ఉన్నాయి అధ్యక్షా.

ఛత్తీస్ ఘడ్ పవర్‌కి మనం ఆనాడు చెల్లించింది మూడు రూపాయల తొంభై పైసలు. ఈరోజు ఎన్.టి.పి.సి నుంచి రామగుండం ఎన్.టి.పి.సి నుంచి తీసుకుంటున్న దానికి నాకు తెలిసి ఐదు రూపాయల అరవై పైసలు, డెబ్భై పైసలు చెల్లిస్తున్నారు. ఇది నిజమా? కాదా విద్యుత్ శాఖ మంత్రిగారు సభకు చెప్పాలి.

మనం పదేళ్ళ క్రిందనే మూడు రూపాయల తొంభై పైసలకు తీసుకొస్తే ఈరోజు ఎన్.టి.పి.సికి మీరు చెల్లిస్తున్నది ఐదు రూపాయల అరవై పైసలు, డెబ్భై పైసలని నాకు సమాచారం ఉంది. నిజమా కాదా ఆర్థిక మంత్రిగారు సభకు చెప్పాలి. దానివల్ల లాభం జరిగిందా? నష్టం జరిగిందా. అయినా అక్కడ ప్రభుత్వం ఇచ్చింది ఇక్కడ ప్రభుత్వం తీసుకున్నది. దీనిలో ఏం మతలబులు ఉంటాయి అధ్యక్షా. మతలబుల సంగతి మీకెరుక బాగా. బి.హెచ్.ఇ.ఎల్‌కి ఇస్తే ఏమి జరుగుద్ది, ఇంకొకరికి ఇస్తే ఏమి జరుగుద్ది. ఇవ్వండి మీరు, అన్ని ప్రాజెక్టులను కూడ మీరు బి.హెచ్.ఇ.ఎల్‌కి ఇవ్వండి మేము ఇక్కడ నుంచి మద్దతునిస్తాము. నామినేషన్ మీరే వెయ్యండి మద్దతు నిస్తాం.

ఈరోజు కిషన్ రెడ్డిగారు కూడా ఉత్తరం రాసినట్టుగా పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఇంతకు ముందు కాంగ్రెసు పార్టీ సభ్యులు మాట్లాడుతూ మీ నుంచి ఇంత వరకు స్పందన లేదు, ఎన్.టి.పి.సి వాళ్ళు అడుగుతున్నా మీరు సప్పుడు చేస్తలేరు.. మేము అధికారంలో లేము, మీరు ఉన్నారు, మీరు ఇంకా ఎందుకో ఆ భావనకు వస్తలేరు. ఎనిమిది నెలలు అయింది. ఏ, ఏ తారీఖు నాడు ఉత్తరాలు రాశారో, కిషన్‌రెడ్డిగారు తేదీలు కూడా రాశారు. మీకు తీసుకునే ఉద్దేశ్యం ఉందా లేదా అని నాలుగు ఉత్తరాలు ఇప్పటికీ రాశారు. వారు ఎందుకు వద్దు అంటున్నారో అందులో ఒక మతలబు ఉంది. నేను ఆ విషయం తరువాత చెపుతాను.

11.30 ఉ. ఎందుకు వీళ్లు మౌనంగా ఉంటున్నరో. అధ్యక్షా, ప్రభుత్వ రంగసంస్థ నుండి ప్రభుత్వ రంగసంస్థలు చేసుకున్న అగ్రిమెంట్లతో ఏదో వెదుకుదామని, పక్క రాష్ట్రంలో చేసింది ఇక్కడ చేస్తే తప్పని, కాని మనం...

మిస్టర్ స్పీకర్:- గౌరవ ముఖ్యమంత్రిగారు.

శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డి (కొడంగల్):- అధ్యక్షా, మాజీ మంత్రిగారి వాదన, వారి ఆక్రోశం, వారి ఆవేదన చూస్తుంటే ఆల్‌రెడీ 1*** ఉన్నట్లుగా ఉంది అధ్యక్షా. ఎందుకంటే

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఎందుకంటే జ్యుడీషియల్ ఎంక్వైరీకి ఆర్డరిచ్చినప్పుడు, జ్యుడీషియల్ ఎంక్వైరీకి ఆర్డరిస్తామని మేము అనలేదు అధ్యక్షా. ఇదే సభలో మంత్రివర్యులు కోమటిరెడ్డి

1*** Expunged as ordered by the Chair

వెంకట్‌రెడ్డిగారు కొన్ని అంశాలు ప్రస్తావించినప్పుడు, మా నిజాయితీని మేము నిరూపించుకుంటాం, సత్య హరిశ్చంద్రుడు, ఆ వంశంలోనే మేమున్నాం, సత్యహరిశ్చంద్రుడి తరువాత మా నాయకుడు చంద్రశేఖర్‌రావే సత్యహరిశ్చంద్రుడి అవతారంలో కలియుగంలో జన్మించిండు, కాబట్టి మీరు ఎంక్వైరీకి ఆదేశాలివ్వండి అని చెప్పి ఆ సభ్యుడే అడిగిండు అధ్యక్షా. సో వారి నిజాయితీ నిరూపించుకోవడానికి, వారిది సత్యహరిశ్చంద్రుడి వంశమని తెలంగాణ సమాజానికంతా చెప్పుకోవాలని వారు అడిగినప్పుడు వారిని ఎందుకు బాధపెట్టాలని చెప్పి ఛత్తీస్‌ఘడ్ నుండి కొనుగోలు చేసిన వెయ్యి మెగావాట్ల విద్యుత్తు ఒప్పందము, భద్రాద్రి 260x4 = 1040 మెగావాట్ల భద్రాద్రి పవర్ ప్రాజెక్టు నిర్మాణం సబ్ క్రిటికల్ టెక్నాలజీతోటి, అదే విధంగా యాదాద్రి నాలుగువేల మెగావాట్ల విద్యుత్తుకు ఒప్పందం, బిహెచ్ఇఎల్‌కి ఇచ్చిన దానికి సంబంధించి, వారు అడిగితేనే, ఇదే సభలో చర్చ జరిగితేనే, తమరి అధ్యక్షతన, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఎప్పుడైతే మేము ఆమోదించి, విచారణకు జ్యుడీషియల్ ఎంక్వైరీ కోసం చీఫ్ జస్టిస్ ఆఫ్ హైకోర్ట్, తెలంగాణకు లెటర్ రాస్తే, సిటింగ్ జడ్జిలను కేటాయించలేము, రిటైర్డ్ జడ్జిలతో విచారణ చేసుకోండని కోర్టు నుండి మాకు సమాచారం అందిన తరువాత జస్టిస్ ఎన్. నర్సింహారెడ్డి గారిని మేము నియమించినాము.

వారు విచారణ క్రానలాజికల్‌గా చేసుకుంటూ సంబంధిత శాఖామంత్రికి, ఆనాటి సంబంధిత ముఖ్యమంత్రికి, మీరందరూ కూడా నిజాయితీపరులు, సత్యహరిశ్చంద్రులు అన్నరు కదా, కమిషన్ దగ్గరకు వచ్చి, మీ వివరాలివ్వండని అడిగారు అధ్యక్షా. అంటే ఒక కమిషన్ వేసిన తరువాత కమిషన్ విచారణ చేసేటప్పుడు, కమిషన్ సమన్ చేసినప్పుడు బాధ్యత గల పౌరుడిగా, ప్రజాప్రతినిధిగా అక్కడికెళ్లి, ఇక్కడేదైతే వాదన వినిపించాలను కున్నారో ఆ విచారణ కమిషన్ ముందుకెళ్లి, మీ వాదనలు వినిపించి ఉంటే నిజంగానే వాళ్ల నిజాయితీ అంతా బయటకు వచ్చి ఉండేది కదా అధ్యక్షా. అక్కడికెళ్లకుండా, ఆ కమిషనే వద్దు, ఆ వ్యక్తే వద్దు, ఇవన్నీ వద్దే వద్దని వాళ్లే కోర్టుకి వెళ్లారు. హైకోర్టు వాళ్ల వాదనను తిరస్కరించింది. సుప్రీం కోర్టుకి వెళ్లారు. సుప్రీం కోర్టు ఏమన్నది? విచారణ కొనసాగించాల్సిందే. విచారణను మీరు క్వాష్ చెయ్యమని అడిగారు, అది కుదరదు. కాకపోతే మీ అభ్యంతరం అల్లా ఆ కమిషన్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఆ వ్యక్తి పట్ల మీకేమైనా అభ్యంతరాలుంటే వ్యక్తిని మారుస్తున్నము అని చెప్పి సుప్రీం కోర్టు, మార్చడానికి ప్రభుత్వాన్ని అడిగింది– మీ ఆలోచన ఏందని. మాకేం ఆలోచన లేదు, ఏ వ్యక్తిని వేసినా సరే, విచారణ జరగాలన్నదే ప్రభుత్వం ఆలోచన అని చెప్పి, మంచిది మారుస్తము అని ఒప్పుకున్నాము. వారు కోరుకుంటున్నారు కాబట్టి ఈరోజు సాయంత్రాని కల్లా ఎవరిని వెయ్యాలో ఆ విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను ఈరోజు సాయంత్రానికి నియమిస్తాం అధ్యక్షా.

ఇక రెండో పాయింట్– వాళ్లేదో తెలంగాణకు విద్యుత్తు వెలుగులు తెచ్చినట్లు, తద్వారా తెలంగాణ అంతా ధగధగా మెరిసిపోతున్నట్లు ఇంకెంత కాలం ఊదరగొడతారు అధ్యక్షా? ఈ తెలంగాణ, ఉమ్మడి రాష్ట్రంలో, హైదరాబాద్ నగరంలో పెట్టుబడులు తీసుకురావాలని, ఆనాటి ఉమ్మడి రాష్ట్రానికి ఆదాయం పెరగాలని చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 24 గంటల విద్యుత్తు ఈ ప్రాంతానికి ఇవ్వాలని ఒక నిర్ణయం తీసుకున్నారు. డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు వచ్చిన తరువాత దాన్ని ఇంకా విస్తరించి ఐ.టి. కంపెనీలకు గాని, హైదరాబాద్ నగరానికి గాని ఒక్క క్షణం కూడా విద్యుత్తు కోతలు ఉండడానికి వీల్లేదని ఆనాడు తీసుకున్న నిర్ణయాల వల్ల నిరంతర విద్యుత్తు సరఫరా జరగడం వల్ల ఐ.టి. కంపెనీలు, ఫార్మా కంపెనీలు, హోటల్ ఇండస్ట్రి, ఫుడ్ ఇండస్ట్రి, స్పోర్ట్స్ అన్నీ నగరానికి వచ్చి, ఈ నగరంలో ఒక అంతర్జాతీయ విమానాశ్రయం, ఒక ఔటర్ రింగ్ రోడ్డు, ఒక హైటెక్ సిటీ రావడం వల్ల హైదరాబాద్ నగరం ఒక విశ్వనగరంగా విస్తరించి, ఈనాడు తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న ఆదాయం అత్యధిక భాగము ఆనాడు కాంగ్రెస్ పార్టీ యుపిఏ1 మరియు యుపిఏ2లో తీసుకున్న నిర్ణయాల వల్ల ఈ నగరానికి ఆదాయం పెరిగింది.

రాష్ట్ర విభజన జరిగినప్పుడు, విభజన నియమావళి ప్రకారం ఆస్తులు, అప్పులు జనాభా ధామాషా ప్రకారం పంచుకోవడానికి చట్టంలో అవకాశం ఉంది అధ్యక్షా. దాని ప్రకారమే 42 శాతం జనాభా ఉన్న తెలంగాణకు 42 శాతం అప్పులు, అదే విధంగా 58 శాతం జనాభా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 58 శాతం అప్పులు, ఆస్తులు పంపకాలు జరిగినాయి. కాని విద్యుత్తులో జార్ఖండ్, మధ్యప్రదేశ్ విడిపోయినప్పుడు, బీహార్, మధ్యప్రదేశ్ నుండి కొంత ప్రాంతం విడిపోయినప్పుడు స్పష్టంగా ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్ వంటి రాష్ట్రాలు ఏర్పడినప్పుడు ఒక సమస్యను ఎదుర్కొన్నారు. ఆనాడు దిగ్విజయ్‌సింగ్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నరు. చట్టంలో ఉన్న అంశం ఏమిటంటే విద్యుత్తు ప్రాజెక్టు ఏ ప్రాంతంలో ఆ విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్రాజెక్టు ఉన్నదో అది ఆ ప్రాంతానికి ఇచ్చేసే విధానం ఉన్నది చట్టంలో. తద్వారా ఆనాడు మధ్యప్రదేశ్ serious power crisis ను ఎదుర్కొన్నది. ఉత్పత్తి చేసేదేమో కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలకు వెళ్లిపోయినయి, వినియోగం మొత్తం మధ్యప్రదేశ్‌లో ఉండడం వలన చాలా తీవ్రమైన విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొన్నది. అదే సందర్భంలో కిరణ్‌కుమార్ రెడ్డిగారు కట్టెపుల్ల పట్టుకుని, మొత్తం ఇదంతా చెప్పారు– విడిపోతే తెలంగాణ చీకటైపోతది, ఎందుకంటే నియమావళి ఇట్లున్నది కాబట్టి కరెంటు అటు పోతదని.

అప్పుడు తక్షణమే తెలంగాణ ప్రాంతం నుండి పార్లమెంటు సభ్యులు ఇక్కడనే ఉన్నారు, పొన్నం ప్రభాకర్‌గారు, రాజగోపాల్‌రెడ్డిగారు, వివేక్‌గారు. వీళ్లందరూ కలిసి, నిజంగానే ఈ విధానం వల్ల తెలంగాణకు నష్టం జరుగుతుంది. ఉత్పత్తి చేసే కేంద్రాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువగా ఉన్నాయి, తెలంగాణలో తక్కువగా ఉంది, అందుకే తెలంగాణ ఉద్యమం వచ్చింది కాబట్టి ఈ విధానంతో ముందుకు వెళితే తెలంగాణకు నిజంగానే చీకటి రోజులొస్తయి, దీనిని సరిదిద్దాలని వీళ్లందరూ కలిసి ఆనాటి కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి గారి దగ్గరకు వెళ్లి కూర్చున్నారు. జైపాల్‌రెడ్డిగారు అప్పుడు అందరితో చర్చించి, తెలంగాణలో విద్యుత్తు రంగ నిపుణులతో మాట్లాడి, ఏం చేస్తే బాగుంటుందని అంటే, ఒక సవరణ తీసుకురావాలి. ఏమనంటే ఉత్పత్తి ప్రాతిపదికన విభజన జరగకూడదు. వినియోగ ప్రాతిపదికన విభజన జరిగినప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి అత్యధికంగా ఏదైతే విద్యుత్తు వినియోగం జరుగుతున్నదో ఆ వినియోగ ప్రాతిపదికన మనకు విభజన జరిగితే తెలంగాణకు ఎలాంటి ఇబ్బంది ఉండదు అని చెబితే, హుటాహుటిన జైపాల్‌రెడ్డి గారు సోనియా గాంధీగారి దగ్గరకు, మన్మోహన్ సింగ్‌గారి దగ్గరకు వెళ్లి, హైదరాబాద్‌తో కూడుకున్న తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్తు కొరత ఏర్పడితే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుంది, కుప్పకూలుతుందని చెప్పి జైపాల్‌రెడ్డిగారు కన్విన్స్ చేసి, రాష్ట్రం ఏర్పడిన తరువాత speaking order ఇప్పించారు అధ్యక్షా. విభజన చట్టంలో లేని, రాజ్యాంగంలో లేని ప్రత్యేకమైన మినహాయింపు ఒక్క తెలంగాణ రాష్ట్రానికే ఆనాడు ఇక్కడున్న ఎమ్మెల్యేలు, ఎంపిలు వెళ్లి, జైపాల్‌రెడ్డి గారితో మాట్లాడితే, జైపాల్‌రెడ్డిగారు కేంద్రమంత్రిగా, ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్‌గారిని, యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీగారిని ఒప్పించి, వినియోగ ప్రాతిపదికన 53.46 శాతం, అంటే దాదాపుగా 54 శాతం తెలంగాణ రాష్ట్రానికి, 46 శాతం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వచ్చే ఏర్పాటుచేశారు. వాస్తవంగా ఉత్పత్తి సామర్థ్యం ప్రకారంగా చూసుకుంటే 36 శాతమే తెలంగాణకు, 64 శాతం ఆంధ్ర ప్రదేశ్‌లో ఉండె. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు 36 శాతం వచ్చే విధంగా, ఆంధ్ర ప్రదేశ్‌కు 64 శాతం వచ్చే విధంగా ఉంటే, జైపాల్ రెడ్డిగారి తీవ్రమైన కృషి చేసి, తెలంగాణ రాష్ట్రానికి 53.46 శాతాన్ని ఇప్పించి, కేంద్ర ప్రభుత్వం నుండి ఆ విధంగా ఆదేశాలు ఇప్పించి, ఆనాడు తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్ల నుండి కాపాడిన్రు అధ్యక్షా. ఇక్కడ కూర్చున్నోళ్లు పొంకనాలు కొడుతున్నోళ్లు ఎవ్వరేం చేయలే. అదే విధంగా ఆ నాడు నేను తెలుగు దేశంలో ఉన్న ఎమ్మెల్యేగా. ఇదే సభలో ఇక్కడ్నే చంద్రశేఖరరావు గారు ముఖ్యమంత్రిగా ఉంటే, అక్కడ ప్రతిపక్ష నాయకుడిగా.. విద్యుత్తు మీద చర్చ జరిగింది.

11.40 ఉ. ఆనాడు సమాధానం చెప్పలేక తెలంగాణ చీకటి రోజులని పేపర్లను క్రింద కొట్టి స్పీకర్ గారికి ఇక్కడ నుండే హుకుం జారీ చేసి మార్షల్స్‌ను పిలిచి నన్ను ఈడ్చి బయట పడేయించాడు అధ్యక్షా. రికార్డులు తీయండి. 2014-15 సంవత్సరంలో ఆనాడు ఇదే సభలో జరిగిన చర్చలో చంద్రశేఖర్ రావుగారు సభను ఏ విధంగా తప్పు దోవ పట్టిస్తున్నాడు, ఏ విధంగా ప్రజలను మభ్యపెడు తుండు, ఆనాడు నేను తెలుగుదేశం పార్టీలో ఉన్నాను, నేను ఆరోజు స్పష్టంగా చెప్పాను. రికార్డులను తీయండి అధ్యక్షా. కావాలంటే సభను వాయిదా వేసి, రికార్డులను తీద్దాము. నేను ఆరోజు చెప్పాను. సోనియా గాంధీగారి దయవల్ల, జైపాల్ రెడ్డి గారి కృషివల్ల తెలంగాణ రాష్ట్రం ఈ విద్యుత్తు సంక్షోభం గట్టెక్కింది. నేను తెలుగుదేశం ఎమ్మెల్యేగా ఉన్నాను. వాస్తవాలను చెప్పాలని ఈ సభలో అక్కడ నుండి మాట్లాడితే ఈ సభ్యుడు వారిని పొగుడుతాడా అని మార్షల్స్‌ను పిలిపించి ఈడ్చి బయట పడేయమని చెప్పి నన్ను ఈడ్చి బయట పడేయించాడు అధ్యక్షా. ఈరోజు మీ ద్వారా తెలంగాణ సమాజానికి చెప్పదలుచుకున్నది.. ఆ రకంగా తెలంగాణ రాష్ట్రాన్ని విద్యుత్తు సంక్షోభం నుండి సోనియా గాంధీగారు, జైపాల్ రెడ్డిగారు, మన్మోహన్ సింగ్ గారు కాపాడారు. ఆ తరువాత ఉమ్మడి రాష్ట్రంలో తీసుకున్న నిర్ణయాల వల్ల భూపాలపల్లిలో ఉన్న 1200 మెగావాట్లు, ఇతర ప్రాంతాలలో ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించిన పవర్ ప్రాజెక్టులు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఉత్పత్తిలోకి వచ్చాయి కాబట్టి, అడిషనల్ పవర్ మన తెలంగాణలో కలపడం వల్ల విద్యుత్తు సంక్షోభం నుండి మనం బయటపడ్డాము అధ్యక్షా. ఈనాడు నేను సూటిగా సవాలు విసురుతున్నాను. ఆనాడు దాదాపు 7 వేల మెగావాట్లు ఉంటే 19 వేల మెగావాట్లకు తీసుకెళ్లామని చెబుతున్నాను. వీరి తాతలు ఏమన్నా ఉత్పత్తి చేశారా, వీరేమన్నా చేశారా అధ్యక్షా. సోలార్ పవర్ ప్రాజెక్టులో 5వేల 6 వందల మెగావాట్లు ఉన్నాయని ఈరోజు చెప్పుకుంటున్నారు కదా, ప్రైవేటు పెట్టుబడులు, ప్రైవేటు వాళ్లు తీసుకొచ్చారు అధ్యక్షా. రాష్ట్ర ప్రభుత్వానికి అణాపైస సంబంధం లేదు. పది సంవత్సరాలు వీరి ఏలుబడిలో సోలార్ పవర్ కేవలం ఒక్క మెగావాటు అధ్యక్షా. సిగ్గులేకుండా ఇంకా మేము విద్యుత్తును ఉత్పత్తి చేశామని అబద్ధాలు చెప్పి సభను తప్పుదోవ పట్టిస్తున్నారు.

అదే విధంగా బిహెచ్ఈఎల్‌కి మేము నామినేషన్ బేసిస్ మీద ఇచ్చాము, గవర్నమెంటు నుండి గవర్నమెంటు ఇస్తే కమీషన్లు వస్తాయా, ఇది పద్ధతేనా అని మాట్లాడుతున్నారు. మీరు ఎక్కడ గండికొట్టారు, ఎక్కడ బొక్కారు, ఎక్కడ మెక్కారు మాకు తెలియదనుకుంటున్నారా అధ్యక్షా. మేము చదువుకోకుండానే ఇక్కడికి వచ్చామనుకుంటున్నారా? అధ్యక్షా, బిహెచ్ఈఎల్‌కి ఉన్న కెపాసిటి ఎలక్ట్రో మెకానికల్ ఎక్విప్‌మెంట్ తయారు చేసే సామర్థ్యం ఉంది. సివిల్ బ్యాలెన్స్ ఆఫ్ ప్లాంట్ వర్క్ అంటారు. సంస్థ విద్యుత్తును ఉత్పత్తి చేయాలంటే బాయిలర్స్, మెకానికల్ ఎక్విప్‌మెంట్ కాకుండా సివిల్ వర్క్స్ కూడా ఉంటాయి. సివిల్ వర్క్స్ అంటే ప్లాంటును ప్రిపేర్ చేయడం,మెషిన్స్‌ను ఫిట్ చేయడం, దాని కాంపౌండ్, దాని రూఫ్, సిబ్బంది క్వార్టర్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా ఈదేశంలో ఉమ్మడి రాష్ట్రంలో ఏదైనా పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఎలక్ట్రో మెకానికల్ ఎక్విప్‌మెంట్‌కు సంబంధించిన ఉత్పత్తి లేక సరఫరా బిహెచ్ఈఎల్‌కు లేదా వాటిలాంటి సంస్థలకు ఇస్తారు. సివిల్ వర్క్స్ మొత్తం BOP (Balance of Plant Works) వాటిని మిగతా కాంట్రాక్టర్లకు ఇస్తారు. వీరిద్దరు సమన్వయం చేసుకొని విద్యుత్తు శాఖ అధికారులు, ఇంజినీర్లు పర్యవేక్షణలో సివిల్ వర్క్స్ చేసే కంపెనీ సివిల్ వర్క్స్ చేస్తుంది. ఎలక్ట్రో మెకానికల్ ఎక్విప్‌మెంట్‌వారు ఎక్విప్‌మెంట్‌పని చేస్తారు. ఈ రెండింటిని కలిపి ప్రాజెక్టులను నిర్మిస్తారు. ఇప్పటివరకు దేశంలో ఆ విధంగానే జరిగింది. కానీ, తెలివితేటలు గల్గినవారు, ఎట్ల అయితే కొట్టేయాలో తెల్సినవారు వీరి తెలివి తేటలను ప్రదర్శించి బిహెచ్ఈఎల్‌కి ఇస్తున్నామన్న నెపం మీద ఏదైతే అంచనాల ప్రకారం డైరెక్ట్‌గా బిహెచ్ఈఎల్‌కి ఇచ్చారు. 4 వేల మెగావాట్లు 29 వేల కోట్లు సబ్జెక్ట్ టు కరెక్షన్ రికార్డ్ తీసుకొని మళ్లీ చెబుతాను. ఆనాడు ఒప్పందం చేశారు. బిహెచ్ఈఎల్ నుండి వీరి బినామీలు, వీరి బంధువులు, వీరికి కావల్సినవారు సివిల్ వర్క్స్ అన్నింటిని వారికి కాంట్రాక్ట్

ఇవ్వడం జరిగింది. ఈరోజు విచారణకు ఇస్తే ఎందుకు గుండెలు బాదుకుంటున్నారు? ఉన్నదంతా బిహెచ్ఈఎల్‌కు ఇస్తే, కేంద్ర ప్రభుత్వ సంస్థకే ఇచ్చినప్పుడు బాధ ఎందుకు పడుతున్నారు? కోర్టుకు ఎందుకు పోయారు? విచారణలు జరగవద్దని ఎందుకు అంటున్నారు? ఎందుకు పెడబొబ్బలు పెడుతున్నారు? ఈరోజు బిహెచ్ఈఎల్ నుండి సివిల్ వర్క్స్ మొత్తం ప్రైవేటు కాంట్రాక్టర్లకు, వీరి బినామీలకు ఇచ్చారు వేల కోట్ల రూపాయల ఒప్పందాలు జరిగాయి అందులో ఫ్రాడ్ జరిగింది. చివరికి సర్ఫరా చేసే కంకర దగ్గర నుండి ఇసుక, వాచ్‌మెన్లు, వాళ్ల పార్టీ నాయకులకు, పార్టీ ఫిరాయించిన మాజీ ఎమ్మెల్యేలకు ఒప్పచెబితే ఆరోజు కోమటి రెడ్డి వెంకటరెడ్డిగారు అక్కడికి వెళ్లి యాదాద్రి పవర్ ప్లాంటు విజిట్ చేసి దోపిడి ఏవిధంగా జరుగుతుందో ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తిని బెదిరించి ఒప్పందాలలో పనులు ఒప్పచెప్పి దోపిడికి పాల్పడడం జరిగినవన్నీ విచారణలో బయటికి వస్తాయని చెప్పి ఈరోజు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

అదే విధంగా రెండు వేల నాలుగు వందల మెగావాట్ల పవర్ ప్రాజెక్టుకు సంబంధించి జార్ఖండ్‌లో టెండర్ పిలవగా దానిలో బిహెచ్ఈఎల్, కొరియన్ కంపెనీ మరియు ఇంకొక కంపెని పాల్గొన్నాయి. తెలంగాణలో ఏ తేదీన అంచనా రేట్లకు బిహెచ్ఈఎల్‌కు కాంట్రాక్ట్ ఇవ్వడం జరిగిందో 18 జూలై 2018న జార్ఖండ్ ప్రభుత్వం 2400 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసే టెండరు పిలిస్తే సూపర్ క్రిటికల్ టెండర్ మీద బిహెచ్ఈఎల్, దుసాన్ కొరియన్ కంపెనీ, ఎల్ అండ్ టి కంపెనీ మూడు కంపెనీలు టెండర్లలో పాల్గొన్నాయి. బిహెచ్ఈఎల్ కంపెనీ 18 శాతం తక్కువతో కోట్ చేసి టెండర్‌ను తీసుకోవడం జరిగింది. ఈరోజు టెండర్ జరిగితే బిహెచ్ఈఎల్ పాల్గొని జార్ఖండ్ రాష్ట్రంలో సూపర్ క్రిటికల్ 2400 మెగావాట్ల టెండర్ అక్కడ తగ్గించుకుంటే ఇక్కడి రేట్లకు వీరు ఒప్పందం చేశారు. అంటే తెలంగాణలో 18 శాతం తక్కువతో పనులు చేయడానికి అవకాశం ఉన్న పవర్ ప్రాజెక్టును 4000 మెగావాట్ల విద్యుత్తు ప్రాజెక్టును బిహెచ్ఈఎల్‌కు ఒప్పజెప్పి ఆరోజు ఏం చెప్పారు. రెండున్నర సంవత్సరాలలో తెలంగాణలో విద్యుత్తు ఉత్పత్తి చేసే కార్యక్రమం ఉన్నది కాబట్టి, మేము బిహెచ్ఈఎల్ కు ఇచ్చామన్నారు. టెండర్ ఇచ్చి 9 సంవత్సరాలు గడిచినప్పటికీ ఇంత వరకు ఉత్పత్తి కాలేదు. ఆనాడు ఏడు కోట్ల రూపాయలకు పర్ మెగావాటును విద్యుత్తును ఉత్పత్తి చేస్తామని ఒప్పందం చేస్తే ఈనాడు అంచనా పది కోట్ల రూపాయలకు పెరిగింది. కొన్ని వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగింది. దానికి కారణం అక్కడ మాట్లాడేటాయన, ఆయన గురువుగారు దోపిడితో ఏ విధంగా మొత్తం రాష్ట్రాన్ని జుర్రెయ్యవచ్చో , ఏ విధంగా దోచుకోవచ్చో వీరు చేసిన ప్రయత్నాలను ఛత్తీస్‌ఘడ్ నుండి పవర్ పర్చేజ్ అగ్రిమెంటులో ఉంది. యాదాద్రి భద్రాద్రిలో సబ్‌క్రిటికల్ టెక్నాలజీ గుజరాత్‌కు సంబంధించి ఇండియాబుల్ అనే కంపెనీ బిహెచ్ఈఎల్‌కు 1000 మెగావాట్లకు పర్చేజ్ అగ్రిమెంట్ ఇచ్చింది. ఆ తరువాత 2011లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో అమెండ్ చేసి యాక్ట్ తీసుకొచ్చింది. 2013 సంవత్సరం లోపల దేశంలో ఉన్న అన్ని సబ్ క్రిటికల్ పవర్ ప్రాజెక్ట్‌లన్నింటిని కూడా సూపర్ క్రిటికల్‌కు మార్చుకోవాలి. కొత్తగా నిర్మాణం చేయబోయే ప్రాజెక్టులకు కూడా దీనిని ఉపయోగించాలి. సబ్ క్రిటికల్ టెక్నాలజీ అంటే బొగ్గు పోసి ఉత్పత్తి చేస్తే బూడిద బొచ్చెడు వస్తుంది. విద్యుత్తు తక్కువ వస్తుంది, కాలుష్యం ఎక్కువ వస్తుంది. దీనిని తగ్గించడానికి విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి బూడిదను తగ్గించడానికి ఆ కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీని ఆపివేసి సూపర్ క్రిటికల్‌లో బూడిద తక్కువ విద్యుత్ ఎక్కువ, కాలుష్యం నియంత్రణ అవుతుందని, కాబట్టి సూపర్ క్రిటికల్‌కు వెళ్లమని మన్మోహన్ సింగ్ గారు కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొచ్చి కటాఫ్ తేదిని కూడా ప్రకటించింది. 2011లో చట్టాన్ని చేసినప్పుడు 2013 చివరివరకు వీటన్నింటిని మార్చాలని సూచించింది. ఈ పీరియడ్‌లో ఇండియాబుల్ గుజరాత్ కంపెనీ బిహెచ్ఈఎల్‌కు పర్చేజ్ ఆర్డర్ ఇచ్చి కొనుగోలు చేసిన తరువాత యాక్ట్ మారింది. యాక్ట్ మారిన తరువాత వారు అక్కడ ప్రారంభించలేకపోయారు. అది అక్కడ

ఉండిపోయింది. వారు వెనక్కి వెళ్లి మేము కట్టిన పైసలు మాకు వాపసు ఇవ్వమని అడగగా, అప్పుడు బిహెచ్ఈఎల్ ఏమన్నదంటే మీరు పర్చేజ్ ఆర్డర్ ఇచ్చినందున మిషన్స్‌ను తయారు చేసి పెట్టడం జరిగింది. ఇప్పుడు డబ్బులు వెనక్కి ఇవ్వడానికి లేదని, మిగతా బ్యాలెన్స్‌ను చెల్లించమని వారన్నారు. అప్పుడు బిహెచ్ఈఎల్ ఏం చేయాలంటే ఎవరన్నా తలకుమాసినవాడు, ఎవరన్నా రాష్ట్రాన్ని దిగమింగేవాడు దొరికితే ఆ బకరాగాడిని తీసుకొచ్చి మాకు ఒప్పచెబితే ఆ బకరాగాడి నెత్తి మీద ఇవన్నీ పెడతాము, నువ్వు నీ పైసలు తీసుకొని పొమ్మని చెప్పారు. అప్పుడు ఆ బకరా ఎవరు అయ్యారంటే అక్కడ నిలబడి మాట్లాడే ఆయన అయ్యాడు. కమీషన్లకు కక్కుర్తి పడి ఇండియాబుల్ నుండి వెయ్యి కోట్ల రూపాయలు మెక్కి కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీని బిహెచ్ఈఎల్ నుండి వీరు వెళ్లి కొనుగోలు చేస్తామని ఒప్పందాలు చేసుకున్న తరువాత వీరు పేమెంట్స్ బిహెచ్ఈఎల్‌కు చేస్తే బిహెచ్ఈఎల్ వాడు గుజరాత్‌లోని ఇండియాబుల్ గుజరాత్ కంపెనీకి వాపస్ ఇవ్వడం జరిగింది అధ్యక్షా. అంటే ఇండియాబుల్స్‌కు వీరికి మధ్యలో జరిగిన ఒప్పందం జరిగిన అవినీతి లావాదేవీలు, చీకటి వ్యాపారాలు దానిలో భాగంగానే ఇండియాబుల్స్ కంపెనీని బెయిలవుట్ చేయడానికి వీళ్లు బిహెచ్ఈఎల్ దగ్గరికి వెళ్లి కాలం చెల్లిన టెక్నాలజీని నామినేషన్ బేసిస్ మీద బిహెచ్ఈఎల్‌కి ఇచ్చి తేవడం జరిగింది. ఎక్విప్‌మెంట్ రెడీగా ఉంటే 18 నెలల్లో పూర్తి చేస్తామన్నట్టున్నారు దానికి సంబంధించిన రికార్డు కూడా మళ్లీ ఇస్తాను. మేము అర్జంటుగా విద్యుత్ కోతలను నివారించడానికి ఈ సబ్ క్రిటికల్ టెక్నాలజీని కూడా మేము తీసుకున్నాము, అవసరమైతే ఎన్ని వేల కోట్లు ఖర్చు అయినా తెలంగాణకు ఇవ్వదలుచుకున్నాము అని చెప్పి ఇచ్చిండు. కానీ, భద్రాద్రి కొత్తగూడెంలో నిర్మించిన భద్రాద్రి పవర్ ప్రాజెక్టు ఎన్నాళ్లకు పూర్తి అయ్యింది, నీళ్లు వస్తే నీళ్లలో మునుగుతుంది. ఎక్కడ కట్టాలో అక్కడ కట్టలేదు. తీసుకోవాల్సిన అనుమతులు తీసుకోలేదు. పర్యావరణ అనుమతులు తీసుకోకపోవడం వల్ల ఎన్‌జీటి 16 మంది అధికారులను ప్రాసిక్యూట్ చేయమని ఆర్డర్ ఇచ్చింది. వీరి పుణ్యమా అని, వీరు చేసిన తప్పుడు పనికి, పని చేసిన అధికారులకు జైలుకు పోయే పరిస్థితి వస్తే, రిటైర్ అయినవారు బిచ్చమెత్తుకునే పరిస్థితి వచ్చింది. భద్రాద్రి కూడా దాదాపుగా ఆరు వేల కోట్లతో విద్యుత్ ఉత్పత్తి చేయాల్సింది పది కోట్లకు అంచనా పెరిగింది. వెయ్యి మెగావాట్ల విద్యుత్తు ప్రాజెక్టు ఆరు వేల కోట్లలో పూర్తి చేయవల్సింది ఈరోజు దాని అంచనా పది వేల కోట్ల రూపాయలకు పెరిగింది. రెండు సంవత్సరాల్లో పూర్తి చేయల్సింది ఎనిమిది సంవత్సరాలు పట్టింది. అధ్యక్షా. ఇది వీరి ఘనకార్యం. యాదాద్రి కూడా బిహెచ్ఈఎల్‌కి ఇచ్చి వారి మెనుకంగా సివిల్ పనులు మొత్తం వారి బినామీలకు ఇప్పించుకొని వేల కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడ్డారు. ఈ తప్పుడు పనులన్ని ఎవరికీ తెలియదని అక్కడ నుండే బుకాయించారు. అయ్యా మీరు ఇంత నిజాయితీపరులు కదా, సత్యహరిశ్చంద్రుని సొంత తమ్ముళ్లు కదా మీరు.

11.50 ఉ. వారు ఏం చెప్పాలి మేము రూ. 20 వేల కోట్లు తినలేదు. రూ. 15 వేల కోట్లే తిన్నాము. మేము అట్ల కాదు, సత్యహరిశ్చంద్రుని వారసులం. నిజమే చెప్తామని తిన్నది రూ. 10 వేలో, ఎంతో అంత చెప్పాలి కదా! మొత్తం విచారణకు ఇచ్చి, లైన్ పెట్టి కమిషన్ ఛైర్మను నోటీసులిచ్చిన తరువాత క్రానలాజికల్‌గా విద్యుత్తు రంగ నిపుణులు రఘుతో సహా పోయి వివరాలన్నీ ముందు పెట్టాక వీళ్ళకు అర్థమైంది. ఏమని అర్థమైందంటే, మేము దొరికిపోయాము, మా దోపిడి బయట పడింది. మేము గ్యారంటీగా జైలుకు వెళ్ళాల్సిన పరిస్థితి వస్తుందని, కమిషన్ మీదే ఆరోపణలు చేసి, కమిషన్‌కు వ్యతిరేకంగా అసలు విచారణే వద్దని కోర్టుకు వెళ్ళారు. విచారణ కావాలని అన్నది వాళ్ళే, ఇప్పుడు మాట్లాడుతున్న మాజీ మంత్రి గారే విచారణ అడిగారు. వాళ్ళ మాజీ ముఖ్యమంత్రి గారు నాకు విచారణ వద్దన్నారు. ఎందుకంటే సెగ తగలగానే ఆయన వద్దని కోర్టుకు వెళితే, చివరికి కోర్టు ఏమన్నది అధ్యక్షా. కమిషన్ విచారణ జరగాల్సిందేనని, మీకు అభ్యంతరం ఉన్న ఛైర్మన్ గారిని మేము మారుస్తున్నామని అన్నారు. ఇప్పుడు ఆ వాస్తవాలు విచారణలో ఉండగా, మేము బిహెచ్ఈఎల్‌కి

ఇస్తే ఎట్లా తీసుకుంటావని అడుగుతున్నారు. బిహెచ్ఈఎల్ సివిల్ పనులు ఎప్పుడైనా చేసిందా? వారికి అనుభవం ఉందా? బిహెచ్ఈఎల్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ కంపెనీ అధ్యక్షా. ఎలక్ట్రికల్ మెకానికల్ ఎక్విప్‌మెంట్ వంటివి మాత్రమే తయారుచేస్తారు. వారు సివిల్ పనులు చేయరు. ఎప్పుడు కూడా ఏ పవర్ ప్రాజెక్టు కూడా బిఓపి అంటే నేను మళ్ళీ చెబుతున్నాను. బ్యాలెన్స్ ఆఫ్ ప్లాంట్ వర్క్. సివిల్ వర్కులు మొత్తం టెండర్లు పిలుస్తారు. వీళ్ళ తెలివితేటలు మొత్తం ఇక్కడే ప్రదర్శించారు. మొత్తం గంప గుత్తగా బిహెచ్ఈఎల్‌కి ఇచ్చారు. బిహెచ్ఈఎల్ నుండి మళ్ళీ టెండర్లు పిలిచి as it is estimate rateతో 18 % లెస్‌లో కాంపిటీషన్ చేసిన బిహెచ్ఈఎల్‌కు అంచనా రేట్లకు ఇచ్చారు. ఇవాళే రూ. 40 వేల కోట్లు అయ్యింది. రూ. 40 వేల కోట్ల మీద 18% అంటే, ఎంత పోయినట్లు అధ్యక్షా. దాదాపుగా రూ. 8 నుండి 9 వేల కోట్లు తెలంగాణ రాష్ట్రానికి, విద్యుత్తు శాఖకు నష్టం వచ్చింది. అధ్యక్షా, దీనికి ఎవరు బాధ్యత తీసుకోవాలి? దోపిడి చేసినవాళ్ళు కాకపోతే ఎవరు తీసుకుంటారు? ఈనాడు తెలంగాణకు చీకట్లు లేవని అంటే ఆనాడు సోనియా గాంధీ గారు, మన్మోహన్ సింగ్ గారు వాళ్ళకు 53.46% ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ వాళ్ళు ఆనాడు కేసు వేస్తామని అంటే, ఈవాళ ఆయన లేడు. నేను, దయాకర్ రావు గారు వెళ్ళి, ఆరోజు చంద్రబాబు నాయుడు గారికి మీరొకమేళ తెలంగాణకు అడుగుగా ఇచ్చిన విద్యుత్తు మీద కోర్టులో కేసు వేసి తెలంగాణకు ఏదైనా నష్టం జరిగితే ఇది తీవ్రంగా పార్టీకి నష్టం జరుగుతుంది. మీరు కేసు వేయడానికి వీలు లేదని ఆనాడు మేమందరం కలిసి వెళ్ళి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని కేసు వేయడానికే వీలు లేదని ఆపిందే మేము అధ్యక్షా. ఆయనకు గురువు ఈయన, ఈయనకు గురువు ఆయన అని అంటున్నాడు. గురువులకు పంగనామాలు పెట్టే లక్షణం మీదీ. తెలంగాణలో దూప మీదవస్తే, ఎవరైనా గ్లాసెడు మంచినీళ్ళు ఇస్తే వారిని గుర్తు పెట్టుకుంటాము. పదేండ్లో, ఇరవై ఎండ్లో కలిసి పనిచేస్తే, మనవాళ్ళు అని సహచరులుగా ఉన్నాము. మనం అగౌరవపరచాలని ఎక్కడైనా ఉందా? వారికి తిన్నింటి వాసాలు లెక్కపెట్టే లక్షణం ఉంది. నాకు అలాంటి లక్షణం లేదు. నేను మిత్రులను మిత్రులుగా, సహచరులను సహచరులుగా చూస్తాను. పెద్దవాళ్ళకు నమస్కరించే గౌరవం తల్లిదండ్రులు మాకు నేర్పారు. మీలాగా ఎవరు అవకాశాలిస్తే, ఏ ఇంట్లో మీకు భోజనం పెడితే, ఆ ఇంటి వాసాలే లెక్కపెట్టి ఆ ఇంటికే నిప్పు పెట్టే ఆలోచన మీకు ఉంటది. అది మీ లక్షణం.అది బ్లడ్‌లోనే ఉంది. మీ డిఎన్ఏనే అది. ఎవరు నమ్మితే వారిని మోసం చేసే లక్షణం మీది. కాబట్టి మరొక్కసారి ఏదైనా అంశాల ప్రాతిపదికన మాట్లాడి ఉన్న వివరాలు ఈరోజు సగం రాత్రి అయినా చర్చించుకుందాము. అన్ని రికార్డులు తీసుకొని వస్తాను. మొత్తం రికార్డులు సభలో పెడతాము. తప్పుదోవ పట్టించే విధంగా, తప్పుడు ఆరోపణ చేసే విధంగా మాట్లాడితే ఇక్కడ ఎవరు చూస్తూ ఊరుకోరు. మీ వాదనను కమిషన్ ముందు చెప్పండి. ఇవాళ సాయంత్రానికల్లా మీ నిజాయితీ కోరుకున్నారు కదా. మా ఉపముఖ్యమంత్రి గారి అనుమతితో ఇవాళ సాయంత్రానికల్లా కమిషన్ ఛైర్మన్‌ను నియమిస్తాము. సాయంత్రానికల్లా కొత్త ఛైర్మన్ కూడా అపాయింట్ చేస్తాను. నిన్న మొన్న అసెంబ్లీ సమావేశాల్లో ఉండి నిర్ణయం తీసుకోలేదు. ఎలాగు వారు గుర్తు చేశారు. విచారణకు కొత్త ఛైర్మన్‌ను నియమిస్తాను.

శ్రీ జి.జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, వారు మాట్లాడిన ప్రతి అక్షరానికి నేను మాట్లాడతాను. ఈ సమయాన్ని జనరల్ సమయం నుండి తీసేయండి. ఆయన ఉక్రోశం ఏంటో, నా ఉక్రోశం ఏంటో ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలు చూశారు. ఎందుకు అంతగా ఆవేశపడ్డారో, ఎందుకు మళ్ళీ 2*** వారికి అనుభవం కాబట్టి, మళ్ళీ మళ్ళీ గుర్తుచేసుకున్నట్లు ఉంది పాపం.

(అంతరాయం)

మళ్ళీ అక్కడికే వస్తానని అనుకుంటున్నారేమో గుర్తు చేసుకుంటున్నారు. మా జ్ఞాపకాలు మాకుంటాయి. వారి జ్ఞాపకాలు వారికుంటాయి. మాకు కూడా, నాకు కూడా చంచల్‌గూడ జైలు గుర్తుంది అధ్యక్షా. మీరు (బీఆర్ఎస్ సభ్యులనుద్దేశించి) ఆగండి. వారందరికీ నేను చెప్తాను.

2*** Expunged as ordered by the Chair

నాకు కూడా చంచల్‌గూడ జైలు గుర్తుంది. ఎందుకంటే, తెలంగాణ ఉద్యమం కొరకు జైలుకెళ్ళిన అనుభవం.., 3*** అధ్యక్షా. ఆయనకు అదే గుర్తుంటుంది అధ్యక్షా. పాపం మళ్ళీ గుర్తు చేసుకుంటున్నారు. (ఈ సందర్భంగా వారు అలా మాట్లాడవచ్చా అని అధికార పార్టీ సభ్యులందరూ లేచి నిలబడ్డారు.) ఇంత ఉక్రోశంగా మాట్లాడిండు. కూర్చోరాదు ఎందుకు లేస్తున్నావు?

(అంతరాయం)

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:- అధ్యక్షా, వారు గొప్పలు చెప్తున్నారు. సూర్యాపేట రైస్ మిల్లులో దొంగతనం చేస్తే, సూర్యాపేట మిల్లర్స్ పట్టుకొని సూర్యాపేట రైస్ మిల్లులో ఎవరిని చెట్టుకు కట్టేశారో కూడా సూర్యాపేటలో నిక్కర్ వేసుకున్న చిన్నపిల్లగాన్ని అడిగినా కూడా చెప్పారు. (ఈ సందర్భంగా అధికార పార్టీ సభులు బల్లలు చరిచారు.) మిగతా విషయాలు మా వెంకట్ రెడ్డి గారికి రెండు నిమిషాలు సమయం ఇస్తే వాళ్ళది ఎంత గొప్ప చరిత్రనో, ఎప్పుడెప్పుడు ఏం చేశారో తాత ముత్తాతల నుండి మొత్తం లెక్కలు చెప్తారు.

(అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, ఈయన చరిత్ర ఏమిటంటే, వీరి గ్రామానికి చెందిన మదన్ మోహన్ రెడ్డి అని, మాజీ సమితి ప్రెసిడెంట్ హత్య కేసులో ఎ-2. అలాగే, భిక్షం అనే వ్యక్తి హత్య కేసులో ఈయన, వీళ్ళ నాన్న ఎ-6, ఎ-7. ఆ తరువాత రాంరెడ్డిహత్య కేసులో ఎ-3గా ఉంటే తడిబార్ చేసినారు. మా జిల్లా నుండి ఒక సంవత్సరం పాటు బహిష్కరించారు. పోతూ పోతూ ఈ మర్డర్లు చేసి, దోసపాటి గోపాల్ అని ఇదే అసెంబ్లీలో ఎక్స్ ఎమ్మెల్యేగా ఉండేవారు. ఆయన పెట్రోల్ బంక్‌లో లక్షా ఎనభైవేల రూపాయలు దొంగతనం చేస్తే, ఆ కేసులో కూడా ముద్దాయి అని తెలుపుతున్నాను. ఇంకొక విషయం ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎక్సైజ్ ప్రొహిబిషన్ పెడితే, కర్ణాటక నుండి మందు తీసుకొని వచ్చి పట్టుబడితే, మిర్యాలగూడ పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికీ కేసు ఉన్నది అధ్యక్షా. ఈయన మీద కేసుల గురించి మాట్లాడితే మా గౌరవం పోతుంది. అందుకే జగదీష్ రెడ్డిగారూ, మీ చరిత్ర చెప్పాలంటే, ఒక చరిత్ర కాదు, ఆయన ఉద్యమాలు చేశారట. సార్, సార్ ఒక్క నిమిషం మీరు ఎందుకు భయపడుతున్నారయ్యా? చరిత్ర చెప్తుంటే ఎందుకు భయపడుతున్నారు? ఆయన తెలంగాణ ఉద్యమాలు చేశారట. దొంగతనాలు, కిరాయి హత్యలు తప్ప....,

(ఈ సందర్భంగా పలువులు బీఆర్ఎస్ పార్టీ సభ్యులు.. వారు అలా మాట్లాడవచ్చా అంటూ వెల్ వద్దకు వెళ్ళడం జరిగింది.)

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, ఆయన మాట్లాడిన ప్రతి అక్షరం దయచేసి రికార్డ్ నుండి తీసేయాలి. సార్, ఒక్కటే నిమిషం. లేదు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను.

12.00 మ. అధ్యక్షా, వాళ్ళు మాట్లాడిన ప్రతి అక్షరం రికార్డుల్లో నుండి తీసివేయాలి. ఆయన చెప్పిన దానిలో నా గురించి వ్యక్తిగతంగా మాట్లాడిన దాంట్లో..... లిక్కర్ కేసులో ఉన్నానని మాట్లాడారు. అందులో ఒక్క రికార్డు చూయించినా నేను ఇదే సభలో ముక్కు నేలకు రాసి రాజీనామా చేసి పోతా, రాజకీయాల్లోకి రాను. ఆయన, ముఖ్యమంత్రి ఇద్దరూ చేయాలి. ముక్కు నేలకు రాయాలి. ఒకటి నిరూపించకపోయినా ఇద్దరూ రాజీనామా చేయాలి. నేను దానికి సిద్ధంగా ఉన్నాను. నేను మరొక సారి చెబుతున్నాను, ఆయన మాట్లాడిన దానిలో ఒక్కదాన్నైనా నిరూపించకపోయినా ఆయన, ముఖ్యమంత్రి ఇద్దరూ ముక్కు నేలకు రాసి రాజీనామా చేసి రాజకీయాల నుంచి పోవాలి. నేను రెడీగా ఉన్నాను. అయితేమో 4*** రికార్డుల్లో నుంచి తీసివేయండి, లేదు...,

(బీఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- అధ్యక్షా, మా గౌరవ సభ్యులు చెప్పినట్లుగా నేను చెప్పిన మర్డరు కేసుల్లో అతని పేరు, మర్డురు కేసుల్లో ఆయన కోర్టు చుట్టు 16 సంవత్సరాలు తిరిగారా లేదా, కోర్టు రికార్డుల్లో ఉంటుంది.

3*** Expunged as ordered by the Chair
4*** Expunged as ordered by the Chair

రెండవది దోసపాటి రాజగోపాల్ అనే మాజీ శాసన సభ్యుల బంక్‌లో దొంగతనం కేసు, అలాగే దొంగ మందు అమ్మారు. నేను ఆయన ఛాలెంజ్‌కు సిద్ధంగా ఉన్నా. ఇది నిరూపిస్తా, లేకపోతే నా మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బయటకు వెళ్ళిపోతా.

(కాంగ్రెస్ సభ్యుల హర్షధ్వనులు)

సార్ స్పీకర్ గారు, హౌస్ అడ్జర్న్ చేయండి, నల్గొండ ఎస్పీ నుండి రికార్డు తెప్పించుకోండి, హైకోర్టు నుండి తెప్పించుకోండి, 16 సంవత్సరాలు కోర్టు చూట్టూ తిరిగిన 2006వ సంవత్సరంలో మర్డరు కేసులు కొట్టి వేసి.. నేను ఆయన ఛాలెంజ్‌కు సిద్ధమని చెబుతున్నాను. మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా, నువ్వు మొన్న దాదాపు 3000 ఓట్లతో గెలిచినావు. మళ్ళీ జీవితంలో సభకు రావద్దు, నీ ఛాలెంజ్‌కు నేను ఒప్పుకుంటున్నా, రికార్డులు తెప్పించండి.

(బీఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావు గారు, ప్రశాంత్ రెడ్డి గారు దయచేసి కూర్చోండి. జగదీష్ రెడ్డి గారు మీరు డిమాండ్స్‌పై చర్చలో మాట్లాడితే, చర్చ సజావుగా నడుస్తుంది. మీరు రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తే..., వాళ్ళు కూడా రెచ్చ గొట్టే ప్రసంగాలు చేస్తారు. దయచేసి డిమాండ్ల పైన మాట్లాడండి.

(బీఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, ప్రజలకు మొత్తం లైవ్ వెళ్ళింది, ముఖ్యమంత్రి గారు మాట్లాడింది, ఆయన మాట్లాడింది, నేను మాట్లాడింది ప్రజలు చూశారు. కానీ మీరు ఈ రిమార్క్స్ చేయడం వల్ల మీ ప్రతిష్టకు కూడా భంగం కలిగేలా ఉంది, అధ్యక్షా. నేను డీవియేట్ అయ్యి మాట్లాడాను అనేది న్యాయం కాదు అధ్యక్షా.

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- ఛైర్‌పై రిమార్క్స్ వచ్చే విధంగా మాట్లాడకూడదని నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఈ రోజు మేము చెబుతున్నాము, గౌరవ శాసనసభాపతి గారు ఒకటే కోరారు, ఈ రోజు అపోజిషన్‌కు సంబంధించి కొన్ని రిమార్క్స్, రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే ట్రెజరీ బెంచీల నుంచి అదే విధంగా రెస్పాన్స్ వస్తుందని చెప్పారు. ఈ రోజు వారు చెప్పింది సభ్య సమాజం మొత్తం కూడా చూస్తుంది, ఈ రోజు శాసన సభ్యులందరిని పట్టుకొని ఇష్టా రాజ్యంగా అడ్డగోలుగా మాట్లాడడమనేది కరెక్ట్ కాదు. తప్పకుండా వారు మాట్లాడిన పదజాలాన్ని వెనక్కి తీసుకోవాల్సిందే. దాన్ని రికార్డుల్లో నుంచి తీయాలి. అందరి సభ్యులకు సంబంధించి వారు మాట్లాడడం జరిగింది. ఇది ఉపేక్షించేది కాదు అధ్యక్షా.

శ్రీ జి.జగదీష్ రెడ్డి:- పర్వాలేదు, ఇట్లానే భయ పెట్టిస్తారా? చేసింది మీరు, మీ ముఖ్యమంత్రి గారి ఉపన్యాసం ప్రజలు విన్నారు. మీ మంత్రి ఉపన్యాసం విన్నారు, నాది విన్నారు, ఏమి మాట్లాడుతున్నారు,

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- నేను భయపెట్టలేదు అధ్యక్షా, నేను భయపెట్టితే వారు భయపడేవారు కాదు.

(బీఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

కాదు అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా సభకు సంబంధించిన సాంప్రదాయాల గురించి మాట్లాడాను. ఎవరు భయపెట్టారు అధ్యక్షా? ఇక్కడ ఎవరూ ఎవరికి భయపడేది లేదు. మేము భయపడం, మీరు భయపడరు. ఇది మొత్తం యావత్తు రాష్ట్రప్రజలకు సంబంధించిన సభ. ఎవరు భయపడాల్సింది? వీడు కొడతాడు, వాడు కొడతాడని కాదు, దయచేసి సీనియర్ సభ్యులు మాట్లాడు తున్నప్పుడు..., నేను ఈ రోజు గౌరవ సభ్యులకు చెబుతున్నాను., ఈ రోజు ఎవరు ఎవరికి భయపడట్లేదు. ప్రజలు ఉన్నారు, వారే అందరిని భయపెట్టిస్తారు. ఈ రోజు ఎవరూ ఎవరిని భయపెట్టారో చూపించారు. దయ చేసి నేను శాసన సభాపతి ద్వారా వారిని కోరుతున్నదే దయచేసి సబ్జెక్ట్‌లోకి రండి. సబ్జెక్టుకి సంబంధించిన టెక్నికల్ అంశాలుంటే ప్రస్తావన చేసి, ఆ ప్రస్తావన తరువాత సభ్యులు చాలా మంది మాట్లాడేది ఉంది. డిమాండ్‌కు సంబంధించిన మా సహచర మంత్రులందరూ కూడా

సమాధానం చెబుతారు. డిమాండ్స్ పాస్ కావడానికి అందరిని కోరడం జరుగుతుంది. దయచేసి సభా సమయాన్ని వృధా చేయకుండా ముందుకు నడపాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- సభా రికార్డులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటాను. జగదీష్ రెడ్డిగారు కంప్లీట్ చేయండి. డీవియేట్ కాకండి, డీవియేట్ చేయకండి.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- సర్ నేను డీవియేట్ చేయడమేమిటి?

మిస్టర్ స్పీకర్:- మీరే చేస్తున్నారు. మీరే చేస్తున్నారు.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- ప్రజలు చూస్తున్నారు కదా. అధ్యక్షా, ఎల్ఏ మినిస్టర్ గారు మాట్లాడుతూ, ఉపేక్షించం అనే మాట మాట్లాడారు. ఉపేక్షించం అంటే ఎవరిని భయపెడుతున్నట్లు, భయపెట్టడం కాకపోతే ఏమిటది? ప్రజలు చూస్తున్నారు. దయచేసి నా వాదన కూడా సమానంగా చూపించండి. అధ్యక్షా, తమరికి నా అభ్యర్థన ఏమిటంటే మేము మాట్లాడినవి కూడా ప్రజలకు చూపించండి. వారు మాట్లాడినవి కూడా చూపించండి. వెంకటరెడ్డిగారు మాట్లాడింది కూడా చూపించండి. అధ్యక్షా ఇదే శాసన సభకు చెందిన ఆనాటి శాసన సభ్యుడు, మంత్రి నా పైన ఒకటి కాదు మూడు హత్యకేసులు పెట్టారు. అయినా కోర్టు మూడు కేసుల్లో నిర్దోషిగా తేల్చింది. ఆ తరువాత తెలంగాణ ఉద్యమ సందర్భంగా వచ్చిన కేసులు తప్ప ఇంక ఒక్క కేసు నా మీద ఉన్నా.. ఆయన పెట్రోల్ బంక్, మిర్యాలగూడ అన్నాడు. ఈ రెండింటి విషయంలో హౌజ్ కమిటీ వేయండి, ముఖ్యమంత్రిగా చేసిన ఆరోపణలు గానీ, ఈయన ఆరోపణలో గానీ, వాళ్ళు చెప్పిన రెండింటిలో ఒక్కటి ఉన్నా ఇక్కడి నుండి అక్కడికి మీ టేబుల్ దాకా ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తాను. ముఖ్యమంత్రి మరియు కోమటి రెడ్డి వెంకట రెడ్డి ఇద్దరూ కూడా ఆ పని చేయాలి. హౌజ్ కమిటీ వేయండి. దయచేసి మొత్తం రికార్డుల నుండి తొలగించండి. ఇది మంచి పద్ధతి కాదు. నేను మాట్లాడిన మాటల్లో మేము మాట్లాడినవన్ని కట్ చేస్తున్నారు. ఓకే గానీ, నేను మాట్లాడినవన్నీ బయట ప్రజలకు చూపిస్తే నేను మాట్లాడిన దానిలో ఒక్క అక్షరం అన్నా తప్పు ఉంటే ఎందుకు ముఖ్యమంత్రి భుజాలు తడుముకొని అంత ఆవేశంగా బయట నుండి ఉరికి వచ్చాడు? మీ దొంగతనం దొరికిపోయింది కాబట్టే భయపడ్డారు తప్ప, ఎస్, మా నాయకుడు కేసీఆర్ హరిశ్చంద్రుడే అని చెప్పాను. మీలాగ సమస్య చంద్రుడు కాదు అని చెప్పాను. మా నాయకుడు హరిశ్చంద్రుడే.[5] ***

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- దయచేసి చెబుతున్నాము అధ్యక్షా, ఇప్పుడు వివిధ సబ్జెక్ట్‌లకు సంబంధించిన అంశాలు వస్తే దాని పైన కూడా చర్చ పెట్టండి మాట్లాడుదాం, కానీ ఈ రోజు డిమాండ్స్‌కు సంబంధించినది మాట్లాడ వల్సిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను. ప్రభుత్వ పరంగా ఉన్న డిమాండ్స్‌కు సంబంధించి వారి సహకారాన్ని కోరి చెప్పితే మిగతా అంశాల పై మాట్లాడదామంటే వేరే రూపంలో రండి మాట్లాడుదాం, దాని పైన కూడా చర్చ చేద్దాం. కానీ ఈ రోజు స్పెసిఫిక్‌గా పవర్‌కు సంబంధించి, ఈ డిమాండ్స్‌కు సంబంధించి, ఫైనాన్స్ డిపార్టుమెంట్‌కు సంబంధించిన డిమాండ్స్ ఉన్నాయి, మీ దగ్గర సబ్జెక్ట్ ఉంటే, సబ్జెక్ట్ పరంగా మాట్లాడండి. సబ్జెక్ట్ లేదు ఇదే విధంగా మాట్లాడదామంటే మాట్లాడుదాం.

మిస్టర్ స్పీకర్:- దయచేసి జగదీష్ రెడ్డి గారు ప్రసంగాలు వద్దు, సబ్జెక్ట్ మాట్లాడండి. ప్లీజ్, డీవియేట్ కాకండి.

శ్రీ జి.జగదీష్ రెడ్డి:- సార్, అధ్యక్షుల వారికి దండం పెట్టి చెబుతున్నాను, ఈ సభలోకి ముఖ్యమంత్రి వచ్చే వరకు నేను మాట్లాడేది ఎక్కడున్న సబ్జెక్ట్ డీవియేట్ అయిందా, ముఖ్యమంత్రి వచ్చాక డీవియేట్ చేసిండా, నేను డీవియేట్ చేశానా? ప్రజలకు మొత్తం చూయించండి, నాది చూయించండి, ఆయన ఆవేశాన్ని చూయించండి, ఆయనకు తోడుగా తందానా అన్న ఈయన మాటలు చూయించండి, మొత్తం రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. దయచేసి ప్రతి అక్షరం కూడా ప్రజల్లోకి వెళ్ళాలి. తీస్తే

5*** Expunged as ordered by the Chair

ముఖ్యమంత్రి గారు, ఈయన మాట్లాడింది అక్షరం లేకుండా సభ రికార్డుల నుండి తీసేయండి, లేదంటే నేను దాని మీద తప్పకుండా మాట్లాడవలసిన అవసర ముంటుంది. ప్రతి అక్షరానికి సమాధానం చెప్పవలసిన అవసరముంది. ఈ రాష్ట్ర ప్రజలు ఆయనది చూశారు, నాది కూడా చూడాలి. దయచేసి మీరు అనుమతిస్తేనే నేను మాట్లాడుతా, సభకు అధ్యక్షులు మీరు కాబట్టి మీరు అనుమతిస్తే నేను మాట్లాడుతా తప్ప లేకపోతే నేను మాట్లాడలేను. ఎందుకంటే అధ్యక్షా, అక్కడ దూరుడు, ఇక్కడ దూరుడు అలవాటు లేదు. ఈ ఇండియా బుల్స్ ఏంటో, అమెరికా బుల్స్ ఏంటో ఈ బుల్స్‌లోకి దూరుడు, ఏడ కమీషన్లు దొరికితే అక్కడ తిరుగుడు, ఇక్కడ బ్లాక్ మెయిల్ చేయడం మాకు తెలియదు. ఆ ఇండియా ఎక్కడనో, ఆ బుల్స్ ఎక్కడనో మాకు తెలియదు, వారే పట్టుకొచ్చారు, వారి దగ్గరకు వీరేందుకు పోయారే దేనికి దొరికారో ఆ బుల్స్ ఏంటో వారికే తెలియాలి. సియం గారికే తెలుసు, ఈ బుల్స్ జోలికి మేము ఎప్పుడు పోము. మాకు అలవాటు లేదు. ఇంకా కేసీఆర్ గురించి మాట్లాడుతారు, 6 ***

(అంతరాయం)

12.10 మ. మిస్టర్ స్పీకర్:- బీజెపి పార్టీకి చెందిన శ్రీ కె. వెంకట రమణా రెడ్డి గారూ..

(అంతరాయం)

నేను ప్రసంగాలు చేయకుండా చర్చ చేయమని చెప్పాను. అది పూర్తయిన సబ్జెక్టు కాబట్టి మళ్లీ డీవియేట్ చేయకుండా చర్చకు రావాలని కోరుతున్నాను. సమాధానం ఇచ్చిన తరువాత కూడా మళ్లెందుకు సభను గందరగోళ పర్చడానికి ప్రయత్నం చేస్తున్నారని అడుగుతున్నాను. కేవలం చర్చ మీదనే మాట్లాడమనండి. జగదీష్ రెడ్డి గారూ, పద్దులపైన మాత్రమే మాట్లాడండి, డీవియేట్ కాకండి.

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, దయచేసి మీకు మళ్లీ వందసార్లు దండం పెట్టి చెబుతున్నదేమంటే ఆయన కెసిఆర్ గారి గురించి వ్యక్తిగతంగా మాట్లాడిన మాటలను రికార్డుల నుంచి తొలగిస్తామని మాట ఇస్తేనే నేను దానిని వదిలేస్తాను. సీఎం గారి గురించి వ్యక్తి గతంగా మాట్లాడిన మాటలు రికార్డుల నుండి తీసివేయండి.

మిస్టర్ స్పీకర్:- సభ రికార్డులను పరిశీలించి తప్పనిసరిగా తొలగించే ప్రయత్నం చేస్తాను.

శ్రీ జి.జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, మీరు సభను ఆర్డర్‌లో పెడితే నేను మాట్లాడతాను. మేం ఇప్పటివరకు శాసనసభలో ఈనాడే కాదు, గతంలో కూడా నాకు అవకాశం ఇచ్చినప్పుడు కూడా ఒక్క అక్షరం డీవియేట్ అయి మాట్లాడలేదు. నేను సబ్జెక్టు మాట్లాడుతుంటే ఎక్కడినుంచో ఆవేశంగా ఉరికొచ్చి మాట్లాడారు.

(కొందరు అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, మీరు సభను ఆర్డర్‌లో పెట్టండి. ముందుగా ప్రభుత్వ విప్‌లను ఆర్డర్‌లో పెట్టండి.

మిస్టర్ స్పీకర్ :- జగదీష్ రెడ్డి గారూ, పద్దుల గురించి చర్చ చేయండి.

శ్రీ జి.జగదీష్ రెడ్డి:-అధ్యక్షా, నేను సబ్జెక్టుకే పోతున్నాను. వాళ్లను ముందు కూర్చోమనండి.

మిస్టర్ స్పీకర్:- జగదీశ్ రెడ్డి గారూ, మళ్లీ, మళ్లీ మీరు ప్రసంగం చేయకుండా కేవలం పద్దుల గురించి మాత్రమే చర్చ చేయండి.

శ్రీ జి.జగదీష్ రెడ్డి :-అధ్యక్షా, ఇతరులు రాసిచ్చిన ప్రసంగాన్ని నేను చదవాలా, నాకేం అర్థం కావడం లేదు. వాళ్ల మందబలంతో మా మీద బురద జల్లి పోతామంటే ఎలా? సభలో మేం ఉండాలనుకుంటే, సభ సజావుగా నడవాలనుకుంటే మాకు అవకాశమిస్తే మాట్లాడతాము, లేదు వద్దని భావిస్తే మేం సభ నుండి వెళ్లిపోతాము.

మిస్టర్ స్పీకర్:- జగదీష్ రెడ్డి గారూ, మీరు సభలో ఉండాలనే ఉద్దేశంతోనే, పదే పదే శాసనసభ నాయకుడు కూడా మీరు ఉండాలనే చెబుతున్నారు.

శ్రీ జి.జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, వెంకట్‌రెడ్డి గారు ఏం సబ్జెక్టు మాట్లాడారనేది ప్రజలు చూశారు. తమరు వారి చేతికి గొడ్డలి ఇచ్చి నరకమంటారు, మమ్మల్ని మాత్రం

6*** Expunged as ordered by the Chair

బేడీలు వేసేసి మాట్లాడమంటే ఇదెక్కడి న్యాయమని అడుగుతున్నాను. సభ హుందాతనాన్ని కూడా కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నది. వెంకట్‌రెడ్డి గారు మాట్లాడిన దాంట్లో విద్యుత్తు గురించి ఒక్క మాట అయినా ఉన్నదా అని అడుగుతున్నాను. వారు ఇష్టమొచ్చి నట్లు మా మీద చేసిన ఆరోపణలు ప్రజల్లోకి వెళ్లాలా, ఇదేం పద్ధతి? ఈ విధంగా మాట్లాడితే సభ హుందాతనంగా ఉంటుందా? వారు మాట్లాడిన మాటలను మొత్తానికి మొత్తం సభ రికార్డుల నుంచి తొలగించమని తమరిని అడిగాను. రికార్డుల నుంచి తొలగిస్తారా లేదా అనేది తమరు చెప్పలేదు హౌస్ కమిటీ వేయమని నేను అడిగాను. దాని గురించి కూడా ఎలాంటి సమాధానం లేదు.

మిస్టర్ స్పీకర్:-జగదీశ్ రెడ్డి గారూ, మీరు ఛెయిర్‌ను ప్రశ్నించొద్దని ఇంతకు ముందే శాసనసభ వ్యవహారాల మంత్రిగారు చెప్పారు.

శ్రీ జి.జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, మిమ్మల్ని దండం పెట్టి అభ్యర్థిస్తున్నానని చెప్పాను.

మిస్టర్ స్పీకర్:- జగదీష్ రెడ్డి గారూ, నేను సభ రికార్డులను పరిశీలించి తొలగిస్తానని చెప్పాను. అయిన ప్పటికీ మీరు నేను చెప్పలేదని సభలోనే ఈ విధంగా మాట్లాడితే ఎలాగండీ? నేను సభ రికార్డులను పరిశీలించి తొలగిస్తానని చెప్పాను. నామీదనే మీరు ఈ విధంగా మాట్లాడితే ఎలా? దయచేసి మీరు పద్ధతైన చర్చ చేయండి.

శ్రీ జి.జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, ఆ పదాలను రికార్డుల నుంచి తొలగిస్తానన్నందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆ మాటలు రికార్డుల నుంచి తొలగించినా సరే నేను హౌస్ కమిటీ వేయాలి అనే మాటకు ఇప్పటికి కూడా కట్టుబడి ఉన్నాను. మాకు ఎలాంటి ఇబ్బంది లేదు. నేను అడిగిన ఛాలెంజ్ మీద కూడా వాళ్లకు ధైర్యం ఉంటే ముందుకు రావాలని కోరుతూ దానిని ముగిస్తున్నాను.

ఇక ఇతర విషయాలకు సంబంధించి ఇప్పటికి కూడా మరొక్కసారి ముఖ్యమంత్రి గారు కావచ్చు, ఉప ముఖ్యమంత్రి గారు కావచ్చు, ఇతర సభ్యుల అవగాహన కోసం ఇంకొక విషయాన్ని చెబుతున్నాను. ఎందుకంటే ఈ సభ నుంచి రాష్ట్రప్రజలకు కూడా సదరు విషయం వెళ్లాలి. ఈ అధికారపార్టీ నన్ను ప్రసారమాధ్యమాలలో చూయిస్తారో లేదో తెలియదు. ఎందుకంటే మేం మాట్లాడినవి మొత్తానికే చూపించకుండా కట్ చేస్తున్నారు. కెమెరాలు మా వైపు ఎప్పుడూ రావు. మా పార్టీ నుంచి ఎవరు మాట్లాడినా టి.విలలోచూయించరనేది చాలా స్పష్టంగా కనబడుతున్నది.

నేను వారికి చెప్పే సబ్జెక్టు, సబ్ క్రిటికల్, సూపర్ క్రిటికల్ టెక్నాలజీకి సంబంధించి. 800 మెగావాట్ల లోపు విద్యుత్తు ఉత్పత్తి జరిగినప్పుడు బొగ్గు కొంచెం ఎక్కువ కాలుతుంది, దానివల్ల కార్బన్ వాయువులు రావడం వలన కొంత పొల్యూషన్ క్రియేట్ అవుతుంది కాబట్టి ఈ పొల్యూషన్‌ను కంట్రోల్ చేయాలని చెప్పి ప్రపంచవ్యాప్తంగా వచ్చిన అగ్రిమెంటులో భాగంగా 2013 - 14లో చట్టం చేశారు. దాని ప్రకారం 2017 మార్చి చివరి నాటికి పూర్తి కాగలిగిన ప్లాంట్లను సబ్ క్రిటికల్ టెక్నాలజీ ద్వారా కూడా భర్తీ చేసుకోవచ్చు, ఇక ఆ తరువాత పూర్తయ్యేని మాత్రం ఎట్టి పరిస్థితులలో సబ్ క్రిటికల్‌లో రావద్దు, సూపర్ క్రిటికల్‌తోనే మొదలు పెట్టుకోవాలని దాంట్లో ఉన్నది. ఆనాడు మనకున్న విద్యుత్తు అవసరాల దృష్ట్యా దానియొక్క అత్యవసర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని బిహెచ్ఇఎల్‌ని పిలిచి మీరు తక్కువలో తక్కువ ఎన్ని రోజులలో చేయగల్గుతారని ముఖ్యమంత్రి గారు అడిగితే సూపర్ క్రిటికల్‌ది అయితే అయిదారు సంవత్సరాలు పడుతుంది, గతంలో అయితే ఎక్కువనే తీసుకున్నాయి, మేం తక్కువలో తక్కువ అంటే నాలుగు సంవత్సరాలలో చేయగల్గుతాం తప్ప అంతకు మించి తగ్గించలేమని చెప్పారు, కొత్తగూడెం కెటివిపి 7వ స్టేజ్‌ని వాళ్లకు ఇచ్చాము. అదే సందర్భంలో మా దగ్గర 270 ఇంటు 4 మిషినరీ.. 270 మెగావాట్లతో తయారు చేయగలిగిన మెషినరీ మా దగ్గర సిద్ధంగా ఉన్నది, మీరు అర్జంటు అంటున్నారు కాబట్టి సివిల్ వర్క్ చేసుకుంటే ఆ మెషినరీ ఇక్కడికి తెచ్చి బిగించుకోవచ్చు, అది కొత్త మెషినరీ కాబట్టి మీరు అవకాశమిస్తే ఆ విధంగా చేసి రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తాం, అది కూడా కేంద్ర ప్రభుత్వం యొక్క కండీషన్స్ మాకు తెలుసు, మార్చి, 2017 లోపలే

మేం పూర్తి చేస్తామని చెప్పారు. బిహెచ్ఇఎల్ కేంద్ర ప్రభుత్వ సంస్థ కాబట్టి ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వాళ్ల దగ్గర ఉన్న టెక్నాలజీని తీసుకుంటాము, కావలసిన మెషినరీ వాళ్ల దగ్గరనే ఉందన్నప్పుడు వాళ్లకు అది అప్పజెప్పడం జరిగింది. ఆ తరువాత ఎన్జిటి కేసు, కరోనా వంటి ఇతర కారణాల వల్ల అది ఆలస్యమయింది.

నిన్న ఉప ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఒక సందర్భంలో చెప్పిందేమంటే, మేం 2006లో ప్రారంభించింది గత పాలకులు పూర్తి చేశారు, 2007లో ప్రారంభించింది గత పాలకులు పూర్తి చేశారు, ఆ తరువాత 2009లో ప్రారంభించింది పూర్తి చేశారని చెప్పుకుంటున్నామని అన్నారు. 2006లో ప్రారంభించింది మేం వచ్చిన తరువాత పూర్తి చేశామంటే ఎన్ని సంవత్సరాల సమయం పట్టినట్లు అని అడుగుతున్నాను. అయినా ఈ మొత్తం భారతదేశంలో రికార్డు క్రియేట్ చేసే విధంగా మేం కొత్తగూడెంలో నిర్మాణం చేసిన 800 మెగావాట్లను సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో పూర్తి చేసింది అతి తక్కువ సమయంలో అంటే రికార్డు సమయంలో పూర్తి చేశాము. అది పూర్తి చేసినవాళ్లం మిగతావి పూర్తి చేయడానికి మాకేం ఇబ్బంది అని అడుగుతున్నాను. ఎన్జిటి కేసులు, కరోనా వంటి వాటి వల్ల ఆలస్యమయిందని చెప్పాను.

ఇక సూపర్ క్రిటికల్, సబ్ క్రిటికల్‌కు సంబంధించి ఏ కేంద్ర ప్రభుత్వమయితే చట్టం చేసి మీరు సూపర్ క్రిటికల్‌కు పోవాలని చెప్పిందో అదే కేంద్రం నుంచి ఈ మధ్య కాలంలో ఒక మెమో వచ్చింది. సోలార్ విద్యుత్తు ఎక్కువవుతున్న సందర్భంలో సూపర్ క్రిటికల్ ప్లాంట్లు కూడా 50 శాతం వరకే పనిచేయాలి.

12.20 మ. అధ్యక్షా, అది 500 మెగావాట్లు, 600 మెగావాట్లు ఉత్పత్తి చేసినా అది సబ్ క్రిటికలే దానర్థం. దానివల్ల బొగ్గు కాల్చడం అనేది ఎక్కువ అవుతుంది. 800, 700 లో పటికి వస్తే తప్పకుండా అది మళ్లీ సబ్ క్రిటికల్ టెక్నాలజీతో ఎంతైతే ఎమిషన్స్ వస్తాయో అంతే వస్తయి. కాబట్టి, ఇవాళ దానికి అర్థమే లేకుండా పోయింది. ఈ విషయాన్ని మీ అందరి దృష్టికి తీసుకువస్తున్నాను. సభా సభ్యులకు గానీ, ప్రజల దృష్టికి గానీ. 800 MW and above అయితేనేమో ఎమిషన్స్ తక్కువ ఉంటాయి, కార్బన్ తక్కువ కాలుతుంది. అంతకంటే లోపలైతే ఎక్కువ కాలుతుందనేది ఉద్దేశం. అంతే, దీంట్లో వేరే పంచాయతీ ఏమీ లేదు. కానీ, ఇవాళ దానిని కూడా తగ్గించి నడపడం వల్ల, 400, 450, 500లకు తగ్గించడం వల్ల మళ్లీ బొగ్గు ఎక్కువగా కాలుతుంది కార్బన్ ఎమిషన్స్ ఎక్కువ అవుతాయి. టెక్నీషియన్స్‌ని ఎవరిని అడిగినా చెబుతారు. కాబట్టి ఇందులో ఏదో బ్రహ్మ విద్య ఉంది, సూపర్ క్రిటికల్‌ని సబ్ క్రిటికల్‌గా పెట్టారు, ఈ రాష్ట్రం మొత్తం నాశనమై పోయింది, దాంతో డబ్బులు పోయాయని ప్రభుత్వం చేస్తున్న ప్రచారం సరైంది కాదు అనే విషయాన్ని నేను ఇక్కడినుండి ప్రజలందరికీ చెప్పదలచుకున్నాను.

అలాగే వారు BOP and BPT గురించి మాట్లాడారు. అదే సందర్భంలో ఇక్కడ ఏదైతే కొత్తగూడెం ప్లాంట్‌ను బిహెచ్ఈఎల్‌కు ఇచ్చామో, అది కూడా మొత్తానికి మొత్తం కలిపేశాము. దానిమీదవారు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. అది కూడా ఉంది మరి. కేవలం యాదాద్రి, భద్రాద్రిని బిహెచ్ఈఎల్‌కు ఇచ్చామని మాట్లాడుతున్నారు. కొత్తగూడెంను కూడా నామినేషన్ పద్ధతిలోనే బిహెచ్ఈఎల్‌కు ఇచ్చాం. దానిని రూ. 3800 కోట్లకు బిహెచ్ఈఎల్‌కు ఇవ్వడం జరిగింది. కానీ, అదేసమయంలో పక్కన ఆంధ్రప్రదేశ్‌లో BOP and BPTని వేరు, వేరు చేసి నామినేషన్ పైననే బిహెచ్ఈఎల్‌కు రూ. 2,007 కోట్లకిచ్చారు. సివిల్ వర్క్ కొరకు బిడ్డింగ్ రూపంలో ప్రైవేట్ కాంట్రాక్టర్లను పిలిస్తే దాదాపు రూ. 2,600 కోట్లకో, 2,700 కోట్లకో subject to condition. మనకంటే రూ. 830 కోట్లకు పైగా అక్కడ ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ ఖర్చు వచ్చింది. Same size, same plant at Vijayawada. అదే సమయంలో మరో దానికి కృష్ణపట్నంలో కూడా పిలిచారు. అక్కడ ఇంకా ఎక్కువ. ఇదే బిహెచ్ఈఎల్‌కు రూ. 2007 కోట్లకేమో బిపిటికి ఇచ్చారు. బిఓపికి ఓపెన్ టెండర్‌లో పిలిస్తే అక్కడ రూ. 3,000 కోట్ల చిల్లరకు వచ్చింది. మనకంటే రూ. 1150 కోట్లు ఎక్కువ అయింది. అంటే, మనం

బిహెచ్ఈఎల్‌కు ఇచ్చినందుకు లాభం జరిగిందా? నష్టం జరిగిందా. మేము ప్రభుత్వరంగ సంస్థకు ఇస్తే వాళ్లు ఏదో ఇంటర్న్ మళ్లీ ఏదో ప్రైవేట్ వారికి ఇచ్చుకున్నారు. సబ్ కాంట్రాక్టర్లకు ఇచ్చుకున్నారని అంటున్నారు. ఒకవేళ వారు అన్న మాట ప్రకారం అందులో ఏదో మతలబు ఉండి, అందులో ఏవో పైసలు వస్తాయని అనుకుంటే బిహెచ్ఈఎల్‌కు ఇచ్చి సబ్ కాంట్రాక్టర్లకు ఎందుకు ఇవ్వాలి? అవతల చంద్రబాబు నాయుడు గారు పిలిచినట్లుగా, ఇంకో రాష్ట్రం పిలిచినట్లుగా మేము డైరెక్ట్‌గా ప్రైవేట్‌గానే పిలుచుకుంటాం కదా. మా చేతుల్లో నిది తీసుకొనిపోయి వారి చేతుల్లోకి అప్పజెప్పి, వాళ్లను బ్రతిమిలాడి ఇంకొకరికి ఇప్పించే ఖర్మ ఏంది మాకు? రేపు కూడా మేము బిహెచ్ఈఎల్‌కు ఇవ్వాలనే భయంతోని, వేరే తప్పుడు ఆలోచనలు మనసులో పెట్టుకొని ఇప్పటినుండే దానికి నిర్మాణం చేసుకుంటున్నారు. రాబోయే కాలంలో కూడా నామినేషన్ మీద ప్రభుత్వ రంగ సంస్థలకే ఇవ్వాలని మేము కోరుతున్నాము. మేము మిమ్మల్ని మెచ్చుకుంటాం, అభినందిస్తాం. బిహెచ్ఈఎల్ సంస్థకే ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము. మేము ఇచ్చిన పద్ధతిలోనే ఇవ్వండి, మేము కాదనడం లేదు. తరువాత సబ్ కాంట్రాక్ట్‌లు ఎవరికి ఇప్పించుకుంటారు, ఏమి చేసుకుంటారు అనేది వారికి తెలిసిన విద్య. అందులో ఒక్క సబ్ కాంట్రాక్టర్ ఎవరు అనేది నాకు ఇప్పటివరకు తెలియదు. కాంట్రాక్టర్ ఎవరో తెలియదు, సబ్ కాంట్రాక్టర్ ఎవరో తెలియదు. ఉంటే, గింటే సబ్ కాంట్రాక్టర్లు వారి చుట్టాలు ఎవరైనా ఉండవచ్చు. నా చుట్టం ఎవరూ ఒక్కడు కూడా కాంట్రాక్టర్ లేడు అధ్యక్షా. నా చుట్టం కాంట్రాక్టర్ ఉన్నాడని ఒక్కడిని నిరూపించినా నేను దేనికైనా సిద్ధంగా ఉన్నాను. కాంట్రాక్టులు చేసే అలవాటు ఉన్నది వారికి. బిహెచ్ఈఎల్‌కు వద్దు, అదానికి ఇవ్వాలనే ఆలోచన వారిది. మొత్తం విద్యుత్ రంగాన్ని తీసుకొనిపోయి అదానికి అప్పగించాలనేది వారి ఆలోచన. డిస్కంలన్నీ తీసుకొనిపోయి వారికి అప్పగించాలనేది మీ ఆలోచన. డైరెక్ట్‌గా మాట్లాడకుండా, వార్తా పత్రికల్లో వారు దొంగ వ్రాతలు వ్రాయిస్తున్నారు. చిట్‌చాట్‌లో మాట్లాడి, ఇక్కడ మాట్లాడి, అక్కడ మాట్లాడి వారు వ్రాతలు వ్రాయించుకుంటున్నారు. కానీ, వారి భాగోతం ప్రజలు చూస్తున్నారు. ఏం డౌట్ లేదు. అన్నీ గమనిస్తున్నారు. ఓల్డ్ సిటీ గురించి మా సభ్యులు హరీష్‌రావు గారు మాట్లాడితే, భట్టి గారు ఇంతింత ఎగిరారు. అధ్యక్షా, అదే ఎంఐఎం సభ్యులు ప్రస్తావించారు. అప్పుడు తేలు కుట్టినట్లు గమ్మున ఉన్నారు ఎందుకో? ఎందుకో చెప్పలేదు. ఇప్పటికైనా దానిమీద చెప్పాలి వారు.

మిస్టర్ స్పీకర్ :- పూర్తి చేయండి, పూర్తి చేయండి.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, అప్పుడే ఎట్లా అయితది. మమ్మల్ని తిట్టడానికి గంట వారికే ఇస్తిరి. అందులో నాది రావాలంటే, నాది రావాలని సిఎంకు, డిప్యూటీ సిఎంకు కాంపిటీషన్ నడుస్తోంది. ఆ పంచాయతీలో వారు ఉరికివచ్చి మాట్లాడుతారు. వీటికి సమాధానాలు డిప్యూటీ సిఎం గారు చెప్పలేరా అధ్యక్షా? ఎందుకు ప్రతిసారి ముఖ్యమంత్రి గారు భుజాలు తడుముకొని ఉరికిరావాలి. ఎందుకంటే సభా నాయకుడిగా వారికి అవకాశం ఉంది కాబట్టి.

మిస్టర్ స్పీకర్ :- చర్చలోకి రాండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- అధ్యక్షా, గౌరవనీయులు మాజీ మంత్రి గారికి అన్ని విషయాలు తెలుసు. అన్ని అంశాలకు సంబంధించి ఈ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రి గారికి ఎప్పుడు ఏ అంశం పైన అయినా ప్రజలకు సంబంధించిన అంశం వచ్చేవరకు క్లారిటీ ఇచ్చే అధికారం వారికి ఉంటుంది. అధ్యక్షా, మీరు అవకాశం ఇవ్వడం వల్లనే వారు మాట్లాడారు. వారు అందరు మంత్రులపైన, సభ్యులందరి పైనా స్వీపింగ్ రిమార్క్స్ చేస్తూ మాట్లాడటం సభ్యత కాదు. ముఖ్య మంత్రిగా కెసిఆర్ గారు ఉన్నప్పుడు అన్ని అంశాల మీద మాట్లాడేవారు. వారి అంశాన్ని కూడా కెసిఆర్ గారే మాట్లాడుతుండేది, అప్పుడప్పుడు వారికి కూడా అవకాశం ఉండకపోయేది. కనీసం మాదాంట్లో ప్రజాస్వామికంగా మాట్లాడే అవకాశమైనా ఉంది.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, ధన్యవాదాలు. మా ముఖ్యమంత్రి గారు సభకే రాలేదని ఒప్పుకున్నారు, ఇప్పుడు

వచ్చారని ఒప్పుకున్నందుకు ధన్యవాదాలు. అధ్యక్షా, వారు పిట్ హెడ్ గురించి మాట్లాడారు. పిట్ హెడ్ గనుక నిజమైతే మరి విజయవాడ థర్మల్ స్టేషన్ కట్టిందెవరు? వారే కదా. విజయవాడ థర్మల్ స్టేషన్ దగ్గర ఏ పిట్ హెడ్ ఉందని కట్టారు? ఎక్కడ బొగ్గు ఉందని? విజయవాడలో బొగ్గు ఉందనే కట్టారా? కట్టిందెవరు కాంగ్రెస్ గవర్నమెంటే కదా. దేనికి కట్టారు. కడపలో RTPP కట్టారు. ఆర్టిపిపిలో కనీసం నీళ్లు కూడా లేవు. బొగ్గు కాదు. నీళ్లే లేవు. బొగ్గును మళ్లీ మనదగ్గర ఉన్నటువంటి సింగరేణి నుండే ఇవ్వాల్సింది. వీరంతా అప్పుడు ప్రారంభోత్సవానికి రాజశేఖర్ రెడ్డి గారి వెంబడే వెళ్లారు కదా. మరీ అక్కడ ఏ పిట్ హెడ్ ఉంది? నల్గొండలో కడితే తప్పు, కడపలో కడితే వారికి సంతోషం. విజయవాడలో కడితే వారికి సంతోషం. ఎందుకంటే వారి బాస్‌లంతా కూడా అక్కడున్నారు కాబట్టి. కానీ, మా బాస్‌లు తెలంగాణ ప్రజలే. నల్లగొండ ప్రజలు కూడా మా బాస్‌లే. మా తెలంగాణ బిడ్డలే. అందుకే నల్లగొండలో కట్టినాం. వెనకబడ్డ నల్లగొండ జిల్లాను అభివృద్ధిలోకి తీసుకురావడానికి వందశాతం కట్టినాం. అక్కడ కట్టాలని జిల్లా మంత్రిగా నేను కోరాను. నేను కమిషన్‌కు కూడా ఈ విషయాన్ని చెప్పాను. నల్గొండ జిల్లాను మొత్తం వారు నాశనం చేశారు. రెండు లక్షల మందికి కాళ్లూ, చేతులు లేకుండా వంకర పోయేటట్లు చేసి మాకు బహుమతిగా ఫ్లోరైడ్‌ను ఇస్తే, 60 సంవత్సరాల్లో 1000 మంది పనిచేసే ఒక్క పరిశ్రమ తేకుండా చేశారు.

ఒక్కో పవర్ ప్లాంట్ నిర్మాణానికి కావాల్సిన కాంపొనెంట్స్ ఐదారుంటాయి. 1. నీళ్లు, 2.రోడ్ కనెక్టివిటి 3. రైల్ కనెక్టివిటి 4. అక్కడ వచ్చిన యాష్ డిస్‌పోజల్... ఇటువంటివి అన్నీ అక్కడ అందుబాటులో ఉన్నాయి. వాస్తవానికి మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల్‌లో కట్టాలని కెసిఆర్ గారు ఆలోచన చేశారు. మీదగ్గర అవకాశం ఉందా? ఎందుకంటే, రాయచూర్ థర్మల్ ప్లాంట్ ఉందని, అన్నీ అనుకూలంగా ఉంటేనే పవర్ ప్లాంట్ వస్తుంది. అది ఎప్పుడో కట్టబడింది కాబట్టి, ఆ ఏరియాలో కడదాము చూడండి అని ముందుగా మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన మంత్రులతో మాట్లాడారు కెసిఆర్ గారు. ప్రభుత్వ భూమి తీసుకోవడానికి ఏమైనా అవకాశం ఉందా చూడమని అక్కడి కలెక్టర్ గారికి చెప్పారు. భూమి ఉన్నమాట వాస్తవమే అయినప్పటికీ, దానిని చాలామంది పేదలకు ఇచ్చారు. అసైన్‌మెంట్ చేశారు. ఇంకా అదనంగా ఐదారు వేల మంది ఉన్నారు, అంతమందిని నిర్వాసితులను చేయడం కష్టం అవుతుందని అక్కడి కలెక్టర్ గారు రెండు, మూడు నెలల తరువాత రిపోర్ట్ ఇచ్చారు. ఆ సందర్భంలో అన్నా, మాదగ్గర దామరచెర్ల ప్రాంతంలో భూమి ఉంది. వదేళ్లు కరువు వచ్చినా నీళ్లు అందుబాటులో ఉన్నాయి. అక్కడి నుండే రైల్వే లైనుంది. అక్కడి నుండే జాతీయ రహదారి ఉంది అని గౌరవ ముఖ్యమంత్రి గారైన కెసిఆర్ గారిని నేను అడిగాను. విదేశీ బొగ్గు వాడాలని చెప్పి అప్పటికే కేంద్ర ప్రభుత్వం చట్టం తెస్తా ఉంది. అందులో ప్రధానమైనది ఏమిటంటే, వారికి తెలిసే చెప్పారో, తెలియక చెప్పారో. నాకు తెలిసి వారికి తెలిసే చెప్పారని అనుకుంటున్నాను. బొగ్గు అలాట్‌మెంట్ అనేది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ చేతుల్లో ఉన్న అధికారం. మన సింగరేణి నుండే ఇవ్వాలని ఏమీ లేదు. ఎక్కడి నుండి అయినా ఇవ్వవచ్చు. ఈరోజు దేశంలోని చాలా ప్లాంట్లకు ఇంకోచోట నుండి ఇస్తున్నారు. ఎక్కడెక్కడి నుండో తెచ్చుకుంటున్నారు. ఈమధ్య కాలంలో కేంద్రం ఆ నిబంధనను తేనే తెచ్చింది. ప్రస్తుతానికి 10 శాతం విదేశీ బొగ్గు తెచ్చి పెట్టాలనే నిబంధన తెచ్చింది. అయినా దానిని అంగీకరించనిది ఒక్క తెలంగాణ ప్రభుత్వం మాత్రమే. కాబట్టి, బొగ్గు అలాట్‌మెంట్ అనేది కేంద్రం చేతుల్లో ఉంది, మిగతావన్నీ మనదగ్గర ఉన్నాయి. ఈరోజు రామగుండం, కొత్తగూడెం ఎట్లా అభివృద్ధి అయిందో మనం చూశాం. చిన్న గ్రామాలు సింగరేణి వల్ల కావచ్చు, ఎన్‌టిపిసి వల్ల కావచ్చు దేశమంతా మాట్లాడుకునే పరిస్థితికి వచ్చాయి. కాబట్టి, మాకు కూడా ప్రభుత్వ రంగం నుండి ఒక పవర్ ప్లాంట్ ఇవ్వండి, నాలుగైదు వేల మందికి ఉద్యోగాలు ప్రత్యక్షంగా దొరుకుతాయి. ఇంకో పది, పదిహేను వేల మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని మాకు కావాలని మా జిల్లా ప్రజల తరఫున నేను అడిగాను. దానిని దృష్టిలో పెట్టుకొనే ఆరోజు అక్కడ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. అదేదో నల్గొండ జిల్లా తెలంగాణలో లేనట్టు. ఇదేం పద్ధతి

అధ్యక్షా, ఊ అంటే నల్గొండ జిల్లా మీద పడి ఏడుస్తారు. కొంతమంది నల్గొండ జిల్లా వారు కూడా మాకు పవర్ ప్లాంట్ వద్దు, మేము దీనిని ఆపేస్తాము అని మాట్లాడారు. అవన్నీ తరువాత ప్రజలు చూసుకుంటారు. అధ్యక్షా, పిటోహెడ్ అనేదానికి అర్థమే లేదు. ఈమధ్య కాలంలో మనం చూస్తున్నాము. ఏ రాష్ట్రంలోనైనా, ఏ దేశంలోనైనా అంతర్గతంగా సమస్యలు వస్తున్నాయంటే ఇటువంటి చోటనే. అభివృద్ధి ఒకే చోట జరగకుండా, అభివృద్ధిలో తీవ్రమైన అసమానతలు వచ్చినప్పుడు ప్రాంతాల మధ్యన, దేశంలో ఉండే రాష్ట్రాల మధ్యన విభేదాలు వస్తున్నాయి. అంతెందుకు అధ్యక్షా, మనం కొట్లాడింది కూడా, మనకు అన్యాయం జరుగుతుంది, మనం వెనకబడుతున్నామనే కదా మనం కొట్లాడింది. అదే పరిస్థితి తెలంగాణలో మళ్ళీ రావద్దు. అన్ని ప్రాంతాలు ఒక్కతీరుగా ఉండాలి. ఇంకోటి కూడా ఉంది దీంట్లో, ఎప్పుడైనా ఏవైనా ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు మొత్తానికి మొత్తం ఒకటే ప్రాంతంలో ఉండడం వల్ల నష్టం జరిగే అవకాశం ఉంది. కాబట్టి, వేరు, వేరు ప్రాంతాల్లో విద్యుత్ ఉత్పత్తిని పెట్టాలనే వాదన కూడా ప్రపంచ వ్యాప్తంగా ఒక వాదన ఉంది.

12.30 మ. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని నల్గొండ ప్రజల గురించి ఆలోచించే మేము అవి అక్కడ పెట్టడానికి నిర్ణయం తీసుకున్నాము. దానికి ఏందో జరిగిపోయింది, నల్గొండలో పెట్టడం పెద్ద నేరం, నల్గొండ ప్రజలందరూ తెలంగాణ ప్రజలు కారు, మేము ఇంకెక్కడో పెడతాం అన్న పద్ధతుల్లో దాన్ని తప్పినట్టు చిత్రీకరిస్తున్నారు. నేను ఈ సభ ద్వారా నల్గొండజిల్లా ప్రజలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక్కడ జరుగుతున్న చర్చలను ప్రజలు గమనించండి. నల్గొండ పట్ల ఈ ప్రభుత్వ వైఖరి ఏముందో ఒకసారి చూడాలనిచెప్పి కూడా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- కంక్లూడ్ చేయడి, ప్లీజ్...

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, ఇవాళనే వారు కిషన్ రెడ్డి గారి గురించి ప్రస్తావించారు. కిషన్ రెడ్డిగారి ప్రస్తావన స్పష్టంగా ఉంది. మరి ఎందుకు తీసుకోవడం లేదు, ఎందుకు చెప్తలేరు. అధ్యక్షా, మేము పోయి 8 నెలలు. మేము అనుమతియ్యాల్నా? పి.పి.ఏ. మేము చేసుకుంటామా? ఇవాళ ఎన్టీపీసీతో పి.పి.ఏ. మేము చేసుకోవాలా? వీళ్ళ ప్రభుత్వం వచ్చి ఒక్కరోజు, రెండు రోజులు కాదు. 8 నెలలు దాటాయి. ఎవరు చేయాలండీ? ఎవరు చేయవలసిన బాధ్యత? ఎవరి మీద మాట్లాడుతున్నారు? మమ్మల్ని పెట్టుకోమంటే సంతకాలు, మేమొచ్చి పెడతాం. మీ విద్యుత్తు శాఖామంత్రి, మీ ముఖ్యమంత్రి ఆర్డరివ్వాల్నా? అధికారులకు, మేమివ్వాల్నా? మీరు చేయాల్సిన బాధ్యతని కూడా మామీద పడేస్తే, 8 నెలలయ్యింది... ఇంకా ఏదో తెల్లారే అయినట్లు, ఏదో మమ్మల్ని వదిలేయండి, మేము తెలుసుకుంటాం, అప్పుడే మాట్లాడతారా, అప్పుడే దాడి చేస్తారా... ఏందండీ ఇది? అది కాదు కదా! ప్రతీదీ బాధ్యత, ప్రభుత్వమంటే..

మిస్టర్ స్పీకర్:- కంక్లూడ్ చేయడి, ప్లీజ్...

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, వీళ్ళు విద్యుత్తు గురించి మాట్లాడుతున్నారు. మేము చాలా అద్భుతంగా విద్యుత్తునిస్తున్నాం, మొత్తం మీరు అబద్ధాలాడుతున్నారు. అధ్యక్షా, ఎక్కడైనా హెల్ప్‌లైన్ అంటే, మాకు సహాయమవుతుందనుకుని హెల్ప్‌లైన్‌కు ప్రజలు ఫోన్లు చేస్తరు. మేము అనాడు ఆ ఉద్దేశంతోనే పెట్టాము. విద్యుత్తు ఎక్కడైనా పోతే, 10 నిమిషాలు రాకపోతే నాకే ఫోన్ వచ్చేది. నేను ఫోన్ రిసీవ్ చేసుకున్నా. ఆదిలాబాద్ నుంచి, ఎల్బీనగర్ నుంచి డైరెక్టుగా నాకు కూడా వచ్చేవి. వచ్చిన సందర్భంలో నేను వాళ్ళనడిగాను, అరే, మీదగ్గర ఏఈ లేడా, డీఈ లేడా డైరెక్టుగా నాకెందుకు చేస్తున్నారు, నా నెంబర్ ఎక్కడిదని. సార్ ఆన్‌లైన్లో చూశాం, మీకే చేస్తున్నాం సహాయం లభిస్తుందని... కానీ, దురదృష్టవశాత్తు ఇవాళ ఆ హెల్ప్‌లైన్ వాళ్ళ మీద కేసులు పెట్టడానికి ఉపయోగపడుతుందని మేమనుకోలేదు అధ్యక్షా, ఎంత దుర్మార్గమిది? హెల్ప్‌లైన్లకు హెల్ప్ చేయమని ఫోన్ చేస్తే, కేసులు పెట్టి జైలుకి పంపించే గొప్ప ప్రభుత్వం వచ్చిందని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. జర్నలిస్ట్‌లను కూడా చివరికి...

మిస్టర్ స్పీకర్:- కంక్లూడ్ చేయడి, ప్లీజ్...

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, సబ్జెక్టే అధ్యక్షా, ఇది సబ్జెక్టే... నేనేమీ డీవియేట్ కావడం లేదు. అధ్యక్షా, చివరికి సునీతా కృష్ణన్ గారు, పద్మశ్రీ అవార్డీ.. Repeated complaints to case TGSPDCL for the last more than two hours regarding power cut standard response no relief yet. This is very inconvenient apathy of the department not to give the true picture more concerning.... అధ్యక్షా, ఎక్కడైనా కంప్లైంట్ పెడితే, ఆ ప్రాంతంలో విద్యుత్తుని సరిచేస్తారు. కానీ, లైన్‌మ్యాన్ ఇంటికి పోయి, మీరు పెట్టిన పోస్టు తీసెయ్యాలి?.... ఎందుకు తీసెయ్యాలని అడిగితే, మాకు పై అధికారుల నుండి ఒత్తిడి ఉంది... చివరకు ఎక్కడి దాకా పోయారంటే, మీరిట్లే పోస్ట్ పెడితే, మేము కరెంటే ఇయ్యం, కట్ చేస్తాం... చివరికి వాళ్ళ పేర్లు చెప్పుకోలేక ఎవరికో జర్నలిస్ట్‌కు చెబితే, వాళ్ళు పెడితే వాళ్ళమీద కేసు... ఇదా అధ్యక్షా, వీళ్ళు పవర్ ఇస్తున్న విషయం. డిప్యూటీ సీఎం గారు ఏ కరెంటే పోలేదు, అంతా మీరే అబద్ధాలు మాట్లాడుతున్నారు.... గాంధీ భవన్‌లో పోయింది, వాళ్ళ మంత్రి మాట్లాడుతుంటే పోయింది, ఆఖరుకి అధ్యక్షా, కరెంటు పోయిందని మాట్లాడడమే నేరమైతే, వాళ్ళ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గారు కరెంటు పోతే అధికారులకు ఫోన్ చేసి ఎలా మాట్లాడారో మనం వార్తల్లో చూశాం. మరి ఆయన మీద కేసు పెడతారా? ఆయన మీద పెడతారా? ఇదా.., ప్రభుత్వం నడిపే విధానం? ఇదా.., విద్యుత్తు ఇచ్చే విధానం? హైదరాబాద్‌లో వందలు, మెదక్ జిల్లాలో... ధర్నా వచ్చిందనుకో, హరీష్‌రావే చేయించిండు.. అక్కడ కరెంటు కట్ అయ్యిందని ఎవరైనా అన్నారనుకో, హరీష్‌రావే కట్ చేయించిండు.. హరీష్‌రావులు, జగదీష్‌రెడ్డిలు, కేటీఆర్‌లు చెప్తే, ఇంకా అధికారులింటారా అధ్యక్షా? ఇవా వీళ్ళు మాట్లాడే మాటలు? ఇదా వీళ్ళు మాట్లాడే పద్ధతి? అధ్యక్షా, మేము ఆరోపణలు చేయలేదు. (చేతిలోని కొన్ని పేపర్ ప్రతులను సభకు చూపిస్తూ) అధ్యక్షా, ఈ ఫోటోలన్నీ హాస్పిటల్స్‌లలో, ఎంజిఎం ఆసుపత్రిలో, భువనగిరిలో, ఆదిలాబాద్ జిల్లాల్లో హాస్పిటల్‌లో కరెంటు పోతే, సెల్‌ఫోన్ లైట్ల మధ్యన వైద్యం చేస్తున్నారని పత్రికల్లో.... మీకు నమస్తే తెలంగాణ పత్రికను చూపిస్తే మీరు అది మీ పత్రికనవచ్చు, కానీ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లాంటి పత్రికలు, ఈనాడు లాంటి పత్రికలు, అన్ని పత్రికల్లో వార్తలొస్తున్నాయి. మరి కరెంటు పోకున్నా వాళ్ళు ఇవన్నీ రాస్తున్నట్లా... డిప్యూటీ సీఎం గారు మాట్లాడిన మాట, అసలు విద్యుత్తే పోలేదు...

(అధికార పక్ష సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పోల్స్ ఇచ్చుడు గానీ, కొత్త కనెక్షన్ గానీ, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ గానీ ఇచ్చిన పాపాన పోతలేదు. అధ్యక్షా, మరి విద్యుత్తు విషయం మాట్లాడితే రేవంత్ రెడ్డిగారు ఇక్కడ కూర్చొని మాట్లాడిన మాటలు ఒకసారి గుర్తు చేసుకోవాలి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెగపొగుడుతున్నారు కదా! కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న నాడు వారు ఇక్కడ కూర్చుని మాట్లాడిన మాటలు, మా నాన్న చచ్చిపోతే స్నానం చేసేందుకే నీళ్ళు లేవని... ఇప్పుడేమో ఏకంగా కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతం చేసింది, కాంగ్రెస్ ఉన్నప్పుడే కరెంట్ ఉండె...

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కంక్లూడ్...

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- ...మధ్యలో కేసీఆర్ వచ్చి కరెంటు తీసేసిండు,

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కంక్లూడ్... ఆల్రెడీ మీకిచ్చిన సమయం అయిపోయింది.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- ...మీ నాయన చచ్చిపోయిన నాడు కేసీఆర్ లేడు కదా! మీ నాయన చచ్చిపోయిన నాడున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కదా!

మిస్టర్ స్పీకర్:- జగదీష్ రెడ్డి గారూ... ఆల్రెడీ మీకిచ్చిన సమయం అయిపోయింది.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, నేనేమీ రాజకీయాలకు పోదలచుకోలేదు గాబట్టి, పోలేదు. కానీ, మీరు మాట్లాడిన మాట... అధ్యక్షా, నేను సబ్జెక్టే మాట్లాడుతున్నాను. అధ్యక్షా, మేము చాలా స్పష్టంగా చెప్పాము. చంద్రబాబు నాయుడు గారు, వారు నేను చెప్పిన మాటనే అర్థగంట చెప్పిన్రు. నేను ఒక్కటే మాట చెప్పాను. విద్యుత్తుని ఉత్పత్తి సామర్థ్యాన్ని బట్టి పేర్ చేయలేదు, విద్యుత్తుని వినియోగాన్ని బట్టి పేర్ చేశారనే మాట, ఒక్కటే మాటలో చెప్పేశాను. ఎందుకంటే,

మీరు ఎక్కువ సమయం ఇవ్వరు కాబట్టి, కష్టమైతది కాబట్టి, ఇంకా సభ్యులున్నారు కాబట్టి, దాని విషయంలోనే ముఖ్యమంత్రి గారొచ్చి అర్ధగంట మాట్లాడారు. వాళ్ళైనా మరి ఎన్నడూ చెప్పుకోలేదు. వీళ్ళ కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలందరూ పోయి, జైపాల్ రెడ్డి కాడ కూచొని, కొట్లాడి, వీళ్ళందరూ కలిసి కుస్తీలుపట్టి, 53% చేయించారనే మాట. వాళ్ళే చెప్పలేదు, వార్తల్లో కూడా చూడలేదు మేము ఒక్కరోజు కూడా. మరి ఆరోజు వీరు తెలుగుదేశంలో ఉండిరి, వీరికెట్లా తెలుసునో..! సరే, జైపాల్ రెడ్డి గారంటే వారి మామ గారు కావచ్చు, ఇప్పుడాయనకి గొప్పగా కనబడొచ్చు. జైపాల్ రెడ్డి గారున్నప్పుడు వారితో వీరికి ఎక్కువ సంబంధాలు లేవుగానీ... మరి వీళ్ళందరూ జైపాల్ రెడ్డి గారి దగ్గరికి పోయి కూర్చునట్టు, ఆ సర్టిఫికేట్లు ఇప్పుడెందుకిస్తున్నాడో మాకు అర్థ కావడం లేదు అధ్యక్షా.

(అధికార పక్ష సభ్యులచే అంతరాయం)

ఇంక కమీషన్.. కమీషన్ విషయమై మంచి ప్రస్తావన తెచ్చారు. అధ్యక్షా, వందశాతం, వీళ్ళు ఇట్లాంటి పసలేని ఆరోపణలు చేస్తే, మీముందే... ముందేమో రూ. 10 వేల కోట్లు సంపాదించిండు, వెంటనే రూ. 20 వేల కోట్లు సంపాదించిండు, ఈయనేంది డమ్మీ మంత్రి... మరి డమ్మీ మంత్రే రూ. 20 వేల కోట్లు సంపాదిస్తే, నువ్వు ఒరిజినల్ మంత్రివి ఎన్ని వేల, ఎన్ని లక్షల కోట్లు సంపాదిస్తున్నావ్? ఎట్లా సంపాదిస్తున్నావు? ఎట్లా తెస్తావు? అధ్యక్షా..., (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్:- కె. వెంకటరమణా రెడ్డిగారూ..

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులందరూ తమ సభ్యులు కంక్లూడ్ చేసేస్తారనీ, ఒక్కసారి మైక్ివ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

వారికిచ్చిన సమయం అయిపోయింది. ప్రసంగాలకు... డీవియేషన్ పోగా గంటపైన మాట్లాడారు. చర్చకు సంబంధించి మాట్లాడితే ఎంత సమయమైనా ఇవ్వొచ్చు. ప్రసంగాలకోసం ఎందుకు?

(ప్రతిపక్ష సభ్యుల కోరిక మేరకు సభ్యులు శ్రీ జగదీష్ రెడ్డిగారికి మైకు ఇవ్వడం జరిగింది)

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, నేనే స్వయంగా ఈ సభలో మీ సాక్షిగానే, వారిష్టమొచ్చిన ఆరోపణలు చేస్తున్నప్పుడు, ఎస్... నా ఆస్తుల మీద ఏమైనా విచారణ చేసుకోండని ఆరోజు చెప్పాను. చెప్పినదానికి ముఖ్యమంత్రి గారు వెంటనే కమిషన్ ఏర్పాటు చేస్తున్నామంటూ సంతోషం వ్యక్తం చేశారు. అయితే కమిషన్ ఎట్లుండాలి? ఎంత నిక్కచ్చిగా... ఎంత పద్ధతిగా ఉండాలి మీరు అపాయింట్ చేసే అభ్యర్థి.

(అధికార పక్ష సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, వీరు ఏ కమిషన్‌ని అయితే నియమించారో, ఆ అభ్యర్థికి వ్యతిరేకంగా, వారు భూకబ్జాదారుడని చెప్పి, ఆనాటి పి.సి.సి. ప్రెసిడెంట్ ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు, వి.హనుమంత రావుగారు... (మైకు కట్ చేయబడింది)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవ సభ్యులకి చెబుతున్నాను, కమిషన్‌కు సంబంధించిన ఛైర్మన్ అంశాన్ని ప్రస్తావనకు ఈ సభలోకి తీసుకురావడం సరికాదు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

ముఖ్యమంత్రి గారు బ్రాడ్ ప్రాస్పెక్టివ్‌తో మాట్లాడారు. వారి సంబంధిత, కమిషన్‌కు సంబంధించిన ఛైర్మన్‌గారి వ్యక్తిగత విషయాలు ఈరోజు సభలో మాట్లాడడం సరికాదు. రెండవ విషయం, టెక్నికల్ అంశాలకు పోవడం సరికాదు, సబ్‌జుడీస్ ఉన్న విషయం. వారికి కూడా తెలుసు. నేను ఇప్పుడు కూడా కోరుతున్నాను. ఇప్పటి వరకు జగదీష్ రెడ్డిగారు మాట్లాడింది గం. 1.06 ని.లు. మేమూ, మా గౌరవ ముఖ్యమంత్రి గారూ మేమందరం మాట్లాడిన సమయాన్ని తీసివేయగా, ఒక గంట ఆరు నిమిషాలు మీరు మాట్లాడారు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

గంట సేపు మేము మాట్లాడలేదు. ప్రత్యేకంగా మీరే గంటకుపైగా మాట్లాడారు. మీరు కూడా సమయం చూసుకోండి. దయచేసి కంక్లూడ్ చేసి, ఇంకో సభ్యులకు అవకాశమివ్వాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను అధ్యక్షా.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

12.40 మ. **శ్రీ జి. జగదీష్ రెడ్డి**:- కమిషన్ విషయం మేము తేలేదు అధ్యక్షా. మేము మాట్లాడేటప్పుడు ఆ ముచ్చటే రాలేదు. మీరు చూశారు, ప్రజలు కూడా చూశారు. కమిషన్ విషయం తెచ్చింది ముఖ్యమంత్రిగారు. సబ్ జుడీస్ అయినప్పుడు వారెలా తీస్తారండి? వారు తెచ్చిన దాని మీద మాట్లాడ వద్దంటే ఎలా? వారు మాట్లాడినప్పుడు sub-judice కాదు కానీ మరి నేను మాట్లాడితే sub-judice ఎట్లవుతుందని ఎల్.ఎ.మినిస్టర్ గారిని అడుగుతున్నాను. ఇది ఆశ్చర్యంగా ఉంది. పైగా ఇది judicial enquiry కాదు అధ్యక్షా. ప్రైవేటు భూమి పంచాయతీ అయితే మేము మాట్లాడకపోదుము, స్వయంగా ఉస్మానియా యూనివర్శిటీకి సంబంధించిన భూమి అని ఆనాడు పి.సి.సి. ప్రెసిడెంటుగారు ఆరోపణ చేశారు. ఇవాళ మంత్రిగారు లేరు మరి? కౌన్సిల్‌లో ఉన్నారేమో? వారు మాట్లాడిన దానికే నేను చెప్పినాను. కొత్తగా ఏమి చెప్పలేదు. దాని మీద FIR కూడా అయింది. అటువంటి పరిస్థితిలో వారు ప్రెస్ పెట్టి, ముందే అయి పోయింది, నిజమే ఇందులో పొరపాట్లు జరిగిపోయి నాయి, ఇక నేను నష్టాన్ని అంచనా కట్టడమేముంది అనగానే వారి ఉద్దేశ్యం మాకు అర్థమైపోయింది. స్పష్టంగా వీరు కూడా వేరే ఉద్దేశ్యంతో ఉన్నారు. వీరు, వారు మాట్లాడు కొని వేసుకున్న పద్ధతిలా ఉంది. కాబట్టి మనం తప్పకుండా న్యాయం కొరకు పోరాడాలి.

ఒక Judicial Court లో కూడా జడ్జి పట్ల గానీ, పి.పి. పట్ల గానీ వేరే అభిప్రాయం ఉన్నప్పుడు నాకిక్కడ న్యాయం జరగదని అభిప్రాయం ఉన్నప్పుడు, రాజ్యాంగం ప్రకారం సాధారణమైన accused కు కూడా ఇక్కడి నుంచి నన్ను మార్చండని కోరుకునే హక్కు ఉంది. మరి కేసీఆర్ గారెందుకు కోరుకోకూడదు అధ్యక్షా? స్పష్టంగా కనబడింది, వారు చేశారు. కేసీఆర్ చేసింది తప్పే అయితే, ఇప్పుడు వీరు సుప్రీం కోర్టుకు భయపడుతున్నట్లా? సుప్రీం కోర్టు గురించి ఎట్లా మాట్లాడుతారు ఇందులో? ఇదేందన్నట్లు? నిజంగా అదంతా తప్పే అయితే, కేసీఆర్‌గారి వాదన కరెక్టు అని సుప్రీం కోర్టు ఇచ్చింది అధ్యక్షా. కేసీఆర్‌దే న్యాయమని చెప్పింది. ఇంత స్పష్టంగా చెప్పిన తరువాత కూడా మీరిష్టమొచ్చినట్లు మాట్లాడి, ఇవాళ మామీదేదో మాట్లాడితే.....

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:- కోర్టును కూడా తప్పుదోవ పట్టించి, కోర్టు నిర్ణయాలను సభలో తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడుతున్నారు. ఇట్లా మాట్లాడితే ప్రాసిక్యూట్‌చేయ్యాల్సి వస్తుంది. వాళ్ళు జడ్జిని మార్చమని వెళ్ళలేదు, కమిషన్‌ను రద్దు చేయండి, మేము సత్యహరిశ్చంద్రులము, కమిషన్‌ను రద్దు చేయండని వాళ్ళు వెళ్ళారు. రద్దు చేయమనడానికి కారణం ఛైర్మన్‌ను చూపించారు. దానితో హైకోర్టు ఏమన్నదంటే, కమిషన్‌ను రద్దు చేయము, ఛైర్మన్‌ను మార్చేది లేదు, మీరు విచారణ ఎదుర్కోవాల్సిందే అని చెప్పింది. సుప్రీం కోర్టుకు వెళ్లి నప్పుడు, మీరు కమిషన్ రద్దు చేయమని అడిగితే అది కుదరదు, ఛైర్మన్ ప్రెస్ మీట్ పెట్టిన దానికి మీరు అభ్యంతరం పెడుతున్నారు కాబట్టి, కోర్టు రెండు గంటలు వాయిదా వేసి ఛైర్మన్‌ను మార్చడానికి మీరు – రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉన్నాదా అని అడిగింది. మేము కోర్టుకు స్పష్టంగా ఛైర్మన్‌ను మార్చడానికి రాష్ట్రప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు, మీరు ఆదేశిస్తే పేరు మారుస్తామని మేము కోర్టుకు చెప్పినాం. వాళ్ళు కమిషన్‌ను రద్దు చేయమని అడిగారు. వాళ్ళు కమిషన్ రద్దు చేయమన్న విజ్ఞప్తిని కోర్టు తిరస్కరించింది. కానీ, వయా మీడియాగా ఛైర్మన్‌ను మార్చి, మీరొక విచారణను కొనసాగించండని కోర్టు తీర్పునిచ్చింది, ఇవాళ క్లీన్ చిట్ వచ్చినట్లు కాదు. కేసీఆర్ వాదనను సుప్రీం కోర్టు స్పష్టంగా తిరస్కరించింది. ఇప్పుడు గొంతులో వెలక్కాయ పడ్డట్లు కక్కలేక, మింగలేక, ఏం చేయాల్నో దిక్కు తోలీక ఈరోజున్నారు, ఇది పాయింట్ నెం.1.

పాయింట్ నెం. 2 ... మేము BHEL కి ఇచ్చినాం, మేము అద్భుతాలు చేసినాం, దాని వల్ల రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం జరిగింది, లేకపోతే కేంద్ర ప్రభుత్వం 50 శాతమే ఉత్పత్తి చేయమనన్నది, కాబట్టి super critical, sub critical కు పెద్ద తేడా లేదని వారు ఉపన్యాసాలు చెబుతున్నారు. నేను మీ దృష్టికి తీసుకురావల్సింది ఒకటే

అధ్యక్షా, భద్రాద్రి పవర్ ప్లాంట్ 2015లో వీళ్ళు 7,290 కోట్ల 60 లక్షల రూపాయలకు ఒప్పందం చేశారు. 2015లో ఇది చేసి, రెండు సంవత్సరాలలో అనగా 2017లో పూర్తి చేస్తామని ఒప్పందం చేశారు. ఇదెప్పుడు పూర్తయింది అధ్యక్షా? ఎందుకు చెప్పారు, రెడీగా equipment ఉన్నది అత్యవసరముంది కాబట్టి sub critical technologyతో ముందుకు పోతామని సభలో చెప్పడమే కాకుండా కేంద్ర ప్రభుత్వానికి చెప్పి కాంట్రాక్ట్ ఇచ్చేశారు. ఇండియా బుల్స్‌ను బెయిలవుట్ చేసిన్రు. ఎప్పుడు పూర్తయింది అధ్యక్షా? 2022లో పూర్తయింది. రెండేళ్ళలో పూర్తి చేస్తామన్నది 7 సంవత్సరాలు పట్టింది. రూ.7,290 కోట్లతోని పూర్తి చేస్తామన్న ప్రాజెక్టు, 10,515 కోట్ల రూపాయలైంది. 3,225 కోట్ల రూపాయలు వాళ్ళు ఒప్పందాలు చేసిన దాని మీద పెరిగింది. అంటే, దాదాపుగా 45 శాతం అంచనాలను పెంచి, ఈరోజు పర్ మెగా వాటు రూ. 9 కోట్ల 73 లక్షలు పడ్డది అధ్యక్షా. వేల కోట్ల రూపాయలు ఇవాళ మింగి, విద్యుత్తు సంస్థల మీద భారం మోపి, 81 వేల కోట్ల రూపాయల అప్పుకు కారణమైంది, ఇది పాయింట్ నెం.2.

పాయింట్ నెం. 3.. నల్గొండ జిల్లాలో పెట్టొద్దా? నల్గొండ ప్రజలను ఏదో నేను మభ్యపెడుతున్నా, లోకల్ సెంటిమెంటును రెచ్చగొడుతున్నా అని వారను కుంటున్నట్లున్నారు.వారిపై విశ్వసనీయత జిల్లాల ప్రజలు మొన్న పార్లమెంటు ఎన్నికల్లో, అసెంబ్లీ ఎన్నికల్లో స్పష్టంగా చెప్పారు.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అదే విధంగా, యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు కూడా వీళ్ళు BHELతోని ఒప్పందం చేసినప్పుడు, 25 వేల 99 కోట్ల రూపాయల అంచనాలకు ఒప్పందం చేశారు. 01.06.2015లో 2021లోపు పూర్తి చేస్తామని ఒప్పందం చేశారు. ఇవాళ 2024వ సంవత్సరం. ఇప్పుడు కూడా ఇంకా పూర్తి కాలేదు, ఇంకా రెండేండ్లు కనీసం పడుతుంది. ఆరోజేమి చెప్పిన్రు, 45 రోజులు టెండరు పిలిస్తే, సమయం వృధా అవుతుంది, ఈ 45 రోజులను కూడా మేము వృధా చేయదలచుకోలేదు, అందుకే BHEL కు మేము అప్పజెప్తున్నాం, తద్వారా మేము తొందరగా విద్యుత్తు నిస్తామని చెప్పారు. ఇవాళ 2015లో LOI ఇస్తే, 2024 వచ్చింది, దాదాపు 9 సంవత్సరాలు పూర్తి అయింది, ఇంకా రెండు సంవత్సరాలు పట్టే అవకాశముంది అధ్యక్షా. పది, పదకొండు సంవత్సరాలకు పూర్తి చేయకపోవడం వల్ల, 25 వేల కోట్ల రూపాయలతో జరిగిన ఒప్పందం ఇవాళ్టికీ రూ.34,542 కోట్లకు పెరిగింది. ఇంకా పూర్తి కాలేదు కాబట్టి, ఇదింకా 5, 6 వేల కోట్ల రూపాయలు పెరిగి, 40 వేల కోట్ల రూపాయలకు చేరుకునే అవకాశం ఉంది అధ్యక్షా. ఒప్పందం జరిగింది 25 వేల కోట్ల రూపాయలకైతే, పూర్తి చేయడానికి 40 వేల కోట్ల రూపాయలకు పెరిగి 15 వేల కోట్ల రూపాయల అంచనాలు పెంచి దోచుకున్నారు.

(అంతరాయం)

యాదాద్రి పవర్ ప్రాజెక్టులో ఈరోజుకైన ఖర్చు రూ.8 కోట్ల 64 లక్షలు పర్ మెగావాటు అయ్యింది గానీ, పూర్తి కాలేదు. ఇది పెరిగి పర్ మెగా వాట్ రూ. 10 కోట్లకు పెరిగే పరిస్థితి ఉంది. భద్రాద్రి రూ. 9 కోట్ల 73 లక్షల పర్ మెగావాట్ అయింది. అదే సమయంలో NTPC కి తెలంగాణ పునర్విభజన చట్టంలో ఆనాడు మన్మోహన్ సింగ్‌గారు తెలంగాణ విద్యుత్తు సమస్యలను పరిష్కరించ డానికి తెలంగాణకు శాశ్వతంగా విద్యుత్తును ఇవ్వడానికి NTPC ద్వారా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం, 2014లో 4 వేల మెగావాట్ల పవర్ ప్రాజెక్టులు తెలంగాణలో నిర్మించి, అందులో ఉత్పత్తిలో 85 శాతం తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వాలని చట్టంలో పెట్టి పొందుపరిస్తే, వీళ్ళు 4 వేలకు ఇవ్వకుండా 16 వందల మెగావాట్లకు మాత్రమే NTPC కి పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఆనాటి ప్రభుత్వం అనుమతిచ్చింది. దానితోని 1600 మెగావాట్ల పవర్ ప్రాజెక్టు 2016లో వాళ్ళు మొదలు పెట్టి 2024 ఫిబ్రవరిలో పూర్తి చేశారు. వాళ్ళకు పర్ మెగావాట్ ఎంత కాస్ట్ పడ్డదంటే రూ. 7 కోట్ల 38 లక్షలు పడింది. వీళ్ళ తరువాత సంవత్సరం తరువాత మొదలు పెట్టిన NTPC కి పర్ మెగావాటు విద్యుత్ ఉత్పత్తికి 7 కోట్ల 38 లక్షల రూపాయలైతే, వీళ్ళు ఉత్పత్తి చేసిన భద్రాద్రికి పర్ మెగావాట్ రూ. 9 కోట్ల 73

లక్షలు అయింది. యాదాద్రికి ఇప్పటి వరకు 8 కోట్ల 64 లక్షలు పర్ మెగా వాట్ ఖర్చు పెట్టారు. పూర్తయ్యే వరకు పది కోట్ల రూపాయలవుతుంది. ఇప్పుడు తమరి ద్వారా నేను అడుగుతున్నాను. NTPC కి పర్ మెగావాట్‌కి.. super critical ఇది, sub critical కాదు. ఇది advanced technology రూ. 7 కోట్ల 38 లక్షలకు పర్ మెగావాటు ఉత్పత్తి అవుతే sub critical technology 9 కోట్ల 73 లక్షల రూపాయలు ఎలా అవుతుంది అధ్యక్షా? ఎక్కడికి పోయింది అధ్యక్షా ఈ సొమ్ము పర్ మెగావాటు 2 కోట్ల రూపాయలకు పైగా, అంటే, 1080 మెగావాట్ల విద్యుత్తు అంటే, రెండున్నర వేల కోట్ల రూపాయలు పర్ మెగావాట్లకు అంచనాలు పెరిగినాయంటే, దాదాపుగా రెండున్నర వేల కోట్ల రూపాయలు పర్ మెగావాట్, భద్రాద్రి పవర్ ప్రాజెక్టులో మింగిందెవరో లెక్క తేలడం కోసమే ఈ రోజు విద్యుత్తు మీద కమిషన్ వేశాం అధ్యక్షా.

ఇక్కడ దాదాపుగా పది కోట్ల రూపాయలు అంటే దాదాపుగా రూ. 2500 కోట్లు x 4000 మెగా వాట్లు, దాదాపుగా పది వేల కోట్ల రూపాయలు యాదాద్రిలో అంచనాలు పెంచడం, ఈ పది వేల కోట్ల రూపాయలు ఎవరు దిగమింగినారో లెక్క చెప్పడానికే ఈరోజు కమిషన్ వేశాం అధ్యక్షా. మూడింటికి మూడు తెలంగాణలోనే అధ్యక్షా.

12.50 మ. ఇక మూడవది, కిషన్ రెడ్డిగారు మమ్మల్ని అడిగారు అన్నారు. అబ్బా, ఎంత దోస్తులైపోయారు. కిషన్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, కేటీఆర్ వీళ్లందరూ చుట్టాలైపోయారు అధ్యక్షా. చీకట్లో ఢిల్లీకి వెళ్ళి బావా బావమరుదులు ఇద్దరి కాళ్ళు పట్టుకోగానే వీళ్లంతా సుట్టపోళ్ళయ్యారు.

ఎన్.టి.పి.సికి 4000 మెగావాట్ల ప్రాజెక్టుకు కాంగ్రెసు అనుమతిస్తే 1600 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేయడానికి అనుమతిచ్చి 2400 మెగావాట్లు ఉత్పత్తి చేయడానికి ఎన్.టి.పి.సికి పది సంవత్సరాలు వీళ్ళు అనుమతి ఇవ్వలేదు. వాళ్ళక్కడ ఉత్పత్తి చేస్తే వీళ్ళు కాంట్రాక్టర్లకు ఇచ్చుకోవడానికి, బి.హెచ్.ఇ.ఎల్ పేరుమీద జి2జి వాళ్ల సొంత కాంట్రాక్టర్ల బినామీలకిచ్చి దోచుకోవడానికి అవకాశముండదని ఎన్.టి.పి.సిని నియంత్రించారు. మా ఉపముఖ్యమంత్రిగారు బాధ్యత తీసుకున్న తరువాత ఎన్.టి.పి.సి యాజమాన్యాన్ని పిలిపించి 2400 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టులను ప్రారంభించండి, మీకు భూమి, నీళ్ళు కేటాయించాము సింగరేణి నుంచి మీకు బొగ్గు కూడా మేమిస్తామని అగ్రిమెంటు చేసి దాన్ని ముందుకు తీసుకువెళ్ళింది మా ఉపముఖ్యమంత్రిగారు.

ఎన్.టి.పి.సిని కూడా దోపిడీ చేసి తెలంగాణ రాష్ట్రాన్ని నిండా ముంచి కమీషన్లకు కక్కుర్తి పడితే ఎన్.టి.పి.సికి అనుమతిచ్చింది కాంగ్రెసు పార్టీ రికార్డులు ఉన్నాయి. మేము అన్నీ రికార్డులు తీసి సభలో పెడతాం.

పవర్ పర్చేజ్ – ఎన్.టి.పి.సి వాళ్ళు ఏమి ఉత్పత్తి చేసినా ఇక్కడుండే స్టేట్‌కు 85 శాతం పవర్ ఇవ్వాలి. ఆ 85 శాతం పవర్‌కి మీరు ఒప్పందం చేసుకుంటారా అని మా దగ్గరకు వాళ్ళు వచ్చారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్యుత్ శాఖ వద్దకు వారు వచ్చారు. మేము అంచనాలు వేశాము. ఈరోజు మార్కెట్‌లో యూనిట్ ఐదు రూపాయలు, ఐదు రూపాయల ముప్పై పైసలకు మాకు విద్యుత్ ఒప్పందాలు జరుగుతున్నాయి. విద్యుత్ దొరుకుతుంది. ఈరోజు వాళ్ళు పని ప్రారంభిస్తే ఒక నాలుగు నుంచి ఐదు సంవత్సరాలు పడుతుంది ఆ ప్రాజెక్టు పూర్తి కావడానికి. ఆరోజు ఒప్పందం చేస్తే ఈ ప్రొడక్షన్ కాస్ట్ మొత్తం లెక్కవేస్తే ఎనిమిది నుంచి తొమ్మిది రూపాయలు ఒక యూనిట్‌కు పడుతుంది. ఈరోజు అంత అత్యధికంగా ధర పెట్టి విద్యుత్ ఒప్పందం చేస్తే సంస్థకు లాభం జరుగుతుందా? నష్టం జరుగుతుందా. మేము అంచనాలు వేసుకుని మీ దగ్గరకు వస్తాము. ఒకవేళ ఎన్.టి.పి.సితో మనం ఒప్పందం చేసుకోకపోతే, ఎన్.టి.పి.సి బాహ్య ప్రపంచంలో ఎవరికైనా ఉత్పత్తి చేసింది అమ్ము కోవచ్చు. తెలంగాణ విద్యుత్ సంస్థలు కూడా ఆరోజున్న మార్కెట్ రేటు ప్రకారం విద్యుత్ కొనుగోలు చేయొచ్చు.

ఈరోజు మనం ఎన్.టి.పి.సితో ఒప్పందం చేస్తే 85 శాతం ఖచ్చితంగా మనం కొనుగోలు చేయాల్సిందే. అప్పుడున్న క్యాపిటల్ ఇన్వెస్టిమెంట్ అండ్ ప్రొడక్షన్ కాస్ట్ ప్లస్ ప్రాఫిట్ రెండూ కలిపితే ఏ ధర పడుతుందో.. విద్యుత్

కొనుగోలు ఆ విధంగా డిసైడ్ అవుతుంది. ప్రాజెక్టును పూర్తి చేయడానికి పెట్టే క్యాపిటల్ ఇన్వెస్టిమెంట్ ప్లస్ మనం వాడే బొగ్గు, రా మెటీరియల్ కాస్ట్ ప్లస్ ఆ ప్రాజెక్టు యొక్కప్రాఫిట్, ఈ మూడింటిని కలిపి అంచనా వేసి విద్యుత్ పర్ యూనిట్ ధర నిర్ణయిస్తారు అధ్యక్షా.

ఇప్పుడున్న అంచనాల ప్రకారం మా అధికారులతో, నిపుణులతో మాట్లాడి ఎన్.టి.పి.సి కట్టబోయే ప్రాజెక్టుతోని మనం ఒప్పందం చేసుకుంటే ఉత్పత్తి సమయానికి తొమ్మిది రూపాయలు పర్ యూనిట్ చెల్లించాల్సి వస్తుంది. ఇది లాభమా? నష్టమా అని అంచనాలు వేసుకుని వారితో ఒప్పందాలు చేసుకున్నాము. దానితోని వాళ్ళ పనులు ఆగలేదు. ఎక్కడైనా పవర్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యేలోపు మనమెప్పుడైనా అగ్రిమెంటు చేసుకోవచ్చు. మనం అగ్రిమెంటు చేయకపోతే పవర్‌ను ఎక్కడైనా అమ్ముకోవచ్చు..

ఎందుకింత దుఃఖమొస్తుంది అధ్యక్షా. కిషన్ రెడ్డిగారు చెప్పారంట. కిషన్ రెడ్డిగారు దుఃఖంలో వీళ్ళు భాగస్వాముల య్యారట. ఆయన్ని ఈయన ఓదార్చిండట, ఈయన్ని ఆయన ఓదార్చిండట. ఇదా అధ్యక్షా వీళ్ళు మాట్లాడేది. బీఆర్ఎస్, బీజెపి చీకటి ఒప్పందం మీకు అర్థమైపోయింది కదా!

ఇది కాకుండా వారు ఒక మాట చెప్పారు. ఏమని? 50 శాతమే బొగ్గుని వాడి పవర్‌ను ఉత్పత్తి చేయాలి, అంతకంటే ఎక్కువ ఉత్పత్తి చేయొద్దు అని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని, 50 శాతం కరెంటు ఉత్పత్తి చేస్తే సబ్ క్రిటికల్ టెక్నాలజీ కంటే ఎక్కువ బూడిద వస్తది, ఎక్కువ నష్టం వస్తుందని కేంద్ర ప్రభుత్వం చెప్పిందని వారు చెప్పారు. ఎప్పుడు చెప్పింది కేంద్ర ప్రభుత్వం ఈ మాట? 2023-24 సంవత్సరంలో చెప్పింది. దేనికోసం చెప్పింది. సోలార్ పవర్ ప్రాజెక్టు, అదేవిధంగా విండ్ పవర్, గ్రీన్ ఎనర్జీ వచ్చి వాటి ఉత్పత్తి చాలా పెరిగింది కాబట్టి మీరు 50 శాతం గ్రీన్ ఎనర్జీని వాడుకోండి, మిగతా 50 శాతం బొగ్గుచేత ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను వాడండని సూచన చేసింది. It is not mandatatory. కేంద్ర ప్రభుత్వమేమీ దీన్ని మనమీద బలవంతంగా రుద్దడం లేదు. కానీ వీళ్లు సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఎప్పుడు తీసుకున్నారు 2015వ సంవత్సరంలో తీసుకున్నారు. ఇండియా బుల్స్ అనే గుజరాత్ కంపెనీతోని తీసుకున్నారు. వీళ్ళు ఎంత దివ్యజ్ఞానులు, బ్రహ్మజ్ఞానులు. బ్రహ్మంగారు తెలుసు కదా అధ్యక్షా. కాలజ్ఞానం చెప్పారు. వీళ్ళు ఆయన ముత్తాతల్లా ఉన్నారు.

2015వ సంవత్సరంలోనే కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోదీ 2023-24 నాడు 50 శాతమే ఉత్పత్తి చేయండని చెపుతారని ఊహించి ఆరోజున సబ్ క్రిటికల్ టెక్నాలజీ కొన్నామని మాజీ మంత్రిగారు ఈ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. వీళ్ళు సబ్ క్రిటికల్ టెక్నాలజీని కొని ఇండియా బుల్స్ దగ్గర కమీషన్ కొట్టింది 2015వ సంవత్సరంలో. బొగ్గుతోని 50 శాతమే ఉత్పత్తి చేయండి అని 2023-24వ సంవత్సరంలో చెప్పారు అధ్యక్షా. అదికూడా సూచన మాత్రమే. ఇదేమీ ఒత్తిడి కాదు, నిబంధనేమీ లేదు. ఎందుకు చెప్పారు. కాలుష్యాన్ని తగ్గించడం కోసం. సోలార్ ఇతర గ్రీన్ ఎనర్జీ వచ్చింది, దానిని వాడండని సూచనగా చెప్పారు. 2015వ సంవత్సరంలో వారు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి 2023-24 సంవత్సరం నరేంద్ర మోదీగారు చేసిన సూచనను సభలో ప్రస్తావించి సభను తప్పుద్రోవ పట్టించి ఈరోజు తెలంగాణ ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు.

నాలుగవది అధ్యక్షా.. కడపలో రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు, విజయవాడలో థర్మల్ పవర్ ప్రాజెక్టు. ఇలాంటివి ఉమ్మడి రాష్ట్రంలో సమైక్య పాలనలో సీమాంధ్ర ముఖ్యమంత్రులు చేశారు కాబట్టే తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాము. ఆనాడు రాజశేఖర రెడ్డిగారో, చంద్రబాబు నాయుడుగారో ఇలాంటి నిర్ణయాలు చేశారు కాబట్టే తెలంగాణ వచ్చింది. ఆనాడు ఆ చంద్రబాబునాయుడు గారితో మంత్రిగా అంటకాగి 610 జి.ఓ వద్దు, మేధా సంపత్తి ఎక్కడున్నా వాడుకోవాలని చెప్పి మాట్లాడింది వాళ్ల నాయకుడు కాదా? చంద్రబాబునాయుడు పక్కలో చేరి చంద్రబాబునాయుడితో ఇవన్నీ చేపించింది వీళ్ళు కాదా?

ఇప్పుడు లేచి లేచి ఎగురుతున్నాయన కాదా? రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వంలో ఆయన వార్డు మెంబరు కాకపోయినా ఆ రాజశేఖర రెడ్డిగారే కదా మంత్రిని చేసింది నిన్ను.

పోతిరెడ్డిపాడు పొక్క పెద్దది చేసినపుడు అక్కడ ఉన్న ఇన్‌చార్జ్ మంత్రి ఎవరు అధ్యక్షా. కీర్తి శేషులు నాయిని నర్సింహారెడ్డి టిఆర్ఎస్ మంత్రి కాదా? రాజశేఖరరెడ్డిగారి పంచన చేరింది మీరు. చంద్రబాబునాయుడు గారి పంచన చేరింది మీరు. ఈ తప్పిదాలకు మేము కాదు, మీరు బాధ్యులు. మేము ఆ ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెసు నాయకులు, రాష్ట్రంలో అధికారంలో ఉన్నా శాసన సభను, పార్లమెంటును స్థంభింపచేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్లమెంటు సభ్యులు ఇక్కడున్నారు. ఇది మా నిబద్ధత. మీరు పదవుల కోసం పెదవులు మూసుకుని రాజశేఖరరెడ్డి మంత్రి పదవిస్తే రాజశేఖరరెడ్డి దగ్గర ఊడిగం చేసింది మీరు. చంద్రబాబునాయుడుగారు మంత్రిపదవు లిస్తే ఆయన దగ్గర ఊడిగం చేసింది మీరు. మీరా మాదగ్గరకొచ్చి మా చిత్తశుద్ధిని ప్రశ్నించేది?

తెలంగాణ బిల్లు వచ్చినపుడు ఆ ముందల సీట్లో చంద్రబాబునాయుడుగారు కూర్చున్నప్పుడు, ఇప్పుడు ఆ మాగంటి గోపి కూర్చున్న దగ్గరే నిలబడ్డా అధ్యక్షా నేను. పునర్విభజన చట్టం వచ్చినపుడు తెలంగాణ రాష్ట్రం ఎందుకు కావాలి, సమైక్య రాష్ట్రంలో ఉమ్మడి పరిపాలనలో జరిగిన అన్యాయం మీద నిటారుగా నిలబడి అక్కడ నుంచి నేను 53 నిమిషాలు మాట్లాడాను. అప్పుడు ఆ పక్కన కూర్చున్నాయన ఏడున్నాడు? ఆయన మాట్లాడిండు కదా. తీయండి ఏం మాట్లాడిండో. నేను మాట్లాడింది కూడా రికార్డులు తీయండి అధ్యక్షా. తెలుగుదేశం పార్టీలో ఉన్న నేను తెలంగాణకు జరిగిన అన్యాయం మీద, ఎడారిగా మారి వలసలు పోతున్న పాలమూరు ప్రజల కష్టాలమీద, తట్టపని, పారపని, మట్టిపని మీద నేను మాట్లాడాను. వీళ్ళు మాట్లాడలేదు.

నేను ఈరోజు మీ ఎదురుగా సూటిగా సవాలు విసురుతున్నాను. పార్లమెంటులో రికార్డులు తీయండి. పాలమూరులో ఊరు లేకపోయినా, పార్లమెంటులో నోరు తెరవకపోయినా.. ఈరోజు తెలంగాణ తెచ్చానని కెసిఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారు. నేనీ ఉమ్మడి రాష్ట్రంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభలో నేనెంత మాట్లాడాను. అదే సమయంలో పార్లమెంటులో చంద్రశేఖరరావు నోరున్నా తెరిచారా? రికార్డులు తీయండి అధ్యక్షా. ఎవరో చేస్తే, ఎవరో త్యాగం చేస్తే, ఆ త్యాగాల పునాదుల మీద, ఆత్మబలి దానాలు చేసుకున్న శవాల మీద అధికారంలోకి వచ్చిన వీళ్ళు ఈరోజు మమ్మల్నా తప్పులు పట్టేది.

చివరగా ఇంకొక మాట అధ్యక్షా. ఒక జర్నలిస్టు గురించి మాట్లాడారు. జర్నలిస్టు ఏదో కేసు పెట్టారని. పాపం ఆయనకు తెలవదు. తెలుసుకోవాలి. ఆ జర్నలిస్టు పేరు నేను ఇక్కడ ప్రస్తావిస్తే బాగుండదు. మాజీమంత్రిగారే వెళ్ళి ఆ జర్నలిస్టుని అడగాలి. ఆ జర్నలిస్టు ఒక టివి ఛానెల్‌కు సిఇఒ. రాసియ్యమంటే రాసియ్యకపోతే ఆయనపై ఎస్.సి., ఎస్.టి కేసు పెట్టి అరెస్టు చేసి జైల్లో వేసి ఆ ఛానెల్‌ను గుంజుకున్నది వాళ్ళు అధ్యక్షా. ఆ ఛానెల్ గుంజుకున్నది వాళ్ళు. ఏ జర్నలిస్టుపై ఈరోజు కేసుపెట్టారని చెపుతున్నారో ఆ జర్నలిస్టు ఒక టివి ఛానెల్‌కు సిఇఒగా ఉంటే, ఆ ఛానెల్ వారికి వ్యతిరేకంగా ఉందని, ఆ జర్నలిస్టు మీద బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టి జైలుకు పంపించి, నెల రోజులు జైల్లో పెడితే నా అడ్వకేట్‌ను పెట్టి నేను బెయిల్ ఇప్పించాను అధ్యక్షా. వీళ్ళ దోపిడీ, ఆ ఛానెల్‌ను గుంజుకున్న విధానంపై చర్చ చేయడానికి సిద్ధంగా ఉంటే రమ్మనండి, వివరాలన్నీ నేను బయటపెడతా.

1.00 మ. మీరా మొసలి కన్నీరు కార్చేది? ఏ జర్నలిస్టునైతే, మీ మాట వింటలేదని, ఆమె సొంతంగా పెట్టుకున్న ఛానల్‌ను గుంజుకుని, ఎస్సీ, ఎస్టీ కేసుపెట్టి, ఆడబిడ్డను జైలుకి తోలిన పాపం ఊరికే పోదు, అందుకే ఇవ్వాళ మీ ఇంట్లో జైలుకు పోతున్నారు. ఆడబిడ్డను జైలుకి తోలినందుకు, ఆ నొప్పి తెలవడానికే, మంది పిల్లలు,ఆడపిల్లల మీద కేసులు పెట్టి, జైలుకి తోలినందుకు, ఇవ్వాళ ఆ రౌండ్ మీకొచ్చింది. ఊరికే రాలే. చేసిన పాపాలు ఊరికే పోవని పెద్దోళ్లు చెప్పిన్రు అధ్యక్షా. మమ్మల్నందర్ని జైలుకి తోలిన్రు. రాజకీయ కక్షతో

తోలలే? ఫామ్ హౌస్‌లు కట్టుకున్నది మీరు. నియమాలు ఉల్లంఘించింది మీరు. వాటిని బయటపెట్టినందుకు, డిటెన్షన్ జైల్లో పెట్టారు అధ్యక్షా నన్ను. 16 రోజులు ఒక్క మనిషిలేకుండా, ఐఎస్ఐ తీవ్రవాదులను ఎక్కడ పెడతారో అట్లాంటి డిటెన్షన్ జైల్లో నన్ను 16 రోజులు పెట్టారు, చర్లపల్లి జైల్లో. నేను భయపడలేదు, లొంగిపోలేదు. నిటారుగా నిలబడి, కొట్లాడినా అధ్యక్షా. మీరు జైలుకి తోలితే, ఈడ భయపడేటోళ్లు ఎవరూ లేరు. అబద్ధాలు చెప్పి, ప్రజలను మభ్యపెడితే, ప్రజలేం అమాయకులు కారు. మీరు చేసిన అన్యాయాన్ని కళ్లతో చూసిన్రు కాబట్టే మొన్నటి ఎన్నికల్లో గుండుసున్నా ఇచ్చారు. అందుకే ఈరోజు నేను చెబుతున్నా. విద్యుత్తు మీద మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. అన్ని డిమాండ్లు కూడా చర్చ లేకుండా, ఆమోదింపజేసుకుంటే, మీరు ముందుకొచ్చి ఈ ప్రభుత్వానికి సహకరించి, అన్ని గ్రాంట్స్ ఆమోదించుకుంటే, రాష్ట్రాన్ని ప్రశాంతంగా పరిపాలిస్తాం, సమస్యల్ని పరిష్కరిస్తాం అధ్యక్షా. ఒకవేళ వీళ్లకి అంత కోరికుంటే ఆగస్టు 1, 2వ తారీఖులలో సభ జరపడానికి ఆల్‌రెడీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగారు తమర్ని రిక్వెస్ట్ చేసి ఉన్నారు, తమరు 1, 2 తేదీల్లో కూడా సభ నడుపుతామన్నారు. ప్రత్యేకంగా వాళ్ల పది సంవత్సరాల పరిపాలన మీద, వాళ్ల గొప్పతనాల మీద రాత్రింబగళ్లు సభ వాయిదా వేయకుండానే, ఒక గంట కూడా విరామం ఇవ్వకుండానే చర్చకు మేము సిద్ధంగా ఉన్నాము. ఇవ్వాళ సభ్యులకు నా సూచన ఒక్కటే. గ్రాంట్స్ మీద మీ సూచనలు ఏమనా ఉంటే ఇవ్వండి. మాకు అభ్యంతరం లేదు. అంతే తప్ప, ఇట్లాంటి ఊకదంపుడు ఉపన్యాసాలు మీరు మాట్లాడిన కొద్దీ, మీరు అబద్ధాలు చెప్పడం మానకపోతే నేను నిజాలు చెప్పడం కూడా మానను. మీరెంత అబద్ధాలు చెబితే, నేనంత నిజాలు చెబుతా. కాబట్టి తమరు వారికి ఆదేశాలిచ్చి, డైరెక్టుగా సబ్జెక్టుకి కన్ఫైన్ అయి, మాట్లాడిపించి, వీటన్నిటిని కూడా ఆమోదింపచేయవలసిందిగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నా అధ్యక్షా.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- డిమాండ్స్ తరువాత మీకు అవకాశం ఇస్తాం. సభానాయకుడు మీ పేరు ఎక్కడా కూడా యూజ్ చేయలేదు. డిమాండ్స్ తరువాత నేను అవకాశం ఇస్తాను.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు నిరసిస్తూ, పోడియం వద్దకు తరలివచ్చారు)

జగదీష్‌రెడ్డిగారూ, సభా మర్యాదలను కాపాడండి. మీరు వెల్‌లోకి రావడమేంది? వీళ్లంటే కొత్తోళ్లు. వచ్చినేమో. మీరు సభా మర్యాదను కాపాడండి. వీళ్లంటే కొత్తవాళ్లు. వాళ్లకు తెలవదు. మీ పేరెక్కడా కూడా సభా నాయకుడు ఉచ్చరించలేదు. సమయం ఒంటిగంట అవుతున్నది. డిమాండ్స్ పై చర్చ మూడు గంటలకు ముగియవలసిన అవసరముంది. గౌరవ సభ్యులకు నా సూచన ఒక్కటే. డిమాండ్స్ పై చర్చ చేయవలసి ఉంది. అందరికీ సమయం ఇవ్వాలి. ఉప ముఖ్యమంత్రిగారు జవాబు ఇవ్వాల్సి ఉంది.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. వాస్తవానికి ఉప ముఖ్యమంత్రిగారు ఇవ్వవలసిన సమాధానం మొత్తం ముఖ్యమంత్రిగారు ఇచ్చేశారు. దానికి మించి..

మిస్టర్ స్పీకర్:- మళ్లీ డీవియేట్ అవుతున్నారు మీరు. అన్ని శాఖల మీద చర్చ జరగలవలసి ఉంది. మీకు తెలుసు.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- ముఖ్యమంత్రిగారు ఇరవై నిమిషాలు మాట్లాడారు. నన్ను ఒక్క నిమిషంలో పూర్తి చేయమంటే ఎట్ల అధ్యక్షా? వారు చాలా డెమాక్రటిక్‌గా ఎంత సేపయినా మాట్లాడొచ్చు అని వారు చెబుతున్నారు. తమరు దయచేసి అట్లనే మాకు కూడా అవకాశం ఇస్తే చెబుతాము. ముఖ్యమంత్రిగారికి ఇరవై నిమిషాలిస్తే, మాకు పది నిమిషాలైనా ఇస్తే, కంప్లీట్ చేయగలుగుతా. మా మీద ఆరోపణలు చేస్తే, మేము పది నిమిషాలైనా మాట్లాడవలసి ఉంటుంది. చూసేవాళ్లు కూడా ఏమనుకుంటారు అధ్యక్షా? వారు చాలా విషయాలు ప్రస్తావించారు. క్రిటికల్, సూపర్ క్రిటికల్‌కి సంబంధించి. అది కూడా మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నాం. చర్చకు తప్పకుండా పెట్టుకుందాం. ఎన్ని రోజులైనా పెట్టుకుందాం, అందులో సందేహమేం లేదు. మేము చర్చకు సిద్ధంగానే ఉన్నాం. అదే విధంగా కమీషన్ విషయం తెచ్చారు, కోర్టు విషయం తెచ్చారు. కోర్టు విషయం ప్రస్తావించిందే వారు, కమీషన్ విషయం ప్రస్తావించిందే వారు. మేం కాదు. వారు మాట్లాడితే తప్పు కాదు కాని,

మేము మాట్లాడితే ఇది సబ్ జ్యుడిషియస్ అని అన్నారు. వారికి కూడా ఇది వర్తిస్తుందని అనుకుంటున్నా. వారు మాట్లాడిన సబ్జెక్టు మీద నేను పాసింగ్ రిమార్క్స్ కూడా చేయవద్దా? ఈ రకంగా అన్నీ చెప్పుకుంటూ వచ్చిను. ఇక కిషన్‌రెడ్డిగారి విషయం. కిషన్‌రెడ్డిగారి పేరు మేము ప్రస్తావించలేదు. రాజగోపాల్‌రెడ్డిగారు ప్రస్తావించారు. నేను దానిమీదనే మాట్లాడాను అధ్యక్షా, ఈ సభలో నేను ఒక్క అక్షరం కూడా డీవియేట్ కాలేదు. సబ్జెక్టు విడిచి పక్కకు పోలేదు. వారు మాట్లాడిన విషయాల మీద నేను మాట్లాడాను. సమయం ఎక్కువ లేదు, బెల్ కొట్టేటట్లున్నారు. ఒకటే మాట అధ్యక్షా. వారు నా గురించి మాట్లాడుతూ నేను ఆనాడు సభలో మాట్లాడుతూ వారు ఎక్కడున్నారో అని అన్నారు. నిజమే అధ్యక్షా. మీరిక్కడ సభలో మాట్లాడుతున్నప్పుడు నేను మీ తుపాకీ గుండ్లకు బలైన అమరవీరుల కొరకు తిరుగుతున్నా, వాళ్ల చుట్టూ తిరుగుతున్నా. కాని మీరు[7] *** నేను ఇక్కడనే ఉన్నాననే విషయాన్ని మీకు తెలియజేస్తున్నా అధ్యక్షా.

(అధికార పక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ కాటిపల్లి వెంకటరమణా రెడ్డి (కామారెడ్డి):- అధ్యక్షా, అందరికీ నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సభలో ఇప్పటివరకు కొత్తవాళ్లు 50 మందికి పై బడి ఇక్కడికి వచ్చారు. నేను కూడా మొదటిసారి ఎన్నికై వచ్చాను. రాజకీయాలకు కొత్త కాదు కాని, ఈ అసెంబ్లీకి మాత్రం కొత్తవాడినే. సీనియర్ శాసన సభ్యులుగా, మంత్రులుగా చేసిన వ్యక్తులుగాని, నాలుగైదు సార్లు గెలిచిన సభ్యులు పార్లమెంటులో లేదా ఎమ్మెల్సీలుగా చేసిన వాళ్లు మాకు మీరు సూచనలిస్తూ, సభను గౌరవప్రదంగా ఎలా ముందుకు తీసుకువెళ్లాలి, ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వాలనే విషయాలు నేర్పిస్తారనే ఆలోచనతో మేము 50 మందిమి ఇక్కడికి కొత్తగా ఎన్నికై వచ్చిన వ్యక్తులకు ఈ విషయాలు చూస్తా ఉంటే చాలా ఇబ్బందిగా ఉంది. సరే సీనియర్ శాసన సభ్యులకు వారి ఆలోచన మేరకే వదిలేస్తూ,

మిస్టర్ స్పీకర్:- పన్నీనిట్ వెంకటరమణా రెడ్డిగారూ. ఇప్పటిదాకా శ్రీ జగదీష్‌రెడ్డిగారు మాట్లాడిన వ్యాఖ్యలను రికార్డుల నుండి తొలగిస్తున్నాము. మాట్లాడండి.

శ్రీ కాటిపల్లి వెంకటరమణా రెడ్డి:- అధ్యక్షా, కరెంటు విషయంలో కోట్ల రూపాయలు పెట్టారు. అంకెల గారడి ఉండొచ్చు, లేక నిజమైన సంఖ్య ఉండొచ్చు. ఇప్పటివరకు ఎవరు అభివృద్ధి చేశారు అంటే భూమికి ఎవరూ ముగ్గు పోయలేదండి. ఒకరు చేసుకుంటూ వస్తుంటే, దాని తరువాత వచ్చిన ప్రభుత్వాలు దానికి ఇంకా మంచి చేయాలనే ఆలోచన చేసే ప్రయత్నం చేస్తుంటారు. కాకపోతే అందులో కొన్ని తప్పొప్పులు జరగొచ్చు. లేదంటే తప్పు కావాలని చేస్తే, దాని మీద ఎంక్వైరీలు వేయొచ్చు. అవన్నీ చూసుకోవచ్చు. దానికి కమిషన్లు, జ్యుడిషరీగాని ఉందని నా అభిప్రాయం. ఇకపోతే ఎన్ని వేల కోట్లు పెట్టామనే దాని కంటే సామాన్య రైతు, సామాన్య ప్రజలు ఆలోచించేది మాత్రం వారికి అందుబాటులోకి వచ్చినటువంటి విద్యుత్తుగాని, వారికి కావలసినటువంటి సౌకర్యాల గురించి మాత్రమే ప్రజలు ఆలోచిస్తుంటారు.

1.10 ప.మ. ఈరోజు రైతులకు కావలసిన కరెంట్ కంభాలు, కాసారాలు, బొక్కలు, మిల్టెడ్ వైరు, క్రాస్డ్‌పోల్, బ్రెక్డ్ పోల్స్, ఐరన్ పోల్స్, లక్స్‌లు, చేంజర్లు, జంపర్లు, 16 కె.వి 32 కె.వి, 60 కె.వి, 100 కె.వి ట్రాన్స్‌ఫార్మర్ల అవసరాలున్నాయని రైతులు ఎలక్షిటీ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా వారందరికీ కావలసిన సౌకర్యాలు అందడం లేదు. జిల్లాలు ఏర్పాటు చేసారు కానీ, అక్కడ ఎలక్షిటీ డిపోలను ఏర్పాటు చేయలేదు. ఉమ్మడి జిల్లాలోనే ఎలక్షిటీ డిపోలున్నాయి. అక్కడ నుండి డిస్పోజల్ కావలసిన మెటిరీయల్ ఏ జిల్లా వరకు ఉందో అక్కడి వరకు తీసుకువెళుతున్నారు, ఆ జిల్లా నుండి విడిపోయిన జిల్లాకు మాత్రం అసౌకర్యంగా ఉందనేది ఎనర్జీ మినిస్టర్‌గారు, ముఖ్యమంత్రిగారు గుర్తించాలని కోరుకుంటున్నాను.

అదే విధంగా ఇప్పటి వరకు తెలిపిన సమస్యలలో ఓవర్‌లోడ్ ఉన్నందున ట్రాన్స్‌ఫార్మర్లకోసం రైతులు డి.డి.లు చెల్లించినప్పటికీ ఆ ట్రాన్స్‌ఫార్మర్లు వారికి వచ్చే పరిస్థితులు

7*** Expunged as ordered by the Chair

లేవు. డొమెస్టిక్‌లో ఎలక్ట్రిసిటీ పోల్ ఇవ్వమంటే 30, 40 మీటర్లు దాటి ఉన్నాయని వేలల్లో బిల్లులు వేస్తున్న విద్యుత్తు శాఖను ఒకసారి గమనించాలని కోరుతున్నాను. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు గానీ, డొమెస్టిక్‌లో ఉన్న రైతులందరూ కూడా ఇబ్బందులు పడుతున్నారు.

మాజీ మంత్రి జగదీష్ రెడ్డి గారు, అధికారంలో ఉన్న మంత్రులన్నట్లు అపార్ట్‌మెంట్లు వచ్చిన తరువాత వైర్లు పోవడం కాదు, వైర్లు పోయిన తరువాత అపార్ట్‌మెంట్లు వచ్చాయన్నారు. ఇండ్లు కట్టుకున్న వ్యక్తికి ఇంటి మీద నుండి వైర్లు పోయే ముందు అది ప్రభుత్వ భూమి, లేక ప్రైవేటు భూమి అక్కడ ప్లాట్లు ఉన్నాయా, డొమెస్టిక్ హౌజులున్నాయా, భవిష్యత్తులో అక్కడ ఇండ్లు నిర్మించ బడతాయా అనే విషయాలను పరిశీలించకుండా వైర్లు వేసి వైరు షిఫ్టింగ్ కోసం అడిగితే ఇబ్బంది పెట్టే పరిస్థితి వచ్చింది. 33 కె.వి లైను కామారెడ్డిలోనే కాదు, అన్ని పట్టణాల్లో కూడా ఎన్నో ఇండ్లపై నుండి ఆ లైన్లు పోతున్నాయి. ఆ లైన్లు పోతున్నప్పుడు రెండు అంతస్థులు, మూడు అంతస్థుల నిర్మాణాలకు మున్సిపాలిటీ వారు అనుమతులనిస్తున్నారు. అనుమతిలిస్తున్నప్పుడు వైర్లు ఉన్న విషయాన్ని మున్సిపాలిటీ వారు చూడరు, అనుమతిచ్చిన తరువాత ఇండ్లు కట్టుకొని ప్రమాదాలు జరిగి ఎందరో చనిపోయే పరిస్థితి వచ్చింది కాబట్టి, ఈ విషయం గురించి బాగా ఆలోచించాలని కోరుతున్నాను. ఉదాహరణకు కామారెడ్డి లోనే సుమారు 300 ఇండ్లపై నుండి 33 కె.వి లైను పోవడం ద్వారా దాదాపు 50 మంది చనిపోయారు. గత ఇరవై సంవత్సరాలుగా ఇది జరుగుతోంది. ఆ లైను షిఫ్టింగ్ చేయడం లేదు. ఉదాహరణకు కామారెడ్డి గురించి చెప్పడం జరిగింది కానీ, ఇక్కడ ఉన్న మంత్రుల టౌన్లలో, వారి నియోజక వర్గాలలో లేదా మీ నియోజక వర్గంలోనైనా ఇటు వంటి సమస్య ఉండవచ్చు. కాబట్టి, దీనిని మార్చవలసిన అవసరం ఉంది. ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వకుండా, ఓవర్ లోడ్ కన్సర్షన్ చేయకుండా 100 కె.వి., 60 కె.విల మీద ఎన్ని మోటర్లు నడవాలి అనే విషయాలను పరిశీలించకుండా, సంవత్సరాలు సంవత్సరాలుగా ట్రాన్స్‌ఫార్మర్స్ మార్చ కుండా డి.డి.లు కట్టిన సంవత్సరంలోపులో గానీ రావడం జరుగుతున్నందున ఈ విషయాలను గౌరవ భట్టి విక్రమార్క గారు పరిశీలించాలని, గత ప్రభుత్వంలో ఉన్న వారు చేసినవి చేశారు గానీ ఇప్పుడు మీకు నేను చెప్పిన సమస్యలను త్వరలో సరిదిద్దాలని సభా ముఖంగా తమరి ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా మనం ఎన్ని కోట్లు వెచ్చించి ఎంత పెద్ద పనులు చేసినా చివరికి ప్రజలు వారికి అందిన సౌకర్యాల గురించి ఆలోచిస్తారు. ఆ సౌకర్యానికి పని చేసేది క్రింది స్థాయిలో ఉన్న ఉద్యోగస్థులనేది నా అభిప్రాయం. ఆ ఉద్యోగస్థుల్లో అన్‌మ్యాన్డ్ అనే ఉద్యోగస్థుల పేరు మీద సుమారు 11 వేల రూపాయల జీతానికి గత 15, 20 సంవత్సరాలుగా పని చేపించుకుంటున్నారు కానీ, ఇప్పటి వరకు గుర్తించలేదు. ఎస్‌పిడిసిఎల్‌లో వీరిని ఆర్టిజన్స్‌గా గుర్తించారు కానీ, ఎన్‌పిడిసిఎల్‌లో మాత్రం వారిని గుర్తించలేదు కాబట్టి, ఇంకా మిగిలిన వారున్నారు. అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌గారు సిఎండి ప్రభాకర్‌రావు గారికి వీరికి చేతి నిండా పని, కడుపు నిండా తిండి ఇచ్చి వీరిని కూడా గుర్తించమని చెప్పారని అక్కడి ఉద్యోగులు మొరపెట్టుకున్నారు. అయినప్పటికీ వీరిని ఇప్పటివరకు గుర్తించింది లేదు, తీసుకున్నదీ లేదు. అన్‌మ్యాన్డ్ ఉద్యోగులను కూడా గత ప్రభుత్వం వారు చేసిన తప్పులను సరిదిద్ది ప్రస్తుత ప్రభుత్వం వారి జీవితాలను సరిదిద్దాలని, వారి కుటుంబ సభ్యులు సంతోషంగా ఉండే విధంగా చూడాలనేది నా ఆలోచనను తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఈ అన్‌మ్యాన్డ్ ఉద్యోగులు పని చేస్తూ కాళ్లు, చేతులు పోగొట్టుకున్నవారు, ప్రాణాలు పోగొట్టు కున్నవారు ఉన్నారు. వారందరూ దిక్కుతోచని స్థితిలో వారు, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబీకులు రోడ్డు మీద ఉన్నారు. వారిని ఆర్టిజన్స్‌గా గుర్తించి తీసుకోవాలని, ఎస్‌పిడిసిఎల్ ఏ విధంగా చేశారో ఎన్‌పిడిసిఎల్‌లో కూడా ఆ విధంగా చేయాలని కోరుతున్నాను. అదే విధంగా విద్యుత్తు శాఖలో ఇరవై సంవత్సరాలుగా ఇంటింటికి తిరిగి వెళ్లి మీటర్

రీడింగ్ చూసి కరెంటు బిల్లులిస్తున్నవంటి సభ్యులున్నారు. వారందరి పరిస్థితి కూడా అగమ్యగోచరంగా ఉంది. వారిని ఎక్కడా కూడా తీసుకోవడం లేదు, వారు ఇంకా కాంట్రాక్ట్ బేసిస్‌లోనే 23 వందల మంది కొనసాగుతున్నారు, కాబట్టి, విద్యుత్తు మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలను సంబంధిత మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను. అన్‌మ్యాన్డ్ ఉద్యోగస్థులు 16 వందల మందికి 14 వందల మంది ఉన్నారు. 200 మందిలో కొందరు చనిపోయి, మరి కొందరు కాళ్లు, చేతులు పోయాయి. వీరిని కూడా గుర్తించాలని కోరుతున్నాను.

రైతులకు కొత్త వ్యవసాయ కనెక్షన్లు ఇవ్వడానికి రూ. 75 వేలు ఇస్తున్నారు కానీ, పెరిగిన ధరలకు ఇవి సరిపోవడం లేదు. కొత్త లైన్లు వేసుకునే రైతులకు ప్రభుత్వమే మొత్తం ఖర్చు భరించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అడగని హామీలను ఇస్తామని చెప్పడం కన్నా, మీరు వీరిని ఆదుకునే పరిస్థితిలో ఉండాలని, ఉచితంగా వారికి ఖర్చు లేకుండా లైన్లు వేసే పరిస్థితి తీసుకురావాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా కేంద్రప్రభుత్వం ఉదయ్ స్కీమ్ క్రింద స్మార్ట్ మీటర్లు గురించి చెప్పినదానికి వారిద్దరూ ఒకటైపోయారు, మోటర్లకు మీటర్లు పెట్టాలని ఇప్పుడున్న ఈ ప్రభుత్వం వారు మొత్తుకుంటున్నారు. రీ ఛార్జ్ అనేది ప్రతి ఫోన్‌లో ఇంటి దగ్గర ఉన్నప్పుడే వస్తుంది. ముందు డబ్బులు కట్టిన తరువాతనే వస్తువు వచ్చే పరిస్థితి ఉంది. నేడు స్మార్ట్‌మీటర్లును పెట్టడం వల్ల ప్రజలు రీఛార్జ్‌చేసుకొని వారికి అవసరం ఉన్నంత వరకు వాడుకోని, అవసరం లేనప్పుడు వాడుకోరనేది నా ఆలోచన. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఫ్రీ గానే ఇవ్వాలనుకున్నప్పుడు స్మార్ట్ మీటర్లును పెట్టినప్పటికీ, ఫ్రీగా ఇవ్వవచ్చు. దానిలో తప్పులేదు గానీ, స్మార్ట్ మీటర్లను పెట్టమన్న కేంద్ర ప్రభుత్వాన్ని రైతుల బోర్లకు మీటర్లు పెట్టమన్నారని, గత, ప్రస్తుత రాష్ట్రప్రభుత్వాలు బదనాం చేస్తున్నారు. అది నిజం కాదు. స్మార్ట్ మీటర్లు పెట్టమన్నది ఉదయ్ స్కీమ్ క్రింద నిజమే గానీ, ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో రైతులకు ఉచిత కరెంటు ఇస్తామన్నప్పుడు, ఆ స్మార్ట్ మీటర్ల మీద వచ్చిన బిల్లులను ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం రీఛార్జు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. కానీ స్మార్ట్ మీటర్లే వద్దు మొత్తానికి ఉచితంగా అంటే అకౌంటబులిటీ లేకుండా డిస్కమ్‌లు మొత్తం నేడు అప్పుల ఊబీలో కూరుకుపోయే పరిస్థితికి వస్తే బాగుండదనేది మా ఆలోచన.

ఎలక్ట్రిసిటీ విషయంలో అవినీతి జరిగిందని ప్రస్తుత ప్రభుత్వం ఆరోపిస్తుంటే, అవినీతి చేయలేదని, మేము నిజాయితీగా పని చేసామని గత ప్రభుత్వం అంటుంది. హౌజ్ కమిటీలను వేయాలని, ఇక్కడ ఉన్న మాజీ మంత్రులు కూడా రాజీనామాలకు సిద్ధపడుతున్నారు, ఇద్దరూ నిజాయితీగా ఉన్నప్పుడు హౌజ్ కమిటీ వేసి వెరిఫికేషన్ చేసి తప్పు ఎవరిదనేది తేలినప్పుడు, ఇంకొకసారి తప్పుడు మాటలు మాట్లాడే పరిస్థితి రాదనేది నా అభిప్రాయమని తప్పకుండా హౌజ్ కమిటీని వేయాలని కోరుతున్నాను.

ఈ సభలో లీడర్ ఆఫ్ అపోజిషన్ కేసీఆర్ గారు, ఇక్కడ ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు, నేను కామారెడ్డిలో ముగ్గురం పోటీ చేసి ముగ్గురం ఇదే సభలో సభ్యులుగా ఉండడం మాకే అవకాశం ఇచ్చిన గజ్వేల్, కొడంగల్, కామారెడ్డి ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, వారిద్దరి మధ్య నేను కూడా రావడం అనేది నా అదృష్టంగా భావిస్తూ, ఇలాంటి సభలో ఉన్నతంగా ఉండాలని చంద్రశేఖర్ రావు గారు, రేవంత్ రెడ్డిగారు, మంత్రులు, కొత్తగా వచ్చిన సభ్యులు, అనుభవం ఉన్న సభ్యులు, అందరూ కూడా ఆదర్శప్రాయంగా ఉంటే బాగుంటుందని, ప్రజల విషయం మరచిపోయి ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకోవడం బాగోలేదని తమరి ద్వారా తెలియజేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

Power Plant నిర్మిస్తామని సభలో ఒకసారి చెప్పాలని కోరుతున్నాను. దాంతోపాటు పత్తిపాక రిజర్వాయర్‌ను కూడా మళ్లీ కడతామన్నారు. అలాగే పాలకుర్తి – ఎల్లంపల్లి లిఫ్ట్‌ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. వాటిపై కూడా సభ ద్వారా మరొక్కసారి స్పష్టతనివ్వాలని గౌరవ ఉప ముఖ్య మంత్రి గారిని కోరుతున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- మూడు గంటలకు చర్చ ముగించాలని కోరడం జరిగింది. కానీ, ఇంకా చాలామంది సభ్యులు మాట్లాడవలసి ఉన్నది. దయచేసి 15 నిమిషాలకు పరిమితమై మాట్లాడవలసిందిగా మరొక్కసారి సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి (వరంగల్ వెస్ట్):- ధన్యవాదాలు అధ్యక్షా. అర్బన్ మున్సిపల్ పద్దుకి 2024-25 బడ్జెట్‌లో రూ. 15,596 కోట్లు కేటాయించడం చాలా సంతోషకరమైన విషయం. గతంలో కంటే రూ . 4,512 కోట్లు అదనంగా కేటాయించడం కూడా నిజంగా కూడా సంతోషకరమైన విషయం. గతంలో కేటాయించిన నిధుల్లో 47 శాతం నిధులు ఖర్చు చేయని స్థితిలో ఉన్నప్పుడు, ఈసారి అదనంగా కూడా కేటాయించడమనేది చాలా సంతోషకరమైన విషయం. ఇందులో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ.50కోట్లు, ఖమ్మం కార్పొరేషన్‌కు రూ. 30 కోట్లు, వరంగల్ స్మార్ట్ సిటీకి రూ. 180 కోట్లు, కరీంనగర్ స్మార్ట్ సిటీకి రూ. 100 కోట్లు, అమృత్ పథకం కింద రూ. 150 కోట్లు కేటాయించడం జరిగింది.

అదేవిధంగా సమీకృత మార్కెట్ అభివృద్ధి కొరకు రూ. 100 కోట్లు, వివిధ ఆలయాల అభివృద్ధి సంస్థలకు రూ. 100 కోట్లు, వైకుంఠధామాలకు రూ.75కోట్లు, విధాన రూపకల్పనకు రూ. 114 కోట్లు. బడ్జెట్‌లో హైదరాబాద్ అభివృద్ధికి రూ. 10,000 కోట్లు కేటాయించడం. ఇలా బడ్జెట్‌లో ఎన్నో కోట్లు కేటాయించడం చాలా సంతోషకరమైన విషయం. వీటితోపాటు గతంలో మనం ఎదుర్కొన్న కొన్ని ఇబ్బందులను కూడా సరిదిద్దుకోవాల్సిన అవసరం మనపైన కూడా ఉన్నదని చెప్పి మనవి చేస్తున్నాను.

డీవియేషన్స్, ఇంకా ఇతరత్రా కారణాల వలన అపార్ట్‌మెంట్స్‌పై గతంలో 25 టైమ్స్ పెనాల్టి వేయడం జరిగింది. అపార్ట్‌మెంట్స్ అనగానే మిడిల్ క్లాస్, బిలో మిడిల్‌క్లాస్ వాళ్లే కొనుక్కొని ఉంటారు. అలా వారికి 25 సార్లు అదనంగా పెనాల్టి వేయడం వలన ట్యాక్స్ కట్టలేక, న్యాయం జరగలేక వారు అభద్రతా భావంలో ఉంటూ వారు ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. అటువంటి వారికి వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ఏమైనా చేద్దామా? ఇంకా ప్రత్యామ్నాయంగా ఏమైనా చేద్దామా? అనే అంశంపై మనం ఆలోచించుకోవాల్సిన అవసరముందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. లక్షల మంది అపార్ట్‌మెంట్స్‌లో నివసిస్తారు. ఏమీ చర్య తీసుకోకుండా ఆ సమస్యను అలాగే వదిలివేయడం జరిగింది. కాబట్టి, వారి సెటిల్‌మెంట్‌కి ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

3.30 సా. అదేవిధంగా కార్పొరేషన్ పరిధిలో వరంగల్‌ను ప్రత్యేకంగా చూస్తే, అక్కడ జీతాలివ్వడానికి, శానిటేషన్ బండ్లు ఖరాబైతే రిపేర్లు చేయించడానికి డబ్బులు లేనేస్థితిలో దానిని వదిలివేయడం జరిగింది. ఎందుకంటే, గత ప్రభుత్వంలో డబ్బు మొత్తం ఆన్‌లైన్ పేరిట హైదరాబాదులో జమ చేస్తే, వారి దయాదాక్షిణ్యాలపై ఇచ్చిన దానితో ఖర్చు నడిచింది తప్ప, ఎక్కడా నిధులివ్వకుండా పోవడం వలన లాభసాటిలో ఉన్నటువంటి కార్పొరేషన్ ఇవాళ నష్టాల్లోకి కూరుకుపోయే పరిస్థితికి వచ్చింది.

గతంలో హైదరాబాదు తరువాత వరంగల్ అతిపెద్ద నగరమని ప్రతిసారి చెప్పుకుంటూ, ప్రతి సంవత్సరం కూడా రూ. 300 కోట్లు అనీ, ఇదీ, అదీ, అన్నీ చెప్పి, ఏరోజూ కూడా నిధులు తీసుకొచ్చి ఇచ్చిన దాఖలాలు లేకపోవడం వల్ల, ఇవాళ వరంగల్ కార్పొరేషన్‌లో ఎమర్జెన్సీ ఫండ్ క్రింద మేము రిక్వెస్ట్ చేసుకొని వానల వల్ల పడిన గుంటలు పూడ్చుకోవడం జరుగుతోంది. ప్రతి సంవత్సరం వానలకి కార్పొరేషన్ పరిధి మునగడం జరుగుతోంది. దాన్ని సరిచేయవలసిన అవసరముంది.

అధ్యక్షా, వరంగల్ కార్పొరేషన్ పరిధిలో ఇంకా విచిత్రమైన పరిస్థితి ఏమంటే, గతంలో చాలా నాలాలు, కుంటలు, చెరువులు... వీటన్నింటి కబ్జాలు పట్టణం మునిగిపోవడానికి కారణమని క్లియర్‌గా కనబడుతోంది, అ పరిస్థితి ఉన్నదని సర్వే చేయించడం వలన కొట్టొచ్చినట్టు కనబడింది. మేము ఇన్ఫర్మేషన్ యాక్ట్ కింద వివరాలను తీసుకున్నాం. పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయి. వాటికి అత్యవసరంగా మనం కాంపౌండ్ వాల్ పెట్టకపోతే, ఈ కబ్జాల వలన ఉన్నది పోయే పరిస్థితి ఉంది. నలుగురికి చెప్పవలసిన మన నాయకులమే వీటిని కబ్జాలు పెట్టుకుంటూ పోవడమనేది అతి భయంకరమైన సిచ్యుయేషన్.

అధ్యక్షా, వరంగల్ పరిధిలో గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక జీ.ఓ. ఇచ్చారు. (జీఓ ప్రతిని సభకు చూపిస్తూ) ఇది ఇన్ఫర్మేషన్ యాక్టు కింద ఇచ్చింది, మేమేమీ తయారు చేసింది కాదు. 28 జిల్లాలకు బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులని కేటాయిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గతంలో జీ.ఓ. ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగానే వరంగల్‌లో కూడా కలెక్టరు గారు ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది. రూ.4 లక్షల చిల్లర ఛాలాన్ కడితే, వాళ్ళకు ల్యాండ్ అలాట్ చేస్తామంటూ ప్రొసీడింగ్స్ ఇస్తే, దానికి బీఆర్ఎస్ వాళ్ళు ఛాలాన్ కట్టారు. దాని తరువాత మాకు ఆ ల్యాండ్ వద్దు మాకు ఇంకో చోట స్థలం కావాలంటూ వాళ్ళొక రిక్వెస్టింగ్ లెటర్ పెట్టుకున్నారు. ఆ తరువాత గవర్నమెంట్ వాళ్ళకు అక్కడా హ్యాండోవర్ చేయలేదు, ఇక్కడా హ్యాండోవర్ చేయలేదు. కానీ, టీఆర్ఎస్ ఆఫీసు కట్టిపారేశారు. దీనికి పర్మిషన్ ఉన్నదా, అంటే పర్మిషన్ లేదు. ఐదారేళ్ళ నుండి, ఎనిమిదేళ్ళ నుండి హౌస్ ట్యాక్స్ లేదు. ఏదీ లేదు. మేము ఇన్ఫర్మేషన్ యాక్ట్ క్రింద, కార్పొరేషన్ నుంచి, కుడా నుంచి, కలెక్టర్ ఆఫీసు నుండి సమాచారం తీసుకుని చూస్తే, అది పార్క్‌ల్యాండ్ అధ్యక్షా. పార్క్ ల్యాండ్‌లో ఇల్లీగల్‌గా కట్టడమే కాకుండా, ఇల్లీగల్‌గా కట్టినదానికి కరెంట్ ఎలా వచ్చిందనే అనుమానంతో దానికి కూడా ఇన్ఫర్మేషన్ యాక్ట్ కింద కట్టాను. దానిలో ఏమి వచ్చిందో సభ్యులందరూ చూడండి. Consumer Name: BRS, Father Name: BRS. ఏంటి అధ్యక్షా, ఎక్కడికి పోతున్నాం? ఇంతమంది నీతులు చెప్తారు. ముక్కులు నేలకి రాస్తామంటారు. మేము మొదటిసారిగా ఈ సభకు వచ్చాం. మేమేదో చూద్దామని వస్తే, ముక్కులు రాస్తా, నాలుకలు రాస్తాం, కత్తులు తీస్తామని మాట్లాడుతున్నారు. ఇది డైరెక్ట్ ఆన్ పేపర్ చెప్తున్నా. నాకు ఈ 28 ఆఫీసుల మీద కూడా అనుమానమున్నది.

అనలే, మా దగ్గర హన్మకొండలో ఖాళీ ల్యాండ్ కనబడితే గతంలోని బీఆర్ఎస్ నాయకులు తట్టలు, పారలు పట్టి జెండాలు పాతించారు, కబ్జాలు పెట్టారు. దానిమీద మొత్తుకొని, మొత్తుకొని యాస్ట వస్తే, ఏకంగా ఆఫీసు లాంటి దానికి కూడా.... పార్టీ ఆఫీసు అధ్యక్షా ఇది. అందులో ముఖ్యమంత్రి, కన్సర్న్డ్ మంత్రులందరూ వచ్చి అక్కడ కూర్చొని ప్రెస్‌మీట్ పెట్టి, భోజనాలు తినిపోయినోళ్ళు.

దీనిమీద నేను ప్రత్యేకంగా మంత్రి శ్రీధర్ బాబు గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను, ఈ ఆఫీసుల మీద, వీళ్ళిచ్చిన జీ.ఓ.ల మీద మీరు ఎంక్వైరీ చేసి, వీటి విషయంలో ఉన్న వాస్తవాలని ఇన్ఫర్మేషన్ యాక్ట్‌ద్వారా బయటికి తీస్తారా? లేదా దీనిమీద ఏ నిర్ణయం తీసుకుంటారనేది... ఎందుకంటే, ఇవాళ ఇది కట్టినస్థలం టోటల్లీ పార్క్‌ల్యాండ్. పార్క్‌ల్యాండ్ అంటేసుప్రీం కోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం అక్కడ ఏ నిర్మాణమూ చేయరాదు. దీనిలో మరో విషయమేమంటే, ఇచ్చింది అక్కడ కట్టింది ఇక్కడ, మళ్ళీ సర్వే నెంబరు కూడా రెండూ ఒక్కటే, అది బయటి ప్రపంచానికి చెప్పరు. (సభకు గూగుల్ మ్యాప్ ప్రతిని చూపిస్తూ) గూగుల్ మ్యాప్‌ని కూడా తీయడం జరిగింది. ఇది తెలిసి జరిగిందా, తెలియక జరిగిందా, ఏం చేస్తరో తెలియదు గానీ, పార్టీ అధిష్టానం గానీ, పార్టీ నాయకులు గానీ... అధ్యక్షా, నేను జిల్లా ప్రెసిడెంటుగా అధికారంలో ఉన్నప్పుడు పార్టీ ఆఫీసులకు జీ.ఓ. తీశారు కదా అని మాకు కూడా ఒక ఎకరం జాగ ఇవ్వండని 20 సార్లు తిరిగి అప్లికేషన్ పెడితే, acknowledgement ఇచ్చారు తప్ప, గజం భూమి కూడా ఇవ్వలేదు. ఇప్పటికీ కూడా ఎకరం పేరుతో ఎకరమున్నర కబ్జా పెట్టారు. మొన్న గూగుల్ మ్యాప్‌లో చూస్తే

అది ఎకరం చిల్లరెళ్ళింది. అసలు దానిని పంచనామా చేయలేదు, హ్యాండోవర్ చేయలేదు. ఏమీ లేదు. కానీ దానిలో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ వెలుగుతోంది. ఖర్మ కాలి, అక్కడ ఆఫీసు కట్టిస్తే, ఆ ఆఫీసు పక్కకే క్యాంప్ ఆఫీస్ కట్టారు. నేను కిటికీ లోనుంచి చూస్తే పార్టీ ఆఫీసు కనబడుతూ ఉంటుంది. నేను బెడ్‌రూమ్‌లో పండుకుంటే, రోజూ వాళ్ళు మీటింగ్ పెట్టుకుని తిట్టేది నేను వినాలి. జీవితకాలం మేము అందులోనే ఎమ్మెల్యాగా ఉంటామనుకుంటే ఎట్లా? పొద్దుగాల లేస్తే, వరంగల్ జిల్లాలో ప్రత్యేకంగా హన్మకొండలో అయితే కబ్జాలు, కబ్జాలు, కబ్జాలు... ఆఖరికి పార్టీ ఆఫీసు కూడా ఈ స్థితికి తీసుకువచ్చిందంటే, నేను మీ ద్వారా పెద్దలందరికీ కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను. దీనిమీద ఆలోచించండి, అది పార్క్‌లాండ్. ఆ ప్రాంతం వాళ్ళు అందరూ కూడా వచ్చి ఈరోజు కంప్లైంట్ చేయడం జరిగింది. థ్యాంక్యూ అధ్యక్షా.

శ్రీ కె.పి. వివేకానంద్ (కుత్బుల్లాపూర్):- అధ్యక్షా, ధన్యవాదాలు. తమరు నాకిచ్చినటువంటి సమయాన్ని సద్వినియోగ పరచుకుంటూ, ఈ పరిమిత సమయంలో ఎమ్.ఏ.యు.డి.కి సంబంధించిన అంశంపైన, బీసీ వెల్ఫేర్ మరియు ఐటి అంశాలపై మాట్లాడుతానని తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు భట్టి విక్రమార్క గారి బడ్జెట్ ప్రసంగంలో హైదరాబాద్‌కు సంబంధించి సుమారుగా రూ. 10 వేల కోట్లు పెట్టినట్లు పేరా నెం.83లో ఉన్నది. అయితే పేరా నెం. 82లో చాలా స్పష్టంగా అన్నీ విడమరచి గ్రేటర్ హైదరాబాద్‌కి రూ. 3 వేల కోట్లు, మెట్రో వాటర్ వర్క్స్‌కి రూ. 3,381 కోట్లు, ఔటర్ రింగ్‌రోడ్ మెట్రో రైల్‌కు సంబంధించి రూ. 500 కోట్లు, మెట్రో విస్తరణకు రూ. 500 కోట్లు ఇలా అన్నీ కూడా విడమరచి చెప్పి, తరువాతి పేరాగ్రాఫ్‌లో రూ. 10 వేల కోట్లు ఇస్తున్నామని చెప్తే, నేననుకున్నాను, రూ. 10 వేల కోట్లకు అదనంగా హైదరాబాద్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఇంకా విస్తరించడానికి పెద్ద ఎత్తున కేటాయించారేమో అని అనుకున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వం యొక్క లక్ష్యాలు చాలా పెద్దగా, చాలా యాంబిషియస్‌గా ఉన్నాయి. చాలా సంతోషం. హైదరాబాద్ నగరం పెద్ద ఎత్తున గ్లోబల్ సిటీగా ఎదగాలి. గత ప్రభుత్వంలో మేము గ్రేటర్ హైదరాబాద్‌ను గ్రేడ్ హైదరాబాద్‌గా చేయడానికి ప్రయత్నాలు చేసి, చాలావరకు ఫలితాలు రాబట్టాం. అదే దారిలో పయనిస్తోందేమో, ఇంకా ఓవర్ యాంబిషస్‌గా పోయి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందేమోనని సంతోషపడ్డాం. అయితే, తరువాత చూసినట్లైతే, ఇవన్నీ కలిపి మొత్తం రూ. 10 వేల కోట్లు పెట్టారని అర్థమైంది. ప్రభుత్వం ఏదైతే లక్ష్యాలు పెట్టుకుందో, ఆ లక్ష్యాలు నెరవేరాలంటే, ఈ రూ. 10 వేల కోట్ల బడ్జెట్ ఏ మూలకూ సరిపోదని నేను స్పష్టంగా హైదరాబాద్ నగర ప్రజల తరపున, హెచ్ఎండీఏ ప్రజల తరపున ఈ సందర్భంగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని నేను ప్రయత్నం చేస్తున్నాను.

3.40 సా. ఉదాహరణకు మూసీ గురించి పదే పదే ముఖ్య మంత్రిగారు ఒక ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాంగా చాలా సందర్భంలో చెప్పిన విషయాన్ని నేనీ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గతంలో కూడా మూసీ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ పెట్టి, సర్వేలు, డీపీఆర్ అన్నీ కూడా రెడీ చేసుకొని ఒక దిశగా పయణం చేసే ప్రయత్నం చేశారు. కానీ, ఈసారి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిగారు గతంలో పెండింగ్ పడ్డది, దానిని మేము చాలా సీరియస్‌గా తీసుకుంటామని, ఎంత ఖర్చైనా సరే దీనిని పూర్తి చేస్తామని చెప్పారు. మేము కూడా బడ్జెటులో దాని గురించి చూసినప్పుడు లక్షన్నర కోట్ల రూపాయల ప్రాజెక్టుకు కేవలం 1 వెయ్యి 500 కోట్ల రూపాయలు ఇచ్చారు. అంటే, not even 10%. ఒకవేళ 15 వేల కోట్ల రూపాయలు ఒక ఆర్థిక సంవత్సరంలో కేటాయించినట్లయితే, పది సంవత్సరాల సమయం పడుతుంది. మరి 1500 కోట్ల రూపాయలైతే, మరి ఎన్ని రోజుల్లో మూసీ సుందరీకరణ పనులు పూర్తవుతాయనే ఒక సందేహం ప్రజల్లో వస్తోంది. దాన్ని తక్షణమే పూర్తి చేయాలి. ఎందుకంటే, ఇది ఎలా అయిపోయిందంటే, మూసీ అభివృద్ధిపై ముఖ్యమంత్రి గారు చేసే వ్యాఖ్యలన్నీ కూడా మూసీలో నురుగులాంటి దేనని తేలిపోయింది. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు మొత్తం

వ్యయం ఇంతకు ముందు చెప్పినట్లు లక్షన్నర కోట్ల రూపాయలైతే, బడ్జెట్‌లో కేటాయించిందెంతంటే 1,500 కోట్ల రూపాయలు అధ్యక్షా. ఈ నిధులతో పెద్దయెత్తున పనులు జరగాలంటే ఏ రకంగా నిధులు సేకరించ బోతున్నారో మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారు స్పష్టతనివ్వవలసిన అవసరముంది అధ్యక్షా. లక్ష అరవై వేల కోట్ల రూపాయల నుంచి, 1500 కోట్ల రూపాయలు పెట్టి ఏ రకంగా ఎన్ని రోజుల్లో చేస్తారు? గతంలోని DPRలు తీసుకుంటున్నారా? కొత్త DPR తయారు చేసు కుంటారా? దీని టైం ఫ్రేమ్ ఎంత, ప్రాజెక్టును ఎన్ని సంవత్సరాలలో పూర్తి చేసుకుందామని అను కుంటున్నారు? దానిపై స్పష్టతనివ్వాలి అధ్యక్షా. ఎందుకంటే, బారెడు మూసీకి మూరెడు నిధులని చెప్పి ప్రజలందరూ దీనిపై చర్చిస్తున్నారు.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- గౌరవ సభ్యులు వివేకానంద్ గారికి స్పష్టంగా చెప్పదలచుకున్నాము. ఈ మూసీ నదికి సంబంధించిన డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు, దాని తదుపరి ఏ విధంగా అభివృద్ధి చేయాలి, దానిని ఏ విధంగా ఒక Economic growth engine చేయాలనే ఒక అంశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రధానంగా దృష్టి పెట్టడం జరిగింది. ఇంతకు పూర్వకం కూడా బీజేపీ సభ్యులు, ఫ్లోర్ లీడర్‌గారు కూడా బయట మాట్లాడడం జరిగింది. లక్షన్నర కోట్ల రూపాయలని ఏ ప్రతిపాదికమీద వారు చెబుతున్నారో మాకు తెలియడం లేదు. లక్షన్నరకోట్ల రూపాయలనే అంశం మొత్తం గ్రేటర్ హైదరాబాదుకు సంబంధించిన కార్పొరేషన్‌కు సంబంధించిన అభివృద్ధి విషయంలో చెప్పడం జరిగింది. దానికిక్లారిటీ ఇస్తా ఉన్నాం. ఈరోజు రూ. 1,500 కోట్లు పెట్టాము, దీనిపై మీ అభిప్రాయాలను తెలియ జేయండి. ఖచ్చితంగా మీరు, మేము హైదరాబాదును అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నాం. లక్షన్నరకోట్ల రూపాయలలో రూ. 1,500 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ఎన్ని సంవత్సరాలు పడుతాయని అడుగు తున్నారు. Don't worry about it. మేము పూర్తిస్థాయిలో మొదటి 5 సంవత్సరాల కాలంలోనే మేము అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తాము. Don't come to the conclusion Sir. నేనేమంటున్నాను, మీరిచ్చే సలహాలు ఇవ్వండి. మీరంటున్నారు గ్రేటర్ హైదరాబాదుకు సంబంధించి ఈరోజు గ్రేట్‌గా చేద్దామంటున్నారు, గ్రేట్ కాదు గ్రేటెస్ట్ హైదరాబాదుగా చేద్దాం. కానీ, సలహాలు, సూచనలివ్వండి. మాకేమీ భేషజాలు లేవు. మీ మంచి సలహాలను స్వీకరించే ఆలోచన కూడా మాకుంది.

శ్రీ కె.పి. వివేకానంద్:- Thank you అధ్యక్షా, at least డౌట్లను క్లారిఫై చేశారు. ఎందుకంటే, ప్రజలందరూ కూడా 1 లక్ష 50 వేల కొట్ల రూపాయలని చెప్పి సాక్షాత్తు ముఖ్యమంత్రిగారే ఒపెన్ మీటింగ్ శేరిలింగంపల్లిలో, గతంలో కట్టిన ఫ్లై-ఓవర్ ఒపెనింగ్ మీటింగ్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చారు కాబట్టే దానిని

దృష్టిలో పెట్టుకొని అడగడం జరిగింది. అయినా సరే, సభ ముందుకు DPR ను పెట్టి ఎప్పటిలోపు చేస్తారో ఒక టైం ఫ్రేమ్, దాని actual Project cost ఎంత? JICA ను కూడా సంప్రదించడం మేము చూశాం, కేంద్ర ప్రభుత్వాన్ని కూడా సంప్రదించడం మేము చూశాం, కానీ అక్కడ సహకారం లభించలేదని మాకు తెలిసింది. ఇవన్ని వివరాలు చెప్పవలసిన అవసరమున్నందున DPR ను సభ ముందు ఉంచవలసిందిగా కోరుతున్నాం అధ్యక్షా.

గతంలో GHMC లు ఎందుకంటే ఒక ప్రజాప్రతినిధిగా గ్రామ పంచాయతీ నుండి కార్పొరేషన్ వరకు ఇక్కడున్న ఒక పౌరుడిగా అనేక సమస్యలు ఎదుర్కొని ఒకటొకటి పరిష్కరించుకుంటున్న తరుణంలో గత ప్రభుత్వం ముఖ్యంగా ఈ వర్షపు నీరు, చిన్న వర్షం కురిస్తే, పెద్దయెత్తున లోతట్టు ప్రాంతమంతా జలమయమైపోయి, చాలా ఇబ్బందికర పరిస్థితులున్నాయి. 2020లో మీకు తెలుసు హైదరాబాదు నగరమంతా కూడా అతలాకుతలమైపోయి చాలా ప్రాంతాలన్నీ జలమయమైపోయి చాలా తీవ్రమైన ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగిన పరిస్థితిని మనందరం చూశాం. ఆరోజు కేంద్ర ప్రభుత్వం నుండి రూపాయి కూడా సహాయం దొరకలేదు. అయినా ప్రభుత్వం వెనుకడుగు వేయకుండా అప్పటికప్పుడు పురపాలక శాఖామంత్రి కేటీఆర్‌గారి నాయకత్వంలో కేసీఆర్‌గారి సహకారం

తీసుకొని Strategic Nala Development Programme అనే కార్యక్రమం తీసుకొని పెద్దయెత్తున నాలాల అభివృద్ధి గురించి సుమారు ఆరోజు 747 కోట్ల రూపాయలతో Storm water drainage కి ప్రాజెక్టును phase-1 క్రింద ప్రారంభించారు. అధ్యక్షా, ఆరోజు సుమారు చాలా వరకు, అన్ని జోన్లలో పనులు పూర్తి చేసుకున్నాం. కానీ, phase-1 క్రింద ప్రారంభించిన Strategic Nala Development Programme లో కొన్ని పనులు మిగిలిపోయినాయి. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ పనులన్నీ కూడా ముందుకు నడవకుండా ఇబ్బందికరమైన పరిస్థితుంది అధ్యక్షా. ఈ విషయమై శివారు ప్రాంతాలకు చెందిన ఎమ్మెల్యేలందరం వెళ్ళి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉన్న శ్రీధర్‌బాబు గారి దగ్గరకు వెళ్ళిన సందర్భాన్ని కూడా గుర్తు చేయదలచుకున్నాను అధ్యక్షా.

అధ్యక్షా, దగ్గర దగ్గర ఇంకా 360 కోట్ల రూపాయల SNDP పనులు నత్తనడక నడుస్తుందని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు అధ్యక్షా. ప్రభుత్వం ఏర్పడి 7,8 నెలలవుతోంది కాబట్టి దానిపైన దృష్టి కేంద్రీకరించవలసిన అవసరముందని చెప్పి నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను అధ్యక్షా. అసలే ఇప్పుడు వర్షాకాలం, ఎప్పుడు వర్షం పడుతుందో, ఎప్పుడు నాలాలు పొంగుతాయో, ఈ లోతట్టు ప్రాంతాలు ఎప్పుడు ముంచెత్తుతాయో అని నగర ప్రజలు భయాందోళనకు గురువుతున్నారు. ఈ పరిస్థితి గ్రేటర్ జనాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. గతంలోనే ఈ వరద ముంపు తప్పించాలని చెప్పి అప్పుడు GHMC లో పెద్దయెత్తున నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ముందుకు తీసుకువెళుతున్న తరుణంలో ఇప్పుడు GHMC ఎందుకో మరి నిద్రావస్థలో ఉన్నది. Monsoon works తోబాటు గతంలో చేపట్టిన ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం ఇది. ఎందుకు దీనిని ముందుకు తీసుకెళ్ళలేకపోతున్నారని ఈ సందర్భంగా నేను మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను అధ్యక్షా. మొదటి దశ పనులపై నిర్లక్ష్యం, దాదాపు 75 శాతం పనులు పూర్తి చేసుకున్నాం. గతంలో చాలా కాలనీలు, బస్తీలలో వరద ముంపు నుంచి శాశ్వతంగా పరిష్కారం చూపించగలిగినాం. మరి డిసెంబరులో కొత్త ప్రభుత్వం వచ్చింది. ఆరు నెలల వరకు ఓపికతో ఉండాలి కాబట్టి అన్ని రోజులు ఆగి, ఈ సమస్యను కూడా మంత్రిగారి దృష్టికి తీసుకెళ్ళిన సంగతిని మీ ద్వారా మంత్రిగారికి గుర్తు చేస్తున్నాను అధ్యక్షా. SNDP తో మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే నాలాలుండగా పలు కాలనీలు, బస్తీలు మునిగిపోతుండేది. నాలా పనులు పూర్తి చేసుకున్న తరువాత అవన్నీ కూడా ముంపు నుండి బయటపడ్డాయి. నా విన్నపం ఏమిటంటే, అప్పుడు దగ్గరదగ్గర GHMC పరిధిలో, అవతల ఈ రెండు కలిపి సుమారు 985 కోట్ల రూపాయలతో చేపట్టిన ఈ పనులు మొదటి విడతలో దాదాపు 592 కోట్ల రూపాయలు (subject to correction), ఇప్పటి వరకు ఎంత ఖర్చు అయిందో చూసుకోవచ్చు. దాదాపు 592.68 కోట్ల రూపాయలతో 39 చోట్ల గతంలో పనులు పూర్తి చేసుకోగలిగినాము. కానీ, ఇప్పుడు నేనింతకు ముందు చెప్పినట్లుగా రూ. 361 కోట్లతోని 17 చోట్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ 17 ప్రాంతాల్లో danger zone లు ఉన్నాయి. కాబట్టి దయచేసి ఇది చాలా సీరియస్ ఇష్యూ, need of the hour. వర్షాకాలం ఇది. దయచేసి దీనిపై దృష్టి కేంద్రీకరించి పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పి మీ ద్వారా కోరుతున్నాం అధ్యక్షా.

కొన్ని legal complications వచ్చి కొన్ని పనులు పెండింగ్ పడ్డాయి. ముఖ్యంగా, లంగర్‌హౌజ్, కోమటికుంట, మీర్‌పేట్ తలాబ్, బడంగ్‌పేటలో న్యాయపరమైన చిక్కులతో ఈ పనులు నిలిచిపోయాయి. కాబట్టి, మళ్ళీ రిపీట్ చేస్తున్నాను, కొన్ని లీగల్ ఇష్యూస్‌తోని లంగర్‌హౌజ్, కోమటికుంట, మీర్‌పేట్ తలాబ్, బడంగ్‌పేటలో పనులు ఆగిపోయినాయి. ఖచ్చితంగా ఈ SNDP పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయవలసిన బాధ్యత కొత్త ప్రభుత్వం మీద ఉన్నది. ఇంకా ఇది కొత్త ప్రభుత్వమేమీ కాదు, హనీమూన్ పీరియడ్ కూడా అయిపోయింది కాబట్టి బాధ్యత తీసుకొని త్వరగా పూర్తి చేయాలని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను.

SNDP phase 2 లో కూడా... ఇది never ending issue అధ్యక్షా. ఈ నాలాలన్నీ కూడా మనకు తెలుసు, గతంలో గొలుసుకట్టు చెరువుల నుండి తీసిన నాలాలు కాబట్టి నాలాలు కొన్ని కబ్జాలైపోయినాయి, కొన్ని చిన్నగా ఉన్నాయి. వాటన్నింటిని పునరుద్ధరించాలని చెప్పి చేసిన ప్రయత్నంలో భాగంగానే, ఓల్డ్ సిటీలో కూడా చాలా సందర్భంలో ఎం.ఐ.ఎం. సభ్యులు కూడా చెప్పారు, చాలా చోట్ల ప్రజా ప్రతినిధులే ముంగట నిలబడి నాలాలు క్లీన్ చేసుకొని పెద్దయెత్తున వర్షపు నీటి ముంపు రాకుండా ప్రయత్నం చేసి, మొదటి ఫేజ్ కింద సుమారు 980 కోట్ల రూపాయలతోని పనులు ప్రతిపాదించారు, పనులు జరుగుతున్నాయి అధ్యక్షా.

3.50 సా. ఈ బడ్జెట్‌లో ఈ ప్రసంగంలో ఎక్కడా ఈ Strategic Nala Development Programme గురించి ఎక్కడా తెలియలేదు. రెండవ ఫేజ్ ప్రపోజల్స్ కూడా గతంలోనే జి.హెచ్.ఎం.సి ప్రపోజల్స్‌ని రడీ చేసి పెట్టింది. వాటికి రూ. 2141 కోట్ల రూపాయలు అవసరముంటుంది. అన్నీ జోన్‌లలో ఎల్.బి.నగర్, చార్మినార్, ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, సికింద్రాబాద్ అన్ని జోన్‌లను కలుపుకొని రూ.2141 కోట్ల రూపాయల ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వం ఎక్కడా కూడా దీని గురించి ప్రస్తావించలేదు. This is very prestigious కాదా అధ్యక్షా? ఇది అవసరం. లేకపోతే వరదముంపుకి నీళ్ళు ఇళ్ళలోకి వచ్చి చాలా వరకు నష్టం జరిగే ప్రమాదముందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

రెండవది ఇదే జి.హెచ్.ఎం.సి పరిధిలో ఎలాగైతే స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను తీసుకుని లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా మనం కాపాడగలిగామో అదేవిధంగా ఎస్ఆర్‌డిపి ను టేకప్ చేశాం మా ప్రభుత్వంలో. ట్రాఫిక్ సమస్య గురించి ఇంతకు ముందు అక్బరుద్దీన్ ఒవైసీ గారు పదే పదే చెప్పారు. వాస్తవం అధ్యక్షా అది. ఈ ట్రాఫిక్ సమస్యని నియంత్రించాలి, ట్రాఫిక్‌ని కంట్రోల్ చేయాలని చెప్పి గత ప్రభుత్వం కనీవినీ రీతిలో, యావత్ భారతదేశంలో ఎక్కడా లేని విధంగా మన హైద్రాబాదు నగరాన్ని చూసి వేరే నగరాలు నేర్చుకున్నాయి అధ్యక్షా. స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం. ఈ ప్రోగ్రాం గురించి కూడా బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదు. గత ప్రభుత్వంలో మా హయాంలో దగ్గరదగ్గర ఫేజ్-1లో 36 పనులను పూర్తి చేశాము, ఇంకా మూడు పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. ఆ లిస్టు కూడా ఉన్నది. అధికారుల దగ్గర కూడా ఉంటది. చాలా మటుకు పెద్ద పెద్ద జంక్షన్లు. మాదగ్గరైతే హెచ్.ఎం.డి.ఎ ద్వారా బాలానగర్ దగ్గర ఫ్లైఓవర్ కట్టుకున్నాము. సిటీలో చాలా చోట్ల ట్రాఫిక్ ఈజీగా వెళుతుందంటే కారణం అప్పుడు ఆ కెటిఆర్‌గారి హయాంలో 36 ఫ్లైఓవర్లు పూర్తి చేసుకున్నాం కాబట్టే ఈరోజు ట్రాఫిక్‌ను నియంత్రించగలుగుతున్నామని మనవి చేస్తున్నాను.

బాధాకరమైన విషయం ఏంటంటే హైద్రాబాదు నగరంలో ఏమీ అభివృద్ధి జరగలేదని ఉపముఖ్యమంత్రి గారు, ఆర్థిక మంత్రిగారు చెపితే బాధ అనిపించింది అధ్యక్షా. ఒకసారి నగరంలో తిరిగితే అర్థమవుతుంది. ఈరోజు కేబుల్ బ్రిడ్జి, ఎంత చక్కటి కనెక్టింగ్ రోడ్డు అది! అటువంటి ఫ్లైఓవర్లు దగ్గర దగ్గర 36 పూర్తి చేసుకున్నాము. ఇంకా మూడు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి, ఆ మూడు కూడా పూర్తి చేయాల్సిందిగా మీద్వారా నేను మంత్రిగారిని రిక్వస్టు చేస్తున్నాను.

అధ్యక్షా, ఇది ఇక్కడితో ఆగేది కాదు. అప్పుడున్నటువంటి బడ్జెటరీ కన్‌స్ట్రెయింట్స్‌తోటే దగ్గర దగ్గర 36 పనులను పూర్తి చేసుకున్నాము. కానీ ఇప్పుడు రెండవ ఫేజ్‌లో కూడా అన్నీ జోన్లు కలుపుకుని 36 works are proposed. And the second phase, దానికి కూడా సుమారు రూ. 44,305 కోట్ల రూపాయలు మనకి అవసరం అధ్యక్ష. తప్పకుండా ట్రాఫిక్ గురించి Yes, we want to make our Hyderabad as the greatest Hyderabad చేయాలంటే సుమారు రూ. 44,305 కోట్ల రూపాయలు ఖచ్చితంగా కేటాయించవలసిన అవసరమున్నది. ఏ రకంగా మీరు ప్లాన్ చేస్తారో ఆలోచించాల్సిన అవసరముందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, ఖైరతాబాద్, సికింద్రాబాద్, ఎల్.బి.నగర్, చార్మినార్ జోన్లలో GHMC share towards HRDCL అన్నీ కలుపుకొని దాదాపు 36 పనులున్నాయి. వివరాలు కావాలంటే మంత్రిగారికి పంపియ్యమంటే పంపిస్తాను. వారి రికార్డులో కూడా ఉంటాయి. ఇవి చాలా అవసరం. మీరే పర్సనల్‌గా రెవ్యూ చేయండి. ముఖ్యమంత్రి గారు మేము రెవ్యూ చేస్తున్నామని చెప్పినపుడు, ముఖ్యమంత్రిగారి దగ్గర ఈ శాఖ ఉంది, వారు బడ్జెట్‌లో పెడతారేమో అనుకున్నాం కానీ, తరువాత ఈ శాఖను సీతక్క గారికి కేటాయించారు. ఇది ప్రధానమైన సమస్య. ట్రాఫిక్ సమస్యని నియంత్రించుకోవాలి. కానీ దానిపైన దృష్టిని కేంద్రీకరించలేదు అధ్యక్షా. అసలు ఇంతపెద్ద ముఖ్యమైన ప్రాజెక్టు అది. దానితోని హైదరాబాదు నగరానికి మంచి పేరు వచ్చింది. కాబట్టి రూ. 44,305 కోట్ల రూపాయలు తప్పకుండా బడ్జెట్‌లో పెట్టాలని నేను ప్రభుత్వాన్ని రిక్వస్టు చేస్తున్నాను.

జలమండలి గురించి – జలమండలి కూడా దగ్గరదగ్గర రూ. 3,355 కోట్లు బడ్జెట్‌లో కేటాయించినట్లు చూశాము. కానీ హెచ్.ఎం.డబ్యు.ఎస్‌కి బేసిక్ రిక్వైర్‌మెంటు సుమారు రూ. 5,580 కోట్లు అవసరముంది. దీనిలో పరిశ్రమలకు, ఇతర ప్రాజెక్టులకు కూడా నిధులు అవసరమున్నాయి. వాటికి కూడా సరిగా నిధులు కేటాయించలేదు. అదేవిధంగా 20 వేల లీటర్ల ఉచిత నీటి సరఫరాకి రూ. 300 కోట్లు కేటాయించినట్లు చూశాము. అవి కూడా సరిపోవని నేననుకుంటున్నాను.

కరెంటు బకాయిలకు హెచ్.ఎం.డబ్యు.ఎస్.ఎస్. నుంచి రూ. 15.40 అడిగారు, దానిపట్ల కూడా మీరు ఎక్కడా స్పందించినట్లు కనపడటలేదు. కాబట్టి హెచ్.ఎం.డబ్యు.ఎస్‌లో గతంలో ప్రాసెస్‌లో ఉన్న ప్రాజెక్టు ఎస్.టి.పిలు, సీవరేజెస్, వాటర్‌లైన్ ప్లాన్‌ల గురించి రూ. 2,280 కోట్లు బోర్డు నుంచి అడిగారు, కానీ మనకు కేటాయించింది మాత్రం రూ. 1,450 కోట్లు మాత్రమే. ఇవి కూడా సరిపోవు.

అదేవిధంగా సుంకిశాల విషయంలో కూడా అక్కడ ఒక ప్రాజెక్టు నడుస్తావుంది. మనకి వేసవి కాలంలో నీళ్ళ సమస్య ఉంటుందని అప్పుడు ముఖ్యమంత్రిగారు దీన్ని ఒక యుద్ధప్రాతిపదికన చేయాలని ఆలోచించినపుడు, దీనిపైన రివ్యూ చేసుకుంటూ, ఫీల్డ్ విజిట్ చేసుకుంటూ రెగ్యులర్‌గా దీన్ని డేటు డే మానిటర్ చేశారు. దానికి దగ్గర దగ్గర మనకు కావలసినవి రూ. 2201 కోట్లు. ఈ బడ్జెట్‌లో కేవలం రూ. 1000 కోట్లు కేటాయించినట్లు కనిపిస్తుంది. కానీ సరిపోవు. 60 శాతం పనులు పూర్తయ్యాయి, బిల్లులు కూడా పెండింగు ఉన్నాయి. ఇంకా దాన్ని వేగవంతం చేస్తే కానీ ఈ వేసవి కాలం వరకు కూడా పూర్తవుద్దో లేదో అనిపిస్తుంది. డిసెంబరు వరకు పూర్తిచేయాలనే సంకల్పంతో మొదలుపెట్టిన ఈ ప్రాజెక్టు ఇది. ఎందుకంటే మొన్న వేసవిలో చాలా సమస్య వచ్చింది. దీన్ని కూడా మీరు టాప్ ప్రయారిటీలో పెట్టుకుని చేయాలని మీద్వారా కోరుతున్నాను.

మెట్రో లైను గురించి చాలా సందర్భాలలో చర్చ జరిగింది. మనకి రాయదుర్గం దగ్గర వద్దు, అక్కడ అవసరం లేదు, ఓల్డ్ సిటీలో పెడదామని చాలా సందర్భాల్లో ముఖ్యమంత్రిగారు చెప్పడం చూశాము. అధ్యక్షా సరే ఓల్డ్ సిటీలో పెండింగు ఉంది, చేయాలి అనుకోడంలో తప్పులేదు. కానీ రాయదుర్గం నుంచి విమానాశ్రయానికి మెట్రోలైనుని కాన్సిల్ చేయడం మాత్రం ఆ ప్రాంత ప్రజల తరపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. బాధపడుతున్నాను. నిరసన వ్యక్తం చేస్తున్నాను. ఎందుకంటే, ఎవరికో భూములున్నాయి, ఎవరికో రియల్ ఎస్టేట్ ఉందని అక్కడ ప్రజలను ఇబ్బంది పెట్టడం కరెక్టు కాదు. we should have taken into consideration అసలు ఆ నిర్ణయం సైంటిఫిక్‌గా తీసుకున్నారా? పొలిటికల్ డెసిషనా, అధికారులను సంప్రదించారా? అసలు ఎంత ట్రాఫిక్ ఉంటది అధ్యక్షా? అక్కడ రోడ్లు పెద్దగా ఉన్నాయి, పెద్ద రోడ్లు ఉన్నాయి, ఆ పెద్ద రోడ్లపై కార్లు వేసుకుని వెళ్ళిపోతారు అన్నారు. దగ్గర దగ్గర ఆ ప్రాంతంలో పది లక్షల మంది ఉద్యోగస్తులు పనిచేస్తారు. It is connected to Serlingampally constituency, Patancheru constituency, Kukatpally constituency, Rajendranagar constituency, Vikarabad

constituency.. ఇప్పుడు వికారాబాద్ ప్రాంతం వాళ్ళు కూడా అక్కడ నుంచి వస్తున్నారు. ఎంతమంది ప్రయాణిస్తున్నారంటే.. అక్కడ నీడ్ అది, అక్కడ మెట్రో లైను అవసరం ఉంది. అక్కడ అవసరం లేదనేది కరెక్టు కాదు. ఓల్డ్ సిటీలో సమస్య ఉంది, అక్కడ లైను వేయండి తప్పులేదు. కానీ ఇక్కడ మొత్తానికే కాన్సిల్ చేయడం.. గండిపేట దగ్గర నర్సింహారెడ్డి అని ఒక రిటైర్డ్ ఎంప్లాయి నాకు పరిచయం అధ్యక్షా. వారు ఇంతకుముందు హిమాయత్‌నగర్‌లో ఉండేవాళ్ళు. రీసెంటుగా ఇటు మారారు. ఆయన నన్ను అడిగారు. ఏమయ్యా ముఖ్యమంత్రిగారు క్యాన్సిల్ చేస్తా అంటే మీరేమి చేస్తున్నారు, మీరు అడగరా అని ఆయన నన్ను అడిగారు. ఈరోజు ఆన్ రికార్డు నేను అడుగుతున్నాను అధ్యక్షా. అక్కడ మనుషులు లేరా? ఉద్యోగస్తులు లేరా, అక్కడ అవసరం లేదా? విమానాశ్రయానికి ఎంత కనెక్టివిటీ పెడితే అంత మంచిది అధ్యక్షా. తప్పేముంది? విమానాశ్రయానికి ఒకటే రూట్లో పోవాలనేముంది? థర్డ్ ఫేజ్ ప్రాజెక్టు కూడా ఉంది. నేను మంత్రిగారి దృష్టికి కూడా తీసుకొస్తాను. ఎందుకంటే గతంలో చేసిన మంచి ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్ళాల్సిన అవసరముంది. నేను తప్పకుండ చెపుతాను.

2014వ సంవత్సరం నాటికే మహానగరంలో మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణానికి మొదటి దశలో 72 కిలోమీటర్ల పొడవున రూ.16 వేల కోట్ల బడ్జెట్‌తో పిపిపి మోడ్‌లో చేయాల్సి ఉండేది. అయితే 2012 సంవత్సరంలోనే మొదలైన మొదటి దశ మెట్రో పనులు దశల వారీగా పూర్తి చేసుకుని 2015వ సంవత్సరంలో మొదటిసారి, 2021వ సంవత్సరంలో రెండవసారి నిర్మాణం పూర్తి చేసి మొత్తం 69 కిలోమీటర్లమేరకు మొదటిదశ మెట్రోని పూర్తి చేసింది. ఆ తరువాత కేసీఆర్ గారి నాయకత్వంలో రెండవ దశ పనులలో భాగంగా బి.హెచ్.ఇ.ఎల్ నుంచి లక్డీకపూల్ వరకు 29 కిలోమీటర్లు, శంషాబాద్ విమానాశ్రయం నుంచి రాయదుర్గం వరకు 31 కిలోమీటర్లు, నాగోల్ నుంచి ఎల్.బి.నగర్‌కి ఐదు కిలోమీటర్లు. ఈ పై మూడు మార్గాలను కలుపుతూ రూ.8,500 కోట్లను రెండవ దశగా చేపట్టాలని నిర్ణయించారు. అందులో యుద్ధప్రాతిపదికన విమానాశ్రయం మెట్రో లైనుకు సుమారు రూ.6,250 కోట్లతో రాయదుర్గం శివారు మీదుగా శంషాబాద్ విమానాశ్రయం టెర్మినల్ వరకు ప్రారంభించాలని ఆరోజు ఫౌండేషన్ స్టోన్ వేసుకున్నాం.

4.00 సా. అధ్యక్షా, ఈ పనులు పురోగతిలో ఉన్నప్పుడే, అంటే సర్వే జరుగుతున్నప్పుడే, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రిగారు కేన్సిల్ చేయడం చాలా బాధాకరం. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని మూడవ దశ మెట్రోకి, ఔటర్ రింగ్‌రోడ్ చుట్టూ third phase గురించి 134 కిలోమీటర్లు, అదే విధంగా శంషాబాద్ నుండి షాద్‌నగర్ వరకు, అలాగే మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు, ఎల్.బి.నగర్ నుండి పెద్ద అంబర్‌పేట వరకు, జేబీఎస్ నుండి షామీర్‌పేట వరకు, ప్యారడైజ్ నుండి మేడ్చల్, కండ్లకోయ వరకు మొత్తం 200 కిలోమీటర్లకు పైగా మెట్రో మార్గాన్ని విస్తరించాలని చెప్పి ఆరోజు గౌరవ పెద్దలు కేసీఆర్‌గారు, ప్రభుత్వం అందరూ కలిసి, ఆలోచించి, నిర్ణయించుకున్నారు అధ్యక్షా. ఈ ప్రతిపాదనలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో సర్వే పనులను కన్సల్టెన్సీలకు అప్పగించి, ఆ సర్వే జరుగుతున్న సమయంలోనే ప్రభుత్వం మారడం జరిగింది. ఈ ప్రతిపాదన గురించి ఏమయింది, దీనిగురించి ఏమైనా ఆలోచన చేస్తున్నారా, లేకపోతే ఫుల్‌స్టాప్ పెడుతున్నారా అని చెప్పి నేను మీ ద్వారా మంత్రిగారిని క్లారిఫికేషన్ కోరదలచుకున్నాను అధ్యక్షా. Third Phase ఆలోచన ఉందా, లేకపోతే ఇంతటితో ముగిస్తారా చెప్పవలసిందిగా ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి దగ్గరనే M.A.& U.D. subject ఉంది. మేము వారిని కలవలేము. మీరే ఆ శాఖ తీసుకోండి లేకపోతే. మీరు ఆ శాఖ తీసుకుంటే మీ దగ్గరకు వచ్చి చెబుతాం ఇవన్నీ. అధ్యక్షా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ దశ మెట్రో రైల్ ప్రాజెక్టులో భాగంగా 78 కిలోమీటర్ల మెట్రో మార్గాన్ని రూ. 24 వేల కోట్లతో నిర్మించాలని అంచనా వేసింది. Yes. కాని

కేటాయించింది ఎంత అధ్యక్షా? మెట్రోకి? రూ. 24 వేల కోట్లు అవసరం పడితే, కేటాయించింది రూ. 1100 కోట్లు. ఎట్లా సరిపోతుంది? దీనికి time-frame ఏమీ లేదు. We want to know the time frame. How many months or years it takes time to complete this second phase, which you propose. దీని గురించి క్లారిఫై చేయవలసిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

ఈ సందర్భంలో నేను ఒకటి కోరదలచుకున్నాను. ముఖ్యమంత్రిగారు గత ఎన్నికల సందర్భంగా ప్రచారానికి మా కుత్బుల్లాపూర్‌కి వచ్చారు అధ్యక్షా. ఖచ్చితంగా మా ప్రభుత్వం వచ్చిన తరువాత కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మెట్రో తీసుకువస్తామని మాటివ్వడం జరిగింది. వారు కొత్తగా తీసుకువస్తామన్న మూడవ దశ ఏమైందో అర్థం కావడం లేదు. మా ప్రజలందరూ ఒకటే చెబుతారు అధ్యక్షా. ముఖ్యమంత్రి అయ్యే వరకు కూడా వారు మాకు పార్లమెంటు సభ్యులు. మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు వారు. అయితే పదేపదే ఒక మాట చెబుతారు వారు. కేసీఆర్‌గారు మహబూబ్‌నగర్‌కి వచ్చారు, ముఖ్యమంత్రి అయిన తరువాత, మా మీద శీతకన్ను వేశారు, పట్టించుకోలేదు అని పదేపదే చెబుతారు అధ్యక్షా. అయితే రేవంత్‌రెడ్డిగారు మా దగ్గరనుండి ఎం.పి. అయినారు అధ్యక్షా. అంతకుముందు కొడంగల్ నుండి తిరస్కరించబడ్డారు, ప్రజలు ఆదరించలేదు. అక్కడ ఆశీర్వదించలేదు. మా దగ్గర కుత్బుల్లాపూర్ ప్రజలందరూ సరే, వారిని ఆశీర్వదించి, ఎం.పి.గా గెలిపించారు అధ్యక్షా. అంటే కష్టకాలంలో వారిని ఆదుకున్నారు మా ప్రజలు. అధ్యక్షా, వారు ముఖ్యమంత్రి కాగానే కొడంగల్‌కేమో వేల కోట్ల రూపాయలు పెట్టుకుంటారు. మేమేం పాపం చేశాం అధ్యక్షా? కష్టకాలంలో మా ప్రజలు వారిని ఆదుకున్నారు. మా ప్రాజెక్టులు తీసేస్తే ఎలా అధ్యక్షా? Largest corridor, highest in demand Metro. తప్పకుండా మెట్రోని ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము. చాలామంది ఉద్యమాలు చేస్తున్నారు. ఎం.పి. గానే వారు కలవలేదు, ఇక సి.ఎం.గా ఏం కలుస్తారని చెప్పాను అధ్యక్షా. ప్రజల నుండి డిమాండ్ ఉంది. తక్షణం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాను. రెండవ అంశం Elevated corridors.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్ ఇప్పుడే వివేకానంద్ గారికి 40 నిమిషాలయింది. మా రాజేందర్‌రెడ్డిగారు మీరు చెప్పిన సమయంలో, పూర్తి స్థాయిలో, 12 నిమిషాల్లో కంప్లీట్ చేశారు. దయచేసి వివేకానంద్ గారిని కోరతా ఉన్నాను కంప్లీట్ చేయమని. గౌరవ ముఖ్యమంత్రి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగారు. ఆనాడు ప్రతిపక్ష సభ్యులుగా, పార్లమెంటు సభ్యునిగా ఉండె. ఈరోజు మల్కాజిగిరి గాని, మిగతా 16 పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి అందరినీ సమాన దృష్టితో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతారు. వివేకానందగారికి సంబంధించిన నియోజకవర్గంలో కూడా అదే విధమైన ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేయడం జరుగుతుంది. మేము స్పష్టతతో పోతా ఉన్నాం అధ్యక్షా. గ్రేటర్ హైదరాబాద్‌కి సంబంధించి ఇప్పుడే చెబుతా ఉన్నారు వారు మేము ఏదైతే ప్రతిపాదనలు పెట్టామో మొత్తం వారి నియోజకవర్గానికి కూడా వస్తుంది. ఆనాడు మంత్రిగా ఉన్న గౌరవ కేటీఆర్‌గారికి ప్రత్యేకంగా మిత్రుడు కే.పి. వివేకానంద గారు. రెండు నిమిషాలైతే అప్పుడే పనయిపోతా ఉండేది. కాని ఈరోజు మేము చెబుతా ఉన్నాము. అన్ని నియోజక వర్గాలు, గ్రేటర్ హైదరాబాద్‌కి సంబంధించిన అన్ని నియోజకవర్గాలు ప్రత్యేక దృష్టితో అన్ని ప్రాంతాలను డెవలప్ చేసి, గ్రేటెస్ట్ సిటీగా తీర్చిదిద్దే కార్యాచరణ, ప్రణాళికను సిద్ధం చేసుకుని, ముందుకుపోతున్నాము.

శ్రీ కె.పి. వివేకానంద్:- సార్, in the interest of the city, శ్రీధర్ బాబు గారూ, మీరు కొంచెం yield కావాలి. మేము కొంచెం ఓపికతో ఉన్నాము. అరిచి, అరిచి మా గొంతే పోయింది. స్పీకర్ సార్, మాకు కొంచెం టైం ఇవ్వాలి, రిక్వెస్ట్ చేస్తున్నాను. Elevated corridor. ఇది కూడా చాలా ఇంపార్టెంటు అధ్యక్షా. డిఫెన్స్ ల్యాండ్ క్లియరెన్సు వచ్చింది, సమయానికి ముఖ్యమంత్రి గారొచ్చారు, అదృష్టం. అది ప్రజల నిర్ణయం. దైవ నిర్ణయం మీకు అనుకూలంగా ఉంది కాబట్టి మీరొచ్చారు. కాకపోతే

అధ్యక్షా, ప్యారడైజ్ నుండి బోయిన్‌పల్లి వరకు, అదే విధంగా ప్యాట్నీ నుండి తూముకుంట వరకు రెండు భారీ elevated corridorsను నిర్మించాలని ప్రకటించి, శంకుస్థాపన కూడా చేసి, రెండు కారిడార్లకి రూ. 3,800 కోట్లు అవసరం ఉంది. కాని ఎక్కడా దీని గురించి మెన్షన్ చేయలేదు. Please try to take this point into consideration.

HMDA కి రూ. 500 కోట్లు అని, రూ. 200 కోట్లు ఇచ్చారు. అధికారులు ముందుకు పోవాలా, వెనుకకు పోవాలా అర్థం కాని పరిస్థితి. కాబట్టి నేనేం చెప్పదలచుకున్నా నంటే అధ్యక్షా ఈ రూ. 3800 కోట్లు కాకుండా, శంకుస్థాపన పార్లమెంట్ ఎలక్షన్ల ముందు హడావుడిగా చేశారు, సరే పొలిటికల్ పార్టీ చెయ్యాల్సిందే, తప్పంటలే నేను. చేసిన్రు, కాని శంకుస్థాపన చేశారు కానీ, ఇప్పటికి కూడా పరిహారంగా రక్షణ శాఖకు కేటాయించిన భూముల ఎంపిక కూడా పూర్తి కాలేదు. భూ బదలాయింపు పూర్తి అయితే కాని ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు ఇచ్చే పరిస్థితులు కనబడడం లేదు. అదే గనుక జరిగితే, భూ బదలాయింపులో జాప్యం జరిగితే ఈ రెండు ప్రాజెక్టులు ఖచ్చితంగా ఎప్పుడు పూర్తవుతాయో తెలవని పరిస్థితి. మళ్లీ మనకు అనుమతులు వచ్చినా కూడా తెలియదు ఎప్పటికి పూర్తవుతాయో. Please take this point into consideration, have it in the review. ముఖ్యమంత్రిగారు పదేపదే రెవ్యూ చేస్తుంటారు కనుక, ఈ పాయింట్ తీసుకోవాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

అలాగే హైడ్రా గురించి కూడా చాలా బ్రహ్మాండంగా చెప్పారు. గతంలో EVDM అని ఒక చక్కటి సంస్థను కేటీఆర్‌గారు పురపాలక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు స్థాపించారు. ముఖ్యమంత్రిగారు పేరు మార్చారు. మార్పు, మార్పు అంటుంటే సరే, I don't want politicize. పేరు మార్పులో ఉన్న శ్రద్ధ గ్రౌండ్‌లో మార్చే ప్రయత్నం చెయ్యండి. ఈరోజు హైడ్రా తీసుకొస్తున్నారు అధ్యక్షా. నేను నోట్ అంతా చూశాను. This is the draft. ఈ డ్రాఫ్ట్‌ను తీసుకొచ్చారు. ఇది డైరెక్టర్, ఈవిడిఎం, గతంలో జిహెచ్ఎంసిలో ఉన్నప్పుడు తయారుచేసిన డ్రాఫ్ట్ ఇది. నేను ఎందుకుచెబుతున్నానంటే, ఇది చాలా ముఖ్యమైన అంశం. 1987లో అప్పుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు ఎంసిహెచ్‌లో ఉన్న శివారు గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా చేశారు అధ్యక్షా. 2007 వరకు ఈ మున్సిపాలిటీలు కంటిన్యూ అయినాయి. కూకట్‌పల్లిగాని, కుత్బుల్లాపూర్‌గాని, శేర్‌లింగంపల్లిగాని, రాజేంద్రనగర్‌గాని, అప్పుడు ఇంద్రారెడ్డిగారుండేవారు. మాకు బాగా గుర్తు. మా ఫాదర్ అప్పుడు మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు కాబట్టి మాకు ఐడియా ఉంది. ఎల్.బి.నగర్‌గాని, ఉప్పల్‌గాని, మల్కాజిగిరి ఇవన్నీ మున్సిపాలిటీలు. అవి స్పెషల్ గ్రేడ్, ఫస్ట్ గ్రేడ్ మున్సిపాలిటీలుగా 2007 వరకు కొనసాగాయి. తరువాత జీహెచ్ఎంసిలో విలీనం చేయడానికి నిర్ణయించినప్పుడు, అందరూ దీనిని వ్యతిరేకించారు. మా సబితమ్మగారికి ఐడియా ఉంటుంది. చుట్టుపక్కల మున్సిపాలిటీల ప్రజలందరూ దీన్ని ఒప్పుకోలేదు. గ్రేటర్ హైదరాబాద్‌లో కలిస్తే ఇబ్బందవుతుందని అన్నారు. 2007లో జీహెచ్ఎంసీ అయిన తరువాత, 2016 వరకు ప్రజలు నరక యాతన అనుభవించారు. ఏ చిన్న పని కావాలన్నా ఇక్కడ హైదరాబాద్ ఆఫీసుకి రావలసి వచ్చేది. చాలా కష్టాలు పడ్డాం. 2014లో మేము అధికారంలోకి వచ్చాము. కేసీఆర్‌గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత, 2016లో, ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల తరువాత ఏం చేద్దాం అని ఆలోచన చేసి, సర్కిల్స్ పెంచి, జోన్స్ పెంచి, సర్కిల్ డిప్యూటి కమిషనర్లకి పవర్స్ పెంచి, జోనల్ కమిషనర్లకి శాంక్షన్ కెపాసిటీ పెంచి, streamline చేస్తే, ఇప్పుడిప్పుడు అంతా సెట్ అయింది అధ్యక్షా. ఇప్పుడు బ్రహ్మాండంగా జరుగుతుంది, బాగానే ఉంది. కాని ఇప్పుడు హైడ్రా పేరుతో ఆస్తులను, చెరువులను కాపాడతామని కొత్త ప్రభుత్వం చెబుతా ఉంది. కాని మీరు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, చెరువులను కాపాడాలి లేకపోతే ప్రభుత్వ ఆస్తులను కాపాడాలి అంటే మీరు ముందు మాస్టర్ ప్లాన్ మీద దృష్టి కేంద్రీకరించండి.

4.10 సా. మీరు మొదట మాస్టర్ ప్లాన్ మీద దృష్టి కేంద్రీకరించండి. చెరువుల మీద మొదట మీరు

కో-ఆర్డినేట్ ఫిక్స్ చేయండి. దీనిలో ఉన్న లొసుగు ఏమిటంటే మంచి ఎఫీషియంట్ ఆఫీసర్‌ను అపాయింట్ చేశావు, వారు అన్నింటిని చూసుకుంటారని అనుకుంటున్నారు. కానీ, ఎఫీషియంట్ ఆఫీసర్‌ను కాదు అధ్యక్షా, మా అనుభవాలతో చెబుతున్నాము. మీరు efficient advocate / legal experts ని వెంటనే నియమించాలి. దీనిలో అన్ని లీగల్ ఇష్యూస్ వస్తాయి. ఎందుకంటే రికార్డ్‌లలో ఇరిగేషన్, రెవెన్యూ రెండూ ఉంటాయి. కొందరు చెరువుల జాగాలు తీసుకొచ్చి పట్టా ల్యాండ్ అని వస్తారు. గతంలో నిజాం సర్కార్ కాలంలో ఉండేవి. రెవెన్యూ రికార్డులలో. కాబట్టి మనకు లీగల్ ఎక్స్‌పర్ట్స్ యొక్క అవసం ఉంది కాబట్టి, వారిని వెంటనే full timeకి నియమించండి. దాని తరువాత ఈ ఆస్తులను కాపాడగల్గుతాము తప్ప మనము హైడ్రాని తీసుకొచ్చి అందరివి ఒకటే చేతులో పెట్టి దీనిని సెంట్రలైజ్ చేస్తామంటే ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుంది. అధ్యక్షా. ఈ హైడ్రా పేరుతో I want to show this to the Hon'ble Minister that keeping in view of the future planning the ORR is proposing in three Municipal Corporations. దీనిలో ఫ్యూచర్ ప్లాన్ అని ఉంది ఇది చేస్తే మాత్రం ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది కాబట్టి, దీనిని ఎట్టి పరిస్థితుల్లో విరమించుకోవాలని కోరుతున్నాను. మున్సిపాలిటీల సమస్యలతో ఇన్ని సంవత్సరాలు నరకయాతన అనుభవించాము. ఇప్పుడు 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు, 33 గ్రామ పంచాయితీలున్నాయి. సెంట్రలైజ్ చేస్తామంటున్నారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి కల లోకల్ బాడీలను బలోపేతం చేయాలని 73, 74 అమెండ్‌మెంట్స్‌ను తీసుకొచ్చారు. మీరు అధికారాన్ని వికేంద్రీకరణ చేయాలని కోరారు. కానీ ఇక్కడ అధికారం కేంద్రీకృతం చేసే ప్రయత్నం జరుగుతోంది. It is not fair దేశంలో ఎక్కడా లేదు. మీరిచ్చిన హైడ్రాలో ముంబాయి, ఢిల్లీ నగరాలు కానీ ఇంత పెద్ద విస్తీర్ణంలో అథారిటీ పెట్టుకోలేదు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్, అసెట్ మేనేజ్‌మెంట్ గురించి చెబుతున్నారు కానీ, అది అయ్యే పరిస్థితి లేదు. మీరు ముగ్గురు కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్, పోలీస్, రెవెన్యూ, ఫైర్ డిపార్ట్‌మెంట్ వీళ్లందరిని బలోపేతం చేసి వారికి పవర్స్ ఇవ్వండి. అంతే తప్ప అన్ని తీసుకొచ్చి ఒకరి చేతులో పెట్టుకొని కంట్రోల్ చేస్తామంటే అది fail అవుతుంది. HMDA is already there. HMDA is the authority and the Hon'ble Chief Minister is the Chairman for the HMDA. కాబట్టి హైడ్రా పేరుతో ఈ మూడింటిని కార్పొరేషన్ చేస్తామంటే తీవ్ర నష్టం జరుగుతోందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మీకు నిజంగా ప్రేమ ఉంటే ఒక్కొక్క మున్సిపాలిటీకి రూ. 10 కోట్లు , అదే విధంగా 7 కార్పొరేషన్లకు ఒక్కొక్కదానికి రూ. 25 కోట్లు ఇవ్వాలని తమరి ద్వారా గౌరవ సిఎంగారిని, గౌరవ మంత్రిగారు ఒప్పించి చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఎందుకంటే ప్రపంచంలో బెస్ట్ సిటీ టోక్యో నగరం. అది 23 కార్పొరేషన్లను కలిగి ఉంది. శ్రీధర్ బాబు గారూ, మా జిల్లాకు మంత్రిగారు లేరు. కాబట్టి, దీనిని దృష్టిలో పెట్టుకొని చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా జిహెచ్ఎంసికి సంబంధించిన సీరియస్ ఇష్యూ అధ్యక్షా. వీధి కుక్కల బెడద వల్ల మనుషుల ప్రాణాలు పోతున్నాయి. మా నియోజకవర్గంలో చిన్న పిల్లలందరూ ముఖ్యమంత్రిగారి పేరు, నా పేరు, మున్సిపల్ కమిషనర్ పేరు, మున్సిపల్ ఛైర్మన్ పేర్లు బోర్డుల మీద రాసి ప్రొటెస్ట్ తెలియజేశారు. I am very sorry to say this. వారికి మొహం చూపించలేకపోయాను. పెద్దలతో, ఇంక ఎవరితోనైనా మాట్లాడవచ్చు, కానీ చిన్న పిల్లలతో ఏం మాట్లాడుతాము వారికి ఏమని సమాధానము చెబుతాము. తెలంగాణలో ఎంత మంది ప్రాణాలు కోల్పోయారో మీరే కళ్లారా చూసారు. జిహెచ్ఎంసి అన్ని మున్సిపాలిటీలలో చాలా పెద్ద సమస్యగా ఉంది. దీనిని ఏ విధంగా ఫార్మాట్ చేస్తారో తెలియదు కానీ, ఈ సమస్యను ఖచ్చితంగా పరిష్కరించాలని కోరుతున్నాను.

అదే విధంగా రియల్ ఎస్టేట్ విషయానికి వస్తే రోజు రోజుకు డౌన్ ఫాల్ అవుతుంది. పర్మిషన్లు, ఓసీలు పెండింగ్ పడుతున్నాయి. గడిచిన 8 నెలల్లో ఎన్ని పర్మిషన్లు ఇచ్చారు.

ఎందుకు పెండింగ్ పెడుతున్నారు, ఎందుకు పర్మిషన్లు ఇవ్వడం లేదు, బిల్డర్స్ బాధ పడుతున్నారు. అపశకునం నేను మాట్లాడవద్దు కానీ, బిల్డర్స్ ఆత్మహత్యలు చేసుకునే దిశగా మాట్లాడుతున్నారంటే నాకు ఆశ్చర్యం కలిగింది. Here, I am not politicizing the issue. Sir, it is a very serious issue. మీరు చూసి, మీరు చెక్ చేసుకోండి. మీది కరెక్ట్ ఉంటే మేము ఏం చెప్పలేము. ఈ రంగం చాలా సమస్యలతో నిండి ఉన్నది. అధ్యక్షా, మీకు కూడా తెలుసు కదా మిమ్మల్ని కలవడానికి చాలా మంది వస్తారు. మీరు వారికి విశ్వాసాన్ని కల్గించి, పెట్టుబడులు తీసుకొచ్చి క్రొత్త ప్రాజెక్టులు తెచ్చి వారికి ఉత్సాహాన్ని కల్పించండి. అంతే తప్ప బాగుందని మనం అనుకుంటే కరెక్ట్ కాదు. అధ్యక్షా. వీరిని ఉత్సాహపరిచి, సమస్యలను పరిష్కార దిశగా దృష్టి కేంద్రీకరించాలని కోరుతున్నాను.

నిన్న భట్టి విక్రమార్క గారు చాల విషయాల గురించి మాట్లాడారు. But, I want to quote one issue pertaining to the Information Technology అవుట్ కమ్ బడ్జెట్‌కు సంబంధించినది. కొత్త సభ్యులు చాలా మంది ఉన్నారు. మా దగ్గర కౌశిక్ రెడ్డిగారు చాలా ఉత్సాహంగా పార్టిసిపేట్ చేసి డిస్కస్ చేస్తుంటారు. అందరికీ ఈ సభకు తెలియాలనే ఉద్దేశంతోనే అవుట్ కమ్ బడ్జెట్ 2024-25 Information Technology Electronics and Communication Department డి. శ్రీధర్ బాబుగారు ప్రజెంట్ చేసిన పుస్తకం నుండి చదువుతున్నాను. I.T promotion activities. The performance of I.T. & I.T.A., sector in respect of Telangana State for the Financial Year-2022-23 is as follows: Exports in Crores Rs.2,41,275. Employment Cumulative – 9,05,715. The I.T. exports in Telangana grew at 31.44% over the previous Financial Year. Taking into total exports to Rs.2,475 Crores for the Financial Year 2022-23. Telangana also added 1,27,594 net new jobs during the same Financial Year taking the total I.T employment in the State to 9,05,715 as per the NASCOM. The total I.T. jobs created nation-wide in the year 2022-23 is 2,90,000. This translates that the Telangana is contributing 44% to the nation-wide new jobs creations, which is phenomenal. ఇది 2022-23లో మన IT మంత్రిగా ప్రభుత్వంలో, దేశమంతా తెలుసు కదా,అధ్యక్షా. ఆరోజు దేశ వ్యాప్తంగా వచ్చిన ఉద్యోగాలలో IT జాబ్‌లలో సగం శాతం తెలంగాణలోనే క్రియేట్ చేయబడ్డాయి. Almost all 50% of the jobs are created by the Telangana only. We should feel proud Sir. ఉప ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, 10 సంవత్సరాలు ఏం జరగలేదు అంటున్నారు. Hon'ble Speaker Sir, with your permission 2013-14 నుండి 2022-23 ఐటి ఎక్స్‌పోర్ట్స్ రూ. 57,258 కోట్లు ఉండగా, ఈనాడు రూ. 24,12,75కోట్లు ఉన్నాయి. ఆరోజు ఐటి ఉద్యోగాలు 3 లక్షల 23 వేలు ఉండగా, నేడు 9 లక్షల 5 వేలు ఉన్నాయి. దాదాపు ఈ పది సంవత్సరాలలో కేవలం ఐటి సెక్టార్ నుండి యావరేజ్‌గా 6 లక్షల ఉద్యోగాలు క్రియేట్ చేయబడ్డాయి. ఉప ముఖ్యమంత్రిగారు సభలో లేరు. ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఉన్నారు. వారు అపోజిషన్‌లో బడ్జెట్ గురించి ప్రతి సారి వారే మాట్లాడుతుండేవారు. గతంలో జానారెడ్డిగారు మాట్లాడుతుండేవారు. మేము బడ్జెట్ స్పీచ్‌ను చాలా జాగ్రత్తగా వింటుండేవాళ్లం. అపోజిషన్ లీడర్స్ మాట్లాడుతున్నప్పుడు జాగ్రత్తగా వినాలని చెబుతున్నాను. భట్టి విక్రమార్క గారు మాట్లాడుతుంటే చాలా జాగ్రత్తగా వినేవాళ్లం. అప్పుడు మంచిగా మాట్లాడుతుండేవారు ఇప్పుడు కూడా అసలు ఈ పది సంవత్సరాల్లో ఏం జరగలేదని మాట్లాడుతున్నారు. IDPL, HCL, BDL లాంటి కంపెనీలు...

(అంతరాయం)

నేను చెప్పేదేమంటే 40 సంవత్సరాల క్రితం IDPL మూయబడింది. వాటి గురించి చెబుతున్నారు. వారంటే మాకు అభిమానం కాబట్టి చెబుతున్నాను. జానారెడ్డిగారు మాట్లాడుతుంటే ప్రతి ఒక్క విషయాన్ని నోట్ చేసుకునే వాళ్లం. We learn from them. కానీ కొత్త సభ్యులకు వాస్తవాలు కూడా తెలియాలి. 10 సంవత్సరాల్లో జరిగిన ప్రగతి, ఐటి ఉద్యోగాలు గురించి తెలియాలి. ఫాక్స్‌కాన్ కంపెనీ నుండి 25 వేల నుండి 1 లక్ష ఉద్యోగాలు క్రియేట్

చేయబడతున్నాయి. 500 మిలియన్ డాలర్లు పెట్టుబడిగా రాబోతున్నాయి. ఆ రోజుల్లో మేము తీసుకొచ్చాము. మీరు కూడా చెయ్యండి. I am very much confident and I have a lot of faith on Sri D. Sridhar Babu Garu, the I.T Minister can do very well. తప్పకుండా మా కేటీఆర్‌గారు, మేము సహకరిస్తాము. ఇంకా మంచిగా చేసి చూపించండి. మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ముందుకు తీసుకుపోవాలని కోరుతున్నాను. రాజకీయ కోణంలో ఆలోచించకుండా చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా బీసీలకు సంబంధించి నేతన్నల ఆత్మహత్యలు చాలా జరుగుతున్నాయి. బతుకమ్మ చీరల గురించి ముఖ్యమంత్రిగారు ఆ విధంగా మాట్లాడడం చాలా బాధ అనిపించింది. నిజంగా కూడా వారి యొక్క ఆత్మ గౌరవాన్ని, వారిని అవమాన పరిచే విధంగా ఉంది. వారి నుండి ఇలాంటి మాటలు వస్తాయని ఎక్స్‌పెక్ట్ చేయలేదు. నేను తప్పు చెప్పడం లేదు కావాలంటే సంబంధిత మినిస్టర్ గారి దగ్గర చెక్ చేసుకోండి. గడిచిన 6 నెలల్లో నేతన్నల ఆత్మహత్యలు పెరుగుతున్న విషయాన్ని మీరు చెక్ చేసుకోండి. వారికి ఏ విధంగా కాన్ఫిడెన్స్ ఇవ్వగలుగుతారో ఇవ్వండి. బతుకమ్మ చీరలు కట్టుకున్న వారిని మా నగరాల్లో, మా దగ్గర చూడడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ఈ చీరలను ఎవరు కట్టుకుంటారు, పిట్టలు రాకుండా పాలం చుట్టూ కడుతున్నారని చెప్పారు.

4.20 సా. అది చాలా బాధాకరమైన విషయం. ఈ విషయం కరెక్ట్ కాదు. ఈ రోజు బతుకమ్మ చీరలు ఇచ్చాము. మీరు ఏం చేశారో చెప్పండి. మీరు గవర్నమెంట్‌లో ఆర్డర్ ఇస్తామని అన్నారు. నేతన్నల చీరల గురించి కూడా చెప్పనివ్వండి అధ్యక్షా. బీసీ వెల్ఫేర్ గురించి మాట్లాడతాను అధ్యక్షా. ఒక్క 5 నిమిషాలు సమయం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- వివేకానంద్ గారూ, మొత్తం 19 డిమాండ్లపైన మీరొక్కరే మాట్లాడుతున్నారా? ఎవరికి అవకాశం లేదా? వేరే వాళ్ళకు ఎవరికీ అవకాశం ఇవ్వకూడదా?

శ్రీ కె.పి. వివేకానంద్:- బీసీ వెల్ఫేర్ గురించి మాట్లాడతాను. ప్లీజ్ అధ్యక్షా ఎందుకు వద్దంటున్నారు. మాట్లాడనివ్వండి. ప్లీజ్ అవకాశమివ్వండి. దయచేసి తమరిని రిక్వెస్ట్ చేస్తున్నాను. తమ ద్వారా మన నియోజకవర్గంలో బీసీలు చాలామంది ఉంటారు. కాబట్టి నేతన్నలకు కూడా ఏ విధమైన చర్యలు తీసుకుంటారో, చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా గౌడన్నలకు కూడా కవచం చేశామని చెప్పి పొన్నం ప్రభాకర్ గారు, వీరందరు కూడా పెద్ద ఎత్తున ప్రోగ్రాం చేశారు. నిజంగా గౌడ్స్‌కు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే, చిత్తశుద్ధి ఉండాలని కోరుకుంటున్నాను. గతంలో కేసీఆర్ గారు వైన్ షాపుల్లో 15% ఇచ్చారు. దానికి ఇంకా 15% పెంచి వైన్, లిక్కర్ షాపులకు గౌడ్‌లకు రిజర్వేషన్ పెంచాలని నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఆ పని చేయాలని, దయచేసి బీసీ డిక్లరేషన్లన్ని కూడా చేయాలని కోరుతున్నాను.

ముదిరాజ్ కమ్యూనిటీ నుండి పెద్దఎత్తున డిమాండ్ ఉంది. మనకు సామాజిక బాధ్యతగా భారతీయ జాతీయ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అభయహస్తం మేనిఫెస్టోలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో వాగ్దానం చేసిన విధంగా జిఓఎంఎస్‌నెం.15 తేది: 19 ఫిబ్రవరి, 2009 పునరుద్ధరణలో ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-డి గ్రూపు నుండి బీసీ-ఎ గ్రూపు మార్పునకు కట్టుబడి ఉందని, ఆ రోజు వారు చెప్పడం జరిగింది. దానికి కట్టుబడి తక్షణమే అమలు చేయాలనే డిమాండ్ ఉండడంతో అమలు చేయాలని తమ ద్వారా వారిని కోరుతున్నాను. అదేవిధంగా బీసీ డిక్లరేషన్ గురించి ఆరోజు లక్ష కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెడతామన్నారు. దాని గురించి ప్లాన్ ఆఫ్ యాక్షన్, రూట్ మ్యాప్ వంటివి ఏమి లేవు. గతంలో కేసీఆర్ గారి నాయకత్వంలో మా గంగుల కమలాకర్ గారు బీసీ వెల్ఫేర్ మంత్రిగా ఉన్నప్పుడు ఆత్మగౌరవ భవనాలను నిర్మించుకొని, భూములన్నీ సేకరించుకొని నిధులు కేటాయించారు. ఆత్మగౌరవ భవనాలను కూడా పూర్తి చేయాల్సిన బాధ్యత బీసీ వెల్ఫేర్ మంత్రిగారు బయట ఉన్నట్లున్నారు. తక్షణమే వారు

డైరక్షన్స్ ఇచ్చి పూర్తి చేయాలని నేను కోరుతున్నాను. కాబట్టి, బీసీ డిక్లరేషన్‌కు సంబంధించి చెప్పిన విధంగా వాటన్నింటిని తక్షణమే అమలు చేసే విధంగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. మాట్లాడేందుకు సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ:- అధ్యక్షా, మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. మునిసిపాలిటీలకు తెలంగాణ ఆర్థిక సంఘం నుండి రావాల్సిన నిధులు ఆశించిన స్థాయిలో రాకపోవడం వలన మునిసిపాలిటీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయి. నెల నెల మునిసిపాలిటీలకు నిధులివ్వడంలో రేవంత్ రెడ్డి సర్కార్ విఫలం అవుతుంది. కేంద్రం నిధులిస్తున్నా కూడా రాష్ట్ర సర్కారే నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడమనేది మేము కూడా స్వాగతిస్తున్నాము. కానీ, పట్టణాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ ప్రత్యేకంగా ఎలాంటి పథకాన్ని అమలు చేస్తుందో, అందుకు ఈ బడ్జెట్‌లో ఎన్ని నిధులు కేటాయించిందో స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. కేంద్రం అమలు చేస్తున్న అమృత్, స్మార్ట్ సిటీ స్కీమ్‌లు కాకుండా పట్టణాల్లో రాష్ట్రం ప్రత్యేకంగా అమలు చేస్తున్న పథకాలేంటో, స్కీమ్ అంటూ ఒకటి ఉంటే కదా చెప్పడానికి పట్టణాల విషయంలో ఒక్కస్కీమ్ కూడా లేదు అధ్యక్షా. రాష్ట్రవ్యాప్తంగా మునిసిపాలిటీలు కార్పొరేషన్లలో పారిశుద్ధ్య సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. చాలా చోట్ల పారిశుద్ధ్య నిర్వహణ సమస్యలున్నాయి. మునిసిపాలిటీలలో తగిన సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. దీనితోపాటు పారిశుద్ధ్య కార్మికుల ఉద్యోగానికి భద్రత కల్పించాలని, వారికి ఆరోగ్య బీమా కల్పించాలనే డిమాండ్ చాలా రోజుల నుండి ఉంది. వీటిని ప్రభుత్వం పరిష్కరించే స్థాయిలో బడ్జెట్‌లో నిధులు సమకూర్చలేదు. చాలా మునిసిపాలిటీలలో ప్రధాన రోడ్లను మినహాయిస్తే, కాలనీ రోడ్లు, డ్రైనేజీలు, స్టార్మ్ వాటర్, విద్యుత్ దీపాల సమస్యలున్నాయి. పాడైపోయిన వీధి లైట్లను వెంటనే ఎక్కడా కూడా పరిష్కరించి మరమ్మత్తులు చేయడం లేదు. చాలా మునిసిపాలిటీలలో కొన్ని చోట్ల తగిన రీతిలో సిసి కెమెరాలు లేవు. రాష్ట్ర వ్యాప్తంగా పలు మునిసిపాలిటీలు ఈ వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలను ఎదుర్కొన్నాయి. మిషన్ భగీరథ నీటి వలన చాలా చోట్ల ఉన్న నీటి సమస్యలను పరిష్కరించలేకపోవడం వలన ప్రజలు త్రాగునీటి సమస్యను ఎదుర్కోవలసి వచ్చింది. హైదరాబాద్‌తో సహా రాష్ట్రవ్యాప్తంగా పలు కార్పొరేషన్లు మునిసిపాలిటీల్లో ఇంతకు ముందు వివేకానంద్ గారు చెప్పినట్లు వీధి కుక్కల సమస్య చాలా తీవ్రంగా ఉంది. హైకోర్టులో కేసులు దాఖలవుతున్నా చాలా చోట్ల పసిపిల్లలు కుక్కల దాడిలో ప్రాణాలు కోల్పోతున్నా సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. అర్బన్ ఏరియాల్లో కుక్కల సమస్యతోపాటు, కోతుల బెడద కూడా చాలా ఉంది. కుక్కల, కోతుల సమస్యను పరిష్కరించేందుకు అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశపర్చవలసిందిగా నేను కోరుతున్నాను.

బడ్జెట్‌లో పురపాలక పట్టణాభివృద్ధికి రూ. 15,594 కోట్లు కేటాయించినప్పటికీ, ఇందులో హైదరాబాద్ నగరాభివృద్ధికే ఎక్కువగా రూ.10 వేల కోట్లు అంటే 65% వరకు కేటాయించారు. వరంగల్, నిజామాబాద్, ఖమ్మం వంటి ప్రాంతాల్లో క్రియాత్మక అభివృద్ధి ప్రణాళికకు అనుగుణంగా నిధులు కేటాయింపులు జరిపారు. మరి చిన్న మునిసిపాలిటీల పరిస్థితి ఏమిటో, అరకొర నిధులతో అవి ఎట్లా అభివృద్ధి చెందుతాయో చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పెద్ద గ్రామాల్లో శివారు గ్రామాలను విలీనం చేస్తూ, మునిసిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నారు. కానీ, విలీన గ్రామాల ప్రజలు మాత్రం పన్నుల భారం పడుతోంది తప్ప, అభివృద్ధి మాత్రం ఎక్కడ కనపడట్లేదని వాపోతున్నారు. అందుకే చిన్న మునిసిపాలిటీల అభివృద్ధికి బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కోరుతున్నాను. మునిసిపాలిటీలో వైకుంఠధామాలు ఇంటిగ్రేటెడ్ వెజిటబుల్ మార్కెట్లను అలాగే నాన్‌వెజ్ మార్కెట్లను నిర్మించాలి. అందుకే బడ్జెట్‌లో

కేటాయించిన అరకొర నిధులు సరిపోవు. ఈ నిధుల మొత్తాన్ని పెంచాలని కోరుతున్నాను.

కేంద్ర ప్రభుత్వం చాలా పట్టణాలకు త్రాగునీటి సమస్య తీర్చేందుకు అమృత్ పథకాన్ని అమలు చేస్తోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను దుర్వినియోగం కాకుండా చూడాలని కోరుతున్నాను. అలాగే కేంద్రం స్మార్ట్ సిటీలకు ఇస్తున్న నిధులను కూడా సద్వినియోగం చేసుకోవాలి తప్ప, సొమ్ము కేంద్రానిది, సోకు రాష్ట్రానిది అనే చందంగా వ్యవహరించకూడదని నేను కోరుతున్నాను. హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగు రోడ్ RRR నిర్మాణానికి రూ.26 వేల కోట్లు కేటాయించిన కేంద్రం .. RRR తెలంగాణ గేమ్ ఛేంజర్‌గా మారుతోంది. ఈ ప్రాజెక్టుపై రాష్ట్రప్రభుత్వం దృష్టిపెట్టి చేస్తే, రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తాయి. అప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి రెవెన్యూ కూడా పెరుగుతుంది. తెలంగాణకు ఇంత భారీ స్థాయిలో మేలు చేస్తున్న కేంద్రాన్ని అభినందిస్తూ, అసెంబ్లీలో తీర్మానం చేయాల్సిందిగా కోరుతున్నాను. సికింద్రాబాద్‌కు రెండు ఎలివేటేడ్ కారిడార్ల నిర్మాణానికి కంటోన్మెంట్ ఏరియాలో అవసరమైన రక్షణ శాఖకు భూములను కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తోంది. సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ నుండి శామీర్‌పేట వరకు ఒక ఎలివేటేడ్ కారిడార్, ప్యారడైజ్ నుండి డైరీఫామ్ వరకు మరో కారిడార్ నిర్మాణానికి కేంద్రం డిఫెన్స్ భూములను ఇస్తోంది.

ఇకపోతే నా నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయి. అందులో కొన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నా నియోజకవర్గంలో ఒక్క రూపాయి నిధులు కూడా ప్రభుత్వం విడుదల చేయలేదు. గత ఐదారేళ్ళ నుండి రూ.10 కోట్ల ఎస్‌డిఎఫ్ ఫండ్ చక్కర్లు కొడుతున్నది తప్ప, దాని నిధులు ఇప్పటి వరకు విడుదల కాలేదు. రోడ్లు, డ్రైనేజీల విషయంలో ప్రజలు ఎన్నుకోబడిన ఎమ్మెల్యేను అడుగుతారు కానీ, ఓడిపోయిన ఎమ్మెల్యేను అడగరు. కనుక దయచేసి నేను మా ఇన్‌చార్జ్ మినిస్టరైన జూపల్లి గారికి మూడున్నర కోట్ల ఎడ్యుకేషన్ మరియు వాటర్ వర్క్స్ మెయిన్‌టెనెన్స్‌కు పోగా ఆరున్నర కోట్ల రూపాయల నిధులు పట్టణ అభివృద్ధికి మీరు ఖర్చు పెట్టించాల్సిందిగా నేను వారికి రిక్వెస్ట్ లెటర్ ఇవ్వడం జరిగింది.

4.30 సా. నేను పట్టణ అభివృద్ధి కోసమే మంత్రి గారికి నేను రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. దయచేసి నేను మంత్రి గారికి ఏవైతే డీటెయిల్స్ ఇచ్చానో వాటికి ఐడిసి ఫండ్ ఖర్చు పెట్టాలని కోరుతున్నాను. మా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి సంబంధించిన రోడ్ల విషయానికి వస్తే గత ఎనిమిది నెలల నుంచి ఏమి జరిగిందంటే ప్రభుత్వం మారిన తరువాత స్పెషల్ ఫండ్ ఆగిపోయింది. TUFIDC(The Telangana Urban Finance and Infrastructure Deveopment Corporation Limited) fund ఆగిపోయింది. ఇప్పటి వరకు ఎనిమిది నెలల్లో వంద మీటర్ల కొత్త రోడ్డు కూడా పడలేదు. ఇది నిజామాబాద్ మున్సిపాలిటీ పరిస్థితి. ఇక డ్రైనేజీ వ్యవస్థ గానీ, రోడ్ల వ్యవస్థ గానీ, కానీ స్టార్మ్ వాటర్ గానీ, పార్కింగ్‌లు వంటి వ్యవస్థలు సరిగా లేక ప్రజలందరూ వర్షాకాలంలో కాలు బయట పెట్టలేని పరిస్థితి ఉంది. కొన్ని నియోజకవర్గాల్లో కేటాయించిన నిధుల్లో కేవలం 10 శాతమిచ్చినా మా ఇందూరు నగరం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది. ఏదైతే ముఖ్యమంత్రి గారి కొడంగల్‌కు ఇచ్చిన నిధుల్లో మాకు 10 శాతమిచ్చినా చాలు, నిజామాబాద్ బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది అధ్యక్షా.

అదే విధంగా, గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం విషయానికి వస్తే, ఇవన్నీ కూడా ముఖ్యమంత్రి గారు వర్ణించి చెప్పిన డబుల్ బెడ్‌రూమ్‌లు. 400 డబుల్ బెడ్ రూమ్‌లు మొత్తం పూర్తై మూడు సంవత్సరాలైంది. ఇప్పుడు అవి శిథిలావస్థకు చేరుతున్నాయి. అదే విధంగా, 295 డబుల్ బెడ్ రూమ్‌లు 80 శాతం వర్కు పూర్తైంది. వాటిని పూర్తి చేసి గతంలో ఏదైతే డ్రా సిస్టం ద్వారా ప్రజలకు తెలియకుండా లోలోపల డ్రా సిస్టం అంటే నామ్స్ ప్రకారం కాకుండా, ఇప్పుడు ప్రజల మధ్యన ఏదైతే రిజర్వేషన్ ఉన్నదో ఆ విధంగా ఈ డబుల్ బెడ్ రూమ్‌లు సుమారు 660 ఇళ్ళు ప్రజలకు కేటాయించాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా, నిజామాబాద్ జిల్లాలో ఎంతో మంది చదువుకున్న యువత ఉపాధి అవకాశాలు లేక గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారు. గత ప్రభుత్వం 45 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐటి హబ్ పరిస్థితి ఎలా ఉందంటే 680 సిట్టింగ్ సామర్థ్యమున్న ఐటి హబ్‌లో, 260 సిట్టింగ్ కెపాసిటీ ఫుల్‌ఫిల్ అయింది. దానిలో ఐటి కంపెనీలు సగానికి పైగా ఖాళీగా ఉన్నాయి. ప్రముఖ ఐటి కంపెనీలు లేకపోవడమే దీనికి కారణం. మా జిల్లాలోని ఐటి హబ్ పైన ప్రత్యేకంగా దృష్టిపెట్టి లీడింగ్ ఐటి కంపెనీలు తీసుకొచ్చి అభివృద్ధి చేసి మా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని మీ ద్వారా గౌరవ మంత్రి శ్రీధర్ బాబు గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, షుగర్ ఫ్యాక్టరీల విషయం మొన్న చెప్పడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలో ఆసియాలోనే అతి పెద్దదైన బోధన్‌లో ఉన్న షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని చెప్పారు. అదే విధంగా పక్క జిల్లా జుక్కల్‌లో ఉన్న ముచ్చంపేటలో షుగర్ ఫ్యాక్టరీ మూత పడింది. వీటికి మీరు ఏ విధంగా ఎన్ని నిధులు కేటాయిస్తారో చెప్పాలని తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా అధ్యక్షా, మా జిల్లాలో ఉన్న ఏకైక తెలంగాణ యూనివర్సిటీలో నిత్యం సమస్యలే ఉన్నాయి. విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతున్న పరిస్థితి ఉన్నది. యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజీ లేకపోవడమనేది పెద్ద సమస్య అధ్యక్షా. దాన్ని కూడా కేటాయించవల్సిందిగా నేను కోరుకుంటున్నాను. తప్పకుండా ప్రభుత్వం ఇందురూ నగరానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుకుంటూ భారతమాతకీ జై!

MR.SPEAKER:- Now, the House is adjourned for tea-break.

(The House then adjourned for tea-break at 4.34 P.M.)

5.40 సా.

(The House re-assembled again at 5.42 P.M.)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (ఇబ్రహీంపట్నం):- అధ్యక్షా, ఇక్కడ ఉండే ఎమ్మెల్యేలు కానీ, మంత్రులు కానీ రంగారెడ్డి జిల్లాకు అన్ని మతులు ఇవ్వాల్సిన అవసరం ఉంది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ శాసన సభలో మనం ఉన్నాము కానీ గడిచిన పది సంవత్సరాలుగా వాళ్ల అవసరాలను బట్టి వాళ్లకు కావాల్సిన ప్రాంతాలను బట్టి అభివృద్ధి చేశారు కానీ అసలు సిసలైన అభివృద్ధి జరగలేదు. అధ్యక్షా, మీకు తెలుసు రంగారెడ్డి జిల్లాలోని భూములను ఆ ప్రభుత్వం అమ్ముకుంది. ఇటీవల మన ముఖ్యమంత్రి గారు చెప్పారు, రంగారెడ్డి జిల్లాలో భూములను అమ్ముతుంటే మనమంతా ఎన్నిసార్లు అడిగినా ఒక్కమాట కూడా పట్టించుకోని పరిస్థితి. ప్రతిపక్ష సభ్యులు ఎన్ని చెప్పినా ఆగకుండా ఇష్టం వచ్చినట్లు రంగారెడ్డి జిల్లా భూములను అమ్మి గుండుసున్నా పెట్టి అభివృద్ధి మాత్రం చేయలేదు. రంగారెడ్డి జిల్లాలో లోకల్ బాడీలకు వచ్చే డబ్బులను కూడా ప్రభుత్వ ఖజానాలో జమచేసుకొని కనీసం మంచి నీళ్ల వసతి ఏర్పాటు చేయలేని పరిస్థితి, రోడ్లు లేవు, డ్రైనేజీలు లేవు. రోజు రోజుకు పెరుగుతున్న జనాభా అంతా రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ పరిసరాలలోనే పెరుగుతుంది. ఈ రోజు రాష్ట్ర జనాభాలో 42 శాతం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలోనే ఉంది, కానీ అభివృద్ధి లేదు. మన డబ్బులను తీసుకెళ్లి ఎక్కడో పెట్టుకున్నారు, వాళ్లకు ఇష్టం ఉన్న దగ్గర ఖర్చుపెట్టారు. మీరు కూడా చూశారు, మనం చాలా సందర్భాలలో నిధులు కావాలని అడిగాము. రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి పనులు జరగకపోగా...

హైదరాబాద్ నగరం అంటే దేశంలోని ప్రధాన నగరాలలో హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలు చారిత్రాత్మకమైన నగరాలుగా పేరుంది. అట్లాంటి నగరాలకు కాంగ్రెస్ ప్రభుత్వాలు తప్ప ఇప్పటి వరకు ఎవ్వరూ కూడా ఏమీ చేయలేదు. హైదరాబాద్‌కు ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్‌పోర్టు, ఏవి తెచ్చినా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వచ్చాయి. మన చరిత్ర చూస్తే 10 సంవత్సరాలుగా నగరం యొక్క పరిశుభ్రత, మురిగినీటి కాలువలు ఇక్కడ ఉన్న తాగునీటి వ్యవస్థ, రోడ్లు, వీధి దీపాలు, హైదరాబాద్ నగరాన్ని అంధకారంలో ముంచేసిన పరిస్థితి ఈ పది సంవత్సరాలలో జరిగింది. డా.వైఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా

ఉన్నప్పుడు అడిగిన వెంటనే వేల కోట్ల రూపాయల నిధులను హైదరాబాద్ నగర అభివృద్ధికి ఇచ్చారు. ఆ రోజు రంగారెడ్డి జిల్లాలోని భూములను అమ్మి వచ్చిన దాంట్లో మా ప్రాంతాలకు సరిపోయిన నిధులను కేటాయించిన తరువాతనే వేరే ప్రాంతాలకు నిధులను కేటాయించాలని అడిగితే గత ప్రభుత్వం వినిపించుకోలేదు. భూములను అమ్మినా ఏం చేసినా మా ప్రాంతానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మీకు కూడా తెలుసు, అందుకే చాలా రోజులుగా నిర్లక్ష్యానికి గురైన మన ప్రాంతంలో మితిమీరిన కాలుష్యం పెరిగిపోయింది, మూసీ నది, హుస్సేన్‌సాగర్ విషపూరితంగా మారాయి. మురుగునీటి కాలువలకు నిర్వహణ లేదు. అక్రమాలు, అన్యాయాలు, పూర్తిగా చెరువులోనే రోడ్లు వేశారు. పాలాలు, కుంటలు, చెరువులు ఎక్కడైనా కనిపిస్తే ఎవరు కబ్జా పెడతారో, ఎప్పుడు కబ్జా పెడతారో తెలియని పరిస్థితి తెచ్చిపెట్టారు. వీటిని ఎన్నిసార్లు చెప్పినా చెవిటివాడి చెవిలో శంఖం ఊదినట్లే ఉండే, అభివృద్ధి పనులు జరగలేదు. ప్రజల కనీస అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం కొంత డబ్బును సేకరించి అభివృద్ధి పనులు చేసే ఆలోచనలో ఉన్నట్లు నిన్న ప్రవేశ పెట్టిన బడ్జెటును చూస్తే అర్థమవుతుంది. మంచినీరు, రోడ్లు, స్థానిక ప్రాంతాల అవసరాలను ప్రణాళికాబద్ధంగా చేస్తున్న పరిస్థితి చాలా స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెటు హైదరాబాద్ నగరానికి, రంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాలకు కేటాయించలేదని కొంతమంది చెబుతున్నారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగారు, శ్రీధర్ బాబు గారు, మా ప్రాంతాలలో ఉన్న ఇబ్బందులను తీర్చాల్సిన అవసరం ఉందని చెప్పిన వెంటనే ముఖ్యమంత్రిగారితో మాట్లాడి అభివృద్ధి పనులకోసం నిధులు కేటాయించిన పరిస్థితి ఇప్పుడు కనిపిస్తోంది.

ఈ రోజు హైదరాబాద్ చుట్టుపక్కల గనుక చూస్తే గ్రేటర్ హైదరాబాద్‌కు ఆనుకొని ఉన్న మున్సిపాలిటీలు, రంగారెడ్డి జిల్లాలో ఉండే మున్సిపాలిటీలలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారు. మున్సిపాలిటీల ద్వారా వచ్చే ఆదాయాన్ని హెచ్‌ఎండీఏ ద్వారా ప్రభుత్వం తీసుకొని ఒక్క రూపాయి కూడా అభివృద్ధికి ఖర్చు చేయలేదు. హెచ్‌ఎండీఏ ద్వారా నిధులను కేటాయించి, రంగారెడ్డి జిల్లాను అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు.

ఫార్మా సిటీ ద్వారా విషపూరితమైతన సంస్థలు హైదరాబాద్ నగరానికి రావడానికి చాలా ప్రయత్నాలు చేశారు. గత ఎన్నికలలో నేను గెలుపొందిన తరువాత మల్‌రెడ్డి రంగారెడ్డి వస్తే విషపూరితమైన సంస్థలను అడ్డుకుంటాడని ఓడిపోయిన వ్యక్తికి 300 ఓట్లు వేయించి గెలిపించుకున్న పరిస్థితి బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఫలితాలు వెలువడిన తరువాత కూడా వారి పార్టీ అభ్యర్థిని గెలిపించుకున్నారు. ఫార్మాసిటీ హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు కేవలం 15 నిమిషాలలో చేరుకునే దూరంలో ఉండేది. ముఖ్యమంత్రిగారు ఒక పెద్ద నిర్ణయం తీసుకున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇక్కడ ఫార్మాసిటీ ఏర్పాటు చేయకూడదు ఒక బ్రహ్మాండమైన మణిహారం వంటి నగరాన్ని నిర్మిద్దామని చెప్పారు. ఆ ప్రాంతాలలో ఉండే రైతాంగం ఇవ్వాళ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫార్మాసిటీ గనుక మన నగరానికి వచ్చి ఉంటే హైదరాబాద్ నగరానికి... మా దగ్గర ఒకప్పుడు సిరీస్ అనే కంపెనీ ఉండేది, ఆ కంపెనీ చుట్టూ 50 కి.మీ.ల వరకు నీళ్లలో పాల్యూషన్, 100 కి.మీ.ల వరకు గాలిలో పాల్యూషన్. ఆ కంపెనీ వల్ల 20 వేల ఎకరాల భూమి కలుషితమయ్యాయి. ప్రజల జీవితాలతో చలగాటాలు ఆడదామని చూసిన బీఆర్ఎస్ నాయకులు ఏదేదో చెబుతుంటే మనం వింటున్నాము. కానీ మన ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం, రాత్రి 9 గంటలకు వర్షం వస్తుంటే కూడా అక్కడికి వచ్చి ఫార్మాసిటీ కాదు, ఒక అందమైన హైదరాబాద్‌కు మరొక మణిహారంలాగా తీర్చిదిద్దుతాము.

5.50 సా. ముఖ్యమంత్రి గారికి మన జిల్లా తరఫున, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఉండేటువంటి 43శాతం జనాభా తరఫున ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. ఎందుకంటే, ఎవ్వరు కూడా అలాంటి నిర్ణయం

తీసుకునేవారు కాదు. ఆ 20,000ఎకరాలల్లో ఒక అందమైన నగరాన్ని నిర్మించబోతున్నాము. ఆ నగరం పూర్తయితే నిజంగా కూడా అందరూ అక్కడే నివసించాలనే ప్రయత్నం గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంత చిత్తశుద్ధితో చేస్తున్నారో గౌరవ మంత్రివర్యుల దగ్గర చర్చించి వారిద్వారా తెలుసుకోవడం జరిగింది. ఉన్న నిధులన్నీ గత ప్రభుత్వం ఎక్కడ పెట్టిందో తెలియదు. రంగారెడ్డి జిల్లా ప్రాంతమంతా అస్తవ్యస్తంగా వుంది. ఉదాహరణకు మన మున్సిపాలిటీల్లో చూసుకుంటే, లెక్కలతో సహా తెలియజేస్తాను. 2019లో ఈఈఎస్ఎల్ అనే కంపెనీతోని ఒక అగ్రిమెంట్ చేసుకున్నారు. అందులో రూ. 10,424/- ఖర్చు ఉంటే, అట్లా 13,300 లైట్స్ ఒక్కమున్సిపాలిటీకే ఒక్కొక్క లైట్‌ను రూ. 13,000/-లకు కాంట్రాక్ట్‌కు ఇచ్చారంటే ఒక్క మున్సిపాలిటీలోనే 9 కోట్ల రూపాయలు నష్టం జరుగుతూ ఉంటే రాష్ట్రంలో దాదాపు 140 మున్సిపాలిటీలున్నాయి. వాటిని మరియు గ్రామ పంచాయతీలు ఒకరికే కాంట్రాక్ట్‌కు ఇచ్చి ఆ కాంట్రాక్ట్ ద్వారా ఒక్క స్ట్రీట్‌లైట్స్ మీదనే కోట్ల రూపాయలు లూటీ చేశారంటే ఎంత అన్యాయానికి ఒడికట్టారో మీరు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. మున్సిపల్ కార్యాలయానికి ఒక మున్సిపల్ ఛైర్మన్ ఉంటాడు, మున్సిపల్ కమీషనర్ ఉంటాడు, మున్సిపాలిటీ ఉంటుంది, గ్రామ పంచాయతీలు ఉంటాయి. గ్రామ పంచాయతీల్లో గ్రామ సర్పంచ్‌లుంటారు. అధ్యక్షా లైట్లు వేసేది వాళ్లు కాదు, ఇక్కడ ప్రభుత్వం ఇచ్చినటువంటి, వాళ్ల వ్యక్తులు ఆ లైట్లు వేస్తున్నారంటే ఎంత ఘోరం, నేరమో మీరు అర్థం చే సుకోవాలని కోరుతున్నాను. మీకు కూడా మున్సిపాలిటీలు ఉన్నాయి, మున్సిపాలిటీల్లో గ్రామ పంచాయతీలున్నాయి. ఇది ఎందుకు జరిగిందో, ఎక్కడ జరిగిందో, ఎవరు చేశారో, వేల కోట్ల రూపాయలు ఎందుకు దొబ్బినారో ఇదంతా మీకు అర్థం అయి ఉంటుంది. ఈరోజు ఈ రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల అప్పులు పెరిగాయంటే ఇలాంటివి ఎన్నో కారణాలు. నేను చెప్పేటివి చాలా చిన్నవి. ఇలాంటివి ఉన్నప్పుడు అభివృద్ధి ఎక్కడ జరుగుతుంది అధ్యక్షా?

హైదరాబాద్ నగరంలో మంచినీటి కొరకు చాలా ఇబ్బందులున్నాయి. హైదరాబాద్ నగరంలో ఎలా అయితే ముందునుండి ఉన్నటువంటి నీళ్ల వ్యవస్థ ఉందో అదే తప్ప, కొత్తగా ఏమి రాలేదు. ఎక్కడైతే కొత్తగా వచ్చిందో, అక్కడ మెయిన్ లైన్స్ తప్ప, ఇంటర్‌నల్‌గా కాలనీలకు ఏ పైప్‌లైన్ సిస్టమ్ లేదు. గ్రామాలల్లో కూడా అంతే అధ్యక్షా. పాత ట్యాంక్‌లకు కనెక్షన్ ఇచ్చి సప్లై చేసేటువంటి పైప్‌లైన్స్ ఎక్కడా వేయలేదు. ఇదంతా చూస్తుంటే అస్తవ్యస్థమైన పరిస్థితి. మేము నీళ్లు ఇచ్చామని అంటున్నారు వారు. అవునూ నీళ్లు తెచ్చారు. నీళ్లు తెచ్చి ఎక్కడ పెట్టారంటే, ఆ ట్యాంక్‌లల్లో వదిలేస్తే నివాసాల్లోకి ఎవరు ఇవ్వాలి? ఈరోజు నివాసాల్లోకి నీళ్లు ఇవ్వాలంటే, నివాసాలకు నీటిని సరఫరా చేసేటువంటి పైపులను ఎక్కడ కూడా సరిగ్గా చేయలేనటువంటి పరిస్థితి ఉంది. మొన్న ఎండాకాలంలో గ్రామాలల్లో తిరుగుతుంటే అంతా అస్తవ్యస్థమైన పరిస్థితి. వాటన్నింటినీ మేము చేశామని వారు చెప్పుకుంటున్నారు తప్ప, ఇంప్లిమెంటేషన్‌లో ఎక్కడా లేదు.

అందుకే బడ్జెట్‌లో పెట్టినటువంటి నిధులను పూర్తిగా ఖర్చు చేస్తే నిజంగా హైదరాబాద్ నగరానికి, రంగారెడ్డి జిల్లాకు రాబోయే కొత్త టౌన్‌షిప్స్‌కి ఎక్కడ కూడా లోపం లేకుండా ఉండే అవకాశానికి ప్లానింగ్ చేసినట్లుగా చాలా విషయాలు మన ముందు పెట్టినారు. నేను ఇవన్నీ చెప్పేవాన్ని, కానీ 15 నిమిషాలు మాత్రమే మాట్లాడాలని మంత్రి గారు చెబుతున్నారు.

అధ్యక్షా, హైదరాబాద్ చుట్టూ పెద్ద, పెద్ద పరిశ్రమలు, ఐటి సంస్థలు ఉన్నాయి. వాటిద్వారా లక్షలాది మందికి ఉపాధి పొందుతున్నారు. వీటిలో పనిచేస్తున్నటువంటి వాళ్లు హైదరాబాద్ నగరం మరియు శివారు ప్రాంతాలలో నివశిస్తుంటారు. వాళ్లు, వాళ్ల ప్రాంతానికి వెళ్లాలంటే ఎంతో ప్రయాస పడాల్సి వస్తుంది. వాళ్లు పని చేస్తున్న ప్రాంతానికి దగ్గరగా నివాసాలుంటే ఈరోజు ఉన్నటువంటి ఇబ్బందులు ఉండేవి కావు. కాబట్టే ఈ టౌన్‌షిప్స్‌ను ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక నిర్ణయానికి వచ్చారు. కాబట్టి, పరిశ్రమలను ఆనుకొని టౌన్‌షిప్స్ ఏర్పాటు చేస్తే ప్రజలందరికీ సమయం ఆదా అవుతుంది, ఆర్థికంగా ఆదా

అవుతుంది. అంతేకాకుండా హైదరాబాద్ చుట్టుప్రక్కల ఉన్నటువంటి ప్రాంతాలన్నీ కూడా అభివృద్ధి చెందుతాయనే ఆలోచనతో ఈయొక్క కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది.

హైదరాబాద్, రంగారెడ్డి సదుపాయాల కోసం గతంలో ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఈరోజు ఎక్కడ కూడా అలాంటిది చేయలేదు కాబట్టే రోజు రోజు ట్రాఫిక్ పెరిగి పోతోంది. ఇక్కడి నుండి ఒక నాలుగు కిలో మీటర్లు ప్రయాణించాలంటే మనకు ఒక గంట సమయం తీసుకుంటుంది. మేము 36 ఫ్లైఓవర్లు కట్టామని వారు ఈరోజు అంటున్నారు. కేవలం ఫ్లైఓవర్లు నిర్మించగానే కాదు కదా, వాటికి ఎక్కడా కూడా సరిగ్గా లింక్ చూపించడం లేదు. ఈరోజు ట్రాఫిక్ ఎందుకు ఉంటుంది? ఎందుకు ట్రాఫిక్‌ను అరికట్టలేకపోయారు? పది నిమిషాల్లో చేరుకునేటువంటి ప్రాంతాల్లో, గంట సమయమైనా చేరుకోలేకపోతున్నామంటే దానికి కారణం ఎవరు? గడచిన పది సంవత్సరాల్లో ప్లానింగ్ లేకపోవడం, ట్రాఫిక్ నియంత్రణ చేయకపోవడం కారణాలు. ట్రాఫిక్ ఎంత పెరిగితే పొల్యూషన్ అంత పెరిగే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ నగరం ఇప్పటికే పొల్యూషన్ నగరంగా మారిపోయింది. పొల్యూషన్ ఉండేటువంటి నగరాల్లో ఒకప్పుడు హైదరాబాద్ లేదు. గడచిన పది సంవత్సరాల్లో విపరీతమైన పొల్యూషన్ పెరిగిపోయింది అనడానికి ఒక ఉదాహరణ మన హైదరాబాద్ నగరమే అనేటువంటి మాటను మీకు మనవి చేస్తున్నాను. అందుకే ఈరోజు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రాంతాలన్నింటిలో అందరికీ అందుబాటులో సరసమైన ధరలో ఉండే విధంగా, మధ్య తరగతి వారికి కూడా అందుబాటులో ఉండేవిధంగా నివాస గృహాలను నిర్మించేందుకు ప్రోత్సహిస్తున్న పరిస్థితి ఉంది.

టౌన్‌షిప్‌లలో పార్కులు గానీ, కమ్యూనిటీ హాల్స్ గానీ, వాణిజ్య ప్రాంతాలు గానీ, పాఠశాలలు గానీ, విద్య గానీ, వైద్యం లాంటి సదుపాయాలు ఉండేట్లుగా చూడాలని అనుకుంటున్నాము. ఫార్మాసిటీ ఏర్పాటు చేయాలనుకున్న స్థలంలో ఏదైతే మనం టౌన్‌షిప్ కావాలంటున్నామో అక్కడ స్కిల్ డెవలప్‌మెంట్, విద్య, వైద్యం, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా ప్రాంగణాలు గానీ, క్రికెట్ గ్రౌండ్ గానీ నిర్మించాలని అనుకుంటున్నాము. హైదరాబాద్ నగరంలో విపరీతమైన ట్రాఫిక్ ఉన్నటువంటి ప్రాంతంలో రేస్‌కోర్సు ఉంది. ఆ రేస్ కోర్సును కూడా ఇక్కడి నుండి ఎయిర్‌పోర్ట్ వద్దకు తరలిస్తే, ఆ ప్రాంతమంతా కూడా ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చెందుతుంది. రేస్‌కోర్స్‌నే కాకుండా గోల్ఫ్ క్లబ్‌ను కూడా తరలించాలి. ఇట్లాంటి కార్యక్రమాలు చేసి ఉంటే ఎంతో బాగుండేది. హైదరాబాద్ నగరాన్ని ఎంతసేపు ఎలా రియల్ ఎస్టేట్ చేయాలి. ఎక్కడి భూములు ఎవరికివ్వాలనే ఆలోచనే తప్ప, ఇలాంటి కార్యక్రమాలను ఎప్పుడూ ఎక్కడా కూడా వారు చేయలేదనే మాట నేను ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను.

6.00 సా. అందుకే ఈరోజు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అభివృద్ధికి మన వంతు కూడా ప్రభుత్వానికి అన్నివిధాలా సహకరించి ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం చేయాలి.

మీకు తెలుసు. ఆరోజు ఫార్మా సిటీ వస్తుంటే వద్దు వద్దు అన్న వాళ్ళున్నారు. మన దగ్గరి నుండి పోయాక కావాలి కావాలి అన్న వాళ్ళు కూడా ఉన్నారు. ఆరోజేమో వద్దన్నారు. మనదగ్గర ఉన్నన్నాళ్ళూ వద్దన్నారు. మన దగ్గరకెళ్లి పారిపోగానే చాలా బాగుందన్నారు. వాళ్ళు ఓట్లడగడానికి వెళ్ళినప్పుడు కూడా అడిగినారు. కానీ, జవాబియ్యకుండా తప్పించుకుని వచ్చారు. కానీ, ఈరోజు కూడా మనమింత మంచి కార్యక్రమం చేస్తుంటే, కనీసం ఇప్పుడు కూడా మద్దతు ఇవ్వకుండా కొంత మంది రైతులను ఎగదోస్తున్నటువంటి పరిస్థితి ఉంది. అసలు కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల కోసం పని చేసే పార్టీ. రైతాంగానికి ఒక నమ్మకం, విశ్వాసముంది. ఈరోజు వాళ్ళను పోలీస్ స్టేషన్లలో పెట్టి, పాలాలు గుంజుకున్నారు. ఈరోజు వాళ్ళకు చక్కగా, వాళ్ళు కోరుకునే విధంగా మేమిస్తాం, మీ అభివృద్ధికి అన్నివిధాలా మేము సహకరిస్తామని రైతాంగాన్ని ఒప్పించి, మెప్పించి తీసుకోవాలనే ఆలోచనతో మేము ముందుకెళ్తున్న పరిస్థితి ఉందని మీద్వారా మనవి చేస్తున్నాను.

ఈరోజు మనకుండేటువంటి ఈ ప్రాబ్లమ్స్ మీద, మన ప్రాంత అభివృద్ధి మీద పెట్టినటువంటి నిధులను కూడా చూస్తే.., హైదరాబాద్ నగరంలో ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను అరికట్టాలంటే ప్రైవేటు వాహనాల వినియోగం తగ్గించి, ట్రాన్స్‌పోర్టు వ్యవస్థని పటిష్టపరచవలసిన అవసరముంది. దాని ద్వారా ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి మనకు అవకాశముంది. దానిలో ఒకటి మెట్రో రైల్. మన సమస్య పోవాలంటే, మనకు అన్ని పక్కలా మెట్రో రైల్ రావలసిన అవసరముంది. మన ప్రజలకు ఎక్కడైతే మెట్రో రైల్ అవసరముంటుందో అక్కడ కాకుండా, వ్యక్తిగత అవసరాలకు మెట్రో రైల్ వాడుకోవడానికి ఉపయోగించి నటువంటి పరిస్థితి ఆరోజు మనకు కానవచ్చింది. అందుకే దీని మీద రివ్యూ చేసి, మెట్రో రైల్ రూట్లను మార్చడానికి మన ప్రభుత్వం ప్రయత్నం చేయాలనీ, నాగోల్ నుంచి ఎల్.బి.నగర్ వరకు, ఎల్.బి.నగర్ నుండి ఓల్డ్ సిటీ వరకు, ఎల్.బి.నగర్ నుండి హయత్‌నగర్ వరకు మెట్రో రైల్‌ను ఇస్తామని చెప్పారు. హైదరాబాద్‌లో ఉండేటువంటి ఈ మెట్రో రైల్‌ను ఔటర్ రింగ్ రోడ్ వరకు కూడా విస్తరిస్తే బాగుంటుందనేది నా అభిప్రాయం. హయత్‌నగర్ వరకు మెట్రో రైల్ ఇస్తామన్నారు. కాబట్టి, అక్కడి నుండి విజయవాడ హైవే మీద ఇంకొక్క 3 కిలో మీటర్లు ముందుకు పోతే మనకు ఔటర్ రింగ్ రోడ్ టచ్ అవుతుంది. ఎక్కడైనా సరే, ఔటర్ రింగ్ రోడ్ టచ్ అయితే అన్నివిధాలా ప్రజల అవసరాలకు అక్కర వస్తుంది. హైదరాబాద్‌కు ఏ కార్నర్‌లో అయినా సరే, మెట్రో రైల్‌ను ఔటర్ రింగ్ రోడ్ వరకు పూర్తిగా విస్తరించవలసిందిగా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను. అందరికీ అందుబాటులో ఉంటుంది కాబట్టి, హయత్‌నగర్ వరకు ఇస్తామన్న మెట్రో రైల్‌ను, అది చాలా ముఖ్యమైన రూట్ కాబట్టి ఔటర్ రింగ్ రోడ్ వరకు పొడిగించాలని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

ప్రభుత్వం ఏ లక్ష్యం కోసమైతే ఈ మెట్రో రైల్‌ను పెట్టాలనుకున్నారో, ఇప్పటికే 78.4 కిలో మీటర్ల పొడవున్నటువంటి 5 extended corridors ను ఏర్పాటు చేయాలని ఒక ప్రతిపాదన చేశారు. ఇందులో భాగంగానే పాత నగరానికీ, విమానాశ్రయం దగ్గర గానీ, నాగోల్ కారిడార్ వరకు, ఎల్బీనగర్ నుండి ఔటర్ రింగ్‌రోడ్ వరకు, మియాపూర్ నుండి పటాన్‌చెరు వరకు... ఇవన్నీ కూడా చేస్తే, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్‌కు కొంత ఇబ్బంది లేకుండా ఉంటుందని, ప్రభుత్వం చేసిన ప్రపోజల్స్‌కు అదనంగా ఇప్పుడే కొద్దిగా మార్పులు చేస్తే, తప్పకుండా అది అందరికీ అందుబాటులోకి వస్తుందని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు హైదరాబాదులో ఉన్న ప్రధాన సమస్యలను ఒకసారి చూస్తే... అది మంచినీటి సమస్య కావచ్చు, రోడ్లసమస్య కావచ్చు, శానిటేషన్ కావచ్చు, స్ట్రీట్‌లైట్ల సిస్టమ్ కావచ్చు, మెట్రోరైల్ కావచ్చు... ఇవన్నీ చిన్న, చిన్న సమస్యలుగా కానవస్తాయి. కానీ, ప్రతీ మనిషికీ ఉండే నిత్యావసరాల విషయాల్లోనే సమస్యలుంటున్నాయి. కాబట్టి, మనం వీటి విషయంలో ఏమాత్రం కూడా అశ్రద్ధ చేయకూడదు. గత 10 సంవత్సరాలుగా ఇప్పటి వరకు వీటిని పట్టించుకోకపోవడంతోనే ఈరోజు హైదరాబాద్ నగరం లోపలికి రావాలంటే ఎక్కడి కాలనీల వాళ్ళు అక్కడే... దిల్‌సుఖ్‌నగర్, కూకట్‌పల్లి, పటాన్‌చెరులలో ఎక్కడి వాళ్ళు అక్కడే ఉంటున్నారు, హైదరాబాద్‌కు రావాలంటేనే భయపడే పరిస్థితి ఈరోజు హైదరాబాద్ నగరంలో, రంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి వాళ్ళకుంది. కాబట్టి, వీటన్నింటినీ దృష్టిలోకి తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో గతంలో పేద ప్రజలకు ఇళ్ల పట్టాలిచ్చేటువంటి కార్యక్రమముండేది. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో ఉండేటువంటి ప్రాంతాల్లో పేద ప్రజలకు ఇళ్ళివ్వడానికి పట్టాలివ్వవలసి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మనమందరం ఇక్కడ సభలో ఉండి, ఒక జీ.ఓ. తెచ్చి.., అర్బన్ ప్రాంతాల్లో ఉండే పేదవాళ్ళకు కూడా పట్టాలివ్వాలని ఆరోజు ఒక నిర్ణయం తీసుకున్నాం. కానీ, ఇబ్బందికరమైనటువంటి ఆ పట్టాలిచ్చే కార్యక్రమాన్ని వాళ్ళు తీసుకోలేదు. ఆవిధంగా ఈరోజు గ్రామాలలో

ఏరకమైనటువంటి పట్టాలివ్వడం లేదు. ఒక్క పట్టా కూడా ఒక్క గ్రామంలో కూడా ఇవ్వలేదు. ఒక ఇల్లు కట్టలేదు, ఒక పట్టా ఇవ్వలేదు. ఒక రేషన్‌కార్డు ఇవ్వలేదు. ఒక పింఛను ఇవ్వలేదు. ఆరోజు మనమిచ్చిన వాటిని కంటిన్యూ చేశారేమోతప్ప, వాళ్ళు కొత్తగా ఇచ్చిందేమీ లేదు. కాబట్టి, వెంటనే రంగారెడ్డి జిల్లాలోని ప్రతి గ్రామంలో ఉండే పేదవాళ్ళందరికీ కూడా పట్టాలివ్వడానికి వెంటనే అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి చెప్పి, అభివృద్ధి చేయించి, వాళ్ళకి పట్టాలిచ్చే కార్యక్రమాన్ని తీసుకోమని మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలంటేనే అధ్యక్షా, అందరికీ అందుబాటులో ఉండేటువంటి ప్రాంతాలు. అందరూ హైదరాబాద్‌కి రావలసిందే, అందరూ రంగారెడ్డి జిల్లాకి రావలసిందే. కాబట్టి, అన్ని సదుపాయాలు ఇవ్వడానికి, గతంలో ఏదైతే డబ్బులు తీసుకుంటున్నారో, మునిసిపాలిటీల నుండి గానీ, గ్రామపంచాయతీల నుండి గానీ తీసుకునే డబ్బుల్లో వాళ్ళకు వచ్చే భాగాన్ని వాళ్ళకు తప్పకుండా ఇవ్వాల్సినటువంటి అవసరముందని తెలుపుతూ, నేను ప్రస్తావించిన అంశాలపై దృష్టి సారించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, నాకీ అవకాశమిచ్చినందుకు తమరికి ధన్యవాదాలు అధ్యక్షా.

6.10 సా. మిస్టర్ స్పీకర్:- సమయం సాయంత్రం 6.10 నిముషాలు కావస్తుంది కావున సభ్యులు సమయ పాలన పాటించి, వారికి కేటాయించిన 15 నిముషాల సమయంలో ప్రసంగాన్ని పూర్తి చేసినట్లయితే గౌరవ మంత్రులు డిమాండ్స్‌పై సమాధానమిస్తారు.

శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి (మల్కాజ్‌గిరి):- కొత్తగా ఎన్నికైన సభ్యులకు అవకాశమిచ్చినందుకు కొత్తగా ఎన్నికైన మా అందరి సభ్యుల తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అధ్యక్షా.

ఇవాళ మనం భట్టి విక్రమార్క గారు సమర్పించిన బడ్జెట్‌ను చూసుకుంటే, గత ప్రభుత్వం ఏ విధంగా అద్భుతంగా పని చేసిందో మన గణంకాలు తెలియజేస్తున్నాయి. అందులో ముఖ్యంగా Per Capita Income గురించి చూసినట్లయితే మన తెలంగాణ ఫార్మేషనప్పుడు 1 లక్ష 24 వేల రూపాయలుండేది, అదిప్పుడు 3 లక్షల 47 వేల రూపాయలకు గత పది సంవత్సరాలలో పెరిగినందుకు నిజంగా గర్విస్తున్నాం అధ్యక్షా.

అదే విధంగా, IT exports కూడా 2014-2015వ సంవత్సరంలో రూ. 57 వేల కోట్లుంటే, ఇప్పుడది 2 లక్షల 41 వేల కోట్లకు చేరింది. అదే విధంగా, మనకు ఇవాళ బడ్జెట్ విషయానికి వచ్చినప్పుడు వీటికి కేటాయించిన బడ్జెట్ చాలా ఇబ్బందికరమైన పరిస్థితి తలెత్తుతుంది. ఎందుకంటే, ఇవాళ GDPలో 65.7 శాతం సర్వీసెస్ సెక్టార్ కాంట్రిబ్యూట్ చేసింది. అదే విధంగా, 18 శాతం ఇండస్ట్రియల్ సెక్టార్ కాంట్రిబ్యూట్ చేసింది కాబట్టి వీటికి కేటాయించిన రూ. 2,700 కోట్ల, రూ. 770 కోట్లు సరిపోవని నేననుకుంటున్నాను. ఎందుకంటే, ఇవాళ GDP కి ఇంత కాంట్రిబ్యూట్ చేసే రంగాలకు మనమింకా అధిక మొతాదులో మనం బడ్జెట్ కేటాయిస్తే బాగుంటుందనేసి నేను మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఎందుకంటే, అనేక రాయితీలిచ్చి పరిశ్రమలను ప్రోత్సాహించగలిగితేనే మన పారిశ్రామిక రంగం తమిళనాడు తోగానీ, గుజరాత్‌తోగానీ, అదే విధంగా మన మహారాష్ట్రతోగానీ పోటీ పడుతుందని నేను భావిస్తున్నాను. ఇంకొక్కటి, దీనికి గ్రీన్ ఛానల్ కూడా ఏర్పాటు చేసి, మన GST లో 50, 50 శాతం ఏదైతే తీసుకుంటామో, మనకు వచ్చేది వారికి డైరెక్ట్‌గా ట్రాన్స్‌ఫర్ అయ్యే విధంగా, విద్యుత్తులో కల్పించే రాయితీ వారికి డైరెక్టుగా అందే విధంగా కొన్ని కల్పించగలిగితే, ఇవాళ పరిశ్రమలు ఇంకా ముందుండి ఉద్యోగ కల్పనలో ముందుకు వెళ్తాయనేది నా యొక్క భావన.

అదే విధంగా, ఇవాళ one of the fastest growing industry gig and platform workers గురించి బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావన తీసుకురాలేదు. నాకు తెలిసి కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో కూడా వీటి గురించి వాళ్ళకొక సంక్షేమ నిధిని తీసుకువస్తామని చెప్పిన్రు కానీ బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావించకపోవడం చూస్తున్నాం. వాళ్ళ కోసం భవన

నిర్మాణ కార్మికుల గురించి ఏ విధంగా అయితే వాళ్ళకొక మనం వెల్ఫేర్ బోర్డ్ పెట్టామో, gig and platform workers గురించి కూడా ఒక ప్లాట్‌ఫార్మ్ పెట్టగలిగితే చాలా అద్భుతంగా ఉంటుంది, ఒకవేళ అది కూడా ఇబ్బందిగా ఉంటే, ప్రతి ఒక్క transaction లో ఒక 0.5 శాతమో, 0.25 శాతమో, ఎందుకంటే, transaction చాలా వేల సంఖ్యలో ప్రతిరోజు అవుతుంటాయి. దానిలో నుంచి ఒక సెస్ రూపంలో పెట్టినా కానీ వేల కోట్ల రూపాయలొచ్చి వాళ్ళ సంక్షేమానికి ప్రభుత్వం సులభంగా చర్యలు తీసుకోవచ్చనేది నా యొక్క భావన.

అదే విధంగా, ఫార్మాసిటీని ముచర్లలో పెట్టాం. దానిని వేరే రంగాలకు తరలించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందనేసి ఈ మధ్య వార్తలలో వింటున్నాం. దానిలో ముఖ్యంగా ఫార్మా ఇండస్ట్రీ వస్తుందని అంటే ఏ ప్రజలు కానీ, సర్పంచ్‌లు గానీ, మునిసిపాలిటీలల్లో కానీ ఎక్కడ కూడా పెట్టిపించని పరిస్థితి ఏర్పడుతుంది. ఇటీవల మన కొడంగల్‌లో కూడా ఈ ఫార్మాసిటీ ఏర్పాటు చేయడానికి సర్వే చేయడానికి అక్కడికి వెళ్ళిన అధికారులపైన కూడా ప్రజలు తిరగబడడం మనం పేపర్లలో చూశాం కాబట్టి, ఈ ముచ్చర్లలో మనం ఏర్పాటు చేయదలచుకున్న ఫార్మాసిటీని అదే విధంగా కొనసాగిస్తే, మన నగరం ఫార్మా ఇండస్ట్రీకి క్యాపిటల్ అని చెప్పుకునే ఊతమొస్తుందనేసి నేను భావిస్తున్నాను.

అదే విధంగా defunct State and Union Government Properties విషయంలో HMT, IDPL, HCL లాంటి అనేక ప్రభుత్వ సంస్థలు మన తెలంగాణలో ఉన్నాయి. వీటిని ముఖ్యమంత్రిగారు ఏ విధంగా అయితే కేంద్ర ప్రభుత్వంతోటి సాన్నిహిత్యంగా ఉండి అనేక వినతిపత్రాలు వాళ్ళకిస్తున్నారో, వీటిపైన కూడా ఇచ్చి ఇక్కడొక స్కిల్ సిటీని, మన HMT లాంటి ప్రాంతంలో స్కిల్ సిటీని తీసుకువస్తే ప్రజల మధ్యలోనే ఉండి, ప్రజలకు దగ్గరగా ఉండి, రవాణాకి సౌకర్యంగా, అదే విధంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాళ్ళకి అందుబాటులో ఉంటుంది అధ్యక్షా.

మన గౌరవ బీజేపీ సభ్యులు లేవనెత్తిన ఆదిలాబాద్‌లో రెండు వేల ఎకరాలకున్న సిసిఐ కూడా defunct అయిపోయింది. అక్కడ మనం పిపిపి మోడల్‌లో గానీ, లేదా ఇతరత్ర మోడల్‌లో దానిని మనం ముందుకు తీసుకురాగలిగితే అనేక ఉద్యోగాలు మనం కల్పించిన వారమవుతాం. కానీ, దానిపైన కూడా బడ్జెట్‌లో ఎటువంటి ప్రొవిజన్స్ పెట్టలేదు.

అదే విధంగా ఈరోజు small scale industries మన తెలంగాణ అభివృద్ధికి పట్టుగొమ్మలు. మనం పెద్ద పెద్ద పరిశ్రమల గురించి వేల కోట్లలో పెట్టుబడులు వస్తున్నాయని చెప్పుకుంటున్నాం కానీ, ఒక్క తెలంగాణ వాసులు, తెలంగాణ ప్రజలు పెట్టుకునే పరిశ్రమలకు ఏ రకంగా చేయూతనిస్తున్నాం అనేది చూడాలి. ఎందుకంటే, incentives రూపంలో 1,400 కోట్ల రూపాయలు గత సంవత్సరం పెడితే, ఈ సంవత్సరం కేవలం 500 కోట్ల రూపాయలకు దానిని తీసుకువచ్చాం. ఆ విధంగా చేస్తే ఇవాళ small scale industriesకి ఏ విధంగా చేయూత నివ్వగలుగుతామో మంత్రిగారు చెప్పగలగాలి.

వడ్డెర కమ్యూనిటీకి మనకి DMF ఫండ్ అని మనకు జనరేట్ అవుతుంటది, ఆ జనరేటెడ్ DMF ఫండ్ నుంచి మనం దయచేసి వాళ్ళ సంక్షేమానికి ఏర్పరచాలి. ఎందుకంటే, ప్రతి దగ్గర పెద్ద పెద్ద కంకర మెషీన్లు వచ్చేసి, ఇవాళ పెట్టుబడిదార్ల చేతిలోకి వారి చేతి వృత్తి వెళ్ళింది కాబట్టి, వాళ్ళకి కూడా చేయూతనివ్వాల్సిందిగా కోరుతున్నాను.

అదే విధంగా, కుమ్మర కమ్యూనిటీకి సంబంధించి వాళ్ళు తీసుకొచ్చే ప్రొడ్యూస్‌ను, చైనా నుంచో, గుజరాత్ నుంచో ఇంపోర్టు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనిని అధిగమించాలంటే, ఇవాళ మన ప్రభుత్వ పరంగా ఇండియన్ రైల్వేస్ వారు ప్రతి దగ్గర మట్టి టీ పాట్‌ను ఏ విధంగా తీసుకుంటుందో, మొత్తం తెలంగాణ ప్రభుత్వ కార్యాలయాలలో ఈ మట్టిపాత్రలని, మట్టికప్పులను ప్రోత్సాహించగలుగుతే వీళ్ళకి కూడా చేయూతనిచ్చిన వారమవుతాం.తద్వారా వాళ్ళ అభివృద్ధిలో భాగమవుతామనేసి మేము భావిస్తున్నాము.

అదే విధంగా, ఇవాళ look east policy ఏదైతే, ఇంతకుముందున్న కేటీఆర్‌గారి ఆధ్వర్యంలో ఈ పాలసీ

తీసుకువచ్చావో, వాటినన్నింటినీ ఎక్కడికక్కడనే ఆగిపోయినపరిస్థితులున్నాయి. కాబట్టి, దయచేసి వాటిపైన కూడా దృష్టి సారించాలి. ఎందుకంటే, గచ్చిబౌలి మొత్తం traffic congestion area అవుతోంది. వేడ్చల్ ప్రాంతంలో, మల్కాజ్‌గిరి ప్రాంతంలో ఈ పాలసీని పెట్ట గలిగితే వాటికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అక్కడ కూడా భవనాలు కట్టడానికి కూడా ఏ రకమైన ఫండ్ దీనిలో ప్రతిపాదించినట్లు లేదు. కాబట్టి గౌరవ మంత్రిగారికి మీ ద్వారా తెలియజేయడమేమనగా, దయచేసి దానిపైన కూడా మనం చూడాలి. ఇంకొకటేమి టంటే, మనం ప్రతి ఒక MNC ఇక్కడ మన దగ్గరున్నాయి. వీళ్ళకు CSR ఫండ్ అనేది Government of India Taxation ప్రకారంగా ఇవ్వాల్సి ఉంటుంది. చాలా వరకు కంపెనీలు Indian Oil Company, NMDC, మన దగ్గర పెద్దయెత్తున వ్యాపారం చేస్తున్నాయి కానీ, వాళ్ళు తీసుకెళ్ళి కేంద్ర ప్రభుత్వం చెప్పిన దగ్గర ఆ ఫండ్‌ని ఉపయోగిస్తున్నారు. నేను మంత్రిగారికి ఏమి కోరుతున్నానంటే, ఈ CSR ఫండ్‌ను కూడా ట్యాప్ చేసే విధంగా చేయాలి. ఎందుకంటే, కొన్ని వెనుకబడిన నియోజక వర్గాలకి ఆ CSR ఫండ్ ద్వారా కూడా అభివృద్ధి చేసుకునే విధంగా ముందుకు వెళ్ళవచ్చని నా సూచన.

అదే విధంగా, ఇవాళ GMR Airport లో 13 శాతం మన పెట్టుబడులు, మనం భూములిచ్చిన విధానం ఉంది. వాళ్ళు ఏ రకంగా మనకు ఇన్‌కంని ఇస్తున్నారనేది ఎక్కడ కూడా పొందుపరచలేదు. వాళ్ళ విషయంలో ఇంకొకటి చెప్పదలచుకున్నాను. ఎమ్మెల్యేలకు గానీ ఎవరికీ గానీ ప్రొటోకాల్ విషయంలో.. వాళ్ళు చాలా విపరీతమైన.. వాళ్ళసలు పట్టించుకునేటట్లు కూడా లేరు. వారు చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారు. వాళ్ళు లాస్ట్ టైం నేను ట్రావెల్ చేసినప్పుడు, మా అమ్మగారికి knee operation అయ్యుండె, వాళ్ళకు నేనొక విన్నపం పంపించాను. ఒక wheel chair అరేంజ్‌మెంట్ చేయండని విన్నపం పంపించాను. వాళ్ళప్పుడు సరే సార్ మీరు దగ్గరకు రాగానే చెప్పండన్నారు. ఎయిర్‌పోర్టు దగ్గరకు రాగానే వారికి ఫోన్ చేస్తే, వాళ్ళు మీరెక్కడున్నారంటే ఫలానా గేట్ దగ్గరున్నామని చెబితే మీరు సెక్యూరిటీ క్లియర్ అయ్యాక రండని అంత నిర్లక్ష్యంగా జవాబు ఇవ్వడం నేను సభ దృష్టికి తీసుకు వస్తున్నాను అధ్యక్షా. ఇటువంటివి జరగకుండా చూడవల సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే, ఎమ్మెల్యేల పెట్టుబడి GMR Airport లో ఉంది, మన ఎమ్మెల్యేలనే ప్రొటోకాల్ పరంగా నిర్లక్ష్యం చేస్తే బాగుండదనేసి నేను ఈ విధంగా కోరుకుంటున్నాను.ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అధ్యక్షా.

6.20 సా. | శ్రీ ఆది శ్రీనివాస్ (వేములవాడ):- అధ్యక్షా, ఈ రోజు వాణిజ్య శాఖకు సంబంధించిన అంశంపైన చర్చకు ఫండ్ అవకాశం ఇచ్చినందుకు మీకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వాణిజ్య శాఖపై సరైన శ్రద్ధ పెట్టకపోవడం వల్ల, కొందరు డీలర్లు రాష్ట్రానికి రావలసినటువంటి రెవెన్యూను రాకుండా చేసిన విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ప్రధానంగా ఇతర రాష్ట్రాల డీలర్లతోటి కుమ్మక్కై, మన రాష్ట్రానికి రావలసినటువంటి న్యాయమైనటువంటి రెవెన్యూను రాకుండా చేసినటువంటి అంశం పై కాంగ్రెసు పార్టీ అధికారంలోకి రాగానే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు దృష్టిపెట్టారు. రాష్ట్రం అప్పుల కుప్పగా మారిన ఈ తరుణంలో, రాష్ట్రానికి వచ్చేటువంటి రాబడిని, ఆదాయాన్ని పెంచడానికి రెవెన్యూ లీకేజీలపైన ప్రత్యేకమైన దృష్టి పెట్టి ఏ ఏ శాఖలలో లోపాలున్నాయేమో తెలుసుకుంటూ ఆయా శాఖలపైన ఒక విచారణకు ఈ ప్రభుత్వం ఆదేశించింది.

గత ప్రభుత్వంలో జరిగినటువంటి దుర్వినియోగాన్ని ఈ సభలో ఒక సారి చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. సాధారణంగా ఒక రాష్ట్రంలోని డీలర్లు మరో రాష్ట్రంలోని డీలర్లకు ఏదైనా వస్తువును అమ్మినపుడు, ఈ వస్తువులపై ఐజిఎస్‌టిని (ఇంటిగ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్) కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తుంది. ఆ రెండు రాష్ట్రాలు కూడా చెరో 50 శాతం పంపిణీ చేయాల్సి ఉంటుంది. కానీ గత ప్రభుత్వ హయాంలో కొందరు డీలర్లు సుమారు 18 శాతం గూడ్స్ ట్యాక్స్ వచ్చే ఇత్తడి, రాగి, ఇనుములాంటివి ఇతర రాష్ట్రాలకు అమ్మినట్టుగా తప్పుడు ఇన్‌వాయిస్

సృష్టించి, సుమారు రూ.1000 కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను ఐజిఎస్‌టిలో కొల్లగొట్టారనే మాటను వినడం జరిగింది.

డీలర్లు తాము అమ్మిన వస్తువులకు జిఎస్‌టిఆర్-1ను, అమ్మకాల తదుపరి జిఎస్‌టిఆర్-3బిని రిటర్న్స్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. వస్తువు కొన్నటువంటి ఇతర రాష్ట్ర డీలర్లు జిఎస్‌టిఆర్-1ను సమర్పించాల్సి ఉంటుంది. వస్తువును అమ్మిన డీలరు జిఎస్‌టిఆర్-1, జిఎస్‌టిఆర్-3బిని సమర్పిస్తే వారు చెల్లించిన జిఎస్‌టిఆర్‌లు వెళ్లడవుతాయి. కానీ ఇక్కడ డీలర్లు వస్తువును ఇతర రాష్ట్రాలకు అమ్మినట్లు జిఎస్‌టిఆర్-1 మాత్రమే ఫైల్ చేసి దాని ఆధారంగా ఒక ఇన్‌వాయిస్‌ను సృష్టించిట్లు మనకు కనిపిస్తాపుంది. దీని ఆధారంగా ఇతర రాష్ట్రంలోని డీలర్లు కొనుగోలు చేసిన వస్తువును జిఎస్‌టిఆర్-2 ద్వారా జిఎస్‌టి-3 ని అక్కడ ఫైల్ చేసుకొని ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటిసి)ని క్లియర్ చేసుకుని ఇరువురు కూడా పంచుకునే క్రమంలో మన రాష్ట్రానికి రావలసినటువంటి ఆదాయం రాకుండా జరిగింది.

ఇక్కడ డీలర్లు ఒకవేళ మన దగ్గర జిఎస్‌టిఆర్-3బిని సమర్పించినట్లయితే ఇరు రాష్ట్రాలకు సంబంధించినటువంటి క్రయవిక్రయాల పైన మన రాష్ట్రానికి రాబడి వస్తుండేది. కానీ ఇక్కడ జరిగిన మోసం ఏంటంటే, గత ప్రభుత్వ హయాంలో వారు పట్టించుకోక పోవడం వల్ల, అసలు భౌతికంగా ఒక వస్తువు ఈ రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రానికి రవాణా జరగకుండానే బిల్లు పేమెంటు జరిగి తప్పుడు ఇన్‌వాయిస్ సృష్టించి ఇన్‌పుట్ సబ్సిడీని వారు వాడుకునేవారు, దీనితో మన రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగింది అధ్యక్షా.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు ఈ ఇన్‌పుట్ సబ్సిడీపై ప్రత్యేకమైన దృష్టిపెట్టింది. మన రాష్ట్రానికి రావలసినటువంటి ఆదాయంపై లీకేజీలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయా అని దృష్టి పెట్టినపుడు, కొన్ని వందల డీలర్లకు సంబంధించిన కంపెనీలు నకిలీవని తేలింది. ఆ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని విచారణ చేపట్టినపుడు దాదాపు 74 కేసుల్లో రూ. 1000 కోట్లకు పైగా నష్టం జరిగినట్లుగా ఈ ప్రభుత్వం గుర్తించింది.

గత ప్రభుత్వం ఉదాసీనత వైఖరితో ఆదాయ పన్ను శాఖను పట్టించుకోక రిటర్న్స్ ఫైలింగ్ కానీ, జిఎస్‌టికి ఆడిటింగ్‌పై కానీ ఏవిధమైన చర్యలు తీసుకోలేదు. గత ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం వల్ల జరిగిన నష్టాన్ని ఈ ప్రభుత్వం గుర్తించి, రిటర్న్స్ ఫైలింగ్ పైన ప్రత్యేక దృష్టి పెడితే, గతంలో 72 శాతం రిటర్న్స్ ఫైలింగ్ ఉంటే, ఇప్పుడు ఆ ఫైలింగ్ 80 శాతం వరకు పెరిగి, రెవెన్యూ వసూళ్ళకు అవకాశం కల్పించిందని ఈ సందర్భంగా తెలియ జేస్తున్నాను.

గత ప్రభుత్వంలో అసలు జిఎస్‌టి ఆడిట్ జరగలేదు. ఎనిమిది సంవత్సరాలుగా ఆడిట్ జరగకపోవడం వల్ల మన రాష్ట్రానికి రావలసిన రాబడి ఆగిపోయింది. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జిఎస్‌టి ఆడిటింగ్, రిటర్న్స్ ఫైలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకుంది. ఇప్పటివరకు పన్ను బకాయిలు, పన్ను ఎగవేత జరిగిన దానిపైన ఆడిట్ జరిపి, నిర్ధారణ జరుపడం వల్ల మన రాష్ట్రానికి ఆదాయం పెరగడానికి అవకాశం ఉండి, రిటర్న్స్ ఫైల్ ఇంతకు ముందు చెప్పినట్లుగా 72 శాతం నుంచి మనం 80 శాతానికి పోగలిగాము.

గత సంవత్సరం జూన్ నెలలో రిటర్న్స్ ఫైలింగ్ 77 శాతం ఉంటే, ఈసారి 82 శాతం, గత ఏప్రిల్ నెలలో ఫైలింగ్ 72 శాతం ఉంటే ఇప్పుడు 80 శాతం ఉంది. ప్రభుత్వం ఒత్తిడి మేరకు వ్యాపారులు డీలర్లు అందరూ కూడా ఈసారి రిటర్న్స్ ఫైల్ చేయడం జరుగుతుంది.

దీనితోపాటూ వాహనాల తనిఖీలు... అసలు గత ప్రభుత్వంలో వాహనాల తనిఖీలు ఎక్కడా కూడా జరగలేదు. జిఎస్‌టిని అమలుచేయగానే ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులను ఉపసంహరించుకోవడం వల్ల మధ్య దళారులకు, డీలర్లకు పన్ను ఎగవేతకు అవకాశం వచ్చింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెవెన్యూ లీకేజీలన్నీ అరికట్టడం, వాహనాల తనిఖీలను చేయడం వల్ల నిరంతరం మోసం

జరగకుండా అడ్డుకట్టువేయడం జరిగింది. దానితో వే బిల్లు లేకుండా వాహనం పోవడానికి ఎవరూ సాహసం చేయడానికి ఆస్కారం లేకుండా పోయింది. ప్రతీరోజూ 24 గంటలూ, 24/7 అనేక టీంలను ఏర్పాటు చేసి అక్రమాలకు చెక్ పెట్టడం వల్ల ఇక్కడ ఈసారి ఆదాయం కూడా పెరుగుతుంది అధ్యక్షా.

గత సంవత్సరంతో పోలిస్తే 2024-25 మొదటి త్రైమాసికంలోనే గణనీయమైన ప్రగతిని సాధించామనే మాటను, ఆ అంకెలను మీకు చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. రాష్ట్రప్రభుత్వ ఆదాయంలో 63 శాతం వాటాతో వాణిజ్య పన్నుల శాఖ సింహభాగంలో ఉండి, ఈ ఆర్థిక సంవత్సరం రూ. 85,112/- కోట్ల వ్యయంతో ముందుకు పోవాలనే లక్ష్యంతో ఉంది.

ఈ గ్రోత్‌తో ముందుకు పోతున్న తరుణంలో గౌరవ ముఖ్యమంత్రిగారు కానీ, వాణిజ్య శాఖా మాత్యులు తీసుకున్న చర్యలతో మొదటి మూడు మాసాల్లో పదకొండు వందల కోట్ల రూపాయలు ఆదాయం ప్రభుత్వం సమకూర్చడం జరిగింది.

రిటర్న్స్‌కి సంబంధించి గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికీ ఉన్న తేడా, గత ప్రభుత్వ హయాంలో 68 శాతం మాత్రమే రిటర్న్స్ దాఖలు అయితే ఈ ప్రభుత్వంలో ఇప్పటికీ 82 శాతానికి పెరిగింది. ఏప్రిల్ ఒక్కటే నెలలో రికార్డు స్థాయిలో రూ. 4045 కోట్ల జిఎస్‌టి ఆదాయం రావడం జరిగింది.

అంటే ఆడంబరాలకు పోకుండా ఈ రాష్ట్రప్రభుత్వం పేద ప్రజల సంపదను మళ్ళీ తిరిగి ప్రజలకు అందించడమే లక్ష్యంగా పెట్టుకుని అందుకు అనుగుణమైన చర్యలు చేపట్టడం వల్లనే మొన్న ఏప్రిల్ ఒక్క నెలలోనే నాలుగువేల నలభైఐదు కోట్ల రూపాయల జిఎస్‌టి ఆదాయం కూడా రావడం జరిగిందని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

6.30 సా. అధ్యక్షా, గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి, జరిగినటువంటి కార్యక్రమాలను, అక్రమాలను మన ప్రభుత్వం గుర్తించి దిద్దుబాటు చర్యలను చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను. జీఎస్టీ అమలు మొదలైనప్పటి నుండి కూడా తనిఖీలు మరియు ఆడిట్లు చేపట్టడం వలన, పన్ను ఎగవేత విధానం నిర్వీర్యమయిపోయింది. ఐజీఎస్టీకి సంబంధించి కేంద్రం వసూలు చేస్తుంది. రాష్ట్రప్రభుత్వం వసూలు చేసే జీఎస్టీలో కూడా అక్రమాలను అరికట్టే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. ఐజీఎస్టీలో వసూలైన భాగంలో యాభై శాతం కేంద్రం రాష్ట్రానికి ఇచ్చే లావాదేవీలకు సంబంధించిన రిటర్న్స్‌లను సమర్పించారా, లేదా అని తెలుసుకోవడానికి మాడ్యూలు కూడా గత ప్రభుత్వంలో లేకపోవడం వల్ల అక్రమార్కులు ఇదే అవకాశంగా తీసుకుని అవినీతి, అక్రమాలకు తెర లేపారని నేను ఈ సందర్భంగా తెలియజేస్తూ, దానిని దృష్టిలో పెట్టుకుని, జీఎస్టీ రిజిస్ట్రేషన్ల విషయంలో మోసగిస్తున్న వారిని గుర్తిస్తే, రూ. 1,048 కోట్లు గత ప్రభుత్వంలో రాకుండా ఉన్నటువంటి విషయాన్ని మన ప్రభుత్వం గుర్తించడం జరిగింది అధ్యక్షా. త్వరలోనే ఈ ప్రభుత్వం వారి పైన తగు చర్యలు తీసుకుని, బకాయిలను వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నదని తెలియజేస్తున్నాను.

గత ప్రభుత్వ హయాంలో ప్రధానంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని తప్పుడు దోవలో వాడుకుని కొంతమంది తమ స్వలాభానికి డేటా మార్పింగ్ చేయడం జరిగింది అధ్యక్షా. దీనిని మన ప్రభుత్వం కనుక్కొని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడానికి ఇన్వెస్టిగేషన్ మొదలుపెట్టడం జరిగింది. ఈ చర్యలన్నిటి వలన 2023-24లో 19 శాతం ఎస్జీఎస్టీ రాబట్టడంలో వృద్ధి సాధించడం జరిగింది. ఇదే స్ఫూర్తితో ఈ ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని సాధించడానికి వాణిజ్య పన్నుల శాఖ పనిచేస్తున్నది. ఎందుకంటే ప్రభుత్వ ఆదాయంలో 63 శాతం, సింహభాగం కలిగిఉన్నటువంటి వాణిజ్య పన్నుల్లో ఎవరైతే పన్నులు ఎగవేస్తున్నారో వారి పైన ఈ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని తీసుకువస్తుంది. రూ. 80,112 కోట్లు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది కాబట్టి ఈ విషయంలో

రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు పోతుందని అనే మాటను ఈ సందర్భంగా తెలియజేస్తూ, గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా ఈరోజు మనం ఈ అంకెల ద్వారా చూడగలము. రాబోయే రోజుల్లో కూడా, గతంలో లాగా కాకుండా, పన్ను ఎగవేత దారుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. పేద ప్రజలు చెల్లించే పన్నులను తిరిగి పేద ప్రజలకు చెందే విషయంలో, మధ్యలో ఈ అక్రమదారులపాలు కాకుండా బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు చెబుతూ, ముగిస్తున్నాను. నమస్కారం.

డా. జె. రాంచందర్ నాయక్ (డోర్నకల్):- థ్యాంక్యూ, స్పీకర్ సార్. కోటి రతనాల వీణ నా తెలంగాణ అన్న దాశరథికృష్ణమాచార్యులు మాటను తొలి దశ ఉద్యమంలో, అదే విధంగా మలి దశ తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది యువత, మేధావులు అన్ని సామాజికవర్గాల వాళ్లు స్ఫూర్తిగా తీసుకుని, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోవాలనే పోరాటం చేసి, తెలంగాణాను సాధించుకున్నాము. అలా తెచ్చుకున్న తెలంగాణాకు ఆరోజు సాగర తీరంలో మానవహారంలో ఏ టిఆర్ఎస్ కార్యకర్తా పాల్గొనలేదు అధ్యక్షా. కేవలం ఉద్యోగసంఘాలు, ఉద్యమ నాయకులు పాల్గొనడం జరిగింది. కేసీఆర్‌గారు దిల్లీలో టీవీల నుండి పర్యవేక్షించారు అధ్యక్షా. ఈ సమాజం అంతా దానిని గమనించింది. అదే విధంగా పార్లమెంటు హాల్‌లో కూడా ఆరోజు పెప్పర్ స్ప్రేతో ఆంధ్రావాళ్లు మన తెలంగాణ సభ్యుల మీద దాడి చేస్తుంటే కూడా ఈ నాయకులు ఆరోజు లేరు అధ్యక్షా. అలాంటిది తెలంగాణాను మేమే తెచ్చామని చెప్పి, కావలా కుక్కలాగా ఉంటామని ఆ నాయకుడు ఈ రాష్ట్రాన్ని సిరిసంపదల రాష్ట్రంగా, బంగారు తెలంగాణాగా మారుస్తానంటే కూడా ప్రజలు నమ్మారు అధ్యక్షా. ఇదంతా చూస్తుంటే, పరవస్తు చిన్నయ సూరిగారు చెప్పిన ఒక కథ గుర్తుకొస్తోంది అధ్యక్షా.

ఒక కొంగ ఒంటి కాలిమీద జపం చేస్తుంటే అక్కడ ఉన్న చేపలు, చెరువులో ఉండే ఇతర జీవాలన్నీ నమ్ముతాయి అధ్యక్షా, ఈ కొంగ నిజంగానే మారిపోయిందని. ఆ తరువాత కొంతవాటితో మిమ్మల్ని ఇంకా మంచి చెరువు, దీని కంటే పెద్ద చెరువులోకి తీసుకువెళతానని ఒక్కొక్క చేపను తీసుకెళ్లి, మింగినట్లు, ఉద్యమంలో విద్యార్థులను మింగిన్రు, తరువాత అన్ని సామాజికవర్గాలను మోసం చేసే కార్యక్రమం చేపట్టారు అధ్యక్షా. అదే విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వారి స్వార్థ రాజకీయాల కోసం ప్రజాస్వామ్య విలువలను తుంగలోతొక్కి, రాజ్యాంగ విలువల్ని కూడా తుంగలోతొక్కి ఎన్నో కుట్రలు చేసిన సందర్భాలు అనేకం మనం చూశాము. మొత్తం తెలంగాణ రాష్ట్ర నిధులను కొల్లగొట్టి, రాష్ట్రాన్ని ఒక అప్పుల రాష్ట్రంగా, ఒక నిరుద్యోగ రాష్ట్రంగా, అదే విధంగా మహిళల పై అఘాయిత్యాల రాష్ట్రంగా చేశారు. మేము నిజాలు చెబుతున్నాము అధ్యక్షా. వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారు. నేను వాస్తవాలు చెబుతున్నాను. వాళ్లు కొంచెం సంయమనం పాటించాలి. నిజాలు కొంచెం కఠోరంగానే ఉంటాయి అధ్యక్షా. రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా, ఒక నిరుద్యోగ తెలంగాణాగా, ఒక ఆత్మహత్యల తెలంగాణాగా, ఒక తాగుబోతుల తెలంగాణాగా, మహిళలపై అఘాయిత్యాల తెలంగాణగా, నేరాల, ఘోరాల తెలంగాణగా మార్చారు అధ్యక్షా. అదే విధంగా ఒక నయా నిజాంని తలపించే విధంగా ఒక నిరంకుశ, నియంత పాలనను గత పది సంవత్సరాలలో మనం చూశాం అధ్యక్షా. ఎన్నో వందల హామీలు గుమ్మరించారు. ప్రజలకు ఎన్నో ఆశలు చూపించారు. మరి గద్దెనెక్కిన తరువాత ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదు. వందల హామీలు . .

(అంతరాయం)

అధ్యక్షా, మేమిచ్చింది ఆరు హామీలే. కాని వాళ్లు వందల హామీలు విస్మరించిన్రు. అవన్నీ మరిచిపోయిన సంగతి ఈ రాష్ట్ర ప్రజలు చూస్తా ఉన్నారు. దళితుడిని సీఎం చేస్తామన్నారు. దళితుడైన ఉప ముఖ్యమంత్రిని రాత్రికి రాత్రే బర్తరఫ్ చేసిన పరిస్థితి మనం చూసినం. అధ్యక్షా, నాకు ఇచ్చిన సమయంలో కంప్లీట్ చేస్తాను. వారి

విధానాలు చూస్తే దొంగే, దొంగా దొంగా అని అరిచినట్లు మనకు కనబడతా ఉంది. క్లుప్తంగా చెప్పి, నేను ముగిస్తాను అధ్యక్షా.

ఒక పుస్తకంలో నేను చదివాను అధ్యక్షా– ప్రజలను కనుక మనం కన్విన్స్ చేయలేకపోతే, కన్ఫ్యూజ్ చేయాలని చెప్పారు. కేసీఆర్‌గారు గత పది సంవత్సరాలలో ప్రజల్ని కన్విన్స్ చేయలేక, నిధులన్నీ దారి మళ్లినాయి కాబట్టి, కన్ఫ్యూజ్ చేసే కార్యక్రమం మొదలుపెట్టారు అధ్యక్షా. అందులో భాగంగానే ధరణి సమస్యలు, అదే విధంగా వృద్ధాప్య పింఛన్లు తీసివేయడం, నిరుద్యోగ యువతను మోసం చేయడం నియామకాల పేరుతో, కోర్టు కేసుల ద్వారా వివాదాలు పెట్టేసి, ఇలా చాలా రకాల పరిస్థితులు తెచ్చారు. ఈరోజుకి అన్ని శాఖల్లో ఎన్నో సమస్యలు గుట్టలుగుట్టలుగా పేరుకుపోయి, ఈ రోజు మంత్రులు కావచ్చు, ఎమ్మెల్యేలు కావచ్చు, గ్రామాల్లో తిరుగుతుంటే వేలాదిమంది వినతి పత్రాలు మాకు సమర్పిస్తున్నారు అధ్యక్షా. గతంలో వారి నాయకులను ప్రజలు ఎవరన్నా వినతి పత్రాలతో వెళ్లి, కలిశారా అధ్యక్షా? స్వేచ్ఛ ఇవ్వలేదు. ఎందుకంటే ఎమ్మెల్యేలు పోయి, ముఖ్యమంత్రికి చెప్పేది లేదు, మంత్రులకు చెప్పే పరిస్థితి లేదు. కాబట్టి ఈ ఎమ్మెల్యేలకు చెప్పుకున్నా లాభం లేదని ఈ ప్రజలు మనసులోనే వారి బాధలను చంపుకున్నారు అధ్యక్షా.

ఇప్పుడు రాష్ట్రంలో అధ్యక్షా, మా ముఖ్యమంత్రి వర్యులు రేవంత్‌రెడ్డి గారు ఒక ప్రజాస్వామిక పాలనను ప్రజలకు అందిస్తున్నారు. అదే విధంగా ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ విలువలను కాపాడడంలో భాగంగానే ఈరోజు అందరికీ ఒక స్వేచ్ఛాపూరితమైన పాలనను మనందరికీ అందిస్తున్నారు అధ్యక్షా. అందులో భాగంగానే గత మూడు రోజుల నుండి జరుగుతున్న ఈ సమావేశాల్లో దయ్యాలే వేదాలు వల్లిస్తున్నాయి. మేము యాభై మంది నూతన సభ్యులం ఉన్నాము. అన్నీ గమనిస్తున్నాము, ప్రజలు కూడా టీవీల ద్వారా వీక్షిస్తున్నారు. టిఆర్ఎస్ నాయకులు చెప్పే పరిస్థితి చూస్తే, వెయ్యి రూపాయలు అప్పు చేసిన ఒక వ్యక్తి, తన పక్కన ఉన్న పిల్లవాడిని జాతరకు తీసుకెళ్లి, పది రూపాయల పీచు మిఠాయి తినిపిస్తాడు. అది చూడ్డానికి ఇంత పెద్దగుంటది. ఆ పీచు మిఠాయితో ఆకలి తీరదు, కడుపు నిండదు. ఆ విధంగా వీళ్లు జిల్లాకొక కలెక్టరాఫీసు, ప్రగతి భవన్, సెక్రటేరియట్ కట్టించి మేము తెలంగాణ రాష్ట్రంలో ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. కాని అధ్యక్షా, ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ నాయకుల ఆస్తులు ఏముండె, ఈరోజు వారి ఆస్తుల పరిస్థితి ఏంది, తెలంగాణ ప్రజానీకానికి తెలవదా అధ్యక్షా? ఒక్కసారి ఆలోచించండి. పది సంవత్సరాల్లో తన స్వంత పార్టీలో సర్పంచ్‌లుగాని, ఎంపిటీసీలుగాని, కాంట్రాక్టులుగాని, వారు చేసిన పనులకు ఇప్పటిదాకా బిల్లులు చెల్లించక, స్వంత పార్టీ మనుషులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో చూసినాము అధ్యక్షా.

6.40 సా. గత పది సంవత్సరాలలో సర్వశిక్షా అభియాన్, హోంగార్డ్సు, కాంట్రాక్ట్ జాబ్స్ చేస్తున్న వశుమిత్రలో, గెస్ట్ లెక్చరర్స్, కాంట్రాక్ట్ లెక్చరర్స్, సింగరేణీలో ఔట్ సోర్సింగ్‌లో చేస్తున్నవారు, విఆర్ఓలను ఇబ్బంది పెట్టిన విషయం తెలియదా, కాంట్రాక్ట్ ఉద్యోగాలే ఉండవని చెప్పిన నాయకుడు కాంట్రాక్ట్ ఉద్యోగాలను తొలగించే విధంగా కుట్రలు చేసారు. వారి వయో పరిమితి ముగియడం వల్ల వారు ఎటువంటి పరీక్షలు రాయడానికి లేకుండా పోయింది. వారు చాలీచాలని జీతాలతో గత పది సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతున్న పరిస్థితులను మనం రాష్ట్రంలో చూడడం జరిగింది. ఇప్పుడేమంటారంటే అందుకే కదా మమ్మల్ని పక్కన కూర్చోబెట్టారు, మీరు చెయ్యండి అని అంటున్నారు. ఆర్థిక వ్యవస్థ మొత్తం దెబ్బకొట్టిన తరువాత ఏ విధంగా చేస్తామని వారు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఆరోజు ఏ శాఖలో చూసినా, హరీష్ రావుగారు, గోపాల్ రావుగారు, దయాకర్‌రావుగారు, ప్రభాకర్‌రావు గారు, సంతోష్‌రావుగారు, కేటిఆర్ గారు, చంద్రశేఖర్ రావుగారు కనిపించారు. కానీ ఇప్పుడు నడుస్తున్న పాలనలో మేము స్వేచ్ఛగా ఎస్సీ, ఎస్టీలు, బీసీలు రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో సోనియమ్మ, రాహుల్ గాంధీ గారి

ఆశీస్సులతో పాలనను కొనసాగిస్తున్నాము. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం విడిపోక ముందు సమైక్య రాష్ట్రంలో....., ఎక్సైజ్ పాలసీ విషయానికి వస్తున్నాను అధ్యక్షా.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, సమైక్య రాష్ట్రంలోని తెలంగాణలో 684 బార్లు, 2216 మద్యం దుకాణాలుండేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే 1180 బార్లు అంటే దాదాపు 600 బార్ల షాపులను పెంచడం జరిగింది. 2620 మద్యం దుకాణాలను పెంచడం జరిగింది. 550 షాపులను పెంచడం జరిగింది. ఈ రాష్ట్రంలో ప్రజలను త్రాగుబోతులను చేస్తారా, వారి కడుపు కొడతారా అని నిన్న హరీష్ రావు గారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే రెండింతలు బెల్టు షాపులు పెంచిన వారే ఈరోజు మాట్లాడుతున్నారు. ఏ కిరాణం షాపుకు వెళ్లినా మద్యం దొరికే పరిస్థితికి తీసుకెళ్లారు. తెలంగాణలో నిరుపేద అమాయక ప్రజలు త్రాగుబోతులై చిన్న వయస్సులో వారి శక్తిసామర్థ్యాలు తగ్గిపోయి ప్రమాదాలలో చనిపోతున్నారు, అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది వారు చేసిన పాపం కాదా అధ్యక్షా?

అదే విధంగా గత ప్రభుత్వంలో సొంత బంధువులకు, అనుచరులకు గతంలో నవాబులు ఇనాములు ఇచ్చిన విధంగా వీరు ఎఫ్ఎల్ షాపులు, టానిక్, క్యూ, ఎంఎల్, మంచి మంచి లిక్కర్ షాపులను ఎక్సైజ్ శాఖకు ఎలాంటి లెక్కలు, టర్నోవర్లు చూపించకుండా, డ్యూటీ ఫ్రీ టైప్‌లో దాదాపు వందల షాపులు హైదరాబాదులో పెట్టించారు. ఇది వారి స్వార్థపూరితమైన పాలన కాదా అని అడుగుతున్నాను.

అదే విధంగా గతంలో తండాలలో, గూడెలలో చిన్న ఇంటిలో వారు త్రాగడం కోసం గుడుంబాను తయారు చేసుకునేవారు. వారిని పోలీస్ ఎక్సైజ్ శాఖ ద్వారా రీహాబిలిటేషన్ జీఓ నెం. 216, మార్చి 23,2017లో కుటుంబంలో రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని 600 కుటుంబాలను గుర్తించి కేవలం రూ. 123 కోట్లను మాత్రమే చెల్లించారు. ఆ తరువాత ఆ శాఖ వారు దాదాపు 15000 మందిని గుర్తిస్తే వారికి చెల్లింపులు లేక ఇబ్బందులు పడిన పరిస్థితిని చూడడం జరిగింది.

గత ప్రభుత్వం జీఓ నెం. 116 ద్వారా నీరా పాలసీని హుస్సేన్ సాగర్, నెక్లెస్ రోడ్డులో ఒక నీరా కేఫ్‌ను ఏర్పాటు చేశారు. దానిని వారి సొంత బంధువులకు లైఫ్ లాంగ్ శాశ్వత లీజ్ క్రింద ఇవ్వడం జరిగింది. దానిని రాష్ట్రమంతటా ఎందుకు అమలు చేయలేదని అడుగుతున్నాను.

అదే విధంగా డ్రగ్స్, హెరాయిన్, గంజాయి వంటి వాటిని ఈ హైదరాబాద్ నగరంలో 6వ తరగతి చదువుకుంటున్న చిన్న పిల్లలతో సహా చాక్లెట్ వంటి వివిధ రూపాలలో విచ్చల విడిగా దొరికేలా చేసి వారి జీవితాలు నాశనం అవుతుంటే, వీరు నామమాత్రంగా అకున్ సబర్వాల్ గారిని పోస్టింగ్ ఇచ్చి రాత్రికి రాత్రే సిన్సియర్ అధికారిని డ్యూటీ నుండి తొలగించిన కారణాలేమిటో తెలియ జేయాలని కోరుతున్నాను అధ్యక్షా.

హైదరాబాద్‌లోని చైత్ర అనే గిరిజన అమ్మాయి మీద అఘాయిత్యం జరిగిందంటే దానికి కారణం గంజాయి. ప్రియాంక అనే వెటర్నరీ డాక్టర్ చనిపోవడానికి కారణం డ్రగ్స్. అమాయకుల మహిళలపై హైదరాబాదులో అఘాయిత్యాలు జరగడానికి కారణం....., ఉదయం అక్బరుద్దీన్ సాబ్ మాట్లాడారు. పోలీస్ వ్యవస్థ కాదు, గత ప్రభుత్వంలో వీరు విచ్చల విడిగా అవి గ్రేటర్ హైదరాబాదులో ప్రవేశించేలా చేసిన వారి నిర్లక్ష్యమని తెలియజేస్తున్నాను.

ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అన్ని శాఖలలో జోన్ల వారీగా సెపరేట్ చేసి అన్ని విధాలుగా చూసుకున్న గత ప్రభుత్వం నెలకు మూడు వేల కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే ఎక్సైజ్ శాఖ ద్వారా ఈ రాష్ట్రానికి వస్తే రంగారెడ్డి జిల్లాలోనే రూ.900 కోట్ల ఆదాయం వస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఎక్సైజ్ శాఖ ఏం తప్పు, ఏం పాపం చేసింది. ఆ ఉద్యోగులు జూనియర్ అసిస్టెంట్స్, సీనియర్ అసిస్టెంట్స్, కానిస్టేబుల్స్, ఎస్ఐ, సిఐల నుండి డెప్యూటీ కమీషనర్ల వరకు ప్రమోషన్లు ఇచ్చి పోస్టింగ్ ఇవ్వని పరిస్థితి ఉంది అధ్యక్షా. వారు ఈ శాఖను పట్టించుకోలేదు. ఒక్క సోమేష్ కుమార్ గారు 6 శాఖలను నిర్వహిస్తు, ఈ ఎక్సైజ్ శాఖను ఒక నియంతలాగా, నయా రజ్వీ లాగా ఉద్యోగులను మనోవేదనకు గురిచేసిన దాఖలాలున్నాయి. ఇప్పటికైనా మా

ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వారి తప్పిదాలను ఒప్పుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలని, వారి వల్ల ఎక్సైజ్ శాఖ నుండి వచ్చే ఆదాయం మీదనే, వీరు జిల్లాల వారీగా మొదటి వారం మూడు జిల్లాలు, రెండవ వారం మూడు జిల్లాలు, మూడవ వారం మూడు జిల్లాలకు జీతభత్యాలిచ్చిన పరిస్థితికి తీసుకుపోయిన దుర్మార్గులు అధ్యక్షా, వీరు. రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి, ఆ పాపాన్ని వారు ఏ విధంగా కడుక్కుంటారో, భవిష్యత్తులో కూడా బుద్ధి చెప్పాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను. అధ్యక్షా.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి (హుజూరాబాద్):- అధ్యక్షా, మొదటిసారి అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు. మా నియోజకవర్గంలోని ప్రజలు చాలా మంది ఈరోజు నన్ను చూస్తుంటారు. దయచేసి మైకు కట్ చేయవద్దని కోరుతున్నాను. మంచిగా, అద్భుతంగా అందరికీ అర్థం అయ్యేలా మాట్లాడతాను. అధ్యక్షా కెమెరాను కూడా కొంచెం చూపించండి .

మిస్టర్ స్పీకర్:- దయచేసి బిఆర్ఎస్ నాయకులందరికీ, హరీష్ రావుగారికి, జగదీష్ రెడ్డిగారికి, కౌశిక్ రెడ్డిగారికి నా ముందు మూడు టెలివిజన్లు ఉన్నాయి. వీటిల్లో వచ్చేవే బయట ఉన్న టివీలలో కూడా వస్తాయి. మీరు ఆ విధంగా మాట్లాడకండి.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి :- అధ్యక్షా, బడ్జెట్ అనేది కేవలం అంకెల సమాహారం కాదు. అది మన విలువలు మరియు ఆశల వ్యక్తీకరణ అని బోల్డ్ లెటర్స్‌లో ఇదే బడ్జెట్ పద్దు నివేదికలో పొందుపరిచారు. ఈ వాక్యం నన్ను బాగా ఆకట్టుకుంది. ఎందుకంటే తెలంగాణ ప్రజల విలువలకు మీ ప్రభుత్వం పై పెట్టుకున్న ఆశలకు ఈ బడ్జెట్ ఏ మాత్రం స్థానం కల్పించలేకపోయారు. ఇది ఆశల బడ్జెట్ కానే కాదు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసే అడియాశల బడ్జెట్. మన విలువలకే కాదు, ప్రజల సమస్యలకు పరిష్కారం కూడా సరైన మార్గంలో చూపని బడ్జెట్ ఇది.

6.50 సా. అధ్యక్షా, నేను ఈ బడ్జెట్ చూసిన తరువాత ట్రాన్స్‌పోర్టుపై పోయినప్పుడు ఈ బడ్జెట్ బుక్‌లో మొత్తం వెతికాను. ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు ఇస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టోలో పెట్టడం జరిగింది. కనీసం రూ. 12 వేలు ఆటో డ్రైవర్లకు కోసం ఒక్క మాట కూడా బడ్జెట్ పుస్తకంలో పెట్టలేదు. పెట్టక పోయేసరికి వాస్తవంగా నా హుజూరాబాద్ జమ్మికుంట, ఇల్లందకుంట, కమ్లాపూర్, వీణవంకలో ఉన్న ఆటో అసోసియేషన్ వారందరూ వచ్చి నన్ను కలిసి, అన్నా, ఈ ఫ్రీ బస్సులు వచ్చినప్పటి నుండి మాకు చాలా ఇబ్బంది అవుతోంది.. కానీ, ఫ్రీ బస్సు కూడా..

(ఈ సందర్భంగా పలువురు అధికార పార్టీ సభ్యులు ఇంకా బస్సులు పెంచాలని మీరే కదా అంటున్నారు అని అనడం జరిగింది)

ఇవ్వండి అద్భుతమైన పథకం. ఇంకా బస్సులు పెంచండి. ఫ్రీ చేయండి. నో ప్రాబ్లమ్. ఎందుకు తొందర పడుతున్నావే. తొందర పడకు ఆగు. మస్తు మాట్లాడేది ఉంది. తొందర పడకు ఇంకా అద్భుతంగా ఫ్రీ బస్సులు పెంచాలని కోరుతున్నాను. కానీ, అదే విధంగా ఆటో కార్మికులను, ఆటో డ్రైవర్లను ఖచ్చితంగా వారిని కాపాడుకోవాల్సిన అవసరం మనపై ఉంది. ఈ రాష్ట్రంలో దాదాపు 6 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉన్నారు. దీనిలో 3 లక్షల మందికి సొంత ఆటోలు ఉన్నాయి. ఇంకా 3 లక్షల ఆటోలు రోజువారీ కిరాయికి తెచ్చుకుంటున్నారు. సొంత ఆటోలు ఉన్న వారికి ఈఎంఐ కట్టడానికి కూడా ఎల్లట్లేదు. కిరాయి తెచుకున్న వారికి కిరాయి కట్టే పరిస్థితి లేకుండా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, దయచేసి వారిపై కోపం లేకుండా వారికి వెంటనే న్యాయం చేయాలి. నెలకు రూ.10 వేలు కేటాయించాలని నేను తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

అదే విధంగా ఈ ప్రభుత్వంలో ఉన్న వారందరినీ అడుగుతున్నాను. ఆటో డ్రైవర్ల ఓట్లు మాత్రం కావాలి కానీ వారి పాట్లు మాత్రం అవసరం లేదా అని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈనాడు వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. దయచేసి ఆటో డ్రైవర్లకు

మద్దతుగానే ఖాకీ డ్రెస్ వేసుకున్నాను. మీరు మద్దతుగా లేకపోయినా, కేసీఆర్ గారి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా ఉంటామని ఈ సభ సాక్షిగా చెబుతున్నాను. దీనితోపాటు దాదాపు 59 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. వీరిలో ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ గారు ఉన్న కరీంనగర్ జిల్లాలో ఆరుగురు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇది వాస్తవం. కావాలంటే ఈ రిపోర్టు తమ ద్వారా వారికి పంపిస్తానని తెలుపుతున్నాను. I am not yielding.

శ్రీమతి దనసరి అనసూయ (ములుగు):- అధ్యక్షా, ఒక దిక్కు వారే బస్సులు పెంచాలని అంటారు. పల్లెటూర్లలో వాస్తవానికి చాలా గ్రామాలల్లో ఇంటర్నల్‌గా ఆటోలు నడుస్తున్నాయి. కాని, దూర గ్రామాల నుండి హైదరాబాద్, వరంగల్ వంటి దూర ప్రాంతాలకు మాత్రమే బస్సులు నడుస్తాయి. సార్ ఏదైనా సిటీలల్లో ఇబ్బంది ఉండవచ్చు. అది కూడా మా మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం టైం తీసుకొని చేసేది చేస్తాము. కానీ, ఆటోల కోసమే నేను పుట్టిన అంటారు. మళ్ళీ మీరే బస్సులు పెంచండి అని కూడా మీరే అంటారు. బస్సులు పెంచిన తరువాత ఒక్క ఆటో కూడా నడిచే పరిస్థితి ఉండదు కదా! మీ వైఖరి ఏంటో స్పష్టం చేయండి. మొత్తం ఆటోలను క్లోజ్ చేయాలని అనుకుంటే బాగా గల్లీ గల్లీకి ఒక బస్సు పెంచండని అయినా మాట్లాడండి. ఇందాక మినీ బస్సులు పెంచాలన్నారు. మినీ బస్సులు కూడా పెంచాలా అది కూడా చెప్పండి. కాబట్టి ఆటోవాళ్ళను, ఇతరులను రెచ్చగొట్టడం.., మరీ మహిళలకు ఏది ఇవ్వకూడదా? మహిళలకు ఫ్రీ బస్సు ఇవ్వడం మూలంగా మీకు ఎటువంటి నష్టం వచ్చింది? ఇస్తాము, ఇస్తాము. ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటాము. అది కాంగ్రెస్ వైఖరి. కాంగ్రెస్ ఖచ్చితంగా మడమ తిప్పకుండా, మాట తప్పకుండా ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాము. కాని, ఒకరోజు బస్సులు పెంచండి అంటారు. ఒకరోజు సపోర్టు అంటారు. ఒకరోజు ఆటోవాళ్ళను రెచ్చగొడతామని అంటారు. ఆటోవాళ్ళకు మీ హయాంలో ఫ్రీ ఇన్సూరెన్స్, అదేవిధంగా రోడ్డు మీద ఫ్రీగా తిరగడానికి కావాల్సిన సౌకర్యాలు ఎందుకు మీరు సహకరించలేదని నేను అంటున్నాను. కాబట్టి, రెచ్చగొట్టే మాటలు కాకుండా వారి సమస్యలు ఏమైనా ఉంటే మాట్లాడితే బాగుంటుంది. అదేవిధంగా బస్సుల పట్ల మీ వైఖరి కూడా స్పష్టం చేయండి. ఫ్రీ బస్సు పెట్టాలా వద్దా? పెట్టడం మూలంగా ఎందుకు కడుపు మండుతోంది? ఈనాడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా సౌకర్యాలు పెంచుతున్నాము. దానితో ప్రైవేట్ ఆసుపత్రులు నడవకుండా అవుతున్నాయి. అప్పుడు కూడా ప్రైవేట్ ఆసుపత్రుల కోసం బాధ పడతారా? మీలెక్క కొంతమందికే రైతు బంధు ఇచ్చి పేదవారికి కడుపు కొట్టినట్లు కాదు. పేదవారిని కూడా ఆదుకునే ప్రభుత్వం అన్ని వర్గాలను ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. కాబట్టి పదే పదే ద్వంద్వ వైఖరితో మాట్లాడకండి. మీ వైఖరేమిటో చెప్పండి. బస్సుల విషయంలో ఏంటో అదొక్కటి చెప్పండి.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి :- అధ్యక్షా, పాపం మంత్రి గారికి తెలియదు. దాదాపు ట్రాన్స్‌పోర్టులో ఉన్న ప్రతి డ్రైవర్‌కి మా కేసీఆర్ గారి నాయకత్వంలో 10 లక్షల మందికి రూ.5 లక్షల చొప్పున ఇన్సూరెన్స్ చేశాము. [8] *** రెండవది అంశం అధ్యక్షా. ఆటో డ్రైవర్లతో సహా చేశాము.

మిస్టర్ స్పీకర్ :- కౌశిక్ రెడ్డి గారూ, కౌశిక్ రెడ్డి గారూ..

శ్రీ ఆది శ్రీనివాస్ :- అధ్యక్షా, వారు నాలెడ్జ్ వరకు ఎందుకు పోతున్నారు? మంత్రి గారు మాట్లాడారు. వివరణ అడిగితే, వివరించాల్సింది పోయి [9] *** ఏంటి అధ్యక్షా వారు మాట్లాడింది? మహిళా మంత్రి అంటే, ఇంత చులకనగా మాట్లాడితే ఎట్లా?

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు వారి వారి స్థానంలో నిలబడి క్షమాపణ చెప్పాలని అన్నారు.)

మా మంత్రి గారు ఏమన్నారు? అధ్యక్షా, వారు ఆ మాటను వెనక్కి తీసుకొని మా మంత్రి గారికి క్షమాపణ చెప్పాలి. క్షమాపణ చెప్పాలి. మహిళా తల్లులందరికీ క్షమాపణ చెప్పాలి.

8*** "Expunged as ordered by the Chair"

9*** "Expunged as ordered by the Chair"

శ్రీమతి దనసరి అనసూయ:- అధ్యక్షా, ఆయనలాగా దురహంకారమైనటువంటి నాలెడ్జ్ లేదు సార్. నాకు నాలెడ్జ్ నాలెడ్జ్‌గానే ఉంది. సబ్జెక్ట్‌వారీగానే ఉంది. కానీ, ఆయనలాగా దురహంకారమైనటువంటి నాలెడ్జ్.. లేకపోతే ఓట్ల కోసం ఛస్తానని బ్లాక్‌మెయిల్ చేసే నాలెడ్జ్.. నాకు లేదు అధ్యక్షా. ఆటో డ్రైవర్లు అనేక మంది గత ప్రభుత్వంలో ఇబ్బంది పడ్డ మాట వాస్తవం. ఈనాడు మా పథకానికి ఆటో డ్రైవర్లను అడ్డు పెట్టడం కరెక్టు కాదు. ఇది మహిళల కోసం పెట్టిన పథకం. కాబట్టి, నీ దురహంకారపు మాటలు మానుకో కౌశిక్ రెడ్డి. నీలాంటి దుర్మార్గపు నాలెడ్జ్ నాకు లేదు. కరెక్టుగా ప్రజల కోసం ఆలోచించే నాలెడ్జ్ మాత్రమే నా దగ్గర ఉంది.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు వారి వారి స్థానాల్లో నిలబడి క్షమాపణ చెప్పాలని అన్నారు.)

మిస్టర్ స్పీకర్:- కౌశిక్ రెడ్డి గారు..

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి :- అధ్యక్షా, దయచేసి హౌస్‌ని ఆర్డర్‌లో పెట్టండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- కౌశిక్ రెడ్డి గారు,కౌశిక్ రెడ్డి గారు.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు వారి వారి స్థానాల్లో నిలబడి సభ్యులు శ్రీ పాడి కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలంటూ అంటూ నినదించసాగారు.)

మిస్టర్ స్పీకర్:- కౌశిక్ రెడ్డిగారు,కౌశిక్ రెడ్డిగారు..

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:- అధ్యక్షా, నేను అన్నదాంట్లో తప్పేమైనా ఉన్నదా?

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, కొత్త సభ్యులు. సరే, నేను కౌశిక్ రెడ్డి గారిని కోరుతున్నాను. ఒక గౌరవ మంత్రి గారిని ఆ విధంగా, దట్ టూ మహిళా మంత్రిగారిని ఆ విధంగా ఉద్దేశించి మాట్లాడటం సరి కాదు. సరి చేసుకోండి, విత్‌డ్రా చేసుకోండి, క్షమాపణ చెప్పండి. ఈ రోజు మేము ఎందుకు కోరుతున్నామంటే, సరే, మీరు ఏది చెప్తామనుకున్నారో ఫ్లో ఆఫ్ లాంగ్వేజ్‌లో చెప్పి ఉంటారు. దానిని సవరణ చేసుకోవాల్సిన బాధ్యత ఉంది. ఏం తప్పు చేసినా అంటే... అది బాధ్యత కాదు. దయచేసి, ఆ యువ మిత్రులను కోరుతున్నాను. తప్పకుండా.. అసెంబ్లీ సమావేశాలకు సంబంధించి మనం ఏ విధంగా మాట్లాడాలి? ఈ సభకు సంబంధించిన గౌరవాన్ని ఏ విధంగా కాపాడాలి? అనే విషయాల్లో వారి పక్కనున్న కేటీఆర్ గారు చెబితే బాగుంటుంది, పక్కనున్న గోపీనాథ్ గారు కూడా చెబితే బాగుంటుంది. అనుభవం ఉన్న మహిళలు, మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి గారు కూడా చెబితే బాగుంటుంది. కొత్త సభ్యులకు చెప్పాల్సిన ధర్మం కూడా మీపై ఉన్నదని మీ ద్వారా వారికి తెలుపుతున్నాను.

7.00 రా. **శ్రీ పాడి కౌశిక్ రెడ్డి**:- అధ్యక్షా పర్వాలేదు, మహిళా మంత్రిగారికి ఏమైనా బాధ కలిగించి ఉంటే I withdraw my words. సమాచార లోపమున్నదని నా ఆవేదన తెలియజేశాను. దీనితోపాటు అధ్యక్షా, ఇవాళ బస్సులు కూడా పెంచమని ఎందుకు చెబుతున్నామంటే మహిళలందరూ కూడా బస్సుల్లో నిలబడి కొట్టుకుంటున్నారు, ఇవి సోషల్ మీడియాలో వీడియోలు వస్తున్నాయి. వారు కంఫర్టబుల్‌గా ఉండాలనే ఉద్దేశంతో మహిళలకు అద్భుతమైన సౌకర్యం కలగాలనే గొప్ప ఉద్దేశంతో బస్సులు పెంచమని చెప్పాము. We are for buses. మహిళలకు ఫ్రీ బస్సులు ఇవ్వడానికి మాకేమీ అభ్యంతరం లేదు అధ్యక్షా. కానీ అదే విధంగా ఆటో కార్మికులను కూడా.. దయచేసి డ్రైవర్లను కూడా కాపాడుకోవాలనేది మా వాదన అధ్యక్షా. నా వాదనలో తప్పేమీ లేదు. కాబట్టి, దయచేసి ప్రభుత్వం కూడా ఆటో డ్రైవర్లను కూడా ఆదుకోవాలని నేను కోరుకుంటున్నాను.

అధ్యక్షా, దీనితో బాటు ఒక ముఖ్యమైన సబ్జెక్ట్ మాట్లాడదలచుకున్నాను. Automatic Fare Collection System అనేది ఆన్‌లైన్ టెండర్ చేయకుండా ఆఫ్‌లైన్ టెండర్ చేసి దాన్ని Chalo Mobility Private Limited అనే సంస్థకి ఇచ్చారు. దీనిలో నేను అడిగేది ఒక్కటే. 15.06.2024 రోజు బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నుంచి కొందరు నాయకులు దీని మీద ప్రశ్నించారు. ప్రశ్నిస్తే 16.06.2024 నాడు ఆర్టీసీ నుంచి రిప్లై వచ్చింది. వాళ్ళ PRO నుంచి ఏమని రిప్లై ఇచ్చారంటే 11.01.2024 న టెండర్లు కాల్

ఫర్ చేశామని, పార్టిసిపేట్ అయ్యారని, పార్టిసిపేట్ అయిన తరువాత 29.02.2024 ఈ టెండర్లు ఓపెన్ చేయకుండా క్యాన్సిల్ చేశామని చెప్పారు. అసలు టెండరులో ఏ కంపెనీలు పార్టిసిపేట్ అయ్యాయి, ఎందుకు కాల్‌ఫర్ చేశారు, ఎందుకు క్యాన్సిల్ చేయాల్సి వచ్చిందని మేము అడుగుతున్నాము. దీనితో పాటు బీహార్, అస్సాం, ఇండోర్, జబల్‌పూర్‌కి ఈ స్టడీ టూర్‌కి మా అధికారులు వెళ్లి వచ్చారని అదే రోజు ఇందులో క్రింద పేరాలో ఇచ్చారు. ఇచ్చిన తరువాత అధ్యక్షా, వీళ్ళు ప్రపోజల్ పంపించారు. 04.03.2024కి నెగోషియేషన్స్ కూడా అయిపోయాయి. అంటే కేవలం మూడు రోజుల్లోనే వీళ్ళు ఇన్ని రాష్ట్రాలు తిరిగి రావచ్చా అధ్యక్షా. వీళ్ళు ఏమన్నా అల్లావుద్దీన్ అద్భుత దీపాన్ని వాడుతున్నారా అధ్యక్షా.

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

ఎలా వెళ్తారు అధ్యక్షా. ఒక్కసారి మీరు ఆలోచన చేయండి. దాని తరువాత అధ్యక్షా, ఆర్‌టిఐ యాక్టులో మా మిత్రులు అడిగారు (ఈ సమయంలో సభకు ఒక జిరాక్స్ కాపీని చూపించారు) various study reports conducted by the Corporation Name and Designation of the Study Committee Members, places, sites, travelled itinerary of the travelled places. వంటివన్నీ ఆర్‌టిఐ యాక్ట్‌లో అడిగారు. అడిగిన తరువాత దానికి The requested information does not fall within my jurisdiction అని ఆర్టీసీ రిప్లై ఇచ్చింది (ఈ సమయంలో సభకు ఒక జిరాక్స్ కాపీని చూపించారు). దానికంటే ముందు రిపోర్టులోనే వాళ్ళు రిలీజ్ చేసిన ఈ లాస్ట్ పేరాలో ఏమని చెప్పారంటే ఇది మంత్రి గారికి కానీ, ఈ ప్రభుత్వానికి కానీ, ఎలాంటి సంబంధం లేదు, ఆర్‌టిసి బోర్డు చేసిందని చెప్పింది (ఈ సమయంలో సభకు ఒక జిరాక్స్ కాపీని చూపించారు). మరి ప్రభుత్వం దగ్గర సమాచారం లేదు, టిఎస్ఆర్టీసి దగ్గర సమాచారం లేకపోతే మరి ఎవరికి అంటగట్టారు అధ్యక్షా? దీనితోబాటు ఈ Chalo Mobility Pvt.Ltd. రోజు 30 లక్షల టికెట్లు అమ్ముడుపోతాయి. ఈ 30 లక్షల టికెట్ల మీద ఆ కంపెనీకి కమీషన్ వస్తుంది అధ్యక్షా. ఇందులో అందాజా 30 లక్షలు అని వేశారు. ఒక సారి 65లక్షలు టికెట్లు అమ్ముడు పోతాయని చెప్పి ఒక ప్రధాన పత్రికలో వచ్చింది (ఈ సమయంలో సభకు ఒక జిరాక్స్ కాపీని చూపించారు). అంటే ఈ వచ్చే కమీషన్ ఎవరి జేబులోకి పోతుంది అనేది ఖచ్చితంగా జవాబు చెప్పాల్సిన అవసరమున్నది. ఇంత పెద్ద ఆన్‌లైన్ టెండర్ అయినప్పుడు దీన్ని ఆఫ్‌లైన్ టెండర్ చెయ్యాల్సిన అవసరం ఏమొచ్చిందని జవాబు చెప్పాలి. ఆన్‌లైన్ టెండర్ చేసి ఉంటే గ్లోబల్లీ ఎన్నో కంపెనీలు దానిలో పార్టిసిపేట్ అయ్యేవి. ఆఫ్‌లైన్ టెండర్ చెయ్యాల్సిన అవసరం ఏమొచ్చింది? ఖచ్చితంగా దీని మీద ప్రభుత్వం జవాబు చెప్పాల్సిన అవసరం ఉంది.

దీనితోబాటు ఫ్లైయాష్‌కు సంబంధించి, ఫ్లైయాష్‌స్కామ్ అనేది.. మా కరీంనగర్ జిల్లాలో రామగుండం నియోజకవర్గం నుంచి వెళ్తుంది. దీన్ని ఫ్రీగా ఇస్తున్నారు, దానికేమి అభ్యంతరం లేదు. కానీ, చాలా మంది తెలియని వాళ్ళు ఏమని అడుగుతున్నారంటే అది ఫ్రీగా ఇస్తున్నారు కదా, మరి దానికి జిఎస్టీ బిల్లు ఉండదు, నువ్వు బిల్లు ఎట్లా అడుగుతున్నావు అని అడిగారు. నేను జీఎస్టీ బిల్లు అడగడం లేదు, దానికి వే టూ వే బిల్లు అడుగుతున్నాను. ఆ వే టూ వే బిల్లు లేకపోతే అధ్యక్షా, మీరిది చూడచ్చు, ఇది వాళ్ళ పర్మిట్ బిల్లు (ఈ సమయంలో సభకు ఒక జిరాక్స్ కాపీని చూపించారు) దీనిలో ఎంత క్వాంటిటీ ఉంటదనేది, దీనిలో చెప్పకుండా, ఏమి రాయకుండా దానికి ఔట్ పాస్ సంతకం అయి బయటకు వస్తుంది. మన ఆర్టీఏ నార్మ్స్ ఎలా ఉన్నాయి అధ్యక్షా.. 16 టైర్ల లారీ 34 టన్నులు, 14 టైర్ల లారీ 29 టన్నులు, 12 టైర్ల లారీ 25 టన్నులు తీసుకుపోవాలి. దీని వే బిల్లు చెక్ చేస్తే 16 టైర్ల లారీ 34 టన్నులు పోవాల్సింది, 76.5 టన్నులు పోతుంది అధ్యక్షా. (ఈ సమయంలో సభకు ఒక జిరాక్స్ కాపీని చూపించారు) ప్రూఫ్ చూపిస్తున్నాను. అయితే దీన్ని మనం చూపిస్తుంటే అధ్యక్షా, వీళ్ళు కనీసం కేసీఆర్ గారు వేసిన అద్భుతమైన రోడ్లు ఓవర్ లోడ్ అవ్వడం వల్ల ఆ రోడ్లు పాడవుతున్నాయి, ఆ ఫ్లైయాష్ ఓవర్ లోడ్ రోడ్ల మీద పడితే కింద పడి ప్రజల ప్రాణాలు పోతున్నాయి. నేను ఇంకొక ఉదాహరణ కూడా చెబుతున్నాను. హుజూరాబాద్‌లో 13 ఓవర్ లోడ్ లారీలను

మా కార్యకర్తలు ఆపితే ఆ లారీల్లో రెండు లారీలను సీజ్ చేస్తారు, 11 లారీలను మంత్రిగారు ఫోన్ చేయగానే విడిచిపెడతారు. ఇది మళ్ళీ తరవాత ..., ఒకే మంత్రి గారికి తెలియదని అనుకుందాం, మరి ఈ 11లారీలను నెంబర్లతో సహా నేను బయట పెట్టి ఎట్లా విడిచిపెట్టారని అడిగితే ఈ రోజు వరకు లారీలను ఎందుకు సీజ్ చేయలేదు? దీనికి వెనక మతలబు ఎవరిది ఉంది, దీని వెనక ఎవరి చేయి ఉంది, ఈ విషయానికి జవాబు చెప్పాల్సిన అవసరం మంత్రిగారికి ఉన్నదని తెలియ జేస్తున్నాను. కేసీఆర్ గారు ఇంత అద్భుతమైన రోడ్లు తయారు చేస్తే రోడ్లను ఓవర్ లోడ్ తీసుకునిపోయి ఆ రోడ్లను పాడు చేస్తుంటే మా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నేను ఆపగానే మంత్రి గారు హుజూరాబాద్ నుంచి పోతుంటే కౌశిక్ రెడ్డి గట్టిగా ఉన్నాడు, ఆపుతున్నాడని చెప్పి రూట్ డైవర్టు చేసి హుస్నాబాద్ నుంచి తీసుకొని పోయారు అధ్యక్షా. ఇది నిజమా కాదా, దీంట్లో ఎంక్వైరీ చేయండి, Is this not true? You answer, ఇది గ్యారెంటీగా తీసుకొనిపోయారు. ఖచ్చితంగా అధ్యక్షా, దీని మీద చర్యలు తీసుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. దీనితో పాటు...,

శ్రీ మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్:- అధ్యక్షా, సోదరుడు మాట్లాడే దానిలో పూర్తి అబద్ధం అధ్యక్షా. దయచేసి వినాలి, మీరు చెప్పినప్పుడు నేను విన్నాను, నేను చెప్పినప్పుడు మీరు వినాలి. నా నియోజకవర్గానికి సంబంధించిన విషయం, నా పేరు పెట్టారు కాబట్టి నేను జవాబు ఇస్తున్నాను. నేను రామగుండంలో పుట్టాను. చిన్నప్పటి నుంచి చూస్తున్నాను. పవర్ ప్లాంట్‌లో నుంచి యాష్ వస్తే పూర్వం అధికారులే బయటకు తీసుకువచ్చి పొలాల్లో అక్కడిక్కడ వేసేవారు. తరువాత కేంద్ర ప్రభుత్వం ఎన్‌టిపిసి వాళ్ళు వచ్చిన తరువాత ఈ ఫ్లై యాష్‌ను రోడ్లల్లో వాటిల్లో వీటిల్లో వాడుతుంటే దానికి ఉచితంగా కాకుండా టెండర్లు పెట్టి దాన్ని నేషనల్ హైవేస్‌కు వాడుకోవడానికి, స్థానికంగా ఇటుక బట్టీలు తయారు చేయడానికి ఇవ్వడం జరుగుతుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నన్ని రోజుల్లో స్థానికులకు, నిరుద్యోగులకు ఇచ్చే ప్రాక్టీస్ ఉండేది. అధ్యక్షా, గత పది సంవత్సరాల ముందు.. వాళ్ళ కౌశిక్ రెడ్డి గారు చెబుతున్నారు కానీ నిజం తెలుసుకోవాలి. పది సంవత్సరాల ముందు గత పాలనలో టెండర్లు లేవు.

7.10 రా. టెండర్లు లేవు, అక్కడ ఏది లేదు ఎవరు పడితేవారు మెషిన్లు పెట్టారు. వేల కొద్ది లారీలు పోయేవి మేము పోరాటం చేశామా? ఇప్పుడు మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అధికారులతో గట్టిగ మాట్లాడితే అక్కడ సిస్టమ్యాటిక్ అయ్యింది. టెండర్లు ఏమైతే ఉన్నాయో అవి మాత్రమే దానితోపాటు ఎవరైతే ఇటుకలు తీసుకువెళుతున్నారో వారే పోతున్నారు దానికి పందల కోట్ల స్కాములు జరిగినవి, మోసాలు జరిగినవి , మంత్రిగారు అని ఏదో మాట్లాడు తున్నరు కౌశిక్ రెడ్డి గారు. అవన్నీ పూర్తి సత్యదూరమైన విషయాలు. ఎందుకంటే రోజువారీగా చేసుకొనే పని నేను ఒకవేళ నిజంగా జరిగి ఉంటే కేటిఆర్ గారిని అడుగు తున్నాను బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వారు శాసనసభ్యులా లేక ఎవరు అలా మాట్లాడింది? అనేక మంది విలేఖర్లు చెప్పారు, పేపర్లలో ఆరోపణలు వచ్చాయి. వచ్చింది గత బీఆర్ఎస్ నాయకుల మీద, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలు జరిగినవి అక్రమాలు దానిపై మాట్లడ కుండా దారి మళ్లించుకుంటూ దానిపై మాట్లాడుతూ రామగుండంలో జరుగుతున్నవని చెబుతున్నారు. నేనే స్వయంగా చెబుతున్నాను దాంట్లో ఒకవేళ ప్రొడక్షన్ వచ్చేటటువంటి యాష్‌ను, ఆయిల్స్‌ను బయటికి తీయడం ఆపేస్తే ట్యాంక్‌లు ఓవర్‌ఫ్లో అయి పవర్‌ప్లాంట్ బంద్ అయ్యే పరిస్థితి ఉంటుంది. పొల్యూషన్ జమ అయితది కాబట్టి ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేసే కార్యక్రమం కూడ ఉంటుంది. మీరు ఏదైతే ఓవర్‌లోడ్ లారీలు వెళుతున్నాయని అంటున్నారో, దాని మీద ప్రభుత్వం కచ్చితంగా నిర్ణయం తీసుకుంటుంది. ఈ విధంగా తప్పుడు సమాచారం ఇవ్వవద్దని గౌరవ శాసనసభ్యున్ని కోరుతున్నాను.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి :- ధన్యవాదాలు అధ్యక్షా, నేను ఏదైతే చెప్పానో అదే అద్భుతంగా చెప్పారు రాజ్‌ఠాకూర్ గారు. నేను ఒక్కటే అడుగుతున్నాను నేను యాష్‌ను లేపొద్దని

అనడం లేదు, నేను అడిగేది ఒకటే జవాబు ఇందులో ఉన్న మతలబు ఏంటంటే రవాణాశాఖా మంత్రిగారిని, అధికారులు ఓవర్‌లోడ్ అనేది ఎట్లా కొడుతున్నారు, ఓవర్‌లోడ్ ఎలా పోతున్నాయి? రోజుకు మూడు వందల లారీలు ఓవర్‌లోడ్‌పోతున్నాయి నా జవాబు ఇదే. మినిష్టరు గారికి బాధ్యత లేదా అని అడుగుతున్నాను. ఆర్‌టిఏ నార్మ్స్ ప్రకారం ఓవర్ లోడ్ పోవచ్చా, ఎంత పోవచ్చు 16 టైర్లు ఉన్న లారీలు 34 టన్నులు మాత్రమే పోవాలి. మరి అలాంటిది 76 టన్నులు ఎలా పోతున్నాయి. రోజుకు మూడువందల లారీలు పోతున్నాయి ఒకటి రెండు కాదు.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఇక ఎక్సైజ్ విషయానికి వస్తే ..అధ్యక్షా ఈ విషయం మీరు వినాలే. 19వ తారీఖున ఒక ప్రముఖ పేపర్‌లో లిక్కర్ మీద కొన్ని ఆర్టికల్‌లు వచ్చాయి. ఏమని వచ్చాయంటే.. కమీషన్ల బట్టి కొత్త బ్రాండ్‌లకు తెరలేపుతున్న గేట్‌లు అని ఒక ప్రముఖ పేపర్‌లో ప్రకటన వచ్చింది. ఒక్క నమస్తే తెలంగాణనే కాదు, మీ ఆంధ్రజ్యోతి పేపరు కూడా తీసుకువచ్చాను. దీనితోబాటు మే 21న మంత్రిగారు ప్రెస్‌మీట్ పెట్టారు. ఏమని పెట్టారంటే.. ఏ ఒక్క కొత్తమందుకు గానీ కొత్త ప్రపోజల్స్‌కు గానీ, ఒక్క అప్రూవల్ రాలేదు, మేము ఒక్క అప్రూవల్ లైసెన్స్ ఇవ్వలేదని మంత్రిగారు ప్రెస్ మీట్ పెట్టి రాసిన పేపర్ మీద 100 కోట్ల రూపాయల నష్టపరిహారం ఇస్తామని చెప్పిన పేపరు కటింగ్ ఇది (న్యూస్ పేపరు కటింగ్ చూపిస్తూ) దీని తరువాత 27వ తారీఖున మా బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నుంచి Som Distelleries & Breweries Ltd., సెబికి లెటర్ పెడుతారు. ఏమని పెడుతారంటే..,

Official permission from the State of Telangana to supply Renowned Beer Brands. Dear Sir/Madam we are pleased to announce that we have received Official permission from the State of Telangana to supply Renowned Beer brands..

అని సోమ్ డిస్టిల్లరీస్ వారు సెబీకి లెటరు పెట్టారు. వాళ్ల స్టాక్స్ కూడా పెరిగాయి. మరలా 28వ తేదీన మంత్రిగారు లెటరిస్తారు, ప్రెస్ నోట్ రిలీజ్ చేస్తారు. ఏమని రిలీజ్ చేస్తారంటే..,

To address the above, the Managing Director, BCL has responded to the offer of Som Distilleries of Madhya Pradesh State to supply beer to the State Breweries Corporation. The said Company is the supplier of IMFL (Indian Made Foreign Liquor) to 22 States, Union Territories and Military Units since two decades

అని చెప్తారు.

దాని తరువాత ఏం చెప్తారంటే అదే ప్రెస్‌మీట్‌లో.. The Government takes this prestigious presence as their pride. The above said Sone Distilleries is an Indian Company. దాంట్లోనే మంత్రిగారు ఏం చెప్తారంటే, my Office was not aware of the day-to-day transactions of the Corporation. As per the existing procedure, the above applications were not being placed for the Minister's consideration..,

అని ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. పాపం నేను మంత్రిగారిని తప్పు పట్టడం లేదు, ఇది ఎక్కడి నుండి డైరక్షన్ అయ్యిందంటే [10] *** ఇది నేను చెప్పలేదు. ఇది చెప్పిందెవరు ?....

శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి):- [11] ***. ఏవో పేపర్లు పట్టుకొని వచ్చి, మా మంత్రిగారి గురించి ఏదేదో మాట్లాడుతున్నాడు. మేము ఒకటే అడగదలుచుకున్నాం. పది సంవత్సరాల పాటు విచ్చలవిడిగా జరిగిన ఇసుక ట్రాన్స్‌పోర్టేషన్ మీద కూడా పూర్తి విచారణ జరగాలి. ఆర్నెల్ల కాలంలోనే జరగనిదే జరిగినట్లు పేపర్లు పట్టుకొని వచ్చి ఏవైతే ఆరోపణలు చేస్తున్నారు. [12] ***.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:- అధ్యక్షా, ఇదే కంపెనీకి మధ్యప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ (పేపరు చూపించడం జరిగింది).. వీరు ఇచ్చిన డాక్యుమెంట్ ఏమనంటే ఈ 8 శాంపిల్స్ తీస్తే అందులో 7 బీర్లు కల్తీ బీర్ అని దీని వల్ల ప్రజలు చనిపోతున్నారని, దీన్ని ఎట్టి పరిస్థితులలో క్రష్ చేయాలని, దీన్ని బ్యాన్ చేయాలనే ఉద్దేశ్యంతో ఆ మంత్రి/

10*** "Expunged as ordered by the Chair"

11*** "Expunged as ordered by the Chair"

12*** "Expunged as ordered by the Chair"

గవర్నమెంట్ ఇచ్చింది. ఈ ఫోటోలు కూడా చూడవచ్చు (ఫోటోలు చూపిస్తూ) సోమ్ డిస్టిల్లరీస్ ప్రొడక్ట్స్‌ను మొత్తం కూడా గవర్నమెంటు వాళ్లు క్రష్ చేశారు. దీనితోపాటు యాక్షన్ తీసుకొని ఇదే సోమ్ డిస్టల్లరీస్ 575 కోట్ల రూపాయలు ఈ Industrial Corporatrion of Madhya pradeshకు కట్టాల్సి ఉంటే కట్టకపోతే బ్లాక్‌లిస్ట్ చేసి ఈ నకిలీ బీర్ తయారు చేసే ఛైర్మన్ గారి మీదకేసు పెట్టి రిమాండుకు పంపారు. ఇదే విధంగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి అదే కంపెనీ మీద ట్వీట్ చేశారు. ఏమని ట్వీట్ చేశారంటే ఈ కంపెనీ చాలా ఫాల్తు కంపెనీ, ఈ కంపెనీకి ఎట్టి పరిస్థితులలో ఇవ్వకూడదు అన్ని కూడా ఫ్రాడ్ తయారు చేస్తున్నారు, చీప్‌లిక్కర్, కల్తీ తయారు చేస్తున్నారు. దీనివల్ల చాలా మంది ప్రజలు మధ్యప్రదేశ్‌లో చనిపోయారు. దేశంలో కూడా అందరూ చాలా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రిగారు ట్వీట్ చేయడం జరిగింది. నేను 5 నిమిషాలలో కన్‌క్లూడ్ చేస్తాను. దీంతోబాటు అదేవిధంగా 58 child labourers rescued from Som Distilleries who were taken to work via School Bus dailly to avoid suspicion, ఏ స్కూలు బస్సులైతే ఆ పిల్లలను తీసుకుపోవాలో అదే స్కూల్ బస్సులను పెట్టుకొని ఆ స్కూల్ పిల్లలను కంపెనీకి తీసుకుపోయి పని చేయించుకుంటే వారి మీద కేసు నమోదు అయ్యింది. (ఈ దశలో పేపరు చూపించారు) అదేవిధంగా అలాంటి కంపెనీకి ఇక్కడ ఇవ్వడం చాలా బాధాకరం దీన్ని ప్రజలు కూడా... అది కూడా మంత్రిగారికి తెలియకుండా ఇచ్చారంటే ఎంత బాధాకరం?

7.20 రా. **శ్రీ డి. శ్రీధర్ బాబు**:- అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులు ఎవిడెన్స్‌తోపాటు చాలా స్పష్టతతో చెప్పడం జరిగింది. బివరేజెస్‌కి సంబంధించిన అంశం విషయంలో పత్రికల్లో వచ్చిన దానిని అడ్రస్ చేస్తూ ఈవిధంగా ఈ రాష్ట్రంలో అనుమతులు ఇవ్వలేదని మంత్రిగారు చాలా స్పష్టంగా రాష్ట్రప్రజలకు చెప్పినప్పటికీ కూడా... వారు కొత్తగా వచ్చిన సభ్యులు. ఒకసారి రవాణా శాఖ మంత్రి గారి మీద, ఒకసారి ముఖ్యమంత్రి గారి మీద మాట్లాడుతారు. ఒకసారి మంత్రిగారి మీద మాట్లాడుతారు. సార్ వారిని నేర్చుకోమని చెబుతున్నాను. మధ్యప్రదేశ్‌కు సంబంధించిన మాజీ ముఖ్యమంత్రితో సంప్రదించడం, ఈయన ఏమైనా చూశారా? ఈయన ఏమైనా విన్నడా? వారు ఏదైతే బివరేజస్ గురించి అయితే మాట్లాడుతున్నారో, ఆ బివరేజెస్‌కి సంబంధించిన అంశంలో కూడా మంత్రిగారు స్పష్టంగా పత్రికా సమావేశంలో కూడా చెప్పడం జరిగింది. మా సోదరున్ని కోరుతున్నాను. వారు బాగా ఉత్సాహంగా ఉన్నారు. మీరు అన్నట్లు ఇప్పుడే యుద్ధానికి పోయే క్రమంలో ఉన్నట్లు ఫ్రెష్‌గా మళ్లీ తయారై వచ్చారు. తప్పకుండా ఒకస్పష్టతతో పోవాలని కోరుతున్నాను. వారు మొదటిసారీగా శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. వారు ఎదగాలని మాకు కూడా ఉంటుంది. వారు సైంటిఫిక్‌గా రీసెర్చ్ చేయాలి. దానిపరంగా ప్రభుత్వ పరంగా ఉన్నటువంటి తప్పులను కూడా తప్పుకుండా వెలికితీయాలి, కాదని అనడం లేదు. వారు ఏది చెప్పినా కూడా ప్రోగ్రెసివ్‌గా ఆలోచన చేస్తాం. కానీ, బురద చల్లుతాము, మీరే చూసుకోండని అనడం వైఖరి సరికాదు. అయినా గానీ, పక్కన గౌరవ సీనియర్ శాసనసభ్యులున్నారు. వారు ఈ విధంగా మాట్లాడాలని సభ్యులు కౌశిక్ రెడ్డి గారికి చెప్పడం లేదు. అది కౌశిక్ రెడ్డి గారి తప్పు కాదు అధ్యక్షా, పక్కన కూర్చున్న కేటిఆర్ గారి తప్పు. వారి ప్రమేయంతోనే వారు ఈవిధంగా మాట్లాడుతున్నారు. వారి ప్రోద్బలంతో, వారి ప్రోత్సాహంతోనే ఈవిధంగా మాట్లాడుతున్నారు. నూతన శాసనసభ్యులకు సభా సాంప్రదాయలను నేర్పితే బాగుంటుందని నా అభిప్రాయం.

మిస్టర్ స్పీకర్:- కౌశిక్ రెడ్డి గారూ, సభా నాయకుడిని సభలో ఏకవచనంతో పిలవరాదు. ఆధారాలు లేకుండా ఇలా ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదు. ఈ వ్యాఖ్యలను రికార్డ్స్ నుండి తొలగిస్తున్నాను.

(మొత్తం తీసేయండి అధ్యక్షా..అని బీఆర్ఎస్ పార్టీకి చెందిన సభ్యులు జి.జగదీష్ రెడ్డి మరియు తదితరులు అన్నారు)

శ్రీ జూపల్లి కృష్ణారావు :- అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు మరియు మిగతా సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. నేను

ఎక్సైజ్ మీద మాట్లాడేటప్పుడు అందరూ ప్రెజెంట్‌గా ఉండాలి. రాష్ట్రం మొత్తం వినాలి. ఎవరి బండారం బయట పడుతుందో తెలియాలి. ఇది నా విజ్ఞప్తి.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు ఇచ్చే సమాధానాన్ని అందరం చూస్తాం. గౌరవనీయులు పెద్దలు శ్రీధర్ బాబు గారు అంటే నాకు చాలా గౌరవం. ఎందుకంటే, వారు ముందటినుండి కూడా నాకు చాలా ఇష్టమైన వ్యక్తి. శ్రీధర్ బాబు గురించి ఎక్కువగా నేను మాట్లాడలేను. శ్రీధర్ బాబు గారు నాకు మంచి పరిచయం. వారిని నా స్వంత అన్నలాగా నేను ట్రీట్ చేస్తూ ఉంటా. కానీ, అధ్యక్షా, మీద్వారా వారికి కూడా తెలియ జేస్తున్నాను. నేను ఏదీ కూడా ఆరోపణలు చేయలేదు. సోమ్ డిస్టిల్లరీస్ వాళ్లే ట్వీట్ చేసి సెబీకి పంపించారు. ఏమని పంపించారంటే, మళ్లీ ఒకసారి చదువుతాను వినండి. We are pleased to announce that we have received official permission from State of Telangana to supply our renowned Beer brands అని వాళ్లే పంపించారు. నేను ప్రూఫ్ లేకుండా మాట్లాడలేదు. సెబీకి పంపించిన తరువాత దీనితోపాటు మా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్‌టిఐ యాక్ట్ కింద సెబీకి లేఖ వ్రాయడం జరిగింది. ఏమనంటే, Has the official permission from the State of Telangana to supply beer brands by Sone Distilleries & Breweries been cancelled? ఇట్లాంటి లెటర్ మీకు వచ్చిందా అని అడిగితే సెబీ నుండి రిప్లై వచ్చింది. దీనిని కూడా స్పీకర్ ద్వారా పంపిస్తాను. In view of reply on point no. 1, the same is not available with SEBI అంటే ఇంకా క్యాన్సిల్ చేసినట్లు ఏదికూడా మాకు లెటర్ పంపలేదని సెబీ పంపిందన్నా. This is the evidence దీనిని కూడా స్పీకర్ ద్వారా మీ దగ్గరకు పంపిస్తాను.

(గౌరవస్పీకర్ గారిని కూడా అలా..... అధికార పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరంనుండి)

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి :- స్పీకర్ గారు అని అన్నాను. స్పీకర్ గారూ, మీదగ్గర Chalo Mobility Private Limited, సోమ్ డిస్టిల్లరీస్ ఫైల్స్‌ని మీ దగ్గర పెట్టుకొని దీని మీద హౌజ్ కమిటీ వేయండి. దీని మీద ఇంకా పూర్తి వివరాలు కావాలంటే విజిలెన్స్, సిబిఐ ఎంక్వైరీ కూడా వేయండి. అధ్యక్షా, ఈ సోమ్ డిస్టిల్లరీస్‌కి కాంగ్రెస్ పార్టీకి ఏమీ సంబంధం లేదని వారు అంటున్నారు. అధ్యక్షా, ఇది (పేపర్ చూపిస్తూ) official election document. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అకౌంట్. సోమ్ డిస్టిల్లరీస్ నుండి కోటీ ముప్పై ఒక్క లక్ష రూపాయలు 2019-20లో పార్టీ ఫండ్ వచ్చింది కాంగ్రెస్ పార్టీకి. అదే విధంగా సోమ్ డిస్టిల్లరీస్ 25 లక్షల రూపాయలు 2013-14లో కూడా ఇచ్చారు. మళ్లీ 2018-19లో కూడా రూ.25 లక్షలు ఇచ్చారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి వాళ్లు పార్టీ ఫండ్‌గా అఫీషియల్‌గా కోటీ ఎనభై ఒక్క లక్షల రూపాయలు ఇచ్చారు. ఇక unofficial గా ఎంత ఇచ్చారో మీరే అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి :- కన్‌క్లూడ్ చేస్తాను అధ్యక్షా. ఐదు నిమిషాలు. మా డాక్టర్ గారు ఇంతకు ముందు మాట్లాడారు. ఇన్ని వైన్‌షాప్‌లు ఇచ్చాము, ఇన్ని బార్‌షాప్‌లు ఇచ్చామని చాలా బాధగా మాట్లాడారు. నేను కూడా తన బాధని యాక్సెప్ట్ చేస్తున్నాను. ఈరోజు ఈ అన్ని వైన్‌షాప్‌లని, అన్ని బార్‌షాప్‌లని రద్దు చేయండి. మేము దానికి పూర్తిగా సహకరిస్తాము. ఎందుకంటే, నేను అడగలేదు. డాక్టర్ గారు అన్న ముచ్చటనే నేను చెబుతున్నాను. దీని మీద తీర్మానం పెట్టినా కూడా మా పార్టీ సహకరిస్తుంది. ఎక్సైజ్ పాలసీ ఎట్లా ఉంది అంటే తాగండి, ఊగండి, ఖజానా నింపండి అనే విధంగా ఉంది.

ఆర్‌టిసి కార్మికులకి appointment date ఎప్పుడు ఇస్తారనేది తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మీరు యుద్ధానికి వచ్చినట్లు మాట్లాడు తున్నారని మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారు ఇంతకు ముందు అన్నారు. చేతులు ఇట్లా, ఇట్లా అనుకుంటూ మాట్లాడుతున్నారని అని శ్రీధర్ బాబు గారు అన్నారు. కానీ, నా లాగానే శ్రీధర్ అన్నా కుర్తా వేసుకున్నారు. వారివి కూడా ఇట్లాగే ఉన్నాయి. మా ఉత్తమన్నవి కూడా చేతులు

ఇట్లనే ఉన్నాయి. నన్నే అంటే ఎట్లా అధ్యక్షా? ఈ అవకాశం ఇచ్చినందుకు స్పీకర్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కేసిఆర్ నాయకత్వంలో నేను ఈ హౌజ్‌లో కాలు పెట్టినందుకు, కే సిఆర్ గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కేసిఆర్ గారు అంతా ట్రాష్, అంతా గ్యాస్ అన్నట్లు ఈ ప్రభుత్వ బడ్జెట్ ఉన్నదని తెలియజేస్తూ, ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్ :- కౌశిక్ రెడ్డి గారూ, ఎల్.ఏ. మినిస్టర్ గారు మరియు ఇరిగేషన్ మినిస్టర్ గారు మీలాగానే చేతులు వేసుకొని ఉన్నారని అన్నారు. వారు చాలా సీనియర్స్. నీ చేతులు చూస్తే కొట్లాటకు పోతున్నట్లు ఉన్నాయి. వాళ్లేమో చాలా సీనియర్స్.

7.30 రా.

(అంతరాయం)

శ్రీ ఆది శ్రీనివాస్:- అధ్యక్షా, వారు పసలేని ఆరోపణలు చేయడం తప్ప, మరొకటి కాదు.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి (మైకు లేకుండా)**:-** మీకేం సంబంధం? నువ్వు మంత్రివా? ఇది బడ్జెట్. మీకేం సంబంధం.

శ్రీ ఆది శ్రీనివాస్:- నేను అప్పటి నుండి కూడా సమయం అడుగుతున్నాను. అధ్యక్షా, వారే కేసీఆర్‌గారికి గెలిపించినందుకు ధన్యవాదాలు చెప్పారు. నేను ఏమడగదలచుకున్నా? తాగింది, తూలింది, పరిపాలించింది ఎవరనేది కూడా ఈ రాష్ట్ర ప్రజలందరూ గమనించారు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

రోడ్లు అద్దాల లెక్కన ఉన్నాయని వారు మాటలు మాట్లాడినందుకు నేను చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. హుజురాబాద్ నుండి కరీంనగర్‌కు బహుశ మేమిద్దరం కలిసి ప్రయాణం చేశాం. ఎన్నిసార్లు ఆ ప్రభుత్వాన్ని తిట్టుకున్నామో.., వారు కూడా అందులో భాగస్వామే. రోడ్లు అద్దాల లెక్కన కేసీఆర్‌గారి పరిపాలనలో లేవు.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి(మైకు లేకుండా)**:-** వేములవాడ వెళ్ళేప్పుడు కారులో వెళ్తారుగా... ఆ రోడ్లు కేసీఆర్ వేసినవి కావా? అవి అద్దాల్లాంటి రోడ్లు కావా?

శ్రీ ఆది శ్రీనివాస్:- నేను ఈ సభ ద్వారా ఏమడగదలచుకున్నా? బూడిద రాజకీయం, లిక్కర్ రాజకీయం చేస్తూ వికటించి..., మెప్పు పొందే ప్రయత్నం చేయడం కరెక్టు కాదు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

ఈరోజు మా మంత్రులు తప్పనిసరిగా సరైన సమాధానమిస్తారు. మీరు మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడండి అని చెప్పడానికి నేను ప్రయత్నిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- రామ్‌రావు పవార్ గారూ...

శ్రీ రామ్‌రావు పవార్ (ముథోల్):- అధ్యక్షా, నేను మొట్టమొదటిసారిగా శాసనసభ్యుడిని అయిన తరువాత నాకు మొట్టమొదటి అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు.

అధ్యక్షా, బీఆర్ఎస్ సర్కార్ తెలంగాణను తాగుబోతోళ్ళ రాష్ట్రంగా మార్చిందని ప్రతిపక్షంలో ఉండగా కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మద్య విధానం ద్వారా తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మారుస్తుందేమోనని అనిపిస్తోంది. లిక్కర్‌పై ఎక్సైజ్ సుంకం కింద వచ్చే ఆదాయం గత ఏడాదితో పోలిస్తే, రూ. 20,298 కోట్ల నుంచి రూ. 28,617 కోట్లకు చేరుతుందని బడ్జెట్‌లో అంచనా వేశారు. అంటే, దాదాపు రూ.8 వేల కోట్లు అదనంగా లిక్కర్ నుంచి ఆదాయం పెంచుకోవాలని ప్రభుత్వానికి ఆలోచన ఉంది. ఆశించిన స్థాయిలో ప్రభుత్వానికి మద్యం నుంచి ఆదాయం రావాలంటే, ప్రజలతో లిక్కర్ ఎక్కువగా త్రాగించడం, లేదంటే లిక్కర్ ధరలు పెంచడం.., ఈరెండింటిలో ఏదో ఒకటి చేస్తే తప్ప, ప్రభుత్వ ఆదాయం పెరగదని మీకు ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను. ఇప్పటికే ఈ రాష్ట్రంలో లిక్కర్ బెల్ట్‌షాపులు భారీస్థాయిలో పెరిగాయి. ఇప్పుడు ప్రభుత్వం లిక్కర్ రెవిన్యూ కోసం ఇంటింటికీ మద్యం స్కీమ్‌ని పెట్టి, డోర్ డెలివరీ చేయడానికి పర్మిషన్ ఇస్తుందా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

ఇప్పటికే ఈ రాష్ట్రంలో క్రైమ్ రేట్ విపరీతంగా పెరిగిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన గత ఏడున్నరనెలల్లో రేప్‌లు, మర్డర్లు, రోడ్ యాక్సిడెంట్ కేసులు విచ్చలవిడిగా పెరిగాయి. మద్యం వినియోగం వల్ల తాగు బోతుల సంఖ్య పెరిగింది. ఇప్పుడు రాష్ట్రం లిక్కర్ తెలంగాణగా మారిపోయింది. ఇలా అయితే రాష్ట్రంలో త్వరలోనే మద్య నిషేధ ఉద్యమం చేయవలసి ఉంటుందని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, లిక్కర్ బెల్ట్‌షాపులను పూర్తిగా రద్దు చేస్తామని, నీరా ఆధారిత ఉత్పత్తులను పెంచుతామని, కల్లుగీత కార్మికులకు ఉపాధి కల్పిస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పారు. మీరు రాష్ట్రంలో ఎన్ని బెల్ట్‌షాపులు రద్దు చేశారు? అనడుగుతూ, మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. కల్లుగీత కార్మికుల కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి ప్రత్యేక చర్యలు తీసుకోలేదని భావిస్తున్నాను. అదేవిధంగా మీరు ప్రతి జిల్లాలో రీహాబిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇంతవరకు కూడా ఒక్క రీహాబిలిటేషన్ సెంటర్ కూడా ఏర్పాటు చేయలేదని తెలుపుతూ, రీహాబిలిటేషన్ సెంటర్లను తప్పక ఏర్పాటు చేయాలని ఈ సభాముఖంగా కోరుతున్నాను.

అధ్యక్షా, అదేవిధంగా గంజాయి, హాకీం – 8వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుతున్న చాలామంది పిల్లలు వీటికి అలవాటు పడుతున్నారు. మా నియోజకవర్గంలో ట్రిపుల్ ఐటి రాజీవ్‌గాంధీ నాలెడ్జ్ యూనివర్సిటీ ఉంది. అక్కడ దాదాపు 9 వేలమంది విద్యార్థులున్నారు. వారిలో చాలా మంది గంజాయి, హాకీంలకు అలవాటుపడ్డారు. కాబట్టి, ఈ విషయంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని మీద్వారా మరీ మరీ కోరుకుంటున్నాను.

అంతేకాకుండా, ట్రిపుల్ ఐటిలో పూర్తిస్థాయిలో ఎంప్లాయీస్ లేరు. ఎంప్లాయీస్‌ని పర్మనెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 3 వేల స్టూడెంట్స్‌కు ఒక సెక్షన్ ఉంది. 1500ల మంది స్టూడెంట్స్‌కు ఒక సెక్షన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మా నియోజకవర్గంలో డబుల్ బెడ్రూంలు అలాట్‌మెంట్ జరిగినప్పటికీ, వారికి సర్టిఫికేట్లు ఇంతవరకు ఇవ్వలేదు. కాబట్టి, డబుల్ బెడ్రూంలు అలాట్‌మెంట్ సర్టిఫికేట్లు ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను.

అంతేకాకుండా, మా నియోజకవర్గంలో ఎలక్ట్రిసిటీ ఓవర్ లోడ్ చాలా అయ్యింది. మా నియోజకవర్గంలోని కుబేర్ మండలంలో 132 కె.వి. సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఉంది. కానీ, ఇంతవరకు అక్కడ బెడ్లు లేవు. పూర్తిస్థాయిలో సదుపాయాలు లేవు. డాక్టర్లు లేరు. ఏఎన్ఎంలు లేరు. కాబట్టి, మా ప్రభుత్వాసుపత్రిలో అన్ని సౌకర్యాలను కల్పించాలని తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఆర్టీసీ బస్సుల విషయంలో కూడా చూస్తే, మా నియోజకవర్గానికి ఒక్క కొత్త బస్సు కూడా రాలేదు. ప్రతి గ్రామం నుంచి బస్సు పోయే పరిస్థితి లేదు. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మీరు ఫ్రీ బస్ సౌకర్యాన్ని మహిళలకు కల్పించారు. కానీ, అక్కడ బస్సులే పోకుండా ఉన్న పరిస్థితుల్లో మా నియోజకవర్గానికి చెందిన మహిళలు ఏవిధంగా వారి గ్రామాల నుండి హెడ్‌క్వార్టర్స్ రాగలరని ప్రశ్నిస్తున్నాను. గౌరవ మంత్రి గారికి నా విజ్ఞప్తి ఏమంటే, మీరు మా నియోజకవర్గంలో బస్సుల సంఖ్యను పెంచి, ప్రతి గ్రామం నుంచి కనీసం ఒక బస్సు బయలుదేరే విధంగా సౌకర్యాలను కల్పించాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశమిచ్చినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు.

శ్రీ పాయల్ శంకర్ (ఆదిలాబాద్):- అధ్యక్షా, ధన్యవాదాలు. ఎక్సైజ్ ఆదాయం గురించి సహచర శాసన సభ్యులు చెప్పడానికి ప్రయత్నం చేశారు. నేను మీ ద్వారా ప్రభుత్వానికి ఒక పాజిటివ్ ఆలోచనతో సూచన చేయదలచుకున్నాను. ఈ ఆలోచన ఏ ప్రభుత్వమైనా చేయాల్సిందే. చేయక తప్పదు. గతంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు ఈ

ఆదాయం మీద ఆధారపడే రాష్ట్రాన్ని నడిపాయి. ఈరోజు వచ్చినటువంటి ప్రభుత్వం కూడా ఈ ఆదాయం మీదే ఆధారపడి రాష్ట్రాన్ని నడిపే ప్రయత్నం చేస్తోంది. ఒక్కసారి సభలో ఉన్నటువంటి పెద్దలు గుండె మీద చెయ్యి వేసుకుని కొంత ఆలోచించే ప్రయత్నం చేయాలి. అవసరమైతే కొన్ని ఖర్చులను దేనిలో అయితే తక్కువ చేసుకునేందుకు వీలవుతుందో, దానిలో తక్కువ చేసుకునేందుకు ప్రయత్నం చేయండి. మిగతా ఆదాయాల మీద దృష్టిపెట్టే ప్రయత్నం చేయండి. ఎంతసేపూ ఈ ఆదాయం మీదనే మనం దృష్టి పెట్టి, ఒక పక్క ఏదో విధంగా ప్రజలకు సమాధానమిచ్చే ప్రయత్నం చేస్తుంటే, మేము వాస్తవంగా గ్రౌండ్ లెవల్‌లో ఉండి వాళ్ళ బాధలు చూస్తాం కాబట్టి, ఆ తాగుబోతుల బాధలు చూసినటువంటి వ్యక్తిగా ఈ సభలో నేనీమాట మాట్లాడుతున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వం నుండి ఎన్ని లక్షల సంక్షేమ పథకాలిచ్చినా, ఈ ఆలోచనతో ప్రభుత్వాలు నడిపితే ప్రజలకు ఎప్పుడూ కూడా మంచి చేసినట్లు కాదు. ఎప్పుడైనా ఒకసారి వాస్తవమేమిటో ఆలోచించవలసి వస్తుంది. నేనేదో ప్రభుత్వం మీద నిందలేయాలనో లేదా ఇంకో రకంగా రాజకీయ విమర్శగానో నేను మాట్లాడడం లేదు. అధ్యక్షా, ఎన్ని బెల్ట్‌షాపులున్నాయనంటే.., ఎక్కడైనా బెల్ట్‌షాపులు కనిపించినా, సారాయి అమ్మేవాళ్ళు కనిపించినా సహజంగా ఎక్సైజ్ వాళ్ళకు ఫోన్లు చేస్తాం. వాళ్ళిచ్చే రిప్లై ఏమిటో తెలుసా, సార్ మీకు తెలుసు కదా అన్ని విషయాలు.., మేము పోలేం అని సమాధానమిస్తారు. ఎట్లా సీఐ గారూ, మీరు ఈ రకంగా మాట్లాడితే ఎట్లా అనంటే, ఏమని చెప్పమంటారు సార్, ఆ ప్రభుత్వము, ఈ ప్రభుత్వమూ అని మేమనం గానీ, ప్రభుత్వమేదైనా మా మెడమీద కత్తిబెట్టి మాకు టార్గెట్‌లు ఇస్తున్నది. మేమేమి చేయాలి సార్, ఊరికి ఒకటి కాదు, నాలుగు పెట్టుకున్నా కూడా ఏమీ చేసే పరిస్థితి లేదంటున్నారు. ఇది వాస్తవం. నేను ప్రభుత్వంలోని పెద్దలకు ఏమని విజ్ఞప్తి చేస్తున్నానంటే, దీనికి ప్రత్యామ్నాయ మార్గాన్ని ఆలోచించండి. కానీ, ఈ రకమైనటువంటి ఆదాయంపైన ఆధారపడి ప్రభుత్వాన్ని నడిపే ప్రయత్నం చేస్తే, ప్రజలు మనల్ని క్షమించరు.

7.40 రా. రాజకీయంగా ప్రసంగాలు చేయచ్చు, లేదా, ఒక పార్టీ మీద వ్యతిరేకతతోని ఒక పార్టీకి అవకాశం రావచ్చు. కానీ, అధికారం వచ్చింది, అవకాశం వచ్చింది, ప్రజల ఆరోగ్యం గురించి మీరొకసారి ఆలోచించండి. ఈరోజు లివర్లు పాడయ్యి ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు CMRF చెక్‌ల క్రింద మొదలు ఎల్.ఒ.సి.లు పెడితే, నిమ్స్ వాళ్ళు 20-30 లక్షల రూపాయలు, 40 లక్షల రూపాయల ఎస్టిమేట్లు ఇస్తున్నారు. వీరు పేదవారు, వారికి సహాయం చేయండని శాసన సభ్యునిగా మేము ముఖ్యమంత్రిగారికి ఒక ఉత్తరం రాస్తే రెండు లక్షల రూపాయలు ఎల్.ఒ.సి. వస్తుంది. 30 లక్షల రూపాయలు, 40 లక్షల రూపాయల పెట్టి వాళ్ళు లివర్ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకునే పరిస్థితిలో లేరు, మరి దీనికి ప్రభుత్వం నుండి ఏదైనా ఆలోచన రావాలి కదా సార్? సభలో ఎవరేమి మాట్లాడినా ఒక విషయం మాట్లాడిన తరువాత కేవలం రాజకీయ విమర్శలు మాత్రమే జరుగుతున్నాయి.

మద్య నిషేధం మరియు అబ్కారీ శాఖ అనే పేరు పెట్టారు కానీ, ఎక్కడుంది మద్య నిషేధం? బోర్డుల మీద ఆ పదం ఎందుకు? ఏ జిల్లాలో చూసినా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆఫీసు ముందర లేదా కమీషనర్ ఆఫీసు ముందర చూసినా మద్య నిషేధం అని బోర్డు కనిపిస్తుంది. ఎక్కడ నిషేధిస్తున్నాం? అసలు ఆ పదమెందుకు వాడాలి మనం? 2014 నుండి ప్రతి సంవత్సరం ఏ ప్రభుత్వం చూసినా, ఆంధ్రప్రదేశ్ లెక్కలు పక్కన పెడితే, ఈరోజు వరకు సంవత్సరానికి ఇంత అని మద్యం వాడకాన్ని పెంచుకునే విధంగా ప్రయత్నం చేస్తున్నాం కానీ, ఎక్కడా కూడా తగ్గించుకునే ప్రయత్నం చేస్తలేము. అందుకే నేను మీ ద్వారా గౌరవ మంత్రిగారికి, అదే విధంగా ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నాను, దీనిని రాజకీయ విమర్శగా కాకుండా, కొంత పాజిటివ్‌గా ఆలోచించండి. కేవలం దాని మీద సమాధానంలాగా కాకుండా, ప్రత్యామ్నాయం ఏమైనా ఆలోచన చేయండి. కొన్ని NGO Organisations సర్వేలు

ఇచ్చినాయి, కావాలంటే చూడండి, ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో మద్యం తాగి చనిపోతున్నారంటే, వారికి విపరీతమైన బాధలున్నాయి సార్. చిన్న వయసులో చిన్న చిన్న పిల్లలను పట్టుకుని వచ్చి, వాళ్ళు ఏడుస్తుంటే, కండ్లల్లోకెళ్ళి నీళ్ళొస్తున్నాయి. 30-32 సంవత్సరాలలోనే ఆ తల్లి వితంతువైపోతున్నది.చిన్న చిన్న పిల్లలను చూస్తుంటే బాధకలుగుతుంది. మద్యం వాడకాన్ని ఏదోక రకంగా కట్టడి చేయాలి, అవసరమైతే మీరు పాలసీలేమైనా మార్చండి, ఇంకేదైనా చేయండి కానీ మద్యం మీద ఆధారపడి ప్రభుత్వాన్ని నడిపే ప్రయత్నం చేయవద్దని మీ ద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ పాయల్ శంకర్:- బీసీలకు సంబంధించి, 3-7వ తరగతిలో చదివే పిల్లలకు రోజుకు రూ. 33/- ఇస్తున్నారు. దీనితోటి మూడు పూటల భోజనం వస్తుందా సార్? ఆరోగ్యంగా ఉండ గలుగుతారా? రూ. 33/-లు ఇచ్చి మూడు పూటల ఆరోగ్యంగా ఉండండి, దానితోనే చికెన్, మటన్ తినండి, ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది అంటే, ఎట్లా ఉంటుంది సార్? రూ. 33-లతో ఎక్కడైనా సాధ్యమవుతుందా? 8-10వ తరగతి వరకు రూ. 35/- రూపాయలిస్తే ఎలా సరిపోతుంది? ఎక్కడైనా చాయి తాగుదామంటేనే రూ. 50/- రూ.100/- అవుతున్నది. రూ. 33, రూ. 35/-ల్లోనే భోజనం చేయండి, గుడ్డు తినండి అంటారు, చికెన్, మటన్ తినండి, పాలు తాగండి, ఆరోగ్యంగా ఉండండి, మీకు మా ప్రభుత్వం భరోసా అంటారు. ఇదెలా సాధ్యమవుతుంది సార్? అందుకే, ఖచ్చితంగా దీని మీద మార్పు రావాలి. వారికి సరైన పౌష్టికాహారం పెట్టకుంటే, వాళ్ళ మెదడు ఎలా పని చేస్తుంది, ఏ రకంగా ముందుకు పోతారు, ఆరోగ్యంగా ఎలా ఉంటారు? దీని మీద ఆలోచన చేయవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వాళ్ళకు హెయిర్ కటింగ్ కొరకు రూ. 12/-, ఆ డబ్బులకు ఎవరైనా చేస్తారా సార్? సబ్బులకు రూ. 50/-, ఒక సబ్బు కూడా రాదు సార్, ఒకొక్క సబ్బు రూ. 60/-ల నుండి రూ. 70/-లు ఉంటోంది. అదే విధంగా, బీసీ విద్యార్థులకు ట్యూషన్ చెప్పడానికి రూ. 1,500/-లు ఇస్తే, ఇంత గొప్ప జీతాలిస్తే చెప్పడానికి ఎక్కడి నుండి రావాలి సార్? ఎవరొచ్చి చెబుతారు? రూ. 1,500/-లు ఇచ్చి బీసీ పిల్లలకు ట్యూషన్ చెప్పండి, భరోసాగా మేమున్నామని అంటే, ఎక్కడికెళ్ళి సాధ్యమవుతుంది సార్? నేను చెప్పేది పాజిటివ్‌గా ఆలోచన చేయండి. ఒక పార్టీ సభ్యుడు చెబుతున్నాడు అని, వ్యతిరేకమే చెబుతాము మేము అనే ఆలోచన చేయకుండా, నేను నలుగురికి ఉపయోగపడే మాటలు చెప్పే ప్రయత్నం చేస్తున్నాను కాబట్టి, గౌరవ మంత్రిగారు పాజిటివ్‌గా ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా, ఆత్మ గౌరవ భవనాలకు సంబంధించి, గత ప్రభుత్వం కూడా అలాగే చేసింది, మాకేమో 56 శాతమున్నా కూడా సంఖ్యకు తగ్గ ఎమ్మెల్యేలు ఈ సభకు వస్తలేరు మా వాళ్ళు, ఈ సంఖ్యకు తగ్గ ఎన్నికైనప్పటికీ దానికి సమానంగా మంత్రి పదవులు కూడా మాకు రావు. ఇక ముఖ్యమంత్రి పదవి ఎప్పుడొస్తుందో తెలియదు కానీ, ఎక్కడా కూడా ఆత్మగౌరవ భవనాలని మాకిచ్చారు, కానీ, ఎక్కడా ఆత్మగౌరవంగా లేవు సార్. మాకు ఆత్మగౌరవ భవనాలకు స్థలాలెక్కడిస్తారు తెలుసా సార్, ఊరు నుండి 40-50 కిలో మీటర్ల దూరంలో ఇస్తారు. అదే ఎదిగినవారికి, సచివాలయానికి రెండు కిలో మీటర్ల దూరంలో, శాసన సభకు రెండు కిలో మీటర్ల దూరంలో ఇస్తారు. వెనుకబడ్డ వారికి మాత్రం హైదరాబాదు నుండి 40-50 కిలో మీటర్ల దూరంలో ఆత్మగౌరవ భవనాలు ఇస్తారు. దానికి నిధులిస్తున్నామని జి.ఓ.లు ఇస్తారు, నిధులివ్వరు. ఆ భవనాలు పూర్తి కావు. ఎక్కడ ఉంది సార్ మా ఆత్మగౌరవం? దయచేసి, ప్రభుత్వం ఈ విషయం మీద ఆలోచన చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా, కార్పొరేషన్లకు సంబంధించి, ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం కార్పొరేషన్లు ఫార్మ్ చేసింది, నయా పైసా ఇవ్వకుండా కార్పొరేషన్లు తయారు చేసింది, ఈ ప్రభుత్వం కూడా ఆ బాటలో ప్రయాణం చేయవద్దు, గత

ప్రభుత్వం చేసిన తప్పులు మీరు చేయొద్దని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా, ఎం.బి.సి.లకు సంబంధించి, Most Backward Class కొరకు వెయ్యి కోట్ల రూపాయలు గతంలో కేటాయించారు. దానిలోకెల్లి రూ.50 కోట్లు కూడా ఖర్చు కాలేదు. ఇదెక్కడైనా ఉంటదా? 95 శాతం ఖర్చు కాకుండా మీరు బడ్జెట్‌లో కేటాయింపులు ఇస్తే ఏం లాభం సార్? అంటే కేవలం బడ్జెటు ప్రవేశపెట్టిన నాడు మాత్రమే పుస్తకం చూపించి, కేవలం ఆ పుస్తకంలోని సంఖ్య చూసి మాత్రమే మేము సంతోషపడాలా సార్? ఎక్కడైనా ఇలా ఉంటుందా? వంద రూపాయలు బడ్జెట్‌లో పెట్టి, కేవలం రూ. 5/- మాత్రమే ఖర్చు పెట్టి, రూ. 95/- ఖర్చు కాలేదని అంటే ఏ రకంగా ఎం.బి.సి.లకు న్యాయం జరుగుతుంది ఒకసారి ఆలోచన చేయండి సార్.

అదే విధంగా, మొన్న ప్రభుత్వం శాసన సభలో ఒక తీర్మానం చేసింది. నేను ఆ తీర్మానం చూసిన తరువాత కొంత సంతోషపడ్డాను. ఇన్ని సంవత్సరాలుగా పడుతున్న ఈ రిజర్వేషన్ల సమస్యకు ఈ ప్రభుత్వం మంచి ఆలోచనతో రిజర్వేషన్లు పెంచుతామనే మాట ఇచ్చింది. కానీ, మీరు ఆ తీర్మానం చేసి చేతులు దులుపుకుంటే సరిపోదు, ఈ రాష్ట్రంలో ఉన్న బీసీల సంఖ్యని వెంటనే లెక్కదీసి, కులగణన చేసి, సంఖ్యకు తగ్గట్టు రిజర్వేషన్లు ఇస్తేనే మీరిచ్చిన మాటను నిలుపుకున్నవాళ్ళవుతారు, ఆ విధంగా చూడవలసిందిగా మీ ద్వారా ప్రభుతానికి, ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా, యాదవులకు సంబంధించి, ప్రభుత్వం నుండి వచ్చే సంగతి దేవుడెరుగు. కట్టిన డి.డి.లు, ప్రభుత్వం ఏమి ఇచ్చినా, ఇవ్వకపోయినా పర్వాలేదు, మేము ఇచ్చిన డి.డి.లు కనీసం మాకివ్వండని అంటే, ఈ ప్రభుత్వం ఇవ్వడంలేదు, గత ప్రభుత్వం కూడా ఇవ్వలేదు. దయచేసి వాళ్ళకు డి.డి.లు ఇచ్చేసి, వాళ్ళ కాంట్రిబ్యూషన్ లేకుండా గొల్ల కుర్మ సోదరులకు గొర్ల పథకాన్ని అమలయ్యేట్లుగా చూడాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా, ఫీజు రీయింబర్స్‌మెంటుకు సంబంధించి, బీసీలకే ఈ బాధ కూడా సార్. మేమెక్కడ చెప్పుకోవాలో, ఈ వేదిక ద్వారా మా బీసీ సమస్యలను చెప్పుకోవాలనే ప్రయత్నం చేస్తున్నాను సార్. 2014నుండి ఇప్పటి వరకు 10,000 ర్యాంకుల నిబంధన పెట్టి, మిగతా వాళ్ళకు కేవలం 30,000 ఇచ్చేసి, చేతులు దులుపుకుంటున్నారు. గత ప్రభుత్వం ఇలానే చేసింది, ఈ ప్రభుత్వం ఇలాగే చేస్తోంది. మాకింకొక లొల్లి పెట్టారు. బీసీ – ఇ తీసుకు వచ్చారు. బీసీలలో A,B,C,D గ్రూపులుంటే, unconditional గా BC-E కు స్కాలర్‌షిపులొస్తున్నాయి. BC-E లు ఎవరో తెలుసా అధ్యక్షా? మిగతా బీసీలకెందుకు రావట్లేదో తెలుసా అధ్యక్షా? BC-Eల మీద మాత్రమే ప్రేమ ఎందుకు? మిగతా వారికి ఇవ్వాలి కదా? మేము ముస్లిం సోదరులకు ఇవ్వవద్దని అంటలేము. వాళ్ళకు కావాలంటే ఇంకొకవది రూపాయలు ఎక్కువిచ్చినా మాకు అభ్యంతరం లేదు. మరి BC-E ముస్లిం సోదరులకిచ్చినట్లు మిగతా బీసీలకు ఇవ్వాలి కదా? ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం ఎవరైనా సరే. అక్బరుద్దీన్‌గారు గట్టిగా ఏదో ఉంటే, హమ్ హై తుమ్హారే సాత్ అని వీళ్ళు అంటారు, హమ్ బీ హై తుమ్హారే సాత్ అని వాళ్ళంటారు. మరి ఈ సభలో మాకెవరూ లేరా సార్? ఈ రాష్ట్రంలో మాకెవరూ లేరా? గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం రెండూ కూడా వాళ్ళ వైపు ఉంటది. అంతకు ముందు టీవీలల్లో చూస్తూ ఉండేవాన్ని, వాళ్ళ దగ్గర ఏ మంత్రమున్నదో ఏమో, ఒక మాట మాట్లాడితే మిగతా వారంతా మౌనంగా ఉండి, మేమున్నాం అని వీళ్ళు మద్దతిస్తున్నారు, మేమేమి పాపం చేశాం సార్? అందుకే ఏదైతే BC-E ముస్లిం సోదరులకు రెగ్యులర్‌గా ఇచ్చినట్లు మిగతా బీసీలకు కూడా వెంటనే స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంకా చాలా విషయాలున్నాయి, మాట్లాడాలపిస్తున్నది సార్. నేను ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే విమర్శలు ఏమీ చేయడం లేదు. ఉన్న విషయాలనే నేను సభ దృష్టికి మీ ద్వారా తెచ్చే ప్రయత్నం చేస్తున్నాను.

7.50 రా. బిసిలకు ఉపాధి అవకాశాలు లేవు. ఈ ఉపాధి అవకాశాలు లేని కారణంగా చాలా మంది

ఆత్మహత్యలు చేసుకున్నారు. బీసీలల్లో పెద్ద పెద్ద కోటీశ్వరులుండరు. మున్నూరు కాపుల జీవిత చరిత్ర చూసినా, ముదిరాజుల జీవిత చరిత్ర చూసినా, గౌండ్ల పరిస్థితి చూసినా, వడ్డెరోళ్ళు రాళ్ళు కొట్టే పరిస్థితి చూసినా, పద్మశాలీల పని చూసినా, గొల్ల కురుమ యాదవ, నాయి బ్రాహ్మణ, కమ్మరి, కుమ్మరి, రజకుల, గాండ్ల, గోండ్ల, బ్రహ్మపుత్ర, వడ్రంగి, స్వర్ణకారు, కంసాల, నకాషా.. నకాషా అనే కులం వాళ్ళు గణపతులను తయారు చేస్తారు. దేవుళ్ళను తయారు చేస్తారు సార్. దుర్గామాతలను తయారు చేసి ఇస్తారు. కానీ ఈరోజు మూడు పూటలా భోజనం చేయడానికి తినడానికి తిండి లేని పరిస్థితి వాళ్ళది. వాళ్ళ గురించి ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

విశ్వకర్మ సోదరులు ఎంత ఇబ్బందులలో ఉన్నారంటే, గౌరవ మంత్రిగారు ఈ విషయాన్ని కొంత వినే ప్రయత్నం చేయాలి. కులవృత్తుల వారికి కేంద్రప్రభుత్వం ఒక పథకాన్ని పెట్టింది. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అనే పథకాన్ని. అది కేంద్రప్రభుత్వ పథకమునో, లేదా భారతీయ జనతా పార్టీకి లబ్ధి చేకూరుతుందనో ఆలోచించకుండా, ఆయొక్క పథకం ద్వారా భారతదేశంలో అత్యధికంగా డబ్బులని ఈ రాష్ట్రానికి తీసుకొచ్చే విధంగా ప్రయత్నం చేయండి.

ఈ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి మిగతా సిస్టాన్నంతా మీరు అలర్టు చేయండి. దాంట్లో వేల కోట్ల రూపాయల ఆదాయం మన రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉంది కాబట్టి, ఆ పథకాన్ని ఉపయోగించుకోవడం ద్వారా బిసిలకు కొంత న్యాయం జరుగుతుంది కాబట్టి, ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంకో విషయం అధ్యక్షా, 2012వ సంవత్సరంలో ఎస్.ఐ ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు ఇప్పటికీ 12 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్నారు. వారిలో సగం మందికి సి.ఐలుగా ప్రమోషన్ వచ్చింది, మిగతా 66 మందికి ప్రమోషను రాలేదు. 317 జి.ఓ.ని అమలు చేయడం వల్ల 6వ జోన్ వాళ్ళు ముందు లిస్టులో ఉండి 2012వ సంవత్సరంలో అపాయింట్ అయిన ఎస్.ఐ.లు సగం మందికి ప్రమోషన్ వచ్చింది, సగం మందికి నష్టం జరిగింది. సూపర్ న్యూమరరీ పోస్టుల ద్వారా లేదా పోలీస్ స్టేషన్ల అప్‌గ్రేడేషన్ ద్వారా వారికి సి.ఐలుగా ప్రమోషన్లు ఇచ్చి న్యాయం చేయాలని కోరుతున్నాను.

వారిలో కూడా దాదాపు 90 శాతం మంది బిసి వర్గాలకు చెందిన వారు ఉన్నారు కాబట్టి ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. థ్యాంక్యూ.

మిస్టర్ స్పీకర్:- సభ్యులు కోఆపరేట్ చేసి 8.30 గంటల వరకైనా చర్చను ముగిస్తే డెప్యూటీ సిఎంగారు రిప్లై ఇవ్వాల్సి ఉంది. రేపు కూడా 19 డిమాండ్లపై చర్చలు వస్తాయి కాబట్టి, దయచేసి సభ్యులు కోఆపరేట్ చేయాల్సిందిగా కోరుతున్నాను. శంకరయ్య గారూ.

శ్రీ కె. శంకరయ్య (షాద్‌నగర్):- ధన్యవాదాలు అధ్యక్షా. 2024-25వ సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వెనుకబడిన తరగతుల వారికి సంక్షేమం కొరకై వివిధ కార్యక్రమాలను రూపొందించింది. రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల యొక్క సర్వతోముఖాభివృద్ధికి, వారిని సామాజికంగా, ఆర్థికంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా ఇతర కులాలతోపాటూ వారికి సమాన అభివృద్ధిని, సమానహోదాని సాధించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

జనాభాలో 50 శాతం ఉన్న బి.సిలకు గత బడ్జెట్‌లో కేవలం రూ. 6,229 కోట్లు మాత్రమే కేటాయించారు. ప్రస్తుత బడ్జెట్‌లో రూ. 9,200 కోట్లు బిసిల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కేటాయించడం హర్షదాయకం. బిసి సంక్షేమ శాఖ ప్రీ మెట్రిక్ పోస్ట్ వసతి గృహాల ద్వారా విద్యాభివృద్ధి నిమిత్తం బిపిఎల్ దిగువున వున్న బిసి కుటుంబాలకు చెందిన పిల్లలకు వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతోంది.

రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, బి.పి.ఎల్ దిగువనున్న బీసీ కుటుంబాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ హాస్టళ్ళ నిర్వహణ కోసం ఈ బడ్జెట్‌లో రూ. 332

కోట్లను కేటాయించడం జరిగింది. బీసీ వసతి గృహాలకు ఆధునిక భవనాల నిర్మాణం, భవనాల ఆధునీకీకరణ, భవనాలను మరమ్మత్తులను చేయడానికి విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించడానికి అవసరమైన చర్యలు ఈ ప్రభుత్వం చేస్తున్నది.

రాష్ట్రం ఏర్పడినపుడు రాష్ట్ర అప్పు రూ. 75 వేల కోట్లు. ప్రస్తుతం ఈ రాష్ట్ర అప్పు లక్షల కోట్ల రూపాయలకు చేరింది. 2024-25 సంవత్సరం బడ్జెట్‌లో ఎం.బి.సిలకు ప్రత్యేకంగా రూ. 400 కోట్లు కేటాయించడం జరిగింది. గతంలో ఎం.బి.సి.లకు వేల కోట్లల్లో బడ్జెట్ కేటాయించారు. కానీ మిత్రులు పాయల్ శంకర్ గారు చెప్పినట్లు ఏమాత్రం ఖర్చు చేయలేదు. ఎం.బి.సిలను పిలిచి భోజనాలు పెట్టి సంతృప్తి పరచి పంపించారే తప్ప ఆ ఎం.బి.సి కులాలను అభివృద్ధి పరిచే విధంగా ఏ ప్రయత్నం చేయలేదు గత ప్రభుత్వం.

ఈరోజు నాయి బ్రాహ్మణులకు, రజకులకు వంద యూనిట్ల వరకు ఉచిత కరెంటని చెప్పారు. అది మూడు, నాలుగు నెలలు మాత్రమే వారిని సంతృప్తి పరచింది అధ్యక్షా. ఆ తరువాత పూర్తిగా కరెంటు బిల్లులు కట్టాలని విద్యుత్ శాఖ వారి వెంట పడింది. గత ప్రభుత్వం ఇప్పటికీ ఆ బాకీలు పూర్తిగా కట్టలేదు. ఈ ప్రభుత్వమే వాటిని చెల్లించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ఉంది. రజకులు, నాయి బ్రాహ్మణులు రాష్ట్రంలో ప్రతి ఒక్కరి పరిశుభ్రతను కోరుకునే కులాలు. వారిని మంచిగా చూడాల్సిన బాధ్యత అందరిమీద ఉంది.

అదే విధంగా 2024-25 సంవత్సరం బడ్జెట్‌లో బిసి కాలేజీలకు, స్కూళ్లకు రూ. 522 కోట్లు, బిసి ఫైనాన్స్ కార్పోరేషన్‌కు రూ. 700 కోట్లు కేటాయించడం జరిగింది. వాస్తవానికి ఈ బిసి హాస్టళ్ళలో అనుకున్న విధంగా సౌకర్యాలు లేవు అధ్యక్షా. వాస్తవానికి వారికి హాస్టళ్ళలో మౌలిక వసతులు లేక ఇప్పటికీ కొన్ని హాస్టళ్ళలో టాయిలెట్లు కూడా లేక ఇబ్బంది పడుతున్నారు.

హాస్టళ్ళకు పక్కా భవనాలు లేక.. మంత్రిగారు ఏదో గొణుగుతున్నారు. మన ఊరు – మన బడి కార్యక్రమానికి మీరు వచ్చేవాళ్ళు. మీరు చూశారు. మీరు హాస్టళ్ళను చూశారు. మీరు అప్పుడైనా ఇప్పుడైనా మీమీద మాకు గౌరవం వుంది. ఈరోజు విద్యార్థుల పరిస్థితి ఘోరంగా ఉంది. విద్య అంతా విధ్వంసం అయిపోయింది. కాబట్టి ప్రత్యేక శ్రద్ధ పెట్టి భావితరాలను, మన పిల్లలను ప్రయోజకులుగా తీర్చి దిద్దవలసిన బాధ్యత ప్రభుత్వాలమీద పాలకుల మీద ఉంది అధ్యక్షా. తప్పకుండా వారి భవిష్యత్తు మెరుగుపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌ని తీసుకొస్తామని చెబుతోంది. చాలా మంచి విషయం అధ్యక్షా. ఈరోజు గురుకులాలకు కానీ, హాస్టళ్ళు కానీ పక్కా భవనాలు లేవు. కస్తూర్భా పాఠశాలలు కానీ రెసిడెన్షియల్ స్కూళ్ళు నియోజకవర్గాలలోనే కాకుండ ఇతర ప్రాంతాలలో కూడా పెట్టారు కాని సరైన వసతులు లేవు కాబట్టి పిల్లలకు చదువుకోడానికి చాలా ఇబ్బందులు ఉన్నాయి. మీరు తెస్తామన్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను తీసుకువస్తే చాలా బాగుంటుంది అధ్యక్షా. ఇప్పటికే ఈ పాఠశాలలను మధిర, కొడంగల్ ప్రాంతాలలో ఏర్పాటు చేశారని తెలుస్తోంది. మా నియోజకవర్గంలో కూడా దాదాపు 20 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది అధ్యక్షా, మా దగ్గర కూడా ఈ పాఠశాలను మంజూరు చేస్తే చాలా బాగుంటుంది.

8.00 రా. అధ్యక్షా, మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఈ దేశంలో అప్పటి నాయకులు నిస్వార్థంగా, ఈ భారతదేశంలో ప్రతి ఒక్కరిని, కులాలు, మతాలు, ప్రాంతాల భేదం లేకుండా, అన్ని విధాలుగా, ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అందరినీ ఒక సమ దృష్టితో చూసి, సమానత్వాన్ని సాధించాలి అందరినీ సర్వతోముఖాభి వృద్ధివైపు మళ్లించాలనే ఒక ఆకాంక్షతోని ఆరోజు రాజకీయ నాయకులు, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఈ దేశాన్ని పరిపాలించాయి. ఈ రోజు ప్రజావేదిక, అంటే ఓటు ద్వారా ప్రజల చేత, ప్రజల కొరకు, ఎన్నుకోబడిన ప్రభుత్వాలు, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఈ దేశంలో రావాలి, ఒక

కట్టుదిట్టమైన రాజ్యాంగాన్ని ఈ దేశంలో ఏర్పాటు చేసుకోవాలి, మనందరం రాజ్యాంగానికి లోబడి పరిపాలన కొనసాగించాలి, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఈ దేశంలో పనిచేయాలి. ఆరోజు నాయకులు నిస్వార్థంగా మనకు స్వాతంత్ర్యం తెచ్చిపెట్టి రాజ్యాధికారానికి దూరం ఉన్నారు.

కాని ఇవ్వాళ పార్టీలు వాళ్ల ప్రయోజనాల గురించి పనిచేస్తున్నారు, ప్రజల గురించి కాదు అధ్యక్షా. స్వార్థ ప్రయోజనాల కొరకే పనిచేస్తున్నారు. నేను ఒకరి గురించి అనటం లేదు. అన్ని పార్టీలు కూడా ఆ విధంగానే పనిచేస్తున్నాయి కాబట్టి ఇవ్వాళ మన జనాభా అత్యధికంగా బీసీలున్నారు. ఆ బీసీలకు సరి అయిన ప్రాతినిధ్యం లేదు ఎక్కడా. పార్లమెంటులో అయినా, అసెంబ్లీలో అయినా, జిల్లా పరిషత్తులో అయినా, ఎక్కడ అయినా గాని బీసీలకు తగు ప్రాతినిధ్యం లేదు కాబట్టి కొంతమంది బీసీలకు మాత్రమే రాజ్యాధికారం దక్కుతున్నది. మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసులు, అంటే సంచార జాతులు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారు అధ్యక్షా. వాళ్ల యాస, వాళ్ల గోస వినే నాథుడే లేడు. ఈ రాష్ట్రంలో అయితేనేమి, ఈ దేశంలో అయితే నేమి, సంచార జాతుల వాళ్లు గంగిరెద్దుల వాళ్లుగాని, పూసలోళ్లుగాని, మందులోళ్లుగాని, ప్రభుత్వ పథకాల ఫలాలకు దూరంగా ఉన్నారు. స్వాతంత్ర్యం రావడానికి ముందు ఏ విధంగా వాళ్ల స్థితిగతులున్నాయో, ఇవ్వాళ కూడా వారి పరిస్థితులు అదే విధంగా ఉన్నాయి కాబట్టి వాళ్లకి చట్టబద్ధత కల్పించాలి. ఆ చిన్నచిన్న కులాలను, సంచార జాతులను ఆదుకోలేనప్పుడు, ప్రజాస్వామ్యం ఎందుకు అధ్యక్షా? వాళ్ల దరిద్రాన్ని, వాళ్ల పేదరికాన్ని నిర్మూలించలేనప్పుడు ఈ ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు అర్థమే లేదు. తప్పకుండా ఈ చిన్న కులాలను, సంచార జాతులకు ఒక చట్టబద్ధత తీసుకొచ్చి, వారిని కూడా ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని విధాలుగా ప్రాతినిధ్యం కల్పించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం అధ్యక్షా. ఇది నా సొంత అభిప్రాయంగా తెలుపు కుంటున్నాను. తెలంగాణ తెచ్చుకున్నది ఎందుకు అధ్యక్షా? ఆరోజు మనందరం గగ్గోలు పెట్టాం. తెలంగాణ అన్ని రకాలుగా వివక్షతకు గురైందని చెప్పాం. తెలంగాణ వస్తే ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా మన తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని చెప్పి ఎన్నో ఉద్యమాలు చేశాము. అక్కడున్న వాళ్లు కూడా ఉద్యమాలు చేసిన్రు. చేయలేదనడానికి వీల్లేదు. కాని తెలంగాణ లక్ష్యం ఏంది అధ్యక్షా?

ప్రజలందరూ సర్వతోముఖాభివృద్ధి చెందాలి, ప్రగతిలో అన్ని కులాలకు భాగం కల్పించి, ముందుకు తీసుకుపో వలసిన బాధ్యత ఉంది అధ్యక్షా. ఏ కులం, ఏ మతం అన్నది కాదు. అందరిని కూడా సమానంగా చూసిన్నాడే ఈ పార్టీలకు మనుగడ ఉంటది. ఎప్పుడైనా మార్పు రాక తప్పదు అధ్యక్షా. ప్రజాస్వామ్యంలో మార్పు వస్తా ఉంటది. తప్పకుండా మార్పు వస్తుంది కాబట్టి, నేను కూడా ఈరోజు ఇక్కడ మాట్లాడగలుగుతున్నాను అంటే ఒక మార్పు. నేనొక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన. మన రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఆరోజు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నన్ను కూడా చేరదీసి, ఈరోజు రజక కమ్యూనిటీకి చెందినవాడినైనా, నాకొక మాట ఇచ్చి ఈ శాసన సభలో మీముందు నిలబడి, మాట్లాడే అవకాశం ఇచ్చారు కాబట్టి, ఇటువంటి ఆనవాయితీ రావాలి అధ్యక్షా. ప్రతి పార్టీలో రావాలి. ఒకరోజు అధికారంలో ఉంటే విచ్చలవిడిగా ఒక కుటుంబమే, నేను ఈ కుటుంబం ఆ కుటుంబం అనడం లేదు అధ్యక్షా. అందరికీ అవకాశం ఇచ్చే ప్రయత్నం అన్ని పార్టీలు చేయాలి. ఇవ్వాళ వడ్డెర, కుమ్మరి, కుమ్మరి వాళ్ల పరిస్థితులు ఏంది అధ్యక్షా? వాళ్లకి కూడా అవకాశం ప్రయత్నం అన్ని పార్టీలు చేయాలి. వడ్డెరోళ్లు పాపం ఎంత ఇబ్బందిపడుతున్నారు అధ్యక్షా? వారికి ఒక గుడ్డ ఇవ్వలేని పరిస్థితి ఉంది. తప్పకుండా, కుమ్మరోళ్లకు, వడ్డెరోళ్లకు, ప్రభుత్వం అనుకుంటే కొన్ని సౌకర్యాలు కల్పించవచ్చు. ఇవ్వాళ మైన్స్ కొల్లగొడుతున్నారు అధ్యక్షా. ఇవ్వాళ మట్టి అంటే బంగారమైపోయింది. అది ఎవరో లీజుకి తీసుకుంటారు. ఇదా అధ్యక్షా ప్రభుత్వాలు చేసేది, పాలకులు చేసేది? గతంలో జరిగిన విధంగా కార్యక్రమాలు జరగకుండా చూడాలని నా యొక్క విజ్ఞప్తి. సభా దృష్టికి తెస్తున్నా, అందరి దృష్టికి తెస్తున్నా. గుట్టలు మాత్రం.. వడ్డెరోళ్లు కష్టం చేసుకుని బతుకుతారు అధ్యక్షా, వారికే

లీజుకిస్తే బాగుంటుంది. కుమ్మరోల్లకు చెరువుల్లో సిల్ట్ ఉంటది అధ్యక్షా. ప్రతి సంవత్సరం ఆ సిల్ట్ తీస్తారు. ఆ వండ్రు మట్టిని కుమ్మరోళ్ళకు కేటాయిస్తే బాగుంటది. ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచించి, సబ్బండ వర్గాల వారిని ఆదుకోవాలి. వారికి రాజకీయ ప్రాధాన్యత కల్పించి, ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచి, వారికి నాణ్యమైన విద్యా వకాశాలు కల్పించే విధంగా ఈ ప్రభుత్వం పనిచేయాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు.

SRI K MADAN MOHAN RAO (YELLA-REDDY):- Hon'ble Speaker Sir, esteemed Members of the Assembly, today I stand before you to address the critical issue of Labour and Employment in our beloved State Telangana. Sir, it is imperative that we recognise the pivotal role that labour placed in our economy and development of social progress. Sir, our State workforce is the backbone of our economy. It is our responsibility to ensure the welfare and create opportunities for gainful employment. Thank you Sir for giving me this opportunity. It is a beautiful topic, very good Demand.. Labour and Employment Sir.

తెలంగాణ గురించి కొట్లాడినాము, ఎంప్లాయ్‌మెంట్ గురించి కొట్లాడినాము. మరి ఈరోజు ఇదే తెలంగాణలో మనము unemployment గురించి మాట్లాడుతున్నాము. ఈరోజు తెలంగాణలో 7 శాతం unemployment ఉంది. మనం ఈ నిరుద్యోగాన్ని పోగొట్టడానికి విద్యార్థుల్లో skill gap తగ్గించడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మంచి ప్రణాళికతోని Skills Development Universityని తీసుకురావడం జరిగింది. Skill Development, HSU Hyderabad Skill University which was the wonderful idea Sir. ఈ రోజు గ్లోబలైజేషన్‌లో in global connectivity, in Technology, in the last 1000 years, last 500 years, last 200 years, it has been developed since last 2 decades. Technology is growing very fast Sir. ఈరోజు మనం బంగారు తెలంగాణ అని మాట్లాడుతున్నాం. గత ప్రభుత్వం పది సంవత్సరాలు బంగారు తెలంగాణ అని మాట్లాడింది. ఈరోజు నేను ఎల్లారెడ్డి నియోజక వర్గాన్ని రిప్రజెంట్ చేస్తున్నాను సార్. I was born there, I went to America just because of educational skills Sir. ఈ రోజు నా constituency Rural constituency, backward constituency Sir. ఈరోజు యువకులు నిరుద్యోగంతో బాధపడుతున్నారు. రెండు రకాల నిరుద్యోగం ఉంది. మనం లేబర్ అంటే Uneducated labour and educated labour also Sir. ఈ టెక్నాలజి, ఈ అభివృద్ధి వలన హైదరాబాద్‌లో 40 బిల్డింగులు రాగానే, ఒక అరవై కంపెనీలు రాగానే చాలా డెవలప్ అయిపోయినట్లు మాట్లాడుతున్నాము.

8.10 రా. No sir, I don't believe it. బంగారు తెలంగాణ జరగలేదు. గ్రామాలు పట్టుకొమ్మలని గాంధీగారు చెప్పినట్లు ఈ ఎకానమీ కొమ్మలు, ఏరోజు అయితే పేదవాడు ....., రూరల్ ఎకానమీ గురించి మర్చిపోతున్నాము. గత ప్రభుత్వం యొక్క తలసరి ఆదాయం అన్ని జిల్లాలలో, గ్రామాలలో ఒకే విధంగా లేదు. గౌరవనీయ ముఖ్యమంత్రిగారు స్కిల్ యూనివర్సిటీలో 17 different types of skills శిక్షణ ఇస్తారని చెప్పడం జరిగింది. ఈరోజు తెలంగాణలో youth between 15-29 age group, as per the data, 19% youth are unemployed. What did it say Sir? సుమారు 20 శాతం యూత్ గ్రామాలలో నిరుద్యోగులుగా ఉన్నారని తెలుస్తుంది. నేను చెబుతున్న ప్రతి మాటకు రూరల్ నుండి వచ్చిన ప్రతి ఎమ్మెల్యేలు they are getting connected Sir. మేము కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలము డిమాండ్స్ గురించి మాట్లాడుతున్నప్పుడు సభా సమయంలో ప్రభుత్వం వినియోగించే ప్రతి రూపాయి ప్రజల డబ్బుతో మనం ఇక్కడ స్పెండ్ చేస్తున్నాము. ఎల్.ఎ. మినిస్టర్ గారు, మినిస్టర్ గారు బ్యూటిపుల్ డిమాండ్స్‌ను పెట్టారు కానీ, వాటిపై సరిగ్గా చర్చలు జరగడం లేదు. ఎందుకంటే Because I don't believe in it Sir, this is my personal opinion. ఈ డిమాండ్స్‌లో నిరుద్యోగులున్న ప్రతి నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు ఫీల్ అవుతున్నారు. It doesn't matter with which party

we belong to, but we all belong to human kind, human beings Sir, we are coming from the rural background. మొత్తం తెలంగాణలో 1040 డిగ్రీ కాలేజీలు ఉండగా, ప్రతి సంవత్సరం రెండు లక్షల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని వారిలో only 10% are getting jobs. What about remaining 1,80,000? We are accumulating every year పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఐటీ గురించి మాట్లాడుతున్నారు. I am also an IT professional. I have been doing business for 25 years in IT ఆరు, ఏడు లక్షల మందికి ఐటీ రంగంలో ఉద్యోగాలు వెస్ట్‌లోని హైద్రాబాద్ డెవలప్ అయినంత మాత్రాన మా ఎల్లారెడ్డి నియోజకవర్గానికి వచ్చి చూడండి సార్. డిగ్రీ పూర్తి చేసిన ప్రవళిక అనే అమ్మాయిని ఏం చేస్తున్నావని అడిగితే మేస్త్రీ దగ్గర ఇటుకలు మోస్తున్నానని సమాధానమిచ్చింది. ఈరోజు ఎక్కువ మంది మా ప్రాంతం నుండి గల్ఫ్ కంట్రీలకు వెళుతున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి సుమారు 15 లక్షల మంది గల్ఫ్‌లో పని చేస్తున్నారు. తెలంగాణ బంగారు తెలంగాణ, ధనిక రాష్ట్రమైతే ఇంత మంది ఎందుకు అక్కడికి వెళ్లి జీవిస్తున్నారు? దాదాపు రెండు వేల శవ పేటికలు వస్తున్న వివరాలు హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో పోలీస్ రికార్డులో ఉన్న వివరాలను సేకరించి చెబుతున్న విషయాలు మీకు తెలిసే ఉంటుంది, ఈ విషయం గురించి అడిగే నాథుడే లేడు. స్కిల్ యూనివర్సిటిలో 17 రకాల కోర్సులైన Data processing, Analytics, Robotics లాంటి కొత్త టెక్నాలజీని తీసుకొస్తున్నందుకు, అదే విధంగా ఐటిఐ కాలేజీల గురించి ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, సుమారు 65 ఐటిఐ కాలేజీల అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్‌ను ఏర్పాటు చేయడానికి కొత్త టాటా టెక్నాలజీ లిమిటెడ్ వారితో చేస్తామని ఒక బ్యూటిఫుల్ ప్రోగ్రామ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని చెప్పినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, క్యాబినెట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మనం అభివృద్ధిలో చాలా వెనుకబడి పోతున్నాము. reskilling, upskilling కావడం లేదు. ఆనాటి UPA ప్రభుత్వం మన్మోహన్ సింగ్‌గారు National Skill Development Corporation ప్రారంభించగా, ఇప్పుడు అదే ఎన్ఎస్‌డిసితో హెచ్ఎస్‌యూ పని చేయబోతుంది. మన తెలంగాణలో సుమారు 75 ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీలు, 58 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలుండగా వీటిలో సుమారు 10 వేల మంది....., I am not talking about rich IT people. కేవలం డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటిఐ పేద విద్యార్థుల గురించి మాట్లాడుతున్నాను. నేడు కూలి వాని కొడుకు కూలిగా, రైతు కొడుకు రైతుగానే మిగిలిపోతున్నాడు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఏదో జరుగుతుందని, మా ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని నిరుద్యోగులు జాబులు లేక ఉన్న ఆస్తులను అమ్ముకొని హైదరాబాదుకు వచ్చి ఇక్కడ కూడా జాబులు లేక తిరిగి గ్రామాలకు వెళ్లి పనులు చేసుకుంటున్నారు. రూరల్ ఎకానమీని డెవలప్ చేయడానికి స్కిల్ డెవలప్ సెంటర్ అనేది one of the beautiful concepts Sir. దీనిలో How do we improve యూత్ ఎంప్లాయి పోగ్రామ్, Industrial growth and job creation, ఇండస్ట్రియల్ గ్రోత్ అంటే కేవలం హైదరాబాద్ చుట్టుప్రక్కలా గ్రోత్ కాదు సార్. We have to create industrial sector in rural areas. స్కిల్ డెవలప్‌మెంట్ చేసుకుంటూ, రూరల్ ఇండస్ట్రీలను ఇనిషియేటీవ్‌గా తీసుకోవాలి.

ఉమెన్ వర్క్ ఫోర్స్ విషయానికి వచ్చినట్లైతే, we are not good at women work force Sir. Less than 24% women are involving in this. మనం ఇక్కడ ఉమెన్ ఎంకరేజింగ్ ప్రోగ్రామ్ చేయాలి. శిశు సంక్షేమ శాఖా మంత్రిగారైన She is a wonderful Minister, సీతక్క గారి ఆధ్వర్యంలో గ్రామాల్లో ఉమెన్ ఎంకరేజింగ్ ప్రోగ్రామ్స్ చేస్తారని ఆశిస్తున్నాను.

డిజిటల్ ఎకానమీ ఐటి Sir, digital economy is not just about IT. ఈరోజు ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ కార్యకలాపాలు గ్రామాల్లో జరుగుతున్నాయి. ఈరోజు గ్రామాల్లో డిజిటల్ ఎకానమీని encourage చేయాలి. ముఖ్యంగా నేను చెప్పదలుచుకున్నది ఏమిటంటే

నిరుద్యోగిత, నీళ్లు నిధులు, నియామకాలు అన్నాము కానీ, నియామకాల్లో చాలా వెనుకబడిపోయాము. మనం ఎంతసేపు టెక్నాలజీ గురించే మాట్లాడుతున్నాము కానీ, రూరల్ గురించి మాట్లాడడం లేదు. గ్రాడ్యుయేట్స్‌ను మనమే లేబర్‌గా మారుస్తున్నాము. One of the lowest unemployed countries are Qatar and Switzerland. ఇప్పుడే గౌరవనీయ ముఖ్యమంత్రిగారు వచ్చారు. స్కిల్ డెవలప్‌మెంట్, హెచ్ఎస్‌యూ చాలా అద్భుతమైన ప్రోగ్రామ్స్ అని ఇప్పుడే మీ గురించే చెబుతున్నాను. ఎందుకంటే నిరుద్యోగులు ఎక్కువగా ఉన్న దేశాలలో వారు చేసే తప్పు ఒకటే వారు నేర్చుకున్న విద్యకు ఇండస్ట్రీలు రెడీగా ఉన్నాయా లేవా అని చూడాలి. ఇవి లేకుండా 90 శాతం ....., ఈరోజు తెలంగాణలో 176 ఇంజినీరింగ్ కాలేజీలుండగా, ప్రతి సంవత్సరం ఒక లక్ష మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్ బయటికి వస్తున్నారు. మీ నియోజక వర్గంలో కూడా జాబ్స్ కావాలనే నిరుద్యోగులను చూసి ఉంటారు. Only 10% are absorbing into the market. What does it mean? 10 శాతం మంది అంటే 10 వేల మందిని మాత్రమే మార్కెట్‌లో తీసుకోవడం జరుగుతోంది. టిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాల్లో ప్రతి సంవత్సరం 90 వేల విద్యార్థులను నిరుద్యోగులుగా ఎక్యుములేటింగ్ చేసుకోవడం జరిగింది. అంటే 9 లక్షల నిరుద్యోగ విద్యార్థులు మిగిలిపోయారు. ఎంతసేపు మనం ఐటి డెవలప్‌మెంట్, ఐటి కారిడార్, వెస్ట్ డెవలప్‌మెంట్, 6 లక్షల నుండి 9 లక్షల ఉద్యోగాలు ఐటిలో వచ్చాయనే మాట్లాడు కుంటున్నాము IT is in globalisation, global connectivity. It has already been happening Sir. It is not a great thing, yes, we have done, infrastructure is there, నేను కోరేదేమంటే ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్ బజ్జీలు అమ్ముకుంటున్నారు, ఫార్మాలో, ఇండస్ట్రీలలో పని చేస్తున్నారు. అసంఘటిత రంగాలలో పనిచేయవలసిన పరిస్థితులొచ్చాయి.

ఈరోజు ముఖ్యమంత్రిగారు ఒక మంచి చారిత్రాత్మక, హిస్టారికల్ he will remain in the history. This Hyderabad Skills University will be remained in the history. హైదరాబాద్ మన ఎల్వీ మినిస్టర్ గారు శ్రీధర్ అన్న గారు, భట్టీ గారు సెంట్రల్ యూనివర్సిటీలో they have graduated from it.అటువంటి మంచి యూనివర్సిటీని అప్పుడు ప్రారంభించారు. ఇప్పుడు హెచ్ఎస్‌యూ నుండి 17 రకాల స్కిల్స్‌తో తప్పకుండా తెలంగాణలో ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో 100 శాతం రూరల్ పీపుల్‌కి, ఎల్లారెడ్డి నియోజక వర్గం నుండి వచ్చే వెనుకబడిన తరగతుల వారికి, గల్ఫ్ నుండి 100 శాతం మైగ్రేషన్స్‌కి స్కిల్స్ డెవలప్‌మెంట్ గురించి చెబితే గల్ఫ్‌లో ఉన్న బాధితులు సుమారు 15 లక్షల మంది వారు పది వేల చొప్పున సుమారు రూ. 1500 కోట్లు రాష్ట్రానికి ఇస్తారు. ఎకానమీని రివైవ్ చేసుకోవడానికి, డెవలప్‌మెంట్ చేసుకోవడానికి వారిని మనం స్కిల్ యూనివర్సిటికి తీసుకురాగలిగితే మైగ్రేటెడ్ పీపుల్ వలస పోనవసరం లేదు.

8.20 రా. అధ్యక్షా, రామగుండంలో గానీ, సింగరేణిలో గానీ..., సుమారు చాలామంది లేబర్‌గా ఉండిపోతున్నారు కానీ, కొత్త స్కిల్స్ అప్‌గ్రేడ్ లేకుండా ఓపెన్ కాస్ట్‌లో పనిచేసుకుంటూ బొందల గడ్డగా ఆ ప్రాంతం తయారైంది. మరి ఈసారి చాలమంది కూడా డిమాండ్ చేస్తూ అడుగుతున్నారు. ఈ సభా వేదికగా మీకొక హంబుల్ రిక్వెస్ట్ కూడా ఉంది. కాంట్రాక్ట్ లేబర్లు 12-16 గంటల వరకు పని చేస్తున్నారు. వారు ఫుల్‌టైం ఎంప్లాయిస్ కంటే ఎక్కువ పనిచేస్తున్నారు. లేబర్స్‌గా ఉండి పోతున్నాము, మా జీవితాలు నాశనమైపోతున్నాయి, మమ్మల్ని పర్మినెంట్‌గా చేసుకోవాలని వారు అడుగుతున్నారు. గౌరవ ముఖ్య మంత్రి గారికి కూడా ఈ సభ వేదిక ద్వారా నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. As per the Hon'ble Supreme Court and the G.O.Ms.No.22.... before I conclude, I definitely thank you Sir. We all are the Members of the Legislative Assembly. వారందరూ కూడా తప్పకుండా ఈ రూరల్ ఎకానమీ, రూరల్ గ్రోత్ గురించి మాట్లాడుకోవాలి. One of the initiatives.. ఏవైతే industries వస్తున్నాయో Small Scale Industries , Industries Department వాటిని కొద్దిగా రూరల్‌కి పుష్ చేస్తే గాని మాలాంటి రూరల్ ఎకానమీ ఉన్నా నియోజక వర్గాలు బాగుపడతాయి.

ఈరోజు ముఖ్యమంత్రిగారు డ్రగ్స్ గురించి మాట్లాడుతున్నారు. చాలా జీరో టాలరెన్స్‌కు వెళుతున్నారంటే, because of unemployment. It is just because of rural నుండి వచ్చి ఈ రోజు ఇక్కడ మా నియోజకవర్గం నుండి పక్కన ఉన్న నియోజకవర్గానికి ఎందరో స్విగ్గీ డ్రైవర్లుగా ఉండిపోతున్నారు. Because of lack of skills ఈరోజు నేను అడిగేది ఒక్కటే సార్. Before I conclude, గత టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను. ఈ రోజు హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందుతుంది. I being a Telangana Citizen ఈ రోజు హైదరాబాద్ టెక్నాలజీ పరంగా అభివృద్ధి చెందిందో I want my Telangana people 70% కాదు సార్. ఈరోజు the migrated people are getting benefitted in Hyderabad. తెలంగాణ వారు 20% కంటే ఎక్కువ లేరు. అంతా రూరల్‌లో ఉండిపోతున్నారు. ఇక్కడ చదువుకొని మళ్లీ వెళ్లి వ్యవసాయం చేసుకున్న రైతు బిడ్డ రైతుగానే ఉండిపోతున్నారు, కూలీ పని చేస్తున్న వారి బిడ్డ కూలీగానే ఉండిపోతున్నారు. ఇదొక నిరుద్యోగం అనేది తెలంగాణకు గుదిబండలాగా తయారైంది. ఆరోజు బంగారు తెలంగాణ అని ఒక మార్కెటింగ్ యాడ్ యూజ్ చేసుకున్నాము. ఎక్కడా కూడా స్థానికంగా జీవిత ప్రమాణాలు బాగు పడలేదు. రూరల్ బ్యాక్ గ్రౌండ్‌లో మనిషికి కావలసినవి మూడు. తినడానికి తిండి, త్రాగడానికి మంచినీరు, ఉండడానికి ఇల్లు కావాలని, unemployment ని ruled-out చేస్తారని కోరుకుంటూ, మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ పైడి రాకేష్ రెడ్డి (ఆర్మూర్):- ధన్యవాదాలు అధ్యక్షా, ఈ రెండు రోజుల నుండి నాకు ఒక వందలాది ఫోన్లు వస్తున్నాయి. ఈ సభ మొత్తంలో గల్ఫ్ రిటర్న్ నేను ఒక్కడినే ఉన్నాను. నేను గల్ఫ్‌లో కార్మికుడిగా పనిచేశాను. ఈ తెలంగాణ రాష్ట్ర మూడవ శాసన సభలో ఒక గల్ఫ్ కార్మికుడినైనా నేను ఎమ్మెల్యేగా అడుగుపెట్టాను. ఎవరికి పట్టని ఎడారి బిడ్డల కథ. చాలా దుర్భరమైన జీవితాలు వారివి. ఇక్కడ నుండి చాలామంది దుబాయ్‌కి వెళ్ళిన వారిలో నాకు తెలిసిన నా స్నేహితులు కూడా ఉన్నారు. బుర్జ్ ఖలీఫా చూశారు, దుబాయ్ షాపింగ్ మాల్ చూశారు. ప్రత్యేకంగా ఉత్తర తెలంగాణ శాసన సభ్యులు సోదరుడు శ్రీధర్ బాబు గారు కావచ్చు, పొన్నం ప్రభాకర్ రావు గారు కావచ్చు దుబాయ్ లేబర్ క్యాంపుల్లో చాలామంది తిరిగారు. అక్కడ చాలా దారుణమైన పరిస్థితులున్నాయి. వారి గురించి పట్టించుకునేవారు లేరు. ముఖ్యంగా మా దురదృష్టం ఏమిటో కాని, కరీంనగర్, నిజామాబాద్ మరియు ఓల్డ్ సిటీని రెండు తరాలు వెంటాడుతుంది. ఇప్పటికీ జగిత్యాలలో కన్నీరు మొదలవుతుంది. బొంబాయి బస్సు బయలుదేరుతుంది. మెట్‌పల్లి, కోరుట్ల, ఆర్మూర్, నిజామాబాద్ దాకా తల్లులు, బిడ్డలు ఏడ్వటం, భర్తలు కన్నీళ్ళు కుక్కుకుంటూ బొంబాయి నుండి దుబాయ్ వెళ్తారు. ముఖ్యంగా బొంబాయి, దుబాయ్ మాటలు చెప్పి.., తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మా బ్రతుకులు మారతాయని ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నాము. అప్పుడున్న గత ప్రభుత్వం కావచ్చు, ఇప్పటి ప్రభుత్వం కావచ్చు వారికి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో అభయ హస్తం ఎన్నికల మేనిఫెస్టోలో పేజీ నం. 35, 36లో 28వ అంశంగా గల్ఫ్ కార్మికులు, ఎన్ఆర్ఐల సంక్షేమం పేరుతో 4 హామీలు ఇచ్చారు. ముఖ్యంగా మన గౌరవనీయ ముఖ్యమంత్రి గారు సెప్టెంబర్ ఈ మధ్య 4 మీటింగులు కూడా పెట్టారు. ఏప్రిల్ 16 నాడు గల్ఫ్ సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటించారు. ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేకుండా గల్ఫ్ సంక్షేమం ఎలా సాధ్యమవుతుందో.., ఇంకొక విషయం చెబుతాను.

ఈ సభ వినని, తెలంగాణ ప్రజలు వినని ఒక్క సంఘటన చెప్తాను. ఏ కుటుంబ సభ్యుడైనా చనిపోతే ఒక్క రోజు ఏడుస్తాము, మూడు రోజులు ఏడుస్తాము, 12 రోజులు ఏడుస్తాము. కానీ, మా ఉత్తర తెలంగాణ పల్లెల్లో ఆరు, ఆరు నెలలు ఏడుస్తారు. శవం ఎప్పుడు వస్తుందో తెలియదు. పెట్టెలో శవం మురుగుతూ, ఉంటుంది. ఇక్కడ

కన్నీళ్ళు ఎన్నిరోజులో కూడా తెలియదు. ప్రత్యేకంగా దయచేసి దక్షిణ తెలంగాణ మంత్రులకు చెప్తున్నాను. దక్షిణ తెలంగాణ ప్రాంతంలోని మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం కావచ్చు.. గల్ఫ్ వలసలు లేవు. ఏ వలసలు ఉన్నాయో కాని గల్ఫ్ వలసలు లేవు.

దయచేసి 50 ఏండ్ల కన్నీటి గాథలు చూడండి. ఇప్పటికీ కూడా రోజు ఫోన్లు వస్తాయి. నిన్న రాంనగర్ వెళ్ళాను. గౌరవ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు బోనాలకి పిలిస్తే వెళ్ళాను. అక్కడ సప్లై చేస్తున్న బాబు నవీన్ అని కామారెడ్డి అబ్బాయి. వాళ్ళ నాన్న సౌదీకి వెళితే రెండు సంవత్సరాల నుండి అడ్రస్ లేకుండా పోయారు. తను బంజార పిలగాడు. ఎవరికి చెప్పాలో తెలియదు, ఎక్కడికి వెళ్ళాలో తెలియదు. పెట్టెల్లో శవాలు. ఎక్కడికి వెళ్ళాలి ఆ భార్య? ఎన్ని రోజులు ఏడ్వాలి? శవం వచ్చేవరకు ఇండ్ల నుండి బయటికి వెళ్ళరాదు. మనము 12 రోజులు కాగానే కర్మ అయిపోయిందని ఎవరి పనులు వారు చేసుకుంటారు. కొడుకు బడికి పోతే, మీ నాన్న శవం ఎప్పుడు వస్తుందని అంటారు. తల్లి బయటికి పోతే నీ కొడుకు శవం ఎప్పుడు వస్తుందని అంటారు. ఇవి 50 సంవత్సరాల కన్నీటి గాథలు అధ్యక్షా. బొంబాయి అన్నారు, దుబాయ్ అన్నారు, బొగ్గు బాయి అన్నారు. వెళ్ళినప్పుడుల్లా రూ.5 లక్షలు ఖర్చు పెట్టి వెళ్తారు. లేబర్ క్యాంపుల్లో తిరుగుతారు. మీకు మేము ఉన్నామంటారు. మళ్ళీ ఒక్కరు కూడా ఉండరు. 15 లక్షల మంది సోదరులు మదన్ చెప్పినట్లు.., ఎవరు అధ్యక్షా. తెలంగాణ బడ్జెట్‌లో ఎటువంటి అవకాశాలు పొందని వాళ్ళు తెలంగాణ ప్రజాకర్షణ పథకాలు అని ఎటువంటి బెన్‌ఫిట్ పొందని వాళ్ళు. 55 డిగ్రీల ఎండల్లో కళ్ళు తిరుగుతున్నాయని ఒకరు, పాస్‌పోర్టు లేదని ఒకరు చిన్న చిన్న నేరాలకు జైలుకెళితే, పలకరించేవారు లేరు, న్యాయ సహాయం లేదు. కాబట్టి, వారి బ్రతుకులు మారాలంటే, నేను సిఎం గారికి లెటర్ పెట్టాను. ఎందుకంటే, గౌరవనీయ ముఖ్యమంత్రి గారికి నేను చెప్పాను. ముఖ్యమంత్రి గారు ఉన్నప్పుడే కావాలి. ఎందుకంటే ఆయన ఆలోచన విధానం, సాటి మనసుల పట్ల స్పందించే విధానం.., వారికి ఏం కోరికలు లేవు. రూ. 1000 కోట్లు అధ్యక్షా. బడ్జెట్ 3 లక్షల కోట్లు. విద్యుత్ ప్రాజెక్టులో రూ. 8 వేల కోట్ల లీక్ జరిగిందని ఉదయం ముఖ్యమంత్రి గారు అన్నారు. అధ్యక్షా, నేను అవినీతిలోకి పోవట్లేదు. ఆ పార్టీ, ఈ పార్టీ అని ఏ పార్టీ లేదు. నాది పేదోడి పార్టీ, లేనోడి పార్టీ, ఎడారిలో ఏడ్చినోడి పార్టీ. 1000 కోట్లు అధ్యక్షా, 1000 కోట్లు పెట్ట మంటున్నారు. చచ్చిపోతే పదిలక్షలు, ఒక శవం తీసుకురావడానికి ఒకసెల్, ఒక హెల్ప్‌లైన్ వేల కోట్లు మొన్న గాక మొన్న గౌరవనీయ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుగారు అన్నారు. 25,672 కోట్ల 8 లక్షల రూపాయలు మొక్క మొలవని భూములకు ఇచ్చారు. కరీంనగర్, నిజామాబాద్‌వాళ్ళు ఏ పాపం చేశారు. మొన్న ఫోన్ చేసి ఒక అబ్బాయి.. అన్నా మేము కొడంగల్‌లో పుట్టినా బాగుండేదని అంటున్నాడు. అభయహస్తం మేనిఫెస్టోలో పెట్టారు, ఇంప్లిమెంట్ చేపిస్తాము. గౌరవ ముఖ్యమంత్రి గారిని అడుగుతాము. ముఖ్యంగా దయచేసి ఈ సమస్యను అధ్యక్షా, మీరు తండ్రి లాంటి వారు. ఈ సమస్య ఎవరికి చెప్పాలి. కొందరు యూరప్‌లో, కొందరు ఇంగ్లాండ్‌లో చదువుకున్నారు. కొందరు కోటీశ్వరులుగా ఉన్నవారు సభలో వచ్చారు. నేను దుబాయ్‌లో కార్మికుడిగా పనిచేశాను.

8.30 రా. అధ్యక్షా, నేను దుబాయిలో కార్మికుడిగా పని చేశాను. అధ్యక్షా అక్కడ నేను ఏమి పని చేశానో నాకు తెలుసు. చిన్న తప్పుకు మూడు సంవత్సరాలు జైలులో ఉంటారు. అడ్వకేట్ దగ్గరకు పోదామంటే వాళ్ళకు తెలియదు. డాక్టర్‌కు 200 దిర్హమ్స్ కన్సల్టెంట్ ఫీజ్ కట్టాల్సి వస్తుందని కడుపు నొప్పి వస్తే ఇంటి దగ్గర పడుకుంటారు. కాబట్టి దయచేసి మీరు చూడని ఎడారి బ్రతుకుల గురించి ఇక్కడున్న ప్రభుత్వానికి తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ఈ బడ్జెట్‌లో గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమం కోసం రూ. 1000 కోట్లు కేటాయించాలి. సమగ్ర ప్రవాస భారతీయ విధానాన్ని (ఎన్ఆర్ఐఎస్) ప్రవేశపెట్టాలి. గల్ఫ్ తదితర దేశాల వలస కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలి. ముఖ్యమంత్రి గారు కూడా సెప్టెంబర్ 10వ తేది లోపు చేస్తామని చెప్పారు. గల్ఫ్ కుటుంబాల

మృతులను ఆదుకోవడానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. ముంబాయిలో భారత దేశ విదేశీ వ్యవహారాల మంత్రి విదేశీ భవన్ ఏర్పాటు చేసింది. ఇదే తరహాలో యుఏఈ దుబాయిలో తెలంగాణ ప్రవాస భవన్ ఏర్పాటు చేయాలి. రేషన్ కార్డుల నుంచి, ఓటర్ లిస్టు నుంచి గల్ఫ్ కార్మికుల పేరు తొలగించవద్దు. అన్ని సంక్షేమ పథకాలను గల్ఫ్ కార్మికులకు వర్తింప చేయాలి. జీవిత బీమా, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్లతో కూడిన సమగ్ర సాంఘిక భద్రత (Social Security Scheme) ప్రవేశపెట్టాలి. విదేశాల నుండి తిరిగి వచ్చిన వారికి సబ్సిడీతో కూడిన రుణాలను స్థానికంగా ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలి. జైళ్ళల్లో మగ్గుతున్న ఉత్తర తెలంగాణ అమాయక బిడ్డలకు లీగల్ ఎయిడ్ ఇవ్వాలి. ఏళ్ళ తరబడి విదేశాల్లో తల్లికి దూరమై, పల్లెకు దూరమై, సంసారానికి దూరమై, బిడ్డలకు దూరమై ఒంటరిగా నివసిస్తున్న వాళ్ళకు సంవత్సరానికి ఒకసారి రిటర్న్ టికెట్ ఇవ్వాలి. వేల కోట్ల ఉచిత పథకాలను ఇస్తున్నాము. వాళ్లు గత పది సంవత్సరాల నుండి రూ. 1లక్ష 80 వేల కోట్లు వారు పంపించారు. వాళ్ళకు ఎందుకు ఇవ్వలేము? ఈ విషయమై గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా 05.07.2024 నేను లెటర్ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఈ గ్రామాలకు వెళ్ళినప్పుడు గత పది సంవత్సరాల్లో బిడ్డ రూ. 7 లక్షల కోట్లు అప్పు అయిందంట కానీ ఎవరికి ఇళ్ళు రాలేదని అంటున్నారు. పది సంవత్సరాల్లో ఆర్మూర్‌లో ఒక్క ఇల్లు కూడా రాలేదు. పక్క నియోజకవర్గాలు, కొన్ని జిల్లాల్లో 10వేల ఇళ్ళు వచ్చాయి. ఇప్పుడు మళ్ళీ ఈ బడ్జెట్‌లో 3,500 ఇళ్ళు వారికి, 3,500 మాకు కేటాయించారు. అది ఎట్లా వీలవుతుంది అధ్యక్షా? మూడు సార్లు తిన్న వాడికి మాతోటే పళ్ళెంలో పెట్టడం, నాలుగు సార్లు తిన్న వాడికి మాతోటే పళ్ళెంలో పెట్టడం అంటే ఎట్లా అధ్యక్షా? మళ్ళీ స్థలం ఉన్నవాళ్లకే ఇస్తామంటున్నారు. దయచేసి మీ ద్వారా ప్రభుత్వానికి చెబుతున్నాను. స్థలాలు ఉన్న వాళ్ళకు రూ. 5లక్షలు ప్రభుత్వ పథకం క్రింద ఇవ్వండి. వాళ్ళతోనే స్థలాలు లేని వారికి స్థలాలు ఇవ్వండి. మరుసటి సంవత్సరం వారికి రూ.5లక్షలు డబ్బులిచ్చి ఇళ్ళు కట్టిద్దామని గౌరవనీయ ముఖ్యమంత్రి గారికి మరియు మంత్రి గారికి తెలియజేస్తున్నాను. పల్లెల్లో పరిస్థితి దారుణంగా ఉన్నది. దాదాపు ఎనిమిది నెలల నుంచి మేము ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. మా స్కీమ్‌ల మీద కూడా ఒట్టు పెట్టుకుంటే బాగుండేదని వాళ్ళు అంటున్నారు. నేను ఎవ్వరిని వ్యక్తిగతంగా విమర్శించడం లేదు. నేను ఏ ప్రభుత్వాన్ని విమర్శించను, ఏ ప్రతిపక్షాన్ని విమర్శించను. నాకు ప్రజల కన్నీళ్ళు తుడిచే నాయకత్వం కావాలి.

అధ్యక్షా, నాకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మీద పరిపూర్ణమైన నమ్మకం ఉన్నది. నిన్న కల్వకుర్తిలో అడుగుపెడితే రూ. 309 కోట్లు ఇచ్చారు అధ్యక్షా. ఒక్కసారి నా ఆర్మూర్‌లో అడుగుపెట్టమని కోరుతున్నాను. ఒక్కసారి నందిపేటలో అడుగుపెట్టి చూడండి, యాభై గ్రామాలకు ఒక్క డిగ్రీ కాలేజీ కూడా లేదు. నేను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి 22 లెటర్లు రాయడం జరిగింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి, సీతక్కకి కూడా లెటర్లు రాశాను. పది సంవత్సరాల్లో 525 ఇళ్ళు ఇచ్చారు. అందులో 400 సెమిఫినిష్డ్‌గా ఉన్నాయి. 100 ఇళ్ళు కూడా పూర్తవ్వలేదు. అది నేను పుట్టిన అంకాపూర్ అనే గ్రామంలో కూడా కాలేదు. నేను వెళ్ళగానే ఎమ్మెల్యే గారు వచ్చారని అందరూ వచ్చారు. పది సంవత్సరాల నుంచి 88 ఇళ్ళు ఉన్నాయి కానీ ఇంఛార్జ్ మంత్రి ఇవ్వనివ్వలేదు. నేను రిచ్ కావచ్చు, ఊరుకు ఒక్కరు రిచ్ ఉండచ్చు, కానీ పేదవారందరూ రిచ్ కాదు. 80 సంవత్సరాల వృద్ధులు ఇళ్ళు లేక బస్టాండ్‌ల్లో ఉంటున్నారు. నేను ఇంఛార్జ్ మంత్రి నిజామాబాద్ వచ్చినప్పుడు చచ్చే ముందు ఇళ్ళు ఇవ్వండి అని అన్నాను. రాజకీయాల్లో ఇటు తిట్టుకోవడం, అటు తిట్టుకోవడం, లక్షల కోట్లు అప్పు తేవడం, 3లక్షల కోట్ల బడ్జెట్ పెట్టడం వంటి ఇదంతా ఎవరికి అధ్యక్షా. ఉన్నవాడు ఉన్నవాడు అవుతున్నాడు, లేనివాడు లేనివాడు అవుతున్నాడు. వాళ్ళు ఏమి అడుగుతున్నారు. నాలుగంతస్తుల్లో ఉన్నవాడికి పెన్షన్ వస్తుంది కానీ గుడిసెలో ఉన్న వాడికి పెన్షన్ రాదు. ఇదేం ప్రభుత్వం అధ్యక్షా? కనీసం

మీ హయాంలోనైనా మార్చండి. గౌరవనీయ ముఖ్యమంత్రి గారికి మీ ద్వారా చెబుతున్నాను, వారికి అన్ని లెటర్లు ఇచ్చాను.

ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ గురించి నేను అమెరికా వెళ్లేటప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారిని ప్రత్యక్షంగా కలిసి మాట్లాడాను. వారు రాకేష్ నీదగ్గర ల్యాండ్ ఉందా అని అడిగారు. రెడీగా ఉంది సార్ అని చెప్పాను. అమెరికా నుంచి వచ్చిన తరువాత డైరెక్ట్‌గా ఇంటికి పోకుండా చక్కగా సెక్రటేరియట్‌కు వెళ్ళాను. అన్నా వెళ్ళేటప్పుడు ఎమ్మెల్యే గారి రిక్వెస్టు తీసుకొని కన్సిడర్ చేయమని ముఖ్యమంత్రి గారు ఓఎస్‌డి అజిత్ రెడ్డి గారికి చెప్పారు. పోగానే అజిత్ రెడ్డిగారు కన్సర్న్ సెక్రటరీ గారికి ఫోన్ చేసి ఏదైతే కొడంగల్‌తో పాటు ఆర్మూర్‌ను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొమ్మని ముఖ్యమంత్రి గారు చెప్పారని వారు చెప్పడం జరిగింది. వెళ్ళి అక్కడ సెక్రటరీ గారికి దండం పెట్టాను. ఐదువేల మంది బిడ్డలు అద్దె కొంపల్లో ఉంటున్నారని చెప్పితే లేదు రాకేష్ అని చెప్పిన తరువాత మళ్ళీ అది మధిరకు వెళ్ళి పోయింది. నేను మధిరకు వెళ్ళినా ముఖ్యమంత్రి గారితో మరియు భట్టి విక్రమార్క గారితో ఏమి అనలేదు. అన్నా, మీరు రెండు తీసుకున్నారు మూడవది నాకివ్వమని అడిగాను. మీరు 40 ఇస్తుండవచ్చు కానీ పైలట్ ప్రాజెక్టు నాకు కూడా ఇవ్వమని అడిగాను. అప్పుడు వెంటనే కలెక్టర్‌కి పోయి దండం పెట్టాను. నా సొంతానికి ఈ ఐదు సంవత్సరాల్లో ఎవరి దగ్గరకు రాను అని ముఖ్యమంత్రి గారికి కూడా చెప్పాను. పేద పిల్లల గురించి కన్సిడర్ చేయండని సియం గారికి మరియు డెప్యూటీ సియం గారికి కూడా ఇచ్చాను. 50 గ్రామాలకు ఒక డిగ్రీ కాలేజీ లేదు. ఐదు మండలాల్లో జూనియర్ కాలేజీలు లేవు. హాస్టల్స్ కూడా లేవు. అది ఇంకొక దరిద్రం అధ్యక్షా. మీ ద్వారా ఇంకా కంపల్సరీ చెప్పవలసింది ఏంటంటే ఐలాపూర్‌లో 1974లో కట్టిన హాస్టల్ గోడలు, స్లాబ్ కూలిపోతుంది. బిడ్డలు బిక్కుబిక్కు మని అంటున్నారు. నేను కొడంగల్ అతన్ని కాదు, నేను ఆర్మూర్ అతన్ని. నేను ఖమ్మం జిల్లాలో పుట్టలేదు లేదా సీనియర్ మంత్రినైతే కాస్త సహాయం చేసేవారు. దయచేసి పార్టీలకు అతీతంగా వెళ్ళాలని నేను ఈ సభ ద్వారా కోరుతున్నాను.

ఇది బంగారు తెలంగాణనా లేదా తుప్పు పట్టిన తెలంగాణనా? ప్రతి పిల్లర్ సగం ఇరిగిపోయింది అధ్యక్షా. నేను ఆ వీడియోలు కూడా ముఖ్యమంత్రి గారికి పెట్టాను. భట్టి విక్రమార్క అన్న గారికి పెట్టాను. ప్రజాభవన్‌లో ఉండడం కాదు, 50సంవత్సరాల బిల్డింగ్‌లు కూలిపోతున్నాయి. దళిత బిడ్డలు ఎవరికి చెప్పుకుంటారు. ఈ హాస్టళ్ళలో ఏ రెడ్డిలు ఉంటారు, ఏ వెలమ దొరలు ఉంటారు. వీరంతా ఇంటర్నేషనల్ స్కూల్స్‌లో ఉంటారు. అసలు అక్కడ ఎవరుంటారు? ఆ స్కూల్స్‌లో ఎవరు ఉంటారు అధ్యక్షా? బాత్‌రూమ్‌లు ఉండవు, కంపౌడర్లు, టీచర్లు ఎవరూ ఉండరు.

మొన్న మొదటి సారి ఎమ్మెల్యే వచ్చారు. మొన్న గాక మొన్న అధ్యక్షా, ఉద్యోగాలంటున్నారు, తెలంగాణ గవర్నమెంట్‌ది టామ్‌కామ్ ఉంది. దాన్ని డెవలప్ చేసి ఇంప్రూవ్ చేయండి. యు.పి నుండి సెలెక్ట్ అయిన 9వేల మందికి ఇజ్రాయిల్‌లో రూ. 1,38,000 జీతం వస్తుంది. వెతకండి, కానీ రాజకీయం ఎందుకు అధ్యక్షా. ఈ రోజు వాళ్ళను తిట్టుకోవడం, వీళ్ళను తిట్టుకోవడం, ఉన్న ముఖ్యమంత్రులు మాజీ అవుతారు, ఎమ్మెల్యేలం మాజీ అవుతాం. ఇందులో ఎవరూ శాశ్వతం కాదు అధ్యక్షా. నేను ఎవరిని తప్పు పట్టడం లేదు. నాకు మా నియోజకవర్గానికి 10 వేల ఇళ్ళు కావాలి. గత ప్రభుత్వంలో ఒక ఇల్లు కూడా ఇవ్వలేదు. అప్పు మాత్రం 7లక్షల కోట్లు అయింది. ఈ ఐదు సంవత్సరాల్లో 12 లక్షల కోట్లు అప్పు అవుతుంది. మా నాన్న పుట్టాడు నాలుగు ఎకరాలు అమ్మాడు, నేను పుట్టాను రెండు ఎకరాలు అమ్మాను, నాకు కొడుకు పుట్టాడు రెండు ఎకరాలు అయిపోయింది. సగం ఏమో గత ప్రభుత్వం అమ్మేసింది, సగం ఏమో మీరు అమ్మేయండి, మళ్ళీ వచ్చిన తరువాత వాళ్ళు అమ్మేస్తారు. మరి తరువాత ఎట్లా, మనల్ని మనం అమ్ముకుందామా. ఈస్ట్ ఇండియాకి అమ్మినట్లు దేశాన్ని అమ్ముకుందామా? నేను తెలంగాణ శాసనసభ్యుడిగా, ఉత్తర తెలంగాణ బిడ్డగా మాట్లాడు

తున్నాను. మీరు తెచ్చే అప్పుల్లో, నాకు వచ్చే సంపాదనలో నాకు ఈ రాష్ట్రంలో వాటా ఉంది. మోది గారి వద్ద మనం వేరే సమస్యల గురించి మాట్లాడుదాం. కశ్మీర్‌కు రూ. 40 వేల కోట్లు ఇచ్చారు, దానిగురించి వేరే మాట్లాడుదాం. నేను నాకేమైనా కాంట్రాక్ట్ బిల్లు ఇవ్వమన్నానా? అధ్యక్షా మీరు దయచేసి మీకు దండం పెడ్తాను మీరు ఐలాపూర్‌ను పర్యటించండి. మీరు ఐలాపూర్‌కు వెళ్ళిన తరువాత ఇది బంగారు తెలంగాణనా లేదా తుప్పు పట్టిన తెలంగాణనా? అనే పరిస్థితి మీకు తెలుస్తుంది.

8.40 రా.

దయచేసి మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరేదేమనగా, తెలంగాణ మొదటి శాసనసభ సమావేశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని వాడుతామన్నారు. మేం మొన్న అమెరికాలోని న్యూజెర్సీకి వెళ్లినప్పుడు ఒక సాఫ్ట్‌వేర్ గురించి చెప్పారు. 28 రకాల దొంగ ఓట్లను అది డిటెక్ట్ చేస్తుంది. నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి కూడా చెబుతున్నాను. గతంలో కూడా సెక్రటేరియట్‌లో చెప్పాను. మీరు మంచి అనుకుంటున్నారు ముఖ్యమంత్రిగారూ, ఎందుకంటే ఆరోగ్యశ్రీని విడిగా చేయడం , రేషన్ కార్డును విడిగా చేయడం వల్ల సగం సమస్యలు పోతాయని ఆనాడే చెప్పాను. గ్రామాలలోకి వెళ్లి చూస్తే పేదూళ్లు ఏడుస్తున్నారు. వీరికి మూడు ప్రధాన సమస్యలు ఉన్నాయి అవి పెన్షన్, ఇండ్లు, రేషన్‌కార్డు. ముఖ్యమంత్రి గారు మొన్న దావోస్ వెళ్లారు. రేపు అమెరికా వెళుతున్నారు. లక్కంపల్లి సెజ్ 15 ఏండ్లు అయింది. రెండవది మాకు ఒక సమస్య ఉంది. దక్షిణ తెలంగాణ .... మా దురదృష్టం. మళ్లీ ఇంకా బూట్ల చప్పుళ్ళు, ములుగులో మళ్లీ ఎన్‌కౌంటర్ చప్పుడయింది. మాకు ఎన్‌కౌంటర్ అయినప్పుడు భయం పుడుతుంది. ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన బిడ్డల శవాలు అలాగే ఉన్నాయి. మీకు కొన్ని విషయాలు తెలియవు. కాశ్మీరులో ఉన్న వాళ్లకి ఎండ గురించి తెలియదు, రాజస్థాన్‌లో ఉన్న వాడికి చలి తెలియదు. కాబట్టి ఎక్కడైతే వెనుకబడి ఉన్నారో వారి గురించి ఈ ప్రభుత్వం చూడాలి, నేను ఏమి అడగడం లేదు. లక్కంపల్లి సెజ్ సంబంధించి ఏదైతే ఉందో.. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పుడు విదేశాలకు వెళుతున్నారు. వీళ్లు వెళ్లి ఎవరైతే ప్రమోటర్స్ ఉన్నారో వాళ్లను కలుస్తారు. నేను, శ్రీధర్‌బాబుగారు కూడా ఇటీవల అమెరికాలో అలాంటివారిని కలిశాము. ఎనిమిది ఇండస్ట్రీలను మన రాష్ట్రంలో పెడతామన్నారు. ప్రభుత్వం తరపు నుంచి వాళ్లకేమైనా సబ్సిడీలు కానీ, ఇంకా ఏదైనా కావచ్చు దయచేసి అవి ఇవ్వండి. ఆర్మూరుకి సంబంధించి దయచేసి గౌరవ ఇన్‌చార్జ్‌మంత్రిగారికికూడా చెబుతున్నాను, నాకేం ఇబ్బంది లేదు, నా జీవితమే పోరాటాలమయం. ఎంత అవమానించినా నాకు ఏం కాదు. వంద ఇండ్లు.. నేను పుట్టిన ఊరులో కూడా రిబ్బన్ కట్ చేయవద్దా అని అడుగుతున్నాను. నన్ను పెంచిన వాళ్లు కూడా అడుగుతున్నారు. అయ్యా, నువ్వు మా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా మాకు ఇండ్లు రావా అని అంటున్నారు. గడచిన ఎనిమిది నెలల్లో ఇద్దరు చనిపోయారు. ఎంత సేపు కలెక్టర్‌ను అడుగు, ఇన్‌చార్జ్‌మంత్రి ఇన్‌ఫార్మ్ చేయలేదు అని చెబుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారికి మీ ద్వారా చెబుతున్నదేమంటే దయచేసి మీరు మాకు పగ నేర్పకండి. మీరు మాకు పగ నేర్పితే మళ్లీ వచ్చే ప్రభుత్వంలో మేము ప్రతీకారం తీర్చుకుంటాము. ఇంతకు ముందు చేసిన వాళ్లు తప్పు చేస్తే చేసిండవచ్చు, ఇప్పుడు వద్దు మీరు వాళ్లను క్షమించండి. ప్రజలు తిరస్కరించిన వాళ్లను, ఓడిపోయిన వాళ్లను ..... మీరు బహిరంగంగా అంటున్నారు. ఓడిపోయాడు ఎమ్మెల్యే అంటే అక్కడ ప్రతి ఒక్కరూ మమ్మల్ని ఇంకొక రకంగా చూస్తున్నారు. మేము ready to face. నేను వెయ్యి అవమానాలను పొందాను. గల్ఫ్ ఎండలలో పని చేసిన వాడిని. అరబ్బుల ఇంట్లో డ్రైవర్ పని చేశాను. ఈ అవమానం వల్ల నాకు ఏమవుతుంది? గౌరవ ముఖ్యమంత్రిగారు ఓడిపోయినోడే ఎమ్మెల్యే అంటే మా పరిస్థితి ఎట్లా అధ్యక్షా, నేను మీకు గౌరవంగా చెబుతున్నాను. ఇంతకు ముందు ఉన్న వాళ్లు తప్పు చేసి ఉండవచ్చు. దయచేసి మీరు రాజ్యాంగ విలువలను కాపాడండి. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి. ఇన్‌చార్జ్‌మంత్రులను పెట్టి అదోరకమైన టార్చర్, ర్యాగింగ్.. ఏది అడిగినా ఇన్‌చార్జ్‌మంత్రి అంటారు. కలెక్టర్లు ఏమో భయపడుతారు. కమిషనర్లు భయపడుతారు. నా నియోజకవర్గంలో దయచేసి అవినీతి అధికారులను

వేయకండి. నేను అవినీతి చేయదల్చుకోలేదు. రూ.15 లక్షలు తీసుకుని రాస్తరు, ఎమ్మెల్యే స్ట్రిక్ట్ ఉన్నాడని మళ్లీ రాత్రికి రాత్రి ట్రాన్స్‌ఫర్ అవుతాడు. నేనేం చేస్తాను. గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరేదేమనగా, మీకు జిల్లా నుంచి ఏమైనా నా మీద ఇన్ఫర్మేషన్ ఉన్నా.....నాకు కావాల్సింది పేదవాడు. నేను గతంలో కూడా మీకు లెటర్ పెట్టాను. మీరు ఏ విధంగానైతే కొడంగల్‌కు రూ. 1424 కోట్లు తీసుకెళ్లారో .. మీరు ఎంతైనా తీసుకెళ్లండి గాని మాకు కూడా కొంత ఇవ్వండి. నిన్న కూడా రూ. 309 కోట్లు .. మా ప్రాంతం నుంచి గల్ఫ్ దేశాలకు వెళుతుంటారు. కొడంగల్,ఖమ్మం వాళ్లు వెళ్లరు. ఒక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఆర్మూరులో పెట్టండి. ఆర్మూరు.. కరీంనగర్‌కు,నిజామాబాద్, బోధన్‌కు మధ్యన ఉంటుంది. ల్యాండ్ ఉన్నది కాబట్టి అక్కడ ఏర్పాటు చేయండి.

దయచేసి ఒకే ఒక విషయం చెబుతున్నాను. గత పది సంవత్సరాల నుంచి మా ప్రజలకు ఇండ్లు ఇవ్వలేదు. తెలంగాణలో ఎవరికైతే ఎక్కువ ఇచ్చారో ..... ఇండ్లు, పెన్షన్‌లు, రేషన్‌కార్డులు ఏ టెక్నాలజీని వాడుతారో వాడి అర్హులకు మాత్రమే ఇవ్వండి. ఇంతకు ముందు ఇచ్చినందుకు నేను మాట్లాడడం లేదు. ఎలా కంపేర్ చేయాలంటే ఈ మధ్యన ఇదొక తలకాయనొప్పిగా తయారయింది. అన్నీ ఉన్నవాళ్లకే ఇస్తున్నారు. పల్లెలల్లో పెన్షన్‌కు, రేషన్‌కార్డుకు, ఆ ఇండ్ల గురించి ఏడ్చి మనం ఏదైనా ఇంతకు ముందు ప్రజాకర్షణ పథకాల కింద గత ప్రభుత్వంలో ట్రాక్టర్లు , హార్వెస్టర్లు అన్నీ మా ఉన్న త వర్గాలకే ఇచ్చారు. వాళ్లకు ఒక బాధ ఏమంటే ఉన్నవన్నీ ఉన్నత వర్గాలవారే తీసుకుంటున్నారు. మాకు ఏమీ రాదు. రేషన్‌కార్డులు ఇవ్వరు, పెన్షన్ ఇవ్వరు అని అంటున్నారు. కాబట్టి దయచేసి మీ ద్వారా గౌరవ ముఖ్య మంత్రిగారికి నా విజ్ఞప్తి ఏమిటంటే అయ్యా ముఖ్య మంత్రిగారూ, దయచేసి నన్ను ఒకసోదరుడిలాగా భావించి నా ఆర్మూరు బాగా మెనుకబడింది, ఇంతకు ముందే కబ్జాలు, కమీషన్లు, రౌడీయిజంతో ఉన్నదని ఎలక్షన్ల ముందు కూడా మీకు మా ఆర్మూరు సంగతి తెలుసు. ప్రజలకు ఇండ్లు రాలేదు. పెన్షన్లు రాలేదు. రేషన్‌కార్డులు రాలేదు. స్పెషల్ ఎకానమిక్ జోన్ ఉన్నది. మీరు అమెరికాకు వెళ్లినప్పుడు ప్రత్యేకంగా మిమ్మల్ని రిక్వెస్ట్ చేశాను. కొన్ని ఇండస్ట్రీలకు ప్రోత్సాహకాలు ఇవ్వండి. ముఖ్యంగా ఏ రకంగానైనా మీ ప్రభుత్వంలో మమ్మల్ని ఒక శాసనసభ్యుడిగా గౌరవించండి. అప్పుడే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. ఈ అవకాశం ఇచ్చిన మీఅందరికి ధన్యవాదాలు.

శ్రీ కూనంనేని సాంబశివరావు (కొత్తగూడెం):- అధ్యక్షా, ముందుగా మీకు, ముఖ్యమంత్రిగారికి, శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి శ్రీధర్‌బాబుగారికి, ప్రభుత్వ మంత్రులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. నేను 2009 నుంచి 2014 వరకు మొదటి సారి ఎమ్మెల్యేగా ఉన్నాను. ఇలా ఇన్ని రోజులు ఇంత సమయం, సరే గతంలో తెలంగాణ ఉద్యమం ఏదైనా కానీ చర్చ జరగలేదు. ఈ అసెంబ్లీలో వాకవుట్‌లు లేవు. గెటవుట్‌లు లేవు, నెకవుట్‌లు లేవు. అంతా హ్యాపీగా ఉన్నారు. చాలామంది చాలా అద్భుతంగా చెబుతున్నారు. మీరు కూడా ఎంతో ఓర్పుగా సమయమనంతో ఉన్నారు. నిజంగా ఒక ధర్మదాతలాగా అంటే నేను మిమ్మల్ని పొగడటానికి కాదు, నాకు వాస్తవంగా అసెంబ్లీ ఇలా ఉండాలి. ఎందుకంటే గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఏ విధంగా ఉన్నాయో నేను మొదటిసారి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చూశాను, రెండవసారి నేనైతే చూడలేదు. కానీ పేపర్లలో చదువుతూ ఉండేవాడిని. అందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. అదే విధంగా ఈ అసెంబ్లీలో మాట్లాడిన ప్రతి మాటను ముఖ్యమంత్రిగారు కానీ ప్రభుత్వం కానీ సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందని నేను కోరు తున్నాను. సహజంగా చర్చ జరుగుతూ ఉంటుంది, సభ్యులు చెప్పేది చెబుతూ ఉంటారు. మీ ఆలోచన ప్రకారం ప్రభుత్వం మీకున్న పరిమితులు, మీకున్న ఇబ్బందుల దృష్ట్యా మీ మార్గంలో మీరు పోతుంటారు. కానీ నేడు ఆవేదనలు వెలిబుచ్చిన సభ్యుల ఆవేదనల వెనుక ఆ నేపథ్యంలో, ఆ వెలుగులో మీరు నిర్ణయాలు కానీ, బడ్జెట్‌ను కానీ తయారు చేస్తే, ఒక వెలుగులు జిమ్మే కొత్త తెలంగాణను చూడగలుగుతాము.

నేను మొదటి నుంచి కూడా చెబుతున్నాను. బడ్జెట్ అనేది పర్సన్ సెంట్రిక్ బడ్జెట్‌గా ఉండాలని చెబుతూ ఉంటాను. పర్సన్ సెంట్రిక్ అర్థం.. involving every person to get something from the Budget. ఇప్పుడు ఏమవుతుంది? కొద్ది సెక్షన్లకు ఫలితాలు ఉంటున్నాయి. ఎక్కువ భాగానికి ఎటువంటి ఫలితాలు ఉండడం లేదు. ఆ క్రమంలో ఇప్పుడు దాన్ని ఎలా సరిదిద్దుతారని అడుగుతున్నాను. మీరు బడ్జెట్‌ను తయారు చేయకపోయినా మాలాంటి వారు చెప్పిన అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుని in due course, I request all the Government to accommodate such persons, who are not provided with any opportunities and other things. ముఖ్యంగా నేను నిన్న కొంత చెప్పాను. అయినా కూడా చెప్పక తప్పదు. మన రాష్ట్రంలో ప్రభుత్వ లెక్కల ప్రకారం రెండు కోట్ల మందికి పైగా నాకు తెలిసి if not it is 100% correct. కొంత మేరకు 60 శాతం ప్రభుత్వ లెక్కలే నేను తీసుకున్నాను. రెండు కోట్ల మంది అసంఘటిత రంగంలో నివసిస్తున్నారు. This Budget has not touched at all even any one person of unorganized sector. వాళ్లను కవర్ చేయడానికి ఎక్కువ డబ్బులు అవసరం ఉండదు. మీరు నేను తీసుకున్న లెక్క ప్రకారంగా లేబర్ ఆఫీసులో తీసుకున్నాను. ఒక కోటి ఏడు లక్షల మంది ఇపిఎఫ్ పొందుతున్నారు. వారికి మినిమమ్ వేజెస్ లేవు.

8.50 రా. వారిని కవర్ చేయడానికి ప్రభుత్వానికి ఎక్కువ నిధుల అవసరం ఉండదు. కార్మిక శాఖ కార్యాలయంలో నేను తీసుకున్న లెక్క ప్రకారంగా 1.07 కోట్ల మంది పి.ఎఫ్. పొందుతున్నారు, వారికి కనీస వేతనం లేదు. కనీస వేతనం ఎవరు ఇవ్వాలి? ప్రస్తుతమున్న మన ముఖ్యమంత్రి గారు అప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ప్రభుత్వానికి ఒక లేఖ కూడా వ్రాయడం జరిగింది. జి.ఓ.నెం. 20, 21, 22, 23, 24 మరియు 25లు, ఐదు జి.ఓ.లుబీ.ఆర్.ఎస్. ప్రభుత్వం ఉన్నప్పుడు కనీస వేతనం ఇవ్వడానికి తయారు చేశారు. వాటిని గెజిట్‌లో పెట్టమని రేవంత్‌రెడ్డి గారు కూడా అప్పుడున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేఖ వ్రాయడం జరిగింది. కాబట్టి, దయచేసి వాటిని గెజిట్‌లో ఇన్‌క్లూడ్ చేస్తే automatically that will be compulsion on every Private Sector or Government Sector to provide at-least the minimum wage అవి గెజిట్‌లో పెట్టకపోవడం వల్ల కనీస వేతనం చెల్లించలేకపోతున్నాయి కొన్ని సంస్థలు. మిగిలిన వాళ్లు ఇవ్వడం లేదు కాబట్టి, మేము కూడా ఇవ్వలేమని శక్తివంతమైన సింగరేణి లాంటి సంస్థ కూడా అంటుంది.

అధ్యక్షా, దాదాపుగా 30,000 మంది un-organised గా మా దగ్గర ఉన్నారు. అదేవిధంగా, జెన్‌కోలో 22, 23వేల మంది ఆర్టిజన్ల పేరుతో ఉన్నారు. For your kind understanding and idea, just I will read the speech and try to complete my speech within 7 to 10 minutes. అందువలన ప్రభుత్వం శ్రద్ధ పెట్టి అసంఘటిత రంగానికి ఏదైనా ఒక చట్టం తయారు చేస్తే బాగుంటుందని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసున్నాను. ప్రభుత్వం చేసిన చట్ట ప్రకారంగా కనీస వేతనం ఇస్తే వాళ్లు బ్రతుకుతారు. రెండు కోట్ల మంది బ్రతికితే ప్రభుత్వానికి డోకా ఉండదు. ఇప్పుడు రైతులకు, మరికొన్ని సెక్షన్స్‌కి ఇస్తున్నారు. నేను రైతు బిడ్డనే, రైతు కుటుంబం నుండి వచ్చిన వాడినే. కానీ, కొద్దిమంది రైతులతోనే ప్రభుత్వం నడవదు. అసలు శ్రమ అంతా ఒకచోట నుండి వస్తుంది. శ్రమ చేస్తున్న వారిని గుర్తించడం లేదు. శ్రమ చేస్తున్న వారిని గుర్తించకపోతే ప్రభుత్వం ఎన్ని బడ్జెట్‌లు తయారు చేసినా సరే ఈ అసమానతలు ఇలా నడుస్తూనే ఉంటాయి. చేసేవాడు చేస్తూనే ఉంటాడు, కష్టపడే వాడు కష్టపడుతూనే ఉంటాడు. బ్రతకడం కోసం తినేవాడు ఉన్నాడు, తింటూ బ్రతుకుతూ మళ్లీ శ్రమ చేస్తూ ఆ శ్రమ ఫలితాలు ఇచ్చేవారు అనేక కోట్ల మంది ఉన్నారు. అందులో భాగంగా భవన నిర్మాణ కార్మికులు 26లక్షల మంది, హమాలీలు 15 లక్షల మంది, ప్రభుత్వం ఇచ్చిన లెక్కల్లోనే 4.68 లక్షల మంది ఉన్నారు. మొన్ననే ప్రభుత్వానికి సంబంధించిన వారి లెక్కలు తీసుకున్నాను. అందులో కాంట్రాక్ట్ కార్మికులు 66,347 మంది, అవుట్‌సోర్సింగ్ 14,635మంది. అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలను రద్దుచేసి వారికి రావాల్సినవి వారికి ఇవ్వాలని

డిమాండ్ చేస్తున్నారు. మిషన్ భగీరథ నుండి 15,000 మంది ఉన్నారు. పార్ట్‌టైమ్, ఫుల్‌టైమ్ ఎంప్లాయిస్ 8,952 మంది. జిహెచ్ఎంసి నగర కార్పొరేషన్ మున్సిపాలిటిల్లో 71,000 మంది.12,749 గ్రామ పంచాయితీల్లో 53,000 మంది, ఇతర పంచాయతీ కార్యదర్శులుగా అవుట్ సోర్సింగ్‌లో 1094 మంది, బీడీ కార్మికులున్నారు, క్వారీ కార్మికులున్నారు, హోటల్ సర్వీస్‌లో చేసేటువంటి వారు ఉన్నారు. వీళ్లందరినీ ఇన్‌క్లూడ్ చేయాలనే దానితో నేను అందరి గురించి చదువుతున్నాను.

అంగన్‌వాడీ నుండి 61,571 మంది, మధ్యాహ్న భోజన కార్మికులు 54,201 మంది, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్స్ 5,022 మంది, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేసే వారు 17,983 మంది, దేవాదాయ శాఖలోని ధూప, దీప, నైవేద్యం చేసేటువంటి వారు దాదాపు 22,000 మంది ఉన్నారు. తాత్కాలికంగా పనిచేసేటువంటి ఫ్యాకల్టీ మెంబర్స్ 14,579 మంది ఉన్నారు. గోపాల్ మిత్ర కింద 17,047 మంది, ఆర్టిస్ట్‌లుగా 574 మంది, ఎన్‌హెచ్ఎం స్కీం కాంట్రాక్ట్ వర్కర్స్ 15,514 మంది, ఏఎన్ఎంలుగా 4,000 మంది, సెకండ్ ఏఎన్ఎంలుగా 6,000, జిఎమ్ఎమ్‌లు 4,000, ఆశా వర్కర్స్ 28,000, వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రుల్లో పనిచేసేవారు 15,000, ఆరోగ్యశ్రీ, స్కావెంజర్‌లు, అత్తర్‌లు, సంచార జాతులు, ఆర్ఎంపిలు వేలాది మంది ఉన్నారు. టూరిజం వర్కర్స్ ఉన్నారు. గ్రంథాలయాల్లో పనిచేసే వారున్నారు. ఫారెస్ట్ అవుట్‌సోర్సింగ్‌లో పనిచేసే వారు ఉన్నారు. చేనేత, మత్స్య, నాయిబ్రాహ్మణ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు 7,650 మంది ఉన్నారు. కింద స్థాయి పోలీసులు, మా జిల్లా నుండి కింద స్థాయి పోలీసులు టిఏ, డిఏలు రాలేదని అడిగారు. అటువంటి వారిని పరిశీలించమని కోరుతున్నాను. హోంగార్డులు 17,122 మంది ఉన్నారు. విశ్వ బ్రాహ్మణులు ఉన్నారు. అలాగే అక్రిడిటేటెడ్ కార్డ్స్ వచ్చిన జర్నలిస్ట్‌లు 25,000 మంది ఉన్నారు. ఆ 25,000 మందినైనా చూస్తే రాష్ట్రం కొంత సుభిక్షంగా ఉంటుంది. అలాగే హమాలీలు, బీడీ కార్మికులు, మోటారు కార్మికులు, ఆటో, క్యాబ్, ప్రైవేట్ బస్సు కార్మికులు, గిగ్ వర్కర్స్, గ్రానైట్, అగ్రిగోల్డ్, సహారాలో పనిచేసే వర్కర్స్, వడ్డెర్లు, చర్మకారులు. అలాగే ఎలక్ట్రిసిటీ బిల్లులు ఇచ్చేవారు. సాఫ్ట్‌వేర్‌లో పనిచేసే వారు, ఇన్సురెన్స్‌లో పనిచేసేటువంటి వారు, వ్యవసాయ కూలీలు, రిక్షా తొక్కేవారు. వ్యవసాయ కూలీలే దాదాపు కోటిమంది ఉంటారు. కూరగాయలు, పండ్లు అమ్ముకునేటువంటి వారు, షాపుల్లో పని చేసేటువంటి గుమాస్తాలు, ఆసుపత్రుల్లో పని చేసేటువంటి కాంపౌండర్లు, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే టీచర్స్. రైల్వే స్టేషన్స్‌లలో, ఆర్‌టిసిల్లో పని చేసేటువంటి హమాలీలు. కలాసీలు, గీత కార్మికులు. అదేవిధంగా కాంటిన్‌జెన్సీ స్వీపర్స్, ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే కొంతమందికి కొన్నిచోట్లనైతే టీచర్సే తలా కొద్దిగా వేసుకొని వారికి జీతాలు ఇవ్వడం జరుగుతోంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేసే కాంటిన్‌జెన్సీ వర్కర్స్. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేసేటువంటి గెస్ట్ లెక్చరర్స్. పార్ట్ టైమ్ లెక్చరర్స్, కాంట్రాక్ట్ లెక్చరర్స్, రెగ్యులర్ మినిమమ్ టైమ్‌స్కేల్ లెక్చరర్స్. అదేవిధంగా జూనియర్ కళాశాలల్లో పనిచేసే ఇతర సర్వీసుల్లో ఉన్నవారు, యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్.

అలాగే 13 యూనివర్సిటీలకు కూడా వైస్ ఛాన్స్‌లర్స్ లేరు, ఐఏఎస్ అధికారులే దానికి వైస్ ఛాన్సలర్స్‌గా ఉన్నారు, అకాడమీషియన్స్ లేరు. తెలంగాణ డిగ్రీ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్స్, జూనియర్ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్స్, డైట్, బీఈడీ టీచర్స్, సమగ్ర శిక్షా అభియాన్‌లో, కస్తూర్బా అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 22,000 మంది ఉన్నారు. తెలంగాణ స్టేట్ ఎయిడెడ్ కళాశాలల్లో ఉన్నారు. హిందీ పండిట్ పరిరక్షణ సమితి పేరుతో 30,000 మంది ఉన్నారు. తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో పనిచేసే కింది స్థాయి వారు ఉన్నారు.

ఇలా చెప్పుకొంటూ పోతే చాలా చాలా మంది, దాదాపు రెండు కోట్ల మంది ఉన్నారు. ఇంకా ఇవన్నీ చదవాలంటే చాలా ఉన్నాయి. వీళ్ళందరినీ దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌ను ఎలా తయారు చేస్తారు? ఇది ప్రధాన కర్తవ్యంగా ప్రభుత్వం ముందు ఉందని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

ప్రభుత్వానికి బడ్జెట్ నిధులు కూడా వీటికి ఎక్కువ అవవు. ప్రభుత్వం భయపడుతుందేమో నాకు తెలియదు. ఎందుకంటే, ఏ సంస్థకు ఆ సంస్థకు రూల్స్ పాస్ చేసి జి.ఓ.లను అమలు చేస్తే సులువు అవుతుంది. ఈరోజుల్లో చూస్తే కార్పొరేట్ సంస్థలున్నాయి. వాళ్లు ఖచ్చితంగా దానిని అమలు చేయాలి. అందులో పని చేసేవారు కొంతమంది రూ. 8,000/-, రూ. 9,000/-లతో బ్రతుకుతున్నారు. ఇది అమలైతే వారికి కనీసం రూ.19,000/- ఇవ్వాలి. ఈ కార్పొరేట్ సంస్థలు ఇవ్వాల్సి వస్తుందేమో అని ప్రభుత్వానికి వాళ్లు ఒత్తిడి పెడుతున్నారని చెప్పి నాకు అర్థం అవుతోంది. ఎందుకంటే, ప్రైవేట్ పారిశ్రామికవేత్తలంతా కూడా ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వకుండా చేస్తున్నారని వినికిడి. అలాంటి ఒత్తిళ్ళకు ప్రభుత్వం లొంగకుండా ఉండి ఆ విధంగా వాళ్లందరికీ ఇచ్చే అవకాశం చూడాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే సిఎస్ఆర్ నిధులుంటాయి. సిటీల్లో పెద్ద, పెద్ద ఫార్మా కంపెనీలు ఉంటాయి. వాటి నుండి సిఎస్ఆర్ నిధులని కలెక్ట్ చేయడం ద్వారా వీళ్లకి ఆ ఏర్పాటు కూడా చేయవచ్చు. అదేవిధంగా పేదవారికి ఇన్యూరెన్స్ కంపెనీలతో టైఅప్ చేసి ఆరోగ్యశ్రీ అనేది కొద్దిమందికే పరిమితం కాకుండా, పది లక్షలకే పరిమితం కాకుండా, క్యాన్సర్ సోకినటువంటి వ్యక్తులకు ట్రీట్‌మెంట్ పూర్తి కాకుండానే వారిని బయటకు పంపించేస్తున్నారు. సగం వైద్యంతోనే బయటకు వచ్చేటువంటి పరిస్థితి ఉంది. ఇలా వీటన్నింటి మీద ఫోకస్ చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

9.00 రా. చివరగా ఒక్క మాట చెప్పి నేను సెలవు తీసుకుంటాను. ప్రధానంగా, సాఫ్ట్‌వేర్ రంగం బాగుంటుందనీ, సాఫ్ట్‌వేర్‌లో పనిచేస్తున్న పిల్లలు అదృష్టవంతులని మనం అనుకుంటూ ఉంటాం. కానీ, వాళ్ళు చూస్తున్నటువంటి నరకం.., నాకు తెలుసు కాబట్టి చెప్తున్నాను. రోజుకి 14 గంటలు, 16 గంటలు పనిచేస్తుంటారు. దానిమీద నియంత్రణ లేకపోతే... ఎందుకంటే, ప్రభుత్వానికో, ఆ కంపెనీకో డబ్బులు వస్తాయి, పిల్లలకి కూడా డబ్బులు వస్తాయి. కానీ, కొద్దికాలానికే ఆ పిల్లల నడుములిరిగి ఇంక పనులు చేయలేరు, బయటకొచ్చి వేరే పనులు కూడా చేయలేరు. దీనిపైన ఒక సిస్టమ్‌ని పెట్టి, దానిపైన నియంత్రణని పెట్టకపోతే మనం పైనుండే మెరుగులు చూసి సంతోషపడడం తప్పితే, లోపల పరిస్థితులు అర్థం చేసుకోలేకపోతున్నామనేది నా భావన. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, ఎప్పుడైనా ఒకసారి మాలాంటి వాళ్ళతో ఒక డిస్కషన్ ఏర్పాటు చేయండి. అదేవిధంగా మన శ్రీధర్ బాబు మంత్రిగారు ఇక్కడ ప్రతినిధిగా ఉన్నారు. మీమీద భర్చేమీ పడదు. అనార్గనైజ్డ్ వాళ్ళు 2 కోట్లమంది ఉన్నారు. వాళ్లకి మినిమమ్ వేజ్ అమలు చేయండి. ఏ సెక్టార్ వాళ్ళు ఆ సెక్టారులో చెల్లిస్తారు. మీ ప్రభుత్వానికి ఇంకో ఇరవై ఏళ్ళ వరకు ఢోకా ఉండదు. ఏవేవో స్కీములు పెట్టి దానిద్వారా కిందా మీదా పడేకంటే, ఇది పెద్ద అంశం. దానిపైన మీరు దృష్టిపెట్టాలి. దానికోసం సలహాలు, సూచనలు తీసుకోండి. అవసరమైతే అఖిలపక్ష పార్టీలను పిలవండి. కమ్యూనిస్ట్ పార్టీగా మేము నిరంతరం వాటిల్లోనే ఉండేవాళ్ళం, మేమున్నాం.

ఇందాక ఆటో అంశం వచ్చింది. సమస్య వచ్చింది కాబట్టి, చెప్తున్నాను. మరి ఆటో కార్మికుల మీద ప్రేమ ఉందో లేదో తెలవదు గానీ, నేనైతే ఇప్పటికి కూడా still I am holding the responsibility of Honorary President of Telangana AITUC Auto Workers Union. At the age of 30, I was put in Warangal Central Jail. ఆటో వాళ్ళ కోసం..., పెద్ద కాల్పులు కూడా జరిగాయి. నా మీద కేసులు పెట్టారు. ఈ అసెంబ్లీలో కూడా ఆరోజు చర్చ జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా ఆటో కార్మికులతో అనుబంధం ఉంది. అయితే, ఆటో కార్మికులకి సీతక్క గారు చెప్పినట్లుగా..., దూరం ఎక్కువగా ఉండే పరిస్థితుల్లో ఆటో కార్మికులకు పెద్ద ఇబ్బందేమీ లేదు. కానీ, సిటీల్లో, సిటీ బస్సులు ఉన్నటువంటి చోట, హైదరాబాద్ లాంటి చోట్ల ఇబ్బంది ఉంది. వాళ్ళ సమస్యల్ని ఎలా అడ్రెస్ చేస్తారో, దానిపైన ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశమిచ్చినందుకు మీకు హృదయపూర్వక నమస్కారాలు.

శ్రీ కె.ఆర్. నాగరాజు. కె (వర్ధన్నపేట):- ధన్యవాదాలు అధ్యక్షా. కొత్త సభ్యుడినైన నాకు హోంశాఖకు సంబంధించి లా అండ్ ఆర్డర్ పైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు మరొక్కసారి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అధ్యక్షా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే, మన గౌరవ ముఖ్యమంత్రి గారు పటిష్టమైన భద్రత కోసం, డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా ఉండేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది. ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా, అధికారులకు పూర్తిగా స్వేచ్ఛనిచ్చి, రాష్ట్రంలో ఎలాంటి డ్రగ్స్ కూడా రానీయకుండా, పెడ్లర్స్ గానీ, కన్స్యూమర్స్ విషయంలో కూడా కఠిన చర్యలు తీసుకునేవిధంగా ముందుకెళ్తున్నారు. కానీ, పెద్దలు హరీష్‌రావు గారుగానీ, పెద్దలు అక్బరుద్దీన్ ఓవైసీ గారుగానీ... లా అండ్ ఆర్డర్ అంతా అప్పుడే గాడి తప్పిందని మాట్లాడడం బాధాకరం. ఎందుకంటే, గత పదేళ్ళుగా వారి ప్రభుత్వంలో ఈ తెలంగాణ స్టేట్ పోలీస్ వారి కంట్రోల్‌లోనే ఉండె. వారే ఈ విధంగా మాట్లాడడం బాధాకరం. పోలీస్ ఫోర్స్‌ను డీ-మోరలైజ్ చేయడం మంచిది కాదని నా సలహా.

అధ్యక్షా, ఇప్పటి వరకు తెలంగాణ స్టేట్ పోలీస్ ఇతర రాష్ట్రాలకు ఒక ఐకాన్‌గా ఉంది. నిఘా విభాగంలో తెలంగాణ రాష్ట్రపోలీసు చాలా పటిష్టంగా ఉంది. ఈ 8 నెలల్లోనే వారిని కించపరచడం, ప్రజలకు భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నట్లుగా మాట్లాడడం సరికాదని నేను భావిస్తున్నాను. పోలీసు వ్యవస్థకు రూ. 9,564 కోట్లు కేటాయించడం జరిగింది. అందులో భాగంగా ఎక్కువగా సైబర్ క్రైమ్ మరియు యాంటీ నార్కోటిక్స్ బ్యూరో విభాగాలను బలోపేతం చేస్తూ కేటాయింపులు చేయడం జరిగింది. సైబర్ సెక్యూరిటీకి గతేడాదిలో రూ. 3.33 కోట్లిస్తే, ఈసారి ఐదింతలు పెంచి రూ. 15 కోట్లు కేటాయించడం జరిగింది. ఇది ఒక మంచి పరిణామం. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో విభాగానికి గతేడాదిలో రూ. 8.50 కోట్లిస్తే, ఈసారి రూ. 20 కోట్లు కేటాయించడం జరిగింది. దీన్నిబట్టి, ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందనే విషయమై ప్రజల్లోకి ఒక మెస్సేజ్ వెళ్ళిపోయింది.

అధ్యక్షా, మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారి చేతుల మీదుగా టి.జి.న్యాబ్ బలోపేతానికి రూ. 41.16 కోట్లు కేటాయించి, టి.జి.న్యాబ్ సిబ్బంది యాక్టివ్‌గా పార్టిసిపేట్ అయ్యేవిధంగా 27 కార్లు, 59 మోటార్ సైకిళ్ళు ఆ విభాగానికి అందజేయడం, అలాగే వారిని అన్నివిధాలా ఎంకరేజ్ చేసే విధంగా, యాక్టివ్‌గా పనిచేసే వారికి ప్రోత్సాహకాలు, యాక్సలరేట్ ప్రమోషన్‌లు ఇవ్వడానికికూడా గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయించడం చాలా ఆనందకరమైన విషయం. గత ప్రభుత్వంలో డ్రగ్స్ విషయంలో ఏమి జరిగిందో మీకందరికీ తెలుసు. ఆ అధికారిని ఇమ్మీడియట్‌గా ట్రాన్స్‌ఫర్ చేసి, దాన్ని నిర్వీర్యం చేశారు.

అధ్యక్షా, మనకు తలమానికంలా మూడు కమిషనరేట్లున్నాయి. కీలకమైన హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్‌కు అత్యధికంగా రూ. 276.44 కోట్లు కేటాయించడం, నగరంలో కీలకమైన సైబరాబాద్ కమిషనరేట్‌కు రూ. 20 కోట్లు కేటాయించడం, రాచకొండ కమిషనరేట్‌కు రూ. 9.4 కోట్లు కేటాయించడం, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్‌కు రూ. 20 కోట్లు కేటాయించడం జరిగింది. ఇక, జైళ్ళ శాఖకు, మిగతా విపత్తు నిర్వహణ ఫైర్ సర్వీసులకు రూ. 16.78 కోట్లు, రూ.26.28 కోట్లు మరియు వారి సంక్షేమానికి రూ. 3.30 కోట్లు కేటాయించడం జరిగింది. పోలీసు నియామక మండల రిక్రూట్‌మెంట్ బోర్డుకు రూ. 3 కోట్లు, భరోసా కేంద్రాలకు రూ. 50 లక్షలు, మహిళా భద్రత విభాగానికి రూ. 76 లక్షలు, ఇంటెలిజెన్స్‌ను బలోపేతం చేయడానికి రూ. 108 కోట్లు కేటాయించడం జరిగింది. ఇంటెలిజెన్స్ వ్యవస్థలో మన తెలంగాణ స్టేట్ పోలీసు ఎంత పటిష్టంగా ఉందనేది మనందరికీ తెలుసు. వేరే రాష్ట్రాలు కూడా మన తెలంగాణ పోలీసుపై ఆధారపడి ఉన్నారు. ఎన్నో సందర్భాలలో ఇక్కడి నుండి ఇచ్చిన సమాచారంపైన కేంద్రం కూడా ఆధారపడినటు వంటి సందర్భాలున్నాయి. అలాంటి నిఘా వ్యవస్థను గత ప్రభుత్వం ఒక వర్గాన్ని పెట్టి, ఆ వర్గంతో ఫోన్ ట్యాంపరింగ్ చేయించడంతో ఆ పోలీసు వ్యవస్థపై చెడు మరక పడింది.

మన ముఖ్యమంత్రి గారు అన్ని విభాగాల అధికారులకు, అన్ని కమిషనరేట్లకు పూర్తి స్వేచ్ఛనిచ్చి, వారిని నిష్పక్షపాతంగా వారి విధులను నిర్వహించాలని కోరారు.

9.10 రా. కానీ, మా ముఖ్యమంత్రిగారు పోలీస్ విభాగానికి పూర్తి స్వేచ్ఛనిచ్చి, ఇప్పుడు అన్ని కమీషనరేట్‌లలో ఉన్న అధికార్లకు పూర్తి స్వేచ్ఛనిచ్చి, అన్ని విభాగాధికార్లకు పూర్తి స్వేచ్ఛనిచ్చి నిష్పక్షపాతంగా వారిని తమ విధులు నిర్వహించమని చెప్పారు. ఇకపోతే, గౌరవ సభ్యులు శాంతి భద్రతల విషయంపై మాట్లాడుతూ, చాలా రేప్‌లు, మర్డర్లు జరుగుతున్నాయని చెప్పారు. మర్డర్లు, రేప్‌లనేవి రెండు విభాగాలు, ఒకటి వ్యక్తుల పట్ల జరిగే మర్డర్లు, రెండవది సమాజం పట్ల జరిగే హత్యలు. ఉదాహరణకు కుటుంబాల లోనే అంటే అన్నదమ్ముల మధ్యన, కుటుంబాల మధ్యన, స్నేహితుల మధ్యన లేకుంటే మద్యం తాగినాక, వ్యాపార భాగస్వాముల మధ్యన జరిగే మర్డర్లను ఎక్కువగా చూస్తూ ఉంటాం అధ్యక్షా. సమాజంగా తీసుకుంటే టెర్రరిజం, సామూహికంగా చేసే కమ్యూనల్ గొడవలు కానీయండి, అలాంటివి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఏ దేశమైనా కూడా civilized societyలో నేరాలు లేని దేశాలు లేవు అధ్యక్షా. ఎక్కడ చూసినా చాలా గొప్పగా చెప్పుకునే అమెరికా లాంటి దేశం కూడా మొన్నటికి మొన్న అధ్యక్షుని మీద దాడి జరగడం మనం చూశాం. అంటే, అగ్రరాజ్యంగా భావించిన దేశాలపైన కూడా terrorist attacks జరిగాయి. అలాగని మన పోలీస్ వ్యవస్థను తప్పు పట్టడం బాధాకరం అధ్యక్షా. ఎందుకంటే, పదేళ్ళు వారే పాలించారు. వారి పదేళ్ళలో జరిగిన మర్డర్ల గురించి ఉదాహరణగా చెప్తాను. మా గౌరవ మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి నియోజకవర్గంలో పట్టపగలే ఇద్దరు అడ్వకేట్లను ప్రజలందరూ చూస్తుండగా, రోడ్డుమీద అతి దారుణంగా చంపడం జరిగింది. అలాగే, మాసబ్‌ట్యాంక్ కింద హోంగార్డులు, పోలీసు వాళ్లు ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఒక ముష్కరుడు దాడి చేయడం వంటి సంఘటనలు జరిగాయి. ఇవన్నీ మచ్చుతునకలు. అలాగే సమాజాన్ని పీడించేవి ఏవైతే ఉన్నాయో, నల్గొండ పరువు హత్య ఒక సెన్సేషనల్ మర్డర్ అని ఈ సందర్భంగా తెలుపుతున్నాను. ఇలాంటి మర్డర్లు వారి ప్రభుత్వ హయాములో కూడా జరిగాయి.

మా ప్రభుత్వం అధికారంలో వచ్చిన ఈ 8 నెలల కాలంలో పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేసి, వారికి తగిన సూచనలిచ్చి, పోలీసులకు మనోధైర్యం కల్గించి ముందుకు తీసుకెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లడం శ్రేయస్కరం కాదు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే, పెట్టుబడులు చాలా వస్తాయని మీరే చెప్పారు. మళ్ళీ మీరే ఈ పోలీసు వ్యవస్థపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇంకా చాలా ఉదాహరణలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో పోలీస్ స్టేషన్లలో ఇన్స్‌పెక్టర్లకు పోస్టింగులు ఇవ్వడంటే, డబ్బులు ముట్టచెబితేగానీ, లెటర్స్ ఉంటేగానీ, లేకపోతే Assistant Commissioner of Police లాంటి అధికార్లకు పోస్టింగ్ ఇచ్చేందుకు డబ్బులు తీసుకున్న సంఘటనలు చాలా ఉన్నాయి. అలాంటిది మా ముఖ్యమంత్రిగారు ఎవరైనా ఇలాంటి పనులు చేశారని మెసేజ్ వస్తే, ఇంటెలిజెన్స్ వ్యవస్థ ద్వారా సమాచారం తీసుకొని, అలాంటి అధికార్లకు punishment ఇవ్వడానికి ముందుకొచ్చింది అధ్యక్షా. పారదర్శకంగా వారికి పోస్టింగ్ ఇవ్వడం జరుగుతోంది. మా వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇష్టారాజ్యంగా పోలీసు సిబ్బందిని వాడుకొని, వారిని అడ్డం పెట్టుకొని, రైతులను ల్యాండ్ పుల్లింగ్ పేరుతో తీసుకువచ్చి, వారిని కొట్టి, లాకప్‌లో వేసి, ఎంతో హింస పెట్టడం వంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయి అధ్యక్షా. పోలీస్ అంటేనే prevention and detection, తప్పనిసరిగా పోలీస్‌పైన నమ్మకం పెట్టుకోండి. ఈ సందర్భంగా అక్బర్ సాబ్‌కి నేనొకటి గుర్తు చేస్తున్నాను. If I am not wrong, in 2011 అనుకుంటా,

اکبر صاحب کے اوپر جب حملہ ہوا تو تلنگانہ کی پولیس کانسٹیبل نے ان کو بچایا۔ یہ آپ کو پتہ ہے۔ ایسی پولیس کو ہمیں کبھی بھی discourage نہیں کرنا چاہئے۔ آپ نے جو بتایا کہ پولیس رات میں غریبوں کو مار رہی ہے تو ضرور ہمارے سی ایم صاحب ان میں سے کسی کو بھی tolerate نہیں کریں گے۔ ضرور ان پر ایکشن لیا جائے گا۔

ఎప్పటికప్పుడూ పోలీసులకు ట్రైనింగ్ ఇచ్చి, సమాజంలో ఫ్రెండ్లీ పోలీస్ అనేది తీసుకువచ్చారు. కానీ, అది ఎటో వెళ్ళిపోయిందనేది మీకందరికీ తెలుసు. ఆ ఫ్రెండ్లీ

పోలీస్ కాస్తా రాజకీయ పోలీస్, ఫ్యామిలీ పోలీస్ అయిపోయింది. కాబట్టి, అవసరమైతే పోలీస్ వ్యవస్థను పటిష్టం చేసుకోవడానికి సూచనలివ్వండి, వారికున్న ఇబ్బందులను చూడండి. వారు రాత్రనక, పగలనక మన కోసం సేవ చేస్తున్నారు. నేను కూడా 35 ఏండ్లు పోలీస్ శాఖలో పని చేసి వచ్చాను. ఎప్పుడూ కూడా పోలీస్ వ్యవస్థకు మచ్చ రాకుండా ఉద్యోగం చేసి వచ్చాను. కాబట్టి, ఇది మనందరి బాధ్యత. ఎందుకంటే, పోలీస్ వ్యవస్థను మనం కాపాడుకుంటే, వారు ప్రజలను కాపాడుతారు. కాబట్టి, నేను మీ ద్వారా ఉన్న TA, DA బకాయిలు తక్షణమే విడుదల చేయించవని కోరుతున్నాను, వారిని కాపాడుకునే బాధ్యత మనపై ఉంది అధ్యక్షా. ఎప్పుడైనా కూడా పోలీస్ శాఖ ప్రధాన ఉద్దేశ్యం our Government is committed to safety and security of each and every Citizen of the State అన్నట్లు ఉంటుంది. కాబట్టి, తప్పనిసరిగా మనం పోలీసులను శాంతి భద్రతల పరిరక్షణ విభాగంలో కరెక్టుగా ఉపయోగించుకుంటే, వారెల్లప్పుడూ ప్రజలకు సేవ చేస్తారు. నాకు మాట్లాడేందుకు ఇంత సమయమిచ్చినందుకు అధ్యక్షుల వారికి మరియు మీకందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి (మహబూబ్‌నగర్):- విద్యా పద్దు మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. విద్య గురించి ఏ పాలకులు ఆలోచించినా ఇద్దరి పేర్లు ముందుకు వస్తాయి, ఒకరు డా. బాబా సాహెబ్ అంబేద్కర్‌గారు, మరొకరు జ్యోతీబాపూలే గారు. వీరిద్దరి ఆలోచనా విధానాన్ని పుణికి పుచ్చుకుంటేనే.. అంబేద్కర్‌గారి మాటను ఈ సభలో మరొక్కసారి గుర్తుకు చేసుకుందాం అధ్యక్షా.

"Education is a prerequisite for the reconstruction of society under the principles of Equality and Justice".

అలాగే జ్యోతీబాపూలేగారన్న మాట కూడా మరొక్కసారి గుర్తు చేసుకుందాం.

"If you educate a man, you educate an individual. If you educate a woman, you educate an entire family".

ఈ ఇద్దరు మహానుభావులు మన జాతికిచ్చిన ఈ సందేశాన్ని తు.చ. తప్పకుండా మన గౌరవ ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గారు దానినే దృష్టిలో పెట్టుకొని ఈరోజు బడ్జెటులో కేటాయింపులు చేయడమే కాకుండా, మనకు భవిష్యత్తు దర్శనాన్ని కూడా చేశారు. ఈ మాటలు చాలా నమ్మకంతోటి, విశ్వాసంతోటి చెప్పగలుగుతున్నాను. ఎందుకంటే, సంఖ్యలు మనం ఎన్నైనా చెప్పవచ్చు. అవతల సీనియర్ శాసన సభ్యులు అపోజిషన్‌లో ఉన్నారు. ఎటువంటి సంఖ్యనైనా తిప్పి మళ్ళీ గారడీ చేసే అనుభవం వారికున్నది. కానీ, ఇక్కడ ఈసారి సంఖ్యల మాటున ఉన్న సంకల్పాన్ని చూడాలి. గణాంకాలు ఏ గుణాత్మకమైన మార్పుకు దారి తీస్తున్నాయో, దాని గురించి ఆలోచన చేయాలి. మాకు చాలా గుర్తుకొస్తున్నాయి, నేను కూడా టీఆర్ఎస్ పార్టీలో చాలా ఏండ్లు పని చేశాను. కేసీఆర్‌గారితో కూడా పని చేశాను. అప్పుడింకా కేటీఆర్‌గారు రాలేదు. వారొక మాట అంటుండే వాళ్ళు, తెలంగాణ వచ్చిన తరువాత ఉచిత నిర్బంధ విద్య చేయాలి, కేజీ టు పీజీ ప్రతి జిల్లాలో, ప్రతి మండలంలో దానిని మనం తీసుకుపోయినప్పుడే, తెలంగాణ సార్థకత అవుతుందని వారు చాలా సార్లు అంటుండేవారు. వారింకొక మాట అనే వారు, కేసీఆర్‌గారి మనవడైనా, ఇంకెవరైనా సరే అందరూ కలిసి ఒకే దగ్గర కూర్చొని, చదువుకునే ఒక సమాజాన్ని మనం నిర్మించుకోవాలి. అటువంటి విద్యావ్యవస్థలను మనం తయారు చేసుకోవాలని చెప్పి వారన్న మాట నాకింకా గుర్తుంది. కానీ, ఎక్కడనో పొరపాటు జరిగింది. మంచిని మంచి అందాం, చెడును చెడు అందాం. ఖచ్చితంగా ఉన్నతమైన ఆశయాలుండొచ్చు, ఆవేశంతోటి మాట్లాడవచ్చు, కానీ, ఆలోచనతోటి పని చేసే వాడు నిజమైన నాయకుడు. ఈరోజు మాకు రేవంత్ రెడ్డిగారి రూపంలో ఆ ఆలోచన చేసే నాయకుడు మాకు కనిపిస్తున్నాడు అధ్యక్షా.

(ట్రెజరీ బెంచీ సభ్యుల హర్షధ్వానాలు)

9.20 రా. ఎందుకు ఈ మాట అంటున్నానంటే. సరే గణాంకాలను ప్రక్కన పెడదాం. రూ. 21 వేల పై

చిలుకు మేము బడ్జెట్‌లో పెడుతున్నాం. ఐదు సంవత్సరాల తరువాత మొట్టమొదటిసారిగా ఏడు శాతం కంటే ఎక్కువ బడ్జెట్‌లో మనం విద్యారంగానికి కేటాయించుకుంటున్నాము. గతంలో ఐదుశాతం అయింది. సరే ఆ సంఖ్యల దగ్గరకు నేను పోదలచుకోలేదు.

విద్య ఎందుకు తల్లివేరు లాంటిది అంటే, ఈరోజు మహిళలకు, విద్యార్థినులకు, పాఠశాలలకు వెళ్ళే పిల్లలకు, ఆర్.టి.సి బస్సులో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాము. దీనివల్ల ఎంత రెవల్యూషన్ గ్రామాలలో వస్తోంది? గతంలో ఉన్నత చదువులు చదవాలంటే హైద్రాబాదుకు రావడానికి భయపడేవారు. ముఖ్యంగా అమ్మాయిలు భయపడేవారు. కానీ ఈరోజు నిర్భయంగా ఆర్.టి.సి బస్సుల్లో ప్రయాణం చేసుకుంటూ వచ్చి పెద్ద పెద్ద చదువులు చదువుకుంటూ వారి ఆత్మస్థైర్యాన్ని పెంచుకుంటున్నారు. ఇది చాలా గొప్ప మార్పు అధ్యక్షా.

ఇంకొక విషయం-మేము మహిళా సంఘాలకు బాధ్యత ఇచ్చాము. పది సంవత్సరాలుగా చాలా స్కూళ్ళు మిత్రులు శంకర్ గారు చెప్పారు, దయనీయమైన పరిస్థితుల్లో మన పాఠశాలలు ఉన్నాయి. టాయిలెట్లు లేక, అదనంగా తరగతి గదులు రాక, పైకప్పు లీకేజీలు, త్రాగునీటి సౌకర్యాలు లేక మరుగుదొడ్లు కూడా లేని పాఠశాలలు ఎన్నో ఉండేవి అధ్యక్షా. పది సంవత్సరాలు బంగారు తెలంగాణ కోసం పాటుపడుతున్న ఈ క్రమంలో మన పాఠశాలలను బాగుచేసుకునే బడ్జెట్ మన దగ్గర లేదా అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మనం ఖర్చు పెట్టుకున్న బడ్జెట్ అప్పులతో సహా 22 లక్షల కోట్ల పైమాటే.

నేను అక్బరుద్దీన్ గారిని వారు ఎం.ఎల్.ఎ అయినప్పటి నుంచీ చూస్తున్నాను. వారు నిజాయితీగా, ఖచ్చితంగా మాట్లాడతారు. అటైనా మాట్లాడతారు, ఇటైనా మాట్లాడతారు. ఎందుకంటే శాసనసభ వేదికగా నిజాలు చెప్పాల్సిన అవసరం ఉంది. మంచి చేస్తే మంచి అని చెప్పడంలో ఎప్పుడూ కూడా వెనుకకు మళ్ళొద్దు రాజకీయ నాయకులు.

కానీ, ఒక్క విషయం. గతంలో పొరపాట్లు జరిగితే.. నేను విమర్శించదలచుకోలేదు. కానీ ఆ పొరపాట్లను, ఆ లోటుపాట్లను సవరించుకుని భవిష్యత్తులో మళ్ళీ ఆ పొర పాట్లు చేయకుండా వుండాలని నేను కోరుకుంటున్నాను తప్ప ఎవరినో వేలెత్తి చూపడమో, కించురచడమో నా ఉద్దేశ్యం కాదు.

అయితే ఈరోజు మహిళా సంఘాలకు స్కూళ్ళ బాధ్యత ఇచ్చారు. ఎందుకు ఇచ్చారు అధ్యక్షా. ఈరోజు బిడ్డల చదువుకోసం తాపత్రయపడేవాళ్లు ఎవరు? మహిళలే. అందుకే ఆ మహిళలకే ఆ నిర్వహణ బాధ్యతను అప్పజెప్తే అద్భుతంగా అక్కడ వ్యవస్థ బాగుపడతది. అక్కడ కరప్షన్ జరగదు, మానిటరింగ్ ఉంటది అన్న ఒక గొప్ప ఆలోచనతో మన గౌరవ ముఖ్యమంత్రిగారు, మంత్రివర్గం మహిళా సంఘాలకు, మహిళా సంఘం అధ్యక్షురాలికి పాఠశాలల నిర్వహణ బాధ్యతనిస్తూ, విద్యా కమిటీ ఛైర్మన్‌గా వారిని ఎంపిక చేసుకున్నాము. ఇదొక పెద్ద రెవల్యూషన్ అధ్యక్షా. కాబట్టే ఈరోజు ఒక తల్లివేరులాగా విద్యారంగాన్ని కాపాడుకోవడానికి మనందరం కూడా సిద్ధంగా ఉండాలి. బడ్జెట్ ద్వారా ఇంకొక గొప్ప ఆలోచనను మనం చేసుకున్నాము.

ఎస్.సి, ఎస్.టి ఆవాసాలకు రోడ్లు దీనివల్ల ఏమి జరుగుతుంది అధ్యక్షా? మేము ప్రత్యక్షంగా చూశాము. గ్రామాలలోనుంచి మండల కేంద్రాలకు దగ్గరలో ఉన్న పాఠశాలలకు పిల్లలు పోవాలంటే రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఎన్నో ఎస్.టి. తండాలకు ఇప్పటికీ సరైన రోడ్డు లేదు. అది గమనించే పిల్లలు క్షేమంగా స్కూళ్ళకు చేరాలి, స్కూల్ అయిపోయిన తరువాత క్షేమంగా ఇంటికి చేరాలని ఒక మానవీయ కోణంతో ఎస్.టి, ఎస్.సి ఆవాసాలకు, ముఖ్యంగా మారుమూల తండాలకు, గూడేలకు బిటి రోడ్డు సౌకర్యం కల్పించాలని మనం బడ్జెట్‌లో పెట్టుకున్నాము. అది ఖచ్చితంగా విద్యకు కూడా ఉపయోగపడతది. మన చిన్నారులు బడికి పోవడానికి ఉపయోగపడతది.

మైనారిటీలకు బడ్జెట్లో మనం మూడువేల కోట్ల రూపాయలు పెట్టుకున్నాము. అది కూడా విద్యకు

ఉపయోగపడుతుంది. మైనారిటీలకు మనం పెట్టే ప్రతి పైసా, దానిలో కొద్ది భాగం ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్లకు కూడా పోతాయి. కాబట్టి మొత్తం బడ్జెట్‌ను మనం చూస్తే, విద్యలో ఒక రెవల్యూషన్ తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. మొట్టమొదట బడ్జెట్‌లోనే దానికి పునాదులు పడ్డాయని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను.

ఇంకో విషయం అధ్యక్షా, నిన్న అక్బరుద్దీన్ గారు కూడా చెప్పారు. ఎకనామిక్ సర్వే ఉంది. గత పది సంవత్సరాలుగా డ్రాప్ అవుట్‌ల సంఖ్య పరిశీలిస్తే 36 శాతం, 37 శాతం టెన్త్ క్లాస్‌లో డ్రాప్ అవుట్‌ల శాతం. ఎందుకు డ్రాప్ అవుట్‌లు అవుతున్నాయి. నిజంగా అన్నీ సౌకర్యాలు బాగుండి, పాఠాలు కరెక్టుగా చెపితే ఆ డ్రాప్‌అవుట్‌ల సంఖ్య ఉంటదా? దీనిమీద గత ప్రభుత్వం దృష్టి పెట్టిందా? పెట్టలేదు కాబట్టే అంత పెద్ద సంఖ్యలో ఈరోజు డ్రాప్‌అవుట్‌లు అవుతున్నాయి.

ఇంకొక ప్రమాదం పొంచి ఉంది అధ్యక్షా. ఈరోజు పాఠశాలల్లోని ప్రాంగణాలలో కొన్ని ప్రాంతాలలో గంజాయిని కూడా అమ్ముకుంటూ పిల్లలను బానిసలను చేస్తున్నారు. అందుకే ముఖ్యమంత్రిగారు గంజాయి మీద ఉక్కుపాదం మోపాలని నిర్ణయం తీసుకుని ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. పాఠశాలలకు ఉచిత కరెంటుని కూడా ఇవ్వాలని నిర్ణయం తీసుకోబోతున్నారు. అంటే విద్యారంగాన్ని ప్రక్షాళన చేయడానికి, గతంలో కన్నా ఇంకా మెరుగ్గా ఉంచడానికి ఖచ్చితంగా ఇటువంటి ప్రయత్నాలు ఉపయోగపడతాయని ఈరోజు బడ్జెట్‌లో ఇవన్నీ పెట్టడం జరిగింది.

అధ్యక్షా నేనొక మాట చెప్తా. మా పిల్లలు, మిత్రులు హరీష్ రావుగారి పిల్లలు చిరెక్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. మిత్రులు కేటీఆర్ గారి పిల్లలు ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో చదువుకున్నారు. ఇక్కడున్న చాలా మంది ఎం.ఎల్.ఎల పిల్లలు మంచి మంచి పబ్లిక్ స్కూళ్ళలో చదువుకున్నారు. మరి ఈ తెలంగాణ మనం ఎందుకు తెచ్చుకున్నాము అధ్యక్షా. ఇటువంటి అంతరాలు ఉండాలనా? పట్టణాలలో పబ్లిక్ స్కూల్స్‌లో చదువుతున్న వ్యవస్థను గ్రామాలలో కూడా తీసుకురావాలనే కదా మనం తెలంగాణ కోసం కొట్లాడింది.

ఆరోజు ఉద్యమకారుల ఆలోచన కూడా అదే ఉండేది. కానీ ఏరోజు కూడా విద్యమీద సమగ్రమైన చర్చ జరగలేదు. విద్య ప్రాముఖ్యత లేకుండేది. ఈరోజు చర్చలో కూడా చూశాము. బడ్జెట్ మీద మాట్లాడుతున్నపుడు కూడా ఏ ఒక్క సీనియర్ నాయకుడు కూడా విద్య గురించి మాట్లాడ లేదు. ఇది మన దౌర్భాగ్యం, శోచనీయం. కనీసం వచ్చే బడ్జెట్‌లో అయినా అందరు ఎం.ఎల్.ఎలు, మంత్రులు, ప్రతిపక్షం, స్వపక్షం విద్య గురించి మాట్లాడాలి అధ్యక్షా.

హరీష్‌రావుగారు చాలా లెక్కలు చెప్పారు. తిమ్మిని బొమ్మిని చేసే నైపుణ్యం వారికి ఉంది. కానీ విద్య గురించి మాట్లాడలేదు. విద్యుచ్ఛక్తి గురించి మాట్లాడారు, ఎక్సైజ్ గురించి మాట్లాడారు. మందుబాబుల మీద ఉన్న కన్సర్న్ మన పిల్లల చదువు మీద ఎవరికీ లేదు అధ్యక్షా. ఇది చాలా బాధాకరం. పది సంవత్సరాలు ఇన్ని లక్షల కోట్ల బడ్జెట్ పెట్టినా ఈరోజు తెలంగాణాలో ఏమవుతుంది. మనం సంఖ్యలు చెప్పాద్దు అనుకున్నా సంకల్పం ముఖ్యమని భావిస్తున్నాము. కానీ కొన్ని కొన్ని విషయాలు మనం చెప్పక తప్పదు.

850 గురుకుల పాఠశాలలు, సరే 1000 గురుకుల పాఠశాలల్లో సొంత భవనాలు ఎన్నిటికి ఉన్నాయి. నాకు తెలిసి 400పై చిలుకు పాఠశాలలకు సొంత భవనాలు లేవు. అద్దె భవనాలలోనే ఉన్నారు. నేను మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న పాఠశాలలను చూశాను. రెండు సంవత్సరాల నుంచీ అద్దెలు చెల్లించడం లేదు అధ్యక్షా. మరి ఈ సమాజం ఎక్కడకు పోతుంది, ఏం పరిపాలన సాగిస్తున్నాము? ఒక్క సారి మనందరం ఆత్మవిమర్శ చేసుకోవాలి.

గతంలో పరిపాలన సాగించిన పరిపాలకులు, ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న మేము కూడా ఖచ్చితంగా ఈ విషయంలో ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఎన్ని లక్షల కోట్లు పెట్టాము అధ్యక్షా. కొన్ని దుబారా చేశాము. నేను సబ్జెక్టు డీవియేషన్ కాదలచుకోలేదు. ప్రాజెక్టులు కట్టి వేలకోట్ల

రూపాయలు ఈరోజు పనికిరాకుండా నిరుపయోగమయ్యాయి. కానీ మనసెందుకు రాలేదు మనకు. ఒక్క 10 వేల కోట్ల రూపాయలు , ఆ 22 లక్షల కోట్ల బడ్జెట్‌లో ఒక్క 10 వేల కోట్ల రూపాయలు మన పిల్లల కోసం మనం ఖర్చు పెట్టుకోలేమా? మన భావి తరాల కోసం మనం ఖర్చు పెట్టుకోలేమా. ఇంత దౌర్భాగ్యమైన ఆలోచన, పరిస్థితి ఈ పది సంవత్సరాలు ఉన్నది అధ్యక్షా. అది మారాలనే ఈరోజు మా ముఖ్యమంత్రిగారు, మా ఉపముఖ్యమంత్రిగారు కంకణం కట్టుకున్నారు కాబట్టే మొట్టమొదటిసారిగా ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు ఈరోజు శ్రీకారం చుట్టింది. శ్రీకారం చుట్టిందని చెప్పడానికి చాలా గర్వపడుతున్నాము.

ఎవరు ఆలోచించారు అధ్యక్షా? స్కూళ్ళు మొదలు కాక ముందే ఎలక్షన్ కోడ్ ఉన్నా కూడా మార్చి, ఏప్రిల్ నెలల్లోనే ఆలోచన చేసి స్కూల్ యూనిఫాంలు, టెక్స్ట్ బుక్స్, స్కూల్ మరమ్మత్తులు, టాయిలెట్లు ఇవన్నీ చేయాలనే ఆలోచన గతంలో ఏ పాలకులకైనా వచ్చిందా? ఈరోజు మా ముఖ్యమంత్రిగారికి వచ్చింది. గత పాలకులు చేసిన మంచిపనులన్నిటికీ వారిని అభినందిస్తున్నాను. వారు చేయలేని మంచి పనులన్నీ కూడా మేము పూర్తి చేస్తామని వారికి భరోసా ఇస్తున్నాను.

9.30 రా. అధ్యక్షా, గతంలో వాళ్లు పరిపాలన సాగించారు. ఒయాసిస్ ఆఫ్ ఎక్సలెన్స్.. నిన్న కూనంనేని సాంబశివరావు గారు, అక్బరుద్దీన్‌గారు ఒక మాట చెప్పిన్రు. వీళ్లకు దొరికిందే నాలుగు నెలలు. పది సంవత్సరాల్లో వీళ్లు ఏమేం చేశారో, నాలుగు నెలల్లో వీళ్లు ఏం చేయలేకపోయారో మీరు పదేపదే అడుగుతా ఉన్నారు. ప్రజలు చూస్తున్నారు, ఆలోచించుకోండని వారు కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు. నేను కూడా అదే మాట వాళ్లకు చెబుతా ఉన్నా. కొద్దిగా ఓపిక పట్టండి. ఒక సంవత్సరము, రెండు సంవత్సరాలు. అప్పుడు అన్నిట్లో డిబేట్ చేసుకుందాం. మీరు పది సంవత్సరాలలో చేయలేని వనిని మేము నాలుగు నెలల్లో చేయాలని మీరు ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారంటే, మీరు ప్రజాస్వామ్యబద్ధంగా లేరు, కేవలం బట్టకాల్చి మీద వేయాలనే ఆలోచనతో మీరున్నారు. అది ప్రజలు గమనిస్తా ఉన్నారు.

(అంతరాయం)

అట్లా ఉంటే దళిత ముఖ్యమంత్రి గురించి మాట్లాడవలసి వస్తుంది. చాలా మాట్లాడవలసి వస్తుంది. నేను డీవియేట్ కాదలచుకోలేదు. అలాగే ఆలోచనా విధానంలో మార్పు అధ్యక్షా. గతంలో మనం ఏం చేసుకున్నాము? మా స్వంత రాష్ట్రం వచ్చిన తరువాత అన్ని వనరులు మనకు అందుబాటులో ఉన్న తరువాత మనం చేసుకున్నది ఏమిటి అధ్యక్షా? గురుకులాలను ఓపెన్ చేసుకున్నాం. కాని వాటి ద్వారా ఎంతమందికి నాణ్యమైన విద్యను అందించ గలిగినం? మొత్తం మూడున్నర లక్షల మంది పిల్లలు. ఎస్సీ, ఎస్టీ, బీసి గురుకుల పాఠశాలలు కలిపి. మొత్తం తెలంగాణలో విద్యార్థుల సంఖ్య చూస్తే 30 లక్షలు. గవర్నమెంటు స్కూళ్లలో వీరంతా చదువుకుంటున్నారు. మరి కేవలం మూడు, నాలుగు లక్షలు లేదా ఆరు లక్షల మంది. వీళ్ల కోసమే మనం ఆలోచన చేస్తే మరి మిగతా పిల్లల గురించి ఎవరు ఆలోచన చెయ్యాలి అధ్యక్షా? వాళ్లు తెలంగాణ బిడ్డలు కారా? అందుకే మా గౌరవ ముఖ్య మంత్రిగారు అన్నిస్కూల్స్‌ని అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకున్నారు. ఆ దిశగా బడ్జెట్‌లు కూడా కేటాయించు కుంటా ఉన్నాము. తప్పు మాట్లాడొద్దని ఇప్పుడే మా పొన్నం ప్రభాకర్ గారిని కూడా అడిగినం. వారు కూడా చెప్పారు– ఖచ్చితంగా ఈ ఒకటి, రెండు సంవత్సరాలలో, అద్దె భవనాల్లో నడుస్తున్న ప్రతి గురుకుల పాఠశాల కావచ్చు, హాస్టల్ కావచ్చు వాటికి ఖచ్చితంగా స్వంత భవనాలు నిర్మిస్తం, ఎంత కష్టమైనా సరే, అప్పు తెచ్చయినా సరే, ఖచ్చితంగా మా పిల్లల కోసం ఆ పని చేస్తాం అని చెప్పి, వారు కూడా మాటివ్వడం జరిగింది. ఇటువంటి ఆలోచన మా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నది తప్ప, డబ్బుని దుబారా చెయ్యాలని చెప్పి లేదా షోకేస్ లాగా ఒక పని చేసి, దాని ముందర పెట్టి, మొత్తం ఓట్లను కొల్లగొట్టాలన్న ఆలోచన మా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు, రాదు, రాబోదు కూడా.

ఇంకో విషయం అధ్యక్షా. సరే, లెక్కలు ఒకటో, రెండో అటో,ఇటో తప్పుతయ్. మీరు చాలా లెక్కలు తప్పారు. కాని ఈరోజు ఒక లెక్క మాత్రం మేము తప్పలేదు. నేను ఈరోజు ఛాలెంజ్ చేస్తున్నా. ఎన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల కోసం మరుగుదొడ్లు వాళ్లు నిర్మించారో చెప్పమని అడుగుతున్నా. 21 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో మన ఆడబిడ్డలు, మన పిల్లలు, మన చిన్నారులు టాయ్‌లెట్ పోసుకుందామన్నా కూడా, టాయ్‌లెట్ కట్టించలేని దౌర్భాగ్యమైన పది సంవత్సరాల పరిపాలన వాళ్లది. వాళ్లా మాకు నీతులు చెబుతారు అధ్యక్షా? ఇంకొకటి మా కుటుంబ విషయం. మా అక్క టీచర్. ఆమె 30,40 కిలోమీటర్లు ప్రయాణం చేసి, పాఠాలు చెప్పాలి రంగారెడ్డి జిల్లాలో. చిన్నప్పటి నుండి, అంటే నాకు 20,21 సంవత్సరాల అప్పటి నుండి చూస్తా ఉన్నా. పొద్దున బస్సులెక్కిపోతరు. అక్కడ పాఠాలు చెబుతారు. టాయ్‌లెట్లు లేవు టీచర్లకు. ఏం జేయాలి? తెలవని ఊర్లు. పాలేము. మళ్లా ఇంటిదాకా వచ్చేవరకు అవన్నీ కూడా ఆపుకోవలసిన పరిస్థితి. చాలామంది మా అక్కల్లాంటి టీచర్లు ఈరోజు కిడ్నీ సమస్యలతోటి, వేల మంది టీచర్లు బాధపడుతున్నారు. ఆ పాపం ఖచ్చితంగా పది సంవత్సరాలు పరిపాలన చేసిన వాళ్లకు తగులుతుంది అధ్యక్షా. ఇది చాలా ఎమోషనల్ ఇష్యూ. ఇంత చిన్న విషయాన్ని కూడా వాళ్లు అర్థం చేసుకోలేదంటే ఇగ ఏం తెలంగాణ బాగుచేసిన్రు, బంగారు తెలంగాణ వచ్చింది అంటారు. బంగారు తెలంగాణ కాదు, మా మిత్రులు రాకేష్‌రెడ్డి గారు అన్నట్లు తుప్పుపట్టిన తెలంగాణ మాకు వారసత్వంగా ఇచ్చిన్రు, దాన్ని క్లీన్ చేసి, ఆ జంగుని తీసే కార్యక్రమం ఈరోజు మా ప్రభుత్వం, మంత్రివర్గ సహచరులు, మా ముఖ్యమంత్రిగారు, మా ఉపముఖ్యమంత్రిగారు చేస్తా ఉన్నరు, చాలా బ్రహ్మాండంగా చేస్తా ఉన్నారు.

(అంతరాయం)

అధ్యక్షా నేను అంబేద్కర్‌గారి పేరు ఒట్టిగానే ప్రస్తావించలేదు. మళ్లీ ఒకసారి గుర్తుచేస్తున్నా మా మిత్రులకు. Education is a pre-requisite for the re-construction of Society under the Principles of Equality and Justice. ఎక్కడ ఈక్వాలిటి ఉంది అధ్యక్షా? రాజకీయంగా ఈక్వాలిటీ ఉందా, జస్టిస్ ఉందా? సిద్ధిపేటలో అన్ని రకాల సౌకర్యాలు వస్తాయి. గజ్వేల్‌లో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌లు వస్తయి, సిరిసిల్లలో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌లు వస్తయి, అప్పుడు ముఖ్యమైన మంత్రుల దగ్గర కూడ వస్తాయి కాని, అక్షరాస్యతలో lowest literacy ఉన్న మా గద్వాల్‌లో రాదు అధ్యక్షా. మా అలంపూర్‌లో రాదు అధ్యక్షా. మా నల్లమల అటవీ ప్రాంతం అచ్చంపేటలో రాదు అధ్యక్షా. కొల్లాపూర్‌లో రాదు. ఆదిలాబాద్‌లో రాదు. భద్రాచలం అడవుల్లో కూడా రాదు. అందుకే ఈక్వాలిటీ అండ్ జస్టిస్ లేదు, గత ప్రభుత్వంలో అని చెప్పడానికి ఇదే ప్రత్యక్ష తార్కాణం. ఇంతకు మించిన సాక్ష్యం అవసరం లేదు. సరే, మీకు బాధ కలుగుతుంటుంది. ఎందుకంటే అసెంబ్లీ సాక్షిగా, గత పది సంవత్సరాలు గొప్పగా చేశామని మీరనుకుంటున్నారు, ఏమీ చేయలేదని మేము సాక్ష్యాలతో చూపిస్తా ఉన్నాం. అందుకే కొద్దిగా బాధనిపిస్తది. ఇప్పుడు మా మిత్రులకు ఒక కథ చెప్పాల్సివస్తది అధ్యక్షా. మీరనుమతిస్తే ఆ కథ చెబుతా.

చిన్నప్పుడు మేం చదువుకున్నం. ఏందంటే ఒక ఊరిలో ఇద్దరుంటరు. వ్యాపారాలు చేసుకుంటరు, మహిళలు. ఒకామె పేరు కాంతమ్మ, మరొకామె పేరు రత్నమ్మ. కాంతమ్మకేమో పది గేదెలున్నాయి. రత్నమ్మకేమో రెండే బర్రెలు. ఒకరోజు రత్నమ్మ సర్పంచ్ తానకు పోతది. సర్పంచ్ సాబ్, కాంతమ్మకు నేను అప్పిచ్చి న. కుండెడు నెయ్యిచ్చినా. ఎంతడిగినా కూడా తిరిగి ఇస్తలేదు, నాకు ఇబ్బందయి తున్నది, మీరు పిలిచి చెప్పండి అంటే, సర్పంచ్ సాబ్ కాంతమ్మని పిలుస్తడు.

కాంతమ్మా ఆమె దగ్గర నువ్వు కుండెడు నెయ్యి అప్పు తీసుకున్నవట కదా అంటే, కాంతమ్మ గిట్లనే నోరు తెరచుకుని అంటది – మా దగ్గర పది బర్రెలున్నయి, నేనెందుకు అప్పు తీసుకుంటా? దాని దగ్గర రెండే బర్రెలున్నయి. నేనెందుకు అప్పు తీసుకుంటా అని దబాయిస్తే, ఏమి అర్థం కాక, సరే, మళ్లా పిలుస్తా పో అన్నడు.

ఒకరోజు బాగావర్షం పడ్డది అధ్యక్షా. అప్పుడా పెద్దమనిషి పిలిచిండు. వీళ్లిద్దరూ వచ్చిన్రు. ఆడ బకెట్ పెట్టిండు, దాంట్లో నీళ్లు పెట్టిన్రు. కాంతమ్మ వచ్చింది. దబదబ నీళ్లు గుమ్మరించుకుంది, కాళ్లకి బురద పోలేదు. రత్నమ్మ వచ్చింది. ఒకటే చెంబు తీసుకుంది, నిమ్మళంగా, నింపాదిగా కడిగి, బురద లేకుండా మొత్తం సాఫ్ చేసుకుని, లోపలికి పోయింది. సర్పంచ్ సార్‌కి అర్థమయిపోయింది.

ఈ కాంతమ్మ ఎంత దుబారా చేసింది, ఈ రత్నమ్మ ఎంత పద్ధతిగా ఖర్చుపెట్టుకుంది కాబట్టి కాంతమ్మని పిలిచి తిట్టిండు. నువ్వు నోరు పారేసుకున్నావు గాని, నీ పనితనమిట్లా ఉంది, ఖచ్చితంగా నువ్వు అప్పు తీసుకొనే ఉంటావు, ఆ కుండెడు నెయ్యి వాళ్లకు రిటర్న్ చెయ్యి అని చెప్పిండు అధ్యక్షా.

సేమ్, అలాగే ఈ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కాంతమ్మ లాగా గత ప్రభుత్వం, కేసీఆర్‌గారి నేతృత్వంలో ఉన్న గత ప్రభుత్వం దుబారా చేసింది, రత్నమ్మ లాగా రేవంత్‌రెడ్డిగారి ప్రభుత్వం ఒక్కొక్క పైసా జాగ్రత్తగా ఎవరికి ఖర్చు పెట్టాలో, భవిష్యత్తులో వచ్చే అవసరాలకు ఎటువంటి అప్పులు చేయాలి అని జాగ్రత్తగా ఆలోచించే, ఈ బడ్జెట్‌ని పెట్టారు. ఇది తెలంగాణ ప్రజలందరూ గమనిస్తా ఉన్నారు.

ఐటిఐల గురించి మా మిత్రుడు మదన్‌మోహన్ గారు చెప్పారు. చదువుకున్న తరువాత ఏం చేయాలి అధ్యక్షా? ఎంత సేపూ ఈ ప్రభుత్వ ఉద్యోగాల చుట్టూ మన యువతను తిప్పాలా? వాళ్లకి స్కిల్స్ అబ్బేటట్లు చేసి, లక్షల మందికి ఉపాధి కల్పించేటట్లుగా వాళ్ల నైపుణ్యం అభివృద్ధి చేయాలి. కాని ఈ పదేళ్లలో ఏం జరిగింది అధ్యక్షా? వాస్తవాన్ని గుండెమీద చెయి వేసుకుని చెప్పమనండి. కాని మన రేవంత్‌రెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరువాత, శ్రీధర్ బాబుగారూ, రేవంత్‌రెడ్డిగారూ కూర్చుని 65 ఐటిఐలుంటే, దాదాపుగా రూ. 2 వేల కోట్ల పై చిలుకు ఖర్చుపెడతామని చెప్పి, టాటా సంస్థతో అగ్రిమెంట్ చేసుకున్నది వాస్తవమా, కాదా అధ్యక్షా? మరి ఈ పని వాళ్లెందుకు చేయలేదు? ఎవరు ఆపిన్రు? నేను TCSతో ఒకసారి మాట్లాడితే, మేము కలవడానికి చాలా ప్రయత్నం చేసినాము కాని, అప్పుడు అధికారంలో ఉన్న పెద్దలు కలవలేదు అని చెప్పారు. మరి దాంట్లో నిజమెంతో, అబద్ధమెంతో నాకు తెలియదు కాని అక్షరాలా TCS వాళ్లు, TATA వాళ్లు చెప్పిన సమాధానం ఇది అధ్యక్షా.

మరి మేము దార్శనికతతో విద్యను అభివృద్ధి చేయాలని అనుకుంటున్న దానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి అధ్యక్షా? ప్రతి ఐటిఐకి మూడు కోట్ల రూపాయలు శాంక్షన్ అయింది, కొన్నిట్లో రిలీజ్ అయింది, మరి కొన్నిటికి కాబోతా ఉంది. మన పిల్లలు ఇంటర్ చదివినా, డిగ్రీ చదివినా ఈ చదువులకు వాళ్లకు ఉద్యోగాలు రావు. అందుకే వాళ్లను skill based workforce తెలంగాణలో తయారుచేసుకోవాలి, వాటిని ప్రపంచానికి అందించాలనే ఏకైక లక్ష్యంతో ఈరోజు మా ప్రభుత్వం పనిచేస్తా ఉంది. దాని కోసం బడ్జెట్‌లో కేటాయింపులు చేసుకున్నాం. గతంలో కేసీఆర్‌గారు ఒక మంచి పని చేశారు, at the end of their ruleలో. మన ఊరు-మన బడి అని చెప్పి, ఒక ప్రయత్నం చేసిన్రు. అందుకు అభినందించాల్సిందే. ప్రయత్నమైతే చేసిన్రు, పేపర్ ప్రకటనలయితే ఇచ్చుకున్నారు, అక్కడా, ఇక్కడా నిధులు కేటాయించారు గాని, కాని ఇప్పుడు ఎక్కడికి పోయినా కూడా మన ఊరు మన బడికి శాంక్షన్ అయిన పనులకి బిల్లులు లేక, డబ్బులు లేక, ప్రాపర్ స్ట్రాటజీతో గ్రౌండింగ్ చేయక, కట్టిన వాళ్లందరూ కూడా ఇప్పుడు రోడ్లమీదకు వస్తా ఉన్నారు.

9.40 రా. ఉద్దేశం మంచిదే కానీ ఆచరణలో విఫలమైంది అధ్యక్షా. అందుకే ఆవేశంతో చేసే పని కంటే ఆలోచనతో పనిచేస్తే సమాజానికి ఉపయోగపడుతుందని ఆ మాట అన్నాను. అందుకని ఈరోజు ఆలోచనతో పనిచేస్తున్నారు. జోడెడ్లలాగా మన ముఖ్యమంత్రిగారు, ఆర్థిక శాఖ మంత్రిగారు ఒక్కొక్క చిక్కుముడిని విప్పుకుంటూ, ఆర్థిక క్రమశిక్షణతో మేము అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలలో ఒక్కొక్క దానిని అమలు చేస్తున్నారు. సమయం ఇవ్వాలి కదా అధ్యక్షా, కానీ వారు దానిని కూడా ఇవ్వదలుచుకోలేదు. మాకు సంపూర్ణంగా సమయం ఇవ్వడానికి బిడ్డలు మంచి పని చేస్తున్నారు వీరిని ఆశీర్వదిద్దామని వారి మనసులో అనుకొని దానిని వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖచ్చితంగా

ఆ ఫలితాలు మనకు కనిపిస్తాయని, ఈ అసెంబ్లీ సాక్షిగా మళ్లీ చర్చలు జరుపుకుందామని తెలియజేస్తున్నాను.

అలాగే మీకైనా, మాకైనా గుండెకాయ లేనిదే శరీరం ఉండదు. గుండెకాయ లేకపోతే శరీరం చచ్చుబడిపోతుంది. అధ్యక్షా. టీచర్లు లేకుండా పాఠశాలలను ఏ విధంగా నడుపుతారు? 25 వేల టీచరు పోస్టుల ఖాళీలను భర్తీ చేయాలన్న ఆలోచన వారికెందుకు కలుగలేదని ఈ సభా వేదిక ద్వారా ప్రశ్నిస్తున్నాను. ఈరోజు 11 వేల టీచర్ల పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇచ్చిన మాట వాస్తవమా, కాదా అని అడుగుతున్నాను. వేల మంది టీచర్లకు అపాయింట్ మెంట్ ఇచ్చింది వాస్తవమా, కాదా అధ్యక్షా.

అదే విధంగా ఏ గ్రామానికి వెళ్లినా, ఏ స్కూల్‌కు వెళ్లినా స్వీపెంజర్స్, అటెండర్స్, స్వీపర్స్, వాచ్‌మెన్లు అన్ని నియోజక వర్గాల్లో ఒకటే పరిస్థితి, ఒకటే మాట చెబుతున్నారు. రాబోయే రోజుల్లో వీరందరినీ ప్రతి స్కూల్‌కు అపాయింటుమెంట్ చేయాలనే విధంగా మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, ఆశామాషిగా చెప్పడం లేదని తెలియజేస్తున్నాను.

గతంలో మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు గారి హయాంలో కాంగ్రెస్ పార్టీ గురుకుల విద్యా వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఆ తరువాత కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు నవోదయా పాఠశాలలను, కేంద్రీయ విద్యాలయాలను, కస్తూర్బా గాంధీ పాఠశాలలను, మొడల్ స్కూల్స్‌ను ప్రవేశపెట్టిన చరిత్ర, అనేక కార్యక్రమాలను చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉంది. ఈరోజు విద్యా వ్యవస్థ గురించి కొత్తగా చెప్పడం లేదు. ఒక ఆలోచనా విధానాన్ని పుణికి పుచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ, వాటికి మెరుగులు దిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పని చేస్తోంది.

యూనివర్సిటీల విషయానికి వచ్చినట్లైతే, గతంలో కూడా వీటికి కేటాయింపులు చేయడం జరిగింది. కానీ, తగు రీతిలో ఖర్చు పెట్టలేదు. అందుకే ఈరోజు పక్కాగా యూనివర్సిటీలు రాజకీయ పునరావాసాలు కాకూడదని సెర్చ్ కమిటీలను వేయడం జరిగింది. సరైన వ్యక్తులను వైస్ ఛాన్సులర్‌గా నియమించి సామాజిక న్యాయం పాటించి వారి ద్వారా అనేక వందల కోట్లు విడుదల చేయించి విశ్వ విద్యాలయాల స్థాయిని పెంచే కార్యక్రమం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్న నమ్మకం అందరికీ వచ్చింది. మేము కూడా అన్ని మంచి కార్యక్రమాలను చేయడంలో మంచి సూచనలను, సలహాలను ఆహ్వానించి ఖచ్చితంగా వాటిని అమలు చేసే బాధ్యత కూడా తీసుకుంటామని తెలియజేస్తున్నాను. మేము కూడా మా ప్రభుత్వానికి కొన్ని సూచనలను చేయదలుచుకున్నాము.

సూచనలు: మనం కేటాయించుకుంటున్న నిధులను ఖచ్చితంగా ఖర్చు చేసి, అవసరమైతే మళ్లీ అంత కంటే ఎక్కువ నిధులను కేటాయించుకోవాలి. తెలంగాణ ఉద్యమంలో కొన్ని లక్షల మంది పని చేశారు కాబట్టి, వారిని తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేయడం మన బాధ్యత. విద్యా రంగంలో పని చేయడానికి కొన్ని వేల, లక్షల మంది ఉద్యమ కారులు, రిటైర్డ్ గవర్నమెంట్ ఉద్యోగులు, రిటైర్డ్ టీచర్లు, ఎన్ఆర్ఐలు వీరందరూ తెలంగాణ సమాజానికి ఉపయోగపడే భావి పౌరులను తయారు చేసే విద్యా విషయంలో సానుకూలంగా ఉన్నందున వారందరి మేధో శక్తిని, వారందరి సహాయ సహకారాలను రిసోర్స్ మోబిలైజేషన్ కోసం వారందరినీ వాడుకోవాలని మా ప్రభుత్వానికి, గౌరవ మంత్రిగారికి సూచిస్తున్నాను.

ప్రభుత్వ పరంగా సాఫ్ట్‌వేర్ కంపెనీల, మ్యాన్యుఫ్యాక్చర్ కంపెనీల విజిట్స్‌కు విద్యార్థులను తీసుకెళ్లాలి. మా నియోజకవర్గంలోని 8, 9, 10వ తరగతి పిల్లలను ఇన్ఫోసిస్ కంపెనీ విజిట్‌కు తీసుకువెళ్లడం వల్ల ఆడపిల్లలు మోటివేట్ అయ్యి మేము కూడా అదే ఐటీ కంపెనీలో పని చేస్తామని చెబితే ఎంతో సంతోషించాము. ఒక వినూత్నమైన కార్యక్రమాలు తీసుకొని ఈ సమాజానికి, ఇప్పుడున్న వ్యవస్థలకు అనుబంధంగా ఆలోచనలు చేయాలి కానీ, కాలం చెల్లిన సిద్ధాంతాలతో మనం విద్యా వ్యవస్థలో పని చేస్తామంటే సరైన ఫలితాలు రావని తెలియజేస్తున్నాను. ఈ విషయాన్ని నేను అమలు చేసి చూపించాను. కాబట్టి, ఈ సూచనను నేను ప్రభుత్వానికి ఇవ్వదలుచుకున్నాను.

మన దగ్గర 10 లక్షల మంది ఐటి ఉద్యోగులు, ఐ.టి సర్వీసులలో, మిగిలిన అనుబంధ రంగాలలో పనిచేసేవారు సమాజ సేవ చేయడానికి ఉత్సాహం చూపిస్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10వ తరగతులు చదివే విద్యార్థులు దాదాపు 8 లక్షల మంది ఉంటారు. ఇటువంటి వారి నందరినీ మెంటార్‌షిప్ ప్రోగ్రామ్‌లో చదువుకొని ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తికి ప్రతి పేద విద్యార్థిని వారికి సింక్రనైజ్ చేయగల్గితే ఖచ్చితంగా మోటివేట్ అయ్యే అవకాశ ముంటుంది. ఎన్ఆర్ఐలు చాలా మంది ఈ కార్యక్రమం చేయడానికి సంతోషంతో ముందుకు వస్తున్నారు. మనం ఐల్యాండ్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను తయారు చేసుకోవద్దు. మనం ఇంటిగ్రేటెడ్ పాఠశాల గురించి మాట్లాడుకుంటున్నాము. వీటిని మనం ఖచ్చితంగా నిర్మించుకోవాల్సిందేనని, అదే విధంగా ఇప్పుడున్న పాఠశాలలో మౌళిక వసతులను కల్పించాలి. ఎందుకంటే ఎన్ని గురుకులాలను మనం ఏర్పాటు చేసుకున్నా మొత్తం సమాజంలోని విద్యార్థులందరికీ విద్యను అందించలేము. దానికి లిమిటేషన్స్ ఉంటాయి. కాబట్టి, 26 వేల పాఠశాలల్లో మౌళిక వసతులను కల్పించడంలో దృష్టిపెట్టాలని కోరుతున్నాను.

మొన్ననే ఒక పాఠశాలకు వెళ్లినప్పుడు పొద్దున దాకా బాగానే ఉంటది గానీ పొద్దుగూకిన తరువాత అల్లరి మూకలు, గంజాయి త్రాగేవారు, డ్రింక్ చేసేవారందరూ వస్తారని గ్రామస్తులు ఫిర్యాదులిచ్చారు. వాస్తవానికి ఇది నిజంగా కూడా ఒక పెద్ద సమస్యనే చెప్పాలి. ఎందుకంటే ఓపెన్ ప్లేస్‌లో రాత్రిపూట అసాంఘిక కార్యక్రమాలు వారు చేస్తూ ఉంటారన్న విషయాన్ని నేను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తూ, ఈ శాసన సభ వేదిక ద్వారా మంత్రివర్యుల దృష్టికి తీసుకొస్తూ, ఖచ్చితంగా పోలీసు వారు గస్తీ ఏర్పాటు చేయాలని, ఎవరి లిమిట్స్‌లో ఉన్నా ప్రతి పాఠశాల ప్రాంగణాన్ని చెక్ చేయాలని, ఎవరైనా ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలను పాఠశాల పరిసరాలలో చేస్తే వారిని గుర్తించి శిక్షించాలని కోరుతున్నాను.

ఉదయం మా మిత్రులు కేటీఆర్‌గారు విద్యా వ్యవస్థకు మంత్రిలేరని ఒకమాట అన్నారు. కావాలని ముఖ్యమంత్రి గారు పెట్టలేదు. ఎందుకంటే అత్యంత ప్రియమైన సబ్జెక్ట్ విద్య కాబట్టి, ఒక విప్లవాత్మకమైన మార్పు ఈ వ్యవస్థలో తీసుకురావాలన్న సంకల్పంతో ఆ శాఖను ఆయన దగ్గరే పెట్టుకొని నిధుల కేటాయింపులో ఎటువంటి ఇబ్బందులు రాకుండా రానున్న రోజుల్లో వేల కోట్లతో అనేక కార్యక్రమాలు చేయాలని ముఖ్యమంత్రిగా ఎడ్యుకేషన్ పోర్ట్‌ఫోలియోను పెట్టుకున్నందుకు మనం అభినందించాలి. గతంలో అనుకున్నంత అభివృద్ధి జరగలేదు. కాబట్టి, న్యాయం చేయాలంటే ముఖ్యమంత్రిగా వారి దగ్గర ఉంటేనే అధికారులు పనిచేస్తారని, టీచర్లు పనిచేస్తారని వ్యవస్థ సక్రమంగా ఉంటుందన్న ఒక గొప్ప ఆలోచనతో వారే నిర్వహిస్తున్నందుకు వారికి మనందరం కృతజ్ఞతలు తెలియజేయాలి. ఎందుకంటే ఆ విధంగా వారి దగ్గరే పెట్టుకోవడం వల్ల వారికి మేలు జరగదు, కానీ లక్షలాది పేద పిల్లలకు మేలు జరుగుతుంది కాబట్టి ఇలాంటి గొప్ప ఆలోచనను మనందరం సమర్థించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి (మహేశ్వరం):- బడ్జెట్‌లో హోంశాఖ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈరోజు మార్నింగ్‌నాకు అవకాశం ఇస్తారేమో అని ఉదయం 9.20 గంటలకే రావడం జరిగింది. కానీ, ఇప్పుడు రాత్రి 9.40 అవుతోంది.

తెలంగాణ రాష్ట్రంలో పోలీస్‌కు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. దేశంలోనే నెంబర్ వన్ పోలీస్ ఎవరంటే ఖచ్చితంగా తెలంగాణ వైపు చూస్తారు. ఆ విధంగా పోలీసు వని తీరు ఉంటుంది. ఏ రాష్ట్రంలోనైనా శాంతి, భద్రతలు అదుపులో ఉంటేనే డెవలప్‌మెంట్ జరుగుతుందనేది మనందరం వింటూ వుంటాము, ఆ దిశలోనే అడుగులు వేస్తూ ఉంటాము. తెలంగాణకు పెట్టుబడులు రావాలంటే పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు భావించారు. పటిష్టమైన చర్యల వలన రాష్ట్ర పోలీస్ తెలంగాణ మీద చెరగని ముద్ర వేశారు. దానిలో ఎటువంటి అనుమానం లేదు. శాంతిభద్రతలకు ముఖ్యంగా మత సామరస్యతకు ప్రతీకగా తెలంగాణ

నిలిచింది అధ్యక్షా. దానిని పటిష్టం చేయాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ గారు పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేశారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న వారికి ఒత్తిడి ఉండొద్దన్న ఉద్దేశంతోనే 7 కమిషనరేట్లను ఏర్పాటు చేయడంతోపాటు సబ్ డివిజన్లను 139 నుండి 164కి పెంచడం జరిగింది.

9.50 రా. 168 సర్కిల్స్‌ను 719 కి పెంచడం జరిగింది. అలాగే, పోలీస్ స్టేషన్ల సంఖ్య కూడా పెంచుకున్నాము. దీనివల్ల క్రింది స్థాయి ప్రజల్లో దగ్గరకెళ్ళి సేవ చేయడానికి అవకాశం ఏర్పడుతుందనే ఆలోచనతో పెంచుకోవడం జరిగింది. అదే కాకుండా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఇంకొక ముఖ్యమైన వెహికల్స్ సమస్య ఉంటుంది. ఆనాడు తెలంగాణ ఏర్పడే నాటికి 5 వేల వెహికల్స్ ఉంటే, ఈరోజు దాదాపు 15 వేల ఏ రకమైన వెహికల్స్ కానివ్వండి వారికి అందుబాటులో పెట్టాము. ఒక ఫోన్ కొడితే వెంటనే ప్రజల దగ్గరికి పరుగెత్తుకొని వెళ్ళే సిస్టమ్‌ను సెట్ చేయడం జరిగింది. ముఖ్యంగా మహిళల పట్ల జరుగుతున్న క్రైమ్స్‌కి అగైనెస్ట్‌గా దానిని కంట్రోల్ చేయడానికి స్టేషన్‌లో మొదటిసారిగా Women Safety Wing అనేది ఏర్పాటు చేయడం జరిగింది. 'షీ' టీమ్స్, భరోసా సెంటర్లను కూడా ఏర్పాటు చేశాము. పోలీస్ స్టేషన్లలో స్టేషనరీ కోసం ఒకరి దగ్గర చేయి చాచకుండా ఉండడానికి ఖచ్చితంగా ప్రతి పోలీస్ స్టేషన్‌కి ఇంత నిధులను కేటాయించడం జరిగింది.

అంతేకాకుండా హోం డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న హోంగార్డులకు జీతాలు తక్కువ ఉండి, పని ఎక్కువ ఉంటుంది కాబట్టి, ఆనాడు రూ. 12 వేలు ఉంటే, ఈనాడు రూ. 28 వేలకు పెంచడం జరిగింది. అన్నింటికంటే ముఖ్యంగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు కలిగిన పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశాము. దానికి ఎంత ఖర్చు పెట్టామని కాదు. ఒకసిస్టమ్, ఒకవిజన్‌తో ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో ఏదైనా విపత్తు వస్తే, వెంటనే రెస్పాండ్ కావడానికి సిస్టమ్‌ను సెట్ చేసుకోవడం జరిగింది. ఒక్క నిమిషంలో లక్షా సిసి కెమెరాలు ఫుటేజ్‌ని ఆ కమాండ్ కంట్రోల్‌లో చూడవచ్చు. ఆ విధంగా సిసి కెమెరాలన్నీ కూడా పోలీస్ కమాండ్ కంట్రోల్‌కి అనుసంధానం చేసుకోవడం జరిగింది. గడిచిన 10 సంవత్సరాలలో హోం శాఖకి దాదాపు 60 పైన జాతీయ, అంతర్జాతీయ అవార్డులు వచ్చాయి. అంత బాగా పని చేసి ఉన్నారు. ఈ పది సంవత్సరాలలో ఒక్క మత ఘర్షణ కూడా జరగలేదు. ఖచ్చితంగా పోలీస్ పనితీరుకు అదొక నిదర్శనం. ఈరోజు రాష్ట్రంలో 11 లక్షల 10 వేల సిసి కెమెరాలు తెలంగాణ వ్యాప్తంగా ఏర్పాటు చేసుకున్నాము. భారతదేశంలో సిసి కెమెరాల ఏర్పాటులో మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉంది. అలాంటి విజన్‌తో ప్రభుత్వం డైరెక్షన్ ఇచ్చింది కాబట్టి, ఆ విధంగా అడుగులు వేయడం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే, 16వ స్థానంలో సిసి కెమెరాల ఏర్పాటులో ఉన్నాము. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ వంటి ఏరియాలలో 90% కేసులు సిసి టివి ఫుటేజ్ ఆధారంగానే చేధిస్తున్నారు. అలాంటి సిస్టమ్ సెట్ చేసుకోవడం జరిగింది. అంతేకాకుండా డిపార్ట్‌మెంట్‌లో స్ట్రెంథ్ పెంచుకోవడం జరిగింది. ఇంచుమించు 45 వేల పై చిలుకు పోలీసు కొలువులు ఎంపిక చేపట్టాము. దీనిలో 95% ఉద్యోగాలు స్థానికులకే దక్కేలా చట్టాన్ని కూడా తీసుకురావడం జరిగింది. అన్నింటికంటే ముఖ్యంగా, పోలీసు శాఖలో మొదటిసారి మహిళలకు 33% రిజర్వేషన్ కూడా ఇచ్చాము. ముఖ్యంగా, ఏఆర్ పోలీసు శాఖలో కూడా 10% రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. కొత్తగా ఏర్పడిన జిల్లాలకు దాదాపు 17 జిల్లాలకు ఏసీపీ ఆఫీసులు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అంటే దాదాపు రూ.60 వేల కోట్లు ఖర్చు పెట్టామంటే, ఖర్చు అంటే వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తే, ప్రజలకు ఇంకా బాగా సేవలందించగల్గుతారు. ఇంకా బాగా ప్రజలు శాంతి, భద్రతతో ఉంటారు. వారికి భరోసా ఉంటుందనే ఆలోచనతో ప్రభుత్వం ఆ రోజున పెట్టిన ఖర్చు, ప్రభుత్వం డైరెక్షన్‌తో సమర్థవంతంగా పనిచేశారు కాబట్టే, తెలంగాణను ఈ దేశం నంబర్‌వన్ అని అన్నారు.

శ్రీ కె. మదన్ మోహన్ రావు (మైక్‌లేకుండా):- అధ్యక్షా, ఫోన్ ట్యాపింగ్‌లో కూడా నంబర్ వన్‌లో ఉంది.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి:- మాట్లాడనివ్వండి. పొద్దున నుండి కూర్చున్నాము కదా. దీనికి సమాధానం మీ మంత్రిగారు చెప్తారు కదండీ. మంత్రిగారు చెప్తారు కదా. ముఖ్యమంత్రి గారే కదా ఈ డిపార్ట్‌మెంట్ చూసేది. మాట్లాడిన తరువాత మీరు మాట్లాడి సమాధానం చెబితే వింటాము కదా! అధ్యక్షా, ఈ రోజు పోలీస్ శాఖ నెంబర్ వన్ అని చెప్పింది మనమే కాదు. ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2022, తెలంగాణ సోషల్ ఎకనామిక్ సర్వే 2023లో కూడా కుండలు బద్దలు కొట్టినట్లు తెలంగాణ రాష్ట్రపోలీస్ దేశంలో నెంబర్ వన్ అని చెప్పడం జరిగింది. 2019లో 11వ స్థానంలో, 2020లో 10వ స్థానంలో కొనసాగిన తెలంగాణ హోంశాఖ ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2022లో తొలిసారిగా తెలంగాణ హోంశాఖ మొదటి ర్యాంకు సాధించినందుకు చాలా గర్వంగా ఫీల్ అవుతాము. నిజంగానే పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు ఏ గౌరవం దక్కినా అది మనందరం గర్వంగా ఫీల్ అవుతూ ఉంటాము. ఇది ఆనాటి ప్రభుత్వం డైరెక్షన్, పోలీసుల పనితీరుకు నిదర్శనమని మరొకసారి గుర్తుచేస్తున్నాను. పోలీసు ఉద్యోగాల భర్తీ, పోలీసు వ్యవస్థలో ఆదాయాన్ని పెంచడం గానీ, సిబ్బంది శిక్షణకు ఖర్చు గానీ, అత్యాధునిక పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయడం గానీ, పోలీసు ఉద్యోగాల్లో మహిళల రిజర్వేషన్లు గానీ, గస్తీలు పెంచడం గానీ, సిసి కెమెరాల నిర్వహణ గానీ, పోలీస్ స్టేషన్‌లో Women Help Deskలు గానీ, సమర్థవంతమైన శిక్షణ గానీ, ఇలాంటి అన్ని అంశాలు పోలీస్ వ్యవస్థను దేశానికి ఆదర్శంగా నిలిపాయి. బాధితులకు సత్వర న్యాయాన్ని అందించడంలో 5వ స్థానం మన తెలంగాణ పోలీసు శాఖకు దక్కింది. ఇది నిజంగా చాలా గర్వంగా అనిపిస్తుంది. కాని, ఇదేకాకుండా కొన్ని సంస్కరణలు తీసుకొచ్చే ప్రయత్నం చేశాము. ఎందుకంటే మహిళలు, పిల్లలపై నేరాలు అరికట్టేందుకు కొన్ని సంస్కరణలు తీసుకురావడం జరిగింది. మానవ అక్రమ రవాణా నివారించేందుకు కూడా దేశంలోనే తొలిసారిగా Women Safety Wing ఏర్పాటు చేశాము.

సైబర్ నేరాల నియంత్రణకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేయడం జరిగింది. డ్రగ్స్ గురించి చెబుతున్నారు. అది అందరం అంగీకరించాల్సిన అంశం. ఈ సమాజం బాగుంటుందంటే, భేషజాలకు పోకుండా మొట్టమొదటగా అందరం కూడా అన్ని ప్రక్కన పెట్టి డ్రగ్స్ విషయంలో ఏకతాటి మీద అడుగులు వేయాల్సిన అవసరం తప్పకుండా ఉంది. డ్రగ్ గానీ, మాదక ద్రవ్యాలు అడ్డుకునేందుకు Telangana Anti-Narcotic Bureau ఏర్పాటు చేయడం జరిగింది. Gambling నిషేధిస్తూ యాక్ట్ తీసుకురావడం జరిగింది. ఇవన్నీ కూడా ఏర్పాటు చేసిన సందర్భంలో ఇంత బాగా పనిచేస్తున్న పోలీసు, ఇంత మంచి సిస్టమ్ ఉన్నపోలీసు, ఇంత బాగా అనుభవంతో పనిచేస్తున్న వాళ్ళు ఎందుకు మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయనే బాధాకరంతో మాట్లాడుతున్నాము తప్ప, అది పోలీసులు పనిచేయట్లేదని నిందవేయాలనో, వారిని డీమోరలైజ్ చేయాలనో కానే కాదు.

ఈరోజు మన రాష్ట్రంలో చూస్తున్నాము. ముఖ్యంగా హైదరాబాద్‌లో గానీ, ఈ రాష్ట్రంలో గాని హత్యలు గానీ, పెరుగుతున్న అంతర్రాష్ట్రముఠాలు ఎట్లా పెరిగిపోతున్నాయి, పేట్రేగిపోతున్నాయనేది మనం రోజు వింటున్నాము, చదవుతున్నాము. అధ్యక్షా, ఇది నేను మాట్లాడితేనేమో విమర్శ చేసినట్లు ఉంటుంది. కానీ, కొన్ని పత్రికలు ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న పత్రికలే పతాక శీర్షికన ఈ వారం పది రోజుల్లో రాశాయి. ఏమైంది నగరానికి అని ఈ రెండు, మూడు నెలల్లో జరిగిన ఇన్సిడెంట్లన్నీ కూడా అందులో రాయడం జరిగింది. ఈ రోజు మన నగరంలో జరిగిన సంఘటనల గురించి కొన్ని పేపర్‌లో రావడం జరిగింది. ఆ పేపర్ కటింగులను నేను తీసుకొచ్చాను. ఈ విధంగా పేపర్లో న్యూస్ రావడం జరిగింది. ఇది మేము మాట్లాడితే ప్రతిపక్షంగా మాట్లాడినట్టు ఉంటుంది. జూన్ ఒక్కనెలలోనే రోజుకొక హత్యచొప్పున జరిగిందని ఇందులో రాయడం జరిగింది. అంత ఎందుకు అధ్యక్షా, ఈ రోజు ఒక పేపర్లో కంప్లీట్ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న పేపరే నిన్న ఒక్క రోజులో మూడు హత్యలు హైదరాబాదులో జరిగాయని రాశారు. ఇది మేము కావాలని మాట్లాడుతున్న విషయం కానే కాదు. మీరైనా, మేమైనా మనందరికీ కావలసినది ఈ రాష్ట్రంలో ప్రజల భద్రత. ఈ రాష్ట్రంలో శాంతి

ఉండాలి. ఈ రాష్ట్రానికి బాగా పెట్టుబడులు రావాలి. ఇది మాత్రమే కోరుకుంటున్నాము. ఇంకోటి ఏమి లేదు.

శ్రీ పొన్నం ప్రభాకర్ (హుస్నాబాద్):- అధ్యక్షా, మంత్రి గారి పక్షాన జవాబు చెప్పాల్సిన వ్యక్తిగా ఈరోజు ఒక మాట చెప్తాను. రాష్ట్రంలో హత్యలు జరుగుతున్నాయనే మాట వారు చెబుతున్నారు. కానీ, ఇవేవీ కూడా శాంతి భద్రతలకు భంగం కలిగించే హత్యలు కావు. చిన్న చిన్న కుటుంబ సమస్యలు, ఇతరత్రా సమస్యలతో జరుగుతూ ఉండవచ్చు. ఈ రాష్ట్రంలో పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా మాజీ హోం శాఖా మంత్రిగా మాట్లాడితే తగదనే మాట చెబుతున్నాను. అన్ని దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. నేను మాట్లాడుతూ ఒక మంత్రిగా జవాబు చెబుతున్నాను. సార్, ఎవరు పడితే వారు రన్నింగ్ కామెంటరీ చేయడం వల్ల ఇంతకుముందు కూడా వారు మాట్లాడినప్పుడు నేను ఏం మాట్లాడలేదు.

(అంతరాయం)

దయచేసి నేను మాజీ హోం శాఖా మంత్రిగారు, నా సోదరీమణి లాంటి అక్క కాబట్టి, నేను ఏం అడుగుతున్నానంటే, మీరు అధికారంలోకి వచ్చిన ఈ 7 నెలలలోగా శాంతి భద్రతలు గురించి, ఈ ఆరు నెలల్లో 550 నుండి 700 హత్యలు జరిగాయి అని మాజీ హోం శాఖా మంత్రిగారు మాట్లాడారు. ఈనాడు నేను ఏం అడుగుతున్నానంటే, 3 హత్యలు జరిగాయంటే, ఏదో ప్రభుత్వ వైఫల్యంతో జరిగిన హత్యలు కావు. కుటుంబ పరంగానో, స్థలపరంగానో జరిగిన హత్యలై ఉండవచ్చు. దానికి మొత్తం పోలీసుల ఆత్మస్థైర్యం దెబ్బతినే విధంగా మాట్లాడితే మంచిది కాదు. మీలాగా కేసులు పెట్టమంటే పెట్టే విధంగా హౌస్ అరెస్టులు, ప్రొటెస్ట్ ఆపి, హౌస్ అరెస్టులు చేసి ఉద్యోగుల గొంతు నొక్కేటువంటి పరిస్థితుల్లో మేము ఆదేశాలివ్వలేదు.

10.00 రా. వాళ్ళు ఆవిధంగా పది సంవత్సరాలు పరిపాలించారు కాబట్టి మేము కూడా అలాగే పరిపాలిస్తామని అనుకుంటే పొరపాటు. పోలీసులకు మా ప్రజా పాలనలో పూర్తి స్వేచ్ఛ ఉంది. శాంతి భద్రతలకు సంబంధించి ఎక్కడన్న విఘాతం కలిగే విధంగా వ్యవహారం జరిగితే అక్కడ ముఖ్యమంత్రి గారు, హోం శాఖ మంత్రిగా ఉక్కుపాదమేసి తప్పకుండా శాంతి, భద్రతలు కాపాడుతారు. మా ప్రభుత్వానికి ఆ చిత్తశుద్ధి ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :- థ్యాంక్యూ అధ్యక్షా. గౌరవ మంత్రి గారికి ధన్యవాదాలు. పోలీస్ శాఖ ఏవిధంగా పని చేస్తుంది, ప్రతిష్ట ఎట్లా ఉండాలి, పోలీస్ శాఖకు గత ప్రభుత్వం ఏ విధంగా సహకారమందించిందని నేను అందుకే చెప్పాను. ఎవరిని మేము హౌస్ అరెస్టు చేయడం లేదు, ఎవరి మీద కక్ష సాధించడం లేదని గౌరవ మంత్రి గారు ఇంకొక మాట చెప్పారు. జరుగుతున్నప్పుడు వాస్తవాలు మాట్లాడటానికే మనం అసెంబ్లీలో ఉంటాము. నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు కల్వకుర్తి వెళ్ళారు. సంతోషం. వారు వస్తూ వస్తూ కందుకూరు నుండి వచ్చారు. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు 6.00 గం.లకు వస్తున్నారని 4.00 గం.లకు కందుకూర్ మండల్ హెడ్ క్వార్టర్‌లో జరిగే అంగడి పెట్టనివ్వలేదు. అంగడి అంటే పక్క ఊరి నుండి రైతులు ఏదో ఒక వస్తువు తీసుకొని వస్తారు. షాపులన్నీ బందు చేశారు. మా లీడర్లను పోలీస్ స్టేషన్‌లో కూర్చోబెట్టారు. ఎందుకు అధ్యక్షా? అంటే కింద జరుగుతున్నది తెలియకపోవచ్చు, మేము చెప్పిన దాన్ని సద్విమర్శగా తీసుకొని మరలా జరగకుండా చూసుకోమని కోరుతున్నాను. స్వేచ్ఛ ఇచ్చామని అంటున్నారు. అధ్యక్షా, సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే అరెస్టు చేస్తున్నారా లేదా అధ్యక్షా? బైండోవర్ కేసులు పెడుతున్నారా లేదా అధ్యక్షా?

(అధికార పార్టీ సభ్యులచే అంతరాయం)

రెండవది అధ్యక్షా నేను ఇక్కడ జరిగింది చెబుతున్నానండీ. మీరు కొంచెం ఓపిక పడితే ఇంచార్జ్‌గా ఉన్న మంత్రి గారు సమాధానం చెబుతారు కదా. డిపార్టుమెంట్‌కు సంబంధించిన వాళ్ళు సమాధానం చెబుతారు కదా .

(అధికార పార్టీ సభ్యులచే అంతరాయం)

మీరే సమాధానం చెబుతామంటే వింటామండి. మేము చెప్పిన తరువాత ప్రతి దగ్గర మంత్రి గారు ఇన్‌వాల్వ్ అవుతారు కదా. మేము అక్కడ చూడాలంటే మీరు అట్లా

మాట్లాడితే మేమేమి చేస్తామండి. వినండి. జరిగి ఉంటాయండి. గతంలో పొరపాట్లు చేశాం కాబట్టే మార్పు తెస్తామని మీరు వచ్చారండి. మరి పొరపాట్లు చేశాం అంటున్నారు కదా.

(అధికార పార్టీ సభ్యులచే అంతరాయం)

మరి మీరు కూడా అదే ఫాలో అవుతున్నారు కదా. అధ్యక్షా, శాసనసభ్యులు ఎవరైనా కానివ్వండి వాళ్ళకు మాట్లాడే అధికారం ఉంది, డెఫినెట్‌గా మాట్లాడాలి. మేము తప్పు మాట్లాడితే డెఫినెట్‌గా ప్రభుత్వం నుండి ఖండించండి. నిన్న జరిగింది చెబుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, ఇంకొక విషయం చాలా స్వతంత్రంగా ఉన్నాము, స్వతంత్రం ఇచ్చామంటున్నారు, డెఫినెట్‌గా ఇచ్చారు. ఒక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గారు, ఒక డిపార్టుమెంట్ ను అది కూడా పాఠశాలల మీద ఎమ్ఈఓలను పిలిచి పాఠశాలల్లో ఉన్న పరిస్థితులను రివ్యూ చేస్తే, రివ్యూకూ మీరు ఎలా వెళ్తారని డిఈఓ గారు, ఎమ్ఈఓ గార్లకు షోకాజ్ నోటీస్ పంపించారు. అట్లా ఎట్లా ఎమ్ఈఓ గార్లకు షోకాజ్ నోటీస్ పంపిస్తారని జిల్లాపరిషత్‌లో నిలదీస్తే కలెక్టరు గారి కంప్లెయింట్ మీద కేసు పెట్టారు. ఇది ఏమి సిస్టం అధ్యక్షా? ఎందుకు అలా జరుగుతుందంటే..., అధ్యక్షా, ఇవి మేము చెప్పినవి కాదు, (సభకు ఒక జిరాక్స్ కాపీని చూయించారు) జూన్‌లో సగటున రోజుకో హత్య జరిగింది. నేను చెప్పింది కాదు అధ్యక్షా, నేను ఏమంటున్నానంటే ఎక్కడా ఇబ్బంది పడకుండా నగరంలో భరోసాగా ఉండాలి, మనల్ని కాపాడాలంటే అందరం ఎక్కడ చూస్తాం అని అంటే డెఫినెట్‌గా పోలీసుల సైడే కదా చూస్తారు. చివరికి భార్యభర్తలం పోట్లాడుకుంటే పోలీసుల వైపే చూస్తాం. పోలీసుల పై అంత నమ్మకం, విశ్వాసం ఉంటుంది. అది డెఫినెట్‌గా పోలీసు వైఫల్యం కాదు, ప్రభుత్వ వైఫల్యం అని చెబుతున్నాము. ఎందుకంటే ప్రతి క్షణం కంప్లెయింట్ రివ్యూ చేయాలి. హైదరాబాద్ నడి బొడ్డు మీద ఇంత జనాభా ఉన్నారు. గ్యాంగ్ రేపులు కావడమేంటి అధ్యక్షా? ఎటుపోతోంది నగరం?

(అధికార పార్టీ సభ్యులచే అంతరాయం)

పోనీ వదిలేద్దామా అని అంటున్నాను. వదిలేద్దాం అంటే వదిలేద్దామండీ. అధ్యక్షా, ఒక రెండు మూడు ఇష్యూ చెబుతాను. కాచిగూడలో జరిగిన ఇన్సిడెంట్, కొల్లాపూర్‌లో ఒక గిరిజన మహిళల మీద ఆత్యాచారం జరిగితే వారం, పది రోజుల తరువాత, మేము వెళ్ళిన తరవాత గానీ ఈ ప్రభుత్వం రియాక్ట్ కాలేదు. అప్పటి వరకు పట్టించుకోలేదు. అధ్యక్షా, పోలీస్ స్టేషన్‌కు కంప్లెయింట్ ఇవ్వడానికి వచ్చిన మహిళ మీద కూడా గ్యాంగ్ రేప్ చేశారు. దుండిగల్‌లో ఒక సంఘటన జరిగింది. అన్నింటికంటే ముఖ్యంగా అధ్యక్షా, మన మలక్‌పేట్‌లో ఒక బ్లైండ్ స్టూడెంట్స్ స్కూల్ హాస్టల్ ఉంటుంది. మన వికారాబాద్‌కు సంబంధించిన ఆ అమ్మాయి, ఆ స్కూల్‌లో రేప్ జరిగితే అధ్యక్షా, ఇన్సిడెంట్ జరిగిన తరువాత మన వాళ్ళు పది, పదిహేను రోజులకు వెళ్ళారు. కనీసం జరిగిన తరువాత పోలీస్ కంప్లెయింట్ ఇస్తే, 7వ తేది నాడు ఇన్సిడెంట్ జరిగితే 16వ తేది నాడు పోలీస్ ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేశారు. హైదరాబాద్‌లో మన మలక్‌పేట్‌లో మెయిన్ రోడ్డు మీద ఈ బ్లైండ్ స్కూల్ హాస్టల్ ఉంటుంది. ఏమి జరిగింది అని తెలుసుకోవడానికి ఆఫీసర్లు 24వ తేది నాడు విజిట్‌కు వెళ్ళారు. ఇంత గోప్యంగా ఎందుకు ఉంచాలి అధ్యక్షా? ఎందుకు యాక్షన్ తీసుకోవద్దు? అధికారి మీద యాక్షన్ తీసుకున్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ...,

శ్రీమతి దనసరి అనసూయ:- అధ్యక్షా, నేనే సంబంధిత మంత్రిని, అక్కడ పిల్లల మధ్య ఏమి జరిగిందో నేను మేడమ్‌కు పర్సనల్‌గా వీడియో పంపిస్తాను. అక్కడ ఎంక్వైరీ అధికారిగా కలెక్టర్‌ను కూడా నియమించాం. టోటల్‌గా ఆ పిల్లల మధ్య ఏమి జరిగింది, ఎలాంటి యాక్టివిటీస్ ఉన్నాయనేది మాకు చెప్పుకోవడానికి సిగ్గుచేటే. సరే అంతకు ముందు నుంచి కూడా అది ఉంది. మీకు పర్సనల్‌గా ఆ వీడియోను మా సెక్రటరీ వాకాటి కరుణ గారు పంపిస్తారు. అది రేప్ జరిగినట్లుగా మాకు రాలేదు. వేరే జరిగింది అని మీకు తెలియజేస్తున్నాను. కొల్లాపురం సంబంధించిన ట్రైబల్ మహిళకు అలా జరగడం చాలా దురదృష్టకరమైన సంఘటన. కానీ తెలియగానే కృష్ణారావు గారు వెళ్లి వాళ్ళ కుటుంబాన్ని పరామర్శించారు. తరువాత

మేము కూడా వెళ్ళి వారి కోసం మాట్లాడడం జరిగింది. కాబట్టి చాలా రోజులు మీరు అక్కడ గానీ, ఇక్కడ గానీ మంత్రిగా పని చేశారు. ఇలాంటి సంఘటనలు జరగకూడదు. కానీ ప్రియాంక గారు కానీ, వరంగల్ ఇన్సిడెంట్స్, దిశ వంటివి చాలా జరిగాయి, అలాంటివి జరగకుండా ఉండాలనీ మనందరం కోరుకోవాలి. దానికి ఎలా చేస్తే బాగుంటుంది, ఈ సమాజానికి ఎలాంటి తర్ఫీద్ జరగాలి అని మాట్లాడితే బాగుంటుంది. అంతకు ముందు ఏమి జరగలేదు, ఇప్పుడే మొత్తం ఏడు నెలల కాలంలోనే ఇవన్నీ జరుగుతున్నాయని చెప్పే ప్రయత్నం మంచిది కాదు. మీరు కూడా ఆలోచించండి.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- మంత్రి గారికి చాలా ధన్యవాదాలు. వెళ్ళారు, మేము వెళ్ళిన తరువాత మళ్ళీ గిరిజన మహిళను ఇక్కడ తీసుకొచ్చి నిమ్స్‌లో జాయిన్ చేశారు. అధికారంలో ఉన్న వారి నుండి ఈ రెస్పాన్స్ ఉండాలనీ, బాధ్యత తీసుకోవాలని మీరైనా మేమైనా కోరుకుంటాము. అధ్యక్షా, ఈ రోజు మాములుగా క్రైమ్ గురించి మాట్లాడుతున్నప్పుడు ఆరు నెలల్లో జరిగిన ఇన్సిడెంట్స్ చెప్తాను. మర్డర్స్ 500, డెకాయిట్స్ 60, రాబరీస్ 400, దోపిడీలు 3200, దొంగతనాలు 10,000, కిడ్నాప్ కేసులు 1000, రేప్ కేసులు 1800.. అంటే ఓవరాలుగా ఈ ఆరు నెలల్లో 1లక్ష 20 వేల కేసులు రిజిస్టర్ అయ్యాయి. ఎందుకు అయ్యాయి అని నేను అడగను. సమాజంలో కంప్లెయింట్స్ వచ్చినప్పుడల్లా రిజిస్టర్ అవుతానే ఉంటాయి. కానీ అధ్యక్షా పోలీస్ డిపార్టుమెంట్ నిఘా ఉండాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే సడన్‌గా జరిగితే తెలియదు కానీ పాత కక్షలు ఉన్నా కానీ, ఆధిపత్యం కోసం ఫైట్ చేస్తున్న వాళ్ళు గానీ, రౌడి షీటర్ల మీద కానీ నిఘా ఉంటుంది. ఆ నిఘాను పెట్టి భవిష్యత్తులో జరగకుండా చూసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఎప్పుడూ లేని విధంగా దొంగలను అడ్డుకోవడానికే పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకున్నారంటే ఏమనుకోవాలి అధ్యక్షా? రెండవది అధ్యక్షా, నగర శివార్లలో అంతర్‌రాష్ట్ర ముఠాలు పోలీసుల మీదనే దాడి చేయడానికి వచ్చాయి. ప్రికాషన్స్ తీసుకోవడం లేదా, అనేది చూడాలి. ఎందుకంటే పోలీసులకు ఏ చిన్న ఇబ్బంది అయినా మన మీద అయినట్లు ఫీలవ్వుతాము. మనం భద్రత వారి నుంచి దొరుకుతుందని వారి వైపు చూస్తుంటాము. వాళ్ళ మీదనే దెబ్బ పడితే ఇంకా ఎవరికి చెబుతాము? వారు ఎక్కువ అటెన్షన్ ఇస్తుంటారు. దయ చేసి దాని మీద దృష్టి పెట్టమని కోరుతున్నాను.

10.10 రా. అధ్యక్షా, ఉదయం వస్తుంటే ఒక వీడియో చూశాను, ఒక అమ్మాయి....అది ఐటి కారిడార్ అనుకుంటాను, ఆ అమ్మాయి చుట్టుపక్కల డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన లేడీ ఆఫీసర్స్ ఉన్నారు ఒక రూమ్‌లో ఆ అమ్మాయి కూర్చొని ఏడుస్తూ ఉంది. ఆ అమ్మాయి నేను ఏం తప్పు చేశాను, ఎందుకు నన్ను కార్నర్ చేశారని ప్రశ్నిస్తూ, నిరుద్యోగులు భిక్షాటన చేస్తే డబ్బులు ఇచ్చిందంట..... నువ్వు డబ్బులు ఎలా ఇచ్చావని ఆఫీసుకు సంబంధించిన వాళ్లు అడిగితే ఆ అమ్మాయి ఏమంటుందంటే నేను జాబ్ చేస్తున్నాను, నా ఉద్యోగం పోతది నేనేమి తప్పు చేసాను వారు భిక్షాటన చేసుకుంటూ డబ్బులు అడిగితే ఇచ్చానని చెబుతున్నది. ఇలాంటివి భవిష్యత్తులో జరుగొద్దని సూచిస్తున్నాను. ఎందుకంటే అమ్మాయిని కార్నర్ చేస్తూ భిక్షం ఎలా ఇస్తావని పోలీసులు వెంటనే వెళ్లడం కరెక్టు కాదని గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా డ్రగ్స్ విషయానికి వస్తే బాధ్యత గల శాసనసభ్యురాలిగానే కాకుండా, ఒక మదర్‌గా కూడా ఆలోచిస్తున్నాను.....డెఫినెట్‌గా డ్రగ్స్ మీద ఉక్కుపాదం మోపాలని కోరుతున్నాను. ఎలాంటి సహకారం కావాలన్నా ప్రతిపక్షం నుండి డ్రగ్స్ విషయంలో సంపూర్ణ మద్దతు ఇస్తాము. కానీ పోలీసుల మీద నెపం నెట్టేసి వారు మాత్రమే చేయాలంటే కుదరదు. ఇంట్లో తల్లితండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి, స్కూలు వరకు పోతోంది. కాలేజీలకు అంటే అది ఓ.కే., కానీ క్రింది స్థాయి వరకు అంటే స్కూలు వరకు ఈ డ్రగ్స్ పోతున్నాయి. నిజంగా పిల్లలలో మార్పు కనిపిస్తే

ముందుగా గమనించేదేవరంటే ఇంట్లో తల్లితండ్రులు, స్కూల్‌లో టీచర్లు, ఆ పిల్లలలో ఏం మార్పు ఉందనేది వారికి తెలుస్తుంది. అందుకని యాంటీ డ్రగ్స్ కమిటీ వేయాలని గతంలో అనుకున్నాము, ఈ కమిటీని కేవలం కాలేజీలలోనే కాకుండా స్కూల్స్‌లో కూడా వేయండి. కాలనీలలో, గ్రామాలలో, విపరీతంగా డ్రగ్స్‌కు అడిక్ట్ అవుతున్నారు కాబట్టి వీలైనంత తొందరగా పోలీసు డిపార్ట్‌మెంట్ ఒక్కటే కాదు మనమందరం కలిసి డ్రగ్స్‌ను నివారించాల్సిన అవసర ముందని మీకు మనవి చేస్తూన్నాను.

విద్యాశాఖను కో-ఆర్డినేట్ చేసుకోవాలి, మునిసిపల్ శాఖను కో-ఆర్డినేట్ చేసుకోవాలి లేదంటే గ్రామాలలో గ్రామ పంచాయితీలకు సంబంధించి సెక్రటరీలు ఉంటారు వారు ఖచ్చితంగా ఎక్కడ ఏం జరుగుతుందనేది చూడగల్గుతారు, గ్రామంలో ఎక్కడ ఏ గుంపు కూర్చుంది, ఏమి చేస్తున్నారని సెక్రటరీకి ఇన్‌ఫర్మేషన్ ఉంటుంది కాబట్టి వారిని కూడా కో-ఆర్డినేట్ చేసుకోవాలి. నిజంగా సమూలంగా మార్పు రావాలంటే డ్రగ్స్ అనలు మన రాష్ట్రంలో ఉండకూడదంటే క్రిందిస్థాయి నుండి యాక్షన్ మొదలు పెడుదాము. ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోవడం కంటే ఆవిధంగా ప్రయత్నం చేయడానికి మేము పూర్తి సహకారం అందిస్తాము.

ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులకు సంబంధించిన విద్యార్థులు ధర్నాలు చేస్తున్నారు. అక్కడ ధర్నా చేయవద్దని క్యాంపస్ లోపటికి వెళ్లి, లాఠీ చార్జీ చేసిన సందర్భం చూశాము, అది మంచిది కాదు. దయచేసి ప్రభుత్వం ఆలోచించాలి ఆ పద్ధతి దేనికి మంచిది కాదు, ఎందుకంటే సెంట్రల్ లైబ్రరీకి వెళ్లి ఫోటో తీస్తున్నారని అక్కడ ఉన్న జర్నలిస్టుపై కన్నెర చేసిన సందర్భాలను కూడా చూశాము. ఇంతే కాకుండా సైబర్ నేరాలు అరికట్టవలసిన బాధ్యత ఉన్నది. పోలీసు శాఖకు సంబంధించిన వెబ్‌సైట్‌ను హ్యాక్ చేశారు, ఇప్పటివరకు దానిని పునరుద్ధరించలేదు. అది ఎవరు అడగాలి అంటే ప్రభుత్వమే పోలీసుశాఖను మీరు వెబ్‌సైట్‌ను ఎందుకు రీఓపెన్ చేయలేదని అడగాలి కదా? అందుకే నేను ప్రభుత్వ వైఫల్యం అని అంటున్నాను. అన్నింటిని పోలీసుల మీదకు నెపం నెట్టలేము, వారిని డీమోరలైజ్ చేయము వారికి కావలసిన సపోర్ట్ ఇవ్వాలి, ఏదైనా తప్పు జరుగుతున్నప్పుడు ఎందుకు జరుగుతుందనే దాని గురించి సమీక్ష చేయాలని మేము కోరు కుంటున్నాము. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా కారణాలున్నాయి. ఈ రోజు బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాయకుల మీద, కార్యకర్తల మీద దాడులు జరుగడం లేదా? రాష్ట్రంలో జరగడం లేదా? కొల్లాపూర్‌కు చెందిన మల్లేష్ అనే బీఆర్ఎస్ కార్యకర్తపై దాడి జరుగలేదా? అదే కాకుండా లక్ష్మీ వల్లిలో శ్రీధర్‌రెడ్డి పైన దాడి జరిగిందని డిజిపి కూడా చెప్పడం జరిగింది. అలాగే ఖమ్మం జిల్లా రఘునాథపాలెం.... ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి, ఇవన్నీ ఆందోళన కలిగిస్తున్న విషయాలు కాబట్టి వీటన్నింటిపైన ప్రభుత్వం దృష్టి సారిస్తే బాగుంటుందని కోరుతున్నాను. సైబర్ నేరాల వలన రోజుకు 3కోట్ల ప్రజలు మోసానికి గురవుతున్న వైనం చూస్తున్నాము కాబట్టి ఇలాంటివి జరుగుతున్నప్పుడు ఎవరికి కంప్లయింట్ ఇవ్వాలని చూడాల్సిన అవసరముంది.

శ్రీ జూపల్లి కృష్ణారావు (కొల్లాపూర్):- అధ్యక్షా, మాజీ హోంమంత్రిగారు మాట్లాడుతూ మల్లేష్ యాదవ్ హత్య గురించి ప్రస్తావించడం జరిగింది. ఈ హత్య జరిగిన తరువాత గౌరవ సభ్యులు కేటీఆర్ గారు కొల్లాపూర్‌కు రావడం జరిగింది. ఒక రాయి వేసి, దుమ్ము వేసి దీనిని రాజకీయ హత్యగా చిత్రీకరించడం జరిగింది. ఆ విషయానికి సంబంధించి చర్య తీసుకోవడం జరిగింది, వారిని అరెస్టు చేసి జైలుకు కూడా పంపడం జరిగింది. అసలు హత్యచేయడానికి కారణమేమంటే ఏ వ్యక్తి హత్య చేసాడో ఆ వ్యక్తికి హత్య చేయబడిన వ్యక్తికి గ్రామంలో చర్చ జరిగింది..... అతని భూమిని అన్యాక్రాంతంగా ధరణిలో ఎక్కించుకున్నాడని తెలిసి గ్రామ రైతు కమిటీ, రచ్చబండ

దగ్గర కూర్చోని పంచాయితీ పెట్టి ఆ వ్యక్తికి నీవు తప్పు చేస్తున్నావు అతని ఆస్తి నీవు ఎలా రాయించుకుంటావు, భూమిని ధరణిలో వచ్చినంత మాత్రాన నువ్వు ఎలా ఎక్కించుకుంటావని రెండు సార్లు మందలించడం జరిగింది. వాడు ఆ పొలానికి వస్తే నేను ఖతం చేస్తానని మాట్లాడడం కూడా జరిగింది, అవన్నీ జరిగినట్లుగా సాక్ష్యాలు కూడా ఉన్నాయి. చంపించిన వాళ్లలో బీఆర్ఎస్ నాయకుడు కూడా ఉన్నారు.... వాస్తవం ఇదైతే గౌరవ సభ్యులకు నేను సూచిస్తున్నదేమంటే మీ పార్టీ నాయకులు ఎవరు పిలిస్తే.... పిలిచిందే తక్షణం అక్కడికి పోయి పూర్వపరాలు తెలుసుకోకుండా రాయి వేసి, మట్టి వేసి రాజకీయ హత్యగా చిత్రీకరించడం సభ్యత కాదని, కరెక్టు కాదని తెలియజేస్తున్నాను. వాస్తవాలు తెలుసుకోవాలి. అతను కుటుంబ కలహాల కారణంగా భూమి పంచాయితీ వలన, ఇతర కారణాల వల్ల చనిపోతే దానిని రాజకీయ నాయకులకు ఆపాదించే కార్యక్రమం మంచిది కాదు. మీ స్థాయిని మీరు కాపాడుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- మంత్రిగారి సమాధానానికి ధన్యవాదాలు. అధ్యక్షా పార్టీ కార్యకర్త కుటుంబం ఆపదలో, ఇబ్బందులలో ఉన్నప్పుడు తప్పకుండా వారి ఇంటికి వెళతాము, దాన్ని రాజకీయ కోణంలో ఎందుకు చూస్తున్నారు? అక్కడకు వెళ్లినప్పుడు ఆ కుటుంబం చెప్పింది విని తప్పకుండా మాట్లాడుతాం, దానికి మీరు క్లారిఫికేషన్ ఇచ్చారు. ఈ విధంగా జరిగిందని ఇదంతా కూడా గ్రామాలలో ఉన్న ప్రజలు, నియోజక వర్గంలో ఉన్న ప్రజలంతా చూస్తుంటారు. కానీ జరిగిన విషయాన్ని చెబుతున్నాను.

రెండు రోజుల క్రితం హరీష్‌రావు గారు లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడారు కానీ ఆ రెండు నిమిషాలు మాట్లాడిన దానికి కింది నుండి రెస్పాన్స్ ఏవిధంగా వచ్చిందో మళ్లీ చెప్పలేము అంటే ఆలోచించండి. హైదరాబాద్ మొత్తం లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి ఐటి ఏరియా గురించి ఒకసారి ఆలోచిద్దాం..... షాపులన్నీ పొద్దున.... ఓవైసీ గారు కూడా మాట్లాడారు ఒక్క ఐటి ఏరియాలోనే కాదు హైదరాబాదు మొత్తం రాత్రి 10 గంటలకే షాప్‌లు మూసివేస్తున్నారు. ఐటి ఏరియాలలో జనరల్‌గా రాత్రిళ్లు ఎక్కువగా పని చేస్తుంటారు, వారు మూడు షిఫ్ట్‌లలో పని చేస్తుంటారు, నిజంగా చిన్న వ్యాపారం చేసే వాళ్లు కూడా చెల్లాచెదురు అవుతున్నారు, ఇబ్బంది పడుతున్నారు ఈ రోజు రాష్ట్రంలో ఎవరి మాట ఎవరం వినము అన్నట్టుగా ఉన్నందున దయచేసి ఆలోచించమని కోరుతున్నాను. ముఖ్యంగా మనది మెట్రోపాలిటన్ సిటీ అనవసర ప్రయోగాలు చేసి అవస్థలు, సమస్యలు తీసుకురావద్దని కోరుతున్నాను. ఐ.టి ప్రొఫెషనల్స్ ఎలా ఉంటారంటే మన సిటీని ఎక్కువ ఇష్టపడుతుంటారు. శాంతి భద్రతలు చాలా కఠినంగా ఉండాలని ఎందుకంటున్నామంటే అలా ఉంటేనే మన రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయి, వాళ్లు ఫ్రీ సిటీగా మూవ్ కావాలని ఇష్టపడుతారు. అక్కడ నైట్ షిఫ్ట్‌లలో పని చేస్తుంటారు కాబట్టి పది గంటలకో, పదకొండు గంటలకో కాఫీ తాగడానికి, టీ తాగడానికి బయటికి వచ్చినప్పుడు షాప్స్ అన్నీ బంద్ చేసి ఉంటున్నాయి. మనది మెట్రోపాలిటన్ సిటీ, శాంతిభద్రతల సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేసి యాక్షన్ తీసుకోవాలి కానీ రాత్రి వేళల్లో పని చేసే ఉద్యోగులు ఎవరైతే ఉన్నారో వారి కోసం ఇబ్బంది కలుగకుండా ఉండాలంటే ఇలాంటి నిర్ణయం కరెక్టు కాదేమోనని నా ఆలోచన గనుక ప్రభుత్వం ఒక సారి ఆలోచించాలని కోరుతున్నాను. ఇలా రాత్రి వేళల్లో స్రిక్ట్‌గా ఉండి ఐ.టి ఏరియాలలో టైమింగ్స్‌తో షాప్స్ మూసివేసి ఈ విధంగా చేయడం వల్ల ఫ్రీ మూవ్‌మెంట్ తగ్గి మెట్రో పాలిటన్ సిటీ కాస్తా, టూ టైర్ సిటీలా తయారవుతుంది.

10.20 రా. అధ్యక్షా, అత్యంత ముఖ్యమైన విషయం ట్రాఫిక్. ట్రాఫిక్ ఏవిధంగా ఉందనేది రోడ్లమీద వెళ్తున్న ప్రతి ఒక్కరం, మనందరం చూస్తూనే ఉన్నాం. ఏమి చేయాలనుకున్నా గతంలో ఏమి జరిగిందనే విషయాన్ని ఒకసారి బేరీజు వేసుకుంటాం. వారన్నట్లు గతంలో ఏమి జరిగింది? పోయిన సంవత్సరం ఏమి జరిగింది? పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో రెవ్యూ చేస్తున్నప్పుడు గతంలో ఏమి

జరిగిందనేది చూసుకుంటూనే ఉంటాం. 2023 జనవరిలో ఒకసారి చూసుకుంటే, సిగ్నల్స్ దగ్గర 40 నుండి 80 సెకన్ల ఆపేవాళ్లు, ట్రాఫిక్ క్లియర్ అయ్యేది. కానీ, ఇప్పుడు అదే సిగ్నల్ దగ్గర 3 నుండి 6 నిమిషాలు ట్రాఫిక్ ఆగుతోంది. ఎక్కడ 30 సెకన్లు, ఎక్కడ మూడు నిమిషాలు? ఆలోచించాలని కోరుతున్నాను. ఉదాహరణకి గచ్చిబౌలి సిగ్నల్ తీసుకుందాం. అక్కడి సిగ్నల్ దగ్గర కనీసం 6 నుండి 8 నిమిషాలు పడుతోంది. అంటే, ఎందుకు ట్రాఫిక్ ఇబ్బంది వస్తోందో ఆలోచించాలి. ఇదే పోలీసులు అప్పుడూ చేశారు. వాళ్లే ఇప్పుడూ కంట్రోల్ చేస్తున్నారు. కానీ, ఎందుకు జరుగుతుందనేది ఖచ్చితంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. దయచేసి ట్రాఫిక్‌పైనా ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని కోరుతున్నాను. ఎక్కడికైనా, ఏ సమయంలో పోయినా కూడా రోడ్డు మీద ట్రాఫిక్ ఉంటుంది. సరే, ఏదో ఒక సమయంలో ఉందంటే అర్థం చేసుకోవచ్చు. కాబట్టి, ట్రాఫిక్ మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని కోరుతున్నాను. పోలీస్ డిపార్ట్‌మెంట్ వారు దృష్టిపెట్టరని కాదు. దానికి ఒక సిస్టమ్ ఉంటుంది. అధ్యక్షా, గత ప్రభుత్వంలో మాజీ డిజిపి మహేందర్ రెడ్డి గారు, ఇప్పుడు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా ఎవరైతే ఉన్నారో వారి ఆధ్వర్యంలో ప్రతి విభాగాన్ని మానిటరింగ్ చేస్తుండేడివారు. ఏ రోజుకారోజు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మానిటరింగ్ చేస్తుండేడివారు. ఎక్కడ ట్రాఫిక్ ఉంది, ఎక్కడ ఏమి జరుగుతోందో అని మానిటరింగ్ చేస్తుండేడివారు. వారు ఎలా కంట్రోల్ చేశారో ఒకసారి పిలిచి వారి సలహా తీసుకుంటే బాగుంటుందేమో అని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

నారాయణపేట్ జిల్లాలోని ఊట్కూరు మండలం, చిన్నపొల్ల గ్రామంలో జరిగిన సంఘటనను మనందరం సోషల్ మీడియాలో చూశాం. ఒక రైతును నలుగురైదుగురు రౌండప్ చేసి కొడతా ఉంటే పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన 100కి డయల్ చేస్తే అరగంట పైనా అయినా కూడా మొకిల్ రాలేదు. నిజంగా వచ్చి ఉంటే ఆయన బ్రతికి ఉండేవారేమో అనే ఆశ ఎవరికైనా ఉంటుంది కదా అధ్యక్షా. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా ఉండాలంటే ప్రభుత్వం కూడా రెవ్యూ చేసుకోవాలి. కరెక్ట్ డైరెక్షన్ ఇవ్వాలి. అధ్యక్షా, ఈ విషయంలో ఒక చిన్న ఎస్ఐని ట్రాన్స్‌ఫర్ చేసి చేతులు దులుపుకున్నారు. ఎందుకంటే, ఆ డయల్ 100 నుండి ఎందుకు రాలేదని. ఒకసారి ఆలోచిస్తే గత ఎనిమిది నెలల్లో 98మంది ఎస్ఐలను, 68 మంది సిఐలను సస్పెండ్ చేస్తూ ట్రాన్స్‌ఫర్ల పేరుతో పనిష్‌మెంట్ ఇచ్చారు. 7 నెలల కాలంలో చిన్న స్థాయి అధికారుల మీదనే విరుచుకుపడుతున్నారు తప్పితే, పైస్థాయి వ్యవస్థ నాయకత్వం మోంచే వాళ్ల ప్రభావం కింద ఉంటుందని ఖచ్చితంగా ఆలోచించాలి. కాబట్టి, ఎందుకు ఇలా జరుగుతుందనేది తప్పకుండా ఆలోచించాలి. కింది స్థాయిల్లో సిఐలను, ఎస్ఐలను ట్రాన్స్‌ఫర్ చేసి చేయి దులుపుకుంటే ఖచ్చితంగా డిజిపి గారిని ప్రశ్నించాల్సి ఉంటుంది. డిజిపి గారు సరిగ్గా చేయకపోతే అప్పుడు ఖచ్చితంగా అది ప్రభుత్వ వైఫల్యమే అంటాం.

అధ్యక్షా, ఈ ప్రభుత్వంలో విపరీతంగా అవినీతి పెరిగిపోయిందనిపిస్తోంది. అధ్యక్షా, 150 మంది ఎస్ఐలు, 68మంది సిఐలు, 163 మంది ఎమ్మార్వోలు, సబ్ రిజిస్టర్ స్థాయి అధికారులు, 108 మంది ఆర్‌డిఓ స్థాయి అధికారులు ఏసీబికి పట్టుబడ్డారు. దీనిని ఒకసారి పరిశీలించుకోమని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఉదయం శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. కేసిఆర్ గారు మమ్మల్ని ఏమీ మాట్లాడనీయలేదు, ప్రతి దగ్గర కేసిఆర్‌గారే మాట్లాడారని అన్నారు. కానీ, పద్దులు, డిమాండ్ల మీద మేమే మాట్లాడాము.

(ఎప్పుడైనా పద్దులు, డిమాండ్స్ మీద మంత్రులే మాట్లాడుతారని గౌరవ మంత్రివర్యులు శ్రీ డి. శ్రీధర్ బాబు ఈ సందర్భంగా అన్నారు.)

కానీ, ఈరోజు డిమాండ్స్ మీదనే కదా ముఖ్యమంత్రి గారు రియాక్ట్ అయి ఉన్నారు. అధ్యక్షా, నాకు ఒక చిన్న సమాచారం తెలిసింది. వారి క్యాబినెట్‌లో రాష్ట్రానికి డిజిపిగా ఎవరిని పెట్టాలనే దానిమీద మంత్రులందరు కూర్చొని ఒక పేరు చెప్పారు. బయటకు వచ్చాక వేరే పేరు మీద జి.ఓ. వచ్చింది. ఆరోజు మరి మీ ముఖ్యమంత్రి గారు విన్నట్టా?

వా ముఖ్యమంత్రి గారు విన్నట్టా? ఒకసారి గమనించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, పెద్దలు సబితా ఇంద్రారెడ్డి గారు హోంశాఖ మంత్రివర్యులుగా కూడా పని చేశారు. డిజిపి సెలెక్షన్ ప్రొసీజర్ ఏవిధంగా ఉంటుందో వారికి మాకంటే ఎక్కువ తెలుసు. ఎప్పుడైనా వారిని అడిగి, లేదంటే ఏ సందర్భంలోనైనా ఆ సెలెక్షన్ ప్రొసీజర్ ప్రకారం వారి సెక్రటరీని వేయటం జరిగిందా అని ఒకసారి నేను అడుగుతున్నాను. ఎవరి ప్రివిలేజెస్ వారికి ఉంటాయి. ఎవరి ప్రస్తావనలు వారికి ఉంటాయి. లేని మీటింగ్‌ను కూడా సృష్టించడం జరిగింది వారు. మంత్రులందరూ కూర్చోని ఒక పేరు చెప్పారని చెబుతున్నారు. డిజిపిగా ఎవరిని ఎన్నుకోవాలనేది క్యాబినెట్‌లో చర్చ జరగదు. ఆ విషయం వారికి కూడా తెలుసు, మాకు తెలుసు. లేని మీటింగ్‌ను కూడా వారు సృష్టించి ప్రజలకు చెప్పే ప్రయత్నంలో సత్య దూరమైన మాటలు మాట్లాడితే ఎట్లా అధ్యక్షా?

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, ప్రజాస్వామ్యం ఎక్కువ, ఎక్కువ అని వారే చెబుతుంటారు. గుండెమీద చేయి వేసుకొని చెప్పండి. అధ్యక్షా, ఒక్క విషయాన్ని ప్రస్తావిస్తాను. గతంలో వేరే రాష్ట్రం నుండి వచ్చిన అధికారులను అవమానించారు. ఈ రాష్ట్రానికి అలాటైన అధికారులు, ఈ రాష్ట్రానికి వారి సేవలందిస్తున్నప్పటికీ, ఎన్నికల ముందు వారిని వేరే రాష్ట్రాల వారనే మాట్లాడారు. అయినా కూడా వాళ్లను ఒక రాష్ట్రం వారని మాట్లాడిన మాటలు నేను ప్రస్తావించదలచుకోలేదు ఆ పదం. ఫరవాలేదు, అధికారంలోకి రాగానే వారికి మంచి పొజిషన్ ఇచ్చారు చాలా సంతోషం. మన రాష్ట్రానికి వచ్చిన అధికారులను మంచిగానే చూసుకోవాలి. ఇప్పుడున్న డిజిపి గారు ఏ రాష్ట్రానికి సంబంధించిన వారు అధ్యక్షా? ఇప్పుడు ఎందుకు గుర్తుకు రాలేదు. నిజంగానే ఆయనకన్నా సీనియర్ అధికారులు మన తెలంగాణ అధికారులు లేరా అధ్యక్షా? ఉన్నారు కదా అధ్యక్షా. వారే ప్రస్తావించారు కాబట్టి, ఈ విషయాన్ని నేను మాట్లాడుతున్నాను. ఆరోజు వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరీ, మరీ – మరీ, మరీ ఆరోజు ఆ అధికారుల గురించి అట్లా మాట్లాడితే వారి ఆత్మస్థైర్యం దెబ్బతినలేదా అధ్యక్షా? దెబ్బతిన్నది కదా అధ్యక్షా. ఆరోజూ వారే మాట్లాడారు, ఈరోజు వారే తీసుకు వచ్చారు. సీనియర్లు ఉండంగా జూనియర్‌ను తీసుకువచ్చి వారు డిజిపిని చేశారు. ఎందుకు అధ్యక్షా ఇది? దయచేసి ఆలోచించమని వారిని కోరుతున్నాను. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకరకం. ప్రతిపక్షంలో వారు మాట్లాడినప్పుడు అధికారులు demoralise కారు కానీ ఇక్కడ మేము మాట్లాడినప్పుడు అధికారులు demoralise అవుతారని అనడం కరెక్ట్ కాదు. అది కూడా గుర్తు పెట్టుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మళ్లీ కెసిఆర్ గురించి చెబుతారు. అధ్యక్షా, రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందంటే రోజుకు ఒక హత్య, రెండు కుక్కల సంఘటనలు.. అవి కరచి ఎంతోమంది ఇబ్బంది పడుతున్న సందర్భాన్ని చూస్తున్నాము, మూడు దాడులు, నాలుగు రైతు ఆత్మహత్యలు, ఐదు నేతన్నల ఆత్మహత్యలు, ఆరు సైబర్ నేరాలు. కాబట్టి, ప్రభుత్వానికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. మాట్లాడుతున్నాము గానీ, బాధగా కూడా ఉంది. నా రాష్ట్రం గురించి, నా పోలీస్ గురించి నేను ఇట్లా మాట్లాడాల్సిన అవసరం వచ్చిందనే బాధగా మాట్లాడుతున్నాను. ఖచ్చితంగా ప్రభుత్వం రెవ్యూ చేసుకోవాలి. ఇది ఖచ్చితంగా ప్రభుత్వ వైఫల్యమే. ఇప్పటికైనా పోలీస్ శాఖలో దశ, దిశ నిర్దేశించాలి. రాష్ట్ర ప్రజలకు భద్రతా, భరోసా ఉండేటట్లు చూడమని ఈ ప్రభుత్వానికి మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే అధ్యక్షా, బడ్జెట్‌లో విద్యాశాఖ పద్దుపై మాట్లాడేందుకు కూడా అవకాశం ఇస్తున్నందుకు ధన్యవాదాలు. అధ్యక్షా, రాష్ట్ర అభివృద్ధికి బడ్జెట్ ఒక దిక్సూచి. ప్రభుత్వ లక్ష్యాలు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్ ప్రతిబింబించాలి. కానీ, ఈ ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రాధాన్యత రంగాలను విస్మరించిందని అనిపించింది. ఈ బడ్జెట్‌లో విద్యా రంగానికి సంబంధించి కొత్తగా ఆలోచన చేసినట్లు ఏమీ కనిపించలేదు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఏమి చెప్పిందంటే, విద్యా రంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులిస్తామని ప్రజలకు హామీలిచ్చారు.

కానీ, వారు ఈరోజు కేటాయించిన నిధులు కేవలం 7.3శాతామే. దయచేసి గుర్తు పెట్టుకోవాలని మరొక్కసారి తెలియజేస్తున్నాను.

విద్యా రంగాన్ని నిజంగానే అత్యధిక ప్రాధాన్యతగా గుర్తించాలి. విద్య కోసం ఖర్చు పెట్టే నిధులను పెట్టుబడిగా భావించి విద్యా రంగానికి పెద్దపీట వేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆనాటి ప్రభుత్వం కూడా అదేవిధంగా ఆలోచన చేసింది. కాబట్టే, కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. మాట్లాడితే గత ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేసింది, నిర్లక్ష్యం చేసిందని మాట్లాడుతున్నారు. గత తొమ్మిది, తొమ్మిదున్నర సంవత్సరాలల్లో రూ. 1,87,000 కోట్లు విద్యా రంగం మీద ఖర్చు పెట్టాం. లెక్కలు అక్కడే ఉంటాయి, లెక్కలు మేమైతే తీసుకురాము. మేము చేసేంత వరకు చేశాం, మీరు కూడా చేయాలనే కోరుతున్నాను.

10.30 రా. సో, నేనేమంటున్నానంటే, చేసినంత వరకు చేశాం. మీరు కూడా చేసే ప్రయత్నం చేయమనే మిమ్మల్ని కోరుతున్నాం. అధ్యక్షా, ఒకటేసారి అన్ని మార్పులూ తీసుకురాలేము. మీరన్నది కరెక్టు. ప్రభుత్వ పాఠశాలల్లోనే పేద పిల్లలు ఎక్కువ మందుంటారు. వాళ్ళకి అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రయత్నం చేస్తుంటాం. ఏ ప్రభుత్వమైనా అదే ఆలోచిస్తుంటుంది. మీరు మొన్న ఫస్ట్‌కే బట్టలిచ్చాం, బుక్స్ ఇచ్చామంటున్నారు.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అవును.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- మీరొచ్చిన రెండు నెలల్లోనే బుక్స్ ప్రింటింగ్ అయిపోయిందా? ప్రభుత్వం రాగానే ఒక నెల రోజుల్లోనే బుక్స్ ప్రింట్ చేశారా? భలే చెప్తారండీ మంత్రి గారూ.. ఆరు నెలలు పడుతుందండీ బుక్స్ ప్రింట్ చేయాలంటే. నేనేమంటున్నానంటే, గతంలో కూడా ఇలాగే స్కూల్స్ స్టార్ట్ కాగానే ముందుగా డ్రెస్‌లు, బుక్స్ ఇచ్చాము. భవిష్యత్తులో కూడా అలాగే ఇవ్వాలనే ఆలోచనతో ముందే ఆర్డర్లిచ్చి చేసిన ప్రయత్నంలో మీరు ఇచ్చేశారు. చాలా సంతోషం.

అధ్యక్షా, ఎప్పుడూ లేనివిధంగా నోట్‌బుక్స్ ఇచ్చాం. వాళ్ళకి నోట్‌బుక్స్ కూడా మీరే పంచుంటారు. ఎప్పుడూ లేనివిధంగా ప్రైమరీ స్కూళ్ళకి సంబంధించి వర్క్‌బుక్స్ ఇచ్చాం. ప్రైవేటు స్కూళ్ళలో కూడా అంత మంచి వర్క్‌బుక్స్ ఉండవు. మన వర్క్‌బుక్స్ అలా ఉంటాయి. ఎందుకంటే, మన పేద పిల్లలు కాబట్టి..

అన్నింటికన్నా ముఖ్యంగా, మనం రాగిజావను పెట్టాం. దానిని కూడా కంటిన్యూ చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అధ్యక్షా, ఎలాగూ మధ్యాహ్నం భోజనం పెడుతున్నాం. దానితోబాటు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ కూడా గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించాం. ఒకేసారి ప్రారంభించ లేము కాబట్టి...,

(కొందరు అధికార పక్ష సభ్యులచే అంతరాయం)

పైసలనేది గవర్నమెంట్ ఇవ్వాల్సిందేనండీ. ఇవ్వాలండీ, గవర్నమెంట్ అనేది ఇవ్వాల్సిందే. అధ్యక్షా, బ్రేక్‌ఫాస్ట్ పెట్టాలని మొదలు పెట్టాం. అయితే బ్రేక్‌ఫాస్ట్ క్రింద ఉట్టిగనే ఏదో ఒక ఉప్మా ఒకటి పెట్టేస్తే కాదు, రోజుకొక రకం పెట్టాలని ఆరోజున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గారు చెప్తే, ఆవిధంగా జిల్లాకు ఒక స్కూలు తీసుకొని ప్రయత్నం చేశాం. బ్రేక్‌ఫాస్ట్ స్టార్ట్ చేయమంటున్నారు కదా అని ఒకరోజు స్కూలుకెళ్ళి కొంత మంది పిల్లలతో మాట్లాడాను. బాబు ఉదయం ఏమి తినేసి వచ్చినావమ్మా అనడిగాను. అధ్యక్షా, అలా ఒక 10 మంది పిల్లల్ని అడిగితే, తొమ్మిది మంది టీ తాగేసి వచ్చినామని చెప్పారు. ఎందుకని అడిగితే, ఎట్లగైనా మధ్యాహ్నం భోజనం ఉంటుంది కదా, అందుకే మేము టీ తాగేసి వచ్చాం. మా అమ్మా, నాన్నలు పొద్దున్నే పనిచేసుకోడానికి వెళ్ళిపోతారని చెప్పారు. నిజంగా చాలా బాధనిపించింది. ఈ ప్రభుత్వానికి కూడా నా రిక్వెస్ట్ ఒక్కటే. గత ప్రభుత్వం స్టార్ట్ చేసింది కదా, మేమెందుకు చేయాలని కాకుండా, దయచేసి పేద బిడ్డల ఆకలిని దృష్టిలో పెట్టుకొని, తప్పకుండా బ్రేక్‌ఫాస్ట్ అనేది ప్రారంభించాలని ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, మధ్యాహ్న భోజనం గురించి చెప్పారు. మధ్యాహ్న భోజన కార్మికులకి నిజంగానే కరెక్టు టైముకి డబ్బులివ్వము. రెండు మూడు మీటింగులలో మీరు

మాట్లాడుతున్నప్పుడు నేను చూశాను. గ్రీన్ ఛానల్ పెడతామన్నారు. పెట్టండి. వాళ్ళకి అవసరం. ఖచ్చితంగా మధ్యాహ్న భోజనం తయారుచేసేవాళ్ళకి తంచనుగా డబ్బులివ్వాల్సిన అవసరమున్నది. ఇది ఒకటి. గతంలో మధ్యాహ్న భోజనం వండేవాళ్ళకి రూ. 1000 ల నుండి రూ. 3000లు చేశాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రూ. 10,000 లు చేస్తామన్నారు. దాని గురించి కూడా ఆలోచించమని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇదే కాకుండా, ఇంగ్లీషు మీడియం. గవర్నమెంట్ స్కూళ్ళలోని పిల్లలు ప్రైవేటు స్కూళ్ళ పిల్లలతో ఎందుకు సమానంగా ఉండకూడదు? ఎందుకు వెనకబడుతున్నారు? అని ఆలోచించినప్పుడు, మన దగ్గర ఇంగ్లీష్ మీడియం లేనందు వలన అక్కడికి వెళ్తున్నారని, మనం కూడా ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం జరిగింది. బైలింగ్వల్ బుక్స్ ఇచ్చాం. దాన్ని ఒకేసారి మనం చేయలేము, పిల్లలు కూడా నేర్చుకోవడం కష్టమవుతుందని, అంచెలంచెలుగా చేయడం జరుగుతుంది. దాన్ని కూడా సీరియస్‌గా అమలు చేయమని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మేము ఒక్క టీచర్ పోస్టు కూడా ఫిలప్ చేయలేదని అంటున్నారు. 2017వ సంవత్సరంలో 8,092 ఉద్యోగాల భర్తీకి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా రిక్రూట్ చేశాం. అందుకనే డీఎస్సీ కింద పబ్లిసిటీ కాలేదు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా రిక్రూట్ చేయాలని మొదటిసారి అక్కడివ్వడం జరిగింది. కానీ, అక్కడ డిలే కావడంతో మళ్ళీ తరువాత ఎప్పుడు చేసినా కూడా డీఎస్సీ ద్వారానే చేయాలనే నిర్ణయం అప్పుడు తీసుకోవడం జరిగింది. 8,792 ఉద్యోగాలు ఇక్కడే ఇచ్చాం. 11 వేల పైచిలుకు ఉద్యోగాలు గురుకులాల్లో అపాయింట్ చేశాం. 12 వేల పైచిలుగు నాన్‌టీచింగ్ సిబ్బందిని కూడా రిక్రూట్ చేసుకోవడానికి శాంక్షన్ కూడా ఇవ్వడం జరిగింది. అధ్యక్షా, ఇంటర్మీడియట్ కాలేజీల్లో 3,096 మందిని, టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో 520 మందిని, డిగ్రీ కాలేజీల్లో 280 మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేశాం. మా విజ్ఞప్తి ఒక్కటే, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే, గెస్ట్ లెక్చరర్స్‌ని, కాంట్రాక్టు లెక్చరర్స్‌ని రెగ్యులరైజ్ చేస్తామన్నారు. రాహుల్ గాంధీగారి జోడో యాత్రలో కూడా గెస్ట్ లెక్చరర్స్ అందరినీ పిలిచి మిమ్మల్ని రెగ్యులరైజ్ చేస్తామని వారికి మాటివ్వడం జరిగింది. దయచేసి ఆ దిశగా ఆలోచించండి. అన్నింటికంటే ముఖ్యంగా ఇంటర్మీడియట్ కాలేజీల్లో గెస్ట్ లెక్చరర్స్‌ని రెన్యువల్ చేయలేదు, ఇప్పుడు ఇమ్మీడియట్‌గా వారిని రెన్యువల్ చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. డిగ్రీ కాలేజీల్లో 569, ఇంటర్మీడియట్ కాలేజీల్లో 1523, పాలిటెక్నిక్ కాలేజీల్లో 315 పోస్టులు భర్తీ చేయడానికి, పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు అప్పజెప్పాము. అవి అక్కడే ఉన్నాయి.

అధ్యక్షా, 'మన ఊరు – మన బడి' కార్యక్రమానికి సంబంధించి.. అధ్యక్షా, విమర్శల కోసం విమర్శించవద్దని కోరుతూ, మీరేవిధంగా ప్రణాళిక ఏర్పాటు చేసుకొని స్కూళ్ళను బాగుచేసుకోవాలి అనుకుంటున్నారో, మేము కూడా ప్రణాళికాబద్ధంగానే స్కూళ్ళను బాగు చేయాలన్న ఆలోచనతోనే highest strength schools ని ముందుగా తీసుకుని మొదలుపెట్టాం. అయితే ఒకేసారి డబ్బులివ్వడం కష్టమవుతుంది కాబట్టి, 3 విడతలుగా పెట్టాం. మొదటి విడతగా హయ్యస్ట్ స్ట్రెంత్ ఉన్నవి 1/3 తీసుకోవాలని, మండలం యూనిట్‌గా తీసుకోవాలని మేము చెప్పాం.

అధ్యక్షా, నేను ఒక్కటే అడుగుతున్నాను. ఈరోజు 'మన ఊరు – మన బడి' బడులను గౌరవ శాసనసభ్యులు దయచేసి విజిట్ చేయండి. అందులో ఏదైనా లోపముంటే చెప్పండి. ఒకవేళ నిజంగానే అక్కడేవైనా బాగలేవంటే..., అధ్యక్షా, అక్కడ టాయ్‌లెట్స్ బాగలేవన్నారు. వాస్తవం. టాయిలెట్స్‌కి అక్కడక్కడా ప్రాబ్లమ్ ఉంది. టాయిలెట్స్‌కి రన్నింగ్ వాటర్ ఉండని కారణంగానే వాటికి ఎక్కువ ప్రాబ్లమ్ వస్తుంది. ఊర్లలో ఎలా ఉంటుంది? కాంపౌండ్‌వాల్ ఉండదు. కాబట్టే, ఇష్టమొచ్చినట్లు వాడేస్తుంటారు. టాయిలెట్స్ ఉన్నప్పటికీ కూడా మెయింటెనెన్స్ లేక వస్తున్న ఇబ్బందుల వల్ల ఆ టాయిలెట్స్ యూజ్ చేసుకోవడానికి పనికిరాకుండా పోతున్నాయి. దానికి ప్రధాన కారణమేమంటే, రన్నింగ్‌వాటర్ లేకపోవడం. కాబట్టి, 'మన ఊరు – మన బడి' కార్యక్రమంలో

ముందుగా దాన్నే తీసుకున్నాం. టాయిలెట్స్ స్టూడెంట్స్ సంఖ్యకు సరిపోయేంతగా ఉండాలి, రన్నింగ్ వాటర్ ఉండాలి, లంచ్ చేసే దగ్గర వాష్ బేసిన్ ఉండాలి, ఎలక్ట్రిసిటీ ఉండాలి, డ్రింకింగ్ వాటర్‌కి కూడా ట్యాంక్ ఏర్పాటు చేయాలి, ఎందుకంటే ట్యాంక్ లేకుంటే వాటర్ ఇవ్వడానికి రాదు కాబట్టి. ఇవన్నీ కూడా పెట్టాం. ఈ కార్యక్రమం ద్వారా డిజిటల్ క్లాసెస్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. లైబ్రరీలు ఏర్పాటు చేయడం జరిగింది. సోలార్ ప్యానెల్స్ కూడా పెట్టాం. కొన్ని స్కూళ్ళలో ఇప్పటికే పెడుతూ ఉన్నాం, కాబట్టి దయచేసి, వాటిని పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

అధ్యక్షా, ప్రభుత్వం నుండి ఒక క్లారిటీ రావాలి. ఎందుకంటే, ప్రభుత్వ స్కూళ్ళను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్తామంటున్నారు. కార్పొరేట్ స్థాయి స్కూళ్ళలో మన దగ్గర ఉన్నటువంటి క్వాలిఫైడ్ టీచర్లు ఉండరు. కానీ, మంచి కలర్‌ఫుల్ బెంచెస్, కలర్‌ఫుల్ రూములు, ఫ్యానులు, లైట్లు ఇవన్నీ చూసి పిల్లల్ని అక్కడికి పంపిస్తుంటారు. మనం ఆస్థాయికి తీసుకెళ్ళాలంటే, ఇంగ్లీష్ మీడియం తీసుకురావాలనేది ఒకటైతే, మన స్కూళ్ళని కూడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో పర్మనెంట్‌గా ఒకసారి బాగు చేసుకోవాలి. మీరు సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్‌లకి ఇస్తామన్నారు. అభ్యంతరం లేదు, వాళ్ళతోనే చేయించండి. కానీ, తప్పకుండా చేయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. చేయిస్తారా? ఇక్కడికే ఆపేస్తారా? మేము ఏదైతే 1/3 వరకు చేశామో అంతవరకే 'మన ఊరు – మన బడి' కార్యక్రమాన్ని ఆపేస్తారా? లేదా, భవిష్యత్తులో కూడా తీసుకుంటారా అనే క్లారిఫికేషన్ ప్రభుత్వం నుండి రావాలి. ఎందుకంటే మేము కూడా స్కూళ్ళకు వెళ్తుంటే తెలుస్తుంది కదా, అక్కడ అడగాల్సి వస్తుంది. కాబట్టి, ఈ విషయంలో క్లారిఫై చేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

(కొందరు అధికార పక్ష సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, అభివృద్ధి అనేది నిరంతరం జరుగుతూనే ఉంటుంది. కాబట్టి, ఖచ్చితంగా పేమెంట్స్ అనేవి ఉంటూ ఉంటాయి. కాబట్టి, ఎవరు అధికారంలో ఉంటే వాళ్ళే పేమెంట్స్ ఇచ్చుకుంటూ, భవిష్యత్తులో మళ్ళీ ఏమి చేయాలో నిర్ణయించుకుంటూ ముందుకు పోతుంటారు. కొత్త ప్రభుత్వం రాగానే... అప్పటికే ఉన్న ప్రభుత్వం అన్ని పేమెంట్స్ ఇచ్చి కూర్చోదు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఖచ్చితంగా చూసుకోవలసి వస్తుంది.

అధ్యక్షా, మా ప్రభుత్వం ఆరువేల పాఠశాలలను మూసివేసిందని ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో ఒక పాయింట్‌ను పెట్టడం జరిగింది. నేను ఒక్కటే అడుగుతున్నాను. కొత్తగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చింది కదా, ఆరువేల పాఠశాలలు కొత్తవి ఓపెన్ చేశారా? అనడుగుతున్నాను. ఒకవేళ నిజంగానే మా ప్రభుత్వం ఆరువేల పాఠశాలలు మూసివేసి ఉంటే, ఒక్కొక్కటిగా అడగలేం కాబట్టి, జిల్లాల వారీగా ఆ లిస్ట్ ఇవ్వమని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మీరు ఇప్పుడు ఆ ఆరువేల పాఠశాలలను కూడా ఓపెన్ చేసే ఉండాలి.

10.40 రా. మా ప్రభుత్వం ఉన్నప్పుడు ఆరు వేల పాఠశాలలు క్లోజ్ చేసి ఉంటే, జిల్లాల వారీగా లిస్ట్ ఇవ్వండి, అంతకంటే ఎక్కువ అక్కర్లేదు అధ్యక్షా. ఒక్కొక్కటివ్వమని అడగలేము. కాబట్టి, జిల్లాల వారీగా ఇవ్వండి. ఆ విధంగా అయితే, మీరిప్పుడు ఆరు వేల పాఠశాలలు కూడా ఓపెన్ చేసి ఉండాలి. కాబట్టి నిజంగానే ఆరు వేల పాఠశాలలు క్లోజ్ అవ్వడం, ఇప్పుడు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మీరు వాటిని ఓపెన్ చేయిస్తున్నారా? మీరు అనుకుంటే ఏ జిల్లాలో ఎన్ని క్లోజ్ అయ్యాయో కూడా ఇవ్వగలుగుతారు. అసలు మీరు ఎన్ని కొత్త స్కూల్స్ ఏర్పాటు చేశారు? ప్రతిచోట ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎక్కడ ఏర్పాటు చేశారు? గౌరవ ముఖ్య మంత్రిగారు ఒక సందర్భంలో నేనే విద్యాశాఖ మంత్రినన్నారు. మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎం.పి.గా ఉన్నప్పుడు పార్లమెంటులో ఒక ప్రశ్న వేశారు. విద్యాహక్కు చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారా, చేయకపోతే ఎందుకు చేయట్లేదు, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయని ప్రైవేటు స్కూల్స్ మీద యాక్షన్ తీసుకోడానికి ఏమైనా కమిటీ ఫార్మ్ చేస్తారా? అని చాలా మంచి ప్రశ్న అడిగారు. అయితే, మన తెలంగాణ రాష్ట్రంలో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేస్తారా? అని నేను తమ ద్వారా ఈ

ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రైవేటు స్కూళ్ళలో చదువుతున్న 25 శాతం పేద పిల్లలకి ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయాలి అధ్యక్షా. ఎందుకంటే, అప్పుడు ప్రశ్నించే స్థాయిలో ఉన్న ముఖ్యమంత్రి గారు ఢిల్లీలో అడిగారు. ఇప్పుడు అధికారం మీ చేతుల్లో ఉంది, మీరే ముఖ్యమంత్రి కాబట్టి తప్పకుండా విద్యాహక్కు చట్టాన్ని ప్రైవేటు స్కూళ్ళలో అమలు చేయవలసిందిగా తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే, ఇప్పుడు అవకాశం మీకే వచ్చింది.

ఇంకొక్క మాటిచ్చారు అధ్యక్షా. 25 వేల పోస్టులతో మెగా DSC ఇస్తామని అంటున్నారు (సంబంధిత కాగితం స్పీకర్‌గారికి చూపించారు). గతంలో ఎన్నికల కన్నా ముందు హామీ ఇచ్చారు. 25 వేలల్లో మేము identify చేసిన 11 వేలనే ఈరోజు మళ్ళీ, DSCకి పిలిచారు. మరి 25 వేల పోస్టులకు ఎందుకు పిలవలేదు? ఒక మూడు నెలల ముందు, అంటే ఎన్నికలకు ముందు మీరేమో ఒకటే కోడై కూస్తున్నారు, 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి, 6,000 స్కూళ్ళు క్లోజ్ చేశారన్నారు. మరి అధికారంలోకి రాగానే ఎందుకు 25 వేల టీచర్ పోస్టులతో మెగా DSCని వేయలేదు అధ్యక్షా? మీరంత గట్టిగా చెప్పారు కదా! అని ప్రభుత్వాన్ని తమ ద్వారా ప్రశ్నిస్తున్నాను. నిజంగానే ఇప్పుడు 11 వేలు DSC లో వేశారు. అంటే 14 వేలు బ్యాలెన్స్ మిగిలిపోతుంది కదా! అధ్యక్షా? ప్రమోషన్ వచ్చిన తరువాత 10 వేల పోస్టులు ఖాళీ అయ్యాయి. మళ్ళీ 24 వేల పోస్టులతోని మెగా DSC వేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే ఆ 14 వేల పోస్టులు బ్యాలెన్స్ ఉంటాయి, ఇంకో 10 వేల పోస్టులు కూడా ఖాళీ అయిపోయాయి. కాబట్టి 25 వేల పోస్టులతో మెగా DSCని వేయాలని తమ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో తీసుకొచ్చింది, ఆరోజు తెలంగాణ వచ్చే నాటికి 391 కేజీబీవీలుంటే, మన రాష్ట్రానికి అదనంగా 84 తెచ్చుకున్నాం, 475 కేజీబీవీలుంటే, 283 స్కూళ్ళని ఇంటర్ వరకు upgrade చేశాం. మిగతా KGBVలలో ఇంటర్ వరకు upgrade చేయండని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే, అందరూ ఆడబిడ్డలే ఉంటారు, పేదవారుంటారు, కాబట్టి పదవ తరగతి పూర్తి అవ్వగానే వెళ్ళిపోకుండా, ఇంటర్మీడియట్ కూడా పూర్తి చేసుకునేట్లు అప్‌గ్రేడ్ చేయమని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గతంలో అక్కడున్న స్టాఫ్‌కి కూడా KGBVలకు 30 శాతం పెంచి ఇచ్చాము. వాళ్ళు మినిమమ్ టైం స్కేల్ అడుగుతున్నారు, అది కూడా పరిశీలించాలని అడుగుతున్నాను. మోడల్ స్కూళ్లు 194 అప్పుడు తెచ్చుకున్నాం, కానీ, మోడీ ప్రభుత్వం రాగానే మోడల్ స్కూళ్లకు మేము బడ్జెట్ ఇస్తలేమని అపేశారు. కానీ, ఆరోజు కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వకపోయినా, రాష్ట్ర ప్రభుత్వమే కంప్లీట్ డబ్బులు పెట్టి నడిపిస్తాము, ఎంత ఖర్చయినా పర్వాలేదు ఆపొద్దని చెప్పి, మోడల్ స్కూల్స్‌ని నడిపించడమే కాకుండా ప్రతి మోడల్ స్కూల్స్‌ను intermediate వరకు upgrade చేసుకున్నాం. వీటిని ఈ ప్రభుత్వం ఆలోచన చేసి డిగ్రీ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేస్తే బాగుంటుంది, ఎందుకంటే, ఇందులో వృత్తి విద్యా కోర్సులు కూడా పెడుతున్నాం కాబట్టి, దయచేసి దీని గురించి ఆలోచించాలని కోరుతున్నాను. అధ్యక్షా, తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నదేమంటే, విదేశీ విద్య గురించి మనకు తెలియనిది కాదు, overseas scholarship అంటాము. గతంలో కేసీఆర్‌గారు పేద విద్యార్థులు విదేశాలకెళ్ళి చదువుకుంటే overseas scholarship 20 లక్షల రూపాయలు లిస్తామని 6,651 మందికిచ్చాం. ఇందులో ఇంకా కొంత మందికి పది లక్షల రూపాయలు పెండింగ్ ఉంది. అవి కూడా విడుదల చేయాలని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, రూ. 25 లక్షలు చేస్తామన్నారు, దాని మీద కూడా దృష్టి సారించాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా పెండింగ్ బకాయిలున్నాయి. అవి కూడా రిలీజ్ చేయమని కోరుతున్నాను. మీరు బకాయిలు పెట్టిపోయారు కదా, మేమెందుకు రిలీజ్ చేయాలి? ఇంత పెట్టిపోయారే అని సభ్యులు అడుగుతూ ఉంటారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఒకేసారి ఇవ్వకుండా ప్రభుత్వానికి ఇబ్బంది కాకుండా ఉండాలని నాలుగు విడతలుగా ఇవ్వడం జరిగింది. లాస్ట్ విడతకు

సంబంధించి మార్చిలోపు ఇవ్వాలి, అది ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఏప్రిల్ నెలలో మొదటి విడత ఇవ్వాల్సింది ఉండగా, అది కూడా ఇవ్వలేదు, దీని వల్ల విద్యార్థులకు ఇబ్బందు లేర్పడుతుంటాయి. అదే విధంగా కాలేజ్ వాళ్ళకి కూడా... అన్నీ international level colleges ఉండవు కాబట్టి, చిన్న చిన్న కాలేజీలుంటాయి, వాళ్ళకు ఇబ్బంది అవుతుంది కాబట్టి, ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎప్పటిలోగా చెల్లిస్తారని దయచేసి గౌరవ ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను. Junior colleges కూడా పోస్టులు పెంచి ఇవ్వడం జరిగింది. మండలాలలో Junior colleges లేవని propaganda చేస్తున్నారు. నిజంగా ఎన్ని మండలాలల్లో Junior colleges లేవనేది ఈ ప్రభుత్వం వివరణ ఇవ్వాలి అధ్యక్షా. ప్రతి మండలంలో Junior college ఏర్పాటు చేస్తామన్నారు. ఆ దిశగా తొందరలోనే అడుగులు వేయమని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Degree colleges కూడా ఖచ్చితంగా నియోజకవర్గానికి ఒకటిస్తామన్నారు. అసలు అలా లేనివి ఎన్ని ఉన్నాయనేది వివరించమని కోరుతున్నాను అధ్యక్షా.

యూనివర్శిటీలకు సంబంధించి, గత ప్రభుత్వం ఏమీ చేయలేదనట్లు మాట్లాడుతున్నారు. యూనివర్శిటీలలో ఉన్న ఉద్యోగాలను ఫిలప్ చేయడానికి రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేశాం. ఇప్పుడు ఈ ప్రభుత్వం క్లారిటీ తీసుకొని వాటిని కూడా రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా చేస్తారా? యూనివర్శిటీస్ ద్వారా చేస్తారా? ఏ విధంగా చేస్తారనేది చూడండి. గౌరవ శాసన సభ్యులు మాట్లాడుతూ ఒక మాటన్నారు. సెర్చ్ కమిటీలు మొదటిసారి వేస్తున్నామన్నారు. లాస్ట్ టైం కూడా సెర్చ్ కమిటీలు వేసి, యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్లను అపాయింట్ చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అసలు యూనివర్శిటీలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదనట్లు మాట్లాడుతుంటారు. ఉస్మానియా యూనివర్శిటీ మౌలిక సదుపాయాలకు రూ.175 కోట్లు, కాకతీయ యూనివర్శిటికీ రూ.93 కోట్ల 75 లక్షలు, మహాత్మాగాంధీ యూనివర్శిటీకి రూ.69 కోట్లు, పాలమూరు యూనివర్శిటీకి రూ.100 కోట్ల 72 లక్షలు, శాతవాహన యూనివర్శిటీకి రూ.30 కోట్లు, తెలుగు యూనివర్శిటీకి రూ.19 కోట్లు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీకి రూ.16 కోట్లు, జెఎన్‌టియుకి రూ. 12 కోట్లు, బాసర IIIT కి 74 కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే 7 యునివర్శిటీలల్లో ఎస్టీ బాలికలకు, బాలురకు హాస్టల్ కట్టడానికి రూ. 140 కోట్లు మంజూరు చేశాము. వీటన్నింటికి నిధులిచ్చిన విషయాన్ని తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నాను.

అన్నింటికంటే ముఖ్యమైనది గురుకుల పాఠశాలలు. ఈ పాఠశాలల గురించి మాట్లాడుతూ, బిల్డింగులు కట్టలేదని అంటున్నారు. ఏవైతే వెయ్యి గురుకుల పాఠశాలలు ఉన్నాయో, గురుకుల పాఠశాలల ద్వారా వారికి మంచి భవిష్యత్తు ఇస్తున్నామో, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు కూడా అదే విధంగా ఇవ్వాలనే ఆలోచన చేశాం. కాబట్టి, కేజీ టూ పీజీ పాఠశాలలు ఎక్కడ మొదలు పెట్టారని కేసీఆర్ గారిని అన్నారంటే అది ఒక్క రోజులో మొదలుపెట్టేది కాదు. కేజీ టూ పీజీ ఉచిత విద్య ఇవ్వాలంటే, ఇటువంటి గురుకులాలు మొదలుపెడితే ఇంప్లిమెంటేషన్ ఎలా అవుతుందనేది చేయడానికి అవకాశం ఉంటుందనే ఆలోచనతో చేస్తున్నాము. ఉదాహరణకి అన్ని ఒక దగ్గరే చేస్తే కేజీ టూ పీజీ ఎట్లా ఉంటుందనేది గంబీరావుపేటలో కేటీఆర్ గారు స్పెషల్ కేర్ తీసుకొని సీఎస్ఆర్ ఫండ్స్ పెట్టుకొని చాలా బాగా ఆలోచించి చేస్తున్నారు. ఆ దిశగా ఆలోచించడం జరిగింది. గురుకులాల గురించి ఒక్కనిమిషంలో చెప్పేస్తాను. పాత గురుకులాలను కలిపి 1002 గురుకులాలు ఏర్పాటు చేశాము. ఇందులో 5 లక్షల 92 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. దీనిలో 1340 గురుకులాలలో జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేశాము. 85 డిగ్రీ కాలేజీలు పెట్టాము. దయచేసి మిగతా వాటిని మీరు అప్‌గ్రేడ్ చేయండి. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వంటి వర్గాల వారికి కూడా ఉన్నాయి. రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీల ఏర్పాటు అనేది దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో మొదటిసారి ఏర్పాటు చేయడం జరిగింది. మన తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ వారి కోసం 5 పీజీ కాలేజీలు పెట్టాము. ఇదే గురుకులాల్లో 6 'లా' కాలేజీలు పెట్టడం జరిగింది. 4 బీసీ 'లా' కాలేజీలుంటే, 2 కాలేజీలు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించడం జరిగింది. దేశంలో ఎక్కడా

లేదు. మన దగ్గర గురుకులాల్లో ఎస్సీ, అమ్మాయిలకి 'లా' కాలేజ్ నడుస్తుంది. అదే విధంగా, 4 ఇంజనీరింగ్ కాలేజీలు, బి-ఫార్మసీ ఒకటి, హార్టికల్చర్, ఫారెస్ట్, మహిళా యూనివర్శిటీని ఏర్పాటు చేసుకున్నాము. గురుకులాల్లో ఎస్సీలకు రెండు, ఎస్టీలకు ఒకటి సైనిక్ స్కూళ్ళను ఏర్పాటు చేసుకున్నాము. మొత్తం మూడు సైనిక్ స్కూళ్ళను ఏర్పాటు చేసుకున్నాము. ఇదే గురుకులాల్లో అగ్రికల్చర్ బిఎస్సీ కాలేజీలను రొటీన్‌గా పెట్టడం కాకుండా ఒక్కొక్కదగ్గర ఒకటి స్పెషలైజ్ చేస్తూ పెట్టడం జరిగింది.

10.50 రా.

రెండు అగ్రికల్చర్ మహిళా బి.ఎస్.సి కాలేజీలు కేవలం గర్ల్స్ కొరకే ఏర్పాటు చేశారు అధ్యక్షా. ఎస్.సి అగ్రికల్చర్ బి.ఎస్.సి కాలేజీ కూడా గురుకులాల్లో పెట్టుకోవడం జరిగింది.

మెడికల్ కాలేజీలైతే మీరు చూస్తున్నారు. జిల్లాకొక మెడికల్ కాలేజీని పెట్టుకున్నాం. 21 మెడికల్ కాలేజీలను పెట్టాం, ఇంకొక 8 కాలేజీల కొరకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి. 16 పాలిటెక్నిక్ కాలేజీలను పెట్టాం. 22 డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేశాము. ఇదే గురుకులాలల్లో ఫ్యాషన్ టెక్నాలజీ కాలేజీలను పెట్టాము. దేశంలో మొదటిసారి మన రాష్ట్రంలో పెట్టాము. ఫ్యాషన్ టెక్నాలజీ కాలేజీ అనేది దేశంలోనే మొదటిసారి మన రాష్ట్రంలో పెట్టాము. ఇదే గురుకులాలల్లో మ్యూజిక్ స్కూల్. అంతరించిపోతున్న ఆదిమ జాతులకి..

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్ గౌరవ సభ్యురాలు సీనియర్ లెజిస్లేటర్. 2024-25 సంవత్సరం బడ్జెట్ మేడం ఇది. 2024-25 సంవత్సరానికి ప్రవేశ పెట్టిన డిమాండ్స్ మేడం ఇవి. 2023-24 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ అంశాలను ఇప్పుడు చెప్తున్నారు. మీకు సంబంధించి డిమాండ్స్., మీరు ఈరోజు మాతోని ఏకీభవించి డిమాండ్స్‌ని పాస్ చేయాలని మా గౌరవ మంత్రిగారు కోరుతున్నారు. మీరు మళ్ళీ ఆ పది సంవత్సరాల గురించి చెపితే ఎట్లా మేడం.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- పది సంవత్సరాలల్లో విద్యను విధ్వంసం చేశారని ఇప్పుడు ఈ సభలో శ్రీనివాస్ రెడ్డిగారు చెప్పారు కదా, ఈ పది సంవత్సరాలల్లో మేము సాధించిన విజయమేంటో మాట్లాడుతున్నాం అధ్యక్షా.

అధ్యక్షా, ఆదిమ జాతులకు సంబంధించి నాలుగు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్సీలు, ఇందులో ఎం.బి.బి.ఎస్/నీట్ కోచింగ్‌లు కూడా ఇస్తారు. గురుకులాలల్లో చదువుకున్న పిల్లల ప్రగతిని ఒక్కసారి చెపుతున్నాను. ఎం.బి.బి.ఎస్, నీట్, ఐ.ఐ.ఎం, నల్సార్, సెంట్రల్ యూనివర్సిటీ, బిడిఎస్ కానీ, జె.ఎన్.టి.యు కానీ వీటన్నిటిలో సోషల్ వెల్ఫేర్ గురుకులాల నుండి 2437 మంది అడ్మిషన్లు సాధించారు. 1581 మంది ట్రైబల్ వెల్ఫేర్ నుంచి, మైనారిటీ వెల్ఫేర్ నుండి 1121 మంది,బిసి వెల్ఫేర్ 500 మంది అడ్మిషన్లు పొందారు. ఇవన్నీ ఎందుకు చెపుతున్నానంటే మన పిల్లలకు మంచి ఇనిస్టిట్యూషన్లలో సీట్లు వస్తే ఎంత సంతోషిస్తామో, ఈ పిల్లలకు అందులో సీట్లు వచ్చినందుకు గొప్పగా ఈ నెంబరు చెప్పడానికి నేను సంతోషపడుతున్నాను. ఎందుకంటే ఏమీ చేయలేదు, ఏమీ చేయలేదని మాట్లాడుతున్నారు కదా అందుకు చెబుతున్నాను.

అధ్యక్షా, 6652 మంది విద్యార్థులు మంచి మంచి ఇనిస్టిట్యూషన్లలో ఎం.బి.బి.ఎస్, బిటెక్ కోర్సుల్లో జాయిన్ కావడం జరిగింది. ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆనాడు కేసీఆర్ గారి నాయకత్వంలో గురుకులాలలో చదువుకున్న పిల్లలు సాధించిన ప్రగతి.

బాసర కాలేజీలో చదువుకున్న దాదాపు 220 మంది పిల్లలు గవర్నమెంటు ఉద్యోగాలు సాధించారు. ఇవన్నీ ఒక్కసారి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా ఒక చిన్న క్లారిఫికేషన్., గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పెడతామన్నారు. ప్రతి దగ్గర ఇంటర్నేషనల్ లెవల్లో రెసిడెన్షియల్ స్కూల్స్ పెడతాము అన్నారు. ఈ విషయంపై నేను ప్రభుత్వం నుంచి చిన్న క్లారిఫికేషన్ కోరుతున్నాను. అంటే ప్రతి నియోజకవర్గంలో 20 ఎకరాల భూమి తీసుకుని కొత్తగా ఇంటర్నేషనల్ స్కూల్స్ మొదలుపెడతారా? లేదంటే ఈ గురుకులాలని అన్నిటినీ తీసుకుని అక్కడ పెడతారా? ఒకవేళ అది లేని పక్షంలో గురుకులాలను కూడా అలాగే ప్లాన్ చేయండి, ప్రతి నియోజకవర్గంలో ఐదారు గురుకులాలు ఉన్నాయి, అన్నీ ఒక దగ్గర పెట్టే ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

ఎందుకంటే గురుకులాలను కొంత నిర్లక్ష్యం చేస్తున్నారేమో అన్న అనుమానం వస్తుంది అధ్యక్షా.

అధ్యక్షా, కొన్ని గురుకులాలల్లో జరిగిన సంఘటనలు చెప్పాలి అనుకుంటున్నాను. మీరేమో సమయం లేదు అంటున్నారు. ఒక్కటి చెపుతున్నాను. సూర్యాపేట కొండపాక్ గురుకులంలో ఉన్న ఒక అమ్మాయి చనిపోయింది. భువనగిరి సంక్షేమ పాఠశాలలో.. ఇవన్నీ గురుకులాలల్లో జరిగిన సంఘటనలే మీ దృష్టికి తీసుకువస్తున్నాను. రామాయంపేట సంక్షేమ బాలికల పాఠశాలలో ఎలుకలు కొరికితే పిల్లలు గాయపడ్డారంట. దయచేసి జాగ్రత్తలు తీసుకోండి. పరిస్థితి ఎట్లా అయిందంటే, హాస్టల్లో ఉంటే ఎలుకలు కొరుకుతాయి, బయటకు వస్తే కుక్కలు కరుస్తాయి అన్నట్టు అయిపోతుంది అధ్యక్షా. దయచేసి కొంచెం జాగ్రత్తలు తీసుకోమని కోరుతున్నాను. ఈ గురుకులాల్లో ఎక్కడెక్కడ...

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, కేటీఆర్ గారు మునిసిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అంబర్‌పేటలో పదేళ్ళ పిల్లాడిని కుక్కలు కరిస్తే చనిపోయాడు. మేము అయన్ని ఏమైనా అంటున్నామా? అరే కుక్కల బెడదని అరికట్టడానికి మొన్ననే ముఖ్యమంత్రిగారు మునిసిపల్ శాఖకు ఆదేశాలిచ్చారు. అక్కా మీరు మాట్లాడేటపుడు.. ఇప్పుడు ఎంజిఎం ఆసుపత్రిలో ఎలుకలు కరిచి చచ్చిపోయారు అని వార్తల్లో చూశాం. వీటిని అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో డిమాండులో చెప్పాలి కానీ, ఇంత సీనియర్ సభ్యులై ఉండి మీరు కూడా.. జగదీశ్వర్ రెడ్డిగారు మీ రన్నింగ్ కామెంట్రీలు ఆపండి. నేను మిమ్మల్ని ఏమీ అడగలేదు, నేను వారితో మాట్లాడుతున్నాను. గౌరవ మంత్రిగారు మాట్లాడతారు. కొంచెం ఓపిక పట్టు, అరే ఓపిక పట్టండి, మీ రన్నింగ్ కామెంట్రీలు ఆపండి, మీరు మాజీ సీనియర్ మంత్రివి, మాజీ మంత్రివి నువ్వు అట్లా మాట్లాడితే ఎట్లా?

కుక్కల అంశం ప్రత్యేకించి ఎవరికీ సంబంధించింది కాదు. మునిసిపల్ శాఖ మంత్రిగా తారక రామారావు గారు ఉన్నప్పుడు అంబర్‌పేటలో ప్రదీప్ అనే అబ్బాయిపై కుక్కలు ఎగబడి ఆయన మీద కూర్చుని చంపాయి. కేటీఆర్ గారిని మేమేమైనా అంటున్నామా? మేము మిమ్మల్ని గతంలో గౌరవ విద్యా శాఖ మంత్రిగా, హోంశాఖ మంత్రిగా పనిచేసినందుకు మిమ్మల్ని గౌరవిస్తాము. కానీ ఈ ప్రభుత్వం ఏడు నెలల్లోనే ఖతమైపోయింది, పదేళ్ళల్లో మీరేమో పెద్ద గొప్పగా చేశారు ఇవన్నీ తప్పుడు మాటలు. ఈ సభ అన్నీ గమనిస్తుంది. మేము వాస్తవ బడ్జెట్‌లో ఇక్కడున్న ఆర్థిక పరిస్థితిని చెప్పాము...

మిస్టర్ స్పీకర్:- మేడం కంక్లూడ్ చేయండి ప్లీజ్.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- థాంక్యు సార్, నేనేమీ చెప్పను అధ్యక్షా. ఎందుకంటే చాలా ఉన్నాయి, ఇవి మీకు పంపిస్తాను అధ్యక్షా. ఆ హాస్టళ్లను పర్యవేక్షించండి, హాస్టళ్ళకి డైరెక్షన్ ఇవ్వండని కోరుకుంటున్నాను.

చివరిగా అధ్యక్షా, బడ్జెట్ ఎంత కేటాయించాము? ఒక్క నిమిషం, మీరు పెట్టిన బడ్జెట్ గురించే మాట్లాడుతున్నా. దాదాపు రూ. 19 వేల పైచిలుకు బడ్జెట్‌ను కేటాయించామని చెప్పారు. ఇందులో రూ. 14,929 కోట్లు జీతాలకే సరిపోతాయి. ఇంకొక మూడువేల కోట్ల రూపాయలు వేరే వేరే పద్దుల్లో చూపిస్తారు, సమగ్ర శిక్షణలో చూపిస్తారు. సమగ్ర శిక్షణలో చూపించిన దాంట్లో రూ. 500 కోట్లు ఇంటర్నేషనల్ స్కూళ్లకొరకని పెట్టారు. ఇంటర్నేషనల్ స్కూల్స్‌కి రూ. 500 కోట్లు సరిపోతాయనుకొన్నారు. అందులోనే కొన్ని నిధులను మిడ్‌డే మీల్స్‌కి కేటాయించారు. ఈ 3000 కోట్ల రూపాయలల్లో ఇవన్నీ పోతే ఇందులో చాలా తక్కువ అమౌంటు మిగులుతుంది. ఒక 200 కోట్ల రూపాయలు కూడా మిగులుతాయో లేదో. మరి వీళ్ళు మాత్రం పెద్దపెద్దగా అన్నీ చేసేస్తామని చెపుతున్నారు. నిజంగానే ఒక అంకెల గారడిలాగా చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా మళ్ళొకసారి రెవ్యూ చేసుకుని, ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు.. ఇప్పుడు చెపితే మళ్ళీ వీళ్ళు తట్టుకోలేరేమో, కోప్పడతారేమో! ఇగ మళ్లీ ఏమక్కా ఇట్ల మాట్లాడుతున్నావు అంటారు. అధ్యక్షా, ఎలక్షన్ల కన్నా ముందు ఎన్ని హామీలు ఇచ్చారు? గుర్తు చేయమంటే గుర్తుచేస్తాను.

శ్రీ డి.శ్రీధర్ బాబు:- వాట్ ఈజ్ దిస్ సార్?

మిస్టర్ స్పీకర్:- మేడం, మేడం. ఒక్కనిమిషం. ఈరోజు డిమాండ్ల మీద చర్చ పెట్టాము. మీరు మీ పది సంవత్సరాల మొత్తం చరిత్రను చెపుతున్నారు. వద్దు మేడం. డిమాండు మీదనే మాట్లాడండి. ముగించండి.

11.00 రా. **శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి**:- ముగిస్తాను. అధ్యక్షా, శ్రీనివాసరెడ్డిగారు మాట్లాడుతూ విధ్వంసం చేశారని చెప్పడంతో నేను ఇదంతా చెప్పవలసి వచ్చింది. అంతకంటే ఇంకో ఆలోచన లేదు. ఎన్నికలకు ముందు చాలా హామీలిచ్చారు. మరి ఎప్పుడు పూర్తి చేస్తారనేది మీ మీద వదిలేస్తాము అధ్యక్షా. ప్రజలు మీకు అధికారం ఇచ్చారు, మీరు ఐదు సంవత్సరాలుంటారు. కాని గుర్తుచేయడం ప్రతిపక్షంగా మా బాధ్యత. విద్యార్థులకు ఐదు లక్షల విద్యాభరోసా కార్డులిస్తామన్నారు. ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ పెడతామన్నారు.

మిస్టర్ స్పీకర్:- మేడమ్, కంక్లూడ్ చెయ్యండి.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- చెబుతున్నా అధ్యక్షా, ఒక్క నిమిషం. ఫాస్ట్‌గా చెప్పేస్తాను. ప్రతి నిరుద్యోగ అభ్యర్థికి నాలుగువేల రూపాయలిస్తామన్నారు. టెంత్ క్లాస్ పాసయిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పదివేల రూపాయలిస్తా మన్నారు. ఇంటర్ పాసయితే పదిహేను వేల రూపాయలిస్తామన్నారు. డిగ్రీ పాసయితే ఇరవై వేలిస్తామన్నారు. పీజీ పాసయితే లక్ష రూపాయలిస్తా మన్నారు. అదే విధంగా 18 సంవత్సరాలు నిండిన అమ్మాయిలకు స్కూటీలిస్తామన్నారు. దయచేసి ఇవన్నీ చాలా ఉన్నాయి అధ్యక్షా. వీటిని అమలుచేయాలని మీ ద్వారా కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ వాకిటి శ్రీహరి (మక్తల్) :- అధ్యక్షా, మా సోదరీ మణిఇంతకుముందు మాట్లాడుతూ నా నియోజకవర్గం మక్తల్ మండలంలో, ఉట్కూరు మండలంలో జరిగినటువంటి 100కి డయల్ చేస్తే కూడా నిర్లక్ష్యం వలన ఒక ప్రాణం పోయిందనే ఒకమాట వారు చెప్పారు. అది పూర్తిగా అన్నాదమ్ముల భూమి పంచాయితీ. ఆ పంచాయితీ వారం నుండి జరుగుతూ వచ్చింది. పోలీస్ డిపార్టుమెంటుతో సహా అందరూ కలిసి చర్చలు జరిపి, సెటిల్‌మెంట్ చేశారు. కొట్టుకోవద్దని చెప్పిన తరువాత కూడా జరిగిన భూమి పంచాయతీకి సంబంధించిన సంఘటన అది. ప్రభుత్వానికి అందులో ఎలాంటి సంబంధం లేదు. అనవసరంగా ప్రభుత్వం మీద ఈ రకమైన నిందవేయ వద్దు అధ్యక్షా అని మీ ద్వారా మా సోదరీమణికి తెలియజేస్తా ఉన్నాను.

డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ (అచ్చంపేట):- ధన్యవాదాలు అధ్యక్షా, ఇప్పుడు సమయం రాత్రి 11 గంటలవుతున్నది. మనందరం కూడా ఈ సమయంలో ఈ అసెంబ్లీలో ఉన్నామంటే మనందరం ఆరోగ్యంగా ఉన్నట్లే అధ్యక్షా. ఆరోగ్యంగా లేకపోతే ఈపాటికి సగం మంది వెళ్లిపోయేవారు అధ్యక్షా. కాబట్టి ఇవ్వాళ ఆరోగ్య తెలంగాణ రాష్ట్రం కావాలంటే ప్రభుత్వాలు బాగా పనిచేయాలి. ఇవ్వాళ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నల్లమల ముద్దుబిడ్డ రేవంత్‌రెడ్డిగారు ఎడ్యుకేషను, హెల్త్‌కి అత్యంత ప్రాధాన్యత ఇస్తా ఉన్నారు. దానిలో భాగంగానే ఇవ్వాళ అన్ని చోట్ల కూడా ఇప్పటికే రెవ్యూ మీటింగులు కండక్ట్ చేస్తున్నారు. మరి ఆరోగ్యమే మహాభాగ్యము. Health is wealth. వైద్యో నారాయణో హరి అంటే డాక్టరు దేవుడితో సమానం అని దీని అర్థం అధ్యక్షా. మరి మన రాష్ట్రంలో ఈ వైద్య రంగంలో మూడు డిపార్టుమెంట్లు పనిచేస్తున్నాయి అధ్యక్షా. ఒకటి Director of Health. ఇది మండల స్థాయిలో అదే విధంగా గ్రామ స్థాయిలో పనిచేస్తుంది. మండల స్థాయిలో Primary Health Centers, అదే విధంగా గ్రామ స్థాయిలో సబ్ సెంటర్స్, పల్లె దవాఖానా లేదా బస్తీ దవాఖానా. రెండవది constituency levelలో తెలంగాణ వైద్య విధాన పరిషత్తు. దీని క్రింద కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, అదే విధంగా ఏరియా హాస్పిటల్స్, వీటి ద్వారా టెర్షరీ హెల్త్ మనం ప్రొవైడ్ చేస్తున్నాము. మూడవది టెర్షరీ సర్వీసెస్. అది డిఎంఈ, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్. అది మెయిన్‌గా మెడికల్ ఎడ్యుకేషన్, మెడికల్ కాలేజీలు మరియు నర్సింగ్ కాలేజీలు ఉంటాయి. అదే విధంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు కూడా దీని క్రింద ఉంటాయి అధ్యక్షా.

ముఖ్యంగా గత ప్రభుత్వంలో చేసిన నిర్వాకం వల్ల ఇవ్వాళ ఈ తెలంగాణ రాష్ట్రంలో చాలామంది ప్రజలు ఇబ్బంది పడతాఉన్నారు. చిన్న ఉదాహరణ చెబుతా అధ్యక్షా. 2022 డిసెంబర్ 20 వ తేదీనాడు సువర్ణ అనే అమ్మాయి వంకేశ్వర్ గ్రామంలో పిహెచ్‌సీకి ఉదయం 9 గంటలకు వస్తే, పురుటి నొప్పులతో, ఆ ఆసుపత్రికి రిఫర్ చేశారు అధ్యక్షా. పక్కనే ఉన్న ఆమ్రాబాద్ పిహెచ్‌సి, అక్కడ డాక్టరు, సిబ్బంది లేక, అక్కడ నుండి ఏరియా ఆసుపత్రి అచ్చంపేటకి రిఫర్ చేశారు.

అచ్చంపేట నుండి డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్ ఆర్ మెడికల్ కాలేజీ, జనరల్ ఆసుపత్రి అధ్యక్షా అది. అక్కడికి రిఫర్ చేశారు. అక్కడ కూడా సరైన వైద్యం అందక, within 24 hours లోపల ఆ అమ్మాయి చనిపోవడం జరిగింది. అది ఆమెకు మొదటి కాన్పు అధ్యక్షా. దానిని ప్రెగ్నెన్సీ ఇండ్యూసివ్ హైపర్ టెన్షన్ అంటారు. ఇది జరగడానికి కారణం ఏమిటంటే ఫెసిలిటీస్ లేకపోవడం. H.R. అంటే హ్యూమన్ రిసోర్సెస్, డాక్టర్స్ లేకపోవడం మరొక కారణం. ముఖ్యంగా ప్రైమరీ హెల్త్ సెంటర్ నుండి even Super Speciality Hospitals వరకు కూడా 50 శాతం స్టాఫ్ కూడా లేరు అధ్యక్షా. కాబట్టి దీనికి చిన్న ఎగ్జాంపుల్ చెబుతాను. ఇంతకుముందు మంత్రిగా పనిచేసిన గౌరవ హరీష్‌రావు గారు, మేము ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఐదు మెడికల్ కాలేజీలు పెట్టామని గొప్పగా చెప్పుకున్న హరీష్‌రావు గారికి, గత ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. నాగర్‌కర్నూల్ మెడికల్ కాలేజీ పెట్టారు అధ్యక్షా. కేవలం గొప్పలు చెప్పుకోవడం కోసం పెట్టారుగాని అక్కడ బిల్డింగు లేదు. అదే విధంగా స్టాఫ్ లేరు. ముఖ్యంగా గత కాంగ్రెస్ ప్రభుత్వంలో పెట్టినటువంటి కమ్యూనిటి హెల్త్ సెంటర్, fifty bedded hospital అధ్యక్షా. దాన్ని ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశారు. దానినే మెడికల్ కాలేజీ, జనరల్ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసి, 330 బెడ్లు మాత్రమే ఉన్నాయి ప్రస్తుతానికి. అప్పుడు జీ ప్లస్ వన్‌గా ఉన్న బిల్డింగ్‌ను ఇంకొక ఫ్లోర్ కన్‌స్ట్రక్ట్ చేసి, అసంపూర్తిగా ఉన్నప్పుడే దాన్ని మెడికల్ కాలేజీగా అనౌన్స్ చేసి, అక్కడ అరకొరగా వసతులు కల్పించి, దానికి మెడికల్ కాలేజీగా నామకరణం చేశారు అధ్యక్షా.

11.10 రా. అదే విధంగా 2023లో అచ్చంపేటలోని 100 పడకల ఏరియా హాస్పిటల్‌లో ఎన్నికల ముందు హరీష్‌రావుగారు ఎటువంటి వసతుల కల్పన లేకుండా, ఫర్నిచర్, ఎక్విప్‌మెంట్, కేడర్ స్ట్రెంగ్త్ లేకుండా కేవలం భవన నిర్మాణం జరిపి ఓపెన్ చేయించారు. విద్యా మరియు ఆరోగ్య రంగాలపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లింది. గవర్నమెంటు హాస్పిటల్‌కు ప్రజలందరూ నమ్మకంతో రావాలని ఒక మెగా సర్జికల్ క్యాంప్‌ను కండక్ట్ చేయడం వల్ల వచ్చిన నెలల లోపులో 772 సర్జరీలను చేయించాము. కాబట్టి, ఈ సభలో 17 మంది డాక్టర్లలో ఉస్మానియా మెడికల్ కాలేజీలో చదువుకున్నవారు 7 మంది ఉండగా, వీరిలో 4 సర్జన్స్, పీడియాట్రిక్స్, డెంటిస్ట్‌లున్నారు. ఈ విషయాన్ని ఎందుకు చెబుతున్నానంటే WHO వారి ప్రకారం హ్యూమన్ వెల్ బీయింగ్ అంటే ..మెంటల్లీ, ఫిజికల్లీ, సోషల్లీ, ఎకనామికల్లీ హ్యూమన్ స్ట్రాంగ్‌గా ఉన్నప్పుడే హెల్తీ హ్యూమన్ అంటాము కాబట్టి, వీటన్నింటిని ప్రొవైడ్ చేయాలంటె విటమిన్ ఎమ్ కావాలి. Lack of Vitamin-M leads to all types of diseases. Vitamin-M అంటే ఫైనాన్స్ అధ్యక్షా.

మన ప్రభుత్వం ఎక్కడెక్కడ, ఏ డిపార్ట్‌మెంట్‌లో దుబారా ఖర్చులు పెట్టకుండా చూడాలి. ప్రజలకు ఉపయోగకరమైన, ముఖ్యమైన డిపార్ట్‌మెంట్ ఆరోగ్య శాఖ. నేడు సామాన్య ప్రజానీకము కూడా ఆరోగ్యానికి, విద్యకు ఎక్కువగా డబ్బులను వెచ్చిస్తున్నారు. కాబట్టి, ఆ ప్రభుత్వానికి ఎన్ని రిమైండర్లు రాసినా..,

2015లో అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌ను ప్రారంభించి 2019కి పూర్తి చేశారు. కానీ 2023లో ప్రారంభించారు. 2021-23లో దీనికి క్యాడర్ స్ట్రెంగ్త్, ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్, అన్నింటికి మించి ఐసియూ కావాలని, క్యాజువాలిటీ, బ్లడ్ బ్యాంక్‌లు కావాలని అవి పేపర్లలోనే ఉన్నాయి కానీ, ఫంక్షనింగ్‌కు రాలేదు. వీటి గురించి రెండు సార్లు అక్కడ ఉన్నటువంటి జిల్లా కోఆర్డినేటర్ గారు కమిషనర్‌గారికి లేఖ రాయగా, ఆయన సెక్రటరీ టు గవర్నమెంటుకు రెండుసార్లు రిమైండర్స్ రాసినప్పటికీ ఎటువంటి ఉలుకు, పలుకు లేకుండా ఏ విధమైన సౌకర్యాలను కల్పించకుండా ఓపెన్ చేయడం అత్యంత శోచనీయము.

గత ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ఎక్కడ కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదు. ప్రైవేటు హాస్పిటల్స్‌కు డబ్బులు చెల్లించకుండా అరకొరగా నడిపి, దానిని తీసివేయాలని ఉన్నప్పటికీ, ప్రజల నుండి వ్యతిరేకత వస్తుందని నడిపించారు. దీనికి కేటాయించిన బడ్జెట్‌లో దాదాపు 30 -40 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. కేటాయించిన బడ్జెట్‌లో దాదాపు 25 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. అధ్యక్షా.

అదే విధంగా 2024-25 బడ్జెట్‌లో రూ. 11 వేల 4 వందల 68 కోట్లు కేటాయించి దానిలో దాదాపు రూ. 1065

కోట్లు రాజీవ్ ఆరోగ్య శ్రీ కి కేటాయించినందుకు రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కలిగినటువంటి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులను త్వరలోనే జారీ చేస్తారని చెప్పారు. అదే విధంగా దీని యొక్క పరిధిని రూ. 5 లక్షల నుండి 10లక్షలకు పెంచడమే కాకుండా, దీనిలో ఉన్న 1672 చికిత్సలలో 1377 చికిత్సలకు ప్యాకేజీ ధరలను 20 శాతం హైక్ చేయడం జరిగింది. కొత్తగా 163 వ్యాధుల పరిధిని పెంపును దీనిలో రూపొందించినందుకు వారికి ధన్యవాదాలు.

అదే విధంగా నా తరపున ఇంకొక మనవి ఏమిటంటే, 65 సంవత్సరాలు దాటిన చాలా మంది గ్రామీణ మహిళలకు మోకాళ్ల నొప్పుతో బాధపడుతూ, పనులు చేసుకోలేక కాళ్లు కిర్రూ కిర్రూ మంటున్నా పని చేసుకోలేక మూలనపడి రకరకాలుగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. TKR (Total Knee Replacement Surgery), THR (Total Hip Replacement Surgery) వీటిని చేర్చాలని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఒక్కప్పుడు ఉస్మానియా మెడికల్ ఇనిస్టిట్యూషన్ చాలా ప్రిస్టేజియస్ హాస్పిటల్. దీనిలోనే నేము కూడా చదువుకున్నాము. మేడమ్ క్రిస్టియానా కూడా ఇక్కడే చదువుకోవడం జరిగింది. ఉస్మానియా హాస్పిటల్ హెరిటేజ్ బిల్డింగ్ అని చెప్పి దానిని కూలగొట్టకుండా గత ప్రభుత్వం కుంటి సాకులు చెబుతూ, నిర్లక్ష్యం చేసింది. 2023లో గౌరవ గవర్నర్ గారు వెళ్లి మూడు భవనాల్లో జరగవలసిన చికిత్సలు, ఒకటే భవనంలోని జిహెచ్ఎంసి పెట్టర్‌లో జరుగుతున్నాయి, అదే విధంగా రోజూ వందల కొద్ది సర్జరీలు జరిగే స్థలం సరిపోక క్రింద నుండి డ్రైనేజీ నీరు ఉండడంతో దుర్గంధం వచ్చి పరిశుభ్రత లేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని కొత్త భవన నిర్మాణం జరగాలని ఇక్కడున్న డాక్టర్స్ తరపున నేను విజ్ఞప్తి చేస్తున్నాను. త్వరలోనే డెంటల్, అప్తమాలజీ, ఈఎన్‌టికి సంబంధించి కావలసిన వసతులను కల్పిస్తా మన్న గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అరకొర వసతులతో ఉన్నటువంటి మెడికల్ కళాశాలలు ఫర్నిచర్, ఎక్విప్‌మెంట్స్, క్యాడర్ స్ట్రెంగ్త్‌తోపాటు ఇతర వసతులు కల్పించాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో వారి పేరు చెప్పుకోవడం కోసం చాలా చోట్ల మెడికల్ కాలేజీలను శాంక్షన్ చేశారు కానీ, అవి పూర్తి స్థాయిలో లేవు. నాకు తెలిసిన సమాచారం ప్రకారం 6 నుండి 8 కాలేజీలకు IMC రిక్వైజ్ రావడం కూడా కష్టంగా ఉంది. ఎందుకు చెబుతున్నానంటే ఈరోజు నాగర్ కర్నూల్‌లో ఉన్నటువంటి జనరల్ హాస్పిటల్‌లో వాస్తవానికి 660 పడకలకు గానూ, 330 ఉన్నాయి మరియు చాలా వరకు క్యాడర్ స్ట్రెంగ్త్ లేదు, హాస్టల్స్, కొత్త భవనాల నిర్మాణాలు కూడా ఇప్పటి వరకు ప్రారంభించలేదు. ఇక్కడే కాకుండా వనపర్తి, గద్వాల్, నారాయణ పేటలలో పూర్తి స్థాయిలో మెడికల్ కాలేజీలు లేవు. అంతేకాకుండా ముఖ్యంగా డాక్టర్స్ కొరత ఎక్కువగా ఉంది. డాక్టర్సులో గైనకాలజిస్టుల కొరత, నర్సులు కొరతగా ఉన్నారు. ప్రతి 100 పడకల హాస్పిటల్‌కు ఒక కాలేజీ ఆఫ్ నర్సింగ్/స్కూల్ ఆఫ్ నర్సింగ్‌ను ఈ ప్రభుత్వం వెంటనే శాంక్షన్ చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇవి వస్తే అక్కడ ఉన్న నర్సుల కొరత తీరుతుంది. ట్రైనింగ్ విద్యార్థులకు ప్రభుత్వ జాబ్ వచ్చినా రాకపోయినా ఇది ప్రొఫెషనల్ కోర్సు కాబట్టి, ప్రతి నియోజక వర్గానికి కాలేజీ ఆఫ్ నర్సింగ్‌లను ఇవ్వాలని కోరుతున్నాము.

ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తులో 619 గైనిక్ పోస్టులకు కేవలం 353 మంది ఉన్నారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్తులో 4030 మంది స్పెషలిస్టులు పని చేయవలసి ఉండగా, కేవలం 1371 మంది మాత్రమే ఉన్నారు. ఈ విధంగా డాక్టర్లే కాకుండా టీచింగ్, నాన్ టీచింగ్, మెడికల్, ప్యారా మెడికల్ కళాశాలల్లో ఖాళీలు ఎక్కువగా ఉండడానికి గత ప్రభుత్వం భర్తీ చేయలేదు. ఉన్నవారిలో ఎక్కువ మంది కాంట్రాక్ట్ బేసులోనే కొనసాగుతున్నారు. డాక్టర్లు మారుమూల ప్రాంతాలకు రావాలంటే అక్కడ సరైన వసతులు లేకపోవడం వల్ల భయపడుతున్నారు. రూరల్ ఏరియాల్లో పని చేస్తున్నవారికి క్వార్టర్స్, స్పెషల్ ఇన్‌సెంటివ్స్, పారామెడికల్ స్టాఫ్‌ను

అందించాలని కోరుతున్నాను. కాబట్టి ఆవిధంగా నియమిస్తే తప్ప అందుబాటులో ఉండరు అధ్యక్షా. గత పది సంవత్సరాలలో ఒక్కసారి కూడా డాక్టర్స్ పోస్టులను భర్తీ చేయలేదు. మొన్ననే మన గౌరవ ముఖ్యమంత్రిగారు దాదాపు 5000 నర్సు పోస్టులను భర్తీ చేయడం జరిగినప్పటికీ ఇంకా చాలా ఖాళీలున్నాయి.

11.20 రా. కాబట్టి, రిక్రూట్‌మెంట్ చేస్తే, డాక్టర్స్ అందుబాటులో ఉంటారు. గత పది సంవత్సరాల్లో ఒక్క డాక్టర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. మొన్ననే మన గౌరవ ముఖ్యమంత్రి గారు దాదాపు 5 వేల పైచిలుకు నర్సు పోస్టులను ఫిలప్ చేయడం జరిగింది. అయినప్పటికీ, చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికే సమయం 11.30 నిమిషాలు అయ్యింది. నేను ఎక్కువగా మాట్లాడను. 20 వేల మంది జనాభాకి ఒక పిహెచ్‌సి ఉండాలి. చాలా చోట్ల పిహెచ్‌సిల అవసరం ఉంది. ప్రస్తుతం ఇప్పుడున్న సంఖ్య 1750 కేంద్రాలు ఉండాల్సి ఉండగా, కేవలం 885 మాత్రమే ఉన్నాయి. మెడికల్ కళాశాలలు ఎన్ని పెట్టినా ఉపయోగం లేదు. దీనిలో క్యాడర్ స్ట్రెంగ్త్ ముఖ్యమైనది. ఇందులో స్టాఫ్ సరిగ్గా లేకపోతే, మనం ఏం చేసినా, ఎన్ని బిల్డింగులు కట్టినా ఉపయోగం ఉండదు. అదేవిధంగా గతంలో 20 వేల మంది జనాభాకి ఒక పిహెచ్‌సి ఉండేది. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 108, 104, 102 వంటి అంబులెన్సులు పనిచేస్తుండేవి. వీరి ప్రభుత్వం రాగానే 104ను రద్దు చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో టీచింగ్, జనరల్ ఆసుపత్రుల్లో, వైద్య విధాన ఆసుపత్రుల్లో పనిచేస్తున్నటువంటి పేషెంట్‌కి శానిటేషన్ సెక్యూరిటీ గార్డులకు ప్రభుత్వ పరంగా రూ. 15,600/- కాంట్రాక్ట్ పద్ధతిలో వచ్చిన ఉద్యోగులకు ఇవ్వాల్సి ఉండగా, ఆ ఏజన్సీలు కేవలం రూ. 11,000/- మాత్రమే ఇస్తున్నారు. అదేవిధంగా 108 ఎమర్జెన్సీ అంబులెన్సులో పనిచేస్తున్నటువంటి స్టాఫ్‌కు వేతనాలు పెంచాల్సిన అవసరం ఉంది. ఇంతేకాకుండా ఇంకొక రిక్వెస్టు ఏమిటంటే, మాది నల్లమల్ల ప్రాంతం. నల్లమల్ల అడవిని గురించి తెలియని వాళ్ళు, వినని వాళ్ళు ఉండరు. ఐటిడిఏ పరిధిలో ఉన్న కోయ, చెంచు, గోండు వీరందరూ కూడా పిటిజి (ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూపు) క్రిందకు వస్తారు. గత వైఎస్ఆర్ గారి ప్రభుత్వంలో ఐటిడిఏ పరిధిలో ఉన్న వారికి స్పెషల్ అంబులెన్స్‌లు, స్పెషల్ వార్డులు ఉండేవి. వారికి స్పెషల్‌గా కార్పొరేట్ ట్రీట్‌మెంట్ అందించిన ఘనత గత ప్రభుత్వానికి దక్కింది. అన్నింటికి మించి screening ఏమిటంటే, ఈ మధ్య the Government of India 'Sickle Cell Anemia, Neoplastic Anemia' screening టెస్టులు చేస్తున్నారు. మొన్న నేను ఒక Magazineలో చదివాను. In recent Advances of Medical Sciences MagazineÌZ Sickle Cell Anemia, screening tests ఈ దేశంలో దాదాపు 60 వేల మంది గుర్తింపబడ్డారు. అదేవిధంగా మెగాలో బ్లాస్టిక్ ఎనిమియా.., ఇవే కాకుండా కార్సినోమా సర్వైకల్ కేన్సర్‌ను పాపిలోమా స్మియర్ టెస్ట్ ద్వారా, బ్రెస్ట్ కేన్సర్/కార్సినోమాను ఎఫ్.ఎన్.ఏ.సి. or మమోగ్రామ్ ద్వారా డిటెక్ట్ చేయవచ్చు. వీటిని కూడా మన ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నాను. అన్నింటికి మించి బస్తీ దవాఖానాలను చాలాచోట్ల ఏజెన్సీ ప్రాంతాల్లో, రిమోట్ ఏరియాల్లో 5 వేల మంది జనాభాకి ఒక బస్తీ దవాఖానాలను పూర్తి స్థాయిలో పెట్టాలని, అదేవిధంగా బ్లడ్ బ్యాంకులను పునరుద్ధరణ చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. ప్రతి వంద బెడ్ల ఏరియా ఆసుపత్రిలో ఐసియు శాంక్షన్ చేసి ఒక Ventilator support, Central Oxygen, Multi-para monitors and Stretchers పెట్టాలని కోరుతున్నాను. అలాగే, కొన్ని డయాలసిస్ సెంటర్లు పనిచేయడం లేదు. గత ప్రభుత్వంలో పెట్టారు. కానీ, ఎక్కడా కూడా సక్రమంగా పనిచేయడం లేదు. వాటిని వర్కింగ్ కండిషన్‌లోకి తీసుకురావాలని, వ్యాక్సినేషన్లు వంటి వాటిని కూడా పునరుద్ధరణ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- వంశీ కృష్ణ గారూ, ముగించండి.

డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ:-ఒక్కటే నిమిషం అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రానికి నల్లమల ప్రాంతం ఒక ఊటి వంటి ప్రాంతం. దీనిలో చాలా వరకు లింగమయ స్వాములు.., టూరిజం హబ్ డెవలప్‌మెంట్ చేయడానికి

అనువైనటువంటి నల్లమల అడవిని మన ప్రభుత్వం టూరిజం హబ్ చేయాలని కోరుతూ, అందులో ఉమా మహేశ్వరం టెంపుల్ శ్రీశైలం ఉత్తర ద్వారం. దీనిని అభివృద్ధి చేస్తే.., మొన్ననే మా ఇద్దరు మంత్రులు 12 మంది ఎమ్మెల్యేలం వెళ్ళాము. అదేవిధంగా ప్రతాపరుద్రుడి కోట 11 శతాబ్దంలో కట్టబడింది. గుత్తి మల్లయ్య శివాలయం, ధవళేశ్వరం, బోరాపుర్ టెంపుల్, అక్కడ కదిలి వనం చాలా అందమైన ప్రదేశం. దీనికి ఒక ప్రత్యేకత ఉన్నది. భ్రమరాంబ దేవి కర్ణాటక ఆడపడుచు. అదేవిధంగా మల్లెల తీర్థం, అక్కమాదేవి గుహలు ఆక్టోపస్ వ్యూ, అదేవిధంగా మద్ది మడుగు దేవాలయం, కొండగండి, రాయలగండి, నర్సింహుల వాగు, గున్న పెంట, అంతర్‌గంగ ఈ విధంగా 15 ప్రాంతాలున్నాయి. దయచేసి ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అక్కడ ఎక్కువ ఆదివాసులుంటారు. వీటన్నింటిని టూరిజం హబ్‌గా డెవలప్ చేయాలని తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఇప్పటికే సమయం 11.30 గంటలు అయినప్పటికీ సభను కొనసాగిస్తున్నామంటే మనందరం కూడా ఆరోగ్యంగా ఉన్నట్లే అధ్యక్షా. చివరగా ఒక్కటే..,(మైక్ కట్ చేయడం జరిగింది.)

మిస్టర్ స్పీకర్:- ఇంతకుముందు మేడం 15 నిమిషాలకు బదులు గంటసేపు మాట్లాడింది. వంశీ కృష్ణ గారూ, త్వరగా ముగించండి.

డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ:- అధ్యక్షా, నేను ఇంతకు ముందు చెప్పినట్లు, క్యాడర్ స్ట్రెంగ్త్‌ను వెంటనే రిక్రూట్ చేసి, ఆసుపత్రుల్లో సామాన్య మానవుడు ప్రభుత్వ ఆసుపత్రికెళ్ళి చికిత్స చేయించుకునే విధంగా ఉండాలి. అంతేకాకుండా ఇక్కడున్న ఎమ్మెల్యేలకు రిక్వెస్టు చేస్తున్నాను. జ్వరం గానీ, తలనొప్పి గానీ వస్తే, నిమ్స్ ఆసుపత్రికి వెళ్ళకుండా, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు వెళ్ళి చికిత్స చేయించుకునే విధంగా దయచేసి తమరి తరపున ఇక్కడున్న గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరికైన చిన్న చిన్న సమస్యలు వస్తే, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు (సిర్పూర్):- అధ్యక్షా, వైద్య వృత్తి నుండి రాజకీయాల్లోకి వచ్చి శాసన సభ్యునిగా ఎన్నికై, మెడికల్ అండ్ హెల్త్ పద్దు మీద మాట్లాడేందుకు అవకాశం కల్పించిన అధ్యక్షుల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈనాడు పద్దుపై చర్చను ప్రారంభిస్తూ, ఒక్కసారి వేదాలు, ఉపనిషత్తులు వైద్య వృత్తి గురించి, వైద్య సేవ గురించి ఏమేమి అన్నాయో ఒకసారి తెలుసుకుందాము. 'శరీరే జర్జరే భూతే, వ్యాధిగ్రస్తే కళేబరే, ఔషధం జాహ్నవితోయం వైద్యో నారాయణో హరిః'... వైద్యుడిని సాక్షాత్తు శ్రీమన్నారాయణుడి అంశ అయిన ధన్వంతరితో పోల్చిన సందర్భాన్ని మనం చూశాం. 'మానవ సేవను మనం మాధవ సేవ'గా భావిస్తూ, వచ్చిన సనాతన భరత భూమి గురించి కూడా మనకు తెలుసు. ఇవాళ నేను ఒక్కటే విషయం గురించి ప్రత్యేకించి నేను అన్ని పద్దుల్లోకి పబ్లిక్ గురించి మాట్లాడను. వైద్య విధాన పరిషత్తు గురించి మాట్లాడను కానీ, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ క్రింద మెడికల్ కాలేజీలు ఇబ్బడి ముబ్బడిగా ఇచ్చాము. Inadequate faculty ఉంది. Inadequate teaching faculty as well as non-teaching faculty is also there. దీని గురించి ఒక్క అంశాన్నే టచ్ చేస్తాను. అది కూడా గవర్నమెంట్ మెడికల్ కాలేజీ గురించే, ప్రైవేట్ వాటి గురించి మాట్లాడాల్సిన అవసరమే మనకు లేదు. అయితే, గతంలో లోక్‌సభలో ఇచ్చిన సమాచారం ప్రకారం ఒక లక్ష పాపులేషన్‌కి తెలంగాణ రాష్ట్రంలో 22 ఎంబిబిఎస్ సీట్లున్నాయి. 26 ప్రభుత్వ మెడికల్ కళాశాలలున్నాయి. ఈ సంవత్సరం ఇంకా 8 మెడికల్ కళాశాలలు వస్తున్నాయి. ఇంకో రెండు administrative sanction stageలో ఉన్నాయి. ఇప్పటికే కొడంగల్, వికారాబాద్ వచ్చే సంవత్సరం, ఈ సంవత్సరం 8, ఇప్పటికీ 26 వర్కింగ్ స్టేజ్‌లో ఉన్నది. గత ప్రభుత్వం ఇప్పుడున్న ప్రభుత్వం వైట్ కోట్ రివల్యూషన్ తీసుకురావడానికి బాగా ప్రయత్నం చేసింది. దానిలో చాలా వరకు సమస్యలు ఎక్కడ వచ్చాయంటే, ప్రభుత్వ కళాశాలలో 3,690 ఎంబిబిఎస్ సీట్లు, 1144 పిజీ సీట్లు, 104 సూపర్ స్పెషాలిటీ సీట్లున్నాయి. అసలు సమస్య ఎక్కడ వచ్చిందంటే, పూర్తిగా faculty shortage

వలన సమస్య వచ్చింది. మెడికల్ కాలేజీ well trained doctors ను ప్రొడ్యూస్ చేస్తే పర్వాలేదు. కానీ, ill trained doctors ను ప్రొడ్యూస్ చేస్తే సమాజానికి చాలా ప్రమాదకరం. దీనిని మనందరం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ప్రతి మెడికల్ కళాశాలను ఉస్మానియా, గాంధీ మెడికల్ కళాశాలలుగా చేయాలని అడగట్లేదు. అది సాధ్యం కాదు. ఎందుకంటే, వందేళ్ళ వ్యవస్థ. రాత్రికి రాత్రే గాంధీ ఆసుపత్రి కట్టాలంటే అది సాధ్యం కూడా కాదు.

11.30 రా. కానీ, బేసిక్ మినిమం ఫెసిలిటీస్ ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. డా. రాజశేఖర్ రెడ్డి గారు వైద్య వృత్తి నుంచి రాజకీయాల్లోకి వచ్చానని ఎప్పుడూ చెప్పే వారని చాలా సందర్భాల్లో నేను విన్నాను.

మెడికల్ కాలేజీల వల్ల ఎంఎంబిఎస్ సీట్ల కన్నా మారుమూల ప్రాంతాల్లో వైద్య సేవలు మెరుగుపడడానికి అవకాశం ఉంటుందని చెప్పేవారు. దానికి మేము కట్టుబడి ఉన్నాము, ఇచ్చాము. చాలా వరకు మెడికల్ కాలేజీలు వచ్చాయి. కానీ, ప్రాబ్లమ్ ఎక్కడ వచ్చిందంటే, ఈ రోజు ఎంత దారుణం అంటే మొన్న 2023వ సంవత్సరం మే నెలలో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ల కోసం రిక్రూట్‌మెంట్ జరిగింది. కేవలం రెండు డిపార్టుమెంట్‌ల్లో మాత్రమే రిక్రూట్ చేయగలిగాము. అది కూడా మెడికల్ అంకాలజీలో ఒక్కసీటు ఉంది కాబట్టి ఒక డాక్టర్‌ను రిక్రూట్ చేస్కోగలిగాము, రేడియో అంకాలజీలో 5 మంది అవసరముంటే ఒకటి చేసుకోగలిగాము. అబ్‌స్ట్రెట్రిక్స్ అండ్ గైనకాలజీకి సంబంధించి స్త్రీ వైద్య నిపుణులైతే చాలా ఖాళీలు ఉన్నాయి. ప్రాబ్లమ్ ఎక్కడ వస్తుందంటే రేడియాలజీ వంటి సబ్జెక్టులో నిష్ణాతులైన డాక్టర్లు ప్రభుత్వ సర్వీసెస్‌కు రావడానికి కూడా ఇష్టపడడం లేదు. ఒక వైపు ప్రభుత్వ సర్వీస్‌లో ఉండడం స్ట్రెస్‌ఫుల్ జాబైతే తరువాత పోస్టింగ్ కూడా చాలా దూర ప్రాంతాలకు ఇవ్వడం చాలా ఇబ్బంది పెడుతోంది.

రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ ఆఫ్ డాక్టర్సు జరగడం లేదు. ఈ సంవత్సరం ఎనిమిది మెడికల్ కాలేజీలు ఇచ్చారు. వాళ్ళను కాంట్రాక్ట్ బేసిస్‌లో అపాయింట్ చేసుకొవాల్సిన పరిస్థితి ఉన్నది. ఇక్కడ వాళ్ళను అక్కడ, అక్కడ వాళ్ళను ఇక్కడ అడ్జస్ట్ చేయాలి. 'నేషనల్ మెడికల్ కౌన్సిల్' నుంచి ఇన్స్‌పెక్షన్‌కు వచ్చినప్పుడల్ల ఇక్కడ వాళ్ళను అక్కడ, అక్కడ వాళ్ళను ఇక్కడ చూపించాల్సిన పరిస్థితి ఉంది. పరిస్థితి ఇంత దారుణంగా తయారైంది. మా ట్రైబల్ ఏరియా గిరిజన జిల్లాలో ఎంత దారుణమంటే వాళ్ళందరికి ఇన్సెంటీవ్ ఇవ్వంది ఇక్కడకు వచ్చి పని చేసే పరిస్థితే లేదు. Peripheral Medical College Allowance అని గతంలో ఒక ప్రతిపాదన ఉంది. అది నాకు తెలిసి అమలు చేయలేక పోయాము. చాలా వరకు ఈ సిస్టం అంతా ఒపేక్ సిస్టంలా తయారై ఇబ్బంది పెడుతుంది కాబట్టి తప్పకుండా మనం ఈ విషయంలో ఆలోచన చేయాలి.

ఈ సంవత్సరం 50 సీట్ల మెడికల్ కాలేజీలు 8 తీసుకొచ్చాము. దానికి ఫ్యాకల్టీ 14మంది ప్రొఫెసర్లు, 25 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 20 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు కావాలి. మొత్తం 59 మంది కావాలి. 100 సీట్లకు 80 మంది, 150 సీట్లకు 114 మంది కావాలి. మా కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా గురించి చెబుతాను. ఎందుకంటే వేరే వాటి గురించి చెప్పడం కన్న అత్యంత మారుమూల వెనుకబడిన ప్రాంతం మాదే కాబట్టి మా మెడికల్ కాలేజీలో ప్రిన్సిపల్, సూపరింటెండెంట్, ఒక్క డిపార్టుమెంట్‌కు కూడా హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్, ఒక్క అసోసియేట్ ప్రొఫెసర్ ఎవరూ కూడా లేరు. మొదటి సంవత్సరం విద్యార్థులు ఉన్నారు కాబట్టి ఒక అనాటమీ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఒక బయో కెమిస్ట్రీ, ఒక ఫిజియాలజీ ఈ మూడు పోస్టులు కాలేజీలో మరియు హాస్పటల్‌లో ఉన్నారు. మొత్తం 85 మంది ఉండాల్సిన చోట 6 మంది ఉన్నారు. నేను కేవలం టీచింగ్ ఫ్యాకల్టీ గురించి చెబుతున్నాను, నాన్ టీచింగ్ ఫ్యాకల్టీ గురించి చెప్పడం లేదు. కాబట్టి ఈ విషయంలో మనం ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అధ్యక్షా, సబ్ స్టాండర్డ్ ఇంజనీర్స్‌ను మనం ప్రొడ్యూస్ చేస్తే వాళ్ళకు ఎంప్లాయిమెంట్ దొరకక పోవచ్చు. కానీ సబ్

స్టాండర్డ్ డాక్టర్స్‌ను మనం ప్రొడ్యూస్ చేస్తే..., కాబట్టి తప్పకుండా మనం ఆలోచన చేయాలి, బ్యాలెన్స్డ్ అప్రోచ్ అవసరం. ఎందుకంటే డాక్టర్స్ అందుబాటులో ఉన్నారు కానీ వారు ప్రైవేట్ సెక్టార్‌లో పని చేయడానికి ఇష్టపడుతున్నారు కానీ, ప్రభుత్వ సర్వీస్‌లో పని చేయడానికి ఇష్టపడడం లేదు. దానికి చాలా కారణాలు కూడా ఉన్నాయి. వాటి మీద అధ్యయనం చేయాల్సిన అవసరమున్నది. సభలో దాదాపు 17 మంది డాక్టర్లమున్నాం. తప్పకుండా మంత్రి గారికి మేము సహకరిస్తాం. మనం ఒక వర్కింగ్ గ్రూప్‌లా ఏర్పడి తప్పకుండా ఈ సమస్యకు పరిష్కారం చూడాల్సిన బాధ్యత మన మీద ఉన్నది. మనందరం ఒక్కసారి కూర్చుందాం. ఫార్మల్ అయితే ఏంటి, ఇన్‌ఫార్మలే అయితే ఏంటిమనం కూర్చుందాం . కాబట్టి తప్పకుండా ఈ విషయంలో ఆలోచన చేయాలి.

Delay in salary disbursement.. జీతాలు ఆలస్యం కావడం వల్ల ముఖ్యంగా కాంట్రాక్ట్ డాక్టర్లకు చాలా ఇబ్బంది అవుతుంది. మా పెంచికల్‌పేట ఒక మారుమూల గిరిజన మండలం. కాగజ్‌నగర్‌కు ఒక 45 కి.మీ. దూరంలో ఉంటుంది. ఒక అమ్మాయి అక్కడ కాంట్రాక్ట్ మెడికల్ ఆఫీసర్‌లా పని చేస్తోంది. ఆమె వారం రోజుల నుంచి ఆసుపత్రికి రావడం లేదని నేను ఆమెకు వారం రోజుల క్రితం ఫోను చేశాను. నాకు కంప్లెయింట్ వచ్చింది. ఆమె కాంట్రాక్ట్ మెడికల్ ఆఫీసర్‌గా రిక్రూట్ అయి 10 నెలలు అయింది. ఆమెకు ఒక్క రూపాయి జీతం కూడా రాలేదు. ఆమెను ఎందుకు రావడం లేదని అడిగితే నేను ఈ జాబులో జాయిన్ అయి 10 నెలలు అయింది, నాకు రావడానికి, పోవడానికి దారి ఖర్చులకు ఇబ్బంది అవుతోందని చెప్పింది. అటువంటి పరిస్థితి ఉన్నది. ఈ వ్యవస్థ ఎందుకు ఇలా తయారు అయిందనేది మనం ఆలోచించాల్సిన అవసరమున్నది. కారణమేమైనా కావచ్చు కానీ, నేను శాసన సభ్యున్ని కాక ముందు చాలా ఆశావాదిని. ఈ ఎనిమిది నెలల్లో నిరాశావాదిగా మారాను. ఎందుకంటే, గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో నిధులు లేక చిన్న చిన్న అంశాలను కూడా మేము పరిష్కరించలేని పరిస్థితి ఉన్నది. ఈ రోజు 119 నియోజకవర్గాల్లో మా సిర్పూర్ నియోజక వర్గం అత్యంత వెనకబడిన ప్రాంతం. ఆ విషయం మంత్రిగారికి కూడా తెలుసు. మంత్రి గారు మా ఊరి అల్లుడే. మంత్రి గారి బంధువులు చాలా మంది మా దగ్గర ఉన్నారు. కాబట్టి వెనకబడ్డాం, వెనకబడ్డాం అని అనేకన్న మేము వెనకవేయబడ్డాం అంటే బాగుంటుందేమో! Deliberately we have been put backward. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మాకు జరిగిన అన్యాయం ఇంకెవ్వరికి జరగలేదు. కాళేశ్వరం పేరిట మా నీళ్ళు మాకు కాకుండా పోయాయి. మాకు ఉద్యోగాలు రాలేదు. మాకు నిధులు రాలేదు. పూర్తిగా అన్యాయం జరిగింది. మా నియోజక వర్గంలో ఒక వైపు పెన్‌గంగా నది, ఇంకొక వైపు వార్ధానది, ప్రాణహిత, క్రిందకు పోతే గోదావరి, ఇటు పెద్దవాగు, ఎర్ర వాగు, ఎటు చూసినా నీళ్ళే ఉన్నా చుక్క నీరు గొంతు తడపదు, ఒక్క ఎకరం భూమి తడపదు. కారణమేమిటంటే గత ప్రభుత్వాలు ఎన్నడు కూడా మమ్మల్ని పట్టించుకోలేదు. ఉమ్మడి రాష్ట్రంలో కొంత అభివృద్ధి చేసుకున్నాము. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మాకు తీరని అన్యాయం జరిగింది. ఘంటాపథంగా with proof I can put it on the paper. కాబట్టి దీన్ని సరిచేయాల్సిన అవసరం ఇప్పటి ప్రభుత్వానికి తప్పకుండా ఉన్నది.

అధ్యక్షా, అయితే గర్భిణిస్త్రీలకు ఎంత ఇబ్బంది అంటే.. మొన్న ప్రాణహిత నదికి వరదలు వచ్చినప్పుడు వాగులు, వంకలు పొంగిపొర్లుతుంటే బ్రిడ్జిలు కొట్టుకుపోయి రోడ్లు పాడైతే గర్భిణిస్త్రీలు దారిలో ప్రసవించిన తీరు, చనిపోయిన సందర్భం ఉన్నది. మొన్నటి వరకు ఆసిఫాబాద్‌లో 'సి-సెక్షన్' డెలివరీ కాలేదు. మేము పట్టుబట్టి అక్కడ చేపించాము. లేకపోతే మంచిర్యాల పోవాలి. మా బెజ్జూరు నుంచి మంచిర్యాల పోవాలంటే 150 కిమీ.లు ఉంటుంది. కాబట్టి దీనిని సరిచేయాల్సిన అవసరమున్నది. 90 శాతం మంది డాక్టర్లు వృత్తికి కమిట్‌మెంట్‌తో పని చేస్తారు. దీనిలో కూడా 10శాతం ప్రాబ్లమ్స్ ఉన్నాయి. కాబట్టి వాటిని పెద్దగా భూతద్దంలో చూపించాల్సిన అవసరం లేదు. తప్పకుండా ఈ విషయాల మీద మనందరం తప్పకుండా ఆలోచన చేయాల్సిన అవసరమున్నది. వెనకబడ్డ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇతోధికంగా నిధులు కేటాయించాలి.

Nizam's Institute of Medical Sciences లో 37 డిపార్టుమెంట్లు, 1639 బెడ్లు, డైలీ 3,500 ఓపీలు ఉన్నాయి. వాళ్ళకు చాలా బర్డెన్ ఉన్నది. Nizam's is also on the verge of collapse. వాళ్ళకు చాలా ఇబ్బంది ఉంది. మార్చి నెలలో నేను మా గ్రాండ్ మదర్‌ను నిమ్స్‌లో అడ్మిట్ చేశాను. నేను ఒక నెల రోజులు అక్కడ ఉన్నాను. కాబట్టి అక్కడ కూడా పరిస్థితి తీసికట్టుగా తయారైంది. నిమ్స్‌కు కూడా అన్ని విధాల తోడ్పాటును అందించాల్సిన అవసరం ప్రభుత్వం మీద ఉన్నది. టిమ్స్ (Telangana Institute of Medical Sciences) ఒకటి పూర్తైంది కానీ I don't think Government is optimally utilising it. దాని తరువాత ఇంకా మూడు టిమ్స్ ప్రపోజ్ చేశారు. అవి కూడా ఇంకా పూర్తి కాలేదు. ఆరోగ్య శ్రీ క్రింద పేమెంట్లకు కొంత ఇబ్బంది ఉంది. ఇప్పుడైతే it is merged with Ayushman Bharat.

11.40 రా. ఆయుష్మాన్ భారత్ తర్వాత ఈమధ్య కొంచెం మెరుగుపడినట్లుగా కనిపిస్తుంది. కానీ reimbursement of Medical Bills of Employees .. అది కొద్దిగా ప్రాబ్లమేటిక్‌గా ఉన్నది. ఆ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇప్పుడే డాక్టర్ వంశీకృష్ణగారు చెప్పినట్లు ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా ప్రభుత్వ ఆసుపత్రులకు పోయే పరిస్థితి ఉందా లేదా అని ఒకసారి గుండె మీద చేయి వేసుకొని ఆలోచన చేయాలి. Robust health care sector కావాల్సిన అవసరం ఉన్నది. ప్రైవేటు సెక్టార్‌లో ఇంత ఇబ్బడిముబ్బడిగా hospitals proliferate కావడానికి కారణం ఏమంటే మనం పబ్లిక్ సెక్టార్‌లో స్పెండింగ్ సరిగా లేకపోవడం, పబ్లిక్ సెక్టార్‌లో హాస్పిటల్స్ సరిగా లేకపోవడం. పబ్లిక్ సెక్టార్ హాస్పిటల్స్ మంచిగ పని చేస్తే ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే వాళ్లు తగ్గుతారు. వాళ్ల మన్మానీ కూడా, వాళ్ళ గొంతెమ్మ ఛార్జీలు ఏవైతే ఉంటాయో వాటిని కూడా కట్టడి చేసిన వాళ్లమవుతాము. ఇక్కడ మనకు సరైన సౌకర్యాలు లేకుండా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లవద్దంటే అది కుదరని పని కాబట్టి తప్పకుండా డబ్బుకన్నా ఒక కమిట్‌మెంట్,ఒక దూరాలోచన మనం చేయాల్సిన అవసరం ఉన్నది. డాక్టర్లు, ఆసుపత్రికి కావాల్సిన మౌలికవసతులు కూడా చాలా ముఖ్యమైనవి కాబట్టి వాటి మీద కూడా ఆలోచన చేయాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Similarly, spending on the health is also a cause for the concern. 2023-24లో total expenditure spent was 4.5%. 2024 - 25లో 4.6%, మన ప్రపోజ్డ్ బడ్జెట్‌లో just 0.01% మాత్రమే ఉన్నది. National average is 6.2%. అంటే all over India లో ఉన్న అన్ని రాష్ట్రాలు కలిసి spending ఎంత చేస్తాయంటే 6.2% of their total expenditure. అంటే వాటికంటే మనం తక్కువనే ఉన్నాము. National health policy recommendations ఏమున్నాయంటే 8% of the total expenditure should go for Health. ఈ విధంగా 3.5% increased spending అవసరం ఉంది. తప్పకుండా ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేస్తుందనే విశ్వాసం నాకున్నది.

విపక్షలేని, based attitude లేని, పక్షపాతధోరణి లేని ఒక వ్యవస్థ తయారు కావాలని మేము కోరుకున్నాము. మేము విపక్షానికి చెందిన ఎమ్మెల్యేలము కానీ ప్రభుత్వానికి సహకరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాము. కనీసం మాకు సిడిపి ఫండ్స్ కూడా ఇవ్వలేదు. ఇటీవల కాగజ్‌నగర్‌లోని సిహెచ్‌సికి జనరేటర్ కోసం పది లక్షల రూపాయలు అవసరం పడింది. వాళ్ల పాత జనరేటర్ పాడయింది. మా దగ్గర ఒక్క రూపాయి కూడా నిధులు లేవు. ఎవరిని అడగాలో తెలియని పరిస్థితి. ఈ విషయంలో ప్రభుత్వం తప్పకుండా ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను. మేము చాలా వెనుకబడి ఉన్నాము. ప్రభుత్వ సహకారం లేనిది ముందుకుపోయే పరిస్థితి ఉండదు కాబట్టి తప్పకుండా ఈ విషయంలో ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. పూర్తి చేసేముందు నాకు ఒక విషయం చెప్పాలనిపిస్తుంది. రుద్రవీణ సినిమాలోని ఒక పాట గుర్తు వచ్చింది. ఎందుకు ఈ విషయం చెబుతున్నానంటే it will aptly suit to our backward areas. అందులో ఒక పాట ఉంది. తరలిరాద తనే వసంతం, తన దరికిరాని మనాల

కోసం, గగనాలదాక అలసాగకుంటే మేఘాల రాగం ఇల చేరుకోదా , తరలిరాద తనే వసంతం తన దరికి రాని వనాల కోసం.. మా నియోజకవర్గం లాగానే శ్రీధర్‌గారి మంథని నియోజకవర్గం ఉంటుంది. ఒక peripheryలో అటవీ ప్రాంతం ఉంటుంది. మనము వసంతం కేవలం గ్రామాలల్లోకే వస్తుందని అనుకుంటాము. కానీ ప్రకృతి నియమం, సహజనీయమైన సూత్రమేమంటే వసంతం గ్రామానికి వస్తుంది. తన దరికి రాని వనాల కోసం అంటే దగ్గరికి రాని వనాల కోసం కూడా వసంతం పూయాలి. వెనుకబడిన ప్రాంతాలలో కూడా వసంతం పూయాలంటే ప్రభుత్వం సహకరించాలి. మాకు కూడా ఇతోధికంగా నిధులు కేటాయించాలని మనస్ఫూర్తిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. కల్వకుంట్ల సంజయ్ (కోరుట్ల):- అధ్యక్షా, better late than never .. said by elders. నేను అపోజిషన్ పార్టీలో ఎమ్మెల్యేగా అయినప్పుడు నాకు చాలా మంది నీకు విమర్శించే అవకాశం బాగా ఉంటుంది, నువ్వు ప్రభుత్వం మీద బాగా విమర్శలు చేయాలని చెప్పారు. నేను మాత్రం నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తాను కానీ విమర్శలు చేయను. ఎందుకంటే ట్రెజరీ బెంచీల నుంచే ఎక్కువగా విమర్శలు వస్తున్నాయి. కన్‌స్ట్రక్టివ్ అడ్వైజ్‌లు ఏమీ రావడం లేదనే బాధతో పొద్దున నుంచి ఇక్కడే కూర్చొని అలసిపోయాను. ఎందుకు అలసిపోయానేది కూడా మీకు చెబుతాను. సభ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు గత ప్రభుత్వం, గత ప్రభుత్వమని పదేపదే చెబుతున్నారు. It is something called manifestation. మనం అదే పదం వాడితే ఆ పదం మనకు అవుతుంది. నేను మీఅందరి మంచి కోరేవాడిని. దయచేసి ఆ గత పదం ఎక్కువగా వాడకండి.

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

రామచంద్రన్నా.. ఒక్క నిమిషం నన్ను మాట్లాడ నివ్వండి. నేను ఎవరిని విమర్శించడం లేదు. దామోదర్‌గారు బడ్జెట్ పుస్తకంలో ఇచ్చిన మూడవ సెంటెన్స్ నుంచి నేను మొదలుపెడతాను. తెలంగాణ రాష్ట్రం గత కొద్ది సంవత్సరాలలో గణనీయమైన పురోగతిని సాధించింది. దీనిని నీతి ఆయోగ్ కూడా ప్రశంసించింది. ఆరోగ్య రాష్ట్రాలు, ప్రగతిశీల భారతదేశం ఆరోగ్య సూచీలో పూర్తిస్థాయి పనితీరుతోపాటు ఇంక్రిమెంటల్ పనితీరు రెండింటిలో మూడవస్థానం పొందిందని నీతి ఆయోగ్ తన నివేదికలో తెలియజేసింది. అదే బాధనిపిస్తున్నది. మా దామోదరన్న ఇంత మంచిగా రాసి ఇచ్చారు. సీరియస్‌గా చెబుతున్నా, సీనియర్ మోస్ట్ నాయకులైన భట్టిగారంటే నాకు చాలా గౌరవం. వారిని చూడగానే చాలా గంభీరంగా, హుందాగా ఉంటారు. వారు ప్రజెంట్ చేసిన బడ్జెట్‌లో గత పదేండ్లలో ఆరోగ్యసూచిక అనలు బాలేదు. Sir, these all are facts and figures I am talking. I am not deviating from the subject Sir. గత తొమ్మిదిన్నర ఏండ్లలో నిజంగా విప్లవాత్మకమైన మార్పులు జరిగాయి, మరీ ముఖ్యంగా ఆరోగ్యరంగంలో జరిగాయి. గత పదేండ్లలో స్పెషల్లీ గత అయిదేళ్లలో చాలా మంచి మార్పులు జరిగాయి. కేసీఆర్‌గారి ప్రభుత్వంలో హరీష్‌రావుగారి నాయకత్వంలో చాలా మార్పులు జరిగాయి. మీ ద్వారా దామోదర్ అన్నగారికి రిక్వెస్ట్ చేస్తున్నాను. I am open to correction. 12శాతం డాక్టర్లు ఉన్న ఏకైక శాసనసభ ఇదే అనుకుంటాను. That is a very good sign. What I want to tell is Mr.Damodar Rajanarsimha Anna, please, include all of us and let us all make some policies, which will help the poor people in the State. ఎందుకు చెబుతున్నానంటే మీ నాయకత్వంలో కూడా విప్లవాత్మకమైన మార్పులు రావాలి. దానికి మనమందరం కలిసి పని చేద్దామని మిమ్మల్ని కోరుతున్నాను.

బడ్జెట్ గురించి నేను ఎక్కువగా కంప్లైంట్ చేయను. ఒక విచిత్రమేమంటే భట్టిగారు గత పదేండ్లలో ఆరోగ్య రంగంలో అభివృద్ధి జరగలేదని చెప్పారు. మళ్లీ ఏమి చేశారంటే, బడ్జెట్‌లో కోత పెట్టారు. గత సంవత్సరం రూ. 12,161 కోట్లు బడ్జెట్‌లో పెట్టాము. ఈసారి తగ్గించి రూ. 11450 కోట్లు పెట్టారు. I won't complain Sir. నేను ఏమంటున్నానంటే ఉన్నదాంట్లో ఆనుపత్రులలో ఎంత మంచిగా డెలివరీలను చేద్దాం, ఉన్నదాన్ని ఎంత

ఎఫీషియంట్‌గా వాడుకున్నామనే దానిని మనం చూసుకుంటాం కాబట్టి దాని గురించి నేను కంప్లైంట్ చేయను.

ఆరోగ్యరంగానికి సంబంధించి అయిదేళ్ల క్రితం చూస్తే 2018-19లో మన రాష్ట్ర బడ్జెట్ రూ. 5783 కోట్లు, అయిదేళ్ల తర్వాత డబుల్ అయింది. ఏవిధంగానైతే దేశంలో అన్ని రంగాలలో తెలంగాణ నెం.1అన్నారో అలానే ఆరోగ్య రంగానికి సంబంధించిన బడ్జెట్‌లో పర్ క్యాపిటా హెల్త్ బడ్జెట్‌లో దేశంలో నెం.1 స్థానంలో తెలంగాణ రాష్ట్రమున్నది. సుమారు రూ.3225లు ఖర్చుపెడుతున్నాము. That is per capita expenditure on each person Sir. మరొక చిన్న విషయం ఏమంటే, ఆరోగ్యశ్రీని అయిదు లక్షల రూపాయల నుంచి పది లక్షల రూపాయలు చేశారు that is a good thing. నా ఉద్దేశమేమంటే మీరే చూడండి, ఎక్కడ కూడా ఆ పది లక్షల రూపాయలు ఉపయోగపడడం లేదు. ఎందుకంటే దాని ఇంప్లిమెంటేషన్ స్పెషల్లీ ఎప్పుడు అవసరం పడుతాయంటే when the patient was admitted in the ICU (Intensive Care Unit) అప్పుడు పది లక్షల రూపాయలు అవసరమవుతుంది. దయచేసి మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను.

11.50 రా. అధ్యక్షా, ఆరోగ్యశ్రీకి ఆర్థిక శాఖ మంత్రివర్యులు కొద్దిగా బడ్జెట్ తగ్గించారని తెలియజేస్తున్నాను. Let us frame some good guidelines for ICU patients in Arogyasri ఎందుకంటే, ఏదైనా పేషెంట్ ఏ ఆసుపత్రిలోనైనా ఐసియులో జాయిన్ కావడానికి వెళ్తున్నాడంటే, వారిని అడ్మిట్ చేసుకోవడం లేదు. It is an honest fact Sir. మా ప్రభుత్వంలోనైనా అదే, మీ ప్రభుత్వంలోనైనా అదే. కాబట్టి, ఎవరి ప్రభుత్వమని కాదు. Let us frame some good guidelines for ICU admissions. మిమ్మల్ని రెక్వెస్ట్ చేస్తున్నాను.

అధ్యక్షా, అన్నింటికంటే బాధ ఎప్పుడు వేస్తుందంటే, ఈ బడ్జెట్‌లో కేసిఆర్ కిట్ గురించి ఏమాత్రం మెన్షన్ చేయలేదు. We believe in game changing, but we don't believe in name changing. రెండు రోజుల క్రితం మేము కాళేశ్వరం వెళ్లడం జరిగింది. అక్కడికి వెళ్లినప్పుడు నాకు చాలా గర్వంగా అనిపించింది. ఎందుకంటే అక్కడ మా సీనియర్ మోస్ట్ నాయకులు, మా జిల్లాలోనే చాలా పాపులర్ నాయకులైన శ్రీపాద రావు గారి పేరుమీద ఎల్లంపల్లి శ్రీపాదరావు ప్రాజెక్ట్ ఉంది. మేము పేరు చేంజ్ చేయలేదు. కానీ, అక్కడే గేమ్ చేంజ్ చేశాం. అక్కడినుండి పంపులు పెట్టి నిన్ననే గాయత్రి పంప్, నంది మేడారం పంప్‌లను ఆన్ చేయడం జరిగింది. We change games, but we did not change names. అయినా కూడా నేను ప్రభుత్వాన్ని రెక్వెస్ట్ చేసేది ఏమిటంటే, నేమ్ చేంజ్ చేయడానికి నేను అపోజిట్ అధ్యక్షా. ఎందుకంటే, దానివల్ల జరిగిన లాభాలు ఏమిటో వారికి కూడా బాగా తెలుసు. కాబట్టి, దానిని మళ్లీ పెట్టండి. ఎందుకంటే, because, it has really delivered very good results. I will go back to those results also. గత ఐదేండ్లల్లో ఏమి చేశారని అడుగుతున్నారు? అధ్యక్షా, 1946 నుండి మనది మూడంచెల పద్ధతి. Primary, Secondary and Tertiary. అధ్యక్షా గొప్ప ఆలోచన, గొప్ప పాలసీ ఏమిటంటే, ఆ మూడంచెల పాలసీని ఐదంచెలు చేసుకోవడం జరిగింది. కొత్తగా కింది లెవల్‌లోనే బస్తీ దవఖానాలు/పల్లె దవఖానాలు పెట్టుకున్నాం. దానివల్ల ఏమి జరిగిందంటే, నేనేమి చెప్పాలని అనుకుంటున్నానని అంటే, what I am trying to say is let make the policies, which gives good out-come. నిజంగా కూడా ఇక్కడ చాలామంది డాక్టర్లు ఉన్నారు. మా వంశీ అన్న మాట్లాడారు. రామచంద్రన్న మాట్లాడారు. రామచంద్రన్న అయితే డిమాండ్స్ మీద కేవలం తిట్లు పెట్టుకున్నాడు. ఎందుకు చెబుతున్నానంటే, మెడిసిన్‌లో ఒకప్పుడు నా ఎక్స్‌పీరియన్స్, నా అనుభవం అని మాట్లాడుతుండెడివారు. కానీ, ఇప్పుడు నా అనుభవం అని మాట్లాడటానికి వీలు లేదు. ఏది మాట్లాడినా ఎవిడెన్స్ పెట్టుకొని మాట్లాడాలి. Very clear-cut guidelines are there. It is called evidence based medicines. కాబట్టి, నేను ఎవిడెన్స్ మీదనే మాట్లాడుతాను. దీనివల్ల ఏమి జరుగుతుందంటే, 70 ఏళ్ల స్వాతంత్ర్యం తరువాత మన భారతదేశంలో ఇప్పటికి

కూడా మూడంచెల పద్ధతి ఉంది. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే ఐదంచెల పద్ధతిని తీసుకురావడం జరిగింది.

ఐదంచెల పద్ధతిలో ఏమిటంటే, ప్రైమరీ హెల్త్ సెంటర్స్ కంటే ముందే బస్తీ దవఖానాలు అదే సమయంలో పల్లె దవఖానాలను తీసుకురావడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా దగ్గర, దగ్గర 450 బస్తీ దవఖానాలు పెడితే నాకు తెలిసి హైదరాబాద్‌లోనే 275 పెట్టారు. గత మూడు, నాలుగు ఏళ్లల్లో దానివల్ల ఏమి జరిగిందంటే, బస్తీ దవఖానాల్లో 2.6కోట్ల అవుట్ పేషంట్లను చూడటం జరిగింది. దానివల్ల వెంటనే ప్రాథమిక ట్రీట్‌మెంట్ దొరుకుతుంది, రోగనిర్ధారణ తొందరగా జరుగుతుంది. అందుకొరకే మేము చెప్పేది ఏమిటంటే, అది మంచిపని. దానిని కొనసాగించాలని వేడుకుంటున్నాను. ప్రతి మండలంలో ఒక పిహెచ్‌సిని పెట్టుకున్నాం. ప్రతి నియోజకవర్గ హెడ్‌క్వార్టర్స్‌లో వంద పడకల ఆసుపత్రి పెట్టుకున్నాం. ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లో ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేసుకున్నాం. వీటన్నింటినీ కూడా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు.

అధ్యక్షా, నేను గత 15 సంవత్సరాలుగా హైదరాబాద్ లో పని చేస్తున్నాను. నాకు తెలిసి హైదరాబాద్‌లో కేవలం ఎప్పుడో, నిజంగా చెప్పాలంటే మీ అందరికీ ఈ చరిత్ర తెలియాలని చెబుతున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాల పెట్టలేదు. కెసిఆర్ గారు జై తెలంగాణ అన్న తరువాత కేవలం రెండు మెడికల్ కళాశాలలు వచ్చాయి. ఇది నిజం అధ్యక్షా, I am not lying Sir. Gandhi Medical College was established by the Society. Kakatiya Medical College was also established by the Society. ఉస్మానియా మెడికల్ కళాశాల ఎప్పుడో 1864ది అనుకుంటా. నిజాం మెడికల్ కళాశాల కూడా అప్పుడిదే. ఒక్క మెడికల్ కళాశాల కూడా పెట్టలేదు. ఇది నిజం, ఇది వాస్తవం. Here, I am not trying to criticize anybody Sir. కేవలం సమాచారం గురించి తెలియజేస్తున్నాను. అదే తెలంగాణ ఏర్పడిన తరువాత జిల్లాకు ఒక మెడికల్ ఆసుపత్రి పెట్టుకున్నాము. ఇప్పుడే మా డాక్టర్ హరీషన్న(బీజెపి సభ్యులు) ఆవేదనతో మాట్లాడారు. I understand his agony and I agree with you. కానీ, హరీష్ గారికి ఒక విషయం చెప్పాలి. బీజెపి ప్రభుత్వం దేశమంతా 157 మెడికల్ కళాశాలలను, 157 నర్సింగ్ కళాశాలలను ఇచ్చింది. ఈట. Harish Babu has also raised the issued and I can understand whatever you have spoken. ఒక్క మెడికల్ కాలేజీని కూడా మన రాష్ట్రానికి ఇవ్వలేదు. కనీసం ఒక్క నర్సింగ్ కాలేజీని కూడా మన రాష్ట్రానికి ఇవ్వలేదు. అలాంటి పరిస్థితుల్లో ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్న కెసిఆర్ గారు ప్రతి ఒక్క జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగింది. దానివల్ల ఏమి జరిగిందంటే. నాది ఒక చిన్న గ్రామం. నేను రావులపేట అనే ఒక చిన్న గ్రామం నుండి వచ్చాను. మొన్నటి వరకు కూడా అక్కడ ఇద్దరే డాక్టర్లు. ఒకటి నేను, మరొకరు మా అక్క. రావులపేట గ్రామంలో ఇద్దరమే డాక్టర్లము. అక్కడ మా గుడి ఒకటి ఉంది. అక్కడ కళ్యాణానికి హాజరయ్యాను మొన్ననే. మా గ్రామంలో కేవలం రెండువేల మంది ఉంటారు. అక్కడికి నలుగురు పిల్లలు వచ్చారు. వారు నాతో మాట్లాడుతూ, కెసిఆర్ గారు చేయబట్టి, మాకు మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. మేము కెసిఆర్ గారి ఫొటో పెట్టుకున్నామని చెప్పారు వారు. ఎందుకంటే, నేను మెడిసిన్ చదివాను. ఇక్కడ కూడా చాలామంది మెడిసిన్ చదివిన వారున్నారు. మన పరిస్థితి అట్లా ఉండింది, ఇన్ని మార్పులు వచ్చాయని చెబుతున్నాను. మీరు కూడా ఎప్పుడైనా ఊహించారా అధ్యక్షా? మిమ్మల్ని చూడగానే ఎప్పుడూ నాకు గుర్తుకు వస్తుంది. వికారాబాద్‌లో మెడికల్ కాలేజీ వస్తుందని ఎప్పుడైనా ఊహించారా అధ్యక్షా? ఇప్పుడే వంశీకృష్ణగారు కొన్ని విమర్శలు చేశారు. తప్పు లేదు, వారికి ఉన్నవి వారు చెప్పాలి. వారు నాగర్ కర్నూల్ మెడికల్ కాలేజీ గురించి చెప్పారు. నాకు ఒక విషయం నిన్ననే తెలిసింది, నాకు ఇన్ని రోజులు తెలియదు. మా అన్నకు (డా. టి. రాం మోహన్ రెడ్డి గారికి) కూడా మెడికల్ కాలేజీ ఉన్నదని నిన్ననే తెలిసింది నాకు.

డా. టి. రామ్మోహన్ రెడ్డి (పరిగి):- అధ్యక్షా, వారు కొద్దిగా తప్పులు చెబుతున్నారు. ఆదిలాబాద్‌లో Rajiv

Gandhi Institute of Medical Sciences కాంగ్రెస్ ప్రభుత్వంలో తీసుకువచ్చాం. నిజామాబాద్‌లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తీసుకువచ్చాం. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వారి ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు పెట్టినట్లుగా వారు మాట్లాడుతున్నారు. అవి తప్పుడు మాటలు, దయచేసి వాటిని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. వాటిని రికార్డ్స్‌నుండి తొలగించాలని అధ్యక్షుల వారిని కోరుతున్నాను.

డా. కల్వకుంట్ల సంజయ్:- అధ్యక్షా, నేను ఏమి మాట్లాడుతున్నాను? ఒక్క విమర్శ కూడా చేయలేదు. నేను ఎంత మంచిగా మాట్లాడుతున్నాను. కేసీఆర్ గారు జై తెలంగాణ అన్న తరువాత ఒక రెండు మెడికల్ కాలేజీలు వచ్చాయని చెప్పాను కదా అధ్యక్షా. రాంమోహన్ అన్నా, దయచేసి మీరు అలా అనకూడదు. నేను విమర్శించడం లేదు. నేను మనం సాధించిన విజయాలు తెలియ జేస్తున్నాను. ఎందుకు బాధతో చెబుతున్నానంటే, ఈ సాయంకాలం పూట తథాస్తు దేవతలుంటారు అన్నా. మనం కొన్ని మంచి విషయాలు మాట్లాడుకోవాలి అన్నా. అన్ని కూడా గత, గత, గత అని మాట్లాడుకుంటూ కూర్చున్నారు. అందుకొరకే నేను కొన్ని మంచి విషయాలు చెప్పదలచుకున్నాను. తప్పు అయితే తప్పని చెప్పమనండి అధ్యక్షా. I will withdraw, if I hurt you Sir. రాంమోహన్ అన్నా అని మీ పేరు ఎందుకు తీశానని అంటే, నిన్ననే రాంమోహన్ అన్నకు మెడికల్ కాలేజీ ఉందని తెలిసింది నాకు. ఇంతకు ముందు వంశీ అన్న మాట్లాడుతూ, మెడికల్ కాలేజీలు వట్టిగా పెట్టారు, అందులో మౌలిక వసతులు లేవని మాట్లాడారు. ఎందుకంటే నేను కూడా ఒక మెడికల్ కాలేజీ అభివృద్ధిలో పాల్గొన్నాను. వాటి సాధకబాధకాలు దగ్గరుండి చూశాను. ఒక మెడికల్ కాలేజీ మొత్తం అంతా పూర్తిగా ఆర్డర్‌లోకి రావాలంటే కనీసం పదేండ్లు పడుతుంది వంశీ అన్నా. ఆ విషయం వారికి కూడ తెలుసు. రాంమోహన్ అన్నను అడగండి ఆ విషయం. ఒక మెడికల్ కాలేజీ ప్రారంభించాలంటే ఎంత కష్టమో. దానిని ఎస్టాబ్లిష్ చేయాలంటే చాలా కష్టం. Yes, I agree with you. I am not saying no. The Rome City was not built in a day. It will take time. తప్పకుండా దామోదరన్నా వచ్చారు ఇప్పుడు. మనం వాటికి ఒక రూప కల్పన ఇచ్చాం. వాటిలో తప్పకుండా రిక్రూట్‌మెంట్ చేస్తారనే నమ్మకం ఉంది. కాబట్టి, మనందరం కూడా తొందర పడాల్సిన అవసరం లేదు.

డా. టి. రామ్మోహన్ రెడ్డి :- వారు వికారాబాద్‌లో మెడికల్ కాలేజీని ప్రారంభించారు కదా. అందులో మౌలిక సదుపాయాలు ఉన్నాయా? అని అడుగుతున్నాను వారిని. ఉందని చెప్పి వారు ఎట్ల మాట్లాడుతారు, ఆలోచన చేసి చెప్పాలి.

12.00 రా.

మిస్టర్ స్పీకర్:- కంక్లూడ్ చేయండి.

డాక్టర్ కల్వకుంట్ల సంజయ్:- సార్, కంక్లూడ్ చేస్తున్నాను. సార్, ఎం.బి.బి.ఎస్. సీట్లు ఒకప్పుడు 2800ల నుంచి....

(ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ గారి నుండి అభ్యంతరం)

సార్, ప్లీజ్... నన్ను డిస్టర్బ్ చేయొద్దని చెప్పండి సార్. పాజిటివ్ మాట్లాడుతుంటే..., సార్, నాకు ఒక్క విషయం అర్థమయ్యింది. People like more negativity, Sir. నేను మాత్రం పాజిటివే మాట్లాడతాను. సార్, ఎం.బి.బి.ఎస్. సీట్లు ఒకప్పుడున్న 2800ల నుంచి ఇప్పుడు 10 వేలకు వచ్చాయి. సార్, దేశంలోనే ప్రతి లక్ష జనాభాకి 22 మంది డాక్టర్లున్న ఏకైక రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రం. లక్షలో 9 మందికి పి.జి. సీట్లున్న ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రమే అధ్యక్షా. అది మనం సాధించిన ఘనత. We should be proud of it.

అధ్యక్షా, మాతాశిశు సంరక్షణ అంశం గురించి చెప్తాను. మా అక్క గైనకాలజిస్ట్. నిజంగా చెప్తున్నాను, బయట చాలా మంచి ప్రైవేట్ డాక్టర్లు కంప్లైంట్ చేస్తారుగానీ, నాకు మాత్రం ఆనందంగా ఉంది. ఎందుకంటే, ఒకప్పుడు మా అక్క నెలకి 150 కేసులు చేసేది. కానీ, ఇప్పుడు గవర్నమెంట్ హాస్పిటల్స్ ఎంత మంచిగైనాయంటే, మా అక్క ప్రాక్టీసు సగమైపోయింది. నాకూ, మా అక్కకూ కూడా

అనందంగా ఉంది. అధ్యక్షా, ఎందుకు చెప్తున్నానంటే, మనమిచ్చిన కేసీఆర్ కిట్లు గానీ, మనమిచ్చిన వసతులు గానీ..., అధ్యక్షా, 2014 వరకు 30 శాతం డెలివరీలు ప్రభుత్వాసుపత్రుల్లో అయితే, ఇప్పుడవే ప్రభుత్వాసుపత్రుల్లో 70 శాతం డెలివరీలవుతున్నాయి. అది కేసీఆర్ గారి ఘనత అవునా? కాదా?

అధ్యక్షా, మేము సాధించిన ఇంకొక ఘనత గురించి చెప్తాను. ఇది కూడా మన దామోదరన్న ఇచ్చిందే, I am quoting it. అనేక ఆరోగ్య సూచీలు స్థిరమైన మెరుగుదలను సూచిస్తున్నాయి. మాతృత్వ మరణాల రేటు 92 నుండి 43కి తగ్గాయి. ఇప్పుడు కూడా దేశ యావరేజ్ చూస్తే, 97 ఉంది. మనం 43కి వచ్చాం. గత దశాబ్దకాలం ఆరోగ్యరంగంలో మా ప్రయత్నాలకు విశ్వసనీయతను తెలియజేస్తోంది. అదేవిధంగా శిశుమరణాల రేటు తగ్గింది. నవజాత శిశుమరణాల రేటు కూడా తగ్గింది. ఇవి మన గొప్పలు. ఇవి మంచి విషయాలు. That's why, we stand third in the country today in most of the things. ఇది కూడా నీతి ఆయోగ్ ప్రకారం, మాది కాదు.

అధ్యక్షా, నేను మంచి పాలసీలు తయారు చేయవలసి ఉందని ఎందుకు చెప్పానంటే, ఇప్పుడు నేను చెప్పినవన్నీ కూడా ప్రతి పాలసీకీ outcome. Outcome measurement is the most important one, ఇవాళ అక్కడ కూర్చున్న మా డాక్టర్లందరికీ కూడా ఈ విషయం తెలుసు. ఔట్‌కమ్ మెజర్ చేయకపోతే మనం ఏ పాలసీ చేసినా దానికి అర్థముండదు. అందుకు ఒక ఉదాహరణ చెప్తాను. కేసీఆర్ కిట్స్ అనంటే, నేను కూడా మొదట్లో సంక్షేమ పథకం అనుకున్నాను. కానీ, ఫలితాలు కనబడ్డాయి. 70% డెలివరీలు ప్రభుత్వాసుపత్రుల్లో జరుగుతున్నాయి.

అధ్యక్షా, మీద్వారా గౌరవ ఆరోగ్య శాఖామంత్రి గారికి కొన్ని సజెషన్స్. First of all I have to thank him. నేనొకరోజు వెళ్ళి వారిని కోరుట్లలో మా దగ్గర డయాలసిస్ మెషిన్లు ఎక్కువ కావాలని అడిగాను. వారు సాయంకాలం కల్లా ఆర్డర్లిచ్చారు. I am thanking you from Assembly from entire Korutla Constituency people. నాదొక చిన్న రిక్వెస్ట్, స్పీకర్ గారి ద్వారా. అన్నా, మొన్ననే జూనియర్ డాక్టర్లు స్టైఫండ్ కోసం రోడ్డెక్కారు. మీరు ఆల్రెడీ వారితో చర్చలు జరిపారు. Thank you for that. కానీ, భవిష్యత్తులో ఆ పరిస్థితి రాకుండా చూసుకోమని రిక్వెస్ట్ చేస్తున్నాను. అదే సమయంలో బదిలీ ప్రక్రియలో కౌన్సిలింగ్ కూడా సరిగ్గా జరగడం లేదంటూ నర్సులు రోడ్డెక్కారు. I am sure you will do a good job. అలాంటి పరిస్థితి రాకుండా చూసుకోండి.

అన్నింటికంటే, ముఖ్యమైన పాయింట్. ఆశా వర్కర్ల గురించి. ఇక్కడ కూర్చున్న అందరం కూడా మానవీయ కోణంతో ఆలోచించాలి. అధ్యక్షా, ముఖ్యమంత్రిగా కేసీఆర్‌గారు ఉన్నప్పుడు ఆశావర్కర్ల జీతం రూ.3 వేల నుండి రూ.13 వేల వరకు పెరిగాయి. వాళ్ళకు ఎక్కువ జీతాలివ్వాలని ఎందుకు చెప్తున్నానంటే, మీరు మీ మేనిఫెస్టోలో పెట్టారని నేను చెప్పడం లేదు. నేనే ఎందుకు రిక్వెస్ట్ చేస్తున్నానంటే, మీరందరూ చూసుంటారు. ఇవాళ కూడా ఇంటింటికీ పోయి జ్వర సర్వే ఎవరు చేస్తున్నారంటే, ఆశావర్కర్లే చేస్తున్నారు. ఏ పని వచ్చినా చేసేది ఆశావర్కర్లే. అధ్యక్షా, వాళ్ళ బాధని నేను కొవిడ్ టైమ్‌లో చూశాను. మా అందరికేమో... మా డాక్టర్లకేమో మంచిగా ఎన్.95 మాస్క్‌లున్నాయి. కొవిడ్‌గైడ్‌లైన్స్ ప్రకారం డాక్టర్లు ఎన్.95 మాస్క్‌లు వేసుకోవాలి. వాళ్ళకు మాత్రం మామూలు మాస్క్‌లు. అయినా కూడా వాళ్ళు ఇంటింటికెళ్ళి, వాళ్ళ ప్రాణాలు పణంగా పెట్టి, జ్వర సర్వే చేశారు. వారు చేసే పనికి, అధ్యక్షా, మీద్వారా ఆరోగ్యశాఖా మంత్రిగారిని అడుగుతున్నాను, వాళ్ళందరి జీతాలను పెంచమనీ, రూ.18 వేలు చేయమని కోరుతున్నాను. మీరు కూడా మీ మేనిఫెస్టోలో పెట్టారు. మీరు ఇచ్చిన ప్రామిస్‌ని, they are well deserve కాబట్టి, చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇంకో రెండు, మూడు రిక్వెస్ట్‌లు. నా హాస్పిటల్స్... కోరుట్ల, మెట్‌పల్లి గురించి, అన్నా మీకు తరువాత పంపిస్తాను. అధ్యక్షా, మెట్‌పల్లిలో 30 పడకల ఆసుపత్రి ఉంది. కోరుట్లలో గత కేసీఆర్‌గారి ప్రభుత్వంలో హరీష్‌రావుగారి ఆధ్వర్యంలో 100 పడకల ఆసుపత్రిని

ప్రారంభించడం జరిగింది. అయితే, మెట్‌పల్లిలో 30 పడకల ఆసుపత్రికి ఆరోజే ఫౌండేషన్ వేశాము, సగం కట్టారు. ఇప్పుడా కాంట్రాక్టరు సగంలో వదిలేశాడు. మెట్‌పల్లిలో 30 పడకల ఆసుపత్రి అయినప్పటికీ, ఇవాళ అక్కడ అడ్మిషన్స్ 80 ఉన్నాయి. అక్కడ ఇప్పుడు నెలకి 150 నుండి 200 డెలివరీలు జరుగుతున్నాయి. కాబట్టి, మీద్వారా ఆరోగ్యశాఖా మంత్రిగారిని కోరేదేమంటే, వారు అతి తొందరగా ఇంటర్వీన్ అయి, ఆ కన్‌స్ట్రక్షన్‌ను పూర్తి చేయించాలి. దానికి కావలసింది, కేవలం రూ. 1 కోటి మాత్రమే. ఎందుకంటే, మెట్‌పల్లి ఆసుపత్రి శిథిలావస్థలో ఉంది. మీకు ఫోటోలు కూడా పంపిస్తాను. వర్షానికి పైపెచ్చులూడి కింద పడినాయనుకోండి...., ఎక్స్‌రే రూమ్ కూడా మొత్తం పచ్చిగా తడిసిపోయి ఉంది, ఎక్స్‌రే మెషిన్‌లోకి కూడా నీళ్ళు పోయాయి. దానికి అయ్యే ఖర్చు కేవలం కోటి రూపాయలే కాబట్టి, కుదిరితే, అతి తొందరగా దాన్ని పూర్తి చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. రెండవది, మా కోరుట్ల ఆసుపత్రిలో కొద్దిగా రిక్రూట్‌మెంట్ చేయాల్సి ఉంది. మాకు బ్రహ్మాండమైన 100 పడకల ఆసుపత్రి వచ్చేసింది. కాబట్టి, అక్కడ అతి తొందరగా రిక్రూట్ చేసి, మాకు అప్పజెప్పాలని రిక్వెస్ట్ చేస్తున్నాను.

అధ్యక్షా, నేను ఇంతకు ముందు చెప్పాను. విప్లవాత్మకమైన మార్పులు రావాలి, అందుకు మంచి పాలసీలు రావాలని చెప్పాను. దయచేసి, నా రిక్వెస్ట్ ఏమంటే, సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ మీద దయచేసి కాన్‌సెన్‌ట్రేట్ చేయండి. మిమ్మల్ని తరతరాలుగా, రాబోయే తరాల వారందరూ గుర్తుపెట్టుకుంటారు దామోదరన్న గారూ. కాబట్టి, సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ మీద దయచేసి దృష్టి సారిద్దాం. ఒక చిన్న ఉదాహరణగా చెప్పాలంటే, మన దేశంలో ఏ సింప్టమ్స్ రాకముందు డయాగ్నిస్ట్ అయ్యేవి, కేవలం వన్ పర్సెంట్ మాత్రమే. కాబట్టి, వ్యాక్సినేషన్‌తో సహా క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రాములను కూడా మీరు మొదలుపెట్టండి. ఆల్రెడీ ఉన్నాయి. మీరు వాటిని ముందుకు తీసుకెళ్ళండి. మిమ్మల్ని ప్రజలు ఎప్పటికీ కూడా గుర్తు పెట్టుకుంటారు. ఈ అవకాశమిచ్చినందుకు, మీకు మరొక్కసారి ధన్యవాదాలు.

శ్రీ టి. హరీష్ రావు:- స్పీకర్ సార్, మరి గౌరవనీయులు, డెప్యూటీ సీఎం గారు సభలో ఉంటే బాగుండేది. వారు లేరు. రిప్లై ఇవ్వాలి కాబట్టి, he can come. ఎందుకంటే, వారు వింటే మంచి సమాధానం వస్తుంది, ప్రజలకు ఏదైనా పరిష్కారం లభిస్తుందని మేము ఆశిస్తున్నాము. నేను కూడా ఎక్కువ సమయం తీసుకోను. Its already, 12'O Clock...(mike cut)

డాక్టర్ జి. రామ్‌చందర్ నాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, పెద్దలు హరీష్ రావుగారు హెల్త్ మినిస్టర్ అయిన తరువాత చాలా కష్టపడ్డారు. వారు చెప్పినట్లు ఎం.ఎం.ఆర్. వంటివన్నీ తగ్గాయి. ఖచ్చితంగా వాటిని ఒప్పుకోవాలి. కానీ, మెడికల్ కాలేజీలు విచ్చలవిడిగా, అంటే, ముందుగా ఉన్న వాటిని strengthen చేయకుండా, అదనంగా ఇచ్చుకుంటూ పోయేసరికి, మెడిసిన్ పూర్తయిన విద్యార్థులకు కూడా బేసిక్ అనాటమీ తెలియడం లేదు.

12.10 రా. పి.జి.లో జాయిన్ అయిన విద్యార్థులు క్యానులా కూడా పెట్టలేని పరిస్థితుల్లో ఉన్నారు అధ్యక్షా. ఖచ్చితంగా అలాంటి డాక్టర్లను తయారు చేస్తే రేపు వారు ట్రీట్‌మెంట్ చేసే క్రమంలో human loss అయ్యే పరిస్థితి ఉంటుంది. Human-beingతో డీల్ చేస్తున్నప్పుడు కొంత క్వాలిటీ ఎడ్యుకేషన్ మీద concentrate చేయాల్సి ఉండేదనేది నేను వారికి తెలియజేస్తున్నాను. సూర్యాపేటలో ఏరియా ఆసుపత్రిని మెడికల్ కాలేజీ ఆసుపత్రిగా, మహబూబాబాద్‌లో కూడా అలాగే చేశారు. ఈరోజు మహబూబాబాదులో ఏరియా ఆసుపత్రి కేవలం మూడున్నర ఎకరాలలో ఉంటుంది. దానిలో మెడికల్ కాలేజ్ నడిపిస్తుంటే అక్కడ పార్కింగ్ లేదు, ఫెసిలిటీస్ లేవు, రాత్రి పూట పేషంట్లు వస్తే బెడ్స్ అరేంజ్ చేయలేని పరిస్థితి ఉంది. అలాంటి పరిస్థితుల్లో డాక్టర్లు ఖచ్చితంగా కొంత స్ట్రెస్‌ఫుల్‌గా ఫీలవుతున్నారు. అదే విధంగా గతంలో హరీష్‌రావుగారు రివ్యూలు పెడుతుంటే చాలా మంది డాక్టర్లు టెన్షన్ పడ్డ పరిస్థితి కూడా ఉంది. Quality Education ఇస్తూ, మనం Department ని upgrade చేస్తే బాగుంటుంది అధ్యక్షా. డాక్టర్లు చాలా మంది శాసన సభ్యులుగా ఎన్నిక కాబడ్డారు

కాబట్టి డాక్టర్లందరినీ ఒకసారి పిలిచి, ఇంకా ఏమి చేస్తే బాగుంటుందో తెలుసుకోవచ్చు. మా సంజయి డాక్టర్‌గారు కూడా స్పెనల్ సర్జన్, మంచి స్కిల్‌ఫుల్ హ్యాండ్, పార్టీల కతీతంగా అలాంటి డాక్టర్లందరినీ పిలిచి ఏ విధంగా చేస్తే బాగుంటుంది, Quality Education ఏ విధంగా మనం ఇవ్వగలుగుతామనేది కూడా ఒకసారి చూడాలి.

ఉస్మానియా ఆసుపత్రికి వున కేసీఆర్‌గారు రెండుసార్లు పోయారు, చూశారు. ఒకసారి ముఖ్యమంత్రి స్థాయిలో వారొక మాట అనడం కూడా నాకు నచ్చలేదు. ఎందుకంటే, ఒక ప్రభుత్వ ఆసుపత్రిని, ఒక హోదాలో ఉన్న వ్యక్తి కామెంట్ చేయకుండా ఉండాల్సి ఉండేది. దానిని మరింత అభివృద్ధి చేసి ఉంటే బాగుండేది. పెచ్చులూడు తున్నాయి. కోరుట్ల, మెట్‌పల్లి కాదు, ఉస్మానియా ఆసుపత్రుల్లోనే పడిపోతున్నాయి. 30-40 ఏండ్ల క్రితం నుండి ఉన్న పరికరాలను వాడుతున్నారు. కాబట్టి, డాక్టర్లతో కూడా ఒకసారి సమీక్ష పెడితే బాగుంటుందని తెలియజేసు కుంటున్నాను అధ్యక్షా.

శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట):- Speaker Sir, I can answer Dr.Ramchandra Naik issue. ఆయనేదో మమ్మల్ని ప్రశ్నించినట్లు అయిపోయింది. కానీ మేము డీవియేట్ కాదలచుకోలేదు. నేను ఈరోజు మా భట్టన్నకు సంబంధించి GAD & Finance మాట్లాడుదామను కున్నాను. But simply within a minute, I will finish Dr.Ramchandra Naik's issue వారు మాట్లాడినదానిని బట్టి చూస్తే, వేమేదో మహబూబాబాద్‌లో తొందరపడి మెడికల్ కాలేజి కట్టినట్లు, పెట్టేది లేకుండేదనే భావన వారిలో ఉన్నట్లు నాకర్థమైంది. ఉస్మానియా మెడికల్ కాలేజీ విషయంలో, ఆసుపత్రి విషయంలో మేమేదో నిర్లక్ష్యం చేసినట్లు మాట్లాడారు which is not correct. దానికి సంబంధించి హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉంటే, అక్కడ సమస్య వచ్చింది. మేము అనేక సార్లు మీటింగ్స్ పెట్టి తొందరగా కోర్టు జడ్జిమెంటు ఇవ్వాలని ప్రభుత్వం తరఫున అఫిడావిట్లు కూడా వేశాం. ఈరోజుకు కూడా కోర్టులో పెండింగ్‌లో ఉంది. 8 నెలలైనా మీరు కూడా ఈరోజు చేయకపోవడానికి కారణం still the matter is pending in the High Court. ఎన్ని ఆసుపత్రులు వరంగల్‌లో, హైదరాబాదులో, టిమ్స్ కట్టిన మేము ఉస్మానియా కూడా కట్టాలని చాలా నిజాయితీగా ప్రయత్నం చేశాం. Because of High Court stay, we couldn't move forward.

ఇకపోతే నేను గౌరవనీయులు భట్టి విక్రమార్క గారు సభలో ఉన్నారు. వారు సి.ఎల్.పి. నాయకునిగా కూడా పని చేశారు. కొంత సోషల్ concern, సామాజిక స్పృహ, సామాజికి బాధ్యతున్న వ్యక్తిగా మేము భట్టి విక్రమార్కగారిని చూస్తుంటాం. నేను ఉపన్యాసమివ్వను సూటిగా issues చెబుతాను. భట్టన్న నేను మూడు విషయాలు చెప్పదలచు కున్నాను.

ఒకటి, GADలో ఉద్యోగుల రిక్రూట్‌మెంట్ విషయం అధ్యక్షా. ఉద్యోగుల రిక్రూట్‌మెంట్ అంతా కూడా GADలో భాగం. మీ ఎలక్షన్ మ్యానిఫెస్టోలో ఉద్యోగాలకు సంబంధించి చాలా స్పష్టంగా మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల భర్తీ, మొదటి ఏడాదిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, అదే విధంగా నిరుద్యోగ యువతకు 4 వేల రూపాయల భృతి మొదలైనవి చాలా ఉన్నాయి. భట్టిగారితోని ఒక సోషల్ కన్సర్న్ ఇష్యూ ఒకటి చెప్పదలచు కున్నాను. మా ప్రభుత్వంలో G.O.No. 55 రిక్రూట్‌మెంట్స్ కు సంబంధించి ఉండేది. కానీ మీరొచ్చిన తరువాత G.O.No. 29 తెచ్చి రిక్రూట్‌మెంట్ ఎలా చేయాలనే విషయంలో ఒక మార్పు తెచ్చారు. దీని వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరుగుతుంది. ఎందుకంటే, గతంలో ఒక వంద ఉద్యోగాలుంటే, ముందు 50 మెరిట్ లిస్ట్ పక్కకు పెడ్తాం, ఆ 50 పోయిన తరువాత మిగతా 50లో ఎస్సీలకు 16 శాతం, ఎస్టీలకు 11 శాతం, బీసీలకు 25 శాతం అనే పద్ధతిలో చేశాం. కానీ, మీరా G.O. ను మార్చి G.O.No. 29 తేవడం వల్ల నష్టం జరిగింది. అదేమిటంటే, మొదటి 50లో ఒక పది మంది ఎస్సీలు వస్తే, ఆ పది మందిని వదిలిపెట్టి కేవలం ఆరుగురినే తీసుకుంటున్నారు, పాపం ఆయనకు మెరిట్‌లో వచ్చింది, ఆయనను ఓపెన్

కాంపిటీషన్‌లో వదలాల్సిన ఎస్సీని, మీరక్కడ పది మందిని లెక్కకు తీసుకోవడం వల్ల, 6 ఎస్సీలను మాత్రమే తీసుకొని ఇక మీ 16 కోటా అయిపోయిందని అంటున్నారు. దీని వల్ల ఎవరికి నష్టం.. మరో పది మంది దళిత విద్యార్థులకు ఉద్యోగాలు రాకుండా పోతున్నాయి. బీసీలకు, గిరిజనులకు నష్టమవుతోంది. ఆరోజు మా ప్రభుత్వంలో నేను ఆరోగ్య శాఖా మంత్రిగా మొట్టమొదటిసారి 11 శాతం గిరిజనుల ఉద్యోగాలలో, విద్యలో రిజర్వేషన్ అమలు చేసిన మొదటి శాఖ వైద్యారోగ్య శాఖ. ఆరోజు 980 మంది డాక్టర్ల రిక్రూట్‌మెంట్ చేస్తే 11 శాతం ఎస్టీ రిజర్వేషన్‌ను పెట్టి గిరిజనులకు ఉద్యోగాలిచ్చాం. MBBS అడ్మిషన్‌లో 11 శాతం రిజర్వేషన్‌తో పిల్లలకు అడ్మిషన్‌కు అవకాశం కల్పించిన మొదటి శాఖ ఆనాటి ప్రభుత్వ వైద్యారోగ్య శాఖ. I don't want to go into that, but భట్టిగారితో నా రిక్వెస్ట్ ఏమిటంటే, మీకు social concern ఉంది . ఈ G.O. వల్ల దళిత, గిరిజన, బలహీన వర్గాలకు నష్టం జరుగుతుంది గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 1 ఉద్యోగాల్లో. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ తప్పుడు G.O.కు మార్చారు, దీని మీద రివ్యూ చేయండి, అవసరమైతే మీటింగ్ పెట్టండి, నేను కూడా వస్తాను. మీరెప్పుడు పిలిస్తే అప్పుడు, ఎక్కడ పిలిస్తే అక్కడికి వస్తాను. అన్ని వివరాలతో వచ్చి మీకు వివరిస్తాను. Let us help the SC,ST,BC students in getting the employment. తరువాత 1:100 గ్రూప్ 1 లో ఇవ్వాలి. భట్టిగారు మీరు సి.ఎల్.పి. నాయకునిగా ఇక్కడుండి, 1:100 గ్రూప్ 1 లో ఇస్తే తప్పేంటి, మీరివ్వాలి అని ఆనాడు వారు మమ్మల్ని ప్రశ్నించారు. In fact, ఆరోజు మేము రివ్యూ చేసి ఇద్దామని అనుకున్నాం, అంతలో ఎలక్షన్ కోడ్ రావడం, పరీక్ష cancel కావడం, పేపర్ లీక్ కావడంతో issue మొదటికి వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ 1:100 ఇస్తే, లీగల్ సమస్యలొస్తాయి, ఇవ్వకూడదు, దీని వల్ల మొదటికే మోసమొస్తుందని మాట్లాడారు. ఈ విషయంలో కూడా మీరు మీటింగ్ పెడితే I will come to you. ఎందుకంటే, మన రాష్ట్రంలోనే పది ఉదాహరణలున్నాయి, అవి మీ ద్వారా గౌరవ ఉపముఖ్య మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

ఒకటి, 1:100లో గతంలో 2005వ సంవత్సరంలో ఇదే శాసన సభలో డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:100 చేశారు. మనకు ఎలాంటి లీగల్ ఇష్యూ రాలేదు. రెండవది, కేరళ రాష్ట్రంలో అక్కడి పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత ప్రజలు, విద్యార్థులు కోరితే, 1:75 చేశారు. వారికి ఎటువంటి సమస్య రాలేదు.

మూడవది, వై.యస్.జగన్మోహన్ రెడ్డిగారు విభజిత ఆంధ్ర ప్రదేశ్‌లో గ్రూప్ 2 మెయిన్స్‌లో కూడా ఇలాంటి డిమాండ్ వస్తే, 1:100 కు పెంచి పరీక్ష నిర్వహించి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది.

మన రాష్ట్రంలో కూడా, బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా కొన్ని సందర్భాల్లో మనం పోస్టులు పెంచాం. ఎక్కడా కూడా ఎటువంటి సమస్య రాలేదు. అందువల్ల మనం భేషజాలకు పోయి, పట్టింపులకు పోయి, మేము కాదంటే కానే కాదని నిరుద్యోగ యువకుల ఆశలపై నీరు చల్లొద్దని, చాలా మంది పిల్లలు ఏజ్ బార్ అయిపోయినారుత 1:100 పెడితే మాకు అవకాశం కలుగుతుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. ఆనాడు సి.ఎల్.పి. నాయకుడిగా మీరడిగారు, ఆనాడు అడిగే స్టేజ్‌లో మీరున్నారు, ఇవాళ చేయగలిగే స్టేజ్‌లో మీరున్నారు, దయచేసి అది చేయండని, consider చేయాలని చెప్పి రాష్ట్రనిరుద్యోగుల పక్షాన నేను కోరుతున్నాను.

గ్రూప్ 2, గ్రూప్ 3 కి సంబంధించి భట్టన్నగారూ మీరు పోస్టులు పెంచుతామని స్పష్టంగా చెప్పారు. గ్రూప్ 2కు 2000 పోస్టులు, గ్రూప్ 3కి 3000 పోస్టులు పెంచుతామన్నారు. నిరుద్యోగ యువకులకు బస్సు యాత్రలు పెట్టి ఆనాడు ప్రభుత్వం చేస్తలేదు, మీరు బయల్దేరండని ఆనాడు ఎన్నికల్లో ఉపయోగించుకున్నారు. రాజకీయపార్టీగా ఉపయోగించుకున్నారు కావచ్చు. మరి ఈరోజుకది చేయాలి కదా? ఆరోజు చేస్తామని చెప్పి ఈరోజు చేయకపోవడం ఎంతమాత్రం మంచిది కాదు. గ్రూప్ 2లో 31.12.2015లో 439 పోస్టులను నోటిఫై చేశాం, మళ్ళీ 01.09.2016లో మరో 593 పోస్టులు కలిపి 1032 పోస్టులను నోటిఫై

చేయడం జరిగింది. అదే విధంగా, ఉమ్మడి ఎ.పి.లో గ్రూప్ 2, 2008లో కూడా ముందు 462 పోస్టులను నోటిఫై చేశారు, తరువాత 08.09.2009న మరో 220 పోస్టులు కలిపి 682 పోస్టులకు రిక్రూట్‌మెంట్ చేశారు. గ్రూప్ 1లో కూడా 2008లో మొదలు 129 పోస్టులు ఇచ్చి తరువాత 72 కలిపి 201 పోస్టులు రిక్రూట్ చేశారు. ఆ G.O. లు గానీ, ఆర్డర్లు, నిర్ణయాలన్నీ మీకు పంపిస్తాము, చూడండి అధ్యక్షా.

12.20 రా. ఇక్కడ ఈ మూడు విషయాలు కూడా సాధ్య మయ్యేటు వంటివే. మీరు అడిగినటు వంటివే, మీరు మాట ఇచ్చినటువంటివే. దయచేసి 1:100 రేషియో చేయండి. గ్రూప్ -2 పోస్టులను 2000 లకు పెంచండి. గ్రూప్-3 పోస్టులను 3000లకు పెంచి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటే ప్రజలలో మీకే మంచి పేరు వస్తుంది. లేకపోతే నిరుద్యోగ యువకులను వాడుకోని వదిలేశారు, మోసం చేశారు అనే అపప్రద మీ ప్రభుత్వానికే వస్తది. ఇందులో మాకేమీ అభ్యంతరం లేదు. ప్రతిపక్షంగా అడగడం మా బాధ్యత, అడుగుతున్నాము.

ఆరోజు పిల్లలు మీదగ్గరకు వచ్చారు. అదే పిల్లలు ఈరోజు మా ఇంటి దగ్గరకు వచ్చి అన్నా మీరు మాట్లాడండని మాకు దరఖాస్తులు ఇస్తే, ఆ పిల్లల పక్షాన అడగడం మా బాధ్యత, చేయడం మీ బాధ్యత. చేస్తే మీకు గౌరవం. చేయకపోతే రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది నిరుద్యోగులను కాంగ్రెసు పార్టీ వాడుకుని వదిలేసిందని చెడ్డపేరు, అపప్రద మీకే వస్తుంది, ఆలోచించండి. భేషజాలకు పోకుండా సరైన నిర్ణయం తీసుకుంటారని నేను ఆశిస్తున్నాను.

నేను ఎక్కువ వివరాల్లోకి పోవడం లేదు అధ్యక్షా. I am very straight. ఉదాహరణలతో చెప్పాను, ఎట్లా చేయొచ్చో చెప్పాను, ఈ రాష్ట్రంలో జరిగింది చెప్పాను, ప్రక్క రాష్ట్రాలలో జరిగిందీ చెప్పాను. ఇంకా చెప్పాలంటే చాలా ఉంది. నేను ఆ వివరాల్లోకి పోవట్లేదు.

జీఏడి విషయం అయిపోయింది, ఫైనాన్స్ సబ్జెక్టుని ఐదు నిమిషాల్లో ముగిస్తాను.

(ఈ సందర్భంగా .. జీఏడి అధికారులు ఇక్కడ లేరని కొంత మంది కాంగ్రెస్ సభ్యులు తమ సీట్లలో ఉండి అన్నారు)

జీఏడి కాకపోయినా సబ్జెక్టు మీకు తెలిసిందే కదా. ఎట్లా పోతారు ఆఫీసర్లు ఇక్కడ అసెంబ్లీ జరుగుతావుంటే? ఎం.ఎల్.ఎలు, మినిస్టర్లు, ఉపముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉంటే ఆఫీసర్లు ఎట్లా పోతారు? అట్లా పోతారా,?జీఏడి వాళ్ళు లేరని అంటున్నారు.

అధ్యక్షా, ఫైనాన్స్ డిపార్టుమెంట్‌లో ఉపముఖ్య మంత్రిగారికి నా రెండు మూడు విజ్ఞప్తులు ఉన్నాయి. మీరు మీ మ్యానిఫెస్టోలో ఉద్యోగులకు సంబంధించిన చాలా విషయాలు చెప్పారు. మీరేమన్నారు మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే నాలుగు డిఏలు ఇస్తామన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీకు మంచి మెరుగైన పిఆర్‌సి ఇస్తామన్నారు. ఏమైంది, డిఏ ఏమైంది, మెరుగైన పిఆర్‌సి ఏమైంది?

పార్లమెంటు ఎన్నికలకి ముందు ముఖ్యమంత్రిగారు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో మీటింగు పెట్టి, రేపే క్యాబినెట్ మీటింగు ఉంది, మీ డిఏల మీద నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు హామీని ఇచ్చినట్లు పతాక శీర్షికన మరుసటిరోజు పత్రికలలో చదివాము. కావాలంటే పత్రికలు తెచ్చి మా శ్రీధర్ బాబు గారికి రేపు చూపిస్తాము. ఆ తెల్లారి ఈనాడు, సాక్షి, జ్యోతి పేపర్లలో మెరుగైన పిఆర్‌సి ఇవ్వబోతున్నాం, డిఏలు ఇస్తున్నామని వార్తలు వచ్చాయి. మీకు చూపించమంటే తెచ్చి చూపిస్తాను. సరే అవి ఇస్తారా, ఇవ్వరా? మీ మ్యానిఫెస్టోలో లేదా, అది చూపించమంటారా? మీ మ్యానిఫెస్టోలో వెంటనే డిఏ ఇస్తామని మీరు చెప్పారా, లేదా? చెప్పండి. మీ మ్యానిఫెస్టో తీసి చదవమంటారా?

దయచేసి మేము కోరేది ఒక్కటే. నేను భట్టిగారిని సూటిగా అడుగుతున్నాను. ఈ ఉద్యోగులకు నాలుగు డిఏలు ఎప్పుడు ఇస్తారు? పిఆర్‌సి ఎప్పటిలోగా

అమలుచేస్తారు? ముఖ్యంగా రిటైర్ అయిన ఉద్యోగులకు..సుప్రీంకోర్టు జడ్జిమెంట్ కూడా ఉంది. వాళ్ళు కోర్టుకు వెళ్ళే ప్రమాదం ఉంది. ప్రభుత్వం గౌరవం పోతది, ప్రతిష్ట పోతది. వాళ్ళకి గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, కమ్యుటేషన్, రిటైర్ అయిన ఉద్యోగులకు చివరిరోజు డబ్బులిచ్చి పంపడం గతంలో ఉన్న ప్రాక్టీసు. మీరు అధికారంలోకి వచ్చాక ఎంతమంది రిటైర్ అయ్యారు, వాళ్ళకు డబ్బులు చెల్లించారా? లేదా? ఎప్పటిలోగా చెల్లిస్తారో నాకు క్లారిటీ ఇవ్వాల్సిందిగా భట్టిగారిని నేను కోరుతున్నాను.

ఇకపోతే ఉద్యోగులకు సంబంధించిన చిన్న చిన్న బిల్లులు. వాళ్ళ అవసరాల కొరకు; మెడికల్ అవసరాలు, పిల్లల చదువులు, జి.పి.ఎఫ్ లోన్, మెడికల్ బిల్స్, వీటితోపాటూ లక్షల్లో టి.ఎ, డి.ఎ బిల్లులు పెండింగులో ఉన్నాయి. దయచేసి ఈ చిన్న చిన్న బిల్లులను క్లియర్ చేయాలని నేను మీద్వారా కోరుతున్నాను.

మీరు జి.ఓ.నెం. 317ను పరిష్కరిస్తామని చాలా గొప్పగా చెప్పారు. ఎనిమిది నెలలు ఐనా ఒక్క అంగుళం కూడా ముందుకు కదలని పరిస్థితి. దానిమీద దృష్టిపెట్టండి. ఇ.హెచ్.ఎస్ ఎంప్లాయీస్ హెల్త్‌స్కీం, కాంట్రిబ్యూటరీ స్కీం, ఆరోజు ఉద్యోగస్తులందరూ అన్‌లిమిటెడ్‌గా మాకు హెల్త్ ఇన్స్యూరెన్సు కావాలి అంటే ఆరోజు మేము క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకొని జి.ఓ కూడా ఇచ్చాము. దాని అమలు ప్రక్రియ ప్రారంభించాలని మీద్వారా భట్టి విక్రమార్కగారిని కోరుతున్నాను.

ఉద్యోగులకు సంబంధించి.. అధ్యక్షా ఉద్యోగుల గురించి మ్యానిఫెస్టోలో పేజీ నెం. 26, మా శ్రీధర్ బాబుగారు చాల కష్టపడి ప్రిపేరు చేశారు. మీకు చదివి వినిపిస్తాను. ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెండింగులో ఉన్న మూడు డిఏలను తక్షణమే చెల్లిస్తాం, ఎనిమిదినెలలు అయింది ఇంకా తక్షణం కాలేదు. అధ్యక్షా, ఇంకా ఇందులో ఇంకా చాలా వున్నాయి. ప్రస్తుతం ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్నారు. మరి ఎప్పుడు సిపిఎస్ రద్దు చేస్తారు, ఎప్పుడు ఇస్తారు, ఏడాదికి ఇస్తారా? రెండేళ్ళకు ఇస్తారా, నాలుగేళ్ళకు ఇస్తారా? నేనేమీ రేపే చేయమనడం లేదు. మీరు వెంటనే చేస్తామని చెప్పారు. ఎప్పుడు సిపిఎస్ రద్దుచేస్తారో, ఎప్పుడు పాత పెన్షన్ స్కీంను తీసుకువస్తారో చెప్పాల్సిందిగా గౌరవనీయులు భట్టిగారిని కోరుతున్నాను.

చాలా అంశాలున్నాయి. సమయం లేదు కాబట్టి నేను వాటిల్లోకి పోవడం లేదు. రాబోయే సెషన్‌లో మాట్లాడుకుందాము. మాది ఇంకొక చిన్న రిక్వెస్టు. నేను గతంలో ఆర్థిక మంత్రిగా పనిచేసినపుడు చిన్న చిన్న బిల్లులు, ఐదు లక్షలు పది లక్షలు ఉంటే వాళ్ళు సెక్రటేరియట్ చుట్టూ తిరగకుండా, రెండు కోట్లు, మూడు కోట్లు ఐదు కోట్ల వరకు ఒక్క బిల్లు కూడా పెండింగు ఉంచకుండా మార్చి 31 తేదీకి క్లియరు చేసే ఆనవాయితీ ఉండేది. కానీ ఈసారి అది జరగలేదు. ఎందుకో చిన్న చిన్న బిల్లులున్న వాళ్ళు సెక్రటేరియట్ తిరుగుతూ ఉన్నారు. పెద్ద వాళ్ళంటే ఎట్లాగో చేసుకుంటారు, ఆగే శక్తి ఉంటది వాళ్ళకి. కానీ ఒక కోటి రూపాయల లోపు ఉన్న బిల్లులను దయచేసి క్లియరు చేసి వారి ఇబ్బందులను తొలగించండి, వాళ్ళు సెక్రటేరియట్ చుట్టూ తిరుగుతున్నారు. ఇబ్బంది పడుతున్నారు. క్లియర్ చెస్తే మీకూ మంచి పేరు వస్తుంది. లేకపోతే కొన్ని లక్షల మంది ఈ ప్రభుత్వం మీద నెగిటివ్‌గా మాట్లాడుతుంటారు. అమౌంటు తక్కువ, మనుషులు ఎక్కువ ఉన్నారు. అన్ని లక్షల మంది మన గురించి నెగిటివ్‌గా మాట్లాడటం మంచిది కాదు. బిల్లులు క్లియర్ చేయడానికి మేమొక లైన్ తీసుకుని మార్చి 31వ తేదీనాడు ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క తీరుగా ఐదుకోట్ల లోపు ఉన్న ప్రతి బిల్లు క్లియరు చేసేవాళ్ళం. రెవ్యూ చేయండి, బహుశా ఇంత వరకు చేయలేదు, ఇప్పుడు చేస్తే మంచిదని, ఎప్పటిలోగా చేస్తారో కూడా క్లారిటీ ఇవ్వండి, కోటి రూపాయలలోపు ఎన్ని బిల్లులు పెండింగు ఉన్నాయో చెప్పండి.

కేంద్ర ప్రభుత్వం నుంచి ఎనిమిదివందల కోట్ల రూపాయలు ఇ.జి.ఎస్ పథకం క్రింద వచ్చి మూడునెలలు అయింది. గ్రామాలలో పనిచేసిన వాళ్ళు ఇబ్బంది

పడుతున్నారు. కాంట్రిబ్యూటరీ షేర్ రూ. 350 కోట్లు, ఈ 1150 కోట్ల రూపాయలను ఖర్చు పెడితే మళ్ళీ రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ వస్తది కదా ఢిల్లీ నుంచి. ఎనిమిది వందలు మీరు వాడకపోవడం ద్వారా గ్రామ పంచాయితీలు, స్కూల్ కాంపౌండ్‌లు కట్టిన వాళ్ళు, అంగన్‌వాడీ భవనాలు కటిన వాళ్ళు, సిసి రోడ్లు వేసినటువంటి వాళ్ళు ఈరోజు రోడ్డున పడి ఇబ్బందిపడే పరిస్థితి ఉంది. దయచేసి ఢిల్లీ నుంచి వచ్చిన రూ.800 కోట్లు ఇ.జి.ఎస్ నిధులు తక్షణమే విడుదల చేయాలని కోరుతున్నాను.

గ్రామపంచాయితీలు – నేను ఉపముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్ని డబ్బులు గ్రామపంచాయితీలకు ఇచ్చారో చెప్పండి. ఎనిమిది నెలల కాలంలో గ్రామ పంచాయితీలకు ఏమైనా ఎనిమిది రూపాయలు ఇచ్చారా? ఇస్తే ఎప్పుడు ఇచ్చారు, ఎన్ని పైసలు ఇచ్చారో చెప్పండి. బుగ్గలకు పైసల్లేవు, బ్లీచింగ్ పౌడరుకు పైసల్లేవు, డీజిల్ కు పైసల్లేవు, దోమల మందుకు పైసల్లేవు, గడ్డిపరకకు పైసల్లేని పరిస్థితి. వైద్య ఆరోగ్య శాఖకు, పంచాయితీరాజ్ శాఖకు దగ్గర సంబంధం ఉంటది. పంచాయితీరాజ్ శాఖ బాగా పనిచేయగలిగితే ఆసుపత్రుల్లో పేషెంట్లు చాలా తక్కువ మంది ఉంటారు. లేకపోతే వైరల్, డెంగ్యూ, మలేరియా లాంటి జ్వరాలతో ఈరోజు ఆసుపత్రులన్నీ కిటకిటలాడు తున్నాయి.

మొన్న ఏదో పేపర్లో చూశాను. 60 పడకల ఆసుపత్రిలో 120 మంది పేషెంట్లు ఉన్నారని ఏదో పత్రికలో వార్త చూశాను. ఈ రోగాలు ఎందుకు పెరుగుతున్నాయంటే గ్రామాలలో ఇబ్బంది ఉన్నది కనుక పెరుగుతున్నాయి. దయచేసి 15వ ఆర్థిక సంఘం నుంచి వచ్చిన 800 కోట్లు వచ్చాయా? రాలేదా. మీరు వీటిని ఎప్పటిలోగా విడుదల చేస్తారో క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

సర్పంచులు, ఎం.పి.టి.సిలు, జెడ్.పి.టి.సిలు పదవుల నుంచి దిగిపోయి వారి జీతాలు రాక పెండింగులో ఉన్నాయి. వాళ్ళు చేసిన పనులు పెండింగులో ఉన్నాయి. దయచేసి వాటిని విడుదల చేయాలని గౌరవ ఉపముఖ్య మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా మన ఊరు-మనబడి. మంచి కార్య క్రమం, మా సబిత గారు కూడా చెప్పారు. మీ ఇష్టం ఉంటే కొనసాగించండి, పేరు మార్చుకుని కొత్త పథకం పెట్టుకుంటే పెట్టుకోండి. మాకేమీ అభ్యంతరం లేదు. ప్రజలు మీకు అవకాశం ఇచ్చారు. కానీ చేసిన పనులకైతే బిల్లులిచ్చి వాటిని పూర్తి చేయాలని, వారు సంవత్సర కాలం నుంచీ ఎదురు చూస్తున్నారు. ఆ బిల్లులు విడుదల చేసి, అసంపూర్తిగా ఉన్న స్కూళ్ళను పూర్తి చేసి తరువాత కొత్త స్కూళ్ళకు కొత్త పేర్లు పెట్టుకోండి. మీకు నచ్చిన రీతిలో చేయండి కానీ మధ్యంతరంగా ఉన్నటువంటి పనులను పూర్తి చేయాలని, పెండింగులో ఉన్న బిల్లులను క్లియరు చేయాలని కోరుతున్నాను.

ఫీజు రీయింబర్సుమెంట్- మీరే రాశారు మీ పుస్తకంలో, మీ మ్యానిఫెస్టోలో రాశారు. పెండింగులో ఉన్న ఫీజు రీయింబర్సుమెంట్ ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ, ఇ.డబ్యు.ఎస్ వర్గాల విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్సుమెంటుతోపాటూ పాత బకాయిలు పూర్తిగా చెల్లింపు అని రాశారు. కానీ ఇప్పుడేమంటున్నారు, పాత బకాయిలు ఇవ్వమంటున్నారు. ఇది కరెక్టు కాదు. ఆనాడు మేము అధికారంలోకి వచ్చినపుడు దాదాపు రెండు వేల కోట్ల రూపాయలు కిరణ్‌కుమార్‌గారి ప్రభుత్వం మాకు బకాయిలను ఇచ్చి పోయింది. ఆ బకాయిలన్నీ మేము ఆరోజు చెల్లించాము. పదేళ్ళ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 20 వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్సు మెంటు క్రింద మా ప్రభుత్వం చెల్లించింది.

12.30 రా. అధ్యక్షా రూ. 20 వేల కోట్లు మా ప్రభుత్వం చెల్లించింది. మధ్యలో రెండేళ్లు కరోనా వచ్చినా, తొమ్మిదిన్నర సంవత్సరాల్లో రూ.20 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ చేశాం, దయచేసి మీరు కూడా ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తి చేయండి, ముందుకు తీసుకుపోండి, పిల్లలు రోడ్ల మీదకు వస్తున్నారు. పిల్లల భవిష్యత్తు దెబ్బతినకుండా చూడాలని చెప్పి, గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రిగారిని కోరతా ఉన్నాను.

మిడ్ డే మీల్స్ గురించి మొన్న నేను మాట్లాడితే రిలీజ్ చేశాం అని చెప్పారు. ఈరోజు కూడా 9వ తరగతి, 10వ తరగతి పిల్లలకు జనవరి, మీ ప్రభుత్వం వచ్చినప్పటి

నుండి ఇప్పటివరకు మిడ్ డే మీల్స్‌కు సరుకులకు గాని, వంట వండేటోళ్లకు గాని డబ్బులు రాలేదు, వెరిఫై చేసుకోండి. 9, 10వ తరగతి పిల్లలకు మిడ్ డే మీల్స్ పెండింగ్ ఉన్నది. దయచేసి రిలీజ్ చెయ్యండి. మొన్న నేను పెన్షన్ల గురించి మాట్లాడంగానే మీరు చాలా బాగా స్పందించారు. పెన్షన్లు రిలీజ్‌చేసినందుకు I felt so happy. నిజంగానే అయిందనుకున్నా. నేను మీకు థాంక్స్ కూడా చెప్పాను. కాని గ్రౌండ్‌లోకి పోతే ఏమయిందంటే పెండింగ్‌లో రెండు నెలల పెన్షన్ ఉంది. జూన్, జూలై ఉంటే, మీరేం చేశారు, జూన్ నెల పెన్షన్ వెయ్యికోట్ల రూపాయలు రిలీజ్ చేశారు, అదీ నేను మాట్లాడినంక. కాని జూలై నెల అంటే మీరేమన్నారు, అరె, ఇంకా రెండు రోజులుంది కదా అన్నారు. ఇవ్వాళ ఇప్పటికే డేట్ అయితే మారింది. రాత్రి 12 గంటల వరకు 29 వ తారీఖు. ఇప్పుడు 12.30 అయింది. అంటే 30వ తారీఖు వచ్చింది. ఇంకా ఒక్కటే రోజు ఉన్నది. అంటే ఇవ్వాళ, రేపట్లో జూలై నెలకి వెయ్యి కోట్ల రూపాయలు ఇవ్వాలి కదా. ఇవ్వాళిస్తరా, రేపిస్తరా, లేకపోతే ఆగస్టు వస్తే, రెండు నెలల పెన్షన్ మళ్లీ బాకీ అయితరు మీరు. మీరు బాకీ లేదని అసెంబ్లీని తప్పుదోవ పట్టించడమూ, క్లియర్ చేశామని చెప్పడము మంచిది కాదు. ఇవ్వాళ 30వ తారీఖు. 30, 31 లోప్పు జూలైపింఛన్ కూడా ఇవ్వాలి. రెండు రోజులైతే, రెండు నెలల బాకీ అయితరు. అదొక సారి దృష్టికి తెస్తున్నాను.

అధ్యక్షా, అలాగే మన ఊరు-మన బడి క్రింద కూడా, మీరు అర్థం చేసుకోండి, నాబార్డ్ టై అప్ ఉన్నది. రాష్ట్రప్రభుత్వ ఖజానా నుండి ఇవ్వవలసిన అవసరం లేదు. నాబార్డ్ నుండి మనం డ్రా చేసుకుంటే, మళ్లీ నాబార్డ్ మనకు రీ-పే చేస్తుంది. అందువల్ల అప్పుడు మేము నాబార్డ్ నుండే పెట్టాము. ఆల్‌రెడీ దానికి డబ్బు టై అప్ ఉన్నది. అనవసరంగా ఇదేదో పాత ప్రభుత్వం పనని, మధ్యలో ఉన్న పనులు ఆపకండి. దాన్ని పూర్తిచేసే ప్రయత్నం చెయ్యండి. నాబార్డ్‌తో మనకు టై అప్ ఉంది, డబ్బులున్నయి. డ్రా చేసి, ఆ పనులను పూర్తిచేస్తే పిల్లలకు మేలు జరుగుతదని నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, మీరు బడ్జెట్‌లో ఫైనాన్స్ డిపార్టుమెంట్‌కి సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరంలో కట్టేటటువంటి ప్రిన్సిపల్ మరియు ఇంట్రెస్ట్ అమౌంట్లను తక్కువ చూపించారనేది నా అనుభవం. నా అనుభవంతో నాకు అనిపించింది. నిజంగా తక్కువ చూపించారా, యాక్చువల్ ఎంతున్నది, నిజంగా ఎందుకు తక్కువ చూపించారు, తక్కువ చూపిస్తే మరి how do you go? మీరు ఏ రకంగా దాన్ని మ్యాచ్ చేస్తారు, ఏ రకంగా దాన్ని మీట్ అవుతారు అనేది కూడా ఆర్థిక మంత్రిగారు క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. దయచేసి ఆన్సర్లు మేము రాతపూర్వకంగా పంపుతామని కాదు, ఇంత ఓపిగ్గా రాత్రి పన్నెండున్నర అయినా మేము కూర్చున్నామంటే ఏదన్నా ప్రజలకు కొంత రిలీఫ్ రావాలి. గతంలో మీరొక విషయం గుర్తు పెట్టుకోండి. ఇక్కడ నుంచి మీరు అడిగితే, మా ముఖ్యమంత్రిగారు లేచి, అనేక విషయాలు, అప్పటికప్పుడు Yes, we are doing it అని చెప్పి, 24 గంటల్లో మేము బేషజాలకు పోకుండా, కేసీఆర్‌గారు మీరు అడిగితే అనేక సమస్యల్ని పరిష్కారం చేశారు. అసెంబ్లీ అంటే మంచి చర్చలకు వేదిక. ప్రజలకు కొంత మేలు చెయ్యాలి. కొన్ని పరిష్కారాలు చూపించే విధంగా ఉండాలి. దయచేసి మేము చెప్పినటువంటి విషయాలు ఈరోజు ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు గనుక మీరు వాటన్నిటిని పరిష్కరిస్తారని ఎంతో ఆశతో, ఇంత లేటయినా మీరు సమయం ఇచ్చినందుకు స్పీకర్‌గారికి ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్:- 19 పద్దుల పై చర్చ ముగిసింది. సంబంధిత మంత్రులు వారి వారి శాఖల పై ఒకరి తరువాత ఒకరు సమాధానాలిస్తారు. I request the Deputy Chief Minister to give reply to the Demands for Grants.. Fiscal Administration, Planning, Survey and Statistics and also the Demand for Energy.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (మధిర):- అధ్యక్షా, ఇప్పుడు రాత్రి 12.35 నిమిషాలవుతోంది. అంటే ఇంతవరకు ఓపిగ్గా ఈ ప్రభుత్వం సభను నడుపుతూ, మీ అందరూ చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని, వాటి పై సమాధానాలు చెప్పడానికి మీ అందరి ముందు సభను

నడుపుతున్నామంటేనే ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం అన్నా, ఈ సభ అన్నా, ప్రతిపక్షం అన్నా ఎంత గౌరవం ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే పెద్దగా చెప్పాల్సిన అవసరం కూడా లేదు. ఇంకా మీరన్నట్లు మీరు ముగించుకొని, వెళ్లిపోతారా, మేం మాట్లాడితే ఉంటారా అంటే మాకేం అభ్యంతరం లేదు అధ్యక్షా. తెల్లవార్లు కూడా మీరు మాట్లాడతామంటే కూడా మేం వింటానికి సిద్ధంగా ఉన్నాం, సమాధానం చెప్పడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. ఏం ఇబ్బంది లేదు, మేం మొదట్నుంచి చెబుతూనే ఉన్నాం. చాలా ధైర్యంగా చెప్పాం, అందుకే ఇప్పటివరకూ నడిపాం. లేకపోతే మేము సాయంత్రం 3 గంటలకో, 4 గంటలకో ముగించుకుని వెళ్లే వాళ్లం. అధ్యక్షా, నేను ముందుగా సమాధానాలు అన్నీ చెప్పేటప్పుడు ఒక విషయం స్పష్టంగా మీ దృష్టికి తీసుకురాదలచు కున్నాను. హరీష్‌రావు గారు చాలా విషయాలు మాట్లాడారు. సరే, వారి సబ్జెక్టులోకి వచ్చేముందు నేను విద్యుత్తు శాఖకు సంబంధించి మిత్రులు జగదీష్‌రెడ్డిగారు మాట్లాడినటువంటి అంశాల పైన కొంత మీ దృష్టికి, సభ దృష్టికి ఈ రాష్ట్ర దృష్టికి కూడా తీసుకురావాలనుకుంటున్నాను.

ఈ సభ ప్రజాస్వామ్యానికి అత్యున్నతమైనటువంటి ఒక వ్యవస్థ అధ్యక్షా. దేవాలయం లాంటిది. ఇక్కడ మనందరం కూర్చుని, రాష్ట్ర ప్రజల సమస్యల గురించి చర్చించి, పరిష్కరించి వారి సమస్యలకొక పరిష్కారం చూపిస్తూ, వారి జీవన ప్రమాణాలు పెరగడానికి వారి జీవితాల్లో మార్పు రావడానికి మనందరం ఇక్కడ కూర్చుని, మాట్లాడతా ఉన్నాం అధ్యక్షా. దాదాపు 4 కోట్ల మందిలో కొద్ది మందికి మాత్రమే అవకాశం వస్తుంది, ఇక్కడిదాకా వచ్చి,మాట్లాడడానికి. అలా ఇక్కడికి వచ్చిన మనందరం, నాకు తెలిసి, narrow minded గా కాకుండా, అత్యంత broad minded గా ఉన్నతంగా ఎదిగి, రాష్ట్రప్రయోజనాలు గురించి ఆలోచన చేసి, చర్చలు చేయడం చాలా మంచి సాంప్రదాయంగా నేను భావిస్తున్నాను.

వారు అక్కడ నుండి మాట్లాడేటప్పుడు విద్యుత్తు గురించి చాలా అంశాలు వచ్చాయి. సుదీర్ఘకాలం ఎనిమిదిన్నర సంవత్సరాలు వారు ఆ శాఖకు మంత్రిగా పనిచేశారు. నేను నిన్న మాట్లాడాను, అంతకుముందు white paper పెట్టినప్పుడు కూడా విద్యుత్తు శాఖ గురించి స్పష్టంగా, ఉన్నదున్నట్లు లెక్కలతో సహా చెప్పాను. వారు మళ్లీ ఈరోజు అదే విషయాలు పదేపదే మాట్లాడుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు లేచి కొన్ని విషయాలు ఈ సభ దృష్టికి తీసుకువచ్చారు. అవి ఏంటంటే భద్రాద్రి పవర్ స్టేషన్ గురించి, యాదాద్రి పవర్ స్టేషన్ గురించి మాట్లాడుతూ భద్రాద్రి పవర్ స్టేషన్ దేశం అంతా కూడా సబ్ క్రిటికల్ టెక్నాలజీ నుండి సూపర్ క్రిటికల్ టెక్నాలజీలోకి పోదాం అనుకునే సమయంలో మీరు ఎందుకు అందులోకి పోయి, రాష్ట్రం మీద ఇంత భారం వేశారు, దీని వల్ల రాష్ట్ర ఖజానాకు పెద్ద భారం పడుతుందని అంటే, వారు లేచి, హరీష్‌రావుగారు, జగదీష్‌రెడ్డిగారు ఒక మాట అన్నారు. ఎనర్జీ మంత్రిగారు సమాధానం చెప్పగలరు కదా, ముఖ్యమంత్రిగారు కావాలని, డెప్యూటీ సీఎం గారికి రావలసిన ప్రచారాన్ని అడ్డుకోవడం కోసమే ఆయన మాట్లాడతా ఉన్నారు, పోటీపడుతూ ఉన్నారు మీ ఇద్దరు అని.

ఒక విషయం నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను అధ్యక్షా. ఇవ్వాళ వేంగాని,మీరు గాని లేకపోతే ముఖ్యమంత్రిగారు కాని ఒక చీప్ పబ్లిసిటీ కోసం ఆరాటపడే స్థాయిలో మాత్రం మనం ఎవరమూ లేము. ఉండకూడదు కూడా. ఇంకా పేపర్లో మా గురించి నాలుగు రాతలు వస్తే బాగు, అవి చదువుకుందాం అనే స్థాయిలో,ఆలోచనలో మనమెవరం లేము. ఇక్కడున్న వాళ్లందరం కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం మనం ఎంత లోతుగా అధ్యయనం చేసి,ఉన్నతమైన ఆలోచనతో వాళ్ల సమస్యలను పరిష్కరించడం కోసం ఏ రకంగా ప్రయత్నం చేయాలని ఆలోచన చెయ్యాలి తప్ప, ఇటువంటి చీప్ జిమ్మిక్స్ కోసం, చీప్ పబ్లిసిటీ కోసం మేమెవరం లేము అధ్యక్షా, ఉండం కూడా. ఆ ఆలోచన కూడా మాకెవరికీ లేదు.

12.40 రా. మీకు కూడా అటువంటి ఆలోచన లేదనే నేను అనుకున్నాను. మనకు ఆ ఆలోచన కూడా

ఉండకూడదు. రాష్ట్రం వచ్చేనాటికి 7778 మెగావాట్ల విద్యుత్తు మాత్రమే ఉండగా 2014 మేము వచ్చిన తరువాత దాదాపు 11705 మెగావాట్లకు అది అంతా మా నాయకత్వంలో పెంచామని చెప్పారు. మీ నాయకత్వంలోనే చేశారు కరెక్టే అయితే చేసిన ప్రాజెక్టులు కనపడాలి కదా. ఇప్పటికే ఆ అంశం గురించి మూడు సార్లు చెప్పడం జరిగినప్పటికీ, మళ్లీ చెప్పవలసిన పరిస్థితి ఉత్పన్నమవుతుంది. పవర్ ప్రాజెకులనేవి కంటికి కనపడే ప్రాజెక్టులు. ఆ రకంగా ఈ రాష్ట్రం వచ్చిన తరువాత దుర్భిణీ వేసి చూసినప్పటికీ మీరు మొదలు పెట్టింది భద్రాద్రి మరియు యాదాద్రి రెండు పవర్ ప్రాజెక్టులను మొదలు పెట్టారు. ఇవి రెండూ కాకుండా ఇంకా ఏమన్నా మొదలు పెట్టారా అని పదేపదే అడిగినా ఎప్పుడు చెప్పరు కానీ ప్రొడక్షన్ మొత్తం మాదేనని చెబుతారు. ప్రాజెక్టే మొదలు పెట్టనిది ప్రొడక్షన్ ఎక్కడ నుండి వస్తుంది? 19483 మెగావాట్ల ప్రొడక్షన్ ఈ రాష్ట్రానికి రావడానికి గల కారణం 2014 కంటే ముందే కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెట్టి ప్రొడక్షన్‌కు ఇచ్చింది ఒక కారణమైతే, ఆ తరువాత ప్రాసెస్‌ను ప్రారంభించడం, రాష్ట్ర విభజన సందర్భంగా జనాభా వినియోగం ప్రకారం రాష్ట్రాలకు ఎక్కువ మొత్తంలో పవర్‌ను అందించాలనే ఆలోనతో ఆనాటి యూపిఏ ఛైర్‌పర్సన్‌గా ఉన్న సోనియాగాంధీగారు ఎక్కువగా ఇచ్చిన పర్సెంటేజ్ కారణాలని చెప్పవచ్చు. ఆ తరువాత ప్రొడక్షన్ వచ్చి ఈరోజు మనందరికీ అందుబాటులోకి వచ్చింది. వాటన్నింటిని కలుపుకొని మా హయాంలో మేమే చేశామని అంటే ఎలా, ఇప్పటికైనా చెప్పండి మీరు తీసుకొచ్చిన ప్రాజెక్టులెన్ని, భద్రాద్రి పవర్ ప్రాజెక్టు నుండి 1080 మెగావాట్లు మాత్రమే వచ్చింది అది కూడా ఈ పది సంవత్సరాల కాలంలో చివరి ఎనిమిదన్నర సంవత్సరాల తరువాత వచ్చింది. 2014 నుండి రాలేదు. చివరిలో వచ్చిన ఆ 1000 మెగావాట్లు కలుపుకొని గతంలో వచ్చిన దాదాపు 18000 మెగావాట్లనన్నింటిని కలుపుకొని మొత్తం మేమే తీసుకొచ్చామని చెబితే ఇంత కంటే అన్యాయం ఏం ఉంటుంది అధ్యక్షా? వీటిని చేయకపోగా కొన్ని కోట్ల రూపాయలు అప్పులు తీసుకొచ్చి యాడ్ చేసి పోయారు.

(సభ్యులు శ్రీ హరీష్ రావుగారు క్లారిఫికేషన్‌కు సమయం ఇవ్వాలని కోరగా.. తప్పని సరిగా ఇస్తామని డెప్యూటీ సీఎం అన్నారు)

ఎంత సమయం అయినా మాట్లాడడానికి అవకాశం ఇస్తానని నేను ప్రారంభంలోనే చెప్పాను.

అదే విధంగా పిట్ హెడ్స్ దగ్గర నిర్మించాల్సిన ప్రాజెక్టులు విజయవాడ, కడప దగ్గర ఎందుకు పెట్టారని అడుగుతున్నారు. విజయవాడ దగ్గర ఏర్పాటు చేసిన రోజులకు, ఇప్పటి రోజులకు చాలా తేడా ఉంది అధ్యక్షా. ఆరోజుల్లో ట్రాన్స్‌మిషన్స్ ఇంత పెద్ద ఎత్తున అందుబాటులోకి రాలేదు. లోడ్ ఎక్కడ అవసరం ఉందో, ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ పెట్టుకునే పరిస్థితులు ఉత్పన్నమయి ఉన్నాయి. కానీ ఈరోజు ఆ పరిస్థితి లేదు. ట్రాన్స్‌మిషన్స్ పెద్ద ఎత్తున డెవలప్ అయ్యాయి, గ్రిడ్ కూడా అందుబాటులోకి వచ్చింది. ఎక్కడో ఉన్న జమ్ము కాశ్మీర్ లాంటి ప్రాంతంలో ఏర్పాటు చేసుకున్నా కూడా, దేశంలో ఎక్కడ అంటే అక్కడ ట్రాన్స్‌మిషన్స్ పెట్టుకునే విధంగా పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. నీకు ఈరోజు కోల్ ట్రాన్స్‌పోర్టేషన్‌కి సంబంధించి యాదాద్రిలో పెట్టిన పవర్ ప్రాజెక్టు వల్ల సంవత్సరానికి దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు అంటే 30 సంవత్సరాలకు 30 వేల కోట్లు రోడ్ ట్రాన్స్‌పోర్టు మీద భారం పడుతుంది. ఆనాడు బొగ్గు, నీళ్లు ఉన్న దగ్గర పెట్టుకొని ఉంటే ఈ 30 వేల కోట్ల భారం రాష్ట్రం మీద పడి ఉండేది కాదు. ఇవన్నీ తెలిసి కూడా మాట్లాడితే తప్పని సరిగా చెప్పాలనే పరిస్థితుల్లో నేను చెప్పడం జరిగింది. ప్లాంటును నిర్మించేటప్పుడు రోడ్డు, రైలు కనెక్టివిటి, నీళ్లు వీటన్నింటిని చూసుకుంటారు. మరి వాటికి ఎక్కడ ఉన్నాయి? రోడ్డు కనెక్టివిటీ లేక యాదాద్రి పవర్ ప్రాజెక్టు దగ్గర నుండి నాలుగు నిమిషాలకు ఒక లారీ బయటికి పోతుంది. నాలుగు నిమిషాలకు ఒక లారీ బయటికి పోవాలంటే అక్కడున్న తాళ్లవీరప్ప గూడెం లాంటి చిన్న చిన్న గ్రామాల మధ్యలో నుండి పోతే చిన్న ఇరుకు రోడ్డులో నుండి బూడిదని తీసుకొని పోతుంటే ఆ రోడ్లన్ని బూడిదతో నిండిపోయే ప్రమాదం ఉంది. రోడ్డు వైడనింగ్ శాంక్షన్ చేశారా అంటే అది చేయలేదు. రైలు కనెక్టివిటీ

ఉందా అదీ చేయలేదు. ప్రాజెక్టును త్వరితగతిన ఏర్పాటు చేస్తారా అంటే చివరికి ఎన్‌జిటి వారు దానిని క్యాన్సిల్ చేసి, ఎన్విరాన్‌మెంట్ వారు క్యాన్సిల్ చేసి ప్రక్కన పెడితే 30.09.2022 నాడు ఇచ్చిన దానిని సస్పెండ్ చేస్తే మళ్లీ మేము అధికారంలోకి వచ్చి దానిపైన పబ్లిక్ హియరింగ్ పెట్టి, మేము క్లియరెన్స్ తెచ్చేంతవరకు యాదాద్రి పవర్ ప్లాంటు గురించి పట్టించుకోలేదు అధ్యక్షా. వారు మళ్లీ తగుదునమ్మా అని మా నల్గొండ జిల్లాలో వద్దా, కావాలా, ఆయనా, ఈయన అని మాట్లాడుతుంటే నాకు ఆశ్చర్యమేసింది. కావాలా వద్దా అనే దానికంటే కూడా నల్గొండ జిల్లాకు వస్తున్నటువంటి వాటి వల్ల ఫలితమేమిటి, దాదాపు 35 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాము, దాని ద్వారా ఆ జిల్లాకు వచ్చే ప్రయోజనాలను చూసుకొని చేసుకోవాలి తప్ప, వీకు వద్దా అని అడిగితే ఎందుకు వద్దంటారు అధ్యక్షా. వాటికి కావలసిన సదుపాయాలన్ని చూసుకొని ఏర్పాటు చేయవలసిన చోట ఏర్పాటు చేయలేదు. పవర్‌కు సంబంధించి ఇది వాస్తవ పరిస్థితి.

వారిని ఛాలెంజ్ చేస్తున్నాను, వీరిని ఛాలెంజ్ చేస్తున్నాను, ఆయన మీద కేసులున్నాయి, నా మీద కేసులున్నాయి అని వారు చాలా విషయాల గురించి మాట్లాడుతున్నారు. ఆ కేసుల గురించి ఎందుకు అధ్యక్షా. పవర్ సెక్టార్ గురించి మనం మాట్లాడుకుంటున్నాము. నేను చెప్పిన లెక్కలలో ఏం తేడా లేదు కదా. జగదీష్‌రెడ్డిగారికి నేను చెప్పేదేమంటే ఎనిమిదిన్నర సంవత్సరాలు మీరు విద్యుత్తు శాఖ మంత్రిగా ఉన్నారు. మీ సొంత జిల్లాలో యాదాద్రి పవర్ ప్రాజెక్టును నిర్మించుకున్నారు. మీరు మాట్లాడుతూ, ఏజెన్సీవారు లేరు, వారి ముక్కు మొహం కూడా నాకు తెలీదని అన్నారు. 35 వేల కోట్ల రూపాయల పవర్ ప్రాజెక్టును మీ జిల్లాలో పెట్టుకొని మీరు ఎనిమిదన్నర సంవత్సరాలు పవర్ మంత్రిగా ఉండి అక్కడికి వెళ్లి ఎవరు పని చేస్తున్నారు, ఏ ఏజెన్సీ పని చేస్తుందో రెవ్యూ చేసుకోకుండా ఆ సమయం మొత్తంలో మీరు మాజీ ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు వారి వెంట ఒకసారి, ఒక చిన్న డిస్పెన్సరీని ఇనాగురేట్ చేయడానికి వెళ్లినప్పుడు రెండవ సారి అంటే కేవలం రెండు సార్లు మాత్రమే వెళ్లారు. సరిగ్గా దృష్టికేంద్రీకరించి రెవ్యూ చేసి ఉంటే ఎప్పటి ప్రొడక్షన్ అప్పుడు వచ్చేది. దానిని అలా గాలికి వదిలేసి, చేయకపోవడం వల్ల రేటు విపరీతంగా పెరిగి రాష్ట్రానికి పెనుభారంగా మారింది.

అదే విధంగా మిత్రులు అక్బరుద్దీన్ మాట్లాడుతూ, ఎనర్జీ బడ్జెట్‌కి సంబంధించి దీనిలో దాదాపు రూ. 16 వేల కోట్లకు గానూ, రూ.12 వేల కోట్లు చూపించారన్నారు. వారికి చిన్న కరెక్షన్ ఏమిటంటే డిమాండ్ నెం. 35 తోపాటు డిమాండ్ నెం.21 మరియు 22 కూడా చూసి ఉంటే రూ.16410 కోట్లకు సంబంధించినటువంటిది స్పష్టంగా మీ దృష్టికి వస్తుంది. దానిని చూసుకోవాలని మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఎక్కువ వడ్డీ ఉన్న లోన్లను డెట్ స్వాప్ చేసే ప్రయత్నం చేస్తున్నారా అని అడిగిన ప్రశ్నకు సమాధానం.. అవును. విపరీతంగా పిఎఫ్‌సి లాంటి దాని నుండి 10.75 శాతం నుండి 11.25 శాతంతో రూ. 31795 కోట్లు అప్పు చేశారు. వీటికి సంబంధించి ఇప్పటికే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగారిని, ప్రధాన మంత్రిగారిని కలవడం జరిగింది. ఈ డెట్‌కు సంబంధించి స్వాప్ చేసి తక్కువ రేట్ ఆఫ్ ఇంట్రస్ట్‌తో దీనిని తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నాము. మా ప్రయత్నం ముందుకు సాగుతుంది. హరీష్ రావు గారు అడిగిన ప్రశ్నకు ఎఫ్ఆర్‌బిఎం గురించి నిన్న స్పష్టంగా సమాధానం చెప్పడం జరిగింది, మళ్ళా చెప్తాను.

బ్రాహ్మణ పరిషత్తు గురించి అక్బర్ గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, 2023-24 సంవత్సరంలో కేటాయించిన మొత్తాలను ఖర్చు పెట్టలేదు. ఈ సందర్భంగా సభ్యులకు తెలియజేసేదేమంటే కేవలం రూ. 27 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది.

12.50 రా. అధ్యక్షా, కానీ, మేము మాత్రం ఈ సంవత్సరం రూ. 50 కోట్లను ఇందులో కేటాయించాము. తప్పనిసరిగా ఖర్చు కూడా చేస్తాము.

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా):- రూ. 50 కోట్లు కేటాయించారా?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అవును. అధ్యక్షా, అలాగే గృహజ్యోతి పథకం గురించి చెబుతూ, సోషియో ఎకానమిక్ సర్వే నందు ఒక సంఖ్య, బడ్జెట్ ప్రసంగం నందు ఇంకో సంఖ్య ఉందని సభ దృష్టికి తీసుకొచ్చారు. అధ్యక్షా, దీనిలో గృహజ్యోతి పథకం గురించి బడ్జెట్‌స్పీచ్ పేరా నం.47 పేజీ నం.26 నందు మార్చి ఒకటో తేదీ 2024 నుండి గృహజ్యోతి సున్నా బిల్లుల జారీ ప్రాబ్లమ్ అయ్యింది. ఈ పథకంలో జూలై 15 నాటికి 45,81,676 ఇళ్ళలో వెలుగులు, జిలుగులు నింపిందని చెప్పాము. అయితే సోషియో ఎకానమిక్ సర్వే నందు మీరు 1.37 కోట్ల జీరో బిల్లులు జనరేట్ చేయబడ్డాయని అందులో చెప్పబడిందని అడిగారు. దానికి, దీనికి మ్యాచ్ కావడం లేదు. అధ్యక్షా, అది ఇళ్ళకు సంబంధించిన లెక్క, ఇది బిల్లులకు సంబంధించిన లెక్కలు. మూడు నెలల బిల్లుల లెక్కేస్తే దానికి, దీనికి సరిపోతుంది. ఈ విషయంలో కన్ఫ్యూజ్ కావద్దని తమ ద్వారా వారి దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా):- రేషన్ కార్డులు 90 లక్షలుంటే, మీరు 45 లక్షలకే ఇచ్చారు. మిగతా 45 లక్షలకు ఎప్పుడిస్తారు?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అర్హత కలిగిన వారందరికీ ఇస్తాము. మీ దృష్టిలో ఎవరైనా అర్హత కలిగిన వారుంటే, లిస్టు పంపించండి వారికి కూడా ఇస్తాము. ఏ ఒక్కరిని కూడా వదిలిపెట్టము, అందరికీ ఇస్తాము. అలాగే హరీష్ గారు ఇప్పుడే మాట్లాడుతూ, కొన్ని విషయాలు చెప్పారు. గ్రూప్-1కి సంబంధించి 1:100 ఉంది. దీనికి సంబంధించి నిర్ణయం తీసుకొని చెప్పగలరా మీరు అని అంటే, నేను వారి దృష్టికి తీసుకొచ్చేదేమంటే, ఇంతకు ముందు కూడా చర్చించాము. ఈ నోటిఫికేషన్ ఇచ్చేటప్పుడు.., మాకు చేయడానికి ఏమి ఇబ్బంది లేదు. చేయాలనే ఆలోచన ముఖ్యమంత్రి గారికి కూడా ఉంది. కాకపోతే, నోటిఫికేషన్ ఇచ్చేటప్పటికే దానిలో స్పెసిఫిక్‌గా మెన్షన్ చేయడం వల్ల ఇప్పుడు మనం 1:100 ఛేంజ్ చేస్తే ఎవరైనా కోర్టుకు పోతే, బోర్డులో ప్రాసెస్ అంతా ఆగిపోతుంది. మీరు ఎట్లాగు పదేళ్ళ కాలంలో చేయలేదు. గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదు. ప్రయత్నం చేసి పేపర్ లీక్ అయితే అది కూడా ఆగిపోయింది. మేమైనా ప్రయత్నం చేస్తున్నాము.

(అధికార పార్టీ సభ్యులు షేమ్, షేమ్ అంటూ నినదించారు)

వారికి ఉద్యోగాలు కల్పించాలని మేమైనా ప్రయత్నం చేస్తున్నాము. 1:50 నుండి 1:100 పెంచమని అడుగుతున్నారు. మేము పెంచాలని కూడా అనుకున్నాము. కాకపోతే నోటిఫికేషన్ ఇచ్చేటప్పటికల్లా మెయిన్ ఎగ్జామ్స్‌కల్లా ఆలోచన ఏమిటంటే, గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చే సమయంలో నెంబర్ మెన్షన్ చేశారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు నెంబర్ మెన్షన్ చేయలేదు కాబట్టి, మెయిన్ ఎగ్జామ్స్‌కు వచ్చే వరకు ఛేంజ్ చేసినా గానీ ఇబ్బంది కాలేదు. ఇప్పుడు నెంబర్ మెన్షన్ చేశారు కాబట్టి, రేపు ప్రాబ్లమ్ వచ్చి ఏమైనా పోస్ట్‌పోన్ అయితే మొదలుకే మోసం వస్తుంది, విద్యార్థులందరూ నష్టపోతారు. కాబట్టి ఈ విధంగా కండక్ట్ చేద్దాము, భవిష్యత్తులో నోటిఫికేషన్ ఇచ్చేటప్పుడు తప్పనిసరిగా దీని గురించి ఆలోచన చేద్దామని చెప్పి చాలామంది మిత్రులతో మాట్లాడిన తరువాత ఈ ఆలోచనకు రావడం జరిగింది.

అలాగే గ్రూప్-2, గ్రూప్-3 కి సంబంధించిన విషయం గురించి కూడా వారు అడిగారు. గ్రూప్-2, పరీక్షలను పోస్ట్‌పోన్ చేయాలని స్ట్రెస్ చేసి వారందరూ అడిగితే, వారి గురించి ఆలోచించి పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. గ్రూప్-2 లో మిస్ అయితే, కనీసం గ్రూప్-3 లోకి వచ్చేటటట్లు ఓవర్‌ల్యాపింగ్ కాకుండా ఆలోచన చేశాము. మేము గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 మిగతా ఎగ్జామ్స్ అన్ని కలిపి కూడా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేసి ఈ సంవత్సరానికి సంబంధించి ఒక జాబ్ క్యాలండర్‌ని కొద్ది రోజుల్లోనే డిక్లేర్ చేయబోతున్నాము. ఖచ్చితంగా మీరు అడిగిన అన్ని సమాధానాలు ఆ జాబ్ క్యాలెండర్‌లో దొరుకుతాయి. మీకు అప్పుడు కూడా డౌట్ ఉండి అడిగితే,

ప్రత్యేకంగా మిమ్మల్ని నా ఛాంబర్‌కు పిలిపించుకొని కూడా మీటింగ్ పెట్టి చెప్తాను.

అలాగే, మీరు అధికారంలో వచ్చిన తరువాత కోటి రూపాయల లోపు ఉన్న బిల్లులను క్లియర్ చేయండి, అన్నీ పెండింగులో ఉన్నాయన్నారు. అధ్యక్షా, నిజమే. నేను సాధ్యమైనంత వరకు క్లియర్ చేయాలనే ప్రయత్నం చేస్తున్నాను. ఇప్పటికే 50 లక్షల లోపు ఉన్నటువంటి వారికి దాదాపు చాలా వరకు క్లియర్ చేశాము. భవిష్యత్తులో కూడా మిగతావన్నీ కూడా వరుసగా చేస్తాం. దాదాపు 40 వేల కోట్లు పెండింగ్ పెట్టిపోయారు. ఒకటా, రెండా, మూడా.. రూ. 40 వేల కోట్లు పెండింగ్ పెట్టిపోతే ఆ భారాన్ని మోయలేక, ఎట్లా క్లియర్ చేయాలో అర్థంకాక ఒకటొకటి ఆర్గనైజ్ చేసుకుంటూ ముందుకు పోతున్నాము. తప్పకుండా వాటిని క్లియర్ చేసే కార్యక్రమంలో year up to the year చేసుకుంటూ పోతాము.

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా) అధ్యక్షా, ఒక డేట్ చెప్పమనండి. వారం రోజులు పడుతుందా, పది రోజులు పడుతుందా, లేకపోతే నెలరోజులు పడుతుందా, ఒక డేట్ చెప్పమనండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, వెసులుబాటును బట్టి త్వరలోనే క్లియర్ చేయడానికి మేమందరం సాధ్యమైనంత వరకు ప్రయత్నిస్తున్నాము. అధ్యక్షా, మీరు నిజంగా డేట్లు పెట్టి, నిజంగా వాళ్ళకు ఇంత ప్రేమ ఉంటే, మీరు ఆ ప్రభుత్వం దిగిపోయేలోపు, పదేళ్ళు ఎందుకు పక్కన పెట్టి పెండింగ్‌లో పెట్టారు? మీరు ప్రతి సంవత్సరం క్లియర్ చేసి ఉంటే రూ. 40 వేల కోట్లు ఎందుకు పెండింగ్‌లో ఉంటాయి? మొత్తం అంతా మీ పుణ్యమే కదా! అంత భారం ఉండటం మీ పుణ్యమే.

SRI T.HARISH RAO :- Every year I have done it for less than Rs. 1 Crore, I have done every year.

(INTERRUPTIONS)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- వారు ఇంకొక మాట కూడా అన్నారు. డిసెంబర్ 2023 నుండి జులై, 2024 వరకు ఈ 8 నెలల్లో ప్రతి నెలా చేయూత పెన్షన్ ఇచ్చాము. వారు ఇవ్వలేదని అన్నారు. అధ్యక్షా, మరీ ఇంత sweeping remarks చేస్తే ఎట్లా? జూన్ 2014 నుండి నవంబర్ 2023 బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండు నెలల బకాయిలు పెట్టి పోయారు. అవి అలాగే ఉన్నాయి. అయితే, మేము అధికారంలోకి వచ్చాక పెండింగ్‌లో పెట్టామనే మాట కరెక్ట్ కాదు. అన్ని క్లియర్ చేసుకుంటూ వస్తున్నాము.

(అంతరాయం)

అధ్యక్షా, వారు డిఏల గురించి కూడా చెప్పారు. 4 డిఏలున్నాయి. ఈ 4 డిఏలల్లో మూడు డిఏలు మీవే కదా.

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా):- ఇవ్వు మరీ.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- ఎందుకు పెండింగ్ పెట్టారు? ఒకటి కాదు, రెండు కాదు, మూడు డిఏలు పెండింగ్ పెట్టారు. మీరేదో ఇచ్చినట్లు అది ఇవ్వలేదు, ఇది ఇవ్వలేదని మాట్లాడుతున్నారు. ఇవ్వడానికే మేము ఇదంతా చేస్తున్నాము. మీరు అధికారంలో ఉన్నప్పుడు 3, 4 డిఏలు పెండింగులో ఉన్నాయి. ఒకటి మాత్రమే మేము అధికారంలో వచ్చిన తరువాత.., అది కూడా మేము ఈ మధ్య చెప్పాము. మొన్న పెద్దల సభలో కూడా చెప్పారు. కొద్ది రోజుల్లోనే దానిపై కూడా సమీక్ష చేసి, ఒక నిర్ణయం తీసుకొని ఉద్యోగస్తులందరికీ శుభవార్త చెప్తామని కూడా చెప్పాము. మీలాగా సంవత్సరాల తరబడి మాత్రం పెండింగులో పెట్టుకోము. రామగుండం పవర్ ప్రాజెక్టు గురించి రాజ్ ఠాకూర్ మాట్లాడారు.

(సభ్యులు శ్రీ టి. హరీష్ రావు నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావుగారూ, ప్లీజ్. ఇప్పటికే సమయం అయిపోయింది. డిప్యూటీ సిఎం గారు చాలా మంచిగా సమాధానమిస్తున్నారు. మీరు అడ్డు తగలకండి. ప్లీజ్, ప్లీజ్, ప్లీజ్.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- తప్పనిసరిగా దానిపై కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలన చేస్తుంది.

(అంతరాయం)

అలాగే జగదీష్ రెడ్డి గారు మాట్లాడుతూ, మీరు అధికారంలో వచ్చినప్పటి నుండి సోషల్ మీడియాలో విపరీతమైన కంప్లైట్స్ అని అన్నారు. ఈ సందర్భంగా ఒక

విషయం వారి దృష్టికి తీసుకొస్తున్నాను. మీకంటే, every day power ఎక్కువే ఇచ్చాము. Day-wise, week-wise, monthly-wise information ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. మొన్న ఇచ్చాము. ఇప్పుడు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. ఇప్పుడు సమయం రాత్రి ఒంటిగంట అవుతుంది కాబట్టి, మిగతా మంత్రులు పెద్ద వారు కూడా మాట్లాడాలి. మళ్లీ అప్రాప్రియేషన్ బిల్లు అప్పుడు కూడా మాట్లాడతాను. సోషల్ మీడియాకు సంబంధించి పవర్‌పై ట్విటర్ కంప్లైంట్ 2023 జనవరి నాడు 4,839 కంప్లైంట్‌లు వచ్చాయి. 2024 జనవరి నాడు కేవలం 2,310 కంప్లైంట్‌లు మాత్రమే వచ్చాయి.

శ్రీ కె.తారక రామారావు:- (మైకు లేకుండా) మీరు ఒత్తిడి చేసి డిలీట్ చేపిస్తున్నారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- లేదు లేదు. అది కూడా చెప్తాను సార్ ఎవరు ఒత్తిడి చేశారో, ఎందుకు చేపించారో, వారు ఎవరి దగ్గర పిఆర్ఓగా పనిచేశారో, వారు ఆ సంవత్సరం ఏ పార్టీ కోసం పనిచేశారో చెప్పమంటే చెప్తాను.

1.00 రా. అధ్యక్షా, ఒక కన్జూమర్స్‌గా ట్వీట్ చేయడం వేరు. ఒక పార్టీ కోసం పని చేసే సోషల్ మీడియా యాక్టివిస్టు కావాలని ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని పోస్టులు పెడుతున్నారు. ఫిబ్రవరి 2023వ సంవత్సరంలో 4,352 కంప్లైంట్‌లు వస్తే, 2024 కేవలం 1,786 కంప్లైంట్‌లు మాత్రమే వచ్చాయి. ఇవి రికార్డుల్లో ఉన్నాయి, ఎవరూ మార్చలేరు. మార్చి 2023వ సంవత్సరంలో 3,833 కంప్లైంట్లుంటే, మేము వచ్చిన తరువాత 2024వ సంవత్సరం మార్చి నెలలో కేవలం 1,336 ట్వీట్‌లకే మాత్రమే పరిమితం అయ్యాయి. అలాగే ఆనాటి ప్రభుత్వ హయాంలో ఏప్రిల్, 2023వ సంవత్సరంలో 7,382 ట్వీట్లుంటే, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సమస్యలన్నీ పరిష్కారం చేస్తున్నాం కాబట్టి కేవలం 708 మాత్రమే వచ్చాయి. అధ్యక్షా, ఈ నెలలన్నీ చెప్పుకుంటే చాలా ఉన్నాయి. జూన్ మరియు జూలై నెలలది మాత్రమే చెబుతాను. జూన్, 2023వ సంవత్సరంలో గత ప్రభుత్వంలో 8,474 ట్వీట్లుంటే, మా ప్రభుత్వంలో కేవలం 2,589 మాత్రమే వచ్చాయి. ఎక్కడ 8000 ట్వీట్లు, ఎక్కడ 2000 అధ్యక్షా. జులైలో, 2023 వ సంవత్సరంలో గత ప్రభుత్వంలో 6,673 ట్వీట్లుంటే, కాంగ్రెస్ ప్రభుత్వమొచ్చిన తరువాత జులైలో 1,272 మాత్రమే వచ్చాయి. This is what the progress. మేము నిత్యం 24 గంటలు ప్రజలకు రెప్పపాటు కరెంట్ కూడా పోకుండా ఉండాలనే ఆలోచనతో ప్రజల కోసం ఆలోచన చేసి ముందుకు పోతుంటే మీకున్న సోషల్ మీడియా...,

శ్రీ కె.తారక రామారావు (మైకు లేకుండా):- గాంధీ భవన్‌లో, మంత్రి సీతక్క గారి ప్రెస్ మీట్‌లో కూడా పోయింది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :-వినండి సార్, అంతా తప్పుడు ప్రచారం.. ప్రాపగాండా చేసి మీరు ప్రభుత్వం మీద బురద జల్లే ప్రయత్నం చేస్తూ, మేము సోషల్ మీడియాలో వేస్తామంటే ఎలా? పద్మశ్రీ అవార్డు గ్రహీత సునీత కృష్ణన్ గారు కూడా Sir, a complaint was resolved at midnight 12.20 am అని ఒక ట్వీట్ చేశారు. అర్ధరాత్రి ప్రాబ్లమ్ వస్తే ట్వీట్ చేస్తే కేవలం 20 నిమిషాల్లో విద్యుత్తు శాఖకు సంబంధించిన అధికారులు వెళ్ళి officials also have been in contact with me and explained cause of the 2hrs power cut. Much appreciable the pro active attitude of Officials when citizens complaint is being taken into consideration. Thank you for each department accountable అని ఇంత గొప్పగా ట్వీట్ చేశారు. మళ్ళీ అది అర్ధరాత్రి, పట్టపగలు కూడా కాదు. అర్ధరాత్రి అండర్ గ్రౌండ్ కేబుల్ ప్రాబ్లమ్ వస్తే దానికి వారు ట్వీట్ చేస్తే హుటాహుటిన మా సిబ్బంది పోయి పని చేస్తే అప్రిషియేట్ చేస్తూ వారు ట్వీట్ చేస్తే దీన్ని కూడా వేరే రకంగా గౌరవ సభ్యులు చిత్రీకరించి మాట్లాడారు. అధ్యక్షా, తప్పుడు ప్రచారం చేయడం మంచిది కాదు. అలా చేయకండి. అలా చేస్తే జనం ఈ మాత్రం కూడా మిమ్మల్ని నమ్మరు. దయచేసి నేను ఏమన్నానంటే ఇప్పటికే చాలా ఆలస్యం అయింది, సభలో పెట్టిన డిమాండ్స్ పైన గౌరవ సభ్యులందరూ మాట్లాడారు. దయచేసి ఇచ్చిన

కట్‌మోషన్స్ విత్‌డ్రా చేసుకొని ఇచ్చిన ఈ డిమాండ్స్‌ను ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి.హరీష్ రావు (మైకు లేకుండా):- ఒక్క కార్లిఫికేషన్ అధ్యక్షా. Only one minute either protest or clarification. It is our right Sir మీరు ఇక్కడ ఒప్పుకోక పోయినా నా దగ్గర కట్ మోషన్స్ ఉన్నాయి. I will ask for voting.

శ్రీ కూనంనేని సాంబశివ రావు (మైకు లేకుండా):- భట్టి గారు, పాల్వంచది కొంత...,

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సాంబశివ రావు గారు, పాల్వంచ మరియు రామగుండానికి సంబంధించి, డెఫెనేట్‌గా ఎనర్జీ డిపార్టుమెంట్ చాలా సీరియస్‌గా తీసుకుంటుంది, ఈ రెండు సైట్స్‌ని డెఫినెట్‌గా పవర్ ప్రొడక్షన్ కోసం వాడుతాము, త్వరలోనే అనౌన్స్ కూడా చేస్తాము.

శ్రీ జి. జగదీష్ రెడ్డి (సూర్యాపేట):- అధ్యక్షా, నేను విమర్శలకు పోవడం లేదు. రాజకీయాలకు పోవడం లేదు. నేను వారు మాట్లాడిన దానికే మేమున్న నాడు 7,708 మెగావాట్లని, మీరు వచ్చిన తరువాత 17,000 మెగావాట్లని, చేశామని మీరే చెప్పారు. అది కరెక్ట్ కాదు. 50% మనకు ఇచ్చారు కాబట్టి దానికి పెరిగింది కాబట్టి దానికి మీరు ఏమి చేయలేరు. దయచేసి నేను ఏమంటున్నానంటే నేను చెప్పడం కాదు అధ్యక్షా, మొదటి సమావేశంలోనే ఈ అసెంబ్లీలో రిలీజ్ చేసిన ఆ శ్వేత పత్రంలో జూన్ 2, 2014న మన ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ 7,778 మెగావాట్లని, ఈరోజు 19,000 మెగావాట్లని, తమరు చెప్పిందే అధ్యక్షా. మీరు నా మీద ఎట్లా ఆరోపణ చేస్తారు అధ్యక్షా? కాబట్టి దయచేసి సరి చేసుకోవాలని డెప్యూటీ సి.యం గారిని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. మేము చెప్పింది అదే, మీరిచ్చింది అదే. మనం ఎవరు ఏ మాటన్న ఫిగర్ అయితే మారదు కదా అధ్యక్షా. ఇక్కడ నుంచి అక్కడకు వెళ్ళినా, అక్కడ నుంచి ఇక్కడకు పోయినా ఫిగర్ అదే ఉంటుంది కదా, చరిత్ర అదే ఉంటుంది కదా, మీరైనా మేమైనా అది అందరూ ఒప్పుకోవాల్సిందే. అందులో డౌట్ లేదు.

మీరు ఇంకొక మాటన్నారు. మీరు అంతకు ముందు 2006లో ప్రారంభం చేసింది, 2007లో ప్రారంభం చేసింది, 2008, 2009లలో ప్రారంభం చేసింది అని అన్నారు. వాటిని మేము పూర్తి చేయడం వల్లనే ఇది వచ్చిందని అన్నారు. వాస్తవమే. దానికి మేము ఒప్పుకున్నాం. 2006లో ప్రారంభం చేసి 2014 వరకు మీరు చేయలేకపోయారు, మేమొచ్చి ఏడాది నుండి ఏడాదిన్నర లోపు పూర్తి చేశామనే విషయం ఈ సభలో స్పష్టంగా చెప్పాము. ఇందులో దాపరికాలు లేవు. ఆర్‌టిపిపి, కెబిపిపి ఒకే రోజు మొదలైన మీరు ఆర్‌టిపిపిని అక్కడ పూర్తి చేసుకోలేకపోయారు, కెబివిపిని ఇక్కడ పూర్తి చేసుకోలేకపోయారు, అప్పటి రాజశేఖర రెడ్డి గారు ఫౌండేషన్ వేసి పోతే మేమొచ్చి రెండు సంవత్సరాల లోపలే కెబిపిపిని పూర్తి చేశాము. అయినా ఆర్‌టిపిపి మాకంటే ఆలస్యమైంది, మేమే తొందరగా చేశామనే విషయం చెప్పాను అధ్యక్షా. It is very clear. డెప్యూటి సియం గారికి కూడా చెబుతున్నాను. అధ్యక్షా, ప్రొద్దున కూడా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, రెండు మూడు విషయాలు

(కాంగ్రెస్ సభ్యుల అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- హరీష్‌రావు గారూ ప్లీజ్, ఇప్పుడు ముఖ్యమంత్రి గారు లేరు, మీరు డెప్యూటీ సియం గారికి జవాబు ఇవ్వండి. హరీష్‌రావు గారూ ప్లీజ్, ముఖ్యమంత్రి గారు హౌజ్‌లో లేరు, డెప్యూటీ సియం మాట్లాడారు, వారికి జవాబు ఇచ్చారు, అయిపోయింది.

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి గారు ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట మాట్లాడుతున్నారు. గ్రూప్-1 ఉద్యోగాలను 1:100 చేయమని, గ్రూప్-2 మరియు గ్రూప్-3 ఉద్యోగాలు పెంచమని, అదే విధంగా కేంద్ర ప్రభుత్వ NREGS నుండి వచ్చిన 800 కోట్ల రూపాయలను ఎప్పుడు విడుదల చేస్తారని, నేషనల్ హెల్త్ మిషన్‌కు, ఢిల్లీ నుండి వచ్చిన 800 కోట్ల రూపాయలను ఎప్పుడు విడుదల చేస్తారని అడుగుతున్నాం. కేంద్రం నుండి వచ్చిన ఫైనాన్స్ కమిషన్

నిధులు 500 కోట్ల రూపాయలను విడుదల చేయక పోవడం వల్ల గ్రామ పంచాయితీల్లో ఇబ్బంది అవుతుందని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్‌పీటీసీల చిన్న బిల్లులు జీతాలు పెంచమని అడిగితే దానికి సరైన సమాధానం రాకపోవడం వల్ల, 9వ తరగతి మరియు 10వ తరగతి మిడ్ డే మీల్స్‌కు వంట వండే వారికి బిల్లులు ఇవ్వలేదని అడిగితే దానికి సరైన సమాధానం రాకపోవడం వల్ల, అదే విధంగా సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను ఎప్పుడు తెస్తారంటే దాని మీద డెప్యూటీ సియం గారు చెప్పకపోవడం వల్ల, ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు డిఏలు, పెన్షన్లు, పిఆర్‌సీలు ఎప్పుడిస్తారని అడిగితే సూటిగా సమాధానం చెప్పకపోవడం వల్ల, మేమడిగిన ఏ ప్రశ్నకు సూటిగా సరైన సమాధానం రానందుకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన మా తీవ్రమైన నిరసన తెలియజేస్తూ, కూర్చుంటున్నాం.

1.10 రా. **MR SPEAKER:-** I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to give reply to the demands for grants viz.. Governor and Council of Ministers, General Administration and elections, Municipal Administration and Urban Development and also Administration of Justice. I also request the Minister for Legislative Affairs to give reply to demands for grants. State Legislature, Industries and Commerce and also Information Technology, Electronics and Communications.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, వారందరికీ కట్ మోషన్స్ విత్‌డ్రా చేసుకోవాలని అప్పీల్ చేశారు, వారు యాక్సెప్ట్ కూడా చేసి కూర్చున్నారు. ఇప్పుడు సమయం చాలా అయినది. నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను. అనేక సందర్భాలలో ఇటు ప్రభుత్వం వైపు నుంచి ఇంట్రవెన్షన్ ద్వారా గౌరవ సభ్యులు అడిగిన చాలా ప్రశ్నలకు సమాధానం రావడం జరిగింది. అనేక సందర్భాలలో మనం చూశాము. వాళ్లు పది సంవత్సరాలకు సంబంధించిన డిమాండ్ల విషయంలో మాట్లాడడం జరిగింది. 2024-25కి సంబంధించిన డిమాండ్లకు సంబంధించి చాలా తక్కువగా మాట్లాడడం జరిగింది కనుక నేను గౌరవసభ్యులందరిని కోరేదేమంటే, ఈ డిమాండ్‌కు సంబంధించి కట్ మోషన్స్ ఇవ్వడం జరిగింది వాటిని విత్‌డ్రా చేసుకుని ఈ డిమాండ్‌ను ఆమోదించాలని కోరుతున్నాను. ఇంకా ఏమైనా చెప్పమంటే ప్రత్యేకంగా చెబుతాము. అయినా కానీ బ్రాడ్‌గా కొన్ని విషయాలు గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది.

అదే విధంగా చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. నాయిని రాజేందర్‌రెడ్డిగారు, వివేకానందగారు, ఓమోగారు, మల్‌రెడ్డిరంగారెడ్డిగారు, మర్రి రాజశేఖర్ రెడ్డిగారు.. ఇలా అనేకమంది గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. అనేక విషయాలపై మాట్లాడి కట్ మోషన్లను కూడా మూవ్ చేయడం జరిగింది. కొన్ని సందేహాలు కూడా చెప్పారు. కొన్ని మంచి సూచనలు కూడా ఇవ్వడం జరిగింది. సూచనలతోపాటు వారిచ్చిన అనేక అంశాలను దృష్టిలో పెట్టుకొని నేను ఏడు డిమాండ్లకు సంబంధించిన అంశాల విషయంలో ప్రస్తావన చేస్తూ Industries and Commerce, Information and Technology, Electronics and Communication delegated State Legislature Administration of Justice Municipal Administration and Urban Development General Administration Governor and Council of Ministers లో నేను ఇప్పటికీ కోరుతున్నాను. ఎందుకంటే మాకు బేషజాలు లేవు. వారిచ్చే సలహాలు సూచనలు తీసుకున్నాము. వారు ప్రస్తావన చేయమంటే తప్పకుండా ఇకముందు .....

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, నాకు కూడా గౌరవనీయులు శ్రీధర్‌గారు అంటే నాకు చాలా గౌరవం. I respect him Sir. నేను ఏమంటున్నానంటే, I don't mind to withdraw the cut motions, let him give some assurance. ప్రతి కట్ మోషన్ మీద ఏదైనా ఒక హామీ లేదా ఏదైనా ఒక క్లారిటీ ఇవ్వమనండి I will విత్‌డ్రా. నేను ప్రజల కోసం అడిగాను. దానికి సంబంధించి Yes or No చెప్పండి. నెలకు చేస్తారా,ఆరు నెలలకు చేస్తారా, ఏడాదికి చేస్తారా, లేకపోతే చేయము అని అయినా చెప్పండి. You tell something, because it has to register మీరు

ఏదో ఒకటి చెప్పండి, I will withdraw. Otherwise స్పీకర్‌గారు రెయిజ్ చేసి హౌస్ ఒపీనియన్ తీసుకోమనండి. కట్ చేద్దామంటే కట్ చేద్దాము, పాస్ చేద్దామంటే పాస్ చేద్దాము. ప్రతి సబ్జెక్ట్ మీద సంబంధిత మంత్రిగారు మీ అభిప్రాయాన్ని అయినా చెప్పండి. లేకపోతే హామీ అయినా ఇవ్వండి. ఎప్పటిలోపు చేస్తారనేదైనా చెప్పండి, అప్పుడు విత్ డ్రా చేసుకుంటాము.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- ఈ రోజు కట్ మోషన్లకు సంబంధించి మేము విత్‌డ్రా చేసుకోమని కోరడం జరిగింది. ఎందుకంటే డిమాండ్స్ అన్నింటిని మేము చాలా శాస్త్రీయబద్ధంగా, బడ్జెట్ రూపకల్పనతోపాటు ప్రజలకు ఇచ్చిన హామీలను దృష్టిలో పెట్టుకుని ఏ విధంగా రాబోయే కాలంలో ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామని స్పష్టంగా చెప్పడం జరిగింది. అయినా కూడా వారు ప్రతిపక్షంలో ఉన్నారు కనుక కట్ మోషన్లు మూవ్ చేస్తాము, మేము ఈ విధంగానే ఉంటామని అంటే ఎలా? కట్ మోషన్లకు సంబంధించి వారు అనేక సందర్భాల్లో బుల్‌డోజ్ చేశారు. ఆనాడు ఆపార్టీకి సంబంధించి అధ్యక్షస్థానంలో గౌరవ స్పీకర్‌గారు ఉన్నప్పుడు వారు కూడా ఏ విధంగా డిమాండ్లు పాస్ చేయడం జరిగిందో రాష్ట్ర ప్రజలందరూ చూడడం జరిగింది. పెద్దలు హరీష్‌రావు గారికి అన్నీ తెలుసు. నేను పొద్దున కూడా చెప్పాను. హరీష్‌రావుగారు, కేటీఆర్‌గారు, మరో ఇద్దరు ముగ్గురు బయటకు వెళ్లారంటే సభ సజావుగా జరుగుతుందని అనుకున్నాము. మళ్లీ తొండి పెట్టడానికి వచ్చారు.

నేను వారిని కోరేదేమనగా,మా సోదరులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌గారు వరంగల్ నగరం గురించి మాట్లాడుతూ, గత ప్రభుత్వం సి.ఎం.ఇచ్చిన హామీల గురించిఅడిగారు. 2015-16,2017-18,2018-19లో ఆనాడున్న ముఖ్యమంత్రిగారు వరంగల్ పర్యటనకు సంబంధించి తదుపరి మరొక్కసారి పర్యటనకు సంబంధించి కూడా రూ. 900 కోట్లు వరకు హామీలు ఇవ్వడం జరిగింది. ఎంతవరకు ఆ నిధులను విడుదల చేశారని అడగడం జరిగింది. రూ. 900 కోట్లు హామీల భాగంలో రూ. 307 విడుదల చేయడం జరిగింది. రూ. 307 కోట్లతో విడుదల చేస్తే ఇంకా కూడా ఆ పనులు నత్తనడకన నడుస్తున్న సందర్భాన్ని మాగౌరవ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

వరంగల్ హన్మకొండలో నీటివనరుల ఆక్రమణ మరియు పార్కుల ఆక్రమణ గురించి అడిగారు. వాటిని పరిశీలించి తప్పకుండా విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. టిఆర్ఎస్ పార్టీకి సంబంధించి హన్మకొండలో, ఇతర పట్టణ ప్రాంతాల్లో కానీ జిల్లాలపరంగా ఉన్న అనేక టిఆర్ఎస్ పార్టీ నిర్మాణం చేసిన భవనాలకు సంబంధించి ఏ అనుమతి లేకుండా కొన్ని సందర్భాలలో పార్కు స్థలాలలో కూడా నిర్మాణం చేయడం జరిగిందని వారు మా దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ఏ చర్య తీసుకుంటారని కూడా వారు అడిగారు. తప్పకుండా విచారణలు జరిపిస్తాము. అనుమతులు లేకుండా ఎవరైనా భవనాలు కట్టినా ఏవిధమైన చర్య తీసుకోవాలో ఆ విధమైన చర్య విచారణ జరిపి తీసుకుంటామని గౌరవ శాసన సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ శాసనసభ్యులు వివేకానంద్‌గారు అనేక విషయాలను మా దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని సందర్భాల్లో అప్పుడున్న పురపాలక శాఖమంత్రి కె.టి.రామారావు గారు ఆనాడున్న ప్రభుత్వానికి సంబంధించి ఏం చేశాం, ఏం చేయబోతున్నామనేది మా దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి ఒక్క అంశం గురించి మాట్లాడాలంటే గంటసేపు సమయం పడుతుంది. ఈ రోజు మేము ఒకటే కోరుతున్నాము.

1.20 రా. గౌరవ సభ్యులు శ్రీ వివేకానంద్ గారు చెప్పిన ఎస్ఆర్‌డిపి గానీ, ఎస్ఎన్‌డిపి విషయంలో, ఫేజ్-2 అంశానికి సంబంధించి, ఇంకా అక్కడ కావాల్సిన అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్‌లో 'H'-City – (Hyderabad City Innovative and Transformative Infrastructure). ఈ ప్రోగ్రాం ద్వారా రూ. 2,654 కోట్లు కేటాయించడం జరిగింది. Flyovers and Underpassల నిర్మాణం మరియు నాళాల నిర్మాణం కింద రూ. 886

కోట్లతో 43 నాలాల నిర్మాణం గురించి టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. నగరం చుట్టూ ఉన్న నాలాల నిర్మాణం కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. గౌరవ సభ్యులు ఫాక్స్‌సాగర్ నాలాపై ఉన్న బ్రిడ్జి గురించి అడిగారు. ఆ పనికి సంబంధించి రూ. 65 కోట్లతో 'H'-City కింద చేయడానికి పరిగణలోకి తీసుకోవడం జరిగింది. గత ప్రభుత్వం ఎంత ప్రయత్నం చేసినా వీలు గాని ఎలివేటెడ్ కారిడార్లకు సంబంధించి భారత ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకొని రావడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సారధ్యంలో మా ప్రభుత్వం సఫలీకృతం అయింది. భారత ప్రభుత్వం ఇచ్చిన అనుమతుల తరువాత రోడ్ డెవలప్‌మెంట్ ప్రణాళికలు తయారు చేసి ప్రైవేట్ ఆస్తులను గుర్తించడం జరిగింది. అలాగే డిఫెన్స్ ల్యాండ్‌కి సంబంధించి 170 ఎకరాలు గుర్తించి బదలాయింపు ప్రక్రియ కూడా ప్రారంభించడం జరిగింది. ఇందుకు సంబంధించి రెండు పర్యాయాలు డిఫెన్స్ అధికారులతో మున్సిపల్ అధికారులు సమావేశమయ్యారు. ఎలివేటెడ్ కారిడార్లకు సంబంధించిన డిపిఆర్‌లు కూడా పూర్తి స్థాయిలో పూర్తవడం జరిగింది. తొందరలోనే టెండర్స్‌ని పిలవడం జరుగుతుంది. ప్రస్తుతం బడ్జెట్‌లో హెచ్ఎండిఏ, ఈ పనులకు రూ. 710 కోట్లు కేటాయించడం జరిగింది.

వీధి కుక్కల బెడదకు సంబంధించి ఇంతకుముందు కూడా మా సహచర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు కూడా మాట్లాడటం జరిగింది. ఇది ప్రధానమైన అంశం. ఇది అందరి దృష్టిలో ఉంది. ఈ అంశంపై జిహెచ్ఎంసి మరియు చుట్టుపక్కల ఉన్నటువంటి మున్సిపాలిటీలు, అలాగే రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీల్లో ఉన్నటువంటి ఈ ఇబ్బందిని గుర్తించి అధికారులందరినీ అప్రమత్తం చేయడం జరిగింది. ఈ సమస్య అధికారుల పనితనంతోనే పరిష్కరించబడదు. ప్రజలను కూడా అప్రమత్తం చేయడం మరియు ఎన్‌జిఓల యొక్క సహకారం, Animal Husbandry Department సహకారం తీసుకొని ఇందుకు సంబంధించి జిహెచ్ఎంసిలో ఒక హెల్ప్‌లెస్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. భారత చట్టం ప్రకారం ఏర్పాటు చేయాల్సిన స్టేట్ లెవల్ కమిటీని కూడా గత ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. ఎందుకంటే, dog cannot be culled, ఎవరు డాగ్ ఓనర్ అని పిలవడానికి చట్టాల్లో ఇమిడి ఉంది గనుక దయచేసి అది గుర్తించాల్సిందిగా కోరుతున్నాను. ఈరోజు ఈ కమిటీ ద్వారా ప్రధాన ఎన్‌జిఓలు, అధికారులతో మానీటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. స్టెరిలెజేషన్ పెంచడానికి, ప్రజా అవగాహన పెంచడానికి సెల్ఫ్ హెల్ప్ గ్రూపులతో, తల్లుల కమిటీతో అవగాహన కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. Animal birth control centers పెంచడం, ప్రభుత్వ వెటర్నరీ డాక్టర్ల ద్వారా కుక్కలకు సంబంధించి కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్ ఎక్కువగా చేయడం. IEC material distribution కూడా ప్రారంభించడం జరిగింది. Anti-Rabies Medicine and Vaccineకు సంబంధించి అన్ని పిహెచ్‌సిలకు సత్వర సేవలు అందించడానికి అన్ని చర్యలను తీసుకోవడం జరిగింది.

అదేవిధంగా, భవన నిర్మాణ అనుమతుల్లో జాప్యం జరుగుతోందని వారు చెప్పడం జరిగింది. భవన నిర్మాణ అనుమతుల్లో ఎలాంటి జాప్యం లేదు. రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగించింది అనడంలో ఎలాంటి నిజం లేదు. గత ఏడు నెలలుగా జిహెచ్ఎంసి మరియు హెచ్ఎండిఏలో 18,077 నిర్మాణ అనుమతులను ఇవ్వడం జరిగింది. ఇది గత ఏడు నెలలకు ముందు ఇచ్చిన 17,911 అనుమతుల కంటే కొద్దిగా ఎక్కువగా ఉన్నది. గత ఏడు నెల్లో 2,18,160 ప్రాపర్టీ రిజిస్ట్రేషన్స్ జరిగాయి. ఇది ఇంతకుముందు సంవత్సరం ఇదే పీరియడ్‌లో జరిగిన 1,93,962 రిజిస్ట్రేషన్స్ కంటే 12.5శాతం ఎక్కువ. అలాగే ఐటికి సంబంధించిన యాక్టివిటీస్ గురించి ప్రస్తావన చేయాలంటే ప్రారంభంలోనే మా ప్రభుత్వం ఏర్పాటెనప్పుడు ఈ రాష్ట్రం ఎప్పుడెనా ఒక ప్రోగ్రెసివ్ పాలసీస్ తీసుకొని ఏ ప్రభుత్వాలున్నా ముందుకు వెళ్లాలని అనుకున్నాం. మేము ఎక్కడా బేషజాలకు వెళ్లకుండా గత ప్రభుత్వాలు తీసుకున్న మంచి నిర్ణయాలను ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తాం. మన రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలనే ఆలోచన దృక్పథంతో ఈ తెలంగాణ రాష్ట్రాన్ని ఇటు పరిశ్రమ రంగాల్లో గానీ, అటు

ఐటి రంగాల్లో గానీ మరియు ఇతర రంగాల్లో మన రాష్ట్రాన్ని ఈ దేశంలో మొదటి స్థానంలో ఉంచాలనేదే మా ఉద్దేశం. ఎట్టి పరిస్థితుల్లోనూ, ఏ విషయంలోనూ భేఖాతరులకు పోకుండా గత ప్రభుత్వం తీసుకున్న మంచి పాలసీ విధానాలను, వాటితోపాటు ఇంకా ఏవైనా మెరుగైన మంచి పాలసీలను తీసుకొని ముందుకు పోయే ప్రయత్నం చేస్తామని మొదటి రోజునే మేము గానీ, మా ముఖ్యమంత్రి గారు గానీ స్పష్టంగా చెప్పడం జరిగింది.

ఐటి రంగానికి సంబంధించిన ఎంప్లాయ్‌మెంట్ విషయంలో కూడా ఇంకా చాలా చేసేది ఉంది. ఉదాహరణకి గత ప్రభుత్వం 1992లో ఆరోజు మనం మొదటి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్‌కి సంబంధించిన శంఖుస్థాపన చేయడం జరిగింది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న నేదురుమల్లి జనార్థన్ రెడ్డి గారి నాయకత్వంలో ఇంటర్‌నెట్ సర్వీసెస్‌కు సంబంధించి ప్రభుత్వం కోటి రూపాయలు అతి కష్టం మీద ఏర్పాటు చేస్తే, ఎనిమిది కోట్ల రూపాయలు అప్పుగా తీసుకువచ్చి ఇంటర్‌నెట్ అనేదే ఒక కొత్త పదంగా తీసుకురావడం జరిగింది. ఈరోజు దేశవ్యాప్తంగా సాఫ్ట్‌వేర్ రంగంలో, ఐటి రంగంలో మనం ముందంజలో ఉండాలని ఆరోజే ఆలోచన చేయడం జరిగింది. తదుపరి వచ్చే ప్రభుత్వం, ఆరోజు తెలుగుదేశం వచ్చినా, దాని తదుపరి మేము పది సంవత్సరాలు పరిపాలించినా ఐటిలో విధానపరమైన ప్రగతిశీల పాలసీలను ముందుకు తీసుకువెళ్లడం జరిగింది. 2014 నుండి 2023 వరకు కూడా అదే కార్యాచరణలో జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో ఐటి రంగానికి సంబంధించిన సేవలు పెద్ద ఎత్తున ముందుకు తీసుకువెళ్లడం జరుగుతోంది. రాష్ట్రానికి సంబంధించి కూడా అదేవిధమైన కార్యాచరణ తీసుకోవడంతో మనం ముందుకు వెళ్లడం జరిగింది. ఇప్పటికే ఆటోమోడ్‌లోకి వచ్చేసింది. అనేక ఐటి రంగాలకు సంబంధించి రాబోయే కాలంలో ఏవిధమైన కార్యాచరణ తీసుకోవలనే దృక్పథంతో ముందుకు పోతున్నాము. ఇంకా పెద్ద స్థాయిలో ఉపాధి కల్పన చేయాలి. మనకంటే అగ్రగామిగా నిలచిన కర్ణాటక రాష్ట్రానికి సంబంధించి employment and exportsకి సంబంధించిన అంశాల్లో ముందుకు వెళ్లాలని వారిచ్చే మంచి ఆలోచనలతోపాటు, రాబోయే కాలంలో Artificial Intelligenceకి సంబంధించి ఒక ప్రధానమైన కార్యాచరణ తీసుకొని ముందుకు వెళ్లాలని అనుకుంటున్నాము. అప్రాప్రియేషన్ సమయంలో మా ఉప ముఖ్యమంత్రి గారు గానీ, మీరు అనుమతిస్తే మేము కూడా వివేక్ గారికి గానీ, అక్బరుద్దీన్ ఓవైసీ గారికి గానీ, మరియు రాజశేఖర్ గారికి గానీ, ఇతర మిత్రులందరికీ తెలియజేయడం జరుగుతుంది.

నేను హైడ్రాకు సంబంధించి ఒక విషయాన్ని ప్రస్తావిస్తాను. వారు చాలా విషయాలు మా దృష్టికి తీసుకువచ్చారు. కొంతమంది సభ్యులు ఈ అంశంపై మాట్లాడుతూ కొన్ని అనుమానాలు కూడా వ్యక్తం చేశారు. ఈరోజు కోర్ అర్బన్ హైదరాబాద్‌ను డెవలప్ చేయాలనే ఉద్దేశంతో దీనిని తీసుకోవడం జరిగింది. ప్రధానమైన నగరం హైదరాబాద్, సికింద్రాబాద్ మరియు అవుటర్ రింగ్‌రోడ్డుకు సంబంధించి కోర్ అర్బన్ హైదరాబాద్‌గా గుర్తించి అక్కడున్న గ్రామ పంచాయతీలను, అక్కడున్న అర్బన్ లోకల్ బాడీస్, మున్సిపాల్స్‌కి సంబంధించి, కార్పొరేషన్స్‌కి సంబంధించి, జిహెచ్ఎంసికి సంబంధించిన అంశాలన్నింటినీ కూడా వారి, వారి పరిపాలనా యంత్రాంగం అంతా కూడా చాలా విభిన్నంగా ఉంటాయి.

1.30 రా.

ఇలా విభిన్నంగా ఉండేవాటి మధ్య సమన్వయం లేకపోవడంతో, ఒకరు పర్మిషన్ ఇస్తే, ఇంకొకరు.. పర్మిషన్స్‌లో అనేక ఇబ్బందులు జరగడం, ఓవర్‌ల్యాప్ కావడం.., వాటన్నింటినీ ఒకటే బాడీ కిందకు తీసుకొచ్చి, సమన్వయం చేసి, రాబోయే నాలుగైదు వందల సంవత్సరాల వరకు సరియైనటువంటి ప్రణాళికతో ముందుకుపోవాలనే ఉద్దేశంతో హైడ్రాకు సంబంధించినటువంటి అంశాన్ని తీసుకోవడం జరిగింది.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు, కబ్జాకు గురవుతున్న చెరువులు, భూములు, ప్రభుత్వపరమైన

ఆస్తులను కాపాడేందుకు ప్రత్యక్షంగా కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షణ చేపట్టే విధంగా ఒక ప్రధాన వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆలోచనచేసి, ఒక లక్ష్యంతో ముందుకు పోతున్న తరుణంలో, హెడ్రాకు సంబంధించి గౌరవ సభ్యులు కొన్ని అంశాలను లేవనెత్తారు. తప్పకుండా, వాటన్నిటిని దృష్టిలో పెట్టుకుని, మీ అందరితో కూడా మళ్ళీ ఒకసారి సంప్రదించి, లీగల్ వెట్టింగ్ పూర్తిస్థాయిలో చేసి, లీగల్‌గా ఏ ఇష్యూస్ కూడా ఉండొద్దనే ఒక **ప్రధానమైన** అంశంతో మాస్టర్ ప్లాన్ క్రియేట్ చేసి ముందుకెళ్ళే ప్రయత్నంలో ఉన్నాం. అదేవిధంగా మదన్‌మోహన్ రావు గారూ, ఇంకా చాలామంది గౌరవ సభ్యులు అనేక విషయాలు చెప్పారు. అలాగే, బీజేపీ గౌరవ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ గారు కూడా వారి నిజామాబాద్‌కు సంబంధించిన, పూర్తిస్థాయి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీతో అక్కడున్న పార్కులో ఆక్యుపెన్సీ లేకుండా పోయిందని చెప్తున్నారు. కాబట్టి, ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని సారించి, సాఫ్ట్‌వేర్ కంపెనీలను పూర్తిస్థాయిలో తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తుందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. చాలా బ్రాడ్‌గా ఈ విషయాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంకా చాలా విషయాలున్నాయి. కూలంకషంగా చర్చను చేపడితే... ఇప్పటికే మూడు నాలుగు గంటలు అవుతున్న సందర్భంలో నేను మరొక్కసారి గౌరవ సభ్యులని కోరుతున్నాను. గౌరవ సభ్యులు మూవ్ చేసిన కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని, ఈ పద్దుల కిందనున్న డిమాండ్స్‌ని ఆమోదించి, బిల్లులు పాస్ అయ్యేందుకు సహకరించాల్సిందిగా మీ అందరినీ కోరుతున్నాను.

(తమకు మాట్లాడే అవకాశమివ్వాల్సిందిగా ప్రతిపక్ష బీఆర్ఎస్ శాసనసభ్యులు పదే పదే కోరసాగారు)

మిస్టర్ స్పీకర్:- కట్ మోషన్స్‌కి సంబంధించి మాట్లాడతారా? కేటీఆర్ గారూ... క్లారిఫికేషన్స్‌కి సంబంధించినవన్నీ చివరగా తీసుకుంటాను. సహకరించవలసిందిగా కోరుతున్నాను. కట్ మోషన్స్‌కి సంబంధించి ఏమైనా మాట్లాడాలనుకుంటే, హరీష్ రావుగారూ, మాట్లాడండి. I request the Minister for Prohibition & Excise on behalf of the Chief Minister to give reply to the Demands for Grants – Commercial Taxes. I also request the Minister for Prohibition & Exercise give reply to the Demands for Grants – Excise Administration.

(తమకు మాట్లాడేఅవకాశమివ్వాల్సిందిగా ప్రతిపక్ష బీఆర్ఎస్ శాసనసభ్యులు పదే పదే కోరసాగారు)

శ్రీ కె.తారక రామారావు (సిరిసిల్ల):- స్పీకర్ సార్, మీ ద్వారా గౌరవనీయులు శ్రీధర్ బాబు గారిని కోరేదేమంటే, రెండే రెండు ప్రశ్నలు.. రెండు వివరణలు వారివ్వాలని కోరుతున్నాను. ఒకటి, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వమున్నప్పుడు పెద్దలు కేసీఆర్‌గారి నాయకత్వంలో ప్రపంచంలోనే అతి పెద్దదైన ఫార్మా క్లస్టర్ మన దగ్గర ఉండాలనే ఉద్దేశంతో హైదరాబాద్ ఫార్మా సిటీని మేము ప్లాన్ చేశాం. చేసి, 12 వేల పైచిలుకు ఎకరాలు ముచ్చర్లలో, ఆ చుట్టుప్రక్కలుండే గ్రామాలలో సేకరించడం జరిగింది. ఫార్మారంగంలో మన హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో పెట్టాలనే ఉద్దేశంతో ఆరోజు చాలా స్పష్టమైన అజెండాతో ఈ కార్యక్రమాన్ని చేశాం. మరి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత, మేము పేపర్ల ద్వారా చూసింది, శాసనసభలో కూడా విన్నదేమంటే, ఫార్మా సిటీని రద్దు చేస్తున్నామని ముఖ్యమంత్రిగారు పలుమార్లు చెప్పారు. ఈరోజు కూడా దాదాపు అదే అర్థం స్ఫురించే విధంగా రకరకాలుగా చెప్పారు. నేను శ్రీధర్ బాబుగారిని స్ట్రెయిట్‌గా అడిగేదేమంటే, మీ పార్టీ శాసనసభ్యుడు ఇబ్రహీంపట్నంలో, గతంలో అక్కడ ఎంపీగా పనిచేసి, ఇప్పుడు మీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నటువంటి వెంకట్ రెడ్డిగారు, అదేవిధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు, కోదండ రెడ్డి గారు కూడా... అందరూ కూడా స్పష్టంగా చెప్పిందేమంటే, ఆ ప్రాంత రైతులకి... ఫార్మా సిటీ రద్దు చేసి, మీ భూములు తిరిగి మీకు వెనక్కిస్తామని చెప్పారు. ఆ భూములు వెనక్కి ఇస్తున్నారా? లేదా? అనేమాట స్పష్టంగా శ్రీధర్ బాబు గారు చెప్పాలని, మొదటి ప్రశ్న. ఒకవేళ నిర్ణయం తీసుకున్నట్లైతే ఎప్పటిలోగా ఇస్తారు? ఇది కూడా చెప్పాలని కోరుతున్నాను.

రెండవది, Musi rejuvenation. దీనికి సంబంధించి ఈమధ్యన ప్రభుత్వం చాలా హడావుడి చేస్తోంది. చాలా పెద్ద పెద్ద కేటాయింపులు చేశామని చాలా గొప్పగా చెప్తున్నారు. అధ్యక్షా, మూసీలో అతి ముఖ్యమైన component, sewerage treatment. హైదరాబాద్ మహానగరంలో 2000 ఎం.ఎల్.డి. సీవరేజ్ ఉత్పత్తి అవుతుంది. అందులో మేము మొత్తం కూడా పూర్తి చేశాం. మీరు కొత్తగా sewerage treatment విషయంలో చేసేదేం లేదు. 100% sewerage treatment, రూ.3866 కోట్లతో మేము చేశాం. మొన్ననే ముఖ్యమంత్రిగారు కూడా ఉప్పల్ పోయి నల్లచెరువులో ఒక ఎస్టీపీ కూడా ఇనాగురేట్ చేశారు. ఇంకా కొన్ని మేము కూడా విజిట్ చేస్తాం. 100% ఎస్టీపీలు పూర్తయిన తరువాత, ఆనాడు మా ప్రభుత్వం ఉన్నప్పుడు మూసీకి సంబంధించి రూ. 16 వేల కోట్లతో మొత్తం డిజైన్స్ తయారుచేసి, ఫైనల్ చేసి, ఆఖరికి గ్లోబల్ డిజైన్ కాంపిటిషన్ కూడా ఇన్వైట్ చేశాం. చేసిన తరువాత, మాకు ఆశ్చర్యం ఎక్కడ కలుగుతోందంటే, ఒకరోజేమో రూ. 50 వేల కోట్లతో మూసీ ప్రక్షాళన , మూసీ బ్యూటిఫికేషన్ అని ప్రకటన వస్తుంది. తరువాత పర్యాటక శాఖా మంత్రిగారు రూ.70 వేల కోట్లతో అని ఒక ప్రకటన ఇచ్చారు. ఆ తరువాత మొన్నీ మధ్యన ముఖ్యమంత్రిగారు గోపన్నపల్లిలో లక్షా యాభై వేల కోట్లతో మూసీ అన్నారు. అధ్యక్షా, నేను శ్రీధర్ బాబు గారి నుండి అడుగుతున్న క్లారిఫికేషన్ ఒక్కటే, ఇది ప్రజలకు తెలవాల్సిన అవసరముంది. ఇది ప్రజల సొమ్ము. రూ.16 వేల కోట్లతో including expressway, East to West expressway 55 KMs plus beautification... మేము ఇప్పటికే ప్రారంభించాం. మీకు తెలవకపోవచ్చు. నాగోల్‌లో మీరు చూడొచ్చు. వారిని కోరేదేమంటే, ఇది రాష్ట్ర ప్రజల సంపద. 16 వేలు ఎందుకు యాభై అయ్యింది? యాభై ఎందుకు డెబ్భై అయ్యింది? ఎందుకు డెబ్భై లక్షాయాభై అయ్యిందని ప్రజలకు స్పష్టత ఇవ్వాలని శ్రీధర్ బాబుగారిని కోరుతున్నాను. మూసీ బ్యూటిఫికేషన్ విషయంలో మొన్న డెప్యూటీ సీఎం గారు, డీపీఆర్ కూడా తయారయ్యింది, మేమేమీ ఊరకనే అడగలేదు, కేంద్ర ప్రభుత్వానికి ఊరకనే లెటర్లు రాయలేదు, డీపీఆర్ కూడా ఉందని అన్నారు. డీపీఆర్ ఉంటే, దయచేసి సభ ముందు టేబుల్ చేయండి. ప్రజలందరూ, సభ్యులందరూ కూడా చదువుకుంటారు. ఎందుకు అంతమొత్తంలో ఖర్చు పెరిగిందో అర్థమవుతుంది.

అధ్యక్షా, మూడవది, పదే పదే ఎస్ఆర్‌డిపి, ఎస్ఎన్‌డిపి విషయంలో కూడా పేరు మార్చి మళ్ళీ ఏదో కొత్తపేరు చెప్తున్నారు. ఫరవాలేదు. పేరేమి మార్చినా ఫరవాలేదు. 6 నెలలుగా హెదరాబాద్‌లో అన్ని ఎస్సార్‌డిపి పనులు ఆగిపోయాయి. అన్ని ఫ్లైఓవర్‌లు మేము దిగిపోయేనాటికి ఎట్లున్నయో, ఒక్కడుగు కూడా ముందుకు పోకుండా ఇప్పటికీ అట్లనే ఉన్నాయి. నేను ఫోన్ చేసి, ఎందుకు ముందుకు పోవట్లేదని అడిగితే, బిల్లులివ్వడం లేదు, ఎస్ఆర్‌డిపి బిల్లులివ్వడం లేదు, ఎస్ఎన్‌డిపి బిల్లులివ్వడం లేదన్నారు. దయచేసి బిల్లులివ్వాలని ఫైనాన్స్ మినిస్టర్‌గారిని, మునిసిపల్ డిపార్ట్‌మెంట్‌ని నేను కోరుతున్నాను.

చివరి ప్రశ్న. అధ్యక్షా, వారు ఇప్పుడే చెప్పారు. ఎలివేటెడ్ కారిడార్లు, ఎలివేటెడ్ కారిడార్లని చెప్తూ హడావుడిహడావుడి చేసి ఎలక్షన్ల ముందు పోయి శంకుస్థాపన చేశారు. ఇంతవరకు టెండరు కూడా కాలేదు. వారే ఒప్పుకున్నారు. అధ్యక్షా, నేననేదల్లా ఒక్కటే. మా ప్రభుత్వం ఉన్నప్పుడే, ఎలివేటెడ్ కారిడార్లకు సంబంధించి మొత్తం పేపర్ వర్క్ అయిపోయి, మీరు అక్కడ కూర్చున్న తరువాత ఆ పేపర్లు మీ చేతికొచ్చాయి. సరే, సంతోషం, నో ప్రాబ్లెమ్. నేను వారినడిగేది, ఈ డిమాండ్స్‌లో మీరు హెచ్.ఎం.డి.ఏ.కు కేటాయించింది కేవలం రూ. 700 కోట్లు. 700 కోట్ల రూపాయలతో దాదాపు రూ. 5000 కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టును మీరు ఎలా చేస్తారు? ఈ సంవత్సరంలో మీరు పెట్టబోయే ఖర్చెంత? అందులో ఎలివేటెడ్ కారిడార్లకు కేటాయించిందెంత? దయచేసి చెప్పాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను. థ్యాంక్యూ.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవనీయులు కె.టి.రామారావు గారు ఒక్క ప్రశ్న అని, ఐదారు ప్రశ్నలడిగారు. మొత్తం మరలా అన్ని విషయాలు చెప్పడానికి మేము వెనకాడబోము. పొద్దున వరకు కూర్చుందామంటే కూడా కూర్చుందాం. పొన్నం ప్రభాకర్‌గారు గంటసేపు

మాట్లాడతామంటున్నారు. కృష్ణారావుగారు కూడా గంటసేపు మాట్లాడతామంటూన్నారు. ఇప్పుడు మీరు ముచ్చర్ల ఫార్మా సిటీకి సంబంధించిన భూముల విషయం ప్రస్తావించారు. ఈరోజు పరిశ్రమలు రావాలి, ఈ సిటీని ఇంకా కూడా విస్తరింపజేయాలి, ఈ సిటీతోపాటు ఈ తెలంగాణ రాష్ట్రాన్ని ఒక economic growth engineగా ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నభాగమే ఇది.

మా ఉద్దేశం, మీ అందరికీ కూడా తెలుసు. ఈరోజు మేము కూడా చెప్తున్నాం. రైతుల భూములను వెనకకు ఇస్తున్నారా, లేదా అనడిగారు. ఈ భూముల విషయంలో ఆరోజున్న పరిస్థితుల్లో, ఆ రైతు సోదరులలో ఉన్న ఆవేదనను అనాడున్న ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చారు. వారు దేన్ని దృష్టిలో పెట్టుకొని అడిగారు? ఇక్కడ కాలుష్యపరంగా ఉన్న పరిశ్రమలు వద్దని చెప్తూ, non-polluting Pharma activities తీసుకుంటే అభ్యంతరం లేదనే ఒక ప్రస్తావన అక్కడి ప్రజాభిప్రాయంలో తేలడంతో, ఈరోజు ఆ ప్రస్తావనకు సంబంధించి రైతుల ఆలోచనతో ముందుకెళ్తున్నాం.

1.40 రా.

మూసీ rejuvenation గురించి DPR ప్రిపేర్ చేసుకొని, DPR కు సంబంధించి consultancyని ఫిక్స్ చేయడానికి ప్రయత్నం జరుగుతున్న సందర్భంలో ఒక సభ్యులు లేసి, రూ. 1 లక్ష 50 వేల కోట్లు అంటారు. 70 వేల కోట్ల రూపాయలని మీరంటున్నారు, 65 వేల కోట్ల రూపాయలని ఇంకొకరు అంటున్నారు. అసలు DPR కు సంబంధించి పూర్తి స్థాయిలో గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ డెప్యూటీ సీయంగారు కానీ, ఈరోజు రాబోయే 5 సంవత్సరాల కాలంలో గ్రేటర్ హైదరాబాదుకు సంబంధించిన అభివృద్ధి చేయాలని, ఈరోజు మొత్తం రూ. 1 లక్ష 50 వేల కోట్లు వరకు అంచనాలు వేస్తా ఉన్నామని బ్రాడ్‌గా చెప్పడం జరిగింది. దానిని తీసుకొని, దీని ముందుకు పెట్టి, ఇప్పటి వరకూ మూసీ క్రింద నేరోజు చెబుతున్నాను, హైదరాబాదు అర్బన్ అగ్లోమరేషన్ క్రింద చాలా ప్రాజెక్టులకు సంబంధించి, ముఖ్యమంత్రిగారు చెప్పారు. మూసీ ఫ్రంట్ క్రింద ప్రణాళిక కోసం అగ్రిగేట్ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తా ఉన్నారు. దానికి సంబంధించి మూసీ క్రింద ఇంకా 39 ఎస్.టి.పి.లు, 700 MLDలో ORR చుట్టూ ఎస్.టి.పి.ల నిర్మాణం తప్పకుండా చేపడుతాం. Elevated Corridorలకు సంబంధించి రూ. 700 కోట్లు ఈ సంవత్సరం HMDA లో కేటాయింపులు చేయడం జరిగింది. మేమేమి చెప్పాము గత ప్రభుత్వం ఈ Elevated Corridor విషయంలో ప్రయత్నాలు చేసినప్పటికీ.....

(అంతరాయం)

మేమొక ప్రయత్నం చేశాం, మేమొక నమ్మకం ఇచ్చినాం. గ్రేటర్ హైదరాబాదుకు సంబంధించిన

అభివృద్ధి విషయంలో మా ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచినాం అధ్యక్షా. గత ప్రభుత్వం వారు convince చేయలేకపోయారు, మేము convince చేశాం. కేంద్ర ప్రభుత్వం వాళ్ళను నమ్మలేదు. ఈరోజు ఈ ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి తప్పకుండా దోహదపడుతుందనే ఉద్దేశ్యంతో ఈ ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి మేము చేస్తున్నాం.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

Alternative land ఇవ్వడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారా అని సోదరులు వివేక్‌గారు అడిగారు. SRDP, SNDP బిల్స్‌కు సంబంధించి మీరు అనేక బకాయిలు వదిలి వెళ్ళారు. ప్రభుత్వమంటే continuous process అని మాకు తెలుసు, మేమేదో కష్టపడి ఒకటి తరువాత ఒకటి మా డెప్యూటీ సి.యం.గారు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తా ఉన్నప్పుడు హరీష్‌రావుగారు లేచి ఈ బిల్లులు ఎందుకివ్వడం లేదు, మున్సిపల్ మంత్రిగా చేసిన వారు బిల్లులు ఎందుకిస్తలేరని అడుగుతున్నారు. వారున్నప్పుడు పూర్తి స్థాయిలో బిల్లులు క్లియర్ చేస్తే, ఇప్పటి వరకు అన్నీ పూర్తయ్యేవి. ఈ సమస్య వచ్చేదే కాదు. ఈ అన్నింటి విషయంలో మరియు సభ్యులు అడిగిన రెండు, మూడు అంశాలలో మరొకమారు పూర్తి స్థాయిలో సమాచారంతోబాటు మీకున్న అపోహలను

కూడా తీర్చడం జరుగుతుంది. ఈరోజు H-City (Hyderabad City Innovative and Transformative Infrastructure) క్రింద చెప్పిన ప్రధానమైన అంశాలను, ఇంకా అప్రాప్రియేషన్ బిల్ తరువాత రెండు రోజులుంటాయి, వివిధ ప్రశ్నల రూపేణాగానీ, వేరేగా వస్తే తప్పకుండా సమాధానం చెబుతాం.

(మంత్రివర్యుల సమాధానానికి సంతృప్తి చెందని బీఆర్ఎస్ సభ్యులు.. ప్రొటెస్ట్ చేస్తామంటూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

What is this protest Sir? There is nothing to protest. I still request the Members who have moved the Cut Motions to withdraw and pass the demands moved by the Government.

(అంతరాయం)

SRI MOHAMMED MAJID HUSSAIN (NAMPALLY):- Hon'ble Speaker Sir, my Floor Leader, Mr. Akbaruddin Owaisi saheb has raised the issue that the G.H.M.C. is not getting its due share from the State Government towards plan and non-plan grants, property tax on State properties, share of Motor Vehicles Tax, VAT and other assigned revenues such as Professional Tax. The amount due to G.H.M.C. by the Government is Professional Tax around Rs. 300 crores, Property Tax from Government buildings Rs.107 crores, funds from Pattana Pragathi Rs. 227 crores, Mutation fee Rs.175.46 crores and Transfer duty Rs.2,950 crore. The total amount payable to G.H.M.C. by the Government is Rs. 3,759.46 crores.

حکومت جو رقم جی ایچ ایم سی کو due ہے اور جو جی ایچ ایم سی کا shares ہے، میں یہ جاننا چاہتا ہوں کہ حکومت کب تک یہ رقم جی ایچ ایم سی کو جاری کرے گی؟ اس کے لئے ایک particular date and time دیا جانا چاہئے۔ شکریہ صاحب۔

SRI D.SRIDHAR BABU:- Sir, I would like to tell the Hon'ble Member as raised by his Leader earlier. In the Budget presented by Dy. Chief Minister, this is the first ever time that Rs.10,000 crore has been allocated for the development of Hyderabad City. Most probably we will try to cover all the dues which have to be settled. Then, the Government has used the total funds of GHMC for executing the works under SNDP and SRDP. We appreciate that. But, at the same time, whatever the taxes that are due to GHMC, we will try to see the resources and put it back to GHMC.

శ్రీ జూపల్లి కృష్ణారావు (కొల్లాపూర్):- ఈ వాణిజ్య పన్ను శాఖ రాష్ట్రంలో ప్రధాన ఆదాయన్ని ఆర్జించే శాఖ. ఇది రాష్ట్ర సొంత పన్ను రాబడిలో దాదాపు 63 శాతానికి దోహదపడింది. గడచిన 2023-2024 సంవత్సరంలో రూ. 72,295 కోట్లు ఆర్జించడం జరిగింది. 2024-2025 బడ్జెటుకు సంబంధించి ఈ మూడు మాసాలలోనే రూ. 19 కోట్లు ఆర్జించడం జరిగింది. 2024-2025 సంవత్సరానికి లక్ష్యం కమర్షియల్ ట్యాక్స్ ద్వారా రూ. 85,112 కోట్లు అధ్యక్షా. గత సంవత్సరం కంటే 18 శాతం వృద్ధి చూపించడం జరిగింది. ఇందులో జి.ఎస్.టి. ద్వారా 2023-2024లో రూ. 50,942 కోట్లు ప్రపోజ్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం 2024-2025లో రూ.58,594 కోట్లు బడ్జెట్‌లో చూపించడం జరిగింది. ఇది 16 శాతం వృద్ధి ఉంది. గౌరవ శాసన సభ్యులు అక్బరుద్దిన్ గారు ప్రస్తావించిన ఒక సందర్భంలో VAT కు సంబంధించి... 2023-2024 సంవత్సరానికి సంబంధించి రూ. 29,988 కోట్లు, 2024-2025 సంవత్సరానికి రూ. 33,449 కోట్లను బడ్జెట్‌లో ప్రపోజ్ చేయడం జరిగింది. ఇదంతా కూడా ఈ పెంచిన విధంగా బడ్జెట్‌లో ఏదైతే ప్రపోజ్ చేశామో, ఈ రెండు మాసాలలోనే అదనంగా రూ. 2,517 కోట్ల రూపాయలను ఆర్జించడం జరిగింది. ఈ ఆదాయాన్ని కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా Government has focused on inaction and under performance of the department in critical areas in the previous Government since 2017. A critical analysis of the cases detected during the last few months have led to several alarming indicators of inaction, lack of monitoring, failure of control etc., ఈరోజున ఈ చర్యలు తీసుకున్న కారణంగా, ఈ యాక్టివిటీ పెంచిన కారణంగా ఈరోజున ఈ ట్యాక్స్ కంప్లయన్స్ రిటర్న్స్ ఏవైతే ఫైల్ చేస్తున్నారో, గతంలో 72 శాతం ఉన్నది, ఈరోజు 80

శాతానికి పెరగడం జరిగింది. e-Way Bills కు సంబంధించి కూడా రిపోర్టు చూసినట్లయితే 2024 జనవరిలో రూ. 38 లక్షల 94 వేలుంటే, ఈరోజున రూ. 41 లక్ష 26 వేల 386కు పెరగడం జరిగింది. అంటే, రాష్ట్ర ఆదాయాన్ని పటిష్టమైన చర్యల ద్వారా తీసుకునే కార్యక్రమాలు చేస్తా ఉన్నాం.

1.50 రా. అధ్యక్షా, మచ్చుకు ఒక ఉదాహరణ ఇస్తాను. ఎందుకంటే సిస్టంలో పార్లల్ ఎకానమీ జరుగుతోంది. అంటే సమాంతర ఆర్థిక వ్యవస్థ జరుగుతావుంది. ఎట్లా వుందంటే ట్యాక్సేషన్ అంటే పన్ను ఎగవేత ద్వారా, అది ఉత్పత్తి రంగాలు కావచ్చు సేవా రంగాలు కావచ్చు సంస్థలు కావచ్చు, ఇండివిడ్యువల్ కావచ్చు. ఉదాహరణకు ఒకటి చెప్తాను.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారే కమర్షియల్ ట్యాక్స్ సబ్జెక్ట్‌ని చూస్తున్నారు. ఇందులో గతంలో జరిగిన దానికి ఒక్కసారి కంపేర్ చేస్తే నాస్సెంట్ ఆఫ్ సొల్యూషన్స్ ప్రైవేటు రంగ సంస్థ ఇన్ పుట్ ట్యాక్స్ వేరియేషన్, నవంబర్, 22వ తేది నుంచి డిశంబరు 22వ తేది వరకు ట్యాక్స్ ఫైల్ చేశారు. ఫైలింగ్ ఆఫ్ రిటర్న్స్ 15వ తేది, జనవరి 2023 సంవత్సరం, సమయం 2 గంటల 10 నిమిషాలు. అదేరోజున అంటే 15వ తేది, జనవరి 2023 సంవత్సరం రూ. 7 కోట్ల 81 లక్షల 700 రూపాయల ఆదాయం వచ్చింది. అంటే అదేరోజు 2 గంటల 41 నిమిషాలకు దీన్ని అప్రూవల్ చేసి, 23 నిమిషాల్లోనే అప్రూవ్ చేసి.. ఇదొకటే కాదు వరసగా ఒకే సంస్థ 15వ తేది జనవరి 2023వ సంవత్సరం, నిమిషాల వ్యవధిలో ఎటువంటి ఎంక్వయిరీ లేకుండా, యాక్చువల్‌గా రీఫండ్స్, ట్యాక్స్ రిఫండ్ చేయాలంటే రెండు నెలల సమయం ఉంటుంది. కానీ ఒక్కరోజులోనే ఏవీ వెరిఫై చేయకుండా ప్రభుత్వ సొమ్ము అన్యాక్రాంతమైంది.

అధ్యక్షా, అందుకనే ఈ ఆదాయం ఎట్లా సమకూరుస్తారు అన్నప్పుడు, ఈరోజు రాష్ట్రప్రభుత్వం మా అధికార యంత్రాంగం ద్వారా, Commercial Tax Officials, reported that they have identified some irregularities by certain Officials previously. Accordingly, a case has been booked by the Department and the investigation is in progress. అంటే రకరకాల మార్గాల ద్వారా మనకున్నటువంటి టెక్నాలజీ కావచ్చు, విజిలెన్స్ కావచ్చు, స్కానర్లు కావచ్చు, ఇవన్నీ మనం ఉపయోగించుకుంటే తప్పకుండా రాష్ట్ర ఆదాయం పెరిగే అవకాశం ఉంది. 100 శాతం బడ్జెట్‌లో ఏదైతే ప్రపోజ్ చేశారో ఆ టార్గెట్‌ను చేరుకోగలుగుతాము.

అధ్యక్షా, ఈరోజు అక్బరుద్దీన్‌గారు వ్యాట్ రేటుకు సంబంధించిన అంశాన్ని ప్రస్తావించారు. 2015వ సంవత్సరంలో పెట్రోల్ లీటరు 35 రూపాయలు, డీజిల్ 28 రూపాయలు ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏదీ పెంచకుండానే కేవలం చర్యల ద్వారానే ఈయొక్క ఆదాయాన్ని సమకూర్చుకునే కార్యక్రమం చేయడం జరుగుతోంది.

తప్పకుండా ఈ కమర్షియల్ ట్యాక్స్ ద్వారా ఉన్నటువంటి వ్యవస్థను అధికార యంత్రాంగాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా వాడుకుని ఎట్లయితే విమానాశ్రయంలో స్కానర్లు పెట్టి తనిఖీ చేస్తామో, అదే పద్ధతిలో చెక్‌పోస్టు కావచ్చు, ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ఈ టెక్నాలజీని వాడుకుని ఆదాయాన్ని పెంచే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. అధ్యక్షా ఇది కమర్షియల్ ట్యాక్స్‌కి సంబంధించింది.

ఎక్సైజ్ శాఖకు కేటాయించిన నిధులపై గౌరవ హరీష్‌రావు గారు మాట్లాడుతూ గత బడ్జెట్‌లో రూ. 47 వేల 50 కోట్ల రూపాయలు ప్రతిపాదించడం జరిగింది అన్నారు. అధ్యక్షా గత ప్రభుత్వంలో 2023-24 సంవత్సరానికి సంబంధించి 39,887 వేల కోట్ల రూపాయలు కేటాయించింది. ఇందులో కేవలం ఐదు శాతం మాత్రమే గ్రోత్ చూపించింది.

గౌరవ కల్వకుంట్ల చంద్రశేఖర రావుగారి ప్రభుత్వంలో 2014వ సంవత్సరంలో 10 వేల కోట్ల రూపాయల ఆదాయం ఉంటే ఈనాడు రూ. 35 వేల కోట్లకు చేరింది. అంటే 350 శాతం, ప్రతి సంవత్సరం యావరేజ్‌గా 35 శాతం వృద్ధి కనిపిస్తుంది.

అధ్యక్షా, ఇప్పుడు మేము ప్రపోజ్ చేసింది కేవలం ఐదు శాతం మాత్రమే. అది కూడా ఈ తేడా ఏదైతే ఉందో సుమారుగా 5000 కోట్ల రూపాయలు ఉంది. ఇది పన్నులు ఎగవేసే వాళ్లను కట్టడి చేస్తూ, మన సాంకేతిక పరిజ్ఞానం వాడుకుని ఆదాయం అన్యాక్రాంతం కాకుండా చూసుకోవడం ఒకటి.

అలాగే మేము తీసుకున్నటువంటి చర్యలు, ఈనాడు ఈ లిక్కర్ మాన్యుఫాక్చరింగ్ అంటే బ్రువరీస్ కావచ్చు, డిస్టిల్లరీస్ కావచ్చు వీటిపై పర్యవేక్షణకు సిసి కెమెరాలను పెట్టారు. దానితోపాటుగా పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటరు కూడా. దీనికి సంబంధించిన మానీటరింగ్ సిస్టంలను పెట్టి, స్కానర్లు పెట్టి తప్పకుండా ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, ఇతర రాష్ట్రాలనుంచి పన్ను ఎగవేసే వాళ్ళు, ఇక్కడ నుంచి ట్యాక్స్ ఎగవేసే వాళ్ళు, విమానాశ్రయంలో కావచ్చు, చెక్‌పోస్ట్‌లో కావచ్చు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని ఆదాయాన్ని పెంచే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు.

తప్పకుండా రాష్ట్రంలో అదనంగా ఆదాయాన్ని పెంచే కార్యక్రమమే కాకుండా రాబడిని కేవలం సాంకేతికపరిజ్ఞానం ద్వారా కాకుండా కట్టుదిట్టమైన చర్యల ద్వారా సాధించ గలం. ఇంకో విషయం ఈరోజు గౌరవ సభ్యులు కౌశిక్‌గారు మాట్లాడుతూ 19వ తారీఖున ఒక ప్రముఖ పేపర్లో లిక్కర్ మీద కొన్ని ఆర్టికల్స్ వచ్చాయన్నారు. అది ప్రముఖ పేపరు కాదు అధ్యక్షా, ప్రముఖ కరపత్రిక. బీఆర్ఎస్ కరపత్రిక. ఆర్టికల్ ఏమని వచ్చింది అధ్యక్షా. ఒక్కసారి చూస్తే కమీషన్ల కక్కుర్తి కోసం, కమీషన్లు బట్టి కొత్త బ్రాండ్‌లకు తెర లేపుతున్న గేట్లు అని ఒక ప్రముఖ పేపర్లో వచ్చినట్లుగా మాట్లాడారు.

ఇందులో ఒక విషయం అధ్యక్షా, దీని ప్రకారం చూస్తే మే నెల 21వ తారీఖున మంత్రిగారు ప్రెస్ మీట్ పెట్టి మేము కొత్త బ్రాండ్‌లకు ఏ ఒక్క కొత్త ప్రపోజల్స్ కానీ ఒక అప్రూవల్ రాలేదు, మేము ఒక అప్రూవల్ లెసైన్సు కూడా ఇవ్వలేదని మంత్రిగారు ప్రెస్ మీట్‌లో చెప్పడం జరిగింది.

2.00 ఉ. అధ్యక్షా, ప్రెస్ మీట్‌లో ఏం చెప్పారంటే ఏ ఒక్క కొత్త మందుకి గాని, కొత్త ప్రపోజల్స్‌కి గాని అప్రూవల్ రాలేదు. మేము ఎవరికీ అప్రూవల్, లైసెన్సు ఇవ్వలేదని మంత్రిగారు ప్రెస్ మీట్‌లో చెప్పడం జరిగింది. అధ్యక్షా సోం డిస్టిలరీస్‌కి సంబంధించి ఈ మొత్తం వ్యవహారం చూస్తే ఎట్లుందంటే తుఫాన్ ఇన్ టీ కప్. టీ కప్పు ఎంతుంటుంది అధ్యక్షా? అంటే గోబెల్స్ ప్రచారానికి ఇదొక మచ్చు తునక. నేను చెప్పడం కాదు అధ్యక్షా. ఈరోజున ఈ సోం డిస్టిలరీస్ అనే కంపెనీ గతంలోనే అంటే టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే రిజిస్టర్ కావడం జరిగింది. ఇదొకటే కాదు అధ్యక్షా, నాలుగు బ్రాండ్లు రిజిస్టర్ చేస్తే, ఏదో తప్పు చేసినట్లుగా, ఏదో పాపం చేసినట్లుగా మాట్లాడుతున్నారు. గత ప్రభుత్వంలో 2021 నుండి 2023 వరకు 894 కొత్త బ్రాండ్లకి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. అందులో సోం డిస్టిలరీస్ కూడా రిజిస్టర్ కావడం జరిగింది. 2018 ఈ కంపెనీ రిజిస్టర్ కావడం జరిగింది. This company is supplying liquor to 18 States. సోం డిస్టిలరీస్ 18 రాష్ట్రాల్లో సప్లై చేస్తా ఉంది, యూనియన్ టెరిటరీస్‌లో కూడా. నాలుగు సెంట్రల్ డిఫెన్స్ సంస్థలకి కూడా సప్లై చేస్తున్నది. ఈ మొత్తం వ్యవహారం కూడా బివరేజెస్ కార్పొరేషన్ వాళ్లు చేసేటటువంటి కార్యక్రమం. ఇందులో వింతేం లేదు, విడ్డూరమేం లేదు. మరి మీ ప్రభుత్వం ఉన్నప్పుడు 894 బ్రాండ్లు రిజిస్టర్ చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత బివరేజెస్ కార్పొరేషన్ వాళ్లు రొటీన్‌గా చేసే కార్యక్రమంగా దీనిని రిజిస్టర్ చేయడం జరిగింది.

(అంతరాయం)

దీనికి సంబంధించి ప్రతి దానికి కూడా ఒక కారణం ఉంటుంది అధ్యక్షా. ఎందుకు ఈరోజున ఇటువంటి ఆరోపణలు, బట్ట కాల్చి మీద వేస్తున్నారు? మీరు చేసిన కార్యక్రమమే గతంలో కూడా. అంటే మొన్న జరిగినటువంటి ఎన్నికల్లో ఈ పార్టీ ఓటమిలో మాతో పాటు చాలామంది వచ్చిన కారణంగా వారు కొంత బాధ, కోపంతోటి ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారు అధ్యక్షా.

అధ్యక్షా, ఇది రొటీన్‌గా బివరేజెస్ కార్పొరేషన్ వాళ్లు చేసినటువంటి కార్యక్రమం. అయినా కూడా ఒక విషయం స్పష్టంగా చెబుతున్నాను. గతంలో కూడా బివరేజెస్

కార్పొరేషన్ ఎం.డి.యే వాటిని రిజిస్టర్ చేయడము, వాటి రేట్లు ఫిక్సేషన్ చేయడము జరుగుతుంది. ఈరోజున మా ప్రభుత్వం వచ్చిన తరువాత, మేము వచ్చిన తరువాత ఆ అధికారం లేకుండా చేసి, ఒక ఐఏఎస్ అధికారి నేతృత్వంలో ఒక కమిటీ వేసి, వారికి ఈ పనిని అప్పగించడం జరిగింది. అయినా కూడా ఈ బ్రాండ్ తాగండి, ఆ బ్రాండ్ తాగండి అని చెప్పడానికి మనమెవరం అధ్యక్షా? అంటే 22 రాష్ట్రాలు సర్టిఫై చేసిన తరువాత రిజిస్టర్ చేశాము. అయినా కూడా వాటిని ఆపడం జరిగింది. అవన్నీ కూడా రిఫర్ చేయడం జరిగింది. సిస్టమేటిగ్గా, రూల్ ప్రకారం చేసే కార్యక్రమం చేస్తున్నాము. ఎక్కడా కూడా అక్రమాలు జరగలేదు. గతంలో ఎప్పుడూ కూడా ఈ విధంగా చేయలేదు. ఈనాడు ఎక్కడా కూడా పన్ను ఎగవేసి, మద్యం తయారుచేయకుండా, పకడ్బందీ వ్యవస్థను రూపొందించి, సీసీ కెమెరాలు పెట్టి, ఆ సీసీ కెమెరాలను కమిషనర్ ఆఫీసుకి అనుసంధానం చేసి, కమాండ్ కంట్రోల్ సెంటర్‌కి పెట్టి, ఎక్కడా కూడా ఎటువంటి అక్రమాలు జరగకుండా, పకడ్బందీగా చర్యలు తీసుకుంటుంటే, మసి పూసి మారేడు కాయ చేసి, ప్రభుత్వం యొక్క ప్రతిష్టను దెబ్బ తీయాలనే ప్రయత్నం తప్ప, ఇంకొకటి కాదని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

కంపెనీని రిజస్టర్ చేయడం జరిగింది. అది బివరేజెస్ కార్పొరేషన్ పరిధి మాత్రమే. అది మా దృష్టికి రాదు. గతంలో మీరు చేసినట్లు మేము చేయడం లేదు. వాళ్లకి పవర్స్ ఇచ్చి, ఇష్టారాజ్యంగా చేశారు మీరు. వీళ్లకి ప్రజల పైన ప్రేమ ఉంటే, ప్రజల ఆరోగ్యం మీద ప్రేమ ఉంటే గడచిన పది సంవత్సరాల కాలంలో రూ. 10 వేల కోట్లున్న ఆదాయాన్ని రూ.35 వేల కోట్లకు పెంచడం జరిగింది. దీని కోసమేనా తెలంగాణ తెచ్చుకున్నది? మళ్లీ ఉల్టా చోర్ కొత్వాల్‌కో డాంటే అన్నట్లుగా మీ పరిస్థితి ఉంది కాబట్టి ఇటువంటి తప్పుడు ఆరోపణలు మాని, మీ పరువు తీసుకునే కార్యక్రమం చేయవద్దని మరొక సారి విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా. ఏదో ఒకటి మాట్లాడి, ఈ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చాలని తప్ప, ఇంకొకటి కాదు కాబట్టి, ఇటువంటి ఆరోపణలు ఇంకొకసారి చెయ్యొద్దని మనవి చేసుకుంటున్నాను. ఇప్పటికైనా గౌరవ సభ్యులు ఇచ్చిన ఈ కట్ మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకుని, డిమాండ్స్‌ని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

అవగాహన లేకపోతే అవగాహన పెంచుకోవాలి, వాస్తవం తెలుసుకోవాలి. ఏది పడితే అది మాట్లాడతారా? అధ్యక్షా ఇప్పటికైనా ఈ కట్ మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకుని ఆమోదించాలని కోరతున్నాను.

MR. SPEAKER:- I request the Minister for Transport and B.C.Welfare on behalf of the Chief Minister to give reply to the Demands for Grants of Home Administration and also Demand for Labour and Employment.

(బీఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

మినిస్టర్‌గారూ, ఒక్క నిమిషం ఆగండి. 15 గంటలు సభ నడిచిన తరువాత ఇంకా క్లారిఫికేషన్స్ ఏముంటాయి? క్లారిఫికేషన్స్ లాస్ట్‌కి తీసుకుంటా.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- జగదీష్‌రెడ్డిగారు చాలా సీనియర్ మెంబర్ సార్. పోడియం ముందుకు వస్తే మీరు బాగా కనబడటం లేదు సార్. కౌశిక్‌రెడ్డిగారు వచ్చారంటే ఏదో అనుకోవచ్చు. గౌరవ ప్రతిపక్షానికి సంబంధించిన హరీష్‌రావుగారిని, టిఆర్ఎస్‌పార్టీకి సంబంధించిన గౌరవ శాసన సభ్యులందరినీ కూడా కోరుతూ ఉన్నాము. కట్ మోషన్స్‌ని విత్ డ్రా చేసుకుని, డిమాండ్స్ అన్నిటినీ కూడా ఆమోదం చేయాలని నేను కోరుతూ ఉన్నాను అధ్యక్షా. ఎందుకంటే సమయం కూడా రెండు గంటల పది నిమిషాలయింది.

2.10 ఉ. దయచేసి గౌరవ ప్రతిపక్షానికి సంబంధించిన సభ్యులు హరీష్ రావుగారిని, టిఆర్ఎస్ సభ్యులందరినీ కట్‌మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని డిమాండ్స్ అన్నింటిని ఆమోదించాలని నేను కోరుతున్నాను. ఇప్పుడు సమయం రాత్రి 2.10 నిమిషాలైంది. ఇంకో ఏడు గంటల లోపు సభ తిరిగి సమావేశమవుతుంది కనుక, దయచేసి

గౌరవ ప్రతిపక్ష సభ్యులను కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

Mr. Speaker: I request the Minister for Transport & BC Welfare to give reply to Demand for Grants.

శ్రీ టి. హరీష్ రావు:- మిత్రులు శ్రీధర్ బాబు గారు పదే పదే రిక్వెస్టు చేస్తున్నారు కాబట్టి, ఆయన మీద గౌరవంతో కట్ మోషన్స్ విత్‌డ్రా చేసుకుంటున్నాను. కొత్త సభ్యుడైన మా తమ్ముడు క్లారిఫికేషన్ మీద మాట్లాడడానికి ఒక్క నిమిషం అవకాశం ఇవ్వాలని నేను కోరుతున్నాను. బిల్స్ పాస్ చేసేటప్పుడు ప్రొటెస్ట్ చేసే హక్కు సభ్యులకు ఉంటుంది. ప్లీజ్ ఒక్కనిమిషం సమయం ఇవ్వండి అధ్యక్షా.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:- అధ్యక్షా, Som Distilleries & Breweries పర్మిషన్ ఇచ్చారా, లేదా అని తెలపాలని తమరి ద్వారా నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఇచ్చిన తరువాత కొన్ని లీకై విత్‌డ్రా చేసుకున్నారా, లేదా? అది సూటిగా మంత్రిగారు సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను. ఆంధ్ర ప్రదేశ్‌లో నేమో బుం బుం బీర్లు ఉన్నాయి, ఇక్కడేమో బిర్యాని బీర్లు అయ్యాయి. దయచేసి దాని మీద ఒక్కసారి క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- Som Distilleries & Breweries తో పాటు ఇతర నాలుగు డిస్టిల్లరీస్‌కు కలిపి బివరేజెస్ కార్పొరేషన్ సంస్థలో ప్రాసెస్‌లో భాగంగా రిజిస్ట్రర్ చేయడం జరిగింది. గత ప్రభుత్వం కూడా ఎనిమిది వందల కంపెనీలకు సంబంధించి ఇందులో రిజిస్ట్రర్ చేయడం జరిగింది. రిజిస్టర్ చేసిన తరువాత వాస్తవానికి మీరు చెప్పినట్లుగా ప్రెస్ మీట్‌ను పెట్టడం జరిగింది. ఇది Beverages Corporation చేసే వ్యవహారం కాబట్టి, నా దగ్గరికి రాలేదు, నాకు తెలియదని చెప్పాను. ఎప్పుడైతే ప్రెస్‌లో వచ్చిందని మాట్లాడిన సందర్భంలో, మళ్ళీ దాని గురించి నేను వివరణ తీసుకున్నప్పుడు ఈ ప్రకారం రిజిస్ట్రర్ చేయాలన్నప్పుడు చేసే ప్రాసెస్ అది. ప్రాసెస్ చేసిన తరువాత రేటును ఫిక్స్ చేస్తాము. గత ప్రభుత్వంలో పది సంవత్సరాలుగా రేటును ఫిక్స్ చేయాలన్నప్పుడు ప్రతి ఒకటి లేదా రెండు సంవత్సరాలకు ఆ యొక్క ఇన్‌పుట్ కాస్ట్‌ను రివైజ్ చేస్తుంటారు. దీనిలో కమిటీ రిటైర్డ్ జడ్జి, ఒక చార్టర్డ్ అకౌంటెంట్ సభ్యులుగా ఉంటారు. వారు ఒకసారి రేటు ఇచ్చిన తరువాత దానిని అడ్డం పెట్టుకొని Beverages Corporation వారే రేటును డిసైడ్ చేస్తారు. అది నా దృష్టికి వచ్చిన తరువాత, ఆ విధంగా చేయవద్దని, ప్రతి బ్రాండ్‌కు కమిటీనే రేటును డిసైడ్ చేయాలని కమిటీని కానిస్టిట్యూట్ చేసి ఆపడం జరిగింది. ఏ లెక్కన ఇవ్వాలనే నిర్ణయం తీసుకోవడానికి ఆపడం జరిగింది. ఏ రేటు వచ్చినా కమిటీకే రిఫర్ చేయాలనే ఉద్దేశంతో ఆ కమిటీ రిపోర్ట్ వచ్చేంతవరకు వీటన్నింటిని కూడా దానికి రిఫర్ చేయించే ఏర్పాటు చేస్తున్నాము. కమిటీ కానిస్టిట్యూట్ కావడం జరిగింది. గతంలో ఆ విధంగా జరగలేదు. అందుకే ఆపడం జరిగింది. నాకు ఎందుకు కోపం వస్తుంది, ఎందుకు బాధ కలుగుతుందంటే, తప్పు లేకుండా బట్ట కాల్చి మీద వేసినట్లు, మీ లాగా మేము చేయలేదు. సందర్భం వచ్చింది కాబట్టి ఒక మాట చెబుతున్నాను. మీకు ఈ ప్రభుత్వాన్ని కానీ, ముఖ్యమంత్రిగారిని కానీ విమర్శించే హక్కు లేదు. పది సంవత్సరాలు మీకు అవకాశం ఇచ్చి, ధనిక రాష్ట్రాన్ని మీ చేతికి ఇచ్చాము. స్వచ్ఛమైన ప్రజా పరిపాలన రావాలని, ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలని వందలాది మంది బిడ్డలు ప్రాణ త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొస్తే మీరు ఏం చేశారు? ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేశారు. సంవత్సరానికి దాదాపు రూ. 60 వేల కోట్లు అప్పులు కట్టవలసి వస్తుంది. మీ ఎమ్మెల్యేలే ఇలా మాట్లాడితే ఎలా? మీకు మాట్లాడే అర్హత లేదు. ఇంతకు ముందు మా సోదరీమణుల గురించి నాలెడ్జ్ లేదని మాట్లాడారు. నాలెడ్జ్ ఉన్నవారైతే దీని గురించి ఏమన్నా తెలుసా అడ్డం పెట్టి మాట్లాడడమేనా? ఎట్లా మాట్లాడుతావు? ఎవరికి నాలెడ్జ్ లేనిది, I am sorry to say definite గా, total గా transparent గా ...you cannot point a finger against the House, you cannot point out a finger, you cannot point out a finger against me.

(కౌశిక్ రెడ్డి గారు మరియు బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

ఖచ్చితంగా పాలనను పారదర్శకంగా చేస్తున్నాము. You cannot point out a finger....

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సభలో పెద్దలు హరీష్ రావుగారు, తారక రామారావు గారు ఉన్నారు. కౌశిక్ రెడ్డిగారికి తెలియకపోవచ్చు. Som Breweries అనే కంపెనీ 2018లో వారు బివరేజెస్ కార్పొరేషన్‌లో రిజిస్ట్రర్ చేశారా లేదా? ఈరోజు బివరేజెస్ కార్పొరేషన్‌కు సంబంధించి ఎవరు రిజిస్ట్రర్ చేయాలనుకున్నా రిజిస్టర్ చేసి కమిటీకి రిఫర్ చేస్తారు. రిజిస్ట్రర్ చేసిన తరువాత కమిటీకి రిఫర్ చేస్తారని గౌరవ మంత్రిగారు, సహచరులు స్పష్టంగా చెప్పారు. ఆ రోజు రిజిస్ట్రర్ చేయడానికి మా ప్రభుత్వం ఉందా? అది మా పార్టీకి సంబంధించిన కార్పొరేషనా, ఆ రోజు మీరు చేస్తే తప్పు లేదు. ఈరోజు బివరేజెస్ కార్పొరేషన్ ఇండిపెండెంట్ బాడీగా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది. కంపెనీని కార్పొరేషన్‌లో రిజిస్ట్రేషన్ చేసిన తరువాత మంత్రిగారు కమిటీకి రిఫర్ చేశారు. మీరు నేరుగా రిజిస్ట్రేషన్ అయిన కొన్ని కంపెనీలకు పర్మిషన్లు ఇచ్చారు. రిజిస్ట్రేషన్ చేయండి నేను కాదనడం లేదు. కానీ కొత్తగా మేము రిజిస్ట్రేషన్ చేశాము, మరొక సంవత్సరం చేయలేదని అనొద్దు. ఈరోజు రిజిస్ట్రేషన్‌కు సంబంధించి బేవరేజెస్ కార్పొరేషన్‌కు నేరుగా అప్లికేషన్ పెట్టుకుంటే రిజిస్టర్ చేస్తుంది. మీ ప్రభుత్వంలో కూడా అదే విధంగా జరిగింది. జరిగింది కనుక దానిని కమిటీకి పంపించడం జరిగింది. దీనిని మేము సభ దృష్టికి తీసుకొస్తున్నాము. రికార్డ్‌ను కూడా స్ట్రెయిట్ చేస్తున్నాము.

శ్రీ పొన్నం ప్రభాకర్:- దాశరథిగారి శత జయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. వీరు మహబూబాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తి. వారి పాట ఒకదానిని వినిపించి నేను చెప్పదలుచుకున్న విషయాలను తెలియజేస్తాను. ఎందుకంటే బడుగు, బలహీన వర్గాలకు చెందిన వ్యక్తిని. చాలా ఓపిక ఉంది నాకు. వారికి లేకపోతే ఓఆర్ఎస్ త్రాగించండి.

భూగోళం పుట్టుకకోసం కూలిన సురగోళాలెన్నో, ఈ మానవ లోకం కోసం జరిగిన పరిణామాలెన్నో, ఒక రాజును గెలిపించడంలో ఒరిగిన నర కంఠాలెన్నో.. శ్రమ జీవుల పచ్చి నెత్తురులు త్రాగిన ధనవంతులెందరో, అణగారిన అగ్నిపర్వతం కని పెంచిన లావా ఎంతో, ఆకలితో చచ్చే పేదల శోకంలో కోపమెంతో..

2.20 ఉ. నేను బడుగు, బలహీన వర్గాలకు చెందిన బిడ్డను, ఆ ఎల్లవ్మ తల్లి మరియు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ఇక్కడకు వచ్చాను. ఈరోజు బడుగు, బలహీనవర్గాలకు సంబంధించి చాలా చేసామని చెప్పుకునే వీళ్ళు, ముందుగా వారి ప్రభుత్వ హయాంలో యాదవులకు సంబంధించి చాలా విషయాలను చెబుతూ ఉంటారు. గురుకులాలను మేమే ప్రారంభించామని గొప్పలు చెబుతున్న వీళ్ళు, ఈ గురుకులాలను సంబంధించి 1971-72లో ఆనాటి ముఖ్యమంత్రి శ్రీయుత పి.వి. నరసింహారావు గారి కాంగ్రెస్ ప్రభుత్వమే నవోదయ విద్యాలయాలు కావచ్చు, లేదా కేంద్రీయ విద్యాలయాలు కావచ్చు.., ఈ రోజు మన దగ్గర ఉన్న ఐఏఎస్ అధికారులు రామకృష్ణారావు గారు కావచ్చు, బుర్రా వెంకటేశం గారు కావచ్చు, మహేందర్ రెడ్డిగారు చదువుకున్న గురుకులాలను ప్రారంభించి చాలా వ్యవస్థలను ఏర్పాటు చేస్తే, వీళ్ళు గురుకులాలను ప్రారంభించామంటున్నారు అధ్యక్షా. ఎక్కడ గురుకులాలను ప్రారంభించాలో, ఎక్కడ భవనాలను కట్టాలో వాటికి కావలసిన నిధుల గురించి లేదు. ఆనాడే వాటికి స్థలాలను కేటాయించి ఉన్నట్లైతే, మెల్ల మెల్లగా ఈనాడు భవనాలు కట్టే పరిస్థితి ఉండేది. ఈనాడు వాటికి సంబంధించి ప్రేమ ఒలకబోస్తున్నారు.

దయచేసి ఆర్థిక/ఉపముఖ్యమంత్రి గారు వినాలి. చర్చ కంటే ముందు కూడా ఒక మాట అడుగుతాను. బీసీలకు సంబంధించి మాట్లాడే ముందు పేజి నెం.130 తెలంగాణ శాసనసభ రూల్ గురించి తెలుసుకోవాలి. నేనొక గౌరవ సభ్యుడిగా నా హక్కును అడుగుతున్నాను. ఈ రోజు రూల్.320కి సంబంధించి.. ఒక వ్యక్తిపై ఆరోపణకు

సంబంధించి సభ్యుడు సభాపతికి మరియు సంబంధిత మంత్రికి కూడా ముందుగా సూచనలు ఇచ్చిననే తప్ప, ఏ వ్యక్తికైనను అపకీర్తికర లేదా నేరారోపణ స్వభావం గల ఎట్టి ఆరోపణను చేయరాదు. అయితే, అట్టి ఆరోపణలు సభ గౌరవాన్ని కించపరిచినట్లుగా గానీ, అట్టి ఆరోపణను చేయటం వలన ఎట్టి ప్రజాహితము జరగదని గానీ, సభాపతికి అభిప్రాయపడినచో ఆయన ఏ సభ్యుడినైనా ఎప్పుడైనా అట్టి ఆరోపణలు చేయకుండా నిషేధించ వచ్చును. సార్, మాకేం నోటీస్ లేదు. ఈనాడు మాకు సంబంధించి ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత మాట్లాడు. అరే, నీకు ధైర్యం ఉంటే ముఖ్యమంత్రిగారు మాట్లాడేప్పుడు మాట్లాడు. చేతకాక అప్పుడు మాట్లాడకుండా ఉంటే, నేనెందుకు ఊరుకుంటాను అధ్యక్షా. నా హక్కుకు సంబంధించి జరుగుతున్నటువంటి విషయంపై అధ్యక్షున్ని అడుగుతున్నాను. ఈ రూల్ నెం.320 ప్రకారం అపకీర్తి వచ్చే విధంగా వ్యాఖ్యానిస్తే, నేను అడుగుతున్నాను. దానికి సంబంధించిన ఈ పేపర్లను పంపిస్తున్నాను. తప్పకుండా నేనొక మంత్రిగా మీ విచారణకు సంబంధించి సభ్యులు కోరినట్లుగా, సిబిఐ విచారణ కావచ్చు, ఏ విచారణనైనా కావచ్చు. ఈ ఫోటోలు చూపిస్తున్నాను. ఆనాటి మునిసిపల్ శాఖామంత్రిగా కేటీఆర్ గారు ఆర్టీసీకి సంబంధించినటువంటి మీటింగుకు హాజరైన రివ్యూ. మొన్ననే రిటైర్ అయినటువంటి ట్రాన్స్‌పోర్ట్ సెక్రటరీ రాజుగారు, ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ బుద్ధప్రకాశ్ గారు, ఆనాడు ఉన్నటువంటి మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి అరవింద్ కుమార్ గారు, దానితో పాటుగా ఆనాడు ఆర్టీసీ ఎండిగా ఉన్నటువంటి అధికారే ఈనాడు కూడా ఉన్నారు. అదేవిధంగా, ఈ ఫోటోలు ఇవన్నీ పంపిస్తాను. (తన వద్ద ఉన్న పేపర్లను చూపిస్తూ) ఇవన్నీ నేను పంపిస్తాను. ఆనాడు నేను అడుగుతున్నాను, బరాబర్‌గా నేను అడుగుతున్నాను.

(అంతరాయం)

క్రాస్ టాక్ చేస్తే ఎలా? వారికి పాయింట్ ఆఫ్ ఆర్డర్‌లో మాట్లాడే అవకాశం ఇవ్వండి. మీరు మాట్లాడినప్పుడు నేను ఏమి మాట్లాడలేదు. నేను ఉదయం పది గంటలకు వచ్చాను. ఇప్పుడు తెల్లవారుజామున రెండున్నర గంటలవుతోంది. ఇప్పటి వరకు కూడా నేను ఓపికతో ఈ సమయం కొరకు ఆగాను. బరాబర్‌గా మీకు సంబంధించి ఒక్కనిమిషం డిమాండ్‌పై మొదటిసారి మాట్లాడే అవకాశం వచ్చింది. Telangana State Road Transport Corporation, note on automatic fare collection system. Corporation for the tender dated 2.11.2022 నాడు ఎవరు మంత్రి? పక్కన పాపం బొమ్మలాంటి అజయ్‌ని పెట్టుకొని నడుపుతున్న వ్యవస్థ ఈ యువరాజు కేటీఆర్ గారిది కాదా! ఆనాటి సమావేశపు ఫోటోలు సాక్ష్యం కాదా? అయ్యా! రూ. 20 కోట్ల 97 లక్షలకు సంబంధించిన 03.07.2023 తేదీన ఈ టెండరు అయిన నాటికి కాంగ్రెస్ పార్టీకి అధికారం రాలేదు. ఈ టెండర్ క్యాన్సిల్ చేశారు. ఎందుకు క్యాన్సిల్ చేయబడిందని నేను అడుగుతున్నాను? ఏయ్, దయచేసి మీరు మాట్లాడితే మంచిది కాదు. ముందే ఇది నా హక్కుకి సంబంధించింది అని చెప్పాను. యుద్ధం చేయదలచుకుంటే, నా పెళ్ళాం, పిల్లలు.., అయ్యా! ఏదైతే ఉందో, నేను చెబుతున్నాను మంచిది కాదు. నేను ఉద్రేకంగా మాట్లాడుతున్నానని ఆరోపణ చేస్తున్నారు. నిమ్మళంగా....,

(అంతరాయం)

దమ్ము గురించి మాట్లాడితే, పెళ్ళాం పిల్లలు చచ్చిపోతారని ఓట్లు అడిగినట్లు కాదు. దమ్ముంది. మళ్ళీ చెబుతున్నా పొన్నం ప్రభాకర్ ఎల్లమ్మ తల్లి బిడ్డకి దమ్ముంది. మళ్ళీ చెప్తున్నాను. ఈ టెండర్‌లో అవినీతి జరగలేదంటే, దయచేసి క్రాస్‌టాక్ చేయకండి. నేను మళ్ళీ చెప్తున్నాను. నా హక్కుకి సంబంధించి క్రాస్‌టాక్ చేస్తే, నేను చిన్న చిన్న ఆరోపణలు.., అయ్యా! రాగానే దాశరథిగారి కవిత ఎందుకు చెప్పాను. మా మానుకోటలో రాళ్ళు పట్టి కొట్టినోళ్ళు, వీరు ఉద్యమకారులని పక్కన ఉంటే ఎట్ల అంటారు? మానుకోటలో తెలంగాణ ఉద్యమకారులపై రాళ్ళు పట్టి కొట్టినోళ్ళు, ఈనాడు తెలంగాణ ఉద్యమకారుల పార్టీలో వేదాలు వల్లిస్తున్నారు. ఏ తెలంగాణ అమరవీరులు వీరు? ఆత్మ ఎంతక్షోభిస్తుందో అధ్యక్షా! అటువంటి వారు ఈనాడు ఈ విధంగా మాట్లాడితే ఎట్లా? నేను అడుగుతున్నాను.

ఈ టెండర్ ప్రక్రియపై నేను మంత్రిగా చెప్తున్నాను. తగిన విచారణ చేసే హక్కు మీకుంది, చేయండి. ఈ పేపర్‌లో జరిగినవన్నీ తెప్పించుకోండి. ఈనాడు వీరు ఆర్టీసీని చంపేస్తే, ఆర్టీసీ బోర్డు, ఒక ఐపిఎస్ ఆఫీసర్ సజ్జనార్ గారు 3 సంవత్సరాలు కష్టపడి పైకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటిది వాళ్ళ బంధువు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ రిటైర్డ్ జాయింట్ డైరక్టర్‌ని ఎండీగా పెట్టుకొని.., రన్నింగ్ కామెంటరీ ఏమిటి అధ్యక్షా? నేను మాట్లాడిన తరువాత క్లారిఫికేషన్ ఇవ్వండి. ఇట్ల మాట్లాడుతుంటే, ఇది సభామర్యాద కాదు. నేను మాట్లాడుతున్నాను. మానుకోటలో తెలంగాణ ఉద్యమకారులపై రాళ్ళు పట్టి కొడితే, ఈనాడు తెలంగాణ ఉద్యమకారుల్ని అని కేటీఆర్, హరీష్ రావు గారు, జగదీశ్ గారు చెబుతున్నారు. మానుకోటలో రాళ్ళు కొట్టినటువంటి వాళ్ళను పార్టీలో చేర్చుకొని, వారిని తెలంగాణ ఉద్యమ కారులని చెబితే ఎట్లా? పొన్నం ప్రభాకర్ బరాబర్ తెలంగాణ బిడ్డ. తెలంగాణ కోసం కొట్లాడిండు. ఎవడుపడితే వాడు ఏదిపడితే అది మాట్లాడితే వినేటోడు కాదు ఈ బిడ్డ అధ్యక్షా తమ ద్వారా వారికి జాగ్రత్త అని చెప్తున్నాను. దయచేసి ఏమైనా మాట్లాడదలచుకుంటే, సభా మర్యాద, సభా సంప్రదాయాన్ని పాటించి మాట్లాడాలని కోరుతున్నాను.

(ఈ సందర్భంగా కేటీఆర్ గారు మాట్లాడేందుకు మైక్ ఇవ్వాలంటూ, వారి స్థానంలో లేచి నిలబడ్డారు.)

ఎందుకు ఒక్క నిమిషం. ఏం హక్కు ఉన్నది. ఇది దౌర్జన్యమా, అహంకారమా? ఆనాడు మాట్లాడితే, ఎందుకు, ఏం అహంకారం, నా మైకు ఎలా గుంజు కుంటారని అడుగుతున్నాను. కూర్చోండి. క్లారిఫికేషన్ తీసుకోండి.

శ్రీ కె. తారక రామారావు (మైక్ లేకుండా):- వారు నా పేరు తీసుకున్నారు కాబట్టి, అడుగుతున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, బరాబర్ పేరు తీసుకున్నాను. ఆనాటి మంత్రి ఫోటోలున్నాయి. ఈనాడు వీటిపై లేని ఆరోపణ.., నేను టెండర్ పిలవలేదు, నాకు సంబంధం లేదు. ఇది ఆర్టీసీ బోర్డు అప్రూవ్ చేసింది. అందుకే విచారణ జరపమని అంటున్నాను. నేను విచారణకు భయపడట్లేదు. అసెంబ్లీ సాక్షిగా తప్పని తెలిస్తే, మీరు ఏ శిక్ష విధించినా.., పొన్నం ప్రభాకర్ గారి దగ్గర అంత ధైర్యం ఉంది కాబట్టే, ఇట్ల మాట్లాడగలుగుతున్నారు. ఏదిపడితే అది మాట్లాడితే, నేను చెప్తాను కదా!

నాకు ఒకటే ఆశ్చర్యమేస్తుంది. ఆర్టీసీకి, హోం శాఖకు సంబంధించి, సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతున్నారు. 10 సంవత్సరాలు.., మొన్నటి వరకు మా ప్రభుత్వంలో మంత్రిగా చేసిన వ్యక్తి. ఈనాడు హత్యలు జరిగితే, ఇంకేదో జరిగితే దానికి సంబంధించిన అంశం మీద మాట్లాడాలి. ఈ రాష్ట్రం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతినే విధంగా, తెలంగాణకు అగౌరవం కలిగే విధంగా, పోలీసుల ఆత్మస్థైర్యం దెబ్బతినే విధంగా ఈ రాష్ట్రం మొత్తం నేరాలమయం అయినట్లు మాట్లాడితే ఎట్లా? మంచి పద్ధతేనా ఇది? మీరు కూడా స్పీకర్‌గా చూస్తున్నారు. ఎక్కడెక్కడ అన్ని రకాల శాంతి భద్రతలు కాపాడడానికి మా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఉపముఖ్యమంత్రి, మంత్రి వర్గం అందరం కూడా అన్ని రకాల చర్యలు తీసుకుంటుంటే, రాష్ట్రం పచ్చగా, చల్లగా ఉండకూడదా? ఒక్క దగ్గర చిన్న పొరపాటు మెదక్ ఏరియాలో జరిగితే, ఉక్కుపాదంతో అణచివేయబడింది. ఈనాడు పోలీస్ ఉద్యోగాలు రిక్రూట్‌మెంట్ చేయబడ్డాయి. అనేక రకాలుగా వారికి.., not only police ఇన్ని రకాలుగా డ్రగ్స్‌కి సంబంధించి కావచ్చు, ఇతరత్రా నేరాలు చేసే వారందరికీ ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఎలా? ప్రజలతో ఫ్రెండ్లీగా ఉండేటువంటి ప్రభుత్వంగా మారాలి. రాజకీయ కక్ష సాధింపుల ద్వారా ప్రతిపక్షాలను వేధించే ఆలోచన చేయలేదు. ఈనాడు స్వేచ్ఛగా నిరసన తెలుపుకునే హక్కు ఇస్తే, ఏది పడితే అది మాట్లాడుతున్నారు. కేటీఆర్ గారు ఏదో మాట్లాడతారు. సారీ, పేర్లు తీస్తే, మళ్ళీ క్లారిఫికేషన్.., గౌరవ శాసన సభ్యుడు మేం పెద్ద పెద్ద నాయకులం. మేమే తెలంగాణను తెచ్చినమని ఎట్లపడితే అట్ల మాట్లాడితే, ఎవరు ఊరుకుంటారు. రన్నింగ్ కామెంటరీ బంద్ చేయకపోతే, సభా సంప్రదాయలకు మంచిది కాదని చెబుతున్నాను. ఈరోజు ఒకరేమో...,

(అంతరాయం)

ఈ ఎన్‌టిపిసి లెటర్‌ను పరిశీలన కొరకు మీకు పంపుతాను. ఈ లేఖను స్పీకర్ గారికి ఇవ్వండి.

(ఈ సందర్భంగా ఆ లెటర్‌ను గౌరవ సభాపతికి సమర్పించడం జరిగింది)

ఎన్‌టిపిసికి సంబంధించిన క్లారిఫికేషన్ దయచేసి.., ఇంతకుముందే గౌరవ శాసన సభ్యులు మక్కన్‌సింగ్ గారు చెప్పినట్లు ఉత్పత్తి అయ్యేదెక్కడ? పోయేదెక్కడ? గతంలో ఈటల రాజేందర్ గారు ఉన్నప్పుడు కూడా బీసీల మీద దాడి చేశారు. బీసీలంటే ఎందుకంత ఆక్రోశం ఒక మంత్రి స్నేహితుడు, ఒక మంత్రి.., ఏం పొరపాటు చేశాము? తప్పు జరిగితే బరాబర్‌గా తప్పు అని అంటాము. ఈనాడు మీరు మాట్లాడుతుంటే, నేను పర్సనల్‌గా ఆర్గ్యూ చేయదలచుకున్నాను. ఈ రన్నింగ్ కామెంటరీ బంద్ కాకపోతే సభా మర్యాదకు మంచిది కాదు.

2.30 ఉ.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, ఎవరైనా మాట్లాడేటప్పుడు నేను మధ్యలో మాట్లాడను. మైకు ఇస్తే మాట్లాడతా, లేకుంటే ఊరుకుంటా. రన్నింగ్ కామెంట్రీ నేను చేయలేదు. ఇవాళ, నేను ఒక్కటే అడుగుతున్నాను. నేను ఆర్‌టీసీ మంత్రిగా, ఇవాళ ఆర్‌టీసీ మొత్తం ఉంటుందా పోతుందా అని తెలియని దశలో, ఇవాళ 3,030 ఉద్యోగాలిస్తున్నాం అధ్యక్షా. బస్సులు కొంటున్నాం, 21% పిఆర్‌సి ఇచ్చాం, 2013 నాటి పాలనను ఇస్తున్నాం అధ్యక్షా. ఈరోజు పల్లెల్లో మహిళలు బస్సులెక్కుతుంటే ఓర్వలేని వాళ్ళు, ఆనాటి నుంచి ఆటో కార్మికుల నుంచి తీసేసుకున్నారని అంటున్నవాళ్ళు, పది సంవత్సరాలుగా ఎన్నడూ ఆటో కార్మికులకు ఒక్కరూపాయి ఇయ్యనోళ్ళు, ఈ రోజు ఆటో కార్మికుల కొరకు మొసలి కన్నీళ్ళు కారిస్తే ఎట్లా అధ్యక్షా. ఎస్..., మన ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. వీళ్ళు చేసినటువంటి ఆర్థిక విధ్వంసానికి, ఇవాళ మనం వెంటనే ఇవ్వలేకపోతుండొచ్చు, ఆర్‌టీసీ కార్మికులు మా కుటుంబసభ్యులు అధ్యక్షా. వారంతా తెలంగాణ ఉద్యమకారులు. వాళ్ళని కాపాడుకునే బాధ్యత మా ప్రభుత్వానికి ఉన్నది. అదే విధంగా ఆర్‌టీసీకి సంబంధించి కారుణ్య నియామకాలు చేస్తాము. ఈ రోజు తార్నాక ఆసుపత్రిలో అన్ని రకాల సేవలందించడానికి ప్రయత్నం చేస్తున్నాము. రేపు పొద్దున ఆర్‌టీసీని లాభాల బాటలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము. అటువంటి ఆర్‌టీసీ గురించి విషం చిమ్ముతున్నారు. ఆర్‌టీసీకి ఏమి తక్కువ జరుగుతోంది?

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

మీకు ఇంకా ఏమి కావాలి? పది సంవత్సరాలు..., యూనియన్ నాయకులమని చెప్పుకునే నాయకులని కూడా..., ఇలా రకరకాలుగా కట్ మోషన్లలో, క్వశ్చన్‌లలో మాట్లాడే వీళ్ళు ఇవాళ, ఆర్‌టీసీ కొరకు పది సంవత్సరాల్లో, ఆటో కార్మికుల కొరకు పది సంవత్సరాల్లో ఏమి చేసిన్రో, ఆర్‌టీసీ కార్మికుల సంక్షేమం కొరకు పది సంవత్సరాల్లో ఏమి చేశారో..., యాభై ఐదు రోజులు సమ్మె చేస్తే.., 39 మంది ఆత్మహత్య చేసుకున్నారు. అటువంటి అంశంలో ఇవాళ వీళ్ళకి మాట్లాడే హక్కు ఉన్నదా అధ్యక్షా?

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

అటువంటోళ్ళు ఈరోజు ఆర్‌టీసీ మీద ప్రేమ చూపిస్తున్నారా! మళ్ళీ ఒక్కసారి మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేస్తున్నాము తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ పక్షాన, ఆర్‌టీసీ అనేటువంటిది ప్రజల రవాణా సౌకర్యానికి సంబంధించింది. ఆర్‌టీసీ కార్మికుల సంక్షేమం, అదే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా అన్ని రకాల సౌకర్యాలు చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. ఆర్‌టీసీకి సంబంధించి ఏదైనా అంశముంటే మీరు చెప్పండి. తప్పకుండా ఇంకా మంచి చేయాలనుకుంటే సలహా ఇవ్వండి. మీరు పది సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. 'నహీ చలేగా బస్ కా పయ్యా నహీ చలేగా' అని కొట్లాడితే, 'ఆర్‌టీసీ నహీ చలేగా' అంటూ ఆర్‌టీసీని బంద్ చేసే ప్రయత్నం చేసిన మీరు ఈ రోజు ఎట్లా మాట్లాడతారు? ఈ రోజు ఆర్‌టీసీకి సంబంధించిన దానితోపాటు హోం శాఖకు

సంబంధించి చెప్పాం. ఇప్పుడు సమయం తెల్లవారుజామున 2.30 గంటలవుతోంది. కాబట్టి, ఇంకా జవాబులు చెప్పాల్సిన.., జైళ్ళ శాఖకు సంబంధించి కావచ్చు, ఫైర్ స్టేషన్లకు సంబంధించి కావచ్చు... అన్ని రకాల నివేదికలను మీకు అందజేస్తాం.

అదేవిధంగా, అధ్యక్షా, హాస్టళ్ళకు సంబంధించి నేను గౌరవ ఉపముఖ్యమంత్రిగారితో అనేక సందర్భాల్లో మాట్లాడాను. ఇప్పుడు బడుగు, బలహీనవర్గాల బిడ్డ ఉపముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇప్పుడు మెస్ ఛార్జీలు పెంచకపోతే, ఎప్పుడూ పెంచలేం. వాళ్ళు మెస్ ఛార్జీలు పెంచుతామని ప్రకటించి కూడా వారి పదేళ్ళ పాలనలో మెస్ ఛార్జీలు ఎప్పుడూ పెంచలేదు. గతంలో మేము అధికారంలో ఉన్నపుడు, 2004 నుండి 2014 వరకు గ్రీన్ ఛానెల్‌లో మేము పేమెంట్లు చేశాం. అటువంటి గ్రీన్ ఛానెల్‌ను వీళ్ళు బంద్ చేసి, మెస్ ఛార్జీలు కూడా ఇవ్వని పాపాత్ములు, ఇవాళ మాట్లాడితే ఎట్లా?

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల నుండి సభకు తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, బలహీనవర్గాలకు సంబంధించి, ఈ రోజు ఒక బడుగు బలహీన వర్గాల బిడ్డగా మెస్ ఛార్జీలకు సంబంధించి, బరాబర్‌గా నాకు మాట్లాడే హక్కు ఉంది, ఆక్రోశం ఉంది. బడుగు బలహీన వర్గాలలో ఉన్నటువంటి అణచివేత అంతా, ఇంతా కాదు అధ్యక్షా. ఎంత అణచివేస్తే అంత ఎదుగుతుంది. తప్పకుండా ఈ రోజు నేను అడుగుతున్నాను, మెస్ ఛార్జీల పెంపునకు సంబంధించి గౌరవ ఉపముఖ్యమంత్రి గారు...

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల నుండి సభకు తీవ్ర అంతరాయం)

బరాబర్ హై, మీరు మాట్లాడినప్పుడు ఎటుపోయింది? మీరు ఇట్లా బెదిరిస్తే... ఇది ఇట్లా నడుస్తదని అనుకోకండి. దయచేసి నేను మళ్ళీ చెబుతున్నాను. ఎవరికి భయపడేది లేదు అధ్యక్షా. మీరు చెబితే నేను వినడానికి సిద్ధం. వాళ్ళు నన్నేదో...., నేను గతంలో చాలా సార్లు చెప్పాను.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల నుండి సభకు తీవ్ర అంతరాయం)

ఆవేశం ఏంటి, నా గొంతు, నా యొక్క పరిక్రమణ, నేను విద్యార్థి నాయకుడిగా ఎస్ఆర్ఎల్ డిగ్రీ కాలేజీలో నా రాజకీయం ప్రారంభిస్తే, నా గొంతు అప్పటి నుంచి ఇలాగే ఉంది అధ్యక్షా. మంచిగా వినిపించడం లేదంటే నేను ఏమి చేయాలి? వాళ్ళు ఆడమన్నట్టు, వాళ్ళు పాడమనట్టు పాడే గొంతు కాదు నాది. బరాబర్‌గా నేను ఇట్లనే మాట్లాడతా. తెలంగాణ ఉద్యమంలో కూడా, నా పార్టీలో ఉన్ననాడు కూడా, కావాలంటే పార్లమెంట్ రికార్డులు తెప్పించుకోండి, పొన్నం ప్రభాకర్ గొంతు ఆనాడు ఎట్లుందో, ఇవాళ అధికారంలో ఉన్ననాడు కూడా అట్లనే ఉంది.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల నుండి సభకు తీవ్ర అంతరాయం)

పెళ్ళాం పిల్లలు చచ్చిపోతారు, శవమైతారని నేను అనలేదు. పెళ్ళాం పిల్లలు చనిపోతారని నేను అనలేదు అధ్యక్షా. వాళ్ళు అటువంటి మాటలు మాట్లాడితే ఎట్లా అధ్యక్షా. బడుగు బలహీనవర్గాలకు చెందిన మెస్ ఛార్జీలు పెంచడం వాళ్ళకు ఇష్టం లేదు. దొరలు, అహంకారంతో, మెస్ ఛార్జీలు పెంచాలనే అంశాన్ని చర్చకు రాకుండా చూసే ప్రయత్నం చేస్తున్నారు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల నుండి సభకు తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. దయచేసి బడుగు బలహీనవర్గాలకు మెస్ ఛార్జీలు పెంచడానికి మన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను. తప్పకుండా దయచేసి ఈ యొక్క మెస్ ఛార్జీలను పెంచే కార్యక్రమాన్ని తీసుకోవాలని నేను కోరుతున్నాను. దయచేసి ఏదైనా పొరపాటు మాట్లాడితే, నేను సభామర్యాదలను ఎక్కడైనా కించపరిచే విధంగా మాట్లాడితే..., నేను ఈ సభలో ఉన్నటువంటి అనేక మంది పెద్దల నుండి రాజకీయంగా..., చొక్కారావుగారి లాంటివారు, వెంకటస్వామిగారి లాంటి వారు, సత్యనారాయణగారి లాంటివారి దగ్గర నుండి, విద్యార్థి దశ నుండి రాజకీయాలు నేర్చుకున్నాను. పార్టీ మారి, తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేసో, దొంగతనంగా

కోవర్టు అయ్యో ఒకపార్టీ నుండి పోటీచేసి అభ్యర్థి కావడానికి ఆ పార్టీ నుండే పైసలు తెచ్చుకున్న కేరక్టర్ నాది కాదు అధ్యక్షా.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల నుండి సభకు తీవ్ర అంతరాయం)

ఇవాళ ధైర్యం ఉంది, అణచివేస్తే కూడా కాంగ్రెస్‌లో కొట్లాడుతున్నాం అధ్యక్షా. నేను, ఒకటే మాట చెబుతున్నాను. నేను బరాబర్‌గా కరీంనగర్‌కు చెందిన బిడ్డగా మళ్ళీ చెబుతున్నాను, నేను ఒకవేళ సభా మర్యాదలను... అధ్యక్షా, నేను మిమ్మల్ని ఒకటే అడుగుతున్నాను, దీని ప్రకారంగా నా మీద చేసిన ఆరోపణలు తీసివేస్తారా, సభ్యుల మీద చర్య తీసుకుంటారా, (రూల్స్ బుక్‌ని చూపిస్తూ) లేకపోతే ఈ బుక్కెందుకు, అనే మాట కూడా అడుగుతున్నాను. నేను ఆ యొక్క ఆర్టీసీ టెండర్‌కు సంబంధించి.., ఆనాటి గౌరవ మంత్రి టెండర్ ప్రక్రియ, ఇప్పటి ప్రక్రియ..., అదే విధంగా పది సంవత్సరాలు..., రాజ్యసభ సభ్యుని తండ్రి, పెద్దమనిషి, ఏ విధంగా ఫ్లెయాష్ నడుపుకొని..., ఆయన పేరు ఇక్కడ సభలో అవసరం లేదు గనుక చెప్పడం లేదు, కానీ, పది సంవత్సరాలుగా ఎన్ని వందల కోట్లు సంపాదించారో..., ఫ్లెయాష్ పేరు మీద ఎవరు లాభపడ్డారో, ఇసుక పేరు మీద ఎవరు లాభపడ్డారో విచారణ జరిపించే విధంగా మొత్తం టోల్‌గేట్ల వద్ద సిసి కెమెరాల రిపోర్టులు తెప్పిస్తారా? ట్రాన్స్‌పోర్ట్ ఫ్యాక్ట్స్ తెప్పిస్తారా? హౌస్ కమిటి వేయ్యండి, లేదా ఇంకేదైనా చర్యలు తీసుకుంటారో, చట్టపరంగా ఏమి చర్యలు తీసుకుంటారో తీసుకోండి. వ్యతిరేకంగా ఎటువంటిది వచ్చినా నేను బాధ్యత వహిస్తా. ఈ రోజు దొంగలు దొంగలు భుజాలు తడుముకున్నట్లుగా, దొంగతనం చేసిన వాడు, ఆదాయం ఆగిపోగానే ఇంకోడు కూడా అట్లనే చేస్తాడంటే, నేనేమి చేస్తాను అధ్యక్షా?

అందుకే నేను మీ ద్వారా ఒకటే మాట చెప్పదలచు కున్నాను. పది సంవత్సరాలుగా ఏమి అక్రమ రవాణా అయింది, ఫ్లెయాష్ మీద ఎవరు వ్యాపారం చేశారు, ఎన్‌టిపిసి ఏమీ లెటర్ ఇచ్చింది వంటి వాటి మీద ఈ రోజు విచారణ జరగాల్సిందే. బరాబర్‌గా జరపడానికి..., వ్యక్తిగత ఆరోపణలు నేను చేయడం లేదు. మానకొండూరులో రాళ్ళు కొట్టింది వాస్తవం కాదా అధ్యక్షా, కొట్టకపోతే ఈ ఉలుకు ఎందుకు? ఎందుకు ఉలిక్కిపడుతున్నారు? ఇవాళ పార్టీల్లో కోవర్టు చేసింది వాస్తవమేగా? ఇవన్నీ ఉన్నప్పుడు, దయచేసి ఆలోచన చేయండి, ఈ ఆర్టీసీ టెండర్‌కు ఆనాటి గౌరవ మంత్రి ఏవిధంగా ఈ టెండర్ల ప్రక్రియను నిర్వహించిండో మొత్తం సమాజానికి చెప్పాలని కోరుతూ, మరొకసారి ఈ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో, భట్టి విక్రమార్కగారి నాయకత్వంలో, కేబినెట్ మంత్రులందరం, శాసనసభ్యులం శాంతి భద్రతలు కాపాడటానికి..., ఆనాడు పది సంవత్సరాలుగా ప్రజలు ఏవిధంగా ఇబ్బంది పడ్డారో, మాకు తెలుసు. ప్రజలు కష్టపడకుండా చూడాలని, ప్రజలకు ఏ విధంగా న్యాయం చేయాలనే అనే ఆలోచనతో మేము ఉన్నాము. కాబట్టి దయచేసి మా యొక్క ఆలోచనకు అనుగుణంగా ప్రజలను సంరక్షించే బాధ్యత మాదేనని మనవి చేస్తూ, దయచేసి వ్యక్తిగత ఆరోపణలకు సంబంధించి...., తెల్లవారుజామున 2.30 గంటలవుతోంది, నాకేమి ఇంకొక అర్ధగంట మాట్లాడ మంటే, ఆరామ్ సే మాట్లాడుతాను. ఎక్కడా ఇబ్బంది లేదు. కానీ సమయానికి సంబంధించి కూడా చూసుకోవలసిన అవసరం ఉంటుంది కాబట్టి, ఇవన్నింటి మీద కూడా ఈరోజు చర్చ జరిగింది. సభ్యులందరూ అభిప్రాయాలు చెప్పారు. ఈ రోజు పెట్టిన డిమాండ్లన్నింటికీ ఆమోదం తెలపాలని కోరుతూ, గౌరవ సీనియర్ శాసనసభ్యుడు, నాలాగానే ఉద్యమకారుడు, అన్న హరీష్‌రావు గారు ఈ రోజు ఇచ్చిన కట్ మోషన్స్‌ను విత్ డ్రా చేసుకొని ఈ డిమాండ్స్‌నన్నింటిని ఆమోదించాల్సిందిగా తమరి ద్వారా సభను కోరుతూ అందరికి నమస్కారం తెలియజేస్తున్నాను.

2.40 ఉ.

మిస్టర్ స్పీకర్:- కెటీఆర్ గారూ, ఒక్క నిమిషమే మాట్లాడండి.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, ముందుగా పెద్దలు పొన్నం ప్రభాకర్ గారికి ఒక విజ్ఞప్తి, మేం కూడా

చాలా బాధపడుతున్నాము. ఎందుకంటే ఈ రోజు మా పార్టీ సభ్యులు జగదీష్ రెడ్డి గారిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారు, ముఖ్యమంత్రి గారు స్వయంగా ఎల్.ఓ.పి. గారిపై మాట్లాడిన మాటలు గాని ఇప్పుడు వారు కోట్ చేసిన రూల్ ఏదైతే ఉన్నదో..... ఒక సభ్యుడిపై ఆరోపణ చేయాలి అన్నప్పుడు ముందుగా నోటీస్ ఇచ్చి చేయాలి అని చెప్పారు. దయచేసి నేను మిమ్మల్ని, సెక్రటరీ గారిని కోరుతున్నదేమంటే.. సభాపతిగా మీరు Highest Authority in this House ఒక నిర్ణయం తీసుకోండి, ఇలా అడ్డగోలు ఆరోపణలు ఎవరు చేసినా, ఒకవేళ నేను చేసినా, అధికార పక్షం వారు చేసినా, ముఖ్యమంత్రి గారు చేసినా సభను ఆర్డర్‌లో పెట్టి సభను సజావుగా నడపాల్సిన బాధ్యత మీది మరియు శ్రీధర్ బాబు గారిది. ఈ విషయంలో అవసరమైతే ఒక రూలింగ్ ఇవ్వండి, స్పష్టంగా అందరికీ ఒక ఆదేశం ఇవ్వండి, మేం దానిని శిరసావహిస్తాము.

పొన్నం ప్రభాకర్ గారు అంటే మాకు గౌరవం ఉంది, వారు ఇవ్వాళ ఒక మాట అన్నారు. ఈ టెండర్ విషయంలో నేను ఏ తప్పు చేయలేదు, గతంలో నేను మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడు నేను నాతోబాటు అప్పటి రవాణా శాఖ మంత్రి గారు హైదరాబాద్‌లో ఒక యూనిఫైడ్ కార్డు తేవాలి, మొబిలిటీ కార్డు అంటే మెట్రో, బస్సు, క్యాబ్, ఆటో అన్నింటికీ కలిపి ఒక స్మార్ట్ కార్డును తీసుకురావాలనే ప్రయత్నంలో భాగంగానే ఆరోజు మేం సమావేశం పెట్టిన మాట వాస్తవం. దానికోసం ఆన్‌లైన్ టెండర్లు పిలిచాము, అప్పుడు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ గారు ఉన్నారు, ఆ మొత్తం వ్యవహారాన్ని ఆయనే నడిపారు. ఏవో కారణాల చేత సమావేశం పెట్టిన మూడు నెలలకే అది రద్దు అయ్యింది. మేము తప్పు చేశాము అనిత దానికంటే కూడా ఈ విషయంలో ఉన్న అనుమానాలపై... వారే ఇందాక అన్నారు..... ఏ విచారణకు అయినా రెడీ అని మంత్రి గారు అన్నారు. మంత్రి గారితో నా విన్నపం ఏమిటంటే దయచేసి అధికారులకు మీరు ఆదేశాలు ఇవ్వండి, ఫైల్స్ అన్నీ స్పీకర్‌గారి ముందు పెట్టండి, తప్పకుండా అందరం పరిశీలిద్దాము, అప్పుడు ఏ తప్పు మనం చేయలేదన్న మాట తేలిపోతుంది.

రెండవది.. గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. వారు బీ.సీ వెల్ఫేర్ శాఖ మంత్రిగా కూడా ఉన్నారు. దయచేసి మీరు ఒకటి సవరించుకోండి, బి.సిల పట్ల గతంలో పదేండ్లుగా ఏం జరగలేదని మాట్లాడారు, అది కరెక్టు కాదు. ప్రతిపక్షాలు ఎవ్వరూ అడగకుండా మెస్ ఛార్జీలు పెంచింది కేసీఆర్ గారి ప్రభుత్వం. అది కూడా మీరు అడిగిన దానికంటే ఎక్కువ పెంచింది కేసీఆర్ ప్రభుత్వం, బలహీన వర్గాల పిల్లలకు సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం పెట్టింది కేసీఆర్ గారి ప్రభుత్వం.

అధ్యక్షా, ఇంకొక మాట కూడా చెప్పాలి. ఆనాడు మేము బలంగా నమ్మింది ఏమిటంటే కుల వృత్తులు కూడా బ్రతకాలి, టాటాలే కాదు తాతల కాలంనాటి కుల వృత్తులు కూడా బ్రతకాలనే ఒక విధానపరమైన నిర్ణయం తీసుకొని, గతంలో బలహీన వర్గాల పిల్లలు ఎవరైతే చదువుకోవాలని అనుకున్నారో వారి కోసం గురుకుల పాఠశాలలు ఇబ్బడిముబ్బడిగా దేశంలో ఎక్కడా లేనంతగా ఏర్పాటు చేశాము. అదే మాదిరిగా మరోవైపు కుల వృత్తులలో ఉండే వారికి కుల వృత్తులను ప్రోత్సహించడానికి.....మొన్న మన ముఖ్యమంత్రిగారు మాట్లాడింది నేను విన్నాను. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు రావు, కాబట్టి కుల వృత్తులను ప్రోత్సహించాలని కాటవుయ్య రక్షణ కవచం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. అదే పద్ధతిలో యాదవ, కుర్మ సోదరుల కోసం గొర్రెలు ఇచ్చినా, నేతన్నల కోసం... నేను పొన్నం ప్రభాకర్‌గారు ఉదయాన్నే మాట్లాడుకున్నాము. సిరిసిల్ల నేతన్నలను ఎట్లా కాపాడుకోవాలి? అవసరమైతే మా జిల్లాకు సంబంధించి ఇద్దరు మంత్రులు ఉన్నారు. శ్రీధర్ బాబు గారు, పొన్నం ప్రభాకర్ గారు వారిద్దరినీ నేను అడిగితే, వారు చెప్పిందేమంటే కలిసి కూర్చొని చర్చిద్దామని మంత్రులే ప్రతిపాదించారు. ఇందులో రాజకీయం ఎందుకు, నేతన్నలను కాపాడాలని అన్నారు, ఆ పద్ధతిలో మేము ఉంటాము కానీ మేము ఎప్పుడు ఏం చేయలేదు. చేనేత కార్మికులకు కూడా చేనేత మిత్ర పెట్టినా, నేతన్నకు చేయూత పెట్టినా ఏ కార్యక్రమం తీసుకున్నా బ్రహ్మాండమైన కార్యక్రమాలు చేశాము. పొన్నం ప్రభాకర్ గారు పార్లమెంటు

సభ్యునిగా ఉన్నప్పుడు ఎన్ని ఆత్మహత్యలు ఉన్నాయి, గత పదేండ్లలో నేతన్నల ఆత్మహత్యలు తగ్గాయని వారికి కూడా తెలుసు. గొడన్నల కోసం చెట్టు వన్ను మాఫీ చేయడమే కాదు, 15 శాతం వైన్ షాపు రిజర్వేషన్లు ఇవ్వడమే కాదు, బ్రహ్మాండంగా నీరా పాలసీ తెచ్చిన ప్రభుత్వం కూడా కేసీఆర్ గారి ప్రభుత్వం అని తెలియజేస్తున్నాను.

చివరిగా, నాయీబ్రాహ్మణులకు, రజకులకు 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇచ్చిన ప్రభుత్వం కేసీఆర్ గారి ప్రభుత్వం. నేను బి.సి వెల్ఫేర్ మంత్రిగారిని ఒక్కటి అడుగుతున్నాను, ఇన్ని చెప్పారు కానీ నేను అడిగిన దానికి మాత్రం సమాధానం చెప్పలేదు. బి.సి డిక్లరేషన్‌లో మీరు చెప్పిందేమంటే బలహీన వర్గాల కోసం లక్ష కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పారు, అంటే ఏడాదికి రూ. 20 వేల కోట్ల చొప్పున కేటాయించాలి, అది బడ్జెట్‌లో కేటాయించలేదు. ఈ సంవత్సరం మీరు ఆ రకంగా నిధులను ఎందుకు కేటాయించలేదు భవిష్యత్తులో అయినా బి.సి డిక్లరేషన్ లక్ష కోట్ల రూపాయల మాటకు కట్టుబడి ఉన్నారా? ఓబీసీలకు, బలహీన వర్గాలకు ఓబీసీలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని చెప్పారు, అది చేస్తున్నారా లేదా? ఎందుకంటే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి, బి.సి డిక్లరేషన్‌లో మీరే చెప్పిన దాని ప్రకారం బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఇటీవల బయట ఎక్కడో స్టేట్‌మెంట్ ఇచ్చారు, ఆగస్టులో పంచాయతీ ఎన్నికలు ఉంటాయని చెప్పారు, 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తారా, చేయరా, ఈ మూడు విషయాలను గురించి చెప్పాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పాన్నం ప్రభాకర్:- అధ్యక్షా, గత ప్రభుత్వం పది సంవత్సరాలలో బి.సిలకు రూ. 8,643 కోట్లు కేటాయించింది, దాంట్లో రూ. 2,175 కోట్లు విడదల చేసింది వాటిలో రూ. 1,033 మాత్రమే వినియోగించారు ఇవి రికార్డులలోని లెక్కలు, కావాలంటే రికార్డులను పరిశీలించండి. ఒకవేళ తప్పు ఉంటే తప్పకుండా తీసుకురండి, పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ బడ్జెట్‌లో బి.సిలకు రూ. 9,200 కోట్లు కేటాయించాము, కొత్తగా కార్పొరేషన్లు ఏర్పాటు చేశాము, కుల గణన చేస్తాము, ఆయా కులాలకు సంబంధించిన హాస్టల్ మెస్ ఛార్జీలు పెంచాలి. నేను బి.సి బిడ్డను బి.సిలకు సంబంధించి ప్రభుత్వంలో ఏమైనా పొరపాట్లు జరిగితే మీరు సహకరించినా, సహకరించకపోయినా, ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉన్నా లేకున్నా ప్రభుత్వం తప్పకుండా చేస్తుంది. సభలో బి.సిల గురించి చర్చ జరిగే సమయంలో చర్చకు జరగకుండా చేసే ప్రయత్నం చేశారు అయినా మేము బి.సిల హక్కుల గురించి పోరాడతాము. మీరు కూడా కలిసి వస్తే సంతోషం, మా ప్రభుత్వం కూడా ఆ దిశలో ముందుకు వెళ్లడానికి సిద్ధంగా ఉంది.

(ఈ దశలో బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఎంపీగా ఉండి నేను తెలంగాణ కోసం పోరాడలేదా? డెసిషన్ మేకింగ్ అవసరం అయితే మా ప్రభుత్వ సభ్యులంతా అందుకు సిద్ధంగా ఉన్నాము. మా రాహుల్‌గాంధీ గారు చెప్పినట్లుగా బి.సి.ల కులగణనకు సంబంధించి ఒక ఎక్స్‌ర్‌సైజ్ జరగాలి అని అన్నారు, కులగణన జరుగుతుంది. మీరు ఏం ఆందోళన చెందకండి, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసినట్లుగా గ్రామపంచాయతీ ఎన్నికలు బి.సి రిజర్వేషన్ తక్కువ చేసి జరిపించము. చట్టం ఏవిధంగా చెబుతోందో బిఆర్ఎస్ హయాంలో బి.సిలకు ఒకవేళ రిజర్వేషన్‌లో కాకుండా ఓపెన్ ఏ విధంగా సీట్లు ఇచ్చారో దానిపై ఒక లఘుచర్చ పెట్టి తప్పకుండా చర్చిద్దాం. బి.సిల పట్ల కాంగ్రెస్ పార్టీకి కమిట్మెంట్ ఉంది, బిఆర్ఎస్ పార్టీకి ఏం కమిట్మెంట్ ఉంది, ఈరోజు ఫ్లోర్ లీడర్ మీరే, పార్టీ అధ్యక్షులు మీరే, ఎల్ఓపీ మీరే. బీసీలకు ఆ స్థానాన్ని ఇవ్వొచ్చు కదా? మేము గెలిచిందే మొన్న. మా పార్టీలో నాకు అన్యాయం జరిగిందో లేదో దాని గురించి నేను ఇంటర్నల్‌గా చర్చించుకుంటాము. బిఆర్ఎస్ పార్టీలో ఒక పదవి అయితే బి.సిలకు ఇచ్చే ప్రయత్నం చేయండి. ఎల్ఓపీ మీరే, పార్టీ అధ్యక్షులు మీరే, జాతీయ అధ్యక్షులు మీరే, వర్కింగ్ ప్రెసిడెంట్ మీరే. అలాంటప్పుడు బి.సిల గురించి నేను మాట్లాడితే తప్పు

ఏముంది? ఇవ్వాళ నేను గొడులకు సంబంధించి గొడులు ఎవరూ ప్రమాదవశాత్తూ చెట్లపై నుంచి పడి చనిపోకూడదని కాటమయ్య రక్ష కిట్లు పంపిణీ చేశాము, దానితోబాటుగా యాదవులకు 88వేల మంది డి.డిలు తీసుకొని ఆగుతున్నారు.

అదే విధంగా ఎంబీసీలకు ఛైర్మన్ పదవి ఇవ్వడంతో బాటు వెయ్యి కోట్ల రూపాయలు ఇచ్చామని చెప్పుకుంటున్న ఈ బిఆర్ఎస్ నాయకులు ఎంబీసీలకు ఆఖరికి రూ.19 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు, ఇది రికార్డు. దయచేసి క్లారిఫికేషన్‌లో చెప్పకపోతే బీసీల తరఫున తప్పు చేసిన వాడిని అవుతాను. ఎంబీసీలకు వెయ్యి కోట్ల రూపాయలు ఎంబీసీలకు ఇచ్చామని చెప్పుకుంటున్నారు. సునీల్ గవాస్కర్‌లాగా, మార్వాడీలా చిన్నగా ఉన్నాను చేతకాదు అనుకుంటే సరిపోతుందా? ఎంబీసీలకు వెయ్యి కోట్ల రూపాయలు ఇచ్చి రూ. 19 కోట్లు ఖర్చు చేసి ఎంబీసీలకు బాగు చేశామంటే ఎట్లా? బీసీలకు చెందిన 8 కార్పొరేషన్లను కొత్తగా ఏర్పాటు చేశాము, వారికి రూ.50 కోట్లు చొప్పున ఇచ్చాము. భవిష్యత్తులో అనేక రకాలుగా ప్రోత్సహిస్తాము, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ప్రారంభించి అందులో కూడా కుల వృత్తులకు శిక్షణ ఇస్తాము. గౌరవ శాసన సభ్యులు మాట్లాడుతూ కుమ్మరి ఉత్పత్తులు, గీత కార్మికులు, పద్మశాలీలు..... ఇవ్వాళ గౌరవ ఎంపీగారు ఒకరు మాట్లాడుతూ మేము రాజకీయాల కోసం వారిని ఉపయోగించుకోవాలని అనుకోలేదు. సిరిసిల్ల నేతన్నలు, కార్మికులకు నా సహచర మంత్రులతో కలిసి నువ్వొక శాసనసభ్యుడిగా అక్కడికి వచ్చి వారి సమస్యలను పరిష్కరిస్తావని మేము చెప్పుకుంటలేము, వారే చెబుతున్నారు. అలా సానుకూలంగా, రాజకీయాలకు అతీతంగా బలహీన వర్గాల కోసం పనిచేసే బిడ్డలం అని ముందే చెప్పాను. అటువంటి ఆలోచనతో నేను ఎక్కడ మాట్లాడినా దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారు.

ఆత్మగౌరవ భవనాల గురించి ముఖ్యమంత్రిగారిని అడిగాము, ఈసారి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి, బీఆర్ఎస్ నాయకులు ఎక్కడ భవనాలు కేటాయించామని అంటున్నారో వాటిని రాబోయే నాలుగు సంవత్సరాలలో అన్ని ఆత్మగౌరవ భవనాలను నిర్మించి వాళ్ల ఆత్మగౌరవాన్ని కాపాడుతాము. గత ప్రభుత్వం మాదిరిగా మేము కేటాయింపులకే పరిమితం కాదు, వాటిని అమలు చేసి చూపెడతామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అంతే కాకుండా స్కాలర్‌షిప్స్, ఆర్‌పిఎఫ్, ఎన్‌పిఎఫ్ గురించి చెబుతున్నారు, మేము అధికారంలోకి వచ్చే నాటికి రూ. 3,000 కోట్లు బకాయిలు పెడితే కూడా.. మంత్రిగారు ఇందాక చెప్పినట్లుగా ఆ బకాయిలు చెల్లించడమనేది ప్రభుత్వాల బాధ్యత. తప్పకుండా వాటిని బడుగు, బలహీన వర్గాల వారికి ఫీజు రీయింబర్స్ ఎలా చేయాలో వాటిని చేసే విధంగా ఆర్థిక శాఖామంత్రి ప్రణాళికలు సిద్ధం చేశారు, వాటిని త్వరలోనే చేస్తాము. వారు ఫీజులు కట్టలేదని సర్టిఫికేట్లు ఇవ్వకపోతే వాటిని ఇవ్వమని ప్రభుత్వం నుంచి స్పష్టంగా ఆదేశాలు ఇచ్చామని మనవి చేస్తున్నాను.

గత ప్రభుత్వం గురుకులాలు ఇచ్చింది, వాటికి రూ. 30 కోట్లు అద్దె బకాయిలు ఉంటే భవనాలు ఖాళీ చేయించే పరిస్థితి వచ్చింది. కనీసం వాటికి కిరాయి కట్టకుండా మేము ప్రారంభించామంటే ఏం లాభం? చాలా మంది భవనాలు అద్దెలు ఇచ్చిన వారు నా దగ్గరికి వచ్చి కిరాయిలు చెల్లించేటట్లు చూడాలని కోరుతున్నారు. ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితి వచ్చి ఒక మంత్రి గారి దగ్గరికి కిరాయి బకాయిలు చెల్లించమని వచ్చారంటే గత పాలకుల పరిస్థితి ఎలా ఉన్నదో అర్థమవుతున్నది.

అదే విధంగా ఇవ్వాళ ఆత్మ గౌరవ నినాదం మాటలకే పరిమితం కాదని మరొక్కసారి తెలియజేస్తూ, తప్పకుండా నేను మరొకసారి గౌరవ ఉపముఖ్యమంత్రి/ఆర్థిక శాఖ మంత్రి వారు కూడా క్షేత్రస్థాయికి వచ్చి చూశారు. తప్పకుండా మెస్ ఛార్జీలను పెంచాలని నేను కూడా మంత్రి అయినా హుస్నాబాద్ శాసనసభ్యుడిగా తప్పకుండా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దాంతోబాటుగా ఈరోజు బడుగు బలహీన వర్గాలకు సంబంధించి ఏ మెస్ ఛార్జీల పేమెంటు అయితే ఉన్నదో దానిని క్లియర్ చేయాలి. గతంలో 2004 నుంచి 2014 వరకు అనే మాట కూడా ఈ సందర్భంగా

మనవి చేస్తూ, మరొక్కసారి ఫీజు రీయింబర్స్‌మెంటు కూడా కట్టాలి. ఆ పర్యవసానంలో ఈ యొక్క ప్రభుత్వం ఆ విధంగా తీసుకొని ముందుకెళ్లాలని తెలియజేస్తున్నాను.

2.50 ఉ.

వారి నియోజకవర్గంలో కూడా గీత కార్మికులు, పద్మశాలీలు, యాదవులు, ముదిరాజ్‌లున్నారు. అన్ని కులాలకు సంబంధించినటువంటి మున్నూరు కాపులు ఉన్నారు. అన్ని రకాల కులాల వారికి న్యాయం జరగడానికి, సభాపతి గారు కూడా బడుగు-బలహీన వర్గాలకు న్యాయం జరిగే విధంగా చర్చకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. తప్పకుండా ఈ శాఖకు సంబంధించిన అంశాలను అన్ని రకాలుగా ఈ సభ ద్వారా తెలియజేస్తాను. రూల్ 325, పేజి నెంబర్ 131 దానిని అమలుపరచండి, నాకేమి అభ్యంతరం లేదు. I am not asking for me.

MR. SPEAKER :- I request the Minister for Medical and Health to give reply on behalf of the Hon'ble Chief Minister on the Demands for Grants on School Education, Higher Education, Technical Education and also on Medical and Health.

శ్రీ సి. దామోదర రాజనర్సింహ (ఆంథోల్):- అధ్యక్షా, అన్నింటిలో ముఖ్యమైనది వైద్యం, విద్య. గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేశాను, ఇప్పుడు వైద్యశాఖ మంత్రిగా పనిచేస్తున్నాను. ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. మన సమాజానికి సంబంధించి పేద ప్రజలకు, పౌరులకు వైద్యం, ఉచిత వైద్యం, నమ్మకాన్ని విశ్వాసాన్ని కలిగించే వైద్యం, ఆర్థిక భారం పడకుండా వైద్యం చేయడం. ఈ బాధ్యత ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వానిదే. సమాజంలో సామాజికస్థితిగతులను పక్కకు పెడితే ప్రతి ఒక్క పౌరున్ని కాపాడుకునే బాధ్యత మనపై ఉన్నది. ప్రధాన ఉద్దేశం Universal Health care, quality services, reducing out of pocket expenditure, improved access to viral health care through augmented facilities. మన ప్రణాళిక ఏ రకంగా ఉండాలంటే, preventive, promotive, curative, palliative, including rehabilitation, rehabilitative health. Health Indices ప్రధానంగా ఆరు ఉన్నాయి. కొన్నింటిలో మన పరిస్థితి బాగున్నది. కొన్నింటిని మనం ఇంప్రూవ్ చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. అధ్యక్షా, హెల్త్ పరంగా మనం ఎంత చేసినా తక్కువనే చెప్పాలి. ప్రభుత్వానికి ఒక విజన్ ఉండాలి, ఒక ఆలోచన ఉండాలి, ఒక కమిట్‌మెంట్ ఉండాలి. ఒక సేవా దృక్పథం ఉండాలి, ఒక సేవా భావం ఉండాలి. మంత్రిగా ఈ ఆరు మాసాల్లో అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేశాను. అంటే, ఆరోగ్యం, డిపార్ట్‌మెంట్, బాధ్యతలు, ఏ రకంగా మేలైన అడ్మినిస్ట్రేషన్ ఇవ్వాలనే ఆలోచనకే చాలా సమయం పట్టింది.

నాకు ఒక ఆలోచన తట్టింది. నేను గౌరవ ముఖ్యమంత్రి గారితో కూడా మాట్లాడటం జరిగింది. ప్రధానంగా మనకు రెండు రకాల వ్యాధులు ఉంటాయి. 1) Communicable disease, 2) Non-communicable disease. ఇందులో ప్రధానంగా ప్రైమరీ లెవల్‌లో, సెకండరీ లెవల్‌లో సామాన్యుడిని ఏ రకంగా కాపాడుకోవాలి అని. ఈరోజు మన దగ్గర sub-centers 3,345 ఉన్నా, ప్రైమరీ హెల్త్ సెంటర్స్ 1,393 ఉన్నాయి. ఈరోజు ఏడు రకాల సేవలందిస్తున్నా, ఇంకో ఐదు సేవలందించేందుకు వీటిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా ఆ సేవలు కంటికి, దంతాలకు సంబంధించినవి, Geriatric, Mental Health వీటితో సహా ఇంకో ఐదింటిని జోడించడం జరిగింది.

రాజీవ్ ఆరోగ్యశ్రీ అనేది ఒక అద్భుతమైన ఆలోచన. దీనికి సంబంధించిన ప్రొసీజర్స్ సుమారు 1335 ఉన్నాయి. రేట్లు రివైజ్ చేసి, 163 కొత్త ప్రొసీజర్స్‌ని జతపరచి, రేటు విషయంలో సుమారు 22శాతం పెంచడంతో సుమారు రూ.140కోట్ల అదనపు భారం పడుతోంది. కొత్త ప్రొసీజర్స్‌కి సంబంధించి రూ.340కోట్లు. ఆరోగ్యశ్రీ ద్వారా సుమారు రూ.480కోట్ల అదనపు భారం. అది భారం కాదు అధ్యక్షా, అది బాధ్యత. ఆరోగ్యశ్రీ కింద ఇంకా పెండింగ్ బిల్స్ ఉన్నాయి. ఇది వాస్తవం, ఈ బిల్స్‌ని అంచెలంచెలుగా క్లియర్ చేస్తాము.

ఇకపోతే మన విజన్‌లో సామాన్యుడికి ఎక్కడ నష్టం జరుగుతున్నది, ఏ వ్యాధి వల్ల మనిషి అభద్రతకు లోనవుతున్నాడు, ప్రాణ హాని కలుగుతున్నదని మేము ఆలోచన చేయాలి. దానికి తోడు ఈరోజు హైవేల విస్తరణ, మనం ఆ గోల్డెన్ అవర్ అంటాం కదా, ఆ గోల్డెన్ అవర్‌లో ప్రాణాన్ని ఎలా కాపాడాలి. దానికి సంబంధించి ఆలోచన చేసి, సలహాలు తీసుకొని ట్రామా కేర్ సెంటర్స్‌ని ఏర్పాటు చేయాలనే ఆలోచనకు వచ్చాం. అందులో భాగంగా సుమారు 73 ట్రామా సెంటర్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. ఒక్కో ట్రామా సెంటర్‌కి ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్ అని చెప్పి నాలుగున్నర కోట్లతో యావరేజ్‌గా 35 నుండి 40 కిలోమీటర్ల లోపల ఒక్కో ట్రామా కేర్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాం.

3.00 ఉ.

చేసేదేదో పెద్దఎత్తున చేద్దాం. Ultimately, the life is more important. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.339 కోట్లు ఖర్చు అవుతుంది.

అధ్యక్షా, ఈరోజు మనిషికి ప్రమాదకరమైనవేమంటే, ఒకటి బి.పి., రెండవది డయాబెటిస్, మూడవది హార్ట్ ఎటాక్. ఒక సామాన్యుడికి, ఒక అమాయకుడికి తెలియని రోగం ఏమిటంటే, అది క్యాన్సర్. ఈ క్యాన్సర్ నుంచి ఏ రకంగా ఆ కుటుంబాన్ని, ఆ అమాయకుడిని కాపాడుకోవాలి అనే ఆలోచనని మనం చేయాలి. అది ప్రభుత్వ బాధ్యత. ఈరోజు మన రాష్ట్రంలో సుమారు 25 మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ మెహికిల్స్‌ని ఏర్పాటు చేయబోతున్నాం. 33 జిల్లాలలో ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున..., ఇనీషియల్‌గా 20 మొబైల్ యూనిట్స్‌తో, జిల్లాలోని ప్రతి గ్రామంలో స్క్రీనింగ్ చేయాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఆ తరువాత enhanced Cancer Care Centres. మనదగ్గర MNJ Cancer Research Institute ఉంది. మనకు బంకర్స్ అవసరం, ఎమ్.ఎన్.జె.లో, నిమ్స్‌లో, ఉస్మానియాలో... లీనియర్ ట్రీట్మెంట్, దీనికి సంబంధించి ట్రైబల్ ఏరియాస్, తెలంగాణ నార్త్, సౌత్, ఈస్ట్, వెస్ట్, కొత్తగా రీజినల్ సెంటర్లు ఏర్పాటు చేయాలి, ఒక ఆదిలాబాదే గానీ, ఒక మహబూబ్‌నగరే గానీ, ఒక కొత్తగూడెమే గానీ, సంగారెడ్డే గానీ.., ఒక్కో సెంటర్‌కు రూ.50 కోట్లు ఖర్చవుతుంది. సుమారు రు.200 కోట్లు వెచ్చించాలి.

అదేరకంగా, డయాలసిస్.... ఒక అద్భుతమైన ఆలోచన. సుమారు 102 డయాలసిస్ సెంటర్లలో 84 మొదలుపెట్టాం. It is a wonderful thing. ఈరోజు ఇంకా 18 కి అవకాశముంది. మన దగ్గరున్న ప్రధానమైన ఇబ్బందేమంటే, యావరేజ్ డిస్టెన్స్... ఒక పిహెచ్‌సికి ఇంకో పిహెచ్‌సికి, ఒక పిహెచ్‌సికి ఒక సిహెచ్‌సికి, ఒక సిహెచ్‌సికి ఏరియా హాస్పిటల్‌కు, ఏరియా హాస్పిటల్‌కు టెర్షరీ హాస్పిటల్‌కు యావరేజ్ డిస్టెన్స్ ఎంతుంది? ప్రత్యేకంగా ట్రైబల్ ఏరియాలలో ఎంతుందనేది మనం ఒకసారి ఆలోచన చేయాలి. మనం ఆ గ్యాప్‌ను ఫిలప్ చేయాలి. ఈరోజు ఆ యావరేజ్ డిస్టెన్స్ ఎంతుందంటే, 15 కి.మీ.ల నుండి 20 కి.మీ.ల వరకు, ట్రైబల్ ఏరియాలలో అయితే 35 కి.మీ.ల నుండి 45 కి.మీ.ల వరకు ఉంది. ఎక్కడైతే పి.హెచ్.సి.ల అవసరముందో, ఆ మ్యాపింగ్ చేసుకొని ఆ పి.హెచ్.సి.లను ఏర్పాటు చేసుకోవాలి, పి.హెచ్.సి.లను బలోపేతం చేయాలనే ఆలోచనతో, ఇంకా పి.హెచ్.సి.ల అవసరమున్న జాగాలలో వాటిని ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని ఈరోజు ప్రభుత్వం తీసుకుంది. నేను డెప్త్‌గా పోవడం లేదు, పైపైన చెప్తున్నాను.

అధ్యక్షా, ఇక, మెడికల్ కాలేజీల గురించి. కొద్దిగా ఎన్.ఎమ్.సి. నార్మ్స్ మారాయి. ఎన్.ఎమ్.సి. నార్మ్స్ కొద్దిగా ఫ్లెక్సిబుల్‌గా ఉండేవి. ఆ ఫ్లెక్సిబిలిటీ తక్కువై పోయింది. కొత్తగా 8 మెడికల్ కాలేజీలు, వాటిని ఖచ్చితంగా మంజూరు చేయాలి. దానికి కావలసిన cadre strength, infrastructure, equipment, accommodation..., ఓవర్ నైట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని మనం కట్టలేము. కానీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరం. అకామడేషన్ అవసరం. ప్రమోషన్ల ద్వారా, కాంట్రాక్టు వ్యవస్థ ద్వారా ప్రొఫెసర్లే గానీ, అసోసియేట్ ప్రొఫెసర్లే గానీ, అసిస్టెంట్ ప్రొఫెసర్లే గానీ, వీలైనంతవరకు ప్రతి కాలేజీలో ఈ కేడర్లను నింపాలని, ఈరోజు విజయవంతంగా ఈ కేడర్లను నింపడం జరిగింది.

అధ్యక్షా, మెడికల్ కాలేజీలు మన ఆస్తులు. ఒక్క మెడికల్ కాలేజి strengthen కావడానికి, సెట్ కావడానికి కనీసం 5 నుండి ఏడెనిమిదేళ్ళు పడుతుంది. ప్రత్యేకంగా, ప్రధానంగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాలసీల గురించి గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేయడం కోసం ఇప్పుడు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులందరూ ఈ పాలసీలపై వారి అభిప్రాయాన్ని కూడా తెలియజేసి, ఈ బడ్జెట్‌ని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు (మైకు లేకుండా):- సార్, కేసీఆర్ కిట్‌ని కంటిన్యూ చేయండి. కావాలంటే పేరు మార్చుకోండి. కానీ, కంటిన్యూ చేయండి.

శ్రీ సి. దామోదర రాజనరసింహ:- మంచిగా గుర్తు చేశారు. ఇంకా నేను రెండు మూడు విషయాలను మెన్షన్ చేయాలి. ఒక అదృష్టమేమంటే, ఈ సభలో 17 మంది డాక్టర్లు శాసనసభ్యులుగా ఉన్నారు. వీరి సలహాలనూ, సూచనలనూ ఈ ప్రభుత్వం ఖచ్చితంగా తీసుకుంటుంది. ఇంతకు ముందు డా.సంజయ్ గారుగానీ, మా హరీష్ గానీ, మా రామ్‌చందర్‌గానీ... చాలా చక్కటి సలహాలిచ్చారు. మంచి సూచనలు చేశారు. వారిలో మన వంశీ గారున్నారు, రాజేష్ ఉన్నారు... ఇది ఎలాంటి శాఖంటే, ఇది ఎలాంటి బాధ్యతంటే, We should always take into cognizance those professionals who are very well versed in that subject who have a vision and will guide the Government in strengthening the Health Department and protecting the Health of the Common man. As far as the kit is concerned, we will definitely look into it. Thank you Sir.

DEMAND NO. IX FISCAL ADMINISTRATION, PLANNING, SURVEYS AND STATISTICS

1. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to withdraw the cut motions.move:

   To reduce the allotment of Rs. 15876,20,81,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

   చిన్న బిల్లుల చెల్లింపులో ఆలస్యం, Billల చెల్లింపులో Seniority పాటించకపోవటం.

2. To reduce the allotment of Rs. 15876,20,81,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

   గత ప్రభుత్వంలో మంజూరు అయిన , SDF works bills pending లో ఉన్నవి, చెల్లించకపోవడం, పనులు అర్ధాంతరంగా ఆపడానికి నిరసనగా.

3. To reduce the allotment of Rs. 15876,20,81,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

   ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులకు 5 DA లు pending లో పెట్టడం, PRC ఆలస్యం, Rtd. ఉద్యోగుల చెల్లింపులు చేయకపోవడం, ఉద్యోగుల GPF తదితర Bills long pending లో ఉండడం.

DEMAND NO. XXXV - ENERGY

4. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

   To reduce the allotment of Rs. 12086,27,27,000/- for Energy by 100/-

   జిల్లాలో రైతులకు అదనపు Transformers కు Polesను, ఇతర సామాగ్రి, SEల దగ్గర Budget లేకపోవడం, Yadadri Power Plant పనుల నిర్మాణంలో జాప్యానికి నిరసనగా, Power Cuts కు నిరసనగా.

DEMAND NO. XVII - MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT

5. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

   To reduce the allotment of Rs. 15533,21,44,000/- for Municipal Administration and Urban Development by 100/-

   పట్టన ప్రగతి Bill విడుదల చేయకపోవడానికి నిరసనగా, FC నిధుల విడుదల చేయకపోవడానికి నిరసనగా, Siddipet నియోజకవర్గ యంపి లాడ్ నిధులు, Pending Bills విడుదల చేయకపోవడానికి నిరసనగా.

DEMAND NO. VI - EXCISE ADMINISTRATION

6. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1413,01,90,000 - for ExciseAdministration by 100/-

ఇతర రాష్ట్రాలలో నిషేధించిన Som distilaries ని మన రాష్ట్రంలో అనుమతించినందుకు నిరసనగా Bhoom Bhoom Beer, Beeryamo Beer తదితర Brands.

7. To reduce the allotment of Rs. 1413,01,90,000 - for ExciseAdministration by 100/-

Siddipet నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న Shilparamam పనులు నిలిపివేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1413,01,90,000 - for Excise Administration by 100/-

రాష్ట్రంలో కల్లు Depot ల మీద excise అధికారుల దాడులు కార్మికులను వేదింపునులు, అక్రమ Arrestలు.

DEMAND NO. X - HOME ADMINISTRATION

9. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9563,68,43,000 - for Home Administration by 100/-

రాష్ట్రంలో పెరుగుతున్న Murderలకు, నిరసనగా, ఒకే నెలలో హైదరాబాద్‌లో 28 murder లు, హైదరాబాద్‌లో Traffic నిర్వహణలో వైఫల్యం.

10. To reduce the allotment of Rs. 9563,68,43,000 - for Home Administration by 100/-

శాంతిభద్రతల నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యం మొత్తం ఎన్ని cases book అయినవి, వాటి వివరాలు, wing wise, Decoits, Murders, Chain Snatching, Roberies etc. తెలపనందుకు.

DEMAND NO. VIII - TRANSPORT ADMINISTRATION

11. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3204,27,17,000 - for Transport Administration by 100/-

RTC ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి appointed day నిర్ణయించకపోవడం, Unionలను పునరుద్ధరణ చేయకపోవడం, Pending బకాయిలు చెల్లించకపోవడం.

DEMAND NO. XXIII - BACKWARD CLASSES WELFARE

12. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9200,32,12,000-/ for Backward Classes Welfare by 100/-

రాష్ట్రంలో యాదవ సోదరులకు రెండవ విడుత గొర్రెల పంపిణి నిలిపివేసినందుకు నరసనగా.

DEMAND NO. XII - SCHOOL EDUCATION

13. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 17931,42,33,000 - for School Education by 100/-

Megha DSC కింద 25,000 Teacher Posts notify చేయనందుకు, Urdu Spl DSC నిర్వహించ నందుకు నిరసనగా, Primary Schoolలో V.V. లను నియమించనందుకు నిరసనగా.

14. To reduce the allotment of Rs. 17931,42,33,000 - for School Education by 100/-

School లో పారిశుద్ధ్య నిర్వహణకు నిధులు ఇవ్వక పోవడం, current ఉచితంగా ఇవ్వకపోవడం, MD Meals bills చెల్లించనందుకు నిరసనగా.

15. To reduce the allotment of Rs. 17931,42,33,000 - for School Education by 100/-

MOMB క్రింద కొనసాగుతున్న పనులు అర్ధాంతరంగా ఆపడం, Bills చెల్లించనందుకు నిరసనగా.

DEMAND NO. XVI - MEDICAL AND HEALTH

16. To reduce the allotment of Rs. 10996,39,77,000 - for Medical and Health by 100/-

Arogyasree కి Budget తగ్గించినందుకు, KCR KIT నిలిపినందుకు, Arogyasree, Sanitation, Diet బిల్లులు చెల్లించనందుకు నిరసనగా.

17. To reduce the allotment of Rs. 10996,39,77,000 - for Medical and Health by 100/-

Siddipet లో నిర్మాణంలో ఉన్న 1000 పడకల ఆసుపత్రి పనులను అర్ధాంతరంగా నిలిపినందుకు నిరసనగా.

18. Dr. Palvai Harish Babu

To reduce the allotment of Rs. 10996,39,77,000 - for Medical and Health by 100/-

Inadequate teaching and Non-teaching staff in newly started Medical Colleges in the State of Telangana.

MR. SPEAKER"- I request Sri T.Harish Rao Garu to withdraw Cut Motions Nos.1 to 17.

SRI T. HARISH RAO:- Hon'ble Speaker Sir, I may be permitted to withdraw Cut Motion Nos.1 to 17.

MR. SPEAKER:- The Cut Motion Nos.1 to 17 given notice by Sri T. Harish Rao are withdrawn. The Cut Motion No.18 given notice by Dr.Palvai Harish Babu, is before the House:

Those who are for the Cut Motion please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion was negatived and the Cut Motion was lost.

I shall now put the Demands for Grants for voting. The question is:

"That the Government be granted a sum not exceeding Rs.15876,20,81,000/- under Demand No.IX (9) - Fiscal Administration, Planning, Surveys and Statistics."

"That the Government be granted a sum not exceeding Rs.12086, 27,27,000/- under Demand No.XXXV (35) - Energy."

"That the Government be granted a sum not exceeding Rs.29,56,24,000/- under Demand No.II (2) - Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs.426,42,64,000/- under Demand No.IV (4) - General Administration and Elections."

"That the Government be granted a sum not exceeding Rs.15533,21,44,000/- under Demand No.XVII (17) - Municipal Administration and Urban Development."

"That the Government be granted a sum not exceeding Rs.1987,28,44,000/- under Demand No.III (3) - Administration of Justice."

"That the Government be granted a sum not exceeding Rs.215,81,64,000/- under Demand No.I (1) - State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs.2412,55,36,000/- under Demand No.XXXVI (36) - Industries and Commerce."

"That the Government be granted a sum not exceeding Rs.773,89,33,000/- under Demand No.XXXIX (39) - Information Technology, Electronics and Communications."

"That the Government be granted a sum not exceeding Rs.341,18,86,000/- under Demand No.VII (7) - Commercial Taxes Administration."

"That the Government be granted a sum not exceeding Rs.413,01,90,000/- under Demand No.VI (6) - Excise Administration."

"That the Government be granted a sum not exceeding Rs.9563,68,43,000/- under Demand No.X (10) - Home Administration."

"That the Government be granted a sum not exceeding Rs.881,86,35,000/- under Demand No.XX (20) - Labour and Employment."

"That the Government be granted a sum not exceeding Rs.3204,27,17,000/- under Demand No.VIII (8) - Transport Administration."

"That the Government be granted a sum not exceeding Rs.9200,32,12,000/- under Demand No.XXIII (23) - Backward Classes Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.17931,42,33,000/- under Demand No.XII (12) - School Education."

"That the Government be granted a sum not exceeding Rs.2859,10,95,000/- under Demand No.XIII (13) - Higher Education."

"That the Government be granted a sum not exceeding Rs.490,64,51,000/- under Demand No.XIV (14) - Technical Education."

"That the Government be granted a sum not exceeding Rs.10996,39,77,000/- under Demand No.XVI (16) - Medical and Health."

Are before the House

Those who are for the motions,

please say 'Aye'

Those who are against, please say 'No

'Ayes' have it, 'Ayes' have it,

The Motions were carried and the Demands were Granted.

3.10 ఉ.

వాయిదా ప్రతిపాదనలు

మిస్టర్ స్పీకర్:- వాయిదా ప్రతిపాదనలు..

డా.పాల్వాయి హరీష్ బాబు.. తెలంగాణలోని పలు జిల్లాల్లో శతాబ్దాలుగా రైతులు సాగుచేసుకుంటున్న పోడు భూముల్లో అటవీ శాఖాధికారులు ప్లాంటేషన్ డ్రైవ్ చేపట్టడం వలన పోడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ కూనంనేని సాంబశివరావుగారు.. GENCO సంస్థ నిర్మాణ కార్మికులుగా, ఆర్టిజన్స్‌గా పని చేస్తున్న 22,000 మంది ఉద్యోగ భద్రత మరియు వేతనాల గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ కె.టి.రామారావుగారు మరియు ఇతరులు.. విద్యుత్తు మీటర్ల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై చేసిన ఆరోపణల గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

Now, the House is adjourned to meet again on Tuesday, the 30th July, 2024 at 10-00 A.M.

(The House, then adjourned at 3-15 A.M. (early hours of 30.07.2024) to meet again on Tuesday, the 30th July, 2024 at 10-00 A.M)

*****

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."